[C. 2-7256-47—I Ed.—250

Andhra University Series: No. 42

ద్విపద భారతము

సంపుటము 3

(భీష్మ, ద్రోణ, కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీ పర్వములు)

గ్రంథకర్తలు:

భీష్మపర్వము
ద్రోణపర్వము } ... తిమ్మయ

కర్ణపర్వము
శల్యపర్వము
సౌప్తికపర్వము
స్త్రీపర్వము } ... సోమన

విద్వాన్.
గంటి జోగి సోమయాజి. ఎం. ఎ., ఎల్. టి.,
ఆంధ్ర విశ్వకళాపరిషత్ప్రచురణ శాఖాధ్యక్షులు:

ఆంధ్రవిశ్వకళాపరిషత్తుచే ప్రచురితము

రాజమహేంద్రవరము: సరస్వతీ పవర్ ప్రెస్ నందు
శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావు గారిచే ముద్రితము.

1950

Price Rs. 15/-] [వెల రూ. 15/-

మూడుసంపుటములసెట్టు - వెల రూ. 35/-

S.V.O. College
Library,
TIRUPATI.
Acc. No. 10153
Date.....
12/1/20

035, IA2
J50·3

035, IA2
J50·3

31185

ఉపోద్ఘాతము


ఆంధ్రదేశమునందలి యముద్రితాంధ్రవాఙ్మయమును సేకరించి ప్రచురించుతలంపుతో, ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు చాలకాలమునుండియు తంజావూరు మొదలైన స్థలములలోనున్న యముద్రితగ్రంథములను వాని ప్రతులను సంపాదించుచున్నారు. ఈసందర్భమున 1938 వ సంవత్సరమునుండియు తంజావూరు సరస్వతీమహాలులోని తాళపత్రగ్రంథములకుఁ బ్రతులు తయారుచేయించుచునే యున్నారు. అట్లునంపాదించిన యనేక గ్రంథములలో ద్విపదభారతమును సంస్కరించి ముద్రించుట కారంభించిరి. ఆకాలమున ఈకార్యము సాగించుటకు అధ్యక్షులుగా శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు నియమింపఁబడిరి. 1949 వ సంవత్సరము జనవరిలో వీరు ఉద్యోగమునుండి విశ్రాంతిపొందిరి. అప్పటికి ద్విపదభారతములోని మొదటిసంపుటము (అనగా ఆది సభా పర్వములు) ముద్రించి ప్రకటింపఁ బడినది. రెండవసంపుటము ఉద్యోగపర్వాంతము వారిపర్యవేక్షణమునే వెలువినది. 1949వ సంవత్సరము అక్టోబరుమాసములో ఆంధ్రవిశ్వకళాపరిషత్తు ప్రచురణశాఖకు నన్నధ్యక్షునిగా నియమించుటచే మిగిలిన గ్రంథమును నేను సరిచూడవలసి వచ్చినది. కర్ణ పర్వము తుదియాశ్వాసమునుండియు స్వర్గారోహణ పర్వాంతము పరిశీలించు నవకాశము నాకేర్పడినది.


ఈ ద్విపదభారత ముద్రణమున కాధారము చాలవఱకుఁ దంజావూరిలోని తాళపత్రమాతృక యొక్కటియే. సౌప్తిక స్త్రీపర్వములకు తిరుపతిలో వేఱొక తాళపత్రమాతృక యుండఁగా, దానిని తెప్పించి గ్రంథమును బరిశీలించి యీ ప్రతులయందలి పాఠాంతరములతో నా పాఠభేదములను ముద్రించితిమి. తమ తాళపత్రమాతృకలను బంపి మా ప్రయత్నమునకు ఫలముచేసిన శ్రీ తిరుపతి వెంకటేశ్వర ప్రాచ్య విద్యాపరిశోధనాల యాధ్యక్షులకు మాకృతజ్ఞత.


ఈ ద్విపదభారత ముద్రణము నిర్వహించుటలో మొదటినుండియు సహాయులుగా శ్రీ శోమ్మనమంచి జోగయ్యశర్మగారు పనిచేయుచున్నారు.

వాల్తేరు
7-6-50

విద్వాన్ సోమయాజి,
ప్రచురణశాఖాధ్యక్షుఁడు.


PLAC
Date


S.V.U. College
Library,
TIRUPATI.
Acc. No .....
Date .....


Acc. 31185
Date

విషయసూచిక

భీష్మపర్వము - ప్రథమాశ్వాసము

విషయము		పుటసంఖ్య
ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుఁ డరుదెంచుట	...	3
సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిణామంబు చెప్పుట	...	౪
భీష్మనిమరణము విని ధృతరాష్ట్రుఁడు పలవించుట	...	౮
యుద్ధ విశేషములను సంజయుఁడు ధృతరాష్ట్రునకెఱిఁగించుట	...	౯
భీష్ముఁడు నిజయోధుల కుత్సాహంబు గలిగించుట	...	౧౧
పాండవయోధులు యుద్ధమునకు వెడలుట	...	౧౩
ధృష్టద్యుమ్నుఁ డచలవ్యూహముపన్నుట	...	౧౬

భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము

ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట	...	౧౯
ధర్మజుఁడు గురు కృప శల్యులచేత రణమున ననుజ్ఞాతుఁ డగుట	...	౨౦
అర్జునుఁడు స్వజనసంహారమునకు శంకించి మోహావిష్టుఁడగుట	...	౨౪
అర్జునుఁడు శ్రీకృష్ణుని దివ్యరూపంబు గనుఁగొని స్తుతించుట	...	౨౬
భీష్ముని ప్రథమ దివసయుద్ధము	...	౨౮
భీష్ముఁడు పాండవవీరుల నొప్పించుట	...	౩౦

భీష్మపర్వము - తృతీయాశ్వాసము

విషయము		పుటసంఖ్య
ద్వితీయదివస యుద్ధక్రమము	...	౩౫
ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునిఁ దలపడి విరథుఁడగుట	...	౩౮
భీముఁడు కళింగసైన్యము నుఱుమాడుట	...	౩౯
తృతీయదివసయుద్ధము	...	౪౩
దుర్యోధనుఁడు భీమునితోఁ బోరి మూర్ఛిల్లుట	...	౪౫
భీష్ముని విజృంభణమునకుఁ బాండవయోధులు తల్లడిలుట	...	౪౬
శ్రీకృష్ణుఁడు భీష్ముఁ దఁ పడఁబోవుట	...	౪౮
చతుర్థదివస యుద్ధము	...	౫౧
ధృష్టద్యుమ్నుఁడు శల్యనందను మడియించుట	...	౫౨
భీమసేనుఁడు మాగధ గజానీకము మడియించుట	...	౫౩
భీముఁడు దుర్యోధనునితోఁ బోరి మూర్ఛిల్లుట	...	౫౫
ఘటోత్కచుఁడు మాయాబలంబునఁ గౌరవసైన్యముపై విజృంభించుట	...	౫౭
కృష్ణార్జునులు దుష్టసంహారమునకై జన్మించిన నరనారాయణు లని సంజయుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట	...	౫౯
పంచమదివస యుద్ధము	...	౬౧
ద్వంద్వయుద్ధము	...	౬౪
అభిమన్యు లక్ష్మణకుమారుల ద్వంద్వయుద్ధము	...	౬౬

భీష్మపర్వము - చతుర్థాశ్వాసము

పంచమదివస యుద్ధక్రమము	...	౬౯
భీముఁడు దుర్యోధనుని మూలబలము నుక్కడఁచుట	...	౭౦
ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునిపైఁ దలపడుట	...	౭౨

విషయము		పుటసంఖ్య
తెరలిన సైనికుల నర్జునుఁడు మఱలించుట	...	౭౪
భీష్మగాంధారేయుల సంవాదము	...	౭౬
సప్తమదివస యుద్ధక్రమము	...	౭౭
ధృష్టద్యుమ్నునిచే దుర్యోధనుఁడు నిరఘుఁ డగుట	...	౭౯
చేకితాన కృపాచార్యుల ద్వంద్వయుద్ధము	...	౮౧
అష్టమదివస యుద్ధక్రమము	...	౮౬
భీముఁడు, సునాభుఁడాది కురుకుమారుల నుఱు మాడుట	...	,,
ఇరావంతుఁడు గాంధారపతులఁ జంపి యలంబుసునిచే మృతుఁడగుట	...	౮౮
ఘటోత్కచుఁడు కౌరవసైన్యమును నుఱుమాడుట	...	౯౧
భీముఁడు ఘటోత్కచునకుఁ దోడగుట	...	౯౩

భీష్మపర్వము — పంచమాశ్వాసము

దుర్యోధనుఁడు భీష్ముని నిష్ఠురము లాడుట	...	౯౭
నవమ దివస యుద్ధక్రమము	...	౯౯
అలంబుసుఁ డభిమన్యుపైఁ గవియుట	...	౧౦౧
అర్జునుఁడు ద్రోణాచార్యునితో యుద్ధము సేయుట	...	౧౦౩
దుర్యోధనుఁడు శల్యునిఁ బాండవులపైఁ బురి గొల్పుట	...	౧౦౬
భీష్మునిఁడు విజృంభించి పాండవ సేనల నుఱుమాడుట	...	౧౦౭
శ్రీ కృష్ణుఁడు తేరు డిగి భీష్మునిపైకిఁ బోవుట	...	౧౧౦
పాండవులు రహస్యప్రకారమున భీష్ముని యొద్దకుఁ బోవుట.	...	౧౧౪
భీష్ముని దశమదివసయుద్ధక్రమము	...	౧౧౬
అర్జునుఁడు ప్రోత్సహించి శిఖండిని భీష్మునిపైఁ గవియించుట	...	౧౧౪

విషయము		పుటసంఖ్య
ద్రోణుఁ డశ్వత్థామను భీష్మునకుఁ ద్రోడంపుట	...	౧౨౧
శతానీకుఁడు భీష్మునితోఁ బోరి మడియుట	...	౧౨౫
శిఖండిని మున్నిడుకొని యర్జునుఁడు భీష్మునిఁ దునుమాడుట	...	౧౨౭
కౌరవ పాండవయోధులు శరతల్ప గతుఁడైన భీష్మునియొద్దకు వచ్చుట	...	౧౨౯
కర్ణుఁడు భీష్ముని యొద్దకేఁగి రణమొనర్ప ననుజ్ఞ వేఁడుట	...	౧౩౩

ద్రోణపర్వము – ప్రథమాశ్వాసము

యుద్ధవిశేషములను సంజయుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట	...	౩
ద్రోణాచార్యుల సర్వసేనాధిపత్యము	...	౫
ధర్మజుఁ బట్టియిచ్చునట్లు ద్రోణుఁడు దుర్యోధనునకు వరమొసఁగుట	...	౭
ద్రోణుని ప్రతినకు వెఱపవలదని యర్జునుఁడు ధర్మజునకు ధైర్యము గొలుపుట	...	౯
ద్రోణుఁడు పాండవసైన్యముపై విజృంభించుట	...	౧౧
ఆర్జునుఁడు ద్రోణునాఁగి కౌరవసైన్యము నుఱుమాడుట	...	౧౨
ద్రోణుని ద్వితీయ దివస యుద్ధము	...	౧౨
అర్జునుఁడు సంశప్తకులపైఁ దలపడుట	...	,,
సంశప్తకులెల్ల రొక్కుమ్మడి నర్జునుఁ బాదువుట	...	౧౪
సత్యజిత్తు ద్రోణు నెదిర్చి మడియుట	...	౧౫
భగదత్తుఁడు సుప్రతీకముఁ బఱపి పాండవసేనలఁ గలఁచుట	...	౧౮

విషయము		పుటసంఖ్య
అర్జునుఁడు భగదత్తుతోఁగూడ సుప్రతీకమును మడియించుట	...	౨౧
కర్ణార్జునుల యుద్ధము	...	౨౩

ద్రోణపర్వము — ద్వితీయాశ్వాసము

ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధము	...	౨౫
అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించి ప్రవేశించుట	...	౨౭
తనపై నెత్తివచ్చిన కురుయోధుల నభిమన్యుఁడు గండడఁచుట	...	౨౮
దుశ్శాసనుఁ డభిమన్యుచే మూర్ఛితుఁడగుట	...	౩౧
పద్మవ్యూహంబుఁజొచ్చు పాండవుల సైంధవుఁ డడ్డగించుట	...	,,
వృషసేనుఁడభిమన్యుఁదాఁకి మూర్ఛితుఁ డగుట	...	౩౪
లక్ష్మణ కుమారుఁ డభిమన్యునితోఁ బోరి మడియుట	...	౩౬
కర్ణాది యోధవర్గము వంచనచే నభిమన్యు మడియించుట	...	౩౮
అభిమన్యుమృతికి ధర్మజుఁడు శోకించుట	...	౪౧
సువర్ణ నిష్ఠీవి చరిత్ర	...	౪౨
పాండవ మహారాజ చరిత్ర	...	౪౩

ద్రోణపర్వము — తృతీయాశ్వాసము

అర్జునుఁడు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తములఁగని కృష్ణున కెఱిఁగించుట	...	౪౬
కృష్ణుఁడర్జునునకు శోకోపశమనంబుగాఁ బల్కుట	...	౪౯

విషయము		పుటసంఖ్య
అభిమన్యుఁడు గూలిన తెఱఁగు ధర్మరా జర్జునున కెఱిఁగించుట	...	౪౮
అర్జునుని ప్రతిజ్ఞకుఁ దల్లడపడి సైంధవుఁడు దుర్యోధనునితోఁ జెప్పికొనుట	...	౫౧
కృష్ణుఁడు సుభద్ర నూరార్చుట	...	౫౨
అర్జునుప్రతిజ్ఞ గూర్చి కృష్ణుఁడు దారకునితోఁ జెప్పుట	...	,,
కలలో నర్జునుఁడు కృష్ణునితోఁ గూడి కైలాసమున కేఁగుట	...	౫౩
ద్రోణుని నాల్గవనాఁటి సమరము	...	౫౫
అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుఁడై మొగ్గరంబు చొచ్చుట	...	౫౮
అర్జునుఁడు శ్రుతాయుధప్రముఖ యోధులఁ జంపుట	...	౫౯
దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట	...	౬౧
ధృష్టద్యుమ్న ద్రోణాచార్యుల యుద్ధము	...	౬౩
విందానువిందులర్జునుచే మృతిఁబొందుట	...	౬౪
కవచధారణంబున దుర్యోధనుఁ డర్జునుఁ దలపడుట	...	౬౬
కర్ణాది రథికు లొక్కుమ్మడి నర్జునుఁ బాదువుట	...	౬౮

ద్రోణపర్వము – చతుర్థాశ్వాసము

ధర్మరాజు ద్రోణునితో యుద్ధ మొనర్చి దోడి పోవుట	...	౭౧
అలంబుసుఁడు ఘటోత్కచునితో యుద్ధము సేయుట	...	౭౨
ధర్మరాజు సాత్యకిని అర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట	...	౭౩
సాత్యకి మొగ్గరంబుఁ బ్రవేశించుట	...	౭౪

విషయము		పుటసంఖ్య
సుదర్శనుఁడను రాజు సాత్యకితోఁ దలపడి మడియుట	...	౭౮
దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధ మొనర్చి పాఱి పోవుట	...	౭౯
ధర్మరాజు భీము నర్జునునకుఁ దోడంపుట	...	౮౨
భీముఁడు ద్రోణాది రథికుల నుత్తగించి యర్జునుఁ జేరఁ బోవుట	...	౮౪
దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాఁడుట	...	,,
భీముఁడు శత్రుంజయాది కురుకుమారుల మడి యించుట	...	౮౭
కర్ణుఁడు భీమసేను నవమానించి నిశ్శోక్తులు నల్కుఁట	...	౮౯
భూరిశ్రవుఁడు సాత్యకితో యుద్ధ మొనర్చి మడియుట	...	౯౧
సాత్యకి పరాభవ కారణము	...	౯౩
కర్ణుఁడు సాత్యకితో యుద్ధముచేసి యోడిపోవుట	...	౯౪
కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము	...	౯౬
అర్జునుఁడు సైంధవుతలఁ దునుముట	...	౯౭

ద్రోణపర్వము — పంచమాశ్వాసము

పాంచాలురఁ జంపక కవచంబు విడువనని ద్రోణుఁడు ప్రతిజ్ఞ సేయుట	...	౧౦౦
భీముఁడు బాహ్లీకుని మడియించుట	...	౧౦౩
కృపాచార్యుఁడు కర్ణుఁ బరిహసించుట	...	౧౦౪
సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధ మొనర్చి మడియుట	...	౧౦౫
పాండవ కౌరవ వీరుల ద్వంద్వయుద్ధము	...	౧౦౬
కర్ణ దుర్యోధనులు దుశ్శాలోచనచేసి సాత్యకిని దలపడుట	...	౧౦౭
అలంబుసుఁడు సైంధవుఁ దాఁకి మడియుట	...	౧౦౮

విషయము		పుటసంఖ్య
ఘటోత్కచుఁడు అలాయుధుని మడియించుట	...	౧౦౯
ఇంద్రుఁ డిచ్చిన శక్తిచేఁ గర్ణుఁడు ఘటోత్కచునిఁ జంపుట	...	౧౧౧
ద్రోణుఁడు విరాట ద్రుపదుల సంహరించుట	...	౧౧౫
అశ్వత్థామ హతుఁడైనట్లు కృష్ణాదులు ధర్మజుచే బొంకాడించుట	...	౧౧౭
ధృష్టద్యుమ్నుఁడు మృతుఁడైన ద్రోణుకంతము నుత్తరించుట	...	౧౧౯
అశ్వత్థామపూన్కి-వలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట	...	౧-౨౦
ద్రోణుపరిభవంబునకు సాత్యకి ధృష్టద్యుమ్ను నధిక్షేపించుట	...	౧-౨౧
అశ్వత్థామ పాండవసేనపై నారాయణాస్త్రము ప్రయోగించుట	...	౧-౨-౨

కర్ణపర్వము - ప్రథమాశ్వాసము

ధృతరాష్ట్రునకు సంజయుఁడు కర్ణునిఁ జెఱఁ గెఱిఁగించుట	...	౩
కర్ణునిమృతికి ధృతరాష్ట్రుఁడు దురపిల్లుట	...	౫
దుర్యోధనుఁడు కర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట	...	౯
కర్ణుని తోలినాఁటి యుద్ధము	...	౧౦
శ్లేమధూర్తియనురాజు భీమునితోఁ బోరి మడియుట	...	౧౬
సాత్యకిచే విందానువిందులు మడియుట	...	౧౮

కర్ణపర్వము — ద్వితీయాశ్వాసము

ప్రతివింధ్యుఁడు చిత్రుఁడను రాజుఁ జంపుట	...	-౨-౨
దుశ్శాసనుఁడు సహదేవునితోఁ బోరి మూర్ఛిల్లుట	...	-౨౫
కర్ణసకులుల ద్వంద్వయుద్ధము	...	-౨౬

విషయము		పుటసంఖ్య
కర్ణుఁడు నకులు నొవ్వనాడుట	...	౨౮
ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యులతోఁ బోరి యోడిపోవుట	...	౩౦
దుర్యోధనుఁడు ధర్మజునితోఁబోరి విరథుఁ డగుట	...	౩౩
దుర్యోధనుఁడు ధర్మజుతోఁబోరి మూర్ఛిల్లుట	...	౩౫

కర్ణపర్వము — తృతీయాశ్వాసము

కర్ణుని రెండవనాఁటి యుద్ధము	...	౩౮
దుర్యోధనుఁడు కర్ణునకు సారథ్యంబు నేయుమని శల్యుని వేఁడుట	...	౪౦
త్రిపురాసుర వృత్తాంతము	...	౪౨
శల్యుఁడు కర్ణునకు సారథ్యముసేయ నియ్యకొనుట	...	౪౭
శల్యుఁడు కర్ణునిమనసు నొవ్వనాడుట	...	౪౮
శల్యుఁ డర్జును పరాక్రమం బుగ్గడించి కర్ణునిఁ జిన్నఁబుచ్చుట	...	,,
కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారము లుగ్గడించుట	...	౫౦
హంస కాకోపాఖ్యానము	...	౫౧
తనకుఁ గలిగిన శాపంబులు కర్ణుఁడు శల్యునకెఱిఁగించుట	...	౫౩
అప్పుడు తోఁచిన యుత్పాతములను శల్యుఁడు కర్ణునకుఁ జూపి చెప్పుట	...	౫౫
కర్ణుఁడు పాంచాలకుమారులఁ జంపుట	...	౫౮
కర్ణుఁడు ధర్మజుతోఁబోరి నొవ్వఁజేయుట	...	౫౯

కర్ణపర్వము — చతుర్థాశ్వాసము

భీముఁడు కర్ణుని మూర్ఛితుఁజేసి నాలుక గోయఁబూనుట	...	౬౨
భీముఁడు శ్రుతవర్మాది కుమారులఁ జంపుట	...	,,

విషయము

సంశప్తకు లొక్కమొగి నర్జునునిరథము నాఁగుట ...
అశ్వత్థామ యర్జునుతోఁ దలపడి పోరుట ...
కర్ణుఁడు పాండవసేనలపై భార్గవాస్త్రము ప్రయోగించుట ...
ధర్మజుని సేమంబరయఁ గృష్ణార్జును లాతని శిబిరమునకుఁ బోపుట ...
కర్ణుఁడు ప్రతికియుండుట విని ధర్మజుఁ డర్జునుఁ గినియుట ...
అర్జునుఁడు ధర్మజుతలఁ దఱుగ నుఁకించుట ...
ప్రతిజ్ఞాభంగము గాకుండ ధర్మజు దూఱుమని కృష్ణుఁ డర్జునునితోఁ జెప్పుట ...
కృష్ణునిమాటలచే ధర్మరాజు కలఁకఁ బోఁజి ప్రసన్నుఁడగుట ...

కర్ణపర్వము - పంచమాశ్వాసము

దుశ్శాసనుఁడు భీమునితోఁ బోరి మడియుట ...
భీముఁడు దుశ్శాసనవక్షము చీల్చి రక్తపానము సేయుట ...
కర్ణార్జును లొండొరులపై దివ్యబాణములఁ ప్రయోగించుట ...
కర్ణుఁడర్జునునపై సర్పముఖశరం బేయుట ...
అర్జునుఁడు ఘోరశర ప్రయోగ మొనర్చి కర్ణుని మడియించుట ...

శల్యపర్వము – ప్రథమాశ్వాసము

శల్యుఁడు దుర్యోధనునకు హితోపదేశము సేయుట ...
దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీతీరంబు చేరుట ...
దుర్యోధనుఁడు శల్యుని సేనాధిపతిగాఁ జేయుట ...

విషయము		పుటసంఖ్య
కురు పాండవుల పదునెనిమిదవనాఁటి యుద్ధ ప్రారంభము	...	౧౧
నకులుఁడు కర్ణపుత్రులఁ జిత్రసేనాదుల మడి యించుట	...	౧౨
శల్య భీమసేనుల గదాయుద్ధము	...	౧౪
ధర్మజాదులు శల్యునిపైఁ దలపడుట	...	౧౬
శల్యధర్మనందనుల ద్వంద్వయుద్ధము	...	౨౦
ధర్మజుఁడు శక్తిప్రయోగించి శల్యునిఁ జంపుట	...	౨౩

శల్యపర్వము — ద్వితీయాశ్వాసము

శల్యుచచ్చుటను లొక్కమొగి ధర్మజుఁబొదువుట	...	౨౬
ధృష్టద్యుమ్న సాత్యకులచే సాల్వుఁ జేనఁగుతోఁ గూడ మడియుట	...	౨౮
శకునిసహదేవు లాశ్వికసహాయులై ఘోరంబుగాఁ బోరుట	...	౩౧
దుర్యోధనుని మూర్ఖ్యంబుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట	...	౩౨
ఉలూకుఁడు సహదేవునితోఁ బోరి మడియుట	...	౩౫
సహదేవుఁడు శకునికిఁ ముత్తరించుట	...	౩౭
దుర్యోధనుఁడు ద్వైపాయనంబను మడువున డాఁగుట	...	౪౧
కృప కృతవర్మాశ్వత్థామలు దుర్యోధనునిఁ గని సంభాషించుట	...	౪౪
ధర్మరాజు మడుఁగున డాఁగియున్న దుర్యోధనుని దూఱనాడుట	...	౪౭
మడుఁగుననుండి దుర్యోధనుఁడు ధర్మజున కుత్తర మొసఁగుట	...	౪౮
దుర్యోధనుఁడు మడుఁగు వెడలి వచ్చుట	...	౫౦

విషయము

భీమదుర్యోధనుల గదాయుద్ధ మరయుటకై బలరాముఁ
డేతెంచుట ...

శల్యపర్వము — తృతీయాశ్వాసము

ప్రభాస తీర్థాభి వర్ణనము ...
చమసోద్భేద తీర్థప్రభావము ...
పాండవ దుర్యోధనులు రణరంగమునకుఁబోవుట ...
భీమదుర్యోధనులు గదలఁగొని ఘోరముగాఁ బోరుట ...
భీమదుర్యోధనుల తారతమ్యంబు శ్రీకృష్ణుఁ
డర్జునునితోఁ జెప్పుట ...
భీము గదాఘాతముచే దుర్యోధనుఁడు తొడలు విఱిగి
కూలుట ...
శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు సేయుట ...
అగ్నిదత్తంబైన యర్జునుని రథంబు కాలిపోవుట ...

సౌప్తికపర్వము — ప్రథమాశ్వాసము

ఉలూకుఁడు కాకములఁ జంపుట యశ్వత్థామగాంచుట ...
కృపాచార్యుఁడశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట ...
అశ్వత్థామ తనపూన్కి- స్థిరీకరించుట ...
శివుఁడు భూతాకృతియై యశ్వత్థామకుఁ బొడసూపుట ...
శివుఁడు ప్రత్యక్షమై యశ్వత్థామకు ఖడ్గ మొసఁగుట ...
అశ్వత్థామ నిద్రాపరవశుఁడగు ధృష్టద్యుమ్ను నిఁ జంపుట ...
అశ్వత్థామ యుపపాండవుల నుఱుమాడుట ...
అశ్వత్థామ పాండవశిబిరంబు వెడలి కృప కృతవర్మలఁ
గలియుట ...
అశ్వత్థామాది రథికత్రయము దుర్యోధనునిఁ గనుఁగొనుట ...

సౌప్తికపర్వము — ద్వితీయాశ్వాసము

విషయము		పుటసంఖ్య
తమవా రశ్వత్థామచే సన్యాయంబుగాఁ జెగుట విని ధర్మజాదులు చింతించుట	...	౨౪
ద్రౌపదీప్రేరితుండై భీముఁ డశ్వత్థామను పరిభవింప నేఁగుట	...	౨౬
ధర్మజార్జునులఁ దోడ్కొని కృష్ణుఁ డశ్వత్థామమీఁదికిఁ బోవుట	...	౨౯
అశ్వత్థామార్జునుల బ్రహ్మశిరోనామకాస్త్రము లాండ్రాంటిఁ దాఁకుట	...	౩౧
శ్రీకృష్ణుఁ డుత్తరగర్భంబు దగ్ధంబుగాకుండఁ జేయ నిశ్చయించుట	...	౩౩
భీమసేనుఁ డశ్వత్థామశిరోరత్నము ద్రౌపది కిచ్చుట	...	౩౫
కృష్ణుఁడు ధర్మజునకు శివప్రభావం బెఱిఁగించుట	...	౩౭
రుద్రుఁడు దేవతలుసేయు యజ్ఞముఁ జెఱుచుట	...	౩౯

స్త్రీపర్వము — ప్రథమాశ్వాసము


విదురుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సేయుట	...	౫
విదురుఁడు ధృతరాష్ట్రునకు సంసారగమనము తెఱఁ గెఱిఁగించుట	...	౭
వ్యాసుఁడు ధృతరాష్ట్రునకు దుఃఖోపశమనంబు సేయుట	...	౧౦
ధృతరాష్ట్రుఁడు సపరివారముగాఁ బాలికలనికిఁ బోవుట	...	౧౧
కృపుఁడు గాంధారి నూరార్చుట	...	౧౩
ధర్మరాజు తమ్ములతో ధృతరాష్ట్రునొద్దకుఁబోవుట	...	౧౪
ధర్మజుని శపింపఁబూనిన గాంధారిని వ్యాసుఁ డుపశమింపఁజేయుట	...	౧౬
భీముఁడు వినీతుఁడై గాంధారికిఁ బ్రత్యుత్తర మొసఁగుట	...	,,
పాండవులు కుంతియొద్దకేఁగుట	...	౧౯

స్త్రీపర్వము — ద్వితీయాశ్వాసము

విషయము		పుటసంఖ్య
గాంధారి పాలికలనుజూచి కృష్ణునితోఁజెప్పి దుఃఖించుట	...	౨౧
దుర్యోధనుని కళేబరముఁగాంచి గాంధారి విలపించుట	...	౨౨
గాంధారి యభిమన్యు కళేబరముఁగాంచి దుఃఖించుట	...	౨౫
సైంధవు కళేబరముఁజూచి గాంధారి దుఃఖించుట	...	౨౬
శల్యునికళేబరము గాంచి గాంధారి దురవిల్లుట	...	౨౭
గాంధారి శ్రీకృష్ణునకు శాపంబొసఁగుట	...	,,
కర్ణుఁడు తనకొడుకని కుంతి ధర్మ్మజున కెఱిఁగించుట	...	౨౯

భీష్మ పర్వము

ప్రథమాశ్వాసము



శ్రీరామచంద్ర, యాశ్రితవార్ధిచంద్ర, । చారు నిర్మలగాత్ర, శశి సూర్యనేత్ర,
పంకజగర్భసంభవ భవప్రముఖ । కింకరార్చిత, దశగ్రీవసంహార,
అర్ణవదర్పాపహార, యా కుంభ । కర్ణాది రాక్షస ఖండనోద్దండ,
ఖండేందుధర చాపఖండనచండ, । కాండ సమగ్ర, యాఖండలవినుత,
దశరథరాజనందన, సార్వభౌమ, । అనదృశకీర్తి దిగంత విశ్రాంత,
పరమాత్మ, తారకబ్రహ్మస్వరూప, । గిరిజనన్నుత, జానకీచిత్తచోర,
శరణాగతుని నన్ను జాల రక్షించి । వరుసతో వినఁగ జేవా! చిత్తగింపు.

జనమేజయుఁడు తొల్లి సకలభారతము । మునివల్లభునిచేత ముద మొప్ప వినుచు
వరుస నుద్యోగపర్వము విన్న కైనుకఁ । బరమహర్షుతోడఁ బలికె నక్కథకు :
"అనఘాత్మ, మాతాత లట్లు సంగ్రామ । మొనరించుతొలుకునై యుద్ధోర్వి గదిసి
తరువాత నేమివర్తనము గావించి? । రెఱిఁగింపవే! నాకు నింతయు." ననిన
జనమేజయునకు నై శంపాయనుండు । వినిపింపఁదొడఁగె నా వృత్తాంతమెల్ల:
"కౌరవ పాండవాగ్రణు లివ్విధమున । భూరి కురుక్షేత్రమున దండు విడిసి
సమరసన్నాహంబు సమహార్చుచోట । క్రమముతో నిట నంబికాతనూభవుఁడు
గాంధారియును దానుఁ గనకపీఠమున । సంధిల్లఁ గూర్చుండి సంజయుఁ బలికె :
"జూదంబె వాదమై నుతుల కీరితి । భేదమై యంతలుపెట్టెఁ జూచితివె!
మారి వచ్చినప్పుడే యక్కటా సంధి । యరుదారఁ జేయలేఁ డయ్యె రారాజు.
పాండవోత్తములకుఁ బద్మవత్రాక్షు । దండ గల్గుట కొంత తలఁపలేఁ డయ్యె.
ఏ నుపేక్షింపఁగా నిట్లయ్యె; నొకఁడు । మానుపనేర్చునే మఱి కర్మఫలము."

ధృతరాష్ట్రుని కడకు వేదవ్యాసుఁ డరుదెంచుట

అనునంత సచటికి నరుదెంచె నమర । మునివంద్యుఁ డా వ్యాసమునివల్లభుండు.
కడునొప్పు నీలమేఘముఁబోలెఁ బల్ల । జడలు బాలార్కుని సఖ్యంబుసేయ
పుణ్యతీర్థోదక పూర్ణ పుష్టైక । గణ్యకమండలు కరమున వెలుఁగ
దండధారుని సముద్దండ గర్వంబు । దండింపఁగల యోగదండంబు దాల్చి
చనుదెంచి యమ్మహీశ్వరునిచేఁ బూజ । లనువారఁ గైకొని యర్థి నిట్లనియె :

"కాలంబు డగ్గఱెఁ గాన భూపతుల । కాలంబు సమకూరెఁ హాస్తిపురీశ!
కురురాజు తన వృథాకోపంబె కాని । పరబుద్ధి వినఁడు నిర్భర గర్వరేఖ.
మీమిచేయఁగవచ్చు నిది యీశ్వరాజ్ఞ । యోమహీనాథ, నీవుఱక చింతిలకు.
బలనొప్ప నిట్టి చుర్వహానంగరంబు । లెలియఁ జూచెదనన్న దృష్టి నీకిత్తు.
ఆవాంఛ గలిగిన నడుగు వరమ్ము । నీ." వన్న మునితోడ నృపుఁ డిట్టులనియె :
"ఎక్కుడుం వాంఛచే నిట్టిఘోరాజి । చక్కఁ జూడఁగనోప నంయమితిలక!
అన్నదమ్ములు భూమికై పోరిరనఁగ । విన్నవారలకెల్ల వెంగెంబుగాదె!
ఈ వరంబొల్ల నా కితరొక్క-వరము । దేవ, యీయవె! కృపాదృష్టి గల్గినను.
పాండవ కౌరవ ప్రథనవర్తనము । లొండొండ విపరింప నోకనిఁ జూచింపు."
అనిన ననూన్మని కృపార్ద్రచిత్తమున । ఘను నంజయునిఁజూచి కరువేడ్క-ఁ బలికె :
"అనిలోనికేఁగి నీవరుదెంచి పతికి । వినిపింపు మచ్చటి విషమెల్ల దెలియ.
ఆ రెండు లెగలవా రాడు వాక్యములు । వారి వర్తనములు వారి యెన్నికలుఁ
గలుగు రహస్యప్రకార భాషణలు । వలయు దివారాత్రినర్తన స్థితులుఁ
దలఁచిన మాత్ర నంతశ్శీమలోనఁ । దెలియునట్లుగ నీకు ధీర, యిచ్చెదను.
మఱియు నయ్యాజిఁగ్రుమ్మఱి మహాయుధము । లెటియఁ డాఁకకయుండ నిత్తువరంబు.
నమరవీక్షణకాంక్షఁ జనుదెంచు సురల । గముల రూపములు వాక్యములుఁ జిత్తములు
భావంబులను దేటపడునట్టి లెఱిఁగి । వేవిధంబుల మనోవేగంబు నిత్తు."
అని సంజయునకు మహావరంబిచ్చి । చనియె నహ్నిని స్వేచ్ఛావిహారమున.
అంత సంజయుతోడ నంబికానూనుఁ । డెంతయుఁ బ్రీతితో నిట్లని పలికె :
"చూచితే! కురు పాండు సుతుం లకారణము । భూచక్రమునకునై పోరుచున్నారు.
ఇదిగాక తొంటిభూమిశులు నిట్లు । మది మది నవనికై మత్తులై పోరి
పృథివిఁ గూలినవారు పె క్కని విందుఁ । బృథివీ నెట్టి విశేషబృందంబు గలదో?
యిది నాకుఁ దెలియు నీవెఱిఁగింపు." మనిన । నదమల వాక్కోషి సంజయుఁ డనియె :

సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిణామంబు చెప్పుట

"జానొప్ప సీధరాచక్ర విశేష । మేనెంతవాఁడ నీ కెఱుఁగఁజెప్పఁగను.
ఖిన నా యెఱిఁగినయంత చెప్పెదను । మానవేశ్వర, విను మహిమహత్త్వంబు.
నానాప్రకారమై నడచు చరాచ । రానీకములు భూమి నవతారమందు;
నిండె వర్ధిలు వెవ్క- నిండె యడంగు; । నండేహమే భూమి సకలంబు తాన.

ఆరసిచూడఁగ శబ్ద మాకాశగుణము ; । పరగు మారుతము శబ్దస్పర్శములను ;
చూడి శబ్దస్పర్శ రూపగుణంబు । లాటపట్టెయుండు నాతేజమునకు.

రుచిర శబ్దస్పర్శ రూపరసంబు । లుచితంబులై యుండు నుదకంబునకును.
ఇన్ని గుణంబులు నెనఁగ గంధంబు । వన్నెయై యొప్పారు వసుధకు నెవుడు.
అదిగానఁ బంచభూతాధికం బనఁగఁ । బొదలిన యాక్షోణిఁ బొగడ నచ్చెరువు.
మేరువనంగ భూమిధరంబొకటి । భూరి భయంకరాద్భుత పుణ్యభూమి.
వివరింపఁ బదియారువేల యోజనము । లవనిఁ గ్రుంగిన పాద మమ్మేరువునకు.
ప్రాభాతంబుగ నెసుబది నాల్గువేలు । యోజనంబులు దాని యూర్ధ్వభాగంబు.
అట్టిమేరువు దక్షిణాంగంబునందుఁ । బుట్టి నిత్తాల జంబూనృపతి యొకటి,
దివ్య తేజోభాగ్యదీప్తుల నడరు । నవ్యనుదర్శన నామకంబునను.
విస్తారమై రెండువేలు నేనూరు । ప్రస్తుత యోజన ప్రఖ్యాతి పొడవు.
దానిపండులు మహీస్థలి మహానినద । మై నిరతము రాలి యవియుచునుండు.
ఆ రస మ్మొక్కయేరై మేరువునకు । భూరి ప్రదక్షిణంబుగ నేఁగుదెంచి
పొనర నుత్తర కురుభూములు చొచ్చి । వనధిఁ గూడుటఁజేసి వసుధేశతిలక !
భూమి నత్తటిని జంబూనది యయ్యె ; । ఆ మహానది సోఁకి యచటఁ బైఁడియ్యె.
జంబూనదీతోయ సంసర్గమహిమ । జాంబూనదఖ్యాతి సంధిల్లె బసిఁడి;
కానదీతోయంబు లానిన మనుజ । లేనాశమును జెంద రెఱుఁగరు ముదిమి.

. . . . । ... ...

ఇట్టిది సర్వమునకు హేతువై పరఁగు । నట్టి జంబూమహీజాఖ్యానమునను
బూలిచె నిద్దివి జంబూద్వీప మనఁగ, । వెలసె సుదర్శనద్వీపంబు ననఁగ.
మొదలను లవణసముద్ర ముద్రితము । ఇది కడునొప్పారు నేమి చెప్పెడిది.
ఓ దేవ, యీదీవి కుత్తరసీమఁ । బ్రోది గల్గిన మేరు భూధరంబునకు
నిటుఁ బ్రదక్షిణముగా హేమకూటంబు । నట నిషధంబు హిమాచలేంద్రంబు
శ్వేతపర్వతమును శృంగవంతంబు । నాతరువాత నీలాద్రియు నమరు.
ఇట్టిది శైలములకు నెల్ల రాజనఁగఁ । బట్టు గల్గిన మేరుపర్వతాగ్రమున
మునులుఁ గిన్నరులుఁ గింపురుష గంధర్వ । ఘన సిద్ధ సాధ్యాదిక్పతు లాదియైన

.. గుణంబు. 2. భూతాత్మకం 3. నుత్పాత. 4. దిక్పతులు నాదైన. (మూ)

దేవయోనులు మహాదివ్యసౌఖ్యముల । నేవిధంబుల [illegible]
మొనగట్టి తత్ప్రాంతమునఁ గణ్ణకార । వనమున సకలదేవతలును [illegible]
హిమశైలపుత్త్రీసమేతుఁడై శివుఁడు । వివిధసౌఖ్యంబుల [illegible]
మొదల జంబూద్వీపమునఁ గలయట్టి । వనముల [illegible]
కర మొప్పఁ దొమ్మిది ఖండంబు లగుచు । [illegible]
ధరణీశ, శృంగవంతము మధ్యసీమ । [illegible]
కీర్తి కెక్కిన శ్వేతగిరిప్రాంత పుణ్య । [illegible]
తగిలి నీలాద్రి కుత్తరదక్షిణములు । [illegible]
జగదేక దేవతాస్థానమౌ మేరు । [illegible]
లాలిత కేతుమాలాఖ్యవర్షంబుఁ । [illegible] భద్రాశ్వవర్షము [illegible]
ఉరుతర హేమకూటోత్తరమందు । హరివర్షంబు [illegible]
నరి హిమవంతు పార్శ్వములఁ గింపురుష । వర్షంబు భారతవర్షము [illegible]."
అనిన సంజయుఁ బల్కె నాంబికేయుఁడు : । "వినవయ్య ధృతరాష్ట్ర! [illegible]
జలనిధులను సమస్తద్వీపములను । వెలయు ప్రభావంబు [illegible]."
నావుడు నతఁడు భూనాథునిఁ బలికె : । "[illegible]
కీర్తైన లవణవారిధి నట్టనడుమ । భూమి విఖ్యాత జంబూద్వీప [illegible].
మొదల నిక్షుసముద్ర ముద్రితంబగుచుఁ । [illegible]
తేనియ మున్నీరు తిరిగి కొల్వఁగను । ధీనిధి శాల్మలీద్వీప [illegible].
భూపాల, ఘృతమహాంభోరాశి నడుమ । దీపితంబగు కుశద్వీపంబు [illegible].
దధి మహాంభోరాశి తను జుట్టికొలువ । నధిప, క్రౌంచద్వీప [illegible].
క్షీరవారాశి వేష్టితమై నిధాన । గౌరవంబగుచు శాకద్వీప మమరు.
అరుదైన శుద్ధోదకాంబుధి తన్ను । దిరిగి రాఁ బుష్కరద్వీపంబు దనరు.
అమర నెన్బదివేలు నాల్గూరు యోజ । నములు జంబూద్వీప [illegible]
ధీర, చూడఁగ దాని ద్విగుణప్రమాణ । ... ...
మన శాల్మలీద్వీప మధికమై పరఁగు । ... ...
తెగువమై శాల్మలీద్వీపంబుకంటె । ద్విగుణమై విను కుశద్వీపంబు దనరు.

* 'జంబూద్వీపము' కర్త అధ్యాహార్యము.

దానికి రెట్టియై తనరారుచుండు । జాంబూప్లక్షాను గ్రౌంచద్వీపభూమి.
అందుకు నినుమడై యలరారు నెపుడు । క్రందుకొనంగ శాకద్వీప మధిప!
ఈరీతి నొండొంటి కెక్కుడై పుణ్య । సారమ్ములై మహాసౌఖ్యమ్ములగుచుఁ
బరఁగు నీదీవులఁ బర్వతమ్ములును । వర పుణ్యనదులును వస్తు సంఘములు
ధనధాన్య వస్తు వితానంబు దివ్య । మునులు దేవాలయంబులు ననంఖ్యములు.
అంతకుఁ గర్తయు [1]నాప్రహర్తయును । శాంతచిత్తుండైన నశ్వేశ్వరుండు
డాకొన్న కపట నాటకసూత్రధారి । వైకుంఠపతి భక్తవత్సలుం డెపుడు
నగణిత కనకమయంబైన యట్టి । ... ...
భూతప్రభూతముల్ పుణ్యాష్ట చక్ర । చేతో జవప్రభాంచిత శకటమునఁ
గమలావినోద ప్రకార పరాయ । ణమునఁ గృపామూర్తి నటియింపుచుండు."
అనిన నద్భుతమంది యటఁ దలనూఁచి । జనపాలవరుఁడు సంజయున కిట్లనియెఁ :
"కొంచెంబులోపలఁ గొంచెమీ వరున ; । మించుకనేల తా రిందేలపలసి
రణమిట్లు చేయఁ గౌరవ పాండవులకు । గణుతింప నగుఁబాటు కాదొకో తమకు!
లుబ్ధబుద్ధులొకింత లోఁగరుగాక । లబ్ధమెయ్యది బంధులను జంపుకొనఁగ?"
ననిన సంజయుఁ డను : "నక్లేల దేవ! । విను మింతయును నీకు విస్తరించెదను.
ధర లుబ్ధబుద్ధి నీతనయుఁడేకాని । యరయఁ బాండవులకు నత్యాశ లేదు.
నీబుద్ధి హరిబుద్ధి నీతి నైకొనక । సాబలు కఱపుచే హతి దెచ్చుకొనియె.
వారు పూనికదీర్చి వచ్చినఁ గొనక । వారక తా బలవంతుఁడు వోలె
భువిలోని తగవునఁ బాసఁగ వారలకు । సవరాజ్య మిాకున్నఁ జంపకుండుదురె!
అట్టుండె నీవర్తమందు వర్తించు । నట్టి విభూతి పాయక యెఱింగింతు.
మలయాశ్రేలయు ఋక్షవంతము వింధ్య । యలమహేంద్రము పారియాత్రాచలంబు
తగుసహ్య ఋక్షవంతములన గోత్ర । నగము లేడు చెలంగు నరనాథతిలక!
ఇందు నానాధాన్య హేమమాణిక్య । సందోహములు ఘటించఁగ ననువగును.
తగరంబు గంచును దామ్రంబు నినుము । దగు గంధ వస్తుసంతతి యిందు దొఱకు.
గంగయు సరయువుఁ గావేరి పెన్న । తుంగభద్రయు శతద్రువు తామ్రపర్ణి
తమస నర్మద వితస్తయు విపాశయును । యమున శోణోదయు సేకామ్రయు ననఁగఁ

---

1. నాపహర్తయుఁ బ్ర. 2. బుద్ధుల కింత లొంగరు (మూ).

దలఁచినమాత్రఁ బాతకరాశినెల్ల । నలియఁజేసెడు పుణ్యనదు లనేకములు.
కాంచి శ్రీశైలంబుఁ గాశి వెండియును । సంచిత పుణ్యదేశము లనేకములు.
గాంధార కాంభోజ గౌళాంగ వంగ । సింధు కర్ణాట కాశ్మీర సౌరాష్ట్ర
పటు విదేహ త్రిగర్త పాండ్య సింహాది । ఘటిత దేశము లిందె గలవు భూపాల!
వరుస నష్టాదశవర్షంబు లందు । వర పుణ్యసతులును వారకాంతలును
గమనీయ రూపలేఖా విలాసముల । నమరుదు రిందు నేమని చెప్పవచ్చు!
కావున దీనికై క్షత్రియవర్గ । మేవిధంబునఁ బోర కేల మానుదురు?
అన్నదమ్ములు తండ్రి యస రెత్తిపోయి; । యెన్నికఁ బోరాడి యేలుము ధర్మ.
ఆదిగాన మనవార లవనికై యిట్లు । ఎదిరి పోరాడుట యెగ్గుగా దనకు!"
అనిన సంజయుని వాక్యములకు మెచ్చి । మనుజేశుఁ డతని సహ్యునించి పలికె:
"రమణ, నీవింకఁ గౌరవ పాండు సుతుల । సమరంబుఁ జూచి యచ్చటి విశేషములు
వినిపింపు మాకును విశదంబుగాఁగ." । అనుటయు సంజయుఁ డాప్రొద్దె యరిగి
వది దివంబులు భీష్ము బవరంబు చూచి । పదునొకండవనాఁడు పతిఁ గానవచ్చి
యతని యంఘ్రుల నుత్తమాంగంబు మోపి । సతులు భీతిల నొక్కజాము వాపోయి,
యిదియేమి సంజయ, యిదియేమి యనఁగఁ । బదరి భీష్మునిపాటు పతితోడఁ జెప్పె.

భీష్మ మరణమువిని ధృతరాష్ట్రుఁడు పలవించుట

చెప్పినఁ "బిడుగాటుచే" నద్రిగూలు । చొప్పునఁ బడి మూర్ఛసోకుగాఁ గూలి,
హాహాధ్వనులతోడ నంగనలెల్ల । నోహాటించిన శిశిరోపచారములఁ
గొంత దెప్పిరియు డగ్గుత్తికవెట్టి । యంతంత నాతఁ డిట్లని ప్రలాపించె:
"హా జాహ్నవీసుత! హా లోకమిత్ర! । హా జగన్మల్లతలీల! హా శౌర్యలోల!
హా [1]సోపకులచంద్ర! హా కౌరవేంద్ర! । హా సాధుగుణనక్ష! హా విష్ణుభక్ష!
ఎవ్వండు నినుగూల్చె! నెట్లు గూలితివి! । ఎవ్వఁడు రక్షించు నింకఁ గౌరవుల!
భృగురాము గెలిచిన భీసవెందుఁబోమె! । పగరగెల్చిన బాహుబల మెందుఁబోమె!
ప్రకటిత శత్రువంపద యెందుఁబోయె! । అకట! పాండవార్థి నడఁగితే భీష్మ!
వలఁపైన శాత్రవ ప్రాణవాయువుల । నెఱిఁ బ్రజ్వరిల్లెడి నీప్రతాపాగ్ని
కాంతేయ కరముక్త కాండవర్షమున । నింతటిలో నాఁటె నేమినేయుదును!
బొంపగ నాకెవ్వరు బుద్ధిచెప్పెదరు! । వసుమతి నింక నెవ్వనికి మ్రొక్కుదును!

1- సోమ. (మూ)

ఇల జాహ్నవీ వంశ మింక నెక్కఁడిది ! । తలఁప జూదంబకదా యింతచేసె !
వడి నిన్ను జంపినవాని చేతులకు । నడరిన కురుసేన లడ్డమే తండ్రి !"
అనియేడ్చి మఱియు నిట్లను సంజయునకు : । "అనఘాత్మ ! యింతసత్యమె భీష్మపాటు !
భ్రమపుట్టి తప్పఁజెప్పవుగదా నీవు ! । సమరోర్వి నతఁడేల సమయు నల్పమున !
కాదేని శౌరి చక్రము నై పవలయు ; । కాదేని శివుఁ డుదగ్రతఁ గూల్పవలయు !
ఒండేని సతఁ డేయకుండెనో గాక ! । ఖండింప1నెట్లోపు గాండీయు నొకఁడు !
సైంధవుం డెటపోయె ? శకుని యేమయ్యె ? । గాంధారికొడుకు లెక్కడనుండి రవుదు ?
గురుఁడు తోడ్పడఁ డెట్లు ? గురుతనూజాది । కురుసేన లతని దిక్కును జూడరైరె ?
భూభుజోత్తముఁడుఁ గృపుండు నేనైరి ? । ఏభంగిఁ బోరాడి నిరువాగు నవుదు ?
బవరంబు నాకు నేర్పఱుతుఁగా." కనిన । నవనీశుతోడ నట్లనియె సంజయుఁడు :

యుద్ధవిశేషములను సంజయుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట

"ఏమనిచెప్పుదు నిభపురినాథ ! । ఈ మహాసంగ్రామ మెట్లు వర్ణింతు !
భారతయుద్ధంబు భక్తితో విన్న । వారికిఁ బుణ్యంబు వర్ధిల్లుచుండు.
మునుపు వేదవ్యాసముని కృపఁజేసి । వినిపింప నే నీకు విస్తరముగను.
అనఘాత్మ, వినుము నిన్నా రాత్రి వీడు । కొనిపోయి నీపెద్దకొడుకు వేలంబు
చొచ్చితి ; నపుడు నీసుతుఁడు శోల్విచ్చి । మెచ్చుగా బీరంబుమీఱఁ దనున్నాఁడు.
హితులు మంత్రులుఁ బురోహితులుఁ దీర్ఘరుఁ । మతిమంతులఖిలసామంతులుఁగొలువఁ,
దటిమి మృత్యువునై నఁ దండ్రులు పెటికి । విఱుగఁదోలెడిపాటి వీరయోధులును,
గణుతింప నిఁద్రునిఁ గైకొన నట్టి । మణి సువర్ణ కిరీట మకుట నర్థనులు,
భద్రాత్ముఁడగు వీరభద్రునికంశు । కాద్రభీకరు లతిరథ సమరథులు,
శలుఁడు శల్యుండు సత్యోత్తమ కృపుఁడు । కలశసంభవుఁడుఁ గేకయులు సైంధవుఁడు
దండనాథులుఁ ద్రిగర్తులను దుశ్శాస । నుండు శ్లాఘ్యాక విక్ర్ణులుఁ జేరికొలువఁ
జామరద్వయముచే సాభ్రూజ్వలఖ్ఞ్మ । తామరతంపనై తన్నాశ్రయింప,
'కడియ కొత్తకు సముఖావాహో' యనుచు । నదటు 3సందడి వేత్రహస్తులు జడియఁ,
గొలువున్న వేళ నా కురురాజుఁ గాంచి । తలకక యేను బాదములకు నెఱఁగి
కొలిచియుండితి ; నంతఁ గురుకులేశ్వరుఁడు । పలికె దిగ్దేశభూపతుల నీక్షించి :
"నరనాథులార, పాండవులకు నుసకుఁ । గరము భీకరమైన కదనంబు గలిగె.
ఇట్టిరణంబులో నీభీష్మునిఁ డరులఁ । బట్టి చంపఁగఁ జలపట్టియున్నాఁడు.

1. నెట్లోప్పు 2. క్రొవ్విచ్చి. 3. సందుల. (మూ).

ఉగ్రుఁడైన శిఖండి నొక్కనిఁ జంప. [1]సుగ్రహమునఁ బొండుసుతులఁ జంపెఁడిని.
కావున మన మా శిఖండి మర్దనము । గావింపకుంటఁ కార్యమూ తలఁప!
వీమరియుండ[2]రా దిందఱుఁ గూడి । నేమించి యాశిఖండినె చంపవలయు.
అతిజతనముమీఱి సంగనాపూర్వ్వ । క్షితి భీష్మ్మఁజేర[3]నిచ్చిన పని తప్పు.
రక్షచాలని మృగరాజేంద్రుమైన । భక్షింప దే! నక్క బ్రతికితి ననుచు.
మదమెత్తి బెబ్బులి మఱచి నిద్రింపఁ । బొదివి తా గొజ్జెయినఁ బొరిగొనకున్నె!
ఇతనిఁ గాచిన నితఁ డెల్ల యోధులకుఁ । బ్రతిలేని నర్వాంగ రక్షయూఁ గాదె!"
అని చెప్పి "యెల్లి రేపఁజేయంగ । ఘనతర నన్నాహ కలితుఁలై రండు
పొం" డని యనిచి భూభుజుఁడు లోపలికిఁ । జండ వేత్రకర ఘోషములతోఁ జనియె.
అంత నూర్యోదయంబైన భీష్ముండు । సంతోషమున రణోత్సాహంబు మెఱసి
కాలక్రియలు దీర్చి కాంచన రత్న । లాలిత భూషణాలంకారుఁ డగుచు
ధళధళాయితమాన తప్త సువర్ణ । మిళిత వక్త్రము మేన మెండుగాఁ గట్టి
శరచాప కవచాది సన్నద్ధుఁడగుచు । ఖర కర ప్రతిమాన ఘన తేజ యమర
వెడలెఁ గౌంతేయుల విజయంబుగోరి । తడయక భటకోటి తనుఁజేరి కొలువ.
అప్పుడు రారాజు సకలభూవిభులుఁ । దప్పక సంగరోత్సవమెల్ల మెఱసి
తమ తమ బలములుఁ దమ తురంగములుఁ । దమ మత్తగజములు దట్టమై నడువ,
భేరీ ధణంధణ పృథుల ఘోషముల । చే రౌద్రమై దిశల్ చిల్లులుపోవ,
[4]ఱుఱుకు రథంబులు నొక్కొక్కయూరి । పఱపునఁ దముఁజేరి పదిలమై నడువ,
మెఱపుల తళుకునా మెఱయు పట్టెములుఁ । దఱుమైన బరిగోల దళములుఁ జెలఁగ,
నసదృశ ప్రభలు దైవాఱఁ గైసేసి । వెస దండనాథుని వెనుకొని చనిరి.
కౌరవపతియు సంగరకుతూహలము । చారుముఖాబ్జప్రసన్నత దెలుప
సుతులు సోదరులును జుట్టాలు సఖులు । హితులు మంత్రులుఁ దన్ను నెలమి సేవింప,
జండతురంగ హేషారవంబులును । దండియూ కరిబృంహితములు నుబ్బెసఁగ,
ననుర క్తి సేశాదశాక్షోహిణులును । దన కేతనచ్ఛాయఁ దగిలిరాఁ గదలె.
మఱియుఁ గాంచనరత్న మయరథంబెక్కి । మెఱసె సంగరమున మేటి ద్రోణుఁడును.
వృత్త చక్ర[5]హయోగ్ర వృషభాఖ్య కేత । నోత్తమ ఘనరథంబానర నాకృపుఁడు,

1. సంగ్రామమున. 2. లేదిందఱు. 3. వచ్చిన. 4. నూరకరథంబు లొక్కొక్కవూరి
5. హయంగ. (ఊ)

మణి సింహలాంగూల మహితధ్వజంబు । ప్రణుతినొప్పెడు మహారథుఁడు ద్రాణియును,
అతుల వరాహధ్వజాతపత్రములు । వితతుఁడై రణకావేది సైంధవుఁడు,
శ్రీకర భూషణాంచితుఁడై గభీర । భీకరస్ఫూర్తి శోభిల్లు శల్యుఁడును,
దూరీకృతారాతి దుశ్శాసనుండు, । భూరివిక్రముఁడైన భూరిశ్రవుండు,
ఘనప రాక్రముఁడు త్రిగర్తనాథుఁడును, । అనఘవర్తనులు విందానువిందులును,
శూరులు బాహ్లీక సోమదత్తులును, । ధీరుఁడు మాహిష్మతీనాయకుఁడును,
మరు గౌళ కర్ణాట మగధ కాంభోజ । నరనాయకులును, గాంధారభూపతియు
ననువారు వీరు మహారథోత్తములు । ఘనతర సుభట సంకలితులై కదలి
నాగకేతనుని ముందట వెనుకఁ బార్శ్వ । భాగంబులను గూడి పయనమై చనిరి.
ఈరీతి నా కౌరవేశు సైన్యములు । ఘోరమై ఖరిఁ గూడుకొని దిక్కులద్రువ
ఘన శతకోటి ముద్గర శూల ముసల । ధనురస్త్ర కుంత గదాదండ నఖర
పరశు తోమర భిండివాల చక్రాది । గురుతరాయుధ పంక్తి గుంపులై నడవఁ,
బ్రభయకాలాంబుద పటల ప్రమాణ । ఫలకసంఘంబు లుద్భటమై చెలంగ,
జనపాల రత్న కాంచన సముజ్జ్వలిత । ఘన కిరీటప్రభా ఘన తేజ మలర,
నురలకై ననుఁ దేరిచూడంగ రాక । కర ముగ్రమై యుండె ఘనధూళి పొదలి.
మఱియు భూషణ [1]వజ్రమహిమ హంసముల । తెఱఁగైన, హరినీల దీధితుల్ భృంగ
మాలికాకృతి నొప్ప, మాణిక్యకాంతి । జాలంబు పద్మవిశాలత దెలుప,
కురుసేన తామరళులని చందమునఁ । బరికింప నొప్పె భూపా! యేమిచెప్ప.

భీష్ముఁడు నిజయోధుల కుత్సాహంబు గలిగించుట

చని చని యీరీతి సంగ్రామభూమి । గని యందు విడియుచో గాంగేయుఁ డపుడు
తప్పక నిఖిలభూధవులను వరుస । రప్పించి యిట్లను : "రాజేంద్రులార!
జాలినిబడి యింటఁ జచ్చుటకంటెఁ । బోలఁ గురుక్షేత్రమునఁ బడుటొప్పు.
ఆజిఁ గూలుట సహస్రాశ్వమేధంబు । లోజఁ జేయుటగాదె యుర్వీశ్వరులకు!
నాఁ డన్నమాటకై నాతోడి కినుక । రాఁడయ్యెఁ గంటిరే! రాధేయుఁ డనికి.
పొనర నేలికసొమ్ము బుక్కాముగాఁగఁ । దిని పోటుతరుతాత దేరకాడయ్యె.
తాను రాకుండినంతన నాకుఁ గార్య । హాని పుట్టెడునొకో! యాజివధ్యమున.
తనుఁ దోడుగోరునే! తటినీసుతుండు । ఘన భార్గవాస్త్ర విఖ్యాత కోవిదుఁడు.

1. వ్రజ.

అంధకారముఁ జింప నర్కుండు కుముద । బంధుని తోడ్తసవడునె! యెంతైన.
అట్టుండె మీసైన్యమంతయు నిపుడు । గట్టి మొగ్గరములుగాఁ దీర్పుఁ" డనుచు
ననిచిన వారు సాహసభాషలాడి । చనిరంత నాత్మీయసైన్యంబులకును.
అట్టిచో గాంగేయుఁ డధిపతిఁ జూచి । పుట్టిన భయమెల్లఁ బోవ నిట్లనియె:
"కార్యవ్య, వెఱవకు; కొంతేయవరుల । ఘోరాజిఁ గూల్చి నీకును జయంబిత్తు.
ఒకనాఁటి వేవుర నుగుకాంతి రత్న । మకుటవర్ధనులఁ జంపక జోకువిడువ.
నిజము పార్థులఁ జంపి నీచేత నుర్వి । ప్రజల నేలింతు నాపలుకు పాలింపు."
ననిన నంతోషించి యహికేతనుండు । తన దండనాథుఁ గీర్తనచేసి పలికె:
"నేడుగదా భీష్మ, నీ ప్రతాపాగ్ని । వేడిమి నాతోడ వెడలనాడితివి.
తొలుతఁ గార్యము[1]చెప్పి తుదముట్ట దానిఁ । దలఁగొనుచెల్లఁ బెద్దల రీతిగాదె!
హరిహర బ్రహ్మాదులైన దేవతలు । పరిగణింతురు నీప్రభావవర్తనులు.
దానికిఁ దగఁ బొండుతనయుల గెల్చి । పూనిక నాకీవె భూమి యంతయును."
అని వెండియును బల్కె: 'ననఘ, యీసేన । గరువై నయట్టి వ్యూహంబువన్నింపు."
నావుడు నద్దండనాథుఁ డవ్విభుని । యానతి వహియించి యతిసంభ్రమమునఁ
దవిలి ద్రోణుఁడుం దానుఁ దాలకేతనము । నవవేదికాకేతనముఁ దేజరిల్ల
బలముల మెలఁగి యేర్పఱిచి యేర్పఱిచి । సొలపక సేటిపోఁజులు దీర్చి తీర్చి
తూర్పు పిఱుందుగా దొరలను నునిచి । దర్పించి మొనలముందటఁ దాను నిలిచెఁ
బడమర మొగమైన భానుండుపోలెఁ । బడ[2]నాయితంబైన పండునుబోలె.
వలపటఁ గృపుని నశ్వత్థామ నునిచి । నలచి దాపటఁ గృతవర్మ క్షుద్రపుల
వడి వెన్క భూరిశ్రవసుని బాహ్లీకు । నడుమఁ గుమార్ల్తతో నరపతి నునిచి,
యతనినియుందటఁ బ్రతిజ్ఞాశీలుఁడైన । యతివీరు సంశప్తకాధీశుఁ బెట్టి,
మఱియు సామంతుల మగఁటిమి భటుల । దరువాతగా నిల్పి తగిన తావులను
గొలదిరిగానని యేనుఁగులకుఁ దేరులను, । బొలివోని యారథంబులకు గుఱ్ఱముల,
నాయుత్తమాశ్వంబులకు విలుకాండ్ర । నాయుధంబులవారి నట నిల్వఁ బనిచి,
మానుషవ్యూహంబు మానుషాలోక । నానంద భయరౌద్రమైయుండఁ బన్ని,
నిజము దీనికి నిది నిర్ణయంబనుచుఁ । బ్రజల నియోగించు బ్రహ్మయుఁ బోలె
నందఱి నియమించి యూహావిశాలుఁ । డై గాంగేయుఁ డొప్పె.

---

1. వప్పి తుదిముట్టెనేని. 2. నాయతము. 3. గా నియ్యేనుఁగులకు. (మూ)

ఇట్టి రాజప్యూహ మొనఁజి నణఁచఁ । బుట్టెనో యని భీతిఁబుట్టి లోకులకు.
అది లోకములమ్రింగ నథవుండు తెఱచు । వదనంబుఁబోలె నుజ్జ్వల భీమరేఖ.
కనుఁగొనవచ్చిన ఘన సిద్ధ సాధ్య । దనుజ గంధర్వ విద్యాధరాధిపులు
ఆసేన కడగట్టు హాణము గంభీర । మానంభ్రమముఁ జూచి యాశ్చర్యపడిరి.

పాండవయోధులు యుద్ధమునకు వెడలుట

అటమున్న ధర్మరా జతివై భసమునఁ । బటహా భేరీ భూరి భాంకార మడరఁ,
దుహినాంశు శిలఁ బెక్కు శోదిగో యసఁగ । బహుభంగి ధవళాతపత్రములు వెలుఁగ
నురుభాగ్యమునఁ దన్ను నూరులం తేసి । ధరణినాయకుల రథంబులు గొలువఁ,
దురగఖురోద్ధూత ధూళి యచ్చరల । శిరసుపూవులతోడఁ జెలుములు సేయ,
వరుసఁ గేతన మణిప్రాత దీధితులు । ఖరకర కిరణ సంఘములతో నొరయఁ,
గై సేసి రథమెక్కి కదలె సృంజయుల । భాసిల్లు చతురంగబలములు గొలువ.
అతనివెంటనె యూడి యనిలసంభవుఁడు । ప్రతిలేని భూషణప్రభలు శోభిల్ల
సంగరం బాదరిసి సంతోమనుహిమఁ । బొంగారు భుజము లచ్చుతముఁ బుట్టించ
డాకాల బిరుదు కూడక మెత్త రాసి । భీకర మణిగండ పెండెంబు చాల్చి,
కారవనయన భీకర భూరి ఘోర । ధారల గద బాహుతలమునఁ దాల్చి,
క్రందొప్పఁ దన పరాక్రమము లందంద । వందిమాగధకోటి వర్ణనసేయ,
[1]హవణించి భేరి కాహళ శంఖ పటహ । రవములతో మహారథమెక్కి వెడలె.
ఇట్టి భీమునివెంట నింద్రసంజనుఁడు । చుట్టును బహురాజసుతులు సేవింప,
జెలఁగి దేవేంద్రుఁ డిచ్చిన కిరీటంబు । ధళధళాయత కాంతిఁ దరుణార్కుఁ బోల,
గరుడాంకచోదితోత్కట ధవళాంగ । హరి సమన్విత రోహణాద్రిప్రమాణ
కపికేతనాభీల ఘంటికాఘోష । విపుల ప్రభాభాను విస్ఫుర్జదథము
నుదయాద్రి నెక్కు సూర్యుఁడుపోలె నెక్కి । కొదలేని ముత్యాల గొడుగులనీడఁ
దను నుత్తమాజోయుధామన్య లెప్పుడు । ఘన చక్రరక్షకఖ్యాతి సేవింప,
కాలకేయ నివాతకవచాది రిపులఁ । జాలఁ దిన్నట్టి యత్యుయబాణములును,
కంటక త్రిపురారి కఱకంపశరము । గెంటుగాఁ బగులఁ బాఁకిన గాండివంబు,

---

1. హవణిక. (మా).

బావుగా నిర్జరప్రతతి మెచ్చునకు । దీవించి యిచ్చిన దేవదత్తంబు
ధరియించి వెడలె ముందఱ వేత్రకరులు । చనియించి సందడిశడియ వేయుగను.
క్రీడి పిఱుంద మాద్రీతనూభవులు । వేడుక మెయినంప విభవంబు మెఱసి
తమ సౌకుమార్యంబు దర్శించి రాచ । గములు లజ్జించి శృంగారంబు చుకుళ,
లెక్క-లేని రథావలియు భటావళియు । మిక్కిలి హానులును మిక్కిలి కరులు
బలిసిరాఁ జనిరి ద్రౌపది పగదీర్పఁ । గలిగె మాకనుచు విశాసంబుతోడ.
వారివెంటనె గూడి వశిత శస్త్రాస్త్ర । పారీణుఁడైన సుభద్రాసుతుండును,
పౌరుష కోదండ బహుళ విద్యావి । హారనులైన పాంచాలసూనులును,
రసికులౌ తమ యాడు రాచకుమార్లు । వెనుతోడ నేతెంచి వెంట వీనీగ
శేషప్రమాణ విశేషతుండాగ్ర । భీషణ సుస్థేభ బృంహణంబు నడవ,
హేషారవంబుల కిరవులై రశ్న । భూమిత ఘంటారవంబులు పెక్కు నడవ,
కన్నెకయ్యము నేడు గలిగె మాకనుచు । వన్నెలై జనిరి సర్వబలంబు గొలువ,
ద్రుపదుండు ధృష్టకేతుండు మత్స్యేశ । స్వపుఁడు [1] శిఖండి శినిప్రవసుండు
ఘన చేకితాన మాగధ సహదేవు । లనువారు నప్తసంఖ్యాక్షోహిణీగ
లనికి రథాశ్వధ్వజులై మహోద్దండ । ధను రస్త్ర కేశనోద్ధతులు నై చనిరి,
మతియు మాయాబలోన్మత్తుఁడై నేన । తఱచుగ మదలె నత్యల్ప ఘటోత్కచుండు,
గదుఁడు పాండ్యుండు కేకయులు శైబ్యుండు । గదలిరి నేన లగ్గలముగా గొలువ...
వెండియు ఘనులైన వివిధ దిగ్దేశ । మండలాధిపులు సామంతులు భటులుఁ
దమతమరథములుఁ దమ లాంఛనములుఁ । దమ సైన్యములు నొప్పి దర్పంబు మెఱసి
భీరుదడిండిమములు భేరులు గార్ల । మురజశాశాళములు మ్రుంగనిట్టిట్లు
తమ్మటమ్ములు డోళ్లు తప్పెట్లు బూర । కొమ్ములు గిడిగిట్లుఁ గోలాహలముగ
గనుఁగొను ఖచరుల కనుబొట్టు దాఁకు । నని గురుశస్త్ర సహస్రంబుగాఁగ
బిరుదు చిహ్నంబులు భీకరధ్వజము । లరుణాంశునిభమైన యస్త్రశస్త్రములు
భూషణంబులు మహోద్భుత చామరములు । వేషంబులును నొప్ప వెడలి రాజీని.
అప్పటి సంరంభ మధినాథ, యేమి । చెప్పంగవచ్చు ! విచిత్రమై తోఁచి.
ప్రాచీపయోధితో బచ్చిమాంభోధి । యేచి పోరాడఁ బోయెనులాగు దోఁచి.
ఘన సైన్యధూళి యాకాశంబు నిండి । యనిమిషనాథంబు లణఁచె లేములళ్ళ.
నలువై నయట్టి సేనాముఖంబునకుఁ । దిలకమై పాంచాలదేశేంద్రసుతుండు

1. శిఖండికిని ప్రథయండు. (మూ)

అగ్నికుండజుఁ డితండని తోఁప దేహ । మగ్నివర్ణమునఁ బొయిక లేఁబరిల్ల,
ననువు లెఱింగి వ్యూహము గూర్చి విప్పఁ, । బనిపంతులగు వేత్రబాహులు గొలువ,
ఘనసైన్యసరిసిలోఁ గలహంస వోలెఁ । దనియని శ్వేతకేతువు నంచలింప,
నటుపచ్చు నిటుపచ్చు నధిపు వీక్షించుఁ । దుటుములుగా సేనఁ దోలించు విస్ఫు
ధరణినాయకులఁ బంతంబులాడించు । దొరలతో భాషించు ద్రోణు నిందించు
యమసూతికఁడ వేత్రహస్తుఁడై నిలిచి । సమకొన్న సందడి జడియంగ వ్రేయు,
మితికి నర్జును శ్రీరిమ్మఁదికివచ్చు, । నతనితోఁ బంతంబులాడి మెప్పించు.
ఇట్టు ధృష్టద్యుమ్నుఁ డేతేర జనుని । పట్టి కురుక్షేత్ర బహు పుణ్యభూమి
గదిసి కౌరవులనుగాంచి కక్కెదుట । మొదలనే తనసైన్యముల నిల్వఁబనిచి
జయసూచకములైన చారునిమిత్త । చయములకెల్ల హర్షంబునొందుచును
అడియాలములతోడ నక్కడక్కడను । బుడమిజేఁదుల నిల్పి భూమివల్లభుఁడు
ఇరువాగుఁ గలయంగ నీక్షించి యపుడు । పరమాదరమున భూపతుల కిట్లనియె :
" ఈ యాజి మనకింక నింద్రత్వ మొందెఁ । బొయని రాజ్యవైభవ మొందెఁ గలుగు.
ఒక్కట గురు... ..తరవా... .. । ... ... గానోపు నీసేనకంశె.
ఈసేన ఘనమయ్యె నెట్లొకో యింక । మో సనా వలదు నమ్ముఁడు క్రీడి గలఁడు.
కాలకేయ నివాతకవచులఁ జంపె ; । శూలితోఁ బోరాడె ; సురరాజు గెలిచెఁ ;
జిత్రసేను జయించెఁ జెలఁగి కౌరవ్య । చిత్రసేను వధించెఁ జిత్రంబుగాను.
దివ్యాస్త్రలాభంబు దివ్యతేజంబు । నవ్యాహతంబు లీ యర్జునునకును.
మీరెల్ల సల్పులే! మిహిరప్రతాప । పౌరుషాధికు లెదుర్పఁగరాదు మిమ్ము.
వీభంగినైన నా కీసేన గెలిచి । సౌభాగ్యముగ రాజసౌఖ్య మీవలయు."
అనిన వారలు తమ కర్తవ్యమానట్లు । వినుతిఁ బంతములాడి విధుని మెప్పించి
సమరసన్నాహంబు సమకూర్చుచోట । యమసూతి క్రీడి కిట్లను విన్న నగుచు :
" సహజన్న, చూచితే ! సర్వాంకు యత్న । మహహా యీసేనకు నధికంబు గూర్చె.
ఇదె మానుషవ్యూహ మింద్రాది భయద ; । మదె భీష్మ్రుఁ డున్న వాఁ డగ్రభాగమున.
వీభంగి గెల్తుమో యెఱుఁగముగాని । యీభీష్మ్రు జూచి నాకిదె భీతి వొడమె."
అనిన నవ్వుచుఁ గ్రీడి యన్న కిట్లనియె : । "జననాథ, నీవు సంశయ మందనేల!
ధర్మంబుగలచోటఁ దాఁ జేరు జయము । ధర్మనాశకుల చెంతలఁ జేరదనుచు
వారక ద్రోణుండు వ్యాసుండు వినఁగ । నారదుం డొకనాఁడు నాకెఱిఁగించె.


కావున ధర్మంబుగలిగిన నిన్ను । ద్రోపకి జయము చేరుట దుష్కరంబె!
అదియునుగాక మహాసత్వోధనులు । ... ...
విరటుండు శంఖుండు విసు ఘటోత్కచుడు । దొరలు వెండియునుదోధులు ధురంధరులు
నీకు నున్నా ; రట్టి నృపులలో కాకుడ । చీకాకుపడఁ గురుసేన మోదెడిని.
గాండీవ మిపుడు తెక్కలు వచ్చినట్లు । మండలేశ్వర, మాఱు మలయుచున్న దియు.
దొనలలో నస్త్రసందోహంబు వెడలి । పసుపు మన్నని తీవ్రపడఁజొచ్చె నధిప!
పడముడి గద కౌరవవ్యూహమునకు । విడు విడు మనఁజొచ్చె వేగిరింపుచును.
దానిపై నీలావు తలఁపవుగాక । దానవానళినైన దండింపఁగలవు.
ఇట్టి నీవలిగిన నెవ్వండు నిలుచు? । కొట్టివై పించెదు కురుసేన నేఁడు.”
అనిన నంతోషించి యధిపతి తెలిసి । యనిమిషేశ్వరుసూతి సపుడు వీక్షించి,
“ మును కౌరవవ్యూహమునకుఁ దగంగ । ఘనతరవ్యూహా మొక్కటి పన్నఁబనుపు.”

ధృష్టద్యుమ్నుఁ డచలవ్యూహము పన్నుట

అనిన నాతఁడు ద్రుపదాత్మజు నచల । మను మహావ్యూహంబు హానణింపఁ బనిచె.
పనిచినఁ బనిఁబూని పాండవమంత్రి । తననేర్పు మెఱసి యెంతయు మెనదీర్చె.
ఆ యచలవ్యూహమందున ద్రౌప । దేయు లుత్తరుఁడు పూద్రేయు లార్జునిగుఁ
దను పరివేష్టింపఁ దా నగ్రభాగ । మున నిల్చెఁ దనర భీముఁడు రక్షగాఁగ.
జగతికి వ్రేఁగైన సైన్యముల్ గొలువఁ । దగఁ జేకితాన సాత్యకి సమేతముగ
జననాథ, మత్స్య పాంచాల వల్లభులు । తనరి రా దక్షిణోత్తర భాగములను.
నడుమ ఘంటా ఘోషణస్ఫురద్ద్యుతుల । ముడివడ నేనుఁగు మొత్తముల్ గొలువ,
కనకరథంబెక్కి ఘనకీర్తి లనఁగఁ । జను ధవళచ్ఛత్రచామరల్ మెఱయ
వసుమతీసురులకు వస్త్రహేమంబు । లొసఁగుచు వారిజయోక్తులు వినుచు
ధర్మజుఁ డుండెఁ బంతములాడు దొరల । కర్మిలి నుచితవాక్యములఁ జెప్పుచును.
ఆతనిముందట నమరేంద్రసుతుని । చేత నెంతయు సురక్షితుఁడై శిఖండి
పరఁగ గంగాతనూభవుని కొట్టెనుర । విరసంబుతో నిల్చె విల్లును దాను.
ధృష్టకేతుండు, సహదేవుండు మిగుల । హ్రష్టులై వెనుకపార్శ్వములఁ గీలొక్కనిరి.
ఇట్టచలవ్యూహ మెదిరికి భయము । చుట్టములకు జూడ సుఖమును నగుచుఁ
గరులు శైలములుగా, గంధర్వచయము । తరఁగలుగా, యోధతతి మిాలుగాఁగ

గొడుగులు నురుగుగాఁ గుంభినీపతులు । జడిగొన్న మణులుగా శరధినిబోలె.
ఎఱుపుఁ దెల్పును నల్పు హేమవర్ణంబు । మెఱయు జోళ్లు ధరించి మేనైనదొరలు
ఆఁబోతులును బోలె నాసేనలోన । సాఁబొలు తారమై చరియించి రపుడు.
పడగలు భాస్కరప్రభ నభోవీథి । నెడగలుగఁగ జోపి యిరులు గ్రమ్మఁగను
బ్రహ్మసృష్టియుఁ బోలె బహుయూపగతుల । బ్రహ్మాండభయదమై భాసిల్లె నధిప!
ఊర్వీభారకులెల్ల నొకచోటఁ గూడ । నుర్వీభారము శేషుఁ డోర్వలేఁడయ్యె.
ఇ ట్టిరువాగునం దేర్పడఁ గూడి । పుట్టనివాఁడును బుట్టి బాల్యంబు
విడువనివాఁడును వృద్ధు రోగియును । బడఁతులుఁ దప్ప భూప్రజ యుద్ధమునకు
హవణుతో నేతెంచి.” రని సంజయుండు । నవభంగి ధృతరాష్ట్రునకుఁ జెప్పె ననుచు
జనమేజయునకు వైశంపాయనుండు । వినిపింప సమ్మోహవిభుఁడు హర్షించి
తరువాతి దైన కథా ప్రసంగంబు । నెజిగింపవే నాకు నింతయు ననిన,
సాకేతపురవాస, చతురవిలాస, । కాకుత్స్థకుల పూర్ణ కలశాబ్ధిసోమ,
మునియాగరక్షక, పురహార విసుత, । ఘనవిరాధచ్ఛేద, కామితఫలద,
జననాథ, జనకరాజాత్మజారమణ, । వనధిబంధన, రఘువల్లభ, శరణు.
ఇది నదాశివభక్త హితగుణాసక్త । సదయస్వరూప కాశ్యపగోత్రదీప
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితమై భీష్మపర్వమున నాశ్వాస । ముచితార్థయుతముగా నొక్కటి యయ్యె.

ద్వి తీ యా శ్వా స ము



శ్రీధరిత్రిజనాథ, జితదైత్యనాథ, । సాధుజనస్తుత్య, సత్యచారిత్ర,
ప్రవిమల గుణహార, భక్తమందార, । రవికులాంబుధిచంద్ర, రఘురామచంద్ర !
అవధారు మజీయు సంయమి చెప్పదొడఁగె । సవినయస్ఫూర్తి కా జనమేజయునకు :
ధృతరాష్ట్రుఁ డా రెండు తెఱఁగులవారి । వితతవర్ణనములు విని కలంగుచును
పలికె నంజయుతోడ భయ మాత్మనిగుడ : । ... ...
"నరి నిట్లు గూడిన సైన్యద్వయమున । నురుగర్వరేఖయు నబ్బు కడంక
యధికమైయెందుఁ?"ననినసంజయుఁడు: । "బుధపూజ్య,యీరాగుణంబులుఁ దెంటస్థములు;
లైనను కృష్ణార్జునానుభావమున । నాసేత్రముల కది యధికమై తోఁచె.
అనిలవశంబున నాసేనకరుల । ఘనమదధారల గంధ మేతేర
మత్తాళిగర్వంబు మ్రుంద నీకరుల । యుత్తుంగ మదధార లువ్వున దిగును.
ఆసేన వివిధ దివ్యాయుధప్రభల । మాసెను మనసేన మహితాస్త్రరుచులు.
ఇవియెల్ల నీమానుఁ డిచ్చఁ గైకొనక । బవరంబునకు వచ్చు బరవసంబెఱిఁగి
దేవత లలర నొత్తిరి పాంచజన్య । దేవదత్తంబులు ధృతి నాదిమునులు.
ఆ మహాధ్వనులు గర్జాభావ మగుడు । నీమొన వర్షించె నెత్తురువాన.
చేతప్పి ధరవ్రాలు సేనాస్త్రతతులు । భీతి నవ్వానలోఁ బిడుగులఁ బోలె.
ఆసేల సైనికహారాళి రాలి । వానతారలవలె వర్తింపఁజొచ్చె.
ఇట్టి యుత్పాతంబు లేటికి మాను । నెట్టన కృష్ణుఁడును నీసైన్యపతియు
గురుఁడును దేరులెక్కుచుఁ బాండవులకు । గురుతరాభ్యుదయంబు గోరుచునుండ.
అది యట్లు దగుఁగాదె! యన్యాయి గెలుపు । మదిగోర కార్యంబు మాట లెట్లున్న.
అప్పుడు దుర్యోధనాదులు దిశలు । గప్పు తూర్యధ్వని క్రందుకొనంగ
నాహవోత్సాహమై యాసైన్యయుగము । వాహనరవముల వరశస్త్రరుచుల
నీరభాషణముల విలుగోల పూన్కిఁ । దారావథముఁ గప్పు దండియార్పులను
జడిగొన్న జడధియు జడధియుఁ దాకు । వడుపు సంధిలఁ జేరవచ్చుచో దేవ,
తనహస్తమెత్తి మందాకినీసూనుఁ । డనిమై నయ్యుభయసైన్యంబులు వినఁగ :

"ఒకమాట పల్కెద నోసేనలార ! । ప్రకటించి, వినుఁ డిది బవరంబుపాడి.
ఒకనితోఁ బోరాడ నొకఁ డేయరాదు ; । వికటమూర్ఛితుఁడైన వెసఁ జంపరాదు ;
విరథు నిర్గత[1]చాపు విరిదలవాని । గిరి ప్రాను పుట్ట నెక్కినవాని మతియుఁ
బడినఁ, గైదువు జాఱిపడిన, వెడంగు । పడిన, నాజికి వెలువడిన, లోఁబడిన,
బంటుఁ జంపఁగరాదు ; పతియాజ్ఞయిదియు ; । వింటిమి వినుమని విధము లెన్నకుఁడు."

ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట

అని సమయముచేసె ; నానమయమున । ధనువు జోడును డించి ధర్మనందనుఁడు
మోడ్చినకేలును మూర్ఖభావంబు । నూడ్చిన హృదయంబు నుడిగిన పలుకుఁ
బాదచారము నచ్చుపడఁ దేరుడిగ్గి । మీదండు చొరఁగ, నమీరనందనుఁడుఁ
దమ్ములు దొరలు మొత్తమ్ములై బలుని । తమ్ములు గూడి రా ధర్మజుఁ గదిసి
యతనిపూఁ పెఱుఁగక యర్థి నిట్లనిరి : । "కతమేమి నీకిట్లు కదలితి రానఘ!
ఎంతకార్యంబైన నేమున్న వార ; । మింతదీనత మీకు నిట్టు లర్హంబె!
పన్నిన పగతులపై నొంటి నిట్లు । సన్నాహములు డించి చనుట ధర్మంబె!
తేకువ బోనాడి [2]తిరుగుదే! మనదు । కాఁకకుఁ గాని యీ కౌరవులార్వ.
ఇందఱుఁ గలుగ నీకేల యీవైన్య! । మందఱు నినుజూడ, నరులు మమ్మాడ.
వీలపోయెదు! నిలు మింతట." ననుచు । నోలి భీమార్జును లొగి మాద్రిసుతులు
శైనేయ సౌభద్ర సైన్యేశముఖ్యు । లూనిన ధృతి నడుగ, నొకమాటయైన
నాడక యతఁ డేఁగ, హరి వారిఁ గదిసి । "ఓడక మీకేల యూఱ కిట్లడుగ?
ఈతని తలఁపు నాకెంతయుఁ దెలియు ; । ఇతఁడు భీష్ముని ద్రోణు నిట శల్య కృపుఁ
నాజినేయ ననుజ్ఞ యడుగఁ బోయెడిని ; । రాజిల్ల నటుగాని రాదు జయంబు ;
మీరు నిల్చుట మేలు మెండయి పోక ; । ధాగుణీనాథు చిత్తమువచ్చు దీన."
అనిన భీమార్జునయములు సాత్యకియు । వనజనాభుఁడు తక్క వఱలినవారు
నిలిచి నన్నద్ధులై నృపుఁ జూచుచుండి ; । రలయక మఱికొంద ఱ్రానేననుండి
"శరణని వచ్చెఁబో శమనసందనుఁడు! । కురునృపాలుండు గై కొనఁబోడుగాని.
అతఁడేల శరణను నర్జునాగ్రజుఁడు! । ధృతి సంధిఁగోరి యే తెంచెనో గాక!
అదియు నేల తలంచు మారి గల్గియుండ! । పదిలుఁడై కురురాజుఁ బట్ట రానోపు.
పట్టిన మనమేల పట్టంగనిత్తు । మెట్టిదో కనుఁగొంద మితనిచిత్తంబు."

1. జీవు. 2. తిరుగుదే మనల । కొంకకు గాక.....లార్వ. (మూ)

అనిరి కొందఱు; గొందఱు: "ఆఁట్లేల తలఁప! । వినుత ధర్మాధర్మవిదుఁడు ధర్మజుఁడు
వీఁటికి వచ్చెనో! యీ భీష్మగజము । వేఁటాడ ననువులు వెదక రానోపు."
అని పలుకుచునుండ నాయుధప్రకర । ఘనతర సన్నాహ గంభీరమైన
యల కురువ్యూహంబు యమునూతి సొచ్చి । తలఁకక భీష్మరథంబు డగ్గఱుచు
న్నామంబు నొడివి ప్రణామంబు చేసి । రామశిష్యునకు భూరమణుఁ డిట్లనియె:
"పెద్దకాలంబయ్యె భీష్మ, మిమ్మీను । దద్దయు నేఁజిన దర్శింపఁగలిగె.
కీర్తిమంతుఁడనైతిఁ గృతకృత్యభావ । వర్తనంబును గల్గె నసుధలో నాకు.
ఇవె సేన లేఁ గొన్ని [1]మొనఁగిన వెన్ని । సవరించి తెచ్చితి సంగ్రామమునకు.
పెనఁకువ మిముబోఁటి పెద్దలమీఁద । మొనలఁ దేనలసెను మూర్ఖభావమున.
దేవ, నిన్నెదిరించి తెంపుతో రణము । గావించువాఁడనై కడుభక్తి మున్న
యాజినేయ ననుజ్ఞ యడుగ వచ్చితిని; । రాజ, మాకిదిగదా రణజయం." బనిన
లీల భీష్ముఁడు నవ్వి: "లెస్స నచ్చితివి; । మేలు, నీవిట ననున్ను మించిరాకున్న
శపియింపఁ గలవాఁడ శమనకుమార! । చపలత లేదింకఁ జాల మెచ్చితిని;
అడుగుము వరమిత్తు నరుల నీకొఱకుఁ । బొడుమన్నఁ బొడఁగాని బొంకాడరాదు."
అనుటయు ధర్మసుతుఁ "డట్లగుంగాక; । ఘన కౌరవార్థమై కదనంబు సడపు;
హితమిమ్ము.తలఁపు మా కింతియచాలు; । ధృతి నింక నొకమాట దేవ, యడిగెదను;
గినియక విను మాకు గెలుచు నుపాయ । మనఘాత్మ, కృపగల్గి యానతి యీవె!"
అనిన మోమున మందహాసంబు మెలవ । మనుమని వీక్షించి మునిపుంగవుఁడు బలికెఁ:
"చేత విల్లుండిన శివ హరి బ్రహ్మ । దై తేయ యక్ష గంధర్వుల గెలుతు;
అట్టిన నీవు నన్ననిఁ జెడఁబాపు । దిట్టతనంబులు దెల్వెద వెనుక;
నిది వేళగాదు నీ విపు డేఁగు." మనిన । మదినుబ్బి తాతకు మతియును ప్రమిక్కి-
'అరుల నిర్జింతుగా' కనెను దీవనలఁ । బొరసి భీష్మాదులు పొదివి యేతేర

ధర్మజుఁడు గురు కృప శల్యులచేత రణమున కనుజ్ఞాతుఁ డగుట

గురునకుఁ గృపునకుఁ గోరి శల్యునకు । నరపతి పాదప్రణామములఁ జేసి
యాజినేయ ననుజ్ఞ యందఱ నడిగి । యోజతో వారి జయోక్తుల నలరి
గురుఁజూచి 'నాగెల్పు కోరవే!' యనిన । "నొరులు గోరఁగనేల! యెఱారాజ, నీకు;
నగధారి మంత్రియై నడపుచున్నాఁడు; । పగ యడంచి సుఖంబు పాటింతుగాక."

1. మొనసిన యెన్ని. 2. రాజట్లేలగాక. (మూ)

యనినంత గురుసకు నతఁడు కేల్మొగిచి । "విను మొక కార్యంబు విన్నవించెదను ;
కినియకు మేరితి గెలుతుము మిమ్ము ? । అనికుమేశ్వరుఁడు మీకడ్డంబుగాఁడు ;
ఆనతియిచ్చి నన్ననుతుగా." కనిన । నానానాబ్జుఁడు నవ్వలర నగ్గురుఁడు :
"శై దువుచేనున్నఁ గఱకంఠుఁడైన । నాదెస రాలేఁడు నవనంగరములు.
పనివడి యేనొక ప్రాయోపవేశ । మున నక్రనన్నా వ్యసముద్ర నుండినను
చంపఁబుట్టినవాఁడు సంధిల్లెనేని । చంపుఁ ; ప్రాయోపవేశములాగు వినుము.
పుట్టి యెన్నఁడు బొంకు పోరయనివాఁడు । బెట్టిదంబుగఁ ప్రాణభీతి వాక్యంబు
నని మొనఁ బల్కిన నక్రనన్నా వ్యస । మొనరించు." నని ద్రోణుఁ డున్నట్లు పలికి
'జయసిద్ధి నీకు నౌ జను' మన్నఁ గదలి । రయు మొప్పఁ గృపు ధర్మ్మరా జంతఁ గదిసి
యతని వధోశాయ మడుగ సాహసము । గతిగూడకున్న, నాక్రమ మాతఁ డెఱిఁగి
దైవమిచ్చినయట్టి తన యవశ్యత్వ । మావిభునకుఁ దెల్పి "యని మిమ్ముఁగాతు ;
నందియంబేటికి ? జయసిద్ధి నిన్ను । నెందుఁ బో." మ్మని యంప శీఘ్రుఁడై యతఁడు
శల్యునిఁ గదిసి యంజలిచేసి పలికె : । "శల్య, నీతోఁ మున్ను చాటితిఁ దెలియ ;
కర్ణకఠోరవాక్యములఁ గయ్యమునఁ । గర్ణుని త్తము నీరు గావింతు నంటి ;
వది మఱవకు చాలు." ననిన శల్యుండు । "వదలక యిది చెప్పవలదు వేమాఱు ;
జయసిద్ధి నీకు నీశ్వరుకృపఁ జేసు ; । ప్రియముతోఁ జను." మన్నఁ బృథివీశ్వరుండు
హోతల వరియించి హోమంబుకొఱకు । నాతత నన్నద్ధుఁడగు యజ్వఁబోలెఁ
దలయెత్తి ప్రజచూడఁ దమ్ములు గొలువ । నలయక వైరిసైన్యములోన వెడలి
వచ్చుచో, నది చూడవచ్చి కర్ణుండు । పచ్చికదిబ్బపై బలములుఁ దాను
బాష్కలఁ గ్రీఁగంటఁ బొడఁజూచుచును । అర్థిమైనుండంగ, హరి వానిఁ గదిసి
"పోరాడి భీష్ముండు పొలియునందాక । నూఱట నున్నాఁడ వోకర్ణ, నీవు.
నిలుకాల సూర్యుండు నిలువఁడుగానఁ । దలకొనఁదగు నీకుఁ దండ్రినిధంబు.
కౌరవార్థరణంబు గలిగినదాఁక । జేరి పాండవులకుఁ జేదోడుగమ్ము ;
పురుషార్థివని నిన్ను బొగడు లోకములు ; । చిరకీర్తి శరవిద్య చీరుమో దింత.
పన్నగధ్వజుఁ డేమి పాండవు లేమి । యెన్నంగ సరి నీకు నేతెంతుగాక."
అనినఁ గోపమువచ్చి యంగాధిరాజు । కనలుటఁ యెదిరికిఁ గానరాసిక
ధనువుతోనే ప్రాణధార వోయుటలు । వినవె కౌరవులకు ! విశ్వమెఱుంగ.
వీననంతుండ నీ యిరునాల్క-లేదు ; । దానవాంతక, బొమ్మి ధర్మ్మజుఁ గూడ.

మాలోని జగడంబు మఱి నీకుఁదడవ । నేల! మీలోని కేనేల వచ్చెదను!"
అనిన మెచ్చిన భావ మతఁడు నటించి । చనుదెంచె; నిచ్చట శమననందనుఁడు
చని చని నిలిచి నీసైన్యంబుచూచి । యనియెను గేలెత్తి యండఱు వినఁగ:
"అపుడు వింటిమి వినమనక నామాట । నృపులార, వినుఁడు సంధిలె రణద్వయము.
మా విజయమునఖ్మి మామాట నమ్మి । రావలసినవారు రంకు వచ్చినను.
తోడఁబుట్టినవారితోడి మన్ననలు । వేఱుకఁ జేయుదు వేఱుసేయకను.
ఇపుడు వచ్చుటయ మే లిదివేళ." యనిన । నృపు లూరకున్నచో నీపుత్రుఁ డొకఁడు
అనఘు, వైశ్యాపుత్రుఁడగు యుయుత్సుండు । తనపౌఁజుఁ దాను గాంధారేయు విడిచి
విఫలవృక్షము పక్షి విడిచి వేవేగ । సఫలవృక్షము చేరు చందంబు దోఁప
ధర్మజుఁ గూడినఁ దా నన్నయట్లు । నర్మిలిఁ బొలించె నతని ధర్మజుఁడు.
నవతితల్లిసుతుండు సతఁ డాదనుట । నువిదిశనుయ్యె నీసుతుల కారాక.
అంత ధర్మజుఁడు రథారూఢుఁ డగుచుఁ । గాంతి దిక్కులఁ బర్వఁ గవచంబుఁ బూని
తూణీర కార్ముకాదులు ధరియింప । రాణమై నఖలతూర్యములు ఘోషించె.
హస్తిబృంహితములు హయహేషితములుఁ । బ్రస్తుతిధ్వనులు నంబరమెల్లఁ గప్పె.
అంతఁ దమ్ములు యోధు లరదంబులెక్కి । యంతంతఁ గవచశస్త్రాదులు పూని
పరగి పూర్వవ్యూహభావమై నిలువ, । నిరువాగుప్రజలు నానేకమార్గములఁ
బొండవు లరులచేఁ బఱుపట్టి పాఱ్లు, । అండజధ్వజు నంధి కనిచిన క్రమము,
హరిబట్టఁ గురురాజు హరణించువిధము, । గురు భీష్మ కృపు లాడుకొనిన వాక్యములు,
హరి పాండవులకుఁ దోడైన క్రమంబుఁ । బరిగణించిరి మృత్యుభయ మాత్మఁగదుర."
అని సంజయుఁడు చెప్ప నాంబికేయుండు: । "వినుము కౌరవ పాండవేయ సైన్యములు
భూరి కురుక్షేత్రమున దండుగూడి । యేరీతిఁ బోరాడి రిల సంచలింప?
తలపోయ మోక్షప్రదంబైన చావు । కలుగుట యల్పమే కర్మజీవులకు?
గంగానాఁగనేల గయఁ జేరనేల । రంగైన యోగమార్గములఁ బోనేల
సన్యసింపఁగనేల సనకర్మనులు । విన్యసింపఁగనేల విను మిట్టివోట
స్వామికార్యార్థమై చచ్చినభటుల । కేమార్గమున ముక్తి యెదురుగా వచ్చు?
వీరలకథ నాకు వివరింపు." మనిన, । ఆ రాజసరసు కిట్లని చెప్పఁదొడఁగె:
"పాండవవ్యూహంబు పరికించి నృపతి । గుండియబెదర [1]నగ్గురుఁ గానఁబోయి,

1. కగ్గొని రాజుపోయి । ద్రోణశిష్యుండును ద్రుపదనూనుఁడును. (మూ).

"ద్రోణ, సీశిష్యుండు ద్రుపదసూనుండు । శౌణ్యారి మెచ్చంగఁ బన్నిన యొడ్డు
చూచితే! యీనేర్పు సురలకు లేదు; । రాచపుంజమునకే రచియించినారు.
శైనేయ మాత్స్య పాంచాలురు చేకి । తానుండు పురజిత్తు ద్రౌపదేయులును
భుసుఁడు పాండ్యుండు శిఖండి హైడింబు । లీనర యుధామన్యఁ డుత్తమౌజుండు
నభిమన్యుఁ డాదిగా నందున్న యోధు । లభినవోత్సాహులు [1]హారినరోపములు.
అదిగాక భీష్మార్జునాభిరక్షితము; । త్రిదశులకైన దృష్టింపరాదు.
మన మెనఁగల యోధనుండలి వినుము । నును నిన్ను గృపుని భీష్మునిఁ జెప్పనేల!
భూరిశ్రవుఁడు ద్రోణపుత్రుఁడు శల్యుఁ । డారయ భగదత్తుఁ డనుజపర్గమును
శకుని భోజాధీశ సైంధవ ప్రముఖు । లకలంకబలులు మహోత్సు లున్నారు.
ఉండిన నేమి వారోపును రణఁపఁ, । బొండవతతి నని పట్టదు నాకు.
కావున మీరెల్ల గాంగేయ రక్ష । గావింపుఁ డన్నెనఁ గలుగు జయుఁబు."
అనుమోట సింహనాదాంతరమున । జననాథ, భీష్ముండు శంఖమొత్తినను
ఈరేడుజగములు సిట్టట్టు వడియె; । తాఱుమాఱయ్యె విధాతమంత్రములు.
అంత శంఖధ్వని నందఱుఁ జేయఁ । గొంతయైన భయంబు గొనరు పాండవులు.
ఉభయదశంబులు నొక్కటఁ దూర్య । విభవంబు మెఱయించి వివిధయత్నములఁ
దలపడుచున్నంత [2]దైత్యారి యొత్తె । బలితారిజన్యంబు పాంచజన్యంబు.
శతమఖసుతుఁ డంగ సంప్రీతి నొత్తె । ధృతలోకచిత్తంబు దేవదత్తంబు.
గుణి భీముఁడును నొత్తె ఘోరతమిఱి । రణభూమిఁ జెవికి వేఁడ్రంబు ప్రౌఁడ్రంబు.
[3]శస్తమైన యజాతశత్రుండు నొత్తె । విస్తరింపఁగ నంత విజయంబు జయము.
నఖిలత్తై రివిభూతి నకులుండు నొత్తె । [3]శమితశరోధి శేషమును ఘోషమును.
దినకరద్యుతి సహదేవుండు నొత్తె । మనుజ బాప్యదమైన మణిపుష్పకమును.
తక్కటియోధులుఁ దమతమ ధృతికి । నిక్కఁగా శంఖంబు లెలమి నొత్తినను
జగముల జనులు మూర్ఛాప్రభావమునఁ । దెగివడ్డ తనువులై తెలిసి రవ్వెనుక.
కవ్వడి యవ్వేళ గాండీవధనువు । నెవ్వడితో నెత్తి నెమ్మి సారించి
పలికెఁ గృష్ణునిఁజూచి: "పద్మపత్రాక్ష! । నిలుపుము పోనీక నీ తురంగములు.
తెలియ నిందెవ్వరు నివుఱుచున్నారో! । తొలుత నా కెవ్వనితోఁ దాకవలెనో!

---

1. హరినరోషములు. 2. శాత్రవ. 3. శమిత. (మూ).

ఏతూపులకు నెవ్వఁ డోపాటి యగునొ! । చూతము రథ మొక్క-చో నిల్పు." మనిన
హరియుఁ బార్థుఁడు చెప్పినట్లు సేయుటయు । శిరమెత్తి పార్థుఁ డానేన పీక్షించి
సఖులు బంధులు నందు సాఁబాఱు నున్న । ముఖవికాసముదప్పి మోహించి యపుడు
గాండీన మటుపెట్టి ఘనుఁడు గూర్చుండి । పుండరీకాక్షుఁడు బొనఁగ నిట్లనియె:

అర్జునుఁడు స్వజనసంహారమునకు శంకించి మోహావిష్టుఁ డగుట

"ఇందు నిండఱు విందు లిందీవరశ్యామ, । మందునకును శత్రుమాత్రుండు లేఁడు.
పిన్నలు మామలు పెద్దలు తండ్రు । లన్నలు సుత్తాత లనుజులు సుతులు
వియ్యంకు లార్యులు విద్యాగురులును । నెయ్యురు పీర లేనృపుని జంపుదునె!
చండాలుఁడునుగూడఁ జాలఁ డీపనికి; । పండితోత్తమ, నన్ను బనుతురే యిట్లు!
ఒకగూటిపిల్లల మొకయీడువార । మకట! యిందఱిఁబట్టి యణఁపనోపుదునె!
నేఁగాక చేతులు నిరుపైనఁ దల్లి । గొంగిలించెదువారు గలరె తక్కొరులు!
చెనఁటి కారవు డింత చేయుఁ గాకేమి । మనకైనఁ గొంత ధర్మము త్రోవ వలదె!
నిశిత చక్రమువైచి నీవైన వీరి । విశసింతుగాని నే విశిఖంబు దొడుగ."
అనిన పార్థునిజూచి యబ్జనాభుండు । తనకార్య మనుపుగాఁ దలఁచి యిట్లనియె:
"ఎక్కఁడి కృపవుచ్చె నీవేళ నీకు? । తక్కుఁము మనకు బాంధవుఁ డెవ్వఁ డిందు?
బంధునంకల్పంబు పరమమూఢులకు । నంధపరంపరై యరుదెంచుచుండు.
ఇతఁడు బంధుఁడు నాకు నితఁ డన్యుఁడనుట । మతిలోన నెలకొన్న మమతనశ్త్వంబు.
ఆ మమత్వము డించి యఖలబాంధవుల । సీమాఱు చూడుమా యెట్లున్న వారొ!
వారును దమ కర్మవశమునఁ బుట్టి । రేరీతి నటుపోదు; రిట మాన్పరాదు.
నీవు చంపుటయును నీచేత వీరు । చావు పాలగుటయుఁ జర్చింప మిథ్య.
అనుపాటి యగులీల నా జగన్మయుఁడు । తనువిశేషంబులు ధరియించు విడుచు.
సుర నర వృక్షాది సుభగదేహములు । పురుషున కెపు డెన్ని పో వెన్ని రావు!
లలి జీర్ణవస్త్రము ల్మొల్లక క్రొత్తచీర । వెలయఁ దాల్చినమాడ్కి- వినుము జీవుండు
ఆరయ వార్థకమగు మేను విడిచి । సారెకుఁ బొచ్చు వైశపమైన తనువు.
కావున దేహవికార మేమియును । జీవాత్మ సోఁకదు; జీవుఁ డవ్వయుఁడు
నిత్యనిశ్చింతుండు నిత్యనిర్మలుఁడు । సత్యసంకల్పుండు శాశ్వతుఁ డతఁడు.
జీవాత్మ చెడునను చీఁకును గలఁడె! । జీవుఁ డెవ్వఁడుగాఁడు చింతింప నేను.
ఏను లీలార్థమై యీసృష్టియైనఁ, । బూని చరాచరంబులు నిందులోనఁ
బుట్టినయట్లగుఁ బోయినట్లగును । గట్టియైనట్లగుఁ గరగినట్లగును.

దునో యేది లోకంబా । వేగదెన్నఁడు నని వేఁగినట్లగును
నీచింత గలుగుఁ గాకేమి । తలఁపఁ జీవుఁడు శుద్ధతనుఁడు కాంతేయ!
ప్రైఁబొఱఁ గమలాప్తుఁడున్న । యనువున నుండు దేహములోఁగ నాత్మ.
ముప్ప విచేకివై చూచు । విశ్వంబు నాకంటె వేఱు గా.'' దనుచు
నధ్యాత్మమర్మములఁ బార్థునకుఁ । దెఱఁగొప్ప నజ్ఞానతిమిరంబు మాన్పి
గాసక్తిఁ బాపి పోటునకు । బంధునిఁగావింపఁ బార్థుఁ డుప్పొంగి :
శ్రీగురుమూర్తి వేను శిష్యుండ । దేవ, నాకడఁగె సందేహంబులెల్ల.
తో నేను మీమూర్తి । చూచెదఁ గృపతోడఁ జూపవే నాకు.
కేక మహాదేవగణము, । లందు ననేక మహామునిశ్రేణి
వచ్చు; నద్భుత చరాచరము । లుడుగక చూపవే యోకృష్ణమూర్తి!
కింగెదనన్న మెఱయు నజ్ఞాన । తిమిరంబుచేఁ గానఁ దీఱె దెప్పుడును.
గ్యవశాన నిన్నెఱింగితిని; । వేఁడితిఁ జూపవే విశ్వరూపంబు!
శోదాదేవి ముమ్మాఱు చూచె । నన విందు నీదు దివ్యాకారవిధము.
కూడవే నవకృపాదృష్టి । నన్నెగల్గిన భక్తనత్సల!'' యనిన,
గ్రీడికి దివ్యమగు దృష్టినిచ్చి । నిరుపమగతిఁ జూడ నిజమూర్తిఁ జూపె.
కేక సప్తాంబురాసులును । మందరాది సమస్త మహితశైలములు,
గదాసిశార్ఙ్గ సంఘములుఁ । బుంఖానుపుంఖమ భూజములు నమరె.
యులు మఱి శాంభవీదేవి । నయమొప్ప శ్రీలక్ష్మి నయభక్తిఁ గొలువ,
బ్రహ్మ లేకాదశ రుద్రు । లనిమిషేశ్వర వహ్ని లమరి రంగముల;
త లంతక వరుణ । విశ్వులు వసువులు వెలసి రూరువుల.
క్త మకుటాగ్రభాగఁబులంను । రహికెక్కఁ బైకొన్న రవిమండలములుఁ,
మకూపముల సంఘులను । గురుతర బ్రహ్మాండకోటులుఁ బొడమె.
ష్ణి భోజాంధక వీరు । లుభయపార్శ్వంబుల నొప్పారి రపుడు.
మున నక్షత్రలోకంబు । ఘటిత మాశక్తిభాతిఁ గరము శోభిల్లె.
న్నలుసుమండెఁ; బ్రళయవాయువులు నెలకొనె; నుత్పాతనిచయంబువొడమె;
భలు మ్రోసె; సురవృష్టి । గురిసె; ధరిత్రి సంక్షోభించె నపుడు.

---

1. నియమంబు లూడమె. (మూ)

నారద సనక సనందనాదులును । భారాశరాది తపఃపరాయణులు
గరుడ విద్యాధర ఖచర తుంబురులుఁ । బరమవైష్ణవులును ఫణికులేంద్రులును
జయజయధ్వనులతో సన్నుతుల్ సేయ । భయదోగ్ర విశ్వరూపము చూడనొప్పె.
అప్పు డర్జునుఁడు సాష్టాంగప్రణామ । మప్పురమూర్తున్మున కతిభక్తిఁ జేసి :

అర్జునుఁడు శ్రీకృష్ణుని దివ్యరూపంబు గనుఁగొని స్తుతించుట

"సర్వజ్ఞ ! సర్వేశ ! సర్వభూతాత్మ ! । సర్వంసహాధార ! శరణంబు నీకు.
దేవ ! దేవకిపుత్ర ! దేవేంద్రవంద్య ! । నీవిశ్వరూపంబు నేర్తునే చూడ !
సరిగాదు రవిసహస్రము దీనిరుచికిఁ ; । సరిగావు గగనలక్షలు-నున్న తికిని ;
అమరు లీమూర్తిలో నణఁగుచున్నారు ; । కమలాసనుఁడు నిందుఁ గలియుచున్నాఁడు ;
చంద్రార్కనయనదంష్ట్రాకరాళములు । సాంద్రాననము లిందు సంఖ్యకుమీఱె.
అంబరాభరణంబు లవి పెక్కుగంటి ; । ముంబరంబగు జగంబులెల్లఁ గంటి ;
అదె నిన్ను జూచెద రఖిలదేవతలు ; । నదె నిన్ను బొగడెద రఖిలసంయములు ;
వారక నీముఖోజ్జ్వలవహ్నులందు । వారె కొరవులెల్ల వచ్చి కూలెదరు ;
ఏ నిన్ను మఱచితి నెవ్వరో యెఱుఁగ । వీనులారఁగఁ జెప్పవే ! వడంకెదను."
అనినఁ గృష్ణుఁడు పలుక : "నర్జున, యేను । ఘనలోకసంహారకరుఁడఁ గాలుండ.
నీవు కయ్యంబు మానితిగాన రిపుల । నే వధించెదనని యేఁగుదెంచితిని.
కావున వీరి నేఁగడతేర్తు విడువ ; । నీవును నిచ్చమై నిలిచిన నిలుము.
ఆనతో వచ్చిన యత్ర దేవతలు । నీసమరము గోరి నేఁడు నున్నారు.
అడిచి పాల్దాఁవింప నవి యెల్ల వేల ? । వడి నరాతులఁ జంపి వసుధ గైకొనుము. "
అనినఁ గవ్వడిపల్కు : "నల్ల చేసెదను ; । నను గటాక్షింపుము. సాతప్త లోర్వ.
మనుజుఁగాఁ జింతించి మందెమేలమున । ననఘ, యేమంటినో ! యాభ్యుండ వీవు.
మిమ్ము సఖుఁడని మేనబావనుచు । నమ్మి నవ్వుదు లోకనాయక, యెఱుఁగ.
ఉర్వీవా రీమూర్తిఁ బరు చూడఁ ! బూర్వప్రకారమై పొడసూపు." మనినఁ
గరుణారసమేతుఁడై గరుడవాహనుఁడు । నరునికై తొంటి మానవమూర్తి దాల్చి
చెన్నార నొగలిపై జేరోర్కిలఁబట్టి । యన్నవ నగవుతో నాక్రీడి బలికె :
"ఏమహాత్ములకైన నెఱుఁగఁ జొప్పడని । మామూర్తి చూచితే ! మనుజేంద్ర, నీవు.
సమరంబులో బంధుసంజ్ఞ శాత్రవుల । సమయింపఁ జాలుదా చాలవా ?" యనిన
నతఁడు సిగ్గున నుత్తమాంగంబు వాంచి । వితతాయుధము వట్టి వెన్నుని జూచి
మఱియు నధ్యాత్మమర్మము లనేకములు । తరవాయిగొని యడిగి తనసామ్యుఁజేసి

హరిభక్తి ముక్తికి నాధారమనియు, । హరిభక్తి భాగవతానందమనియు,
హరిభక్తి వేదవేదాంతార్థమనియు, । హరిభక్తి యతిరహస్యమునుగాఁ దెలిసె.
వినుమిట్టి తెఱఁగులు వినఁ గనుంగొనఁగ । జననాథ, వ్యాసప్రసాదంబు నాకు.
అనయంబు నేను విన్నంత కన్నంత । వినిపింప నిదె కంటి వింటివే?" యనిన
నతఁ: "జేను వింటిఁ గృతార్థుండనైతి; । సుతుల సంగర మింక నువ్యక్తముగను
వర్ణింపు మునుముగ నెవ్వరు తాఁకి?" రనిన । వర్ణించె నతఁడు నవ్వసుధేశ్వరునకు.
మునుపు తాఁకినవాఁడు మూర్ఖు సీసుతుఁడు; । వెనుకఁదాఁకిరి పాండవేయు లుగ్రమున.
అప్పటి సంరంభ మమరేంద్రుఁడైన నఁ । దప్పక యొక్కింత దర్పింప నోడు.
బలభూళి యొకటి యేర్పఱుపరాకుండె; । బలఘోష మొకటి యేర్పఱుపరాకుండె.
గొడుగులుఁ బడగలుఁ గోలలఁ ద్రెవ్వి । కడునాడు మింటిపై గ్రద్దలలోన.
మొనల నెత్తురుచేర్లు ముంచు నన్నెనుచు । వనధి డాఁగఁగఁ బోలు వలయాద్రిగుహల.
బొడు పట్టు పొరిగొను పోసికు పొదువు । మడుఁ ద్రేయు మనుమూట లళులగబు నిండె;
సకల దిక్కుల కస్థి శల్య కపాల । శకటాంగములు ద్రెవ్వు చప్పుళ్లు పరఁగె;
ఘనతర శస్త్రాస్త్రఘట్టన లెసఁగె; । అనలకణంబు లన్యోన్యఁ గ్రిక్కిఱిసె;
చఱచి దిక్కులఁబొచ్చు సమయతూర్యములు । బెరసె దేవస్త్రీల పెండ్లితూర్యములు;
తొండంబు లొండొంటితోఁ జుట్టి పెనఁగు । శుండాలములపోరు చూడ వ్రేఁగయ్యె;
రథికులు తలపడి రౌద్రశస్త్రాస్త్ర । మథిత పరస్పర మకుటాగ్రులైరి;
పటహ భేరీ శంఖ భాంకార[1]ఘోష । ఘటితమ్మ్రులై దిశల్ కంపింపఁదొడఁగె.
ఆ మహారణములో నాభీష్మరథము । నేమిఘోషము మించి నేల చించుచును
జరియింప భీష్మునిచేఁ జదియు తేరులును, । ధర ప్రక్కలైవ్రాలు దంతావళములు,
తుత్తుమురై నేలదొరుఁగు నశ్వములు, । మొత్తములై త్రెవ్వి మ్రొగ్గు కాల్బంట్లు
పడియెడు దొరలునై పాండవసేన । తడఁబడఁ దొడఁగినఁ, దనపేరు వాడి
పడముడి భీష్మతో పచ్చు సైన్యముల । నడిమికిఁ దనతేరు నడిపించి కడిమి
గదఁజేసె గొందఱు గడిదలల్ వగిలి । ముదురు నెత్తురుప్రక్క మొగి వెనక్రొక్క.
వెస వ్రేసె గొందఱు విళిభవేగమునఁ । [2]గసిమసంగినరీతిఁ గడిమిమైఁ గూల.
అదలించె గొందఱు నాగ్రహోద్వృత్తిఁ । జదికిలఁబడి కుంద సైన్యముల్ ద్రుంద.

1. భూర । ఘటితమై. 2. కసిమంబు చెడిసేల, (మూ)

కరిచొచ్చి విఱిచిన కదళీవనంబు । కరణి వాయుజుఁ డిట్లు కడిమిఁ బెంపొంద,
దుర్మర్షణుండును దుశ్శాసనుండు । దుర్ముఖుండును మఱి సుప్రసహాహ్వయుఁడు
చిత్రసేనుఁడు వృషసేనుఁడు చారు । చిత్ర వివింశతి చిత్రధ్వజులును
బురుమిత్రుఁడును మహీభుజుఁ డాత్మ మెచ్చ । శరసహస్రముఁ గీచకునైనఁ దాఁకి
జ్యాఘోషములు దిశాచక్రంబు గప్ప । నాఘూర్ణితాశ్వసైన్యముల గవియఁ
గవలు సైన్యపుఁడు శిఖండి సౌభద్రు । లవనీధవుని తమ్ము లాదిగా దొరలు
పవనసూనునకుఁ దోడ్పడి రట్టిచోట । నవఖండములుఁ దూలె నాఁటి యుద్ధతికి.
ఇటుచూడఁ గౌరవ్యులే గెల్తురనఁగ । నటుచూడఁ బాండవసైన్యము గెల్చుననఁగ
నుభయ బలంబులు నొక్కటఁ దాఁకి । విభులర్థిఁ బురిగొల్ప విధి కేళిసల్ప.
కరిఘంటికాధ్వని ఘనఘోటకముల । యురుహేష మసిఘోరభంగిరవము
భేరీమృదంగాది భీషణధ్వనికిఁ । దాఁగెర్లుకొనై ప్రమోసి దశదిశల్ ప్రబలె.
ఉదయించు నెత్తూట నొదుఁగు వెండియును । ఉదయించు నెత్తూట నొగుఁగు రజంబు.
అభ్యుదయాస్తమయంబుల విధము । చయ్యన నెఱిఁగించె సంసారవిధము.
కమలబాంధవుఁ బ్రాఁకు కప్పురధూళి । సముకొన్న రాహువుచందంబు దోఁపఁ
ద్రిదశులఁ గప్పిన తెల్లనిధూళి । కదనోర్వి కొకమేలు కట్టునై తోఁచె.
ఖచర కాంతలఁ జేరు కట్టిబ్బధూళి । యుచిత హాల్లకపంక్తి యొప్పు దీపించె.
పస దిశాభిత్తులఁ బట్టినధూళి । పసిఁడి పూఁత విధంబు భాసిల్లఁ జేసె.

భీష్ముని ప్రథమ దివస యుద్ధము

అప్పుడు నీపుత్రుఁడలర భీష్ముండు । తప్పక దారుణాస్త్రముల వర్షముల
యమసూతి సేనాగ్ని నార్పఁజేయుటయు, । సమరేంద్రసూనుఁ డాయతిరథు సంత
గాండీవ నిర్ముక్త కాండప్రచండ । చండాంశుకరముల నరి నాక్రమింపఁ
బరశురామునిచేతఁ బరఁగిన శరము । లురురాజకలకలం బొర్వనన్నట్లు
శాంతనవోన్ముక్తశరములు పాండు । సంతతి నెల్ల జర్జరితంబు చేసె.
కినిసి సాత్యకి యంతఁ గృతవర్మఁదాఁకి । ధనువును జోడును ధరపాలు చేయ
నతఁ డొండువింట శరావళిఁ దొడిగి । ధృతి నేసె సాత్యకి తిరుగుడు పడఁగ.
కోసలుం డభిమన్యు ఘోరాజిఁ జెనకి । యా సుభద్రకుమారు నలుగులఁ గప్పి
తానును గర్వచందంబు వహించి । రా నన్నగతిఁ బోయె రణభూమి విడిచి.
భీమసేనుని మనభీముండు దాఁకి । భీమాస్త్ర శతముల బిట్టు గప్పినను
ఆతఁ డీతనిమార్గణావళి నఱికి । కేతు చాప చ్ఛత్ర కృపణుఁ గావించె.

యువరాజు నకులుని నుగ్రోగ్రబాణ । నవతి గ్రుచ్చిన నల్గి నకులుఁ డా ధూర్త
నింతి ద్రౌపదిఁ దొల్లియొడ్చిన కేలు । నంతలుగా నేసె వజ్రబాణముల.
ధృతి దుర్ముఖుఁడు సహదేవునిఁ దాకి । శితి [1]శిలీముఖములు చిచ్చులు గురియ
నరువది నాటిన నన్నియు నాటి । నతికె దుర్ముఖు తేరు నకులానుజుండు.
శమనతనూజుండు శల్యునిఁ దాకి । యమితాస్త్రములఁ గప్ప నతఁడు తద్ధనువు
నతికిన, వేఱొక నవచాప మెత్తి । వఱపె నమ్ములు మద్రపతిమీఁద నృపుఁడు.
శరగురుఁ దాకి ధృష్టద్యుమ్నుఁ డారు । శరముల విలుద్రుంపఁ జాలఁ గోపించి
గురుఁ డొండు ధనువునఁ గోలలు దొడిగి । యరి ముంచె గిరిని దోయధి ముంచినట్లు.
మాగధ సహదేవు మగటిమిఁ దాకి । భోగి భోగనిభుండు భూరిశ్రవుండు
శరములఁ దద్భుజాస్తంభంబు నొంప । నురము నొంచె నతండు నుగ్రాస్త్రతతిని.
ధృతి బాహ్లికునిఁ దాకి ధృష్టకేతుండు । శతసంఖ్య గడచిన శరముల గ్రువ్వ
నతఁడు నట్టిశరాళి నాతనిఁ బొదువ । శతమఖవృత్రుల సరిఁబోలె రణము.
అలయలంబసునకు హైడింబుతోడఁ । దలపాటు గల్గుచోఁ దరులును గిరులు
వరుస నెక్కడినుండి వచ్చెనోకాని । తరమిడిఁ దండోపతండమై యపుడు
సమరాంగణము శరీరములును నిండఁ । దముఁ గానరాదు ప్రతాపాగ్ని గాని.
నెఱయ నీగతి శిఖండికి ద్రోణజునకు । నెఱిచిచ్చుకోలల యేట్లాట బలిసె
పలు తెఱంగుల మాత్స్య భగదత్తులకును । జగతికి వ్రేఁగైన సంగ్రామ మొదవె.
చెలఁగి సుశర్మకుఁ జేకితానునకుఁ । గలిగె నుద్దామ సంగర కుతూహలము.
బవరంబు శకునికిఁ బ్రతివింధ్యునకును । వివిధాస్త్ర వితతుల విరివియై నడచె.
ఆయతరణము శ్రుతాయువునకును । రాయుచుఁ గల్గె నిరావంతుతోడ.
ధరఁ గుంతిభోజుతోఁ దత్సుతుతోడ । నరుదయ్యె రణము విందానువిందులకు.
కైకొని యేవురు గాంధార పతులుఁ । గేకయు లేవురుఁ గినిసి మార్కొనిరి.
తివిరి సీతనయుండు దీర్ఘబాహునకుఁ । బవరము త్తరుతోడఁ బ్రభవించె నధిప!
నుతగతి నకులసూనుఁడు వీరువాడి । యతిఘోరముగఁ దాఁకె నయ్యులూకునిని.
వెండియు వీరులు వెన నిందునందనుఁ । దండతండంబులై ద్వంద్వయుద్ధములు
సుర సిద్ధ సాధ్యులు చూచి యాశ్చర్య । భరితులై వినుతింపఁ బాటించి రధిప!

---

1. శిత. (మూ)

వీటుకోలల భంగి నేర్చినమగలు । కోటాన కోటులు గుంపులై తాఁక
నెక్కఁడ చూచిన నెక్కఁడి ఘోర । మిక్కఁయ్య మని తోఁప నేట్లాడిరపుడు.
ద్విరదరదంబులు తేరుల నొగలు । సరిఁదాఁకి విజృంగెడు చప్పుళ్లు బెరసె.
వారణ హయరథవ్రజము పైఁబడినఁ । బోరాట నొదుఁగక పొడుచు కాల్బంట్లు,
నిరుపమ రథమహానివహంబు మీఁదఁ । దురగ రత్నంబులఁ దోలు రావుతులు,
హరి కాలుబంటు తేరన కుర్వీఁ గలయఁ । గరిచేతఁ ద్రొక్కించు [1]కడిఁది మావఁతులు,
రథికులఁ జంపి యారథముల కుటీకి । రథిని మార్కొను మహారథికులుఁ గలిగి,
గదలుమోములఁదాఁకి కదుములుగట్టి । యుదరివెన్దిరుగుచునున్న యేనుఁగులు,
బిరుదుగోలల నేదు పెరిగినట్లయ్యుఁ । బరఁగ మిన్నులమీఁదఁ బొగ గుష్ణములు,
నొకహస్త మెడలిన నున్న హస్తమునఁ । బ్రకట శాత్రువు మీఁదఁబడి పొడుచువారుఁ,
దల ద్రెవ్వినను మున్న తా దృష్టి యిడిన । తులువపైఁబడి పొడ్చి తూలెడువారు,
నిజవాహనంబు వ్రందిన నవ్యవాహ । భజనఁ బల్మఱునిల్చి పరుఁగూల్చువారు,
ఖండంబు లయ్యును ఘనతర భ్రుకుటి । [2]యుండ నొడుగఱచు టుడుగనివారుఁ,
దారు నొచ్చియును బొండవులకుఁ దోడు । పోరాడువారునై భూరిభంగులను
దళములు పోర, రథంబులుపాఱి । నలసిన తలలుఁ జూర్ణములైన విండ్లుఁ
గఱుల త్రొక్కుల నేలఁగలిసిన భటులు, । వరుసఁ దుత్తుమురైన వాలుగుండెలును,
హరిఖురాగ్రముల నుగ్గైన బొమ్మికలు, । నురుగతిఁ ద్రెవ్విన యూరుకాండములు
వీరాసి నిహతిఁ ద్రెవ్వియు రథమిడ్చు । తేరి గుట్టలునై దృష్టింప రణము
శరశయ్య నిచ్చెక్కు శాంతనవుండు । పరమార్థమన్నట్లు భటులట్టి శయ్య
నెక్కిన చోటునై యింపార, సూర్యుఁ । డొక్కి మిన్నను పట్టపేనుంగు [3] వీపు
గొడుకు వచ్చెనో రాఁడో ఘోరాజకనుచుఁ । బొడవెక్కి వీక్షించుపోల్కి దీపింప.

భీష్ముఁడు పాండవవీరుల నొప్పించుట

అపుడు దుర్యోధనుండనుప దుర్ముఖుఁడు । కృప వివింశతి శల్య కృతవర్మలనఁగ
నేవురుదోరలు వీరెలమిఁ బంచాగ్ని । భావంబువారు విస్ఫార తేజముల
గాంగేయుకెలఁకులఁ గదిసి శాత్రవుల । భంగపెట్టుచు బరాబరి సేయునంతఁ,
దన తాలకేతువు దశదిశావీథి । వనమునఁ దోఁప దేవవ్రతుండలరి
తూలముం దఱుము వాతూలముఁ బోలె । వేలములకు సైన్యవితతిఁ బోఁదఱిమి,
పాంచాల కేకయప్రముఖులు వాఱి, । సంచిత వ్యూహపార్శ్వములైన వారి

---

1. కళిత మావుతులు. 2. దొండె వురుకుట. 3. రింపు. (మూ).

మూఁకలకుఱికి యమ్మొనలెల్ల విప్పి । యాఁకొన్నపులి యాలకాది కొన్నట్లు
వెన్నడించియు, జోడు విల్లుఁ బఠాక । యెన్న రథ్యము సూతునిలకు వ్రాల్చియును,
వారి తూపులవాన వరుసఁ దోడ్తోన । వారించియు ననూనవైఖరిఁ దాఁకి,
యెక్కుడఁజూచిన నెదుటఁ బార్శ్వములఁ । బెక్కండ్రు భీష్ములు బెరసినట్లుండెఁ
బ్రజలను బుట్టించి బ్రహ్మయావ్రేగు । నిజలీలఁ జెఱుప జన్మించినాఁ డనఁగ.
దాయలఁ దమసందు దట్టమై వివిధ । సాయకమయముగా శరములేయుచును
నేమి[1]చాళ్ళులు వట్టు నెత్తుటఁ దడుపు । భూమిశా, భూమిఁ దూపులనారునాటు
సురపూలవృష్టి నచ్చుగ నెరువుగట్టుఁ । బొరిపొరి రథవేగమున నెలుగువెట్టు
వివతులు ధరఁబడ్డ విజయఫలంబు । క్రమమొప్పఁ గొను భీష్మకర్ష కుండడర.
భయమంది భగ్నమై పాండవబలము । లయకాల మిదియని లజ్జను విడిచి
వడగండ్లఁ జిగురాకు వ్రయ్యలైనట్లు । తడఁబడి తలచెడి [2]తట్టాడి తలఁకి
చిందఱవందలై చివికి చీకాకు । నొందుచు [3]నొకనిపై నొకఁడు వ్రాలుచును
మందాకినీసూను మారొక్కఁ డగలు । మందునకును లేకమగఁటిమిఁ బాయఁ
దల్లిగారగు సుభద్రాదేవి కడుపు । చల్లఁగాఁ బుట్టిన సౌభద్రుఁడపుడు
కర్ణికారపతాక గలిగి సువర్ణ । వర్ణరథ్యముల నుజ్జ్వలమైన రథము
నెక్కి శౌర్యము రూఢికెక్కిన భీష్మ । ... ...
మద్రాధిపతిఁ బదిమార్గణంబులను । భద్రాత్ముఁ గృతవర్ముఁ బదిమార్గణముల
ఘనుఁడు వివింశతిఁ గాండవింశతిని, । అనువొప్పఁ గృపుని నూఅంబకంబులను,
దుర్ముఖుఁ బదియారు తూపుల నొంచి । మర్మంబు లగలించి మఱియంతఁ బోక
నారాచవర్షంబు [4]నాఁ దేయుమీఁద । వారక కురియింప, వారలు మెచ్చి :
" యితఁడు మహావీరుఁ డెవ్వరికంచెఁ ; । బ్రతివచ్చుఁ గ్రీడికిఁ బొరుమస్ఫురణ.
ఆర్వుర నణఁచు సంయమిపోలె మనల । నార్వుర శరవిద్య నడఁపుచున్నాఁడు.
వాల నిచ్చినఁ గాదు వారికి వారు । చేలాంపుపన వీనిఁ జెండాడుటొప్పు. "
అని సూతునొక్కఁడు హయములనొకఁడు । ధనువొక్కరుఁడు కేతుదండ మొక్కరుఁడు
ఘనరథం బొక్కఁడు కవచ మొక్కరుఁడు । తనుమూడఁ జొచ్చినఁ దోడ్తోన నతఁడు
ననిటికన్ని చయ్యనను గైకొనుచు । మిన్నేటిసుతు విల్లు మెఱుఁగుటమ్ములను

---

1. చాళ్ళువట్ట. 2. దట్టమై. 3. నొకటిపై నొకటి. 4. నాఁ దేయు. (మూ).

విజీచిన విఱుగక వీఁడెంతయనుచు । నఱమంట పిడుగునై యఱగన్ను మెఱయ
నమరనదీనూనుఁ డభిమన్యు నపుడు । సమయించు తలఁపున శక్తి వైచుటయు,
నది మూఁడు శరముల నార్జుని దునిమి । నదిసూను కవచంబు నఱికిన, నలిగి
కృతవర్మ మద్రేశ కృప వివింశతులు । ధృతి దుర్ముఖుఁడు భుజోద్రేకంబుతోడ
బాణాష్టకంబులు బాణనప్తతులు । బాణశతంబులు బాలుపై నేయ
నంతలో భీష్ముఁ డస్త్రాది సన్నాహ । దంతురంబైన రథంబెక్కి వచ్చి
సాయకత్రయమున సౌభద్రు నురము । వాయువు లడయూడ వ్రయ్యలు వాపి
[1]పాఱవాతమ్ములు ఫాలదేశమున । నాఱు నాటినఁ బ్రాణ మల్లలనాడి
కోపధూమ్రమూర్ధుఁడై గోత్రారిమనుమఁ । డేపుచేవయు నాత్మ నినుమడింపంగఁ
గ్రొత్తగా మిన్నేటికొడు కెత్తికొనిన । యుత్తాల కాలాంక ముర్వీ గూల్చుటయు
రాజుచిత్తము పాండురాజునైనికుల । నాజిలో గెల్వరాదని కొంత దెలిసె.
ఆర్చేఁ బాండవసేన యూహావలక్ష్మ । యూర్చివుచ్చిన భావముండె నీమొనకు.
సౌభద్రుపై నంపజడి శల్య కృపులు । వేభంగి నడరింప వేగంబె వచ్చి
పావని యాబాణపటలంబు విప్పి । దేవవ్రతుని విల్లు ద్రెవ్వనేయుటయు,
నతఁ డొండువింట నస్త్రావళి దొడిగి । ప్రతివీరు సింగంపుఁబడగ దున్మాడి
యంబకత్రయమున నభిమన్యు గ్రుచ్చి । పంబి పైపై వచ్చు పరసేనఁ బఱప
వారి సైన్యపుఁడును వరుసఁ గేకయులు । వైరాటు లిరువురు వారి తండ్రియును
బవనజ పార్థనంభవులకు మిగిలి । దివిజ నదీసూనుతే రాక్రమించి
శక్తి కుంత ప్రాసచక్ర గదాది । శక్తిఁ దోమర నహస్రంబులు గురిసి
కృతవర్మ మద్రేశుఁ గృపు వివింశతిని । ధృతి దుర్ముఖుని గుంపు తెరలఁ దోలుచును
ఎడనెడ భీష్ముతో నేల్లాడుకొనుచు । వడముడి వడిమెచ్చ వ్రాలుచో, నందుఁ
గరిఘటాపటలితో గర్వంబుతోడ । ధరణీశుఁ డలర నుత్తరకుమారకుఁడు
శల్యుపైఁ గవిసి విశల్య దోశ్శక్తిఁ । గల్యంశజుంకును గలసేన చూడఁ
గరిఁగొల్పి నారాచ ఘనవృష్టి గురిసి । హరుల సూతునిఁ జంపి యరదంబు నఱికి
యురుచాపయష్టియు నూనంబుచేయ । దరహాసమొప్ప సూత్యుని జూచి యతఁడు :
"గోగ్రహణమునాఁడు కురుసేనమీఁద । నుగ్రతచూపిన యోధవా!" యనుచుఁ

1. పాఱు. (మూ).

బ్రళయకాలమునాఁటి భాస్కరప్రభలఁ । గిల కిల నవ్వెడి ఘోటకంబొకటి
యుత్తరుమీఁదఁ బ్రయుక్తమై చుటయు । నుత్తుంగ రుచి నది యుడువీథిఁ గప్పి
దొరకొఁ గాలున కిది తొలిముద్ద యనఁగఁ । బరిమార్చె నుత్తరుఁ బ్రాభవోత్తరుని.
అతఁ డిట్లు కూలిన నాతని కరిని । ధృతిఁగూల్చి శల్యుండు తేరొక్కఁ డెక్కె.
తమ్ముఁ డిట్లల్లిసఁ దానల్గి శంఖుఁ । డమ్మద్రపతిఁదాఁకి హస్తినంపదను.
వరమేఘకులముతో వజ్రిగిరీశు । నిరవొప్పఁ జెనకఁ బోయినలాగు దోఁప
ఘోరభంగిఁ గడంగి కులిశోపమాన । దారుణాస్త్రములఁ బ్రతాపించి యేయ,
నమ్మొట్టడికి భీష్మ్ఁ డమితరథాశ్వ । సమ్మర్దమున నట్టి శంఖుని కరుల
నిసుకఁ గట్టిన బొమ్మరిండ్లు వేడుకకు । వెనఁ గాళ్లఁ దన్నెడి వెట్టియుఁ బోలె
ఘీంకారమునకు [1]దిగ్భిత్తులు పగుల । శంకలేక వధించు సంచు తానెఱిఁగి,
"యోడకుం డోడకుం డో యోధులార! । క్రీడి వచ్చితి మీకు గెలుపేమి బ్రాఁతి!
యటుచూడుఁ" డని మార్గణావళిఁ బఱుపఁ । బటుభంగి నధిప, నీబలములలోనఁ
జిద్రుపలయ్యెడు తేరుఁ, జెడిపాఱు హయము, । నదవదయగు బంటు, నణఁగు గజంబు,
ధూళిపాఱు పతాక, త్రుంగెడి గొడుగు, । గాలిఁబోయెడు విల్లుఁ గలుగవచ్చినను
అయ్యోడ్డు దోసపం డవిసినయట్లు । చయ్యన విచ్చె వాసవముఖ్యు లలర.
నరుఁడంత నిలువక నారి సారించి । సురనదీసూనుపై స్ఫురణమై నిగిడె.
ఇరువురుఁ దలపడ నీక్షించు ప్రజకు । హరి హరి దాఁకిన యాచందమయ్యె.
ఇట్లిరువురుఁ దాఁక నిరువంక దొరలు । పోట్లాట కెక్కిరి భూపాల, వినుము.
అప్పుడు భానున కపరాహ్ణమయ్యె ; । నెప్పటిశంఖుపై నెక్కె శల్యుండు.
గజయుద్ధమునకోర్చి కలకలంబోర్చి । నిజ[2]శరంబుల మాత్స్యనికరంబు దఱిమి
విరటు శతానీకు వెస [3]వెన్నడింపఁ । దిరమైన మద్రేశు తెగువకు వెఱచి
పదఘట్టనల భూమిభాగంబు వగులఁ । జెదరి శంఖుఁడు చేరె సేనానికడకు.
శంఖుఁడిట్లొదుఁగుట శాత్రవభటులు । శంఖంబులొత్తుట చక్కఁ వీక్షించి
నరుని భీష్ముండు తృణంబుగా నెన్ని । కురిసెఁ గోలలవాన గుణఘోష[4]మడర.
నరుఁడు నాభీష్మ్ఁ దృణంబుగా నెన్ని । పొరి పొరి బహుశరంబుల వెల్లిగొలిపె.
ఇరువురిరణమున కీ యుగంబెల్ల । నరిచాలదని తోఁచె శస్త్రాస్త్రములును.


---

1. దిగ్దంతులు. 2. శిఖంబుల. 3. వెన్ను. 4. మనఁగ. (మూ).

వడినంత భీష్ముండు వాసవితోడి । బెడిదము చాలించి పెద్ద[illegible]
ద్రుపదుసేనకుఁ దేరు దోలించి యతని । యపరిమితోగ్ర సైన్యంబుల[illegible]
నెండినవనమున కెగసి కార్చిచ్చు । మండెడుకైవడి మదగజ తురగ
రథ పదాతిచయంబు రౌద్రబాణాగ్నిఁ । బృథివిపాలొనరించి [illegible]
ఘనుఁడు కేకయపంచకము సేనకుఱికి । సునిశితాస్త్రంబులఁ [illegible]
నాలోడనముచేసి యంత విరాటు । నాలుగుదెగల సైన్యము [illegible]
యడయాలములతోడ నార్పులతోడ । గొడుగులతోడ [illegible]
బెక్కుదిక్కులఁ బర్వ పృథివీశుసేన । నొక్కదిక్కుగ నొత్తి, [illegible]
బాండుతనూజులు పరికింపుచుండఁ । జండిమ[1]నెఱపు చోఁ, జడభాను[illegible]
"ఎనయఁ దేజము చూప నీతండు చాలుఁ । బునరుక్తి యేల" [illegible]
భానుఁ డంబుధి గ్రుంకెఁ బాండవాస్యముల । తోఁ బంకజములు ముడిసి[illegible]
కౌంతేయ భీత్యంధకారంబుతోన । యంతంతఁ బర్వె సర్వాంధకారంబు.
రారాజు పులకాంకురంబులతోన । తారలు పొడమె నంతయు నభోవీథి.
రమణ భీష్ముని యనురాగంబుతోడ । నమరె సంధ్యారాగ మపరదిక్కునను.
అప్పుడు కురువీరు లాజిచాలించి । విప్పుమోముల భీష్ముని నుతించుకొనుచు
వేలంబులకు [2]నేఁగ వినుము పాండవులు । నాలంబు చాలించి యరిగి రిండ్లకును.
అని యిట్లు తొలినాఁటి యాజిలో భీష్ముఁ । డొనరించు పౌరుషంబొల్ల [illegible]
ఇట నాంబికేయున కెఱిఁగించె ననుచు । నట ముని జనమేజయక్షితిపతికి
జెప్పిన నారాజు చెలఁగి యమ్మీఁద । నెప్పాటఁ గథ[3]చెల్లె నెఱిఁగింపుమనిన.
గౌశల్యా గర్భదుగ్ధాబ్ధి శుభ్రాంశ! (?) । ఈశాన సంస్తుత్య! యింద్రా[illegible]!
పాలిత దివ్యోగ్రబాణసంపన్న! । నీలాంబుదశ్యామ నిర్మలదేహ!
సనకాది మునివంద్య! సచ్చిదానంద! । మనువంశతిలక! రామా! [illegible].
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సదయస్వరూప కాశ్యపగోత్ర [illegible]
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మయనామధేయ
రచితమై భీష్మపర్వమున నాశ్వాస । ముచితార్థయుతముగా నొప్పి రెండవది.

1. నెఱపుతో. 2. వీరు. 3. లెల్ల. (మూ).

తృతీయాశ్వాసము



శ్రీకంత కమలజార్చిత పాదయుగళ! । నాకేశవందిత నవ్యచారిత్ర!
లోకరక్షక, భక్తలోల, శరణ్య, । నీకు మ్రొక్కెద రామనృప, చిత్తగింపు.
అవధారు మఱియు సంయమి చెప్పఁదొడఁగె । నవినయస్ఫూర్తికి జనమేజయునకు.
ఆరీతి భీష్మ పరాక్రమంబునకు । సారస్యనిముఖుఁడై శమున నందనుఁడు
నాఁటి నిశావేశ నరనాథులెల్ల । వాటంపు భక్తిఁ గొల్వఁగఁ గొలువుండి
శౌరికిట్లను: "నిన్ను శక్రజునమ్మి । పోరిలోఁ బ్రజలఁ గోల్పోవుచున్నాఁడ.
బాణారి బాణాది బాణసంపదకు । ద్రోణుమెచ్చులు గన్న తూపులపసకు
బ్రమసి యోఁ గారవపతితోడి యనికి । సమకొంటిఁ గాక యీచల మెవ్వఁడెఱుఁగు.
ఇతఁడు శాత్రవహింసకేనోప ననిన । ధృతి నొక్కవిధము సంధింపనే యేను!
ఆపగాసుతు మర్త్యుఁడని యుంటిఁ గాని । నాపాలి మృత్యువై నటియించు నెఱుఁగ.
ఉత్తరుం డీర్లలో నుత్తరుం డొకఁడు । క్రొత్తగా నిదె నేఁడు గూలెసైన్యంబు."
అనినఁ గృష్ణుఁడు పల్కె 'నశ్లీలతలఁప! । ఎనయ నీయెడఁ గ్రీడి హిత మేల మఱచు!
ఎల్లింటిరణమున నీక్షింపు మితని; । చల్లనై యీరాత్రి శయనింతు గాక.'
అనిన నంతోషించి యవనీశ్వరుండు । వనజనాభుని నంచి వాసవి నంచి
యనిలజు నంచి సైన్యపు నంచి నకల । జననాథులను నంచి చనియె లోపలికి.
ఆరాత్రి దొర లాత్మ నాపగాతనయు । పౌరుష మొకతృణప్రతిమగా నెన్ని
"యెప్పుడు వేగునో యీనాల్లు జాలు! । తప్పక యుగముల్గె తాఁదోఁపఁదొడఁగె."
అనునంతఁ బక్షిన్వయము నూఁచి విడిచి । యెనయ నించుకనిక్కి [1]యిలఁ దోఁకఁ జీతి
చంచుపుటము విచ్చి చరణాయుధంబు । కొంచక కొక్కొరొకో యని యూర్చె.
వదలె విటగ్రీవ వనితాకరములు; । [2]ప్రిదిలె నుప్తసుఖంబు పృథివి జీవులకు.
భటుల నాజికి లేపఁ బఱతెంచె ననఁగఁ । బటు [3]గుణత్రయముతోఁ [4]బయ్యెర వెట్టె.

ద్వితీయ దివస యుద్ధక్రమము

అంతఁ దూర్యరవంబులంతంతఁ జెలఁగ । సంతక ప్రియనూనుఁ డరుణోదయమున
నిత్య కృత్యాచార నియమముల్ దీర్చి । వైత్యారి సాత్యకి తమ్ములు సఖులు

1. యలదోకచీర. 2. పృథిశె. 3. గణ. 4. పయ్యద. (మూ).

తూర్య స్వనంబులు తోరమై దిశల । సూర్యప్రభలతోడఁ జుట్టుముట్టఁగను
జేసూపి రారాజు సేనలఁ దఱుమ । నాసూటిఁ బగవారు నలమి పైఁబడఁగఁ,
బోరుఘోరంబయ్యెఁ బురుహూత నగర । వారాంగనల యిండ్ల వాఁకిళ్లు తెఱువ
... ... । కేళీకలాప ధిక్కృత వేగమగుచు,
నారద వీణా రణ ద్రామనామ । పూరిత సకల నభోభాగ మగుచు,
పటహ నిస్వాణ నిర్భరనాదజాత । పటు దిశావలయ దర్పధ్వంసమగుచు.
ఆ రణంబున భీష్ముఁ డానాటిరణము । కారణంబుగ నేచి కౌంతేయకోటిఁ
గొంచక చించినఁ గొదుకుచు సేన । కంచుమించై పాఱ గళములు నఱికి
దొరల నందఱుఁ దోలి తొప్పరలాడ । నరుఁడు నారాయణునకు నిట్టులనియె :
"బావ, చూచితె! శూన్యభావన నన్ను । నీ వీరవరుఁ డొన్ని యిటు మనసేన
నాహుతిఁగొనఁజొచ్చె ; నటు మనరథము । మోహరింపఁగఁజేయు మురవైరి, తగును."
అనినఁ గృష్ణుఁడు రథంబాత్రోవఁ దెచ్చె ; । అనిమిషనదిసూతి కర్జునుతోడ
నని ఘోరమై చెల్లె సప్సరో యక్ష । దనుజ గీర్వాణ గంధర్వులు పొగడ.
రామునిచేఁ గొన్న రౌద్రబాణములు, । భీమునిచేఁ గొన్న భీకరాస్త్రములు,
నిరువురు నాటుచో నిరువురుఁ గొంత । సురఁగరు సోలరు శూరత పెరుఁగ.
నరుని తూపులు తాఁకి నదిసూను పడగ । యరదంబు విలు జోడు నడఁగినఁ జూచి
కలఁగి కౌరవులెల్ల గాంధార శల్య । కలశజులాది (గాఁ గల యోధులెల్ల)
నేయుదు రవి క్రీడి యెంతయుఁదనుము; । పాయుదు రిటఁ గూడఁబడుదురు ; మతియు
నందఱికందనై హరిసూతి పెనఁగఁ । జిందఱవందనై క్షితిప, నీదొరలు
గాంగేయరక్షకై కడఁగి వచ్చియును । సంగరమునువీడి చయ్యనఁ దొలఁగ,
శరముల బలములఁ జక్కఁగా నఱుకు । నరుప్రతాపమునకు నరనాథుఁ డులికి
దేవవ్రతునిఁ జేరి తెగువ నిట్లనియె : । "ఓ వీర, పాండవేయుల గెల్తుననుచు
సేనలు విన నాడి సేనానితనము । (పూనిన నీదగు) భుజశక్తి గాన.
వాల నిచ్చితిగదా వాసవి నింత! । [1]తోలనిచ్చితిగదా దొరల నీరీతి!
బవరానఁ గుత్తుక బంటివై శివుని । మివిలిన శరవిద్య మించుచుండియును
ధృతి నిన్నుగావ నే తెంచు సైన్యముల । నితఁడు (వెన్నాడుచు నిట్లు) మోఁదెడిని.

1. తోలవిచ్చితివి. (మూ).

గురుఁడాదిగా వీని కోలలఁ బగిలి । విరథులై శిరములువీడఁ బాఱెదరు.
ఇట్టివాఁడవు కర్ణు నేటికి వెడలఁ । గొట్టితి రణభూమిఁ గొంతోపకుండ ?"
అనిన నించుక నవ్వి యాపగేయుండు : । "జననాథ, నీమాట సకలంబు నిజము.
సేన.....డ్డు । కానవు నాపరాక్రమ మింకఁ జూడు."
అనుచు గాండివపాణియై తేరుగడప, । జనపతి తానును సాహసస్ఫురణఁ
గృతవర్మ గురుపుత్ర కృపులతో నెక్కి । యతిఘోర శరవృష్టి నర్జునుఁ బొదువ
మహిమఁ బార్థునకు ధర్మజ భీమ నకుల । సహదేవు లాహవోత్సాహులై యొదవి
భీష్మునై నెక్కిన, బెడిదమై రణము । గ్రీష్మ భాస్కర కరాకృతిఁ దేజరిల్లె.
అందు గంగాసూతి హస్తకౌశలము । పొందునఁ బురుహూతపుత్రుని మేన
నమ్మలు గ్రుచ్చిన, నపుడు రక్తములు । చిమ్మిన గ్రోవితోఁ జిమ్మినట్లు)గసె.
నరుఁడు భీష్మునినేయు నారాచకోటి । గరళాగ్నికణములు గ్రక్కుచు నడరి
యతని విల్లును జోడు నరదంబుఁ గాల్చు । నతనికి నవియెల్ల నరుదెంచు మఱియు.
నరుఁడుద్రుంచు రయంబు నది (సూతి వాని) । వరుసఁదెచ్చు రయంబు వసుధకేర్పడదు.
ఇద్దరు సరివత్తు రిష్వవిద్య ననఁగ । నద్దరిపాటుగా నాపగేయుండు
క్రోవ్వాడితూపున గోవిందునురము । రువ్విన, నులివేడి రొంపినెత్తురులు
(క్రుంకుభానునిపోలెఁ) గొన మింటికెగసె । మంకెనపూచాయ మఱపించుమూర్కి.
ఆతతాగ్రహగుణవ్యగ్రుఁడై నరుఁడు । తాతఁజూచి యురంబు దశవిశిఖములఁ
దూలనేసిన నొడల్దూలియు నతఁడు । తాలిమి వదలక దర్పంబు (మెఱసి)
వింట నగ్నులకంటె వేండ్రంబులైన । కంటకాస్త్రములు లక్షలసంఖ్య దొడిగి
దయలేక నరునేయ, దాక్షిణ్యమాత్ర । మయిన లేక నరుండు నాభీష్మ నేసె.
అయ్యంపవెల్లువ నమరలోకంబు । వ్రయ్యునో ! లోకంబు వడిఁ దడఁబడునొ !
చుక్కలు డుల్లునో ! సూర్యునిరథము । చిక్కునో ! యని చలించిరి సురాసురులు.
అప్పుడు మధ్యాహ్నమయ్యెఁ గెంధూళి । గప్పి సంధ్యాకాలగతి మింటఁ దోఁచె.

ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునిఁ దలపడి విరథుఁ డగుట

ద్రోణుపై ద్రుపదపుత్రుఁడు తేరు పఱపి । బాణవర్షములఁ గప్పఁగ నాతఁ డలిగి
వాని సూతచ్ఛత్ర వాజివర్గంబ । నోనేసి యార్వ, ద్రోణున కల్గి వాఁడు
శితబాణవృష్టి వర్షింప వర్షింప, । నతఁ డంత నాశీవిషాకృతి తూపు

వేఁడిమంటలు గ్రక్కఁ వేవేగఁ దొడిగి । వాఁడిచూపులు దోఁప వాని నీక్షించి
పాండవసేనాని, పడితిగా కనుచుఁ । జండవైఖరినేయఁ జలియింప కతఁడు
నది రెండుచేసిన, [1]నావిశేషములు । మదిమెచ్చి పొగడిరి మనవారు వారు.
శరగురుఁ డంత ధృష్టద్యుమ్నుఁ డట్లు । శరము డంబునఁ ద్రుంపఁ జయ్యన నలిగి
శక్తి బాహాశక్తి సమకూర నెత్తి । రక్తాశ్వమీఁదఁ ఘోరముగ వైచుటయు,
మూఁడుతూపుల నది మోడుగా నటికి । వాఁడితూపున గ్రుచ్చె వాఁ డస్త్రగురుని.
అంతఁ బోవక శక్తు లతఁ డొకనూఱు । దొంతిపెట్టున వైవఁ, దోడ్తోన గురుఁడు
పరమాణువులుగాఁగ బొణంబులేసెఁ । గురువంశతిలక, యాక్రొత్తలు వినుము.
వెండియు సేనాని వివిధోగ్ర భంగిఁ । జండ కాండంబులు సంధించి గురుని
నుడుగని నెత్తుట నోలలాడించె. । నడిమికి నవ్విల్లు నటికి ద్రోణుండు
సారథిఁ దునిమి యశ్వములఁ జెండాడ । నారథి నాథుఁడు నరదంబు డిగ్గి
గద త్రిప్పివైవ, నంగద దాని గురుఁడు । చిద్రపలుగా నేసెఁ జిఱునవ్వుతోడ.
వాలును బలుకయు వాఁడంతఁ గొనుచుఁ । గాలాంతకుని రీతిఁ గదిమి పైఁబడిన
నావాలుఁ బలుకయు నలిగి యాచార్యుఁ । డావాలవలె నుండ నన్నియు నటికి
" చేతికి లోనయ్యె నేనాని జముని । వాతఁ ద్రోసెద " నని వాలెత్తు నంతఁ,
గరిఁగావ నేతెంచు గరుడాంకు పగిది । నరుదెంచి భీముఁ డయ్యాచార్యుఁ దాకి
క్రూరాస్త్ర యుగళంబు గుండియ నాటి । వైరథ్యుఁడగు తన వాహినీ పతిని
నొండొక రథమున నునిచిన, నంత । మండుచుఁ గురుపతి మారుతిమీఁదఁ

భీముఁడు కళింగ సైన్యము నుఱుమాడుట

గరి ఘటాపటలాధ్యుఁ గాళింగనాథుఁ । బరువడి మణిమంతుఁ బంపఁగా నతఁడు
పవనజు ముందట బలములలోన । వివిధ గదశ్రేణి వెల్లిగాఁ గొలిపె ;
అవి భీము బలముచే నర్ధము గూలె ; । దవులక యున్న యర్ధము దాఁగిపోయె.
మణిమంతుఁ డేనుఁగు మారుతి మీఁద । నృణిమంతుఁడై కొల్పి చేవేఁడి సూప
గద వేసి యవ్వీరుఁ గాలునిఁ గూర్చి । మదకరి నుగ్గాడె మార్గణోత్తములు.
శూరుఁ డాతని పట్టి శుక్రదేవుండు । మారుతియరదంబు మహిఁ గూలనేసి

---

1. యా విషాణములు. (మూ).

కుంతాగ్రములవంటి కోలలఁ బొదువఁ । గౌంతేయుఁ డప్పీరు గదఁ ద్రిప్పి చంపె.
అంతఁ బేర్చి శృతాయువను కళింగుండు । కౌంతేయు వాలంపగమిఁ జుట్టుముట్టి
వెడఁద తూపున విల్లువిఱుగ నేయుటయు, । వడముడి బొమముడి వడినిడి కడిమిఁ
బలుకయు వాలును బాణిద్వయమున । వెలుఁగ శాత్రవ బాణవితతిఁ ద్రుంచుచును
ద్రోచి యెక్కిన, వానితోఁబుట్టువొకఁడు । ప్రాచీశ నిభమూర్తి భానుమంతుండు
ఐరావతముఁ బోలు హస్తిపై వచ్చి । మారుతి నుగ్రతోమరముల వైవ,
నిభము కొమ్ములు ద్రొక్కి యెక్కి యాభీముఁ । డభియాతిశిరము ఖడ్గాగ్నిలో ద్రోల్చి
దంతి ప్రాణము గొని ధరణికి దాఁటి । యంత శ్రుతాయువు నరికట్టు కొనిన,
నతఁడును దనసేన కర్థిఁ జేవిఁవఁ । జతురంగ రంగ ద్విశాలమై యదియు
మొగిళులు పూర్ణసోముని జుట్టుముట్టు । పగిది వాయుజు మీఁదఁబడిన, నజ్జోదు
పాదచారము నొంటిపాటును నైన । నాదెస చూడక యధికరోషమున
నాసేన నసిధార నటునిటు చెదర । వ్రేసియుఁ గరవాల విద్య పెంపునను
గరిశిరంబులు వ్రేయఁ గ్రంద్రెన మెదడు । కరవాలమున నంటి కడుభార మైనఁ
బడగలు తునుకలై పడ వ్రేసి వ్రేసి । వడముడి యావ్రేగు వారించుచుండు.
సారథి రథ రథ్య సహితంబు గాఁగఁ । దేరులు నఱుకుచో ధృతిఁ జేతిసోతి
మొక్కవోయిన నశ్వముఖమున నపుడు । గ్రక్కున నతఁడు ఖడ్గమువాడి వెట్టు.
డాసిన నృపకిరీటములకు విసర । [1]నేన వోయిన చోట నితఁడు ఖడ్గమునఁ
గాలుబంట్లను జక్కుగా వ్రేసి వ్రేసి । చాలంగ నయ్యేన చక్కంగఁ బెట్టు.
గాలిచూలీ రీతిఁ గాళింగబలము । నాలంబులోఁ గూల్ప నబ్బిరుసునకుఁ
జలియించి సూర్యుఁడు జాతె ననంగ । నలవి పెట్టినయట్లు లపరాహ్ణ మయ్యె.
అంతఁ గళింగుపై ననిలనందనుఁడు । [2]హలాంతకాఁడై తాఁక నుంకించు చోటఁ
గేతు కార్ముక రథ్య కీలితంబైన । యా తేరు సారథి యవసరం బెఱిఁగి
ముందట నిడిన భీముఁడు రథంబెక్కి । యందుఁ జాపముఁ బూని యమ్ములు దొడుగ,
నాయువు డగ్గఱి యాశ్రుతాయువును । సాయక నవతిఁ గీచకవైరి నేయ,
నవి ద్రుంచి యొకబాణ మనిలజుఁడేయఁ । బలిలి మూర్ఛ మునింగి పడియె నయ్యోధుఁ;
డతఁడిట్లు మూర్ఛిల్ల నాతని రథము । హితుఁడు సారథి యాజి కెడఁగల్గఁ దఱిమె ;

1. నాస. 2. వంత (మూ).

కర్ణధారుఁడులేని కలఘుఁను బోలె । ఘూర్ణాయమానమై కుందెఁ దత్సేన.
ఇట్టి భీముప్రతాప మీక్షించి యేటి । పట్టి మారుత పుత్రుపైఁ గడంగుటయు,
నతనికి నడ్డమై హరి సహోదరుఁడు । ధృతిఁ జేకితానుండు ధృష్ట కేతుఁడును
విరటుండు పాంచాలవిభుఁడు వెండియును । దొరలు శిఖండియు దురదురఁ దాఁకి
వాలికతూపుల వాన [1]ముంచుటయుఁ, । గేలిని జేయుచుఁ గిమ్మీరవైరి
దేవవ్రతుని మీఁదఁ దేరు దోలించి । యావీరు శరవృష్టి కాత్మ భేదిలక
పరశు తోమర గదా ప్రాస ఖడ్గాది । పరిణద్ధ శరపంక్తిఁ బఱపిన, నతఁడు
బలములతోడ నబ్బట కోటినెల్లఁ । గలగుండు వెట్టి శిఖండిఁ దప్పించి
యంత భీమునితేరి హయముల నెల్ల । శాంతనవుం డొండుశరమున నటికి
సింహనాదముఁ జేయఁ, జెదరక భరత । సింహము గదగొని సేనాని మీఁదఁ
గవియుచో, సాత్యకి ఖండించి నొంచె । దివిజనదీసూను తేరిసారథిని.
సూతుఁ డిట్లల్లి వాజులు భీష్మతోన । యూతేరు గొనిపోయె నాజికిఁ దొలఁగ.
అట్టిచో బకవైరి యుగ్రహంబునకు । నెట్టివారలు నిల్వకేఁగిరి తొలఁగి.
జననాథ, వినుము ధృష్టద్యుమ్నుఁ డపుడు । కనుఁగవ నొక్కనికానంబు పొడమి
బకవైరి కిట్లనుఁ: "ప్రభున, నీవిచట । నొకముహూర్తము చూచుచుండుము నన్ను;
క్షాగవతతికి నాకడిమి చూపుదును; । ధీర, డిగ్గుదుగాక తేరు నీ." వనుచు
డించి పగ్గము లుగ్గడించి నిజ్జగము । ముంచి తూర్యంబులు మ్రోయుచుండఁగను
గృప గురుసుతులఁ దాఁకిన, వారు నతనిఁ । గుపితులై కప్పిరి ఘోరాస్త్రవితతి.
అపుడు ద్రోణజుని రథ్యముల సారథిని । ద్రుపదాత్మజుఁడు చంపఁ, దొడఁగి ద్రోణజుఁడు
కృష్ణరథంబెక్కి నిష్కృప నంపవాన । ద్రుపదజుఁ గప్పఁ దోడ్తోఁ గప్పె నతఁడు.
ఇరువురిచేత నట్లితఁ డొంటిఁ బడిన । హరిపౌత్రుఁ డచటికి నరదంబు పఱపి
మించిన రామ సౌమిత్రులఁ దొల్లి । కొంచక తాఁకిన కుశుఁడును బోలె
ననుపమ శరకోటి నాక్రమించుటయుఁ, । జనుదెంచి శల్యుఁ డా సౌభద్రుఁ దాఁకి
యేఁబదికోలల హృదయదేశమున । నేఁబదిగంట్లుగా నేసి బిట్టార్చి
విల్లుద్రుంచిన, నొండువింట సౌభద్రుఁ । డెల్లగాఁ బదితూపు లేఁబది దొడిగి
మద్రేశు మూర్ఛానిమగ్నుఁగా నేసి । యద్రులు చలియింప నార్చె; నార్చుటయు

---

1. ముంచియును – గేలిమి లేనిచో. (మూ).

సారథి తొలఁగించె శల్యు సంగ్రామ । ధారుణి కెడగల్గ ధరణీశ, వినుము.
అత్తతి లక్ష్మణుండనఁగ నీపౌత్రుఁ । డుత్తరాప్రియుఁ దాఁకి యుగ్రబాణములు
చెరివె నశాలపుష్పిత పలాశంబు । తెఱఁగు రక్తములు సంధిల నేనలార్వ.
అట్టిచో సౌభద్రుఁ డతనివక్షఁబు । గట్టితూపుల నేర్పుగదుర నేయుటయు
నడరించె నొక బాణ మభిమన్యు విల్లు । నడిమికి విఱుగ నీ సందనాత్మజుఁడు.
విల్లట్లు విఱిగిన విజయు కుమారుఁ । డల్లన నగుచుఁ జయ్యన నొండునింట
శేషజిహ్వాలుఓని శితపుంఖములను । భీషణాకృతి నేసి పెద్ద నొప్పింప
నాత్మజు నొప్పికి నధిప, నీతనయుఁ । డాత్మసంతాపింప నభిమన్యుమీఁద
నరదంబు దోలింప, నతనికిఁ దోడు । గురుఁ డాపగేయుండు గురుతనూభవుఁడు
కృపుఁడు మద్రవిభుండు కృతవర్మ శకుని । నృపులు వెండియుఁగూడి నిశితాస్త్రతతులఁ
దను నేయ, నర్జునతనయుఁ డందఱకు । నినుమిక్కిలై పోరె నీక్షింప సురలు.
అపుడు దవ్వులనుండి యా క్రమంబెల్లఁ । గపికేతనుఁడు గాంచి గ్రక్కున రథము
నీసైన్యతతులపై నిగిడించి మించి । యేసిన వాలమ్ము లెన్నియోగాని
యెవ్వనిఁ జూచిన నేనూరు వాఁడి । చివ్వలు నాటని శిశువైన లేఁడు.
నరపతి సర్వసేనలకుఁ జేచూపి । నరునకుఁ దోడ్పాటు నడువంగ ననుప,
నది సింజినీరావ హయఖురారావ । రథిని ఘంటారావ రథరావములను
దట్టమై నడచినఁ దావకబలము । దట్టమై నడచినఁ దలపాటు గలిగె.
నవధూళి సూర్యమండలము గప్పుటయుఁ । గనిసెఁ జీఁకటి మిన్ను గానరాకుండ.
హయఖండ భటఖండ హస్తిఖండముల । రయమొప్ప వెడలిన రక్తధారలను
ధూళి యడంగినఁ దోఁచె నీమొనలఁ । జాల నర్జును బాణసంపత్తిఁ జెదరి
తునిసిన శరచాప తూణీర ఖడ్గ । ఘన కపాల కిరీట కవచ కేతువులు,
నలిసిన హయశిరోనాగయోధాంగ । సలలిత భూషణ చర్మాస్థితతులు,
తుమురైన రథచక్ర తోమరచ్ఛత్ర । విమల శరస్త్రాణ వీరయోధులును.
పోరు ఘోరంబయ్యెఁ బురువూతి తనయు । దారుణాస్త్రములకుఁ దలఁకి నీబలము
మొనకట్ట తెగిపాఱ ముందఱ గాన । వెనుక చిక్కను నిల్వ వెరవులు మాలి
తెమలిన నరుఁ డొత్తె దేవదత్తంబు; । భ్రమపుట్ట హరి యొత్తెఁ బాంచజన్యంబు.
అప్పుడు గురుఁ బల్కె- నాపగేయుండు: । "చెప్పఁ జిత్రముగదా జిష్ణుని మహిమ!
రథికుఁ డర్జునుఁడు సారథి కంసమర్ది । ప్రథనవిక్రమ మెంత పాటింపరాదు!

మురువుగాఁ ద్రిపురారి మూఁడవకన్ను । తెఱచినట్లు ప్రతాపదీప్తినున్నాఁడు.
మనపోఁజు నాజికి మరలింపరాక । విను విచ్చి పోఁ జూచె; వీరవర్గమును
వెనుకముండై పోయె వేలంబుకడకు. । ... ...
విప్పక నిలిచిన వీరవర్గమును । నొప్పుమై నాజికి నూలొక్కల్పరాదు.
వేఁడిమి చాలించి వేగ భానుండు । మూఁడుమూర్తుల పొత్తు మున్నిట ప్రాలె.
నేనలఁ [1]దివిపించి శిబిరంబుకడకు । మానవేశ్వరుఁ గొంచు మరలుట మేలు."
అని చెప్పుకొని భీష్ముఁ డాప్రకారమునఁ । జనియె వేలములకు సైన్యముల్ గొలువ.
పాండవేయులుఁ దమ బలములఁ ద్రిప్పి । మెండైన యార్పుల మిన్ను ముట్టంగఁ
జివురుఁదోరణములఁ జెలువైన సంధ్య । దవిలి వచ్చెననంగఁ దనరుపాశ్చెంబు
చొచ్చిరి మదినుల్క చొచ్చి కౌరవ్య । లిచ్చల నరుశౌర్య మెన్నుచునుండ.

తృతీయ దివస యుద్ధము

అంత నిద్రాసుఖం బాహవశ్రాంతి । నంతపెట్టఁగ రాత్రి సంప్రీతిఁ బుచ్చి
వేగ భేరీధ్వాన విహ్వలాహ్వాన । మై గభీరంబైన యహికేతుసేన
చనుదెంచి సంగరస్థలి నిల్చుటయును, । దనసేర్పు మెఱసి మండాకినీసుతుఁడు
గారుడవ్యూహంబు ఘటియింప సమర । భారకుండై ముక్కుపట్టు తానయ్యె.
ఆచార్య కృతవర్మలచట నేత్రములు, । నాచార్యసుత కృపు లచటిశిగంబు,
శల శల్య భగదత్త శకసింధు సాల్వ । బలభుజు లెల్ల నేర్పడి తన్ను గొలువఁ
దమ్ములతోఁ గూడి ధార్తరాష్ట్రుండు । మెమ్ముచు వీ పయ్యె విహగాధిపతికి.
విందానువిందులు విను నూరసేను । లందు బాహ్లికుఁడును నట వాలమైరి.
లీలమై మగధ కళింగ వల్లభులు । కీలించినట్లు దక్షిణ పక్షమైరి.
కోసల కర్ణాట కుకురాధి పతులు । భాసిల్ల డాకాలి భావమై రధిప !
తక్కిన రాజులు తమకు నిమ్మైన । యిక్కువ నెడనెడ నేర్పడునంత

నటఁ బాండవానీక మాజికి నడచి । పటహ కాహళ శంఖ పణవాదు లొలయ
బలపతి ధర్మజ ప్రముఖుల నడిగి । దళముల నర్ధచంద్ర వ్యూహముగను
బన్నుచో, మాగధపతియుఁ బాండ్యుండు । నెన్న భీముఁడుఁగూడి యీవ్యూహమునకు

1. దీపించి. (మూ).

దక్షిణశృంగమై తగ నుండిరంత. । దాక్షిణ్య మొప్ప మాత్స్య ద్రుమసోమకులు
గాళ కరూశ కేకయులు నీలుండు । నా శృంగమునకుఁ బ్రాపై నిల్చి రధిప !
పరఁగ శిఖండి సౌభద్రులుఁ గవలు । హరి సహోదరుఁడు ముఖ్యుఁడైన సోమకులును
ద్రౌపది కొడుకులుఁ దన్ను సేవింప । భూపతి నడుమయ్యెఁ బొసఁగ నగ్రమున.
హైడింబుఁడాదిగా నసురసైన్యంబు । తోడ సమస్త యోధులు నిల్చిరచట.
జగదేకనిధిచేయు సారథ్యమునకుఁ । దగుచు డాపలికొమ్ము తానయ్యె నరుఁడు.
నరనాథ, యుభయసేనలు నిట్లు పన్ని । నరభస వాద్య ఘోషంబులతోడఁ
దలపడి సందడిఁ దాసేన పోర । బలధూళి దివిఁ గప్పె భానునిఁ గప్పి.
యామహాధూళి లక్ష్యము గానరాక । నామధేయములు పేరం జాటి చాటి
తాతల పేళ్లును దండ్రుల పేళ్లు । భీతిపుట్టఁగఁ జేయు బిరుదుల పేళ్లు
సాధకంబగు పా ... ... ల పేళ్లు । బోధించి బోధించి పోటును గొంటారులు.
భీమసేనునిచేత భీష్మునిచేత । నీమొనలామొన లేర్పాటు పేర
దేవాసుర క్రందు దీనికి సరియె । భావింప ననుపోటు పాటించి రధిప !
ఆయెడ గురుపుత్త్రుఁ డాచార్యుఁ డాప । గేయుండు శల్యుండు కృతవర్మ శకుని
యమసూనుసేనపై నడరినఁ జూచి । [1]కమలి వాయుజుపట్టి కదనలిపట్టి
ద్రౌపదేయులుఁ జేకితానుండు శైబ్యుఁ । డాపాండుపైఁ బడ నని ఘోరమయ్యె.

దుర్యోధనుఁడు భీమునితోఁ బోరి మూర్ఛిల్లుట

రాజరాజప్పుడు రథ సహస్రముల । వాజిలక్షలఁ గూడి వాయుజుమీఁద
హైడింబుమీఁద బిట్టడరినఁ జూచి । క్రీడి ధర్మజుఁడు వీక్షింప నీబలముఁ
దఱుమఁ జొచ్చుటయు, గాంధారబలంబుఁ । దఱుమఁ జొచ్చిరి పార్థతనయ సాత్యకులు.
శకుని సైన్యంబంత శైనేయు రథము । శకలంబు లొనరింప సాత్యకి వచ్చి
యభిమన్యు తేరెక్కి, నయ్యిరువురకు । సభయరణంబయ్యె శకునితో నధిప !
కౌరవపతి యంతఁ గరువలి సుతుని । ధీరతతోఁ దాఁకి తీవ్రబాణములఁ
గప్పిన, నగుచు న గ్గంధవాహజుఁడు । విప్పైన క్రొవ్వాఁడి వేఁడితూపొకటి
యురము నాటినఁ, బ్రాణమూటాడి నృపతి । సరగునఁ దేరిపైఁ జదికిలఁ గూలి

1. కమల వాలిని పట్టి, కమలినిపట్టి. (మూ).

సొమ్మ వోయినఁ, దేరు సూతుండు గొనుచు । న మ్మహాపతితోడ నరుగఁ జొచ్చుటయు,
బలములు విఱిగి దోర్బలములు దఱిగి । నలువంకఁ బదఘట్టనల నేలయద్రువ
నలుగువైచినవాఁడు నభయ మన్వాఁడుఁ । బులు గఱచినవాఁడుఁ బోలనివాఁడుఁ
దలవీడుకొనువాఁడుఁ దగఁ దొట్రువాఁడుఁ । బలవించువాఁడునై పాఱఁ జొచ్చుటయు,
సైన్యేశ సౌభద్ర శరముల శకుని । సైన్యంబు లొకవంక నడిఁ బాఱఁ దొడఁగె.
వడముడి యార్పుల వాసవాత్మజుని । [1]పెడచేతి యేట్లచే భీతిఁ బెట్టించి
బలములు నిలుపక పాఱెనే గాని । కలశజ భీష్మ వాక్యము లొల్లరైరి.
అంత భూపతి కొంత యామూర్ఛ దెలిసి । యంతంతఁ జెదరు సైన్యములను జూచి
యదలించి తఱుము భీమార్జునద్వయముఁ । జదురొప్ప నీక్షించి సారథిఁ జూచి :
" యోరి, వైరులు నిక్క నురుకీర్తి స్రుక్క । నేరమి మాకెక్క నీవు నారథము
రణభూమిఁ బాపఁ గారణమేమి సూత ! । గణుతింప వైతె నాక్రమ మింత ! " యనుచు
రణభూమి నడిమికి రథముఁ దోలింప । గణనకు నెక్కుడై ఘనుఁడ, నీ మొనలు
దండితోఁ దమనుయోధనురాక కలరి । యొండొండఁ గూడి యుద్ధోర్వీ గ్రిక్కిరిసె.
ప్రథనంబునకు మఱి బలము నమర్చి । పృథివీశ్వరుఁడు ద్రోణభీష్ములఁ గదిసి,
" యెన్నఁ బాండవకోటి కీ రల్లకునికి । మున్న యేఁ గానక మోసపోయితిని.
అలిగినఁ ద్రిజగంబులడ్డమే మీకు ! । నలువొప్ప నిట్లుండె నాతలవ్రాత.
బలవంతు రాధేయుఁ బల్లదంబొడి । కలనికి రానీక కంకు వెట్టితివి.
ఆప్తుల వలెనుండి యహితంబు దలఁచు । తప్తచిత్తుల నమ్మఁ దగవును గలదె !
భయమేది పాండవ పక్షపాతకులు । అయగారులార, మిమ్మన నేమి గలదు ! "
అనిన భీష్ముఁడు మందహాసంబుతోడ :। " మును నీకుఁ జాటనే మొనయవుగాక.
శ్రీభర్త నమ్మించి చేపట్టఁ గాన । బీభత్సు నాజి నభేద్యంబు గెలువ.
నాకెకా దర్జును నర నాగ నాక । లోకవాసులకు గెల్చుట దుర్లభంబు.
వికర్తనుపులు మున్నువృద్ధులు పుట్టి । నెగడనివారు నిర్మితిబుద్ధులును,
బ్రథిత శస్త్రాస్త్రులఁ బాండునందనులఁ । బ్రథనంబులో గెల్చు బలియురుగలరె !
ఐనను నీవు నన్నడిగితి గాక । నానేర్పు చూడుము నరనాథ, యేను
జండికాదేవికి శరదేవతలకుఁ । బాండవసేనల బలియిచ్చువాఁడ."

---

1. పెడతటి యెల్లచే. (మూ)

నని పల్కి కెంజాయ యుఱుకంట నంట । జననాథ, భీష్ముండు సంభ్రమించినను
శంఖంబు లొత్తిరి సకల కౌరవులు । పుంఖానుపుంఖమై భువనంబు గలఁగ.
తూర్యస్వనంబులు తోడ్తోన నిగుడ । శౌర్యసారంబైన శమనజు మొనయు
నార్చి శంఖములొత్తె రనిన బిడ్డలకుఁ । గూర్చినచీకు పల్కును సంజయునకు :
"అధిపుతోఁ బంతమట్లాడిన భీష్ముఁ । డధికత నరున కెట్లాజిలోఁ జూపె ?
ఈకథావిధము నాకెఱిఁగింపు." మనినఁ । జేణిని కథ యిట్లు చెప్పె సంజయుఁడు :

భీష్ముని విజృంభణమునకుఁ బాండవయోధులు తల్లడిలుట

"మార్తాండబింబంబు మధ్యాహ్నసమయ । వర్తితోగ్రప్రభావర్తియైనపుడు
తానును నట్టిప్రతాపంబు దాల్చి । భూనాథ, మీతండ్రి భుజశక్తి మెఱసి
హరిసూతిఁ దాఁకుచో నతనికిఁ దోడు । కురురాజు శల్యుండు కుంభసంభవుఁడు
భూరిశ్రవుఁడు ద్రోణపుత్రుండు మఱియుఁ । గారవవీరులు గాంగేయుఁ గడచి
క్రీడిపైఁ గవిసినఁ, గీచకాన్వయును । వైడింబ పాంచాలి హరిసహోదరులు
నభిమన్యుఁ డాదిగా నక్కడి దొరలు । రభసంబుతోఁ జెక్కి రౌద్రభావమున
భాగీరథేయుని బలముల నెల్ల । భాగశేషంబుగాఁ బరిమార్చునపుడు
హుంకారములును మహోగ్ర మత్తేభ । ఘీంకారములు ధనుఃక్రీంకారములును
జెలఁగె ; నప్పుడు తునిసిన మస్తకములు । నలినలియైన కందములు బాహులును
బొడిపొడియగు చాపములుఁ జామరములుఁ । బడుగొడుగులు రక్తవాహినిఁ దేలు.
లోఁప్రాణములతోడఁ గొని నక్కలేఁగి । బోరియలఁదుఱిగిన పోటుమానుసులు
పలవింపఁ బాతాళపతి ధాత్రివేఁగు । వెలయ శౌరికి విన్నవించినట్లగును.
గ్రీవలు దెగి వెలికిలఁబడు హారులు । వేవేగఁ గాళ్ళులు విడ్రుచుకొన్నపుడు
రివుహరికేఁగుచో యముఁ డడ్డపడిన । జరణాబ్జములఁ దన్ను చందంబు నెఱపు.
అరదంబు లిలఁగూలి యాజిఁ గాల్వరకుఁ । జరియింపఁగారాని చందంబు చేయు.
గుంపులు గట్టిడి క్రోవ్వాఁడి మగలఁ । బెంపుతోఁ బేర్చోరఁ బిలుచుచు నపుడు
నీ సైన్యనాథుండు నిలయోగ్ర కృత్తి । వాసో విలాసుఁడై వైరి సైన్యముల
మాయ వన్నినయట్లు మంత్రించి నట్లు । ధీయుక్తిఁ గలగాంచి తెలిసినయట్లు
జ్ఞానాగ్ని నొకఁడు విశ్వము వ్రేల్చినట్లు । భానుభాను సమాన పాత బాణముల
వంచియు వ్రాల్చియు వ్రక్కలించియును । దుంచియుఁ దెంచియుఁ దుమురుచేసియును

జించియు నొంచియుఁ జీకాకుపడఁ గ । లంచియు బాణజాలముల భీష్ముండు
పరమేష్ఠి విశ్వరూపము చూపినట్లు । పరమేశ్వరుఁడు వీరభద్రుఁడైనట్లు
చూడ భాషింప మిసుంగరాకపుడు । ... ...
పరియలై పనచెడి పరసేన విఱిగి । పఱవఁ[1]బైపైని బటాపంచలగుచుఁ
దేరెక్కడనొ లక్ష్యదృష్టి యెక్కడనొ । యూరాక యెవ్వాఁడొ యతఁడెట్టివాఁడొ
తెలియక [2]దిటతప్పి దిగ్భ్రమ [3]చెందఁ । జెలరేఁగి క్రాంతేయసేనల మోఁది
గంగకీతఁడుగల్లుఁ గాకేమి రక్త । గంగాశతము నేఁడు గలిగించె ననఁగ,
నితనికిఁ గాంతేయు లేమున్నవారు । ధృతి నేఁడు త్రిజగంబుఁ దినకపోడనఁగ,
భీష్మపావకు రాఁజఁ బెట్టినవాఁడు । ఊష్మబొద్దైన దుర్యోధనుండనఁగ,
నెక్కడి గాండీవి యెక్కడిభీముఁ । డెక్కడి హరి వీని యెత్తికోలునకు
ననఁ బెచ్చు పెరిగిన, నాపగేయునకు । నెనసి భస్మంబెయ్యొ నేలక్ష్యమైన.
చూచుచుండిరిగాని శూరుపై నలుగు । పూఁచినప్రాణి యప్పుడు గల్గకుండె.
తేరి పగ్గంబులు దృఢముగాఁ బట్టి । శౌరి యప్పుడు సవ్యసాచి కిట్లనియె:
"గెలుతునందువు భీష్మకృపగురుద్రోణి । శల శల్య యుతేముగా శత్రుసైన్యముల;
నెన్నఁటికో గల్గు నీదైనరణము! । నన్నిధిగానని చండి పెట్టుదువు.
ఆపగేయుఁడు మిమ్ము నాహవతి గొనఁగఁ । జూపెదెన్నఁడు లావు శూరైకతిలక!"
అనినఁ గ్రీడి: "యదేల యాతని మీఁదఁ । జననిచ్చి చూడుమా సర్వజ్ఞ, రథము.
శరవృష్టి నార్పెద శాంతనవాగ్నిఁ । బరికింపు." మనిన నప్పద్మనాభుండు
నేమి ఘోషము వార్ధి నేమిఁ బగుల్ప । నామహాపీఠపై నరదంబు పఱప,
రణకాంక్షతో మీరు రండు రండనుచు । గుణఘోష మిగురొత్తఁ గురుపితామహుఁడు
శిత[4]శరాంబుద వృష్టిఁ జీకట్లు గలుఁగ । నతని యుగ్యముల రయంబు వాకట్టి
హరి నంపవెల్లిఁ జేయార్ప రాకుండ । హరిసూను రక్తమయంబుగా నేయఁ,
దననొప్పి తడవక దైత్యారి హరుల । ననికిఁ గాల్కొనఁజేసి యరదంబు గడవ
వడిఁ గ్రీడి యొక పాఱువాతి బాణమున । నడిమికి నేనాధినాథు విల్విఱువ
నతఁ డొండు విల్లెత్త నదియును దునిమె; । ధృతిఁ బార్థుచే విండ్లు తెగె నూఱుదాఁక.
అంత మహోగ్రుఁడై యతఁడొండువింట । నంతక పటు దంష్ట్రలనఁగ బాణములు
పఱపె; నన్నియును దప్పఁగ శౌరిరథము । పఱపఁబట్టి యతండు బ్రతికెనే కాని.

---

1. పైపైఁబడఁ బరపంచలగుచు. 2. దృఢ. 3. చెదర 4. శరాంబుధి. (మూ)

మఱియు భీష్ముఁ డపూర్వ మార్గణ విద్య । మెఱసి వాలమ్ములు మేన గ్రుచ్చుటయుఁ,
దాత నొల్లనియట్టి తలఁపున మనుమఁ । డాతని నేయుచో నపరాహ్ణ మయ్యె.
హరి యప్పు డిట్లని యాత్మలోఁ దలఁచెఁ: । " నరుఁడైన భీష్మబాణంబుల నొచ్చె;
కరలాఘవంబు గంగాతనూజునకుఁ । బెరుగుచున్న దిగాని బీరువోదింత.
పాండవసైన్యంబు పాఱెడిఁగాని । దండనాథునిఁ దాఁకు తలఁ పైన లేదు.
తాఁకుఁ బెట్లు తదీయ దారుణాస్త్రములఁ । దేఁకువచెడి నొచ్చి తిరుగుముఖమడియె.
కురుపితామహుఁడేయు కోలలవలన । నురుమూర్ఛ గదిరిన ట్లున్నాఁడ నేనుఁ.
గురుసేన రిపుసేన కొలుపమి యెఱిఁగి । నరుమీఁదఁ బొదువుచున్న ది నలుదెసల.
ఇష్టైన గాంగేయుఁ డీక్షణమందుఁ । బట్టిన తనబాన పతికిఁ జెల్లించు.
ఈ దురవస్థలో నేనూరకున్నఁ । గాదు కార్యం." బని గణుతించు-చోట,
నిప్పులు గ్రక్కెడు నిష్ఠురాస్త్రములఁ । గప్పె వెండియుఁ బార్థ గాంగేయుఁ డలుక.
గురు కృప కృతవర్మ గురుపుత్ర ముఖ్య । కురుయోధవరులు ఫల్గునుఁ జుట్టుముట్ట,
నావేళ సాత్యకి యత్తెత్తి చూచి । దేవవ్రతుని దాఁటి తెగిపాఱుచున్న
యోధులకిట్లను: "నోవీరులార! । యేధర్మవిధము మీరిట్లు పాఱుటలు?
క్రమ్మఱఁ దల్లుల గర్భంబు దూఱి । నిమ్మాడ్కిఁ బోవుటో! యెఱిఁగింపుఁ డింత.
అనఘులార, యనిత్య మధ్రువము ప్రాణ । మనుమాన మాచందమన మున్ను వినరె!
ఏ నున్న వాఁడ లక్ష్మీశుఁడున్నాఁడు । మా నరుఁడున్నాఁడు మరలి రం." డనిన
శౌరి తమ్మునిఁ బల్కుఁ: " సాత్యకి, నీకు । నీరీతి మరలింప నేమికారణము!
లీలతో భీష్ముఁ డేలింప రా రాజు । భూలోకమేల నొప్పుదునె యేఁగల్గ!
కడు నొచ్చెఁ గటకటా కౌంతేయసేన! । మడియింప[1]నో పదిమార్లు త్రిప్పెదవు!
కవ్వడి తానొచ్చెఁ గలసేన విచ్చె । నివ్వేళ భీష్ముండు హెచ్చియున్నాఁడు.
ఇట రాజు తలఁకెడి నేనూరకున్నఁ । బెటులుఁగార్యంబు నాపెంపు వీక్షింపు.
పట్టి కౌరవకోటి భస్మీకరింతు; । నెట్టన భీష్ముని నీఱుగావింతు."

శ్రీకృష్ణుఁడు భీష్ముఁ దలపడఁ బోవుట

నని చేతిములుకోల నవనిపై వైచి । యనుపమ భయదాట్ట హాసంబుతోడ
నొగల పగ్గంబులు నుతలీలవిడిచి । భుగులున నవయవంబుల మంట లెగయ

---

1. నోపవు. (మూ).

ఘనరథం బపుడు దిగ్గన డిగ్గ నుఱికి । తనచేతఁ జక్రమెంతయుఁ దేజరిల్లఁ
గన్నులు కెంపారుగతిఁ గాంకు దేర । సన్నపుఁజెమటూర సంపెటజాఱఁ
బీతాంబరము దూలఁ బించంబు వ్రేల । నేతెంచు హరిఁ జూచి యెల్లకౌరవులు
సింహంబుఁ బొడగన్న జింకలు పోలె । సింహాస్యమూర్తికిఁ జీకులై పాఱఁ,
గమలజాండము హల్ల కల్లోలముగను । గములుగా మింట నక్షత్రముల్ రాల
విల్లు చక్కఁదగిల్చి వెనఁ గేలు మొగిచి । యల్లన గాంగేయుఁ డరదంబు డిగ్గి,
"పరమేశ, పరమాత్మ, పాండవవరద, । నరహరి, నరకారి, నన్నేలురాజ,
రావయ్య చంపుదు రాక్షసధ్వంసి ! । భావింప నేఁడువో ఫలియించెఁ దపము.
అర్జునుచే నెన్నఁడగు నింక రిపుల । నిర్జింప నీకైన నిమిషమాత్రంబు.
భక్తవత్సలుఁడవై పరఁగ నీవిట్లు । భక్తుండనైన నాపై నల్గఁ దగునె !
అలిగి నన్నేమి సేయంగ నోపుదువు । జలజాక్ష, నీపదాబ్జము లేసుదలఁప.
ఖండితవైరివక్త్రంబు చక్రంబు । దండితో ననుఁ దాఁకి తప్పిపోఁ గలదె !
తాఁకిననేమి నీదాసుండ నీకుఁ । దేఁకువఁ జూడరాదే యివ్విధమున !
అదియేల నీచేత నడఁగు వారలకు । వదలని వైకుంఠ వైభవంబబ్బు.
ఏ నిట్టులల్లి నీవేతేర వలసి । పూని యేసితిఁ బాండుపుత్రుల నొవ్వ.
అలఘువర్తన, యేఁ గృతాగ్రుండ నైతి ; । కలుగునే ! యీచావు కాశ్యపాదులకు ?
ఇది నిగ్రహంబుగా దిది యనుగ్రహము ; । ఇదెకంఠ మదెచక్ర మెత్తవే దేవ !
ఘనత నంసారసాగరములోఁ బడితి ; । ననుగటాక్షింపవే నారాయణాఖ్య !"
అనునంత గాండీవి యచటికిఁ బాఱి । తనలావు కల్మి నాతని బల్మిఁబట్టి
దీనుఁడై యిట్లను: "దేవ, నీకిట్లు । రానేల ? నా పరాక్రమ మెందుఁబోయె ?
రథికుఁ డొక్కొకవేళ రణములో నొచ్చుఁ । బ్రథితాత్మ, తప్పుగాఁ బట్టుదురయ్య !
అరివధకై ననున్ నాయత్తపెట్టి । కరమున నీకుఁ జక్రము దాల్పఁదగునె !
ఈ వలిగెడిపాటి కేమున్న వాఁడు ! । దేవవ్రతుండెంత తెగ నీకుఁదగునె !
అటఁ బోయి తేని సాత్యకిఁ జంపినాఁడ । విటరమ్మ్ర నాసత్య మింక వీక్షింపు."
అని తెచ్చి నొగలిపై నచ్యుతు నునిచి । యనిమిషేంద్రకుమారుఁ డపుడువిల్లెత్తె.
అసురారి పాంచజన్యంబొత్తెఁ గ్రీడి । దెసలు భీతిల నొత్తె దేవదత్తంబు.
ఆమహాధ్వనికిఁ దూర్యములు మ్రోయించి । నీ మొనల్ పార్థుని సీలవర్ణునిని
భూరిసాయకములఁ బొదువుచుఁ గదిసి । ఘోర వైఖరి నార్వఁ గోపించి యపుడు

ఎండినవనము దహించు చిచ్చునఁగ । గాండీని బాణ శిఖాచ్ఛటావళులఁ
గాలుపఁ బొచ్చినఁ, గౌరవేశ్వరుఁడు । వేలుపునదికొడుకు విను మద్రవిభుఁడు
భూరిశ్రవసుఁడును బుసుహూతుకొడుకు । భూరిసాయకములఁ బొదివి నొప్పించి
శక్తి తోమర గదా నప్తనారాచ । శక్తి నొత్తిన, నల్గి జంభారిసుతుఁడు
శరములు శరములఁ జక్కఁగా నటికి । నరనాథు ఘనశక్తి నడిమికి నటికి
గంగాత్మజుఁడు వైచు గద నేలఁగలిపి । భంగమేర్పడ శల్యుపటుశూల మణఁచి
భూరిశ్రవుండు నేర్పున నేయు నప్త । నారాచముల నలినలిచేసి యార్చి
యభిమంత్రితము చేసి యైంద్రాస్త్రమేయ । సభిసవజ్వాలల నది మిన్ను ముట్టి
యాయుధకులమెల్ల నర్థి నీనుచును । బాయలై భవదీయబలములఁ గాల్చె.
మందాకినేయుని మతియును నస్త్ర । సందోహముల వియచ్చరులెల్లఁ బొగడ
నాటి, శల్యుని విల్లు నడిమికి నటికి । నూట భూరిశ్రవు నొగిలించి మించి
రారాజు వక్షంబు రంధ్రంబుగాఁగ । నారాచ మేసి క్రన్నన మూర్ఛపుచ్చె.
పుచ్చినఁ జూచి నీపుత్రులాగ్రహము । ఇచ్చలఁ బిచ్చిల నింద్రజుఁ బొదివి
యలుగులఁ బెట్టుచో, నైంద్రాస్త్ర మహిమ । నిలువనేరక కుంది నీపౌఁజులెల్లఁ
గెడయు గుట్టము లొడ్డ గెడవైన రథము । లడఁగు కాల్బంట్లు నుగ్గైన యేనుఁగులు
విఱిగిన విండ్లుఁ ద్రెవ్వినచరణములుఁ । జిరిగిన గొడుగులై చెడి పాఱె నధిప!
ఆనేనలోనఁ గేశావళి నాచు, । భాసిల్లఁ బ్రేగులు పడగలు నురుగు,
సరసమస్థిమ్మమాంసంబు పంకంబు, । సరిఁ దేలుచున్న యాస్యములు పద్మములు,
అడగొన్న గొడుగులు హంసలు నగుచు । నిడివిఁ బొడుఁ దొడంగె నెత్తురుఱేర్లు.
హరినరుల్ శంఖంబు లావేళనొత్తి । పరఁగించి యార్చినఁ బగిలె నీమొనలు.
అప్పుడు తనయింటికరుగ[1]ని రథికుఁ, । డెప్పుడు మెడలూడ్వ నెఱుఁగని హరులు,
సంతపెట్టని ప్రాతచదువు, వీడ్కొనిన । నంతటఁ గలుగు నిరాధార రథము
నవరాబ్ధిమునుఁగ, నయ్యంధకారమున । నృపులు కయ్యముమాని నిజసేనలెల్లఁ
దివియించి యిండ్లకుఁ దిరిగి వచ్చుచును । దివిజేంద్రసుతు శౌర్యతేజోబలములు
గొనియాడువారును, గురుభీష్మకృపుల । యనయతనంబున కడలెడువారు
నగుచు నందును నిందు నధికప్రతాపు । లగు మహావీరు లత్యానంద నటనఁ

---

1. నీరథము. (మూ).

035, 1A2
550.3

జంచలాక్షీజన చారుకరాగ్ర । కాంచన చామర గంధాద్యులైన
యుపచారముల కంటె యుద్ధంబులోని । యుపచారములు మేలు అరులచే ననుచు
నిద్రించి రారాత్రి నిజశిబిరముల । రౌద్రప్రతాపులు రాజరత్నములు.

చతుర్థ దివస యుద్ధము

అనయంబు నపుడెత్తినయ్యో నత్తూర్పు । కనక భేరులు మ్రోయఁ గన్నులు తెఱచి
కాల్యక్రియలు దీర్చి కౌరవు లనికిఁ । గల్యాణగతి వచ్చుగడియ మున్నాడి
వెడలె గాంగేయుఁ ; డప్వీరునితోడ । వెడలిరి ద్రోణ వివింశతి కృపులు.
మఱియు బాహ్లిక శల్య మగధాది నృపులు । నెఱి వచ్చిరయ్యాజి నెలవున కపుడు.
పాండవ బలమును బయనమై వచ్చి । యుండుట నవ్వేళ నుభయబలములఁ
దలపడె నాయుధతతి వేఁడి మెఱుఁగు । లల కాలమానసంహతి ముంచుకొనఁగ.
ఆర్పుల దిగ్వర్గ మల్లలనాడ । దర్పించి వివిధాయుధములఁ బోరుచును
ఆమొన లొత్తిన నట్టటు పోవు । చీమొన లొత్తిన నిట్టటు వచ్చు
చోహరిసాహరి నూర్మిమాలికల । యూహకుఁ దగియుండె యుద్ధరంగమున.
అప్పుడు గాంగేయుఁ డర్జును మీఁద । నుప్పొంగు కినుక మహోగ్రుఁడై కవియ
నతనితోడ నృపాలుఁ డాచార్య యుగము । కృతవర్మ శల్యుండుఁ గినుక బాహ్లికుఁడుఁ
గూడఁ నెక్కినఁ, బార్థు కొడుకందఱకును । జూడఁ జూడ సకాల సూర్యుఁడై తోఁచి
పదిట నారింట ముప్పదిట నేనింటఁ । బదుమూఁట వేదనాస్పదులుగా నేసి
వారి తూపులు దుర్నివారనిజాస్త్ర । ధారలఁ దునుమాడి తనప్రతాపాగ్ని
వెలుఁగొంద, భీష్ముండు వీర్యగర్వమున । బలభేదిపౌత్రు చాపము దునుమాడి
యర్ధచంద్ర శరాన నపుడు తానేయ, । నర్ధచంద్రధరారియాత్మజుం డలిగి
క్రుమ్మరించె శితాస్త్రకోటి నీమొనల. । బమ్మరింపఁగ భీష్ముపై నారి మ్రోయ
నతఁడు విల్లునుమాడి యశ్రమలీల । నతివృష్టి శరవృష్టి నవ్వేఁ బొదివె.
ఇరువురుఁ దలపడి యిట్లేయునపుడు । శరపక్షపవనంబు జగమాక్రమించె.
భూప, నీతనయుండు భూరిశ్రవుండుఁ । [illegible]నందనుఁడు
మదగజంబులు నాల్గు మదగజవైరిఁ । [illegible]వినగతిఁ దన్నుఁ [illegible]విన, నతి[illegible]
శల్యనందను విల్లు చక్కఁగా నఱికి । [illegible]చెనుమర నాటి,

31185
S.V.O. College Library, TIRUPATI. Acc. No. 10153
Date ....

భూరిశ్రవసు నంపబొమ్మగాఁ జేసి । సీరిసత్వుని జిత్రసేను నొప్పించి
యార్చిన, నలిగి యయ్యర్జునాత్మజునిఁ । గార్చిచ్చుతునుకలు కొరవభటులు
వీనికమొత్తంబు లిరులు గ్రమ్మంగఁ । బూని యెక్కిన, జూచి పురుహూతసుతుఁడు
ఆపగేయునితోడ నాజి చాలించి । నీపొఁజుపైఁ దేరు నిగిడించె నవ్వుఁడు.
పతి యంతఁ ద్రైగర్తపతిఁ గేకయులను । గృతవర్మ కృపులను గ్రీడి[1]కోల్తలకుఁ
బురికొల్ప వారితోఁ బోరెడు పార్థుఁ । బరికించి పాంచాలపతి తనూభవుఁడు
ఆతనిఁ గడచి రయంబు శోభిల్ల । వే తేరుగడపించి వితతులఁ దాఁకి
సేనలు నలుగడఁ జెదరి పాఱంగ । భాను భానుసమానబాణముల్ పఱపి
కృపు మూఁడు శరములఁ గృతవర్మఁ బదిట । విపుల త్రిగర్తేశు విశిఖవింశతిని

ధృష్టద్యుమ్నుఁడు శల్య నందను మడియించుట

గ్రుచ్చి యార్చిన, శల్యకొడు కట్టియెడను । వచ్చి ధృష్టద్యుమ్ను వాలంపవాన
గుప్పఁ జొచ్చిన, నవ్వఁ గోపంబు మదము । ముప్పిరిగొన సైన్యముఖ్యుండు వాని
శరములు దునుమాడి చాపంబు నటికి । హరుల సూతునితోడ నరదంబు నటికి
కవచంబు దునిమినఁ, గడివోని బీర । మివురొత్త నవ్వీరుఁ డిలకు లంఘించి
పలకయు వాలును బాహుద్వయమున । వెలుఁగొంద నీసేన వికసించి చూడఁ
గాంచనకశిపుండు కంఠీరవాఖ్యు । నంచితోగ్రతఁ దాఁగునాకృతి దోఁప
గదిసిన, వాని యగ్గలిక సాహసము । త్రిదశులు పొగడిరి దివి పిక్కటిల్ల.
ఎఱకలు గల శేషుఁ డితఁడని తోఁప । బఱతెంచు నమ్మద్రపతి కుమారకుని
యాయమ్మలకుఁ బాఱ నమ్ములు పఱపి । పాయక పాంచాలపతికుమారకుఁడు
వాలును బలకయు వ్రయ్యలు వాపి । పోల నొండొకకోల భువిఁగూల్చె వాని.
తనయుని నీతి ధరఁగూల్చు ద్రుపద । తనయుని దండింపఁదలఁచి శల్యుండు
పెరుఁగు వింధ్యాద్రిపైఁ బిడుగులవాన । గురియు మేఘుఁడువోలె ఘోరాస్త్రవృష్టి
గప్పిన, నతఁడును గప్పె మద్రేశు । నిప్పులుగ్రక్కెడు నిష్ఠురాస్త్రములఁ."
అని సంజయుఁడు చెప్ప నాంబికేయుండు । మనమున సంతాపమగ్నుఁడై పలికెఁ:
"బెడిదపు విఱుగులుఁ బెద్దచావులును । విడువక నాయోధవితతినేకాని

---

1. కోలలకు. (మూ)

ఁబుడ దా పాండవేయ సైన్యముల । ఘనతర విజయ విక్రమములేకాని.
ాయును దైవికం బేమనఁగలదు! । తుది నింతవట్టునే దుర్నీతిమహిమ!
ుకు కర్ణాదులఁగూడి దుర్నీతి । కొడఁబడి పాండవేయులఁ బాసి చెడియె.
ుపాయంబుల నేము పాండవుల । రాయిడి గెల్చువారముకామ యిపుడు.
ానఁగలవాఁడ నేవార్తయైన । వేవేగ నెఱిఁగింపు వెఱవక." యనిన,
ా తరువాతివృత్తాంతంబు వినుము । భూతలాధిప, యిట్లు పుత్రుఁ డీల్గుటయుఁ
ంచాలనందనుపై నల్గి శల్యుఁ । డంచితలీలల నస్త్రంబు లేయ,
ఁడును బ్రతిసాయకావళి నేయ, । నితరేతరాస్త్రభూయిష్ఠపై జగము
భాగ్నిచే దొల్లి గ్రాఁగిన కాఁక । భరియింపుచో, మద్రపతి పెచ్చుపెరిఁగి
వదాత్మజుని విల్లు దునుమాడి రథము । విపులపైఁ బడనేయ, వీక్షించి యలిగి
నకుద్రుఁ డరదంబు శల్యుపైఁ బఱపి । యాభీలగతి నేయ, నతని కోల్తలకుఁ
కవుం డనుప వికర్ణుఁ డన్వాఁడు । భూరి పరాక్రమస్ఫురణ శోభిల్ల
న్నివాఁ డనువాఁడు దుర్మర్షణుండు । పుష్పాస్త్రనదృశరూపుఁడు దుర్ముఖుండు
భీమబల వివింశతి పురుమిత్ర । పురజిత్తు లనువారు భువి సంచలింప
ైటఁ గవిసిన, నుల్లంబు చేవ । యెక్కఁ దొమ్మండ్రతో నింద్రపౌత్రుండు
త కాకృతిఁ బేర్చి యాలంబునేయు । నంతకు, విలుగోల యరదంబుఁ బడగ
ంచుకొని వారి సైన్యనాయకుఁడు । గాంధారిసుతులపైఁ గవిసి నోనేయఁ,
కశోకం బాత్మఁబొదల నాద్రుపద । పుత్రుపైఁ గినుక నప్పుడు శల్యుఁ డడరె.
గని మాద్రేయు లరదంబు లతనిఁ । గదియఁ దోలించి విక్రమగర్వరేఖ
మామయురంబు మెఱుఁగువాలంప । సోన గూర్చిన, మూర్ఛఁజోపినట్లగుచుఁ
సి శల్యుండు మాద్రేయద్వయంబుఁ । దలపడి పోరుచో ధరణీశ, వినుము
ు సేనలఁగూడి వెస విరాటుండు । ద్రుపదుండు మాద్రిపుత్రులకుఁ దోడ్పాటు
ు డగ్గతిన, సేనలు దొరలు । నాయెడ శల్యునహాయులై కవియ
ాఁరంబయ్యె ; నప్పుడు దివస । రాజొప్పె గగనమార్గము మధ్యసీమ.

భీమసేనుఁడు మాగధు గజానీకము మడియించుట

ఁడుఁ గదఁజూచి యరిసేనఁ జూచి । యుప్పొంగు కినుక వాయుజుఁ డాత్మలోన
కలకలములో నేను నాప్రతిన । జోక చేసెదఁగాక చుట్టాలు మెచ్చుఁ

దడయనేటికి " నని తన తేరు [1]పాఁప । పడగగట్టినవానిపై నడపింప,
నాకథ లెఱిఁగి నీయగ్రసందనుఁడు । ప్రాకట గజసహస్రములతో మగధు
నతనికి నెదురంప, నరుదెంచు దంతి । తతిఁ జూచి యా వృకోదరుఁ డాగ్రహమున
గదగొని యరదంబు గ్రక్కునఁ డిగ్గి । కుదియక కరుల మార్కొనుఁ పూనికతోడ
నిలమీఁదఁ జరియించు నెఱుకలతోడి । కులశైలములను మార్కొనుఁ వజ్రిపోలె
సింహనాదంబు చేసిన నమ్మదేభ । సంహతి మూర్ఛిల్లి చాపకట్టయ్యెఁ.
అంకుశాహతులచే నట నిల్చుచోట । నుంకించి ద్రౌపదేయులు మాద్రిసుతులు
సౌభద్రుఁడును వారిసైన్యనాయకుఁడు । నా భీమునకు సహాయత గోరి నిలిచి
దంతావళంబులఁ [2]దవులు మావఁతుల । గొంతు [3]క్రోవులు ద్రెంచు కోలలు పఱుప,
మగధాధిపతి యభిమన్యుపై దంతిఁ । దగిలి డీకొలుప, నాతఁడు నారసమునఁ
బచ్చి ముత్తెములొల్కఁ భద్రేభశిరము । వ్రచ్చె; నామగధుఁ డవ్వాసవిసుతునిఁ
దోమరంబున వైవఁ, దూలక యతని । చామరంబు సిడంబు శరమున నటికి
సౌభద్రుఁ డతనివక్షమునఁ బొఱిమ్మ । వేభంగి నెత్తురు వెడల నేయుటయుఁ,
గెడసె దంతియు వాఁడుఁ గీలూడిపడిన । నెడ ప్రతిభులు పోలె వీక్షింప సురలు.
కాంచనమయ పుంఖ కాండజాలమునఁ । బొంచాలజుఁడు త్రుంచె భద్రేభతతుల.
పవనజు పటుగదా ప్రహతులఁ గరులు । కువలయంబునఁ దన్నుకొనుచుఁ గూలెడివి,
తొండంబు లొండొండ తునిసి తూలెడివి, । బొండాలుగను మధ్యములు విఱిగినవి,
హత్తిన మెదడులో నాణిముత్యములు । మొత్తమైపడఁ గుంభములు విఱిగినవి,
గుండియలవిసి గగ్గోలుపాటొదవి । కుండలతోడ రక్తములు గ్రక్కెడివి,
మోఁకాళ్లు తునుకలై మ్రొగ్గి ఘీంకృతులఁ । దేఁకువల్ చెడిపడి తెరలెడునవియు,
బిరుదు కొమ్ములు విఱిగి పిడియేనుఁగులకు । సరి వచ్చి యెమ్ములు చదిసి పోయినవి,
ధృతిసూలి దిద్దిరఁ దిరిగెడు నవియు, । నతి భీతిఁ బాఱెడు నవియును నగుచు
రణపిశాచముల మార్గములైన సురలు । ప్రణుతించి రందంద పవననందనుని.
గజపురాధీశుండు గజముల మఱియు । నిజరణోత్సాహంబు నెఱయఁ బుత్తేర
వినువక తనతోడి వీరులుఁ దాను । గసిమనంగుచు వచ్చె గంధవాహజుఁడు.
తోయధి యుప్పొంగఁ దురగముఖాగ్ని । పాయక తోడ్తోన [4]బావుకొన్నట్లు

1. పరప. 2. దరళ. 3. గోళ్లు. 4. బాపు. (మా)

ఏనికవేటాడి యిభరక్తపంక ।. ఫేనిలగద లోకభీతి గావింపఁ,
దానును నెత్తుటఁ దగవొప్పఁ దోఁగి । భూనాథ, యొక దొడ్డబూచియుఁ బోలెఁ
బావని కౌరవపారణ నేఁడు । గావించునని తోఁపఁ గలహించు-చోట
నిలువక కౌరవనికరంబు వ్రేఁగు । పలుమాఱు కౌరవపతి పఁపుచుండ
ద్రుపదపుత్రాదులు తోలఁగక భీము । నుపభీములై చేరి యుభయపార్శ్వములు
శత శరాఘములచే శత్రుసేనాంగ । హతిఁ జేయుచుండిరి హర్షింప నృపతి.
అంత నీసుతునాజ్ఞ నడరి పైకొనిన । దంతి రథాశ్వ పదాతి వర్గమును
గుడి మ్రింగు నతనికి గుడినంది పిండి । వడియ మన్నట్లు సావని లెక్కగొనక
బాహాగ్రనిహతులఁ బదతాడనములు । నూహింప భయమైన యురము తాఁకుటల
నూరుబంధనముల నుగ్రహుంకృతుల । దారుణ కిరణ గదాప్రహారములఁ
జదికిలఁ బడఁ ద్రెళ్లఁజూవ మూర్ఛిల్లఁ । జదియంగఁ జదియంగఁ జూపకట్టుగను
గౌరవ సేనలఁ గలఁచుండు పెట్టి । మారుతి కరి [1]తుంగమడుఁగీదినట్లు
విహరింప, నీ సేన విఱిగి వెన్నిచ్చి । బహుభంగి నివ్వెఱపడిన మాత్రమున,
నేమి మహోధ్వని నింగి భేదిల్ల । భీముపై నరదంబు భీష్ముండు దఱిమి
వివిధాస్త్రకోటులు వెల్లిగొల్పుటయు, । జవమొప్ప నెడసొచ్చి సాత్యకి కడిమిఁ
గురుపితామహు మన్నగొనకొన్ని । శరములేయఁ, జలంబు సాధింప వచ్చి
యసుర యలంబునుఁ డను మహావీరుఁ । డసురారితమ్ముని నందంద యేయ,
బాణారితమ్ముఁ డప్పలలభోజనుని । బాణాష్టకంబునఁ బగిలించు-చోటఁ,
బోరాట కెడసొచ్చి భూరిశ్రవసుఁడు । నారాయణానుజు నారాచ నవతి
గ్రువ్వవచ్చిన, [2]వాని కోల్తల కలిగి । యప్పీరుఁడును గ్రుచ్చునంతమాత్రమున
నాసామదత్తికి ననుజులుఁ దాను । బాసటయై వచ్చి ఫణికేతనుండు
శైనేయునేయ, నచ్చటఁ బాండవులును । వానికి బాసపై నడివచ్చిరధిప!

భీముఁడు దుర్యోధనునితోఁబోరి మూర్ఛిల్లుట

అప్పుడు నీకుమారావళి మీఁద । నుప్పొంగు కినుక వాయుజుఁడు కడంగ
నల్ప జంతువులపై నధికరోషమునఁ । గల్పాంత కాలుండు గవిసినట్లైన
[3]పేఁగిరి తమ్ములు ; విభుఁడట్టిచోట । వీఁగక కిమ్మార విద్వేషిఁ దాఁకి

---

1. తురంగ. 2. నతని కోలల నలిగి 3. విరిగిరి. (మూ)

చనుమరఁ దొమ్మిదిచండకాండములఁ । జొనిపిన, నతఁడాత్మఁ జుఱచుర మండి
ధీరుఁడై సారథి తెచ్చిన రథము । బోరన నెక్కి యార్పులు నింగిముట్టఁ
బది నారసములచేఁ బార్థివు నొంచి । పదరకాతనిసూతుఁ బదిట నొప్పించె.
నీనూనుఁ డరువది నిశితబాణముల । నా సమీరాత్మజు నతని సారథిని
[1]వంచి శింజినిమ్రోయ వానిచాపంబు । ద్రుంచి యార్చిన, బకద్రోహి బిట్టలిగి
వేవేగ వేఱొకవింట సాయకము । పావకాకృతి మండఁ బఱపి యాక్షణము
కొరవుచాపంబు ఖండింప, నతఁడు । మారుతిపై మండి మఱియొండు వింట
శేషజిహ్వాయుఁ బోని చిచ్చఱికోల । భీషణగతి భీము బిట్టునాటిండ
మ్రొగ్గె రథంబుపై మూర్ఛిల్లి యతఁడు । స్రగ్గెఁ బొండుతనూజ సైన్యంబు లపుడు.
అప్పుడు సౌభద్రుఁ డా ద్రుపదజుఁడు । తప్పక ద్రౌపది తనయు లేవురును
రథచక్రములు మ్రోయ రయమున వచ్చి । పృథివీశ్వరుని [2]నంపవెల్లువ ముంప,
నంతలోఁ దెప్పిలి యనిలనందనుఁడు । వింతగా నెఱమంట వెడగంట నంట
నురగాంకుమీఁద బిట్టుఱుకు యత్నంబు । దొరలెఱింగియుఁ గేలు దొనలకు రాక
గజవైరి దాఁకు దిగ్గజములువోలె । గజ గజ వణఁకిరి గజపురాధీశ!
అప్పటి కపరాహ్ణమైనచో నేమి । చెప్ప నీ తనయులు సేనాధిపతియు
జలసంధ సమ సులోచన విచిత్రులును । అల సుషేణుఁడు తమసాల్వులుపులును
వినుదుష్ప్రధర్షణ వికటు లుగ్రుండు । మన దీర్ఘబాహుండు మన దీర్ఘరథుఁడు
భీమబాహుండును భీమరథుండు । భీముండు. ననియెఱు పేర్ల వారపుడు
ఒత్తరించుచు భీము నొగిఁ బొదువుటయుఁ, । దత్తఱింపుచు నీదు దళములు చూడ
మృగసమూహంబుపై మృగరాజు గవియు । తగవున వాయునందనుఁడును గవిసి
నలిగాఁగ నొకట సేనాపతిఁ దునిమి, । జలసంధు మూఁటను జంపి యుద్ధతిని,
సమరభీకరమైన చండబాణములఁ । గుమతి సులోచనాఖ్యుని మూఁట నొంచి,
యొకకోల నుగ్రుని నుగ్రాద్రికినిచి, । యొకకోల భీమబాహుని రూపుమాపి,
నరి భీమరథు నైదుశరముల వ్రాల్చి, । యిరువదేనిట భీము నిలఁ బిల్కమార్చి,
దీర్ఘబాహుని సూఁట, దీర్ఘరథాఖ్య । దీర్ఘనిద్రితుఁ గాఁగ ద్విశతిబాణములఁ
గెడపిన విఱిగి తక్కిన కుమారకులు । వడముడి జమునిఁగా వగచి యందఱును
గావవే గాంగేయ! కావవే! యనుచు । దేవవ్రతునిమాటు తెగిదూఱి, నతఁడు :

---

1. నొంచి శింజినిమ్రోయ వాని చాపంబు. 2. గప్పె పెల్లువ. (మూ)

"మీ రారితేరు కిమ్మీరారితేరి । పై రాకమానరు పై రాకయున్నె !
కురుకుమారకులార ! కురుయోధులార ! । ఘరికొనుఁ డాజికిఁ ; బొడుఁడు శాత్రవుల ;
లీలఁ గౌరవులపాలిటి భద్రకాళి । యై లావుచూపె నీయనిలసంభవుఁడు ;
నా కలదినముల నామాట మీరు । చేకొనుఁ." డని ప్రోది చేసిన-చోట
భగదత్తుఁ డప్పు డప్పానమిూఁద । నగముఁబోలెడు దంతి నడిపించి కడిమి
రథములు మెదియ వారణములు చదియఁ । బృథుల తురంగమబృందంబు చిదియఁ
ద్రొక్కించుచును దొడ్డతూపుల భీము । రక్కసుఁ డేయుచో రాజేంద్ర, వినుము
అభిమన్యు ముఖ్యు లయ్యసురేశుమిూఁద । నిభరాజుమిూఁద ననేకబాణములు
గుప్పిన, జేగురుకొండ చందమునఁ । దప్పక బహురక్తధారలఁ దోఁగి
గజమును వాఁడును గడివోని వాఁడి । భజనతోఁ బాండవబలముఁ దోలుచును
భీమాదియోధుల భీషణాస్త్రములు । దోమకాళ్లవిధంబు దోపంగ నగుచు
రాహుకేతుయుగంబు రవిఁబ్రింగఁ గడఁగు । దాహంబుదోఁప వాతజుమిూఁదఁ గడఁగ,
మనసేన లుబ్బి సమ్మదముతోఁ నార్చె. । జనపతియును జయోత్సాహంబుతోడ
దొరలును దాను వాతూలజుమిూఁద । నరదంబు లడరించునంతమాత్రమునఁ
బాఱఁజొచ్చె నృపాల, పాండవసేన ; । పాఱఁజొచ్చెను దైత్య బలుతూపు లెందు.

ఘటోత్కచుఁడు మాయాబలంబునఁ గౌరవసైన్యముపై విజృంభించుట

అప్పుడు హైడింబుఁ "డకట ! మాతండ్రి । కిప్పుడు గానఁట యేనేల !" యనుచు
మాయాబలంబున మదకరి నొకటి । నాయెడ నై రావతాకృతిఁ బన్ని
యిట్టి యేనుఁగుమిూఁద నింద్రభావంబు । నెట్టన తాఁబూని నిజసేనలెల్ల
నమరులై వెంటరా ననువులుచేసి, । క్రమమొప్పఁ దోడి దిగ్గజములో యనఁగ
హిమకరరుచులు నాల్గేసి దంతములు । నమిత దుస్సహ మదోద్యద్గంధకములు
గొనమింటి పొడవులు గోత్రకుంభములుఁ । దనరి నిజేభసంతతి వెంట నడవఁ,
బనివడి తోడి దిక్పాలవేషముల । నొనరి దైత్యులు వెంట నోలి నే తేర,
ఘన వజ్రహస్తుఁడై కాంతేయతతికి । ననికిఁ దోడే తెంచు నమరేంద్రుఁ డనఁగ
మనసైన్యముల [1]మారిమనఁగెను భవన । తనయుఁడు లానందధన్యుఁడై చూడ.

1. ఘోద మనగుచు. (మూ).

కౌరవపతిమీఁది కడఁక నసల్ప । వారణంబులుఁ దాను వరుస మీయసుర
యడ్డంబు వచ్చిన హైడింబుఁ డతని । దొడ్డనారసములు దొరఁగించి నొంచి
ఘోర మాయాదంతి కొమ్మలు నాట । ... .
భీంకారములకు [1]దిగ్భిత్తులు నగులఁ । బంకించి పాఱె మీ భద్రజగంబు.
కరి పాఱు [2]కనుకని గని భీమసుతుఁడు । కురుపతిపై దంతి గొలుపుట యెఱిఁగి
గురుఁ జూచి మిన్నేటి కొడుకప్పుడనియె : । "కురురాజుపై దంతిఁ గొలిపెడి నసుర ;
మనమింక నవ్వీరు మరలింప కున్నఁ । బనితప్పు ; దొరలేల పైఁ బడరకట !
భగదత్తుఁ డిద్దైత్యుపసకు నిచ్చినను । తగవు దప్పి గజంబు తాఁ బాఱఁ దొడఁగె.
కరియూథములు మీరుఁగదియుఁడు కదియుఁ । డరిదిరక్కను గెల్వ." ననిచాటిచెప్పి
తామున్న గడఁగి రథంబుఁ దోలింప, । దీపసంబునఁదోడితేపుల వారు
గురు శల్య ముఖ్యులు కూడనఁ గడఁగి । శరపరంపరలు నిశాచరు మీఁద
నగ్గలం బేయుచో, నటఁ బాండవులును । దిగ్గన హైడింబుదెసఁ బన్నివచ్చి
కురుసైనికులఁ దాఁక ఘోరమై యాజి । సరవి దేవాసురసమరంబు మించె.
అందు గంగానూతి యధిప, గీర్వాణ । బృందంబు గొనియాడ భీకరాస్త్రములఁ
గనుపు గొట్టిన యట్లు కొంతేయఁలముఁ । దనవేరువాడి యెంతయు విచిత్రముగఁ
జంపుచో, హైడింబు సామజ ప్రతతి । యింపారఁ గపట దిగీశులుఁ దాను
నలుఁగడ రిపుసేన నలియఁ ద్రొక్కుచును । గెలయు వీరులఁ దలక్రిందు సేయుచును.
గొమ్మల రథములు గ్రుచ్చి నల్దెసల । కమ్మలుగాఁ బొఱివై చుచుఁ జెలఁగ
గురుఁ బల్కె మిన్నేటి కొడుకు వెండియును : । "సురవైరితో నాజి చొప్పడదిపుడు;
ఇనుఁ డస్తగిరికేఁగె ; నెల్లి ప్రొద్దుననె । చనుదెంచి యుద్ధశేషము నడపుదము.
నేఁటికిఁ బోదము నృపుఁ దోడుకొనుచు ; । గాటంపు ధూళితోఁ గ్రమ్మెఁ జీకట్లు."
అని సేన [3]దివిపించి యతిభీతుఁడైన । జనపతిఁ గొని నివేశములకు మరలి
చనిన, శంఖాది ఘోషంబులతోడఁ । దనరారు సింహనాదంబులతోడ
వర వంది జనుల కైవారంబుతోడ । సరసుఁడై హైడింబు నన్నుతింపుచును
జనిరి పార్థులు నివాసములకు నఖిల । జనవల్లభులు గొల్వ సంప్రీతి" ననుచు
నాలవనాఁటి రణప్రసంగంబు । పోల సర్వంబుఁ జెప్పుట చెవులార

---

1. దిగ్దంతులు. 2. మనుమనికరి. 3. దీపించి (మూ).

విని యాంబికేయుండు వెలవెలఁ బాతి । తనతలంచిన యట్టి తలఁపులుగాక
పలికె సంజయు: "నెన్ని భంగుల మనకు । గెలుపు లేని విధంబు గినిసి చెప్పెదవు.
కొండగా నేఁజూతు గురు భీష్మ కృపులఁ । బాండవులకుఁ దృణప్రాయులెట్లైరి?
దండనాథత్వంబు తాఁ వాటించి । భండనంబునఁ జేయుపౌరుషంబెద్ది?
లేదుగెల్పు; లలాట లిఖితమో; దీని । కేది కారణము నాకెఱిఁగింపు." మనిన
నతఁ డిట్లు చెప్పె: "నీవడుగ నేమిటికి? । మతి నీకుఁ దెలియని మూర్ఖంబు గలదె!
విను ధర్మవృద్ధియు విభవంబు నిజము । వినయంబుఁ గలవారు వెలయఁ బాండవులు.
ఈ నాల్గు గుణముల కెడయైన నీదు । సూనులు జయసిద్ధిఁ జెందుట యెట్లు. (?)
[1]వెనుకను విదురుచే వేయుభంగులను । వినిన యర్థంబిది విస్మృతి యేల!
కొడుకులు దుర్నీతి కోరి చేయంగ । నుడుపవై తివి నీకు నున్న దే [2]జయము!
తొలినాఁటి రణమున దుర్యోధనుండు । బాఁ[3]భేదిసుతునిచే భంగంబు నొంది
యారాత్రి నీవిప్పుడడిగినయట్లు । కౌరవవృద్ధు డగ్గతి యడుగుటయు,
నతఁడానతిచ్చిన యర్థంబు నీకు । హితమతి నెఱిఁగింతు నిభపురినాథ!

కృష్ణార్జునులు దుష్టసంహారమునకై జన్మించిన నర నారాయణులని సంజయుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట

కౌరవేశ్వరుఁ బల్కు గాంగేయుఁ డపుడు: । "వారికిఁ గలవాఁడు వాసుదేవుండు;
అతఁడున్నచోట జయం బేమించోద్య? । మతఁడు సర్వోత్కృష్టుఁ డాదిదైవంబు;
తన్నెఱింగి భజించు తద్జ్ఞులఁ బ్రోచు; । తన్నెఱుంగనివారు ధరణిఁ బెక్కండ్రు;
అట్టివారికిఁ గదా యాపదలెల్ల; । నెట్టన వారిలో నీవునొక్కఁడవు.
ఇతనిఁ బాండుకుమారు లెఱిఁగిభజించి । కృతకృత్యులైనారు గెలుపు దుర్ఘటమె!
సరకు సేయవు నీవు సకలంబు వినుము । కురురాజ, మును హిమకూటశైలమున
సుర సిద్ధ సాధ్య [3]ఋక్షోయక్షగరుడ । పరివృతుండై పద్మభవుఁడు కొల్వుండి
మణిమయంబైన విమానంబు నొకటి । ప్రణుతాంతరిక్షమార్గంబునఁ గాంచి
యట పోయి చూచుచో నందు విష్ణుండు । వటపత్రశాయి విశ్వంభరాధిపుఁడు
దేదీప్యమానుఁడై దివ్యులు గొలువ । వేదనాదములతో విలసిల్లుచుండఁ

1. కౌరవకు. 2. జమున. 3. యక్షోరక్ష. (మూ).

గాంచి మ్రొక్కి నుతించి కరములు మొగిచి । కాంచనగర్భుండు ఘనభక్తిఁ బలి
"నీరజనాభ, యే నీనాభిఁ బుట్టి । యీ రేడుజగము లే నెఱిఁగినపాటి
కలిగించినాఁడ, రక్షకుఁడవై నీవు । నిలువరింతువు గాక నిఖిలైకవంద్య!
అవధరించితివె! హర్ష్యంబున కిపుడు । దివిజ వైరులు డిగ్గి దీపు లేలుచును
మనుజాకృతులు దాల్చి నానుషక్షోభ । మొసరించుచున్నవా రుర్వీ గ్రిక్కి
యదువంశమునఁ బుట్టి యఁణపవే వీరి, । త్రిదశకార్యం బిది దేవతారాధ్య!
నరుఁడు మిత్రుఁడు నీవు నారాయణుఁడవు । నరుడును నీవు మాన్పరె భూమిభారఁగ
అని బ్రహ్మప్రార్థింప నట్లకాకనుచు । దనుజారి వోయె నంతర్ధాన గతిని.
అప్పుడు కొలువువా రాబ్రహ్మఁజూచి, । "యిప్పుణ్య లెవ్వరో! యిరువురున్నా
తేజోభిరాములు దేవ, నీ పనికి । నోజతో మైకొని యుడువీధిఁ జనిరి
యానతి యిం." డన్న నా దివ్యతతికిఁ । బూని బ్రహ్మయుఁజెప్పెఁ బూర్వాపరంబు
"నీ రాదిమునులు వివేకింప నరుఁడు । నారాయణుఁడు వీరి నామధేయములు.
త్రైలోక్యవంద్యులు ధరణీభరంబు । తూలింపఁ గపట దైత్యులఁ ద్రుంచివైవ
ధరఁ బుట్టుఁ డని యేను దద్ద ప్రార్థింప । గురుకృప వా రియ్యకొనిపోయినారు.
దేవకార్యములెల్లఁ దీర్తురు వీరు, । వివిధంబుల డిగ్గవిడువ రాక్షితుల;
తమ్ము నొల్లనివారి దయలేనివారి । నిమ్మహిఁ వధియింతు రిమ్మహామునులు."
అని చెప్పి యజుఁడేఁగె నాత్మీయపురికిఁ, । జనిరి దివ్యులు యథాస్థానంబునకును.
ఈకథ మునులచే నేవింటిఁ దొల్లి । నీకుఁ జెప్పితి నేఁడు, నీవును నింక
నయ్యాది మునులతో నాగ్రహంబుడిగి । నెయ్యంబు వాటింపు నేఁడైన నీవు.
మునులు నీకీబుద్ధి మును చెప్పినారు. । వినఁ జెప్పెఁ బలుమాఱు విదురుండు బుద్ధి.
కౌంతేయులును మీరుఁ గలిసివర్తింపుఁ । డెంతయు హితమిది యెల్ల వారలకు.
ఆశ్రయింపుము కృష్ణు నతనిఁ గౌంతేయు । లాశ్రయించియె కాదె! యధికులైరాజ.
నిన దుర్యోధనుం డామాటలెల్ల । వినియును వినమిగావించెఁ గావునను
మాకేల నీతులు! మీకేలబుద్ధి! । చేకొని యోర్తుఁ చేటుపాటునకు!
ను మిట్లు శిబిరప్రవేశంబు చేసి । ఘనులు కౌంతేయులుఁ గారవోత్తములు
ంద్రించుచో రాత్రి నీ పెద్దకొడుకు । విద్రుమాధరులు సేవించు సేవందు
గాలవట్ట మసహ్యమని మానుమనిదెయె । గాలికుమారుఁ డక్కడఁ బుట్టుననుచు.

పంచమదివస యుద్ధము

రన్నద్ధులై వీరును వారు । [1]ఆగుబ్బతిలఁగఁదూర్యములు ఘోషింప
ఱి దాఁకినధూళి మిహిరునిఁ గప్ప । నన్ని దిక్కులుఁగప్ప నక్రౌదీధితులు,
ల శేషాహి యల్లల నాడ । నేర్పులు పతులతో నెఱపుచు నడచి
బొచ్చినచోటఁ గౌరవులపుడు । బలముల మకరికాభావంబు పోఁజు
ప డేగమార్గమునఁ బాండవులు । భావింపఁ దమనేనఁ బన్ని , రందునకు
ు పశ్చి భీమసేనుండు నిలిచె , । నరి ముఖంబయ్యె ధృష్టద్యుమ్నుఁ డెలమి ;
లైరందు శిఖండి సాత్యకులు , । చెన్నుగా వీపయ్యె బిణ్ణని కొడుకు ,
ు మెడయయ్యె , వామపక్షతకు । డాసె మత్స్యవుఁడు , నెట్టన ద్రుపదుండు
యులందు దక్షిణపక్షమైరి , । కైకొని యురమయ్యెఁ గాశ్మీరుఁడందుఁ ,
ు కవలు పాదద్వయంబునకు । నొనరిరి ద్రౌపదేయులు పిఱుఁదునకుఁ ,
టియోధులు ధర్మనందనుఁడు । నొక్కట నిగిడి ర య్యుభయపార్శ్వముల.
హంబు లిట్లు మహోత్పాతజనన । బాహుళ్యములు గాఁగఁ బన్ని యిర్వాగుఁ
ి శరవహ్ని దందహ్యమాన । బల భంజనోద్యాన వాటికా ప్రౌఢిఁ (?)
ాఁజ నన్యోన్య భూరిరక్తౌఘ । పారిప్లవచ్ఛత్ర బహుపతాకముగ.
ట్టి మకరికా వ్యూహంబు చొచ్చి । మగఁటిమిఁ గిమ్మీరమర్ది యుప్పొంగి
కాభంగంబు మారుతి తొల్లి । ప్రకటవైఖరిఁ జేయు పగిదిమైఁ గలఁచి,
న్న వీసుతుఁ దాఁకి నరవిమైముంప । . .. .
బాణాగ్ని సమ్మారుతినూద । మండింపఁ దొడఁగినమాత్ర నర్జునుఁడు
ుసుతుఁ దాఁకి చాపంబు నటికి । వంతుగా నురమున వాలమ్ము పఱపి
ు సేనలనెల్ల నాహతప్రహత । హతముగాఁ గలఁచుచో, నతఁ డొండువింట
శత్రుములు దొడి దివ్యాలు చెదర । నస్యసాచిశరీరసంధులు గ్రువ్వ
డట్టి చాపంబు నడిమికి నటికి । శితశరంబుల భీష్ముఁ బింపఁ బొచ్చుటయు
ర్యుఁ గదిసి యిట్లనుఁ గౌరవుండు . । " నీచేవ నీరేవ నేఁడుగా కెపుడు
పాలార్చెదు పాండునందనుల. । ఇట్టియుపేక్ష నీ కెన్నఁడు మాను ?

---

[1] గుబ్బలగుచు (మూ)

వలెనన్నఁ ద్రిజగమ్ము పాలమ్ము మొనను । నిలుపుదు రఘుపతి నిలిపిన ల్లబ్ధి
నండనాథుని బాణతతులఁ గైకొనక । చెండఁ జొచ్చె బలంబు జిష్ణుండు వాఁడె.
ప్పరికించుట యుచితమే !" యనిన । నప్పలుకుల నొచ్చి యాచార్యుఁ డనియె :
' కినిసి గాంతేయుల గెలువరాకునికి । వినఁ జాటనా ! నీకు వినవైతిగాక.
పువి నముద్రములోన బుట్టువైవంగఁ । దవిలినంత జలంబు దవిలినట్లేము
పాచేత నైనంత మాత్రంబు పెనఁగి । చూచెద మామీఁద శుభమీశ్వరాజ్ఞ.'
ని మొనగడచి ద్రోణాచార్యుఁడడరఁ । గని పార్థసేన లక్కాఁకకుఁ గాక
ఁగుచో, సాత్యకి వెఱవకుఁ డనుచుఁ । దాఁ గడంగి శితాస్త్రతతి ద్రోణుమీఁద
భద్రపదాంబుద ప్రకట వర్షముల । యుద్రేకభంగి నేయుచు విల్లు దునుమ
గుచు వేఱొక వింట నారాచశతము । లెగకుఁ దెచ్చి గురుండు లెగకు నాకసుచు
! నేయు నేయ భుజంబులు నమరుఁ । బీనవక్షముఁ గఁరబిల ముచ్చిపోయి
గాలఁజొచ్చుటయు, వాతూలనందనుఁడు । గాలివేగంబునఁ గదియుంగ వచ్చి
ద్రోణుఁ గుంభద్రోణ దుర్వార ఘోర । బాణజాలముల నొంపఁగఁ, జూచి యలిగి
ంగేయు శల్యు లాకలశజాతునకు । నంగదఁ దోడ్పడి యనిలజుమీఁదఁ
డకొండాఖండ శతములు పఱప, । గాండీవిసుతులు నొక్కటఁ గృష్ణసుతులు
గ్రకొండముల నడ్డొయ్యాధులఁ బొదివి । నిగ్రహించిరి తమనేర్పులు మెఱసి
ప్పుడు నీయోధు లట్టిట్టుపడఁగఁ । బట్టిన ముష్టిఁ జాపంబు గర్జిల్ల
ంగేయుఁ దాఁకి శిఖండి యుత్పాత । భంగి నేయ, నతండు బవరంబు మాని
ఁతితోడి రణంబు పాడియే యనుచుఁ । బొడపువ్వు గన్నట్లు బోరనఁ దొలఁగి
యినఁ, గురురాజు బుద్ధిలో వగచి । యాయెడఁ దెఱపికి ననువుగా నపుడు
వార్యుఁ బురికొల్ప, నతఁ డస్త్రవిద్య । ఖేచరతతిమెచ్చఁ గినిసి యాతనిని
కు ; నేసినతూపు లితఁడు ఖండింపు , । నేయు వెండియుఁ దూపు , లితఁడు ఖండించు
లువిద్య నితనితో వీడాడలేక । తొలఁగె నింతియకాక ద్రుపదజునందు
కప్పు గాంగేయుఁ డొన్నినాఁ !" డనుచు । నీతిశోవిదులాడ నిగిడి శిఖండి
ోణుఁ దూపులఁ గప్ప, ద్రోణుండు నతని । ప్రాణంబునకు నల్గి పాఱవాతమ్ము

భద్రాసరాంబుద. (మూ)

ను మొఱనాటి మూర్ఛనుగ్నఁ జేయఁ । గొనిపోయె రథచోదకుఁడు వానిరథము
త్తతిఁ గొంతేయు లాగ్రహావ్యగ్ర । చిత్తులై కవియ, సేనలుఁ గవియ
ుదడి కయ్యంబు శంఖ నిస్వాన । దుందుభి పటహాది తూర్య ఘోషములఁ
ెభయంకరమయ్యె నాహతప్రహత । చతుర సైనిక శస్త్రసంఘాతరూఢి.
్యలతాధ్వనులు గర్జాలీల గాఁగ, । రాలెడు 1రక్తధారలు సృష్టి గాఁగ,
ఁ ఖడ్గరోచులు విద్యుత్తుల్ గాఁగఁ, । బొసఁగ ధరాధూళిపోలె మేఘమును.
ావణుఁ జంపిన రణభూమి పోలె । నేవంక బాహుళ్యు లేవంకఁ దలఁపు
ఁనెడ నెండిపోయిన ద్రాక్షపొదల । బెడఁగుఁ దీపించు ప్రేగుకుప్పలును,
ఁగు ముత్యాలచిప్పలు నోళ్లు విచ్చు । కరణి నోళ్లను విచ్చు ఘనముఖంబులును,
డ్పున వితిగిన కదళీవనంబు । చాప్పున ధరజాగి చదియు పెన్దొడలు
ండుకొన్న రణంబు మృత్యుంజయోగ్ర । తాండవాడంబర స్థలము దానయ్యె.
స్తిచో భీష్ముండు ననిలనందనుఁడు । నిట్టడి ప్రముఖుఁ(?) యిరువంక నిగిడి
టునకెక్కుచోఁ బొడివి సేసుతులు । కోటికాల్బంట్లతో ఘోటకద్విరద
ఘతో సామంతలక్షతో భీము । నక్షీణగతిఁ దాఁకి యూజి నిశ్శంకఁ
ష్ట్రుల సురియల గదలఁ గుంతములఁ । నత్తళంబుల ఖేటకాస్త్రశస్త్రములఁ
్పన, మొగిళ్లులు గప్పిన నగము । చొప్పున భీముఁ డాచోదకు నోర్చి
కయును దాను నక్కుదుపుల కుఱుకఁ । జెదరి యమూర్మి వీక్షింపను వెఱచి
ల పైఁబడ్డఁ గాకోలకులంబు । పోలికఁ బఱవ, భూభుజుఁడు పోనిక
ంధార యవన త్రిగర్త సౌవీర । సింధు కాళింగాది సేనలఁ గూర్చి
ని వికర్ణ దుశ్శాసన ప్రముఖ । సకల మహావీర సాంగత్యమునను
ుచి పనిచినఁ, జెదరక యొక్కి । పావని పార్థులపై నాజిసేయ.
న్నదన్ని యదల్చి విప్వచ్చుఁ డార్వఁ । బన్ని చేది కరూశ పాంచాల ముఖ్య
ములతో సైన్యపతి కురురాజు । బలములపై నొక్కి పఱపె భీణములఁ.
రటు గుంపులై వచ్చిన నల్లి । వీగులు విందానువిందు లన్వాగు
శిరాజు నెదిర్చి కడునొప్పు నమర । కోశలంబు సమంబుగాఁ బోరి రధిప!

దంత. (మూ)

ద్వంద్వ యుద్ధము

ంత జయద్రథుం డనిలనందనుని, । అంత వికర్ణాఖ్యుఁ డా సహాదేవు,
ంతి చిత్రసేననామకుఁడు శిఖండి, । నెంతి విరాటసుతుండు నీ యగ్రసుతుని,
నరార నకులుండు త్రైగర్తవిభుని, । విను చేకితానుండు విష్ణుసోదరుని,
డిసూనుఁ ధృష్టకేతు, సుమిత్రు । సైంధింబుఁడును గూడి యధికయత్నమున
ుపడఁ దాఁకిరి సాళ్వకేకయులు । వరుస నేమనిచెప్ప వారిసత్త్వములు!
ప్రుడు ధృష్టద్యుమ్నుఁ డాచార్యుఁ దాఁకె; । కృపుఁదాఁకె యమసూతి; క్రీడి భీష్ముని
ఁకెను, ద్వంద్వయుద్ధం బిట్లు మెఱయఁ, । దాఁకె సేనలు రెంఁడుఁ దమలోనఁ దామ
ఘట్టనంబుల జనియించి వహ్ని । మరలించె మధ్యాహ్న మార్తాండరుచుల.
ములు తాఁకిన రయమునఁ గరులు । పృథివి బొమ్మరముఁలై బిరబిరఁ దిరుగు.
రదంబు లొఁడొండ దివియుఁచో రథము । లురవడి విఱిగి యుద్ధోర్విలోఁ జెదరు.
రి ఖుర నిహతి ద్రవ్యలువాతి చెదరి । ధరణి నేర్పడవు పదాతివర్గములు.
లుబంట్ల ప్రచండ కాండవర్షములఁ । గీలాలమయములై గెడయు గుట్టములుఁ
గిన సంగరాంగణము దివ్యులకు । ఫలియించె ననిమిషభావ మిాక్షింప.
ప్రుడు భీముని యూహాచక్రమము । చెప్ప నాశ్చర్యమై నేనఁ గారింపఁ,
మల్లి భీష్ముఁ డాగంధవాహజుని । గరళ పావక శిఖాకారబాణముల
ము శరంబు బాహులు విదారింపఁ । గరువలి సుతుఁడును గద వడి నేయఁ
చి సాత్యకి యెడసాచ్చి యాభీష్ము । వే చక్రమయ బాణవితతి నొప్పింప
ఁ డట్టితూపుల నాతని నొంచి । శితశరంబున సూతుశిరముఁ ద్రుంచుటయుఁ,
చావఁ[1]గా నతుఁ బరువైన యట్లు । హితుఁడుసారథి చావనిటఁ దేరిహరులు
మెత్తుకొనిపోయె గధికయత్నములు । వృథచేసి యితరాశ్వపతతి ఘోషింప.
ట్టుఁ డడ్డము రండు బలువిడి గూడ । ముట్టుఁ '' డంచు బలంబు మోహరింపంగ
్యకి విన్నై జడియుట చూచి । సత్య శాంతనవుండు శాంతనవుండు
ఁక గాంగేయుఁ డింతయు సరకు । సేయక తొలఁగి తత్సేనఁ జెండాడఁ
ఁగొని విరటుండు కడుకోపమెత్తి । యనిమిషనదిసూను నదలించి తాఁకి
్యముఖాకార మార్గణనమితి । మత్స్యగంధీశుకుమారుని నొంపఁ,

---

[1] మతులు. (మూ)

బులి కోలలేసినపోల్కి నాభీష్ముఁ । డలుక రెట్టించి మత్స్యాధీశుమేన
సవ విశిఖంబులు నాటి నారాచ । సవతిఁ దేరును విల్లు నడిమికి నటికి
పాదచారు నొనర్పఁ, బార్థుఁ డద్దెసకు । నాదట నిగుడుచో నధర్మార్గమున
గురుసూతి యడ్డమై "కుంతిజ, పోకు । శరవిద్య నాతోడఁ జర్చింతుగాక.
పూర్వమత్సర మిటఁ బొమ్మనఁ బోదు । గర్వమై తొలఁగక కవియుదు గాక."
అని ఘోరశరవృష్టి నర్జునుఁ బొదువఁ, । గినుక నాతని విల్లు క్రీడిదున్మాడి
కోడొక కేల విజ్జోడుగావింప । నోడక గురుపుత్రుఁ డొండొకవింట
నెఱపిడుగులఁబోలు నిష్ఠురాస్త్రములు । పఱపి, కృష్ణునిమేన ఫల్గునుమేన
పనిశితాస్త్రంబులు చొనుప, నర్జునుఁడు । కనుఁగొని నవ్వి యలక్రకుఁ గాలుద్రవి
గురుసూతి సంధించుకొనిన చాపంబు । కరచక్రమున రెండుగా సంహరించి
యొడలెల్ల నోడుగా నుగ్రబాణములు । వడినేసి యంతఁ గవ్వడి కృపదలఁచి
యకట బ్రాహ్మణు నొంపనైన దేమనుచు । సుకృతి వాసవి యొండుచోటికి మర
గాంధారసేనతోఁ గలహించుచోట, । బంధురోత్సాహుఁడై పావని యచట
నీష్మునై నురుకోపభీష్ముఁడై యపుడు । గ్రీష్మార్కు మొగిలడ్డగించు చందమున
నిరత చూపుచో దేవ, నీసుతుఁడు । మారుతసుతునిపై మార్గణావళులు
నిగిడింప మగిడించు, నృపతి వెండియును । నిగిడింప మగిడించు నృప, కీచకారి.
ఈభంగి సంగ్రామ మిరువురు నడప । శోభితతనులతాశూరులఁ జూచి,
సగపుట్టి తమలోన వారికి వారు . । "జగదేక సౌభాగ్య సదను లిర్వురును,
ంబికేయుసిలోభ మకట! వీరికిని । ముంబరంబుగ రణంబునఁ బోరవలసె.
యుద్ధోర్వి నొకనిచే నొకఁ డీల్గుఁ గాని । బద్ధ వైరుల కేది (బదుకంగఁ దెరువు!
కఁడిందు రాజు వేఱొకఁడు వై త్యారి, । యొకఁడిందు గుఱుతైన యుర్వరవాఁడు.
నుకొని; రంత సంధ్యాంకునిఁగావ । ననిమిషనదిసూనుఁ డనుజవ్యయమును
చ్చి వాయుజుమీఁద వాలంపవాన । విచ్చలవిడి గుప్ప వీక్షించి యపుడు
భద్రుఁ డెడసొచ్చి శాతాతిశాత । భూభయంకరబాణములు కోటిసంఖ్య
డరించి యందొక్క యసుజుని రథము । పడగతోఖండించి బాణత్రయమునఁ
యురుమిత్ర, నిన్నేల పోనిత్తుననుచు । నురము నోనేసిన నొఱగి మూర్ఛిల్లె
ంత నేనుని విల్లు ఛేదించి యింద్ర । పౌత్రుఁడు వాలమ్ము పఱపి బిట్టార్చి

సురనదీసూను వక్రోవిధియంగు । శరపంచకము నాటి చాల నొప్పించి
సారథిఁ జంపి యశ్వములఁ జెండాడ । నారథికుఁడు వేగ నన్నియుఁగూర్చి
లయకాల శూలి లీలా విభవముగ । నయుత ప్రయుత నియుతాపారసంఖ్య
శరములేయఁగఁ బ్రతి శరము లార్జునియుఁ । బరఁగించి రారాజుపై తేరు పఱవ

అభిమన్యు లక్ష్మణ కుమారుల ద్వంద్వయుద్ధము

సుతగతి శుభలక్షణుండు లక్ష్మణుఁడు । హతవైరి నీపౌత్రుఁ డభిమన్యుఁ దాఁకి
శరముల మేను జర్జరితంబు సేయ । హరి మేనయల్లుఁ డుగ్రాకారుఁ డగుచు
నారు నారాచంబు లతని పక్షమునఁ । దూఱంగ నేసి కేతువు విల్లు దునిమి
రథ రథ్యములఁ ద్రుంప, రా గాజుకొడుకు । పృథివికి లంఘించి బీరంబు చెడక
శక్తి బాహాశక్తి సమకూర వైవ । ముక్తాచ్ఛురిత బాణముల నది త్రుంచి
యమ్ము లంతంతకు నగ్గలంబేయ । నిమ్మాడ్కిఁ గాదని యెఱిఁగి యాకృపుఁడు
జమునిముందఱఁ బడ్డ జంతువు నొగ్గ । ప్రమథుఁ డెత్తినభాతి బాలుని నెత్తి
తనతేరిపై నిడి తద్దవేగమునఁ । జనిన, భీష్ముఁడు కోపసంభ్రమమునను
గాంతేయసేనపైఁ గడఁగి నిస్సార । కాంతారమున నగ్ని గవియుచందమున
శరవహ్ని దొరఁగొని సంహరింపఁగను, । హరిసోదరుం డాగ్రహాభీలుఁ డగుచు
సేనలతోఁ భీష్ముఁ జేరికిఁ గొనక । భూనభోంతరము తూపుల రాశిగాఁగ
ధర యట్టి ముట్టడఁ దలఁకెఱిథంగి । నురు రజోరూపమై యుడుపీథిఁ బ్రాఁక
మనసైన్యముల మారిమనఁగి గాంగేయ । తనువున భీకరాస్త్రము లారు నాట
భూరిశ్రవసుఁ డల్లి పూర్వవైరమున । నా రథికునిఁ దాఁకి యలుగు లన్నియును
ఖండించి తనువునఁ గాండద్వయంబు । చండిమ నాటింపఁ జలియింప కతఁడు
పుట్టత్రవ్వి ఫణీంద్రుఁ బుట్టించునట్లు । గుట్టుతో నొడలఁ బ్రాణవులు త్రెళ్లనేసి
ధనువు ఖండింప నాతఁడు నొండుధనువు । గొని కృష్ణసోదరుఁ గని కాడనేసి
సారథిఁ దునుమ, నశ్వములకుఁ దానె । సారథియై నేత్రసరణి కెంపార
దాయ మేనెల్ల రక్తమునఁ గెంపార । సాయక శతసహస్రములేసి యార్వ
నోరి, నీకేలరా। యుద్ధ మిట్లనుచు । నారాచ మొక్కటి నాటిన నగ్ని

దిమ్మనపట్టి యస్త్రము చేయువదల । బలువిడి సాత్యకి బలములు కడఁగి
యుదత్తకుమారుఁ జుట్టుముట్టుటయు, । నా మహాసేన మహాసేననిభుఁడు
నుకొని రెండును మూఁడును నాల్గు । తునుకలై పడఁ బెద్దతూపులు పఱపి
మొన లానంద నిభృతుఁడై యార్వ । సోమదత్తసుతుండు శూరత నెఱప,
సోదరుని సూను లాగ్నేయ ముఖ్యు । లరయఁ బదుండ్రు గర్వాంధులై యవుడ
రిశ్రవసు తేరు పొదివి యిట్లనిరి : । " దారుణాస్త్రముల మాతండ్రి నొప్పించి
ములఁ దునుకలై పడనేసి నీవు । నలిశేఁగి వాలుచున్నాఁడవు మిగుల.
క్కటి నీతోడ నేము మాలోన । నొక్కని నియమించి యొసఁగెద మనికి.
్రుండు గావలె ! నేరికొ." మ్మనిన । నవ్వుచు నతఁ. " డిట్టి నగుఁబాటు గలదె !
దఱుఁ గూడి రం డటుగాని రణము । పొందు గా " దని గర్వపూర్వకంబునను
వృష్టి ముంచుచో జడియక పదురు । సరిరాజు శరవృష్టి సంకిలిచేసి
ృ ఖండింప నవ్విభుఁడు వేఱొక్క । విల్లు గైకొని వృష్ణివీరుల విండ్లు
యునొక్కటఁ ద్రుంచి పదురకంఠములు । పదియును బలియిచ్చె బదిదిక్కులకును
రిశ్రవసుఁ డిట్లు పుత్రులఁ దునుమ । భూరిశోకము కోపమును బెనఁగొనఁగ
ంతుపై సాత్యకి వెసఁ దేరుపఱపి । గమగమ గాలునాఁకట భంగమైన
లసర్పంబున గతి యండు తూపు । లాలీఢతరపాదుఁడై యంతఁ బఱపఁ
సపంశజుఁడు నట్టికోలలు పఱపి । యిరుసులతోడఁ దే రిలఁ గూలనేయ
ఁడును సతనితే రాభంగి నతికి । వితతాస్త్రముల ఱోడువిల్లును నఱుక,
వైచి నీజ్ఞాతి యూతనిఱోడు । వెస విల్లుఁ దున్మి యుర్వికి డిగ్గ నుఱికి
గొని వఱు తేరఁ, గడఁగి సాత్యకియు । గదగొని యతిశీఘ్రగతి నుర్వి కుఱికి
వ భీము లీగతి దారుణముగఁ । జేరి చేయుదురని చెప్పినయట్లు
సచారమును సంపాదించి కవియు । యాదవుఁ బట్టించి యనిలనందనుఁడు,
ముదత్తజుని నీసుతుఁడు పట్టించి, । యేమఱుక రథంబు లెక్కించుకొనిరి.
్నటి కపరాహ్ణమయ్యె నప్పైన । నిప్పుచాయ మొగిళ్లు నిగుడకమున్న
ములు తను బాహుబలములు వదలి । తొలఁగునో యొకనన్న దోలెద ననుచు
కట్టుకొని పార్థుఁ డరినేన నేయఁ । గురుపతి యూ రనికొడుకు కన్నెఱిఁగి
లేరి పోర నమ్మిన యిర్వదేను । వేల తేరులవారి వెసఁ బరికొల్పఁ,

గామించి లేఁబూరి గనుఁగొన్న బసవఁ । డేవగాడ్కి మదిఁ బొంగు నితఁ డట్లు
ళరవేగ రథవేగ సన్మనోవేగ । కరవేగములు దేవగణము కీర్తింపఁ
దునుకలు తుమురును ధూళిపటంబు । నొనరించి యూనేన నువ్వెత్తుగొనఁగ
నిది రథ మిది రథ్య మీతండు రథికుఁ । డిది యిట్టి దని నిర్ణయంప నేర్పుమప
వసము గాక కృతాంతు వంటసా లనఁగ । వసుధ చూపట్టఁ బో వనజాస్యుఁ డంత
శ్వేతవాహన 1కృత్త సేనాంగరక్త । ధాతు ధారాసిక్తనగఁడును బోలె
నరుణత్వ మేర్పడి యస్తాద్రివాలఁ । దరుసీడములఁ బక్షితతులును వ్రాలఁ
గలశజుఁ గదిసి గంగాసూతి పలికె: । "ఒలములఁ 2గివిపింపఁ బాడి యింతటను
ఇట్టి సంధ్యావేళ నిండ్లకుఁ బోక । యెట్టు నూనఁగనేర్చు నీరణశ్రాంతి?"
అని వేత్రకరులచే నాత్మీయబలము । ననిమిషనదిసూనుఁ డర్థి మరల్పఁ,
దారు నవ్విధమున దళములఁ ద్రిప్పి । చేరి రంత నివేశసీమఁ బాండవులు.
నాఁటితో నైదుదినంబుల రణము । వాటమై వర్తింప వారును వీరు
నారాత్రి వివిధ విద్యావినోదములఁ । జారుభోజనమాల్య చందనాదులను
నారీ కుచాలింగన వినోదములను । జారు సౌఖ్య విభూతి సలిపి రెంతయును.
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని మని జనమేజయక్షితిపతికిఁ
జెప్పిన నారాజు చెలఁగి యమ్మోదఁ । జెప్పుటఁ గథ చెల్లె నెఱిఁగింపు." మని
బొలుపొంద నయోధ్యపురవరాధీశ ! । వలనొప్పఁగా మాల్యవంతప్రవేశ !
దక్షిణసింధు బంధన ! జగద్రక్ష ! । పక్షీంద్రవాహన ! పద్మవక్త్రాక్ష !
భువన మోహనరూప ! భూరిప్రతాప ! । భవబంధన సకోప, బ్రహ్మస్వరూప
అనవరతంబు నిన్నంతరంగమున । వినుతింతు రఘురామ ! విభవసుక్షేమ !
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సదయ స్వరూప కాశ్యపగోత్రదీప
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మయ నామధేయ
రచితమై భీష్మ పర్వమున నాశ్వాస । మిచితార్థయుతముగా నొప్పె మూఁడవది

---

1. కృత్త 2. దిరిగింప (మూ).

చతుర్థాశ్వాసము



)పరంధామ, భాసిత పుణ్యనామ, । ఆపదామపహార్త, యఖిలైక భర్త,
క్తి ముక్తిప్రాత, భువన విఖ్యాత, । భక్తలోకశరణ్య, [1]భరతాగ్రగణ్య!
ధారు మఱియు సంయమి చెప్పఁదొడఁగె । సవినయ స్ఫూర్తికా జనమేజయునకు.

పంచమ దివస యుద్ధక్రమము

ాత్రి వేగించి యమ్మహాభరత । వీరులు సంధ్యాది విధులెల్లఁ దీర్చి
ికి నడచుచో గాండీవి యచటఁ । బలికె ధృష్టద్యుమ్నుఁ బార్థివుండలర :
ునసేనఁ బన్నుమా పకరికావ్యూహా । మునిమిపేంద్రునికైన నాశ్చర్యముగను.
్చేట నెవ్వాని నిడవలె ఁతని । నచ్చోట నిడుము నీ కనువైనయట్లు."
ినఁ బార్థుఁడు తాను నాసైన్యవిభుఁడు । ఘన మకరీ మస్తకస్థానమొక్కి
ల క్షేత్రస్థాన కలితులఁ జేసి । పవనజుఁ దుండంబుపట్టున నిలిపి,
ాడక ద్రౌపదేయులఁ బార్థసుతుని । పైఁడింబు నలకపోలాకృతి నిలిపి,
నేయ సహితుఁడై శమన నందనునిఁ । బూని కంఠాకృతిఁ బొలుపుగా నిలిపి
ిన్నచో, మనవారు నురుచతురంగ । సన్నద్ధులై వచ్చి సమర స్థలమునఁ
ఁసేన నర్ధచంద్ర వ్యూహముగను । నమికట్టి రది చెప్పశక్యమే నాకు!
ఁగా వ్యూహ మీశ్వరు జటాజూట । మెక్కఁగ నర్హమై యింపారె నధిప!
ాడు బిట్టార్చి యతిఘోర ధూళి । యుప్పతిల్లఁగఁ జాఁకె నుభయసైన్యములు.
ము పట్టు పోరిగొను పోసీకు పొడువు । మము ప్రేయుమనుమాట లఖిలంబు నిండె.
లదిక్కుల నస్థిశల్యకపాల । శకటాంగములు ద్రెవ్వుచప్పుళ్లు సెనఁగె.
ుతర శస్త్రాస్త్రముట్టన సెనఁగి । యనలకణంబు లాహవభూమి నిండఁ
రాడఁ దొడఁగి రప్పుడు దివిసుండి । పారక చూడఁగ వచ్చిసయట్టి
ర కిన్న రోరగ గరుడ గంధర్వ । ముని సిద్ధ సాధ్యుల మూఁకలు బెదర
ు లిందు నందును గలయోధులపుడు । అని చేసి రాఘోర మలవియే చూడ.

---

[1] భక్తా (మూ)

భీముఁడు దుర్యోధనుని మూలబలము నుక్కడఁచుట

ఆవేళ సీసేన నట్టిట్టు గలఁచు । పావనిపై నల్లి పన్నగధ్వజుఁడు
తన మూలబలము నంతయుఁ జూచి వారు । వినఁగఁదానెలుఁగెత్తి వేర్వేఱు పిలి
పనిచిన, వారు నార్భటములతోడ । ననిలజుపైఁ బఱుఁడని చేయి వీచి
దంతి రథాశ్వ పదాతి [1]లక్షలను । ఎంతయుఁ బొంగారి యిలకు వ్రేఁ గగచు
జలదకులంబెల్ల సమకాలరేఖ । జలజాప్తుఁ బొదివిన చందంబు తోఁపఁ
జుట్టుముట్టిన, వాయునుతుఁడు కోపమున । నిట్టిచూ రథము నా[2]కేలయటంచు
నూతునిఁ బల్కెఁ. "విశోక, నారథము । వాతప్పకిట కేను వచ్చుసందాఁక
నిచ్చోట నిడుకొని యీవుండు." మనుచు । నచ్చుగా గదగొని యవనికి దాఁటి
వాసి యేనుఁగుల కుంభముల తుండంబు । లూసి కొమ్ములు వీపులువ్రేట్తు చేసి
కదిసి తేరులఁ దురంగములఁ జక్రములఁ । దుది రథికుల సారథుల నేలఁ గలిపి,
కడఁగి కుమారపర్గము పాఱఁ బాఱఁ । బెడమరించి హరించె బీరదుకొక్కుమూ
గదవ్రైచు నది యోధకంరంబులెల్లఁ । గుదియనివెన నూచకోతగాఁ బాఱు.
అక్కడఁ దాఁదోచు నదితిరుగవ్రైచుఁ । దక్కటి యోధుల తలలిట్లు దునియ
ఈభంగిఁ దనమూర్తి యిరువంకఁ దోప । [3]నీభటాళి గదోగ్రనిఘాతి నడంగ
భీముండు లయకాలభీముఁడ్రై యుండి । యీ మాడ్కిఁ బోరుచో, నెఱుఁగమీ
యూరక గుండియ లూటాడి నట్టి । కారణంబున వారి ఘన సైన్యవిభుఁడు
ఆచార్యతోడి కయ్యంబు చాలించి । వేచని వాయుజు వెదకుచో నతఁడు
తేరిపై లేకున్న దీనుఁడ్రై యతఁడు । సారథిఁ గదిసి "యోసఖుఁడ, నిన్నొకటి
యడిగెదఁ జెప్పవే! యనిలజుఁ డెందు । నడచె? మాన్పఁగదయ్య నాతల్లడంబ
శత్రుమధ్యమ మిది సాహసి మొదల । నేత్రోవఁ బోయెనో యిట నిన్ను విడిచి
అనిన విశోకుఁ డిట్లనె సైన్యపతికి. । "వినుము వైరులు వెల్లివిరిసిన ట్లుప్పుడు
చుట్టుముట్టిన గదాశోభితుండగుచు । నిట్టిచో నన్నిడి యేఁగె నొక్కఁడును"
అని భీముఁడేఁగిన యాత్రోవచూపఁ । దనరథం బతఁడందుఁ దటిమించునపుడు
ఒఱఁగిన తేరులు ఘర్ఘరమ్రోఁత । నఱవఱలైన గజావయవములు
నొదిగిన హయములు మేనిల బ్రుంగి । తుదమొదల్ దెలియని దొరలును గల

---

1. అక్షౌహిణుల. 2. కొక్కడిదియనుచు 3. నిజ (మూ)

వ్రాలిన పడగలు పడి రక్తనదులఁ । దేలెడు డొక్కలుఁ గరితీవులాడు
తేరి గుఱ్ఱములునై ధీరుండు కీచ । కారి నోయిన శ్రోభ యతి ఘోరమగుచు
భాసిల్ల నాచొప్పుపట్టి సైన్యేశుఁ । డాసమీరాత్మజు నచ్చోటఁ గాంచి,
"పాదచారంబునఁ బరులపై నొంటి । చే దోడు వా దోడు చీరక యిట్లు
వఁతెంతురయ్య! మేమెన్నఁటికింక! । నీతోడు మాకెల్ల నిశ్శోడె గలది.
ఇట్టిచో నిదె యేను నేతెంచినాఁడఁ, । గొట్టి వేతువుగాక కురుసేన." ననిన
సుతుఁడు సంతోషించి, "యవునురా సైన్య । పతివి గాఁదగుదువు పాండవులక
కారవమోధుల ఖండించుకొనుచు । నీరీతి వచ్చితి నిది చేడ్కనాకు.
నీవు వచ్చినరాక కేను మెచ్చితిని, । నీవంటి హితకారి నేర్చునే గలుగ!
పన్ని పట్టుక కురుపతి వీఁడె వచ్చి । యున్నాఁడు కొందమా యొక దెబ్బ వీఁ
డప్పి జనించెఁ బుట్టదుగాని యుదక, । మిప్పు డొక్కడిదాహా మిందుర." మ్మ
గౌరవవిభునిపైఁ గదియుచో, నధపుఁ । డారథికులమీఁద నధికపీరులను
దమ్ముల ననుప మొత్తమ్ములై వారు । హుమ్మని కడఁగి వాయుజు సైన్యవి
బోదివి యేయఁగ, వాయుపుత్రుఁడా బలము । గదఁ జెదరఁగ [1]వ్రేయఁ గడిఁది సైన
వెసఁ బ్రమోహనమను విశిఖమాచార్యుఁ । డాసఁగిసయది మంత్రయుక్తి సం
సకల శాత్రవుల లక్ష్యము చేసి యేయఁ । జకితమైనట్టి యస్త్రప్రభావమున
బ్రాణి పెట్టఁగఁ బారవశ్యంబునొంది । యీ మంది చావక [2]బ్రై నేలవ్రాలె.
వ్రాలిన నూఱట వాయుపుత్రునకు । నాలోన సిద్ధించె, నాసమీపమునఁ
గైరవకువలయ కమల కల్హార । సౌభగగంభీ ీజలమైన మఱుఁగు
చొచ్చి నల్లడల వీచుల గాలి విసరఁ । జిచ్చెర జలము దోసిటఁ బట్టి పట్టి
ఒండి బండెమకూడు పట్టెడు కడుపు । నిండఁ బానము చేసి నిజకృష్ణ నార్చి
పరితుష్టుఁడై సైన్యపతిఁ గూడ వచ్చి । యురుతర నిశ్వాస మొనరించుచోట
వెసఁ దన సన్నిధి విడిచి సైన్యేశుఁ । డసుఁగుట కాచార్యుఁ డొక్కింత రోసి
ద్రుపదు నయ్యెడఁ గాంచి తోంటివైరమున । విపులవైఖరిఁ బోరి వితిచి పో
మెఱసి ధృష్టద్యుమ్ను మీఁది రోషముఁ । దతిమి యాతని రణోర్వరఁ జేర
బలము ప్రమోహన బాణంబు మహిమ । నిల వ్రాలియుండుట యీక్షించి

---

1 వ్రేయు కళది. 2 బలనమై (మూ)

దానికిఁ [1]బ్రజ్ఞాఖ్య బాణ మహౌషధము । గాన ప్రయోగించి గ్రక్కునఁ దెలిపి
యా వాహినులుఁ దాను నట ద్రుపదజునిఁ । బోవనిఁ దాఁకి నిర్భర బాణవృష్టి
ముంచినఁ, బ్రతిబాణము ల గదాహతుల । మించరి నొప్పింప, మెండు కీ లెఱిఁ
కురుకుమారుల గుంపు కుసుసేన గుంపు । నిరువురిపై నెక్కి నెట్లొకో యనుచు
దెగి ధర్మజుఁడు ద్రౌపదేయులఁ గనల । నొగి యుధామన్యుని సుత్తమౌజసుని
గేకయులను ధృష్టకేతుని జూచి, । "జోక సహస్ర వాజులఁ గూడి మీరు
నరసూతి ప్రాపున నడచి సైన్యపుని । గరువలిసుతుఁ గాచు క్రమ మెన్న వలఁ
గురుఁడు సామాన్యుఁడే! కురుకుమారకులు । దొరయు నల్పులె! మీరుతోడ్తోడ నిచను
అని పురికొల్ప వా రనివార్యపృత్తిఁ । జని భీమసేను ధృష్టద్యుమ్నుఁ గదిసి
రామలక్ష్మణులకు రణ సహాయముగ । నా మహాకపివీరు లరిగిన ట్లైరి.
ఆవేళ ద్రుపదజుఁ డనిలజుఁ బలికె. । "నీవు శాల్వుఁడ నిట్లు నిండు కోల్తలను
సంచరించుట గాదు చయ్యనఁ గేక । యాంచిత రథమెక్కు మనుచు నెక్కించె

ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునిపైఁ దలపడుట

అప్పుడు మధ్యందినార్కుని రుచులఁ । గప్పెడు దివ్యమార్గణముల గురుఁడు
కౌంతేయ సేనలఁ గలఁపఁ జొచ్చుటయుఁ । గౌంతేయసేనాని కడునల్గి వానిఁ
బ్రతిశరంబులఁ ద్రుంచి పదినారసముల । హతి జొమ్మునొప్పింప, సతఁడు బిట్టల్గి
ధనువు దున్మాడి యాతని శరీరమున । సునిశితాస్త్రంబులు చొనుప, సేనాని
వేవేగ వేఱొక్క విల్లు సంధించి । దావాగ్ని కీలల డాల్చించు నట్టి
శరముల నాచార్య సారథి నొంచి । యురు రథాశ్వంబులతో నొకటి చంపినను
గ్రక్కున నొకనాజిఁ గట్టించి గురుఁడు । పెక్కు పాఱమ్ములు బిరుసుగాఁ దొడిగి
సేనాని కార్ముకచ్ఛేదంబు చేసి । వాని యశ్వంబుల వ్రయ్యలు వాపి
జోడు కేతనమును జూర్ణంబుచేసి । యోడక సారథి నసురుఁ బోలె బాపి
పాంచాల, పగుమని ప్రళయాగ్ని శిఖల । మించిన తూపేయు, మిన్ను నేలయును
వేఁచుచు నది వచ్చువేళ నత్తూఫు । బూఁచి త్రుంచె సుభద్రపుత్రుఁ డిచ్చలను.
త్రుంచి తే రెడలిన ద్రుపదజుఁ దనకు । కాంచన రథ మెక్కఁగాఁ జేసి తొలఁ

1. జ్ఞానాస్యదళ యౌషధంబు. (మూ)

[1]ఏలిక లిక్లైన నితర సైన్యములు । మేలు చేయగు ద్రోణు మెయిగొని లేక
వీఁగఁ బోనని యెన్ని వీరోక్తులాడి । యాఁగి నిలుపక యా ద్రోణుభీతి.
" అనిలజునకు నిప్పు డరదంబు లేదు; । తనసైన్యమును బాఱె దశదిశలకును,
ఇది వేళ నా." అని యుభరథకోటిఁ । గదిసి తా నుగ్రుఁడై కౌరవేశ్వరుఁడు
నిప్పుపై మత్తేభనివహంబు గవియు । చొప్పునఁ బవమానసూనునిఁ బొదివి
యేయుచో, నతనికి నింతలో రథము । ధీయుక్తి సారథి తెచ్చెఁ, దెచ్చుటయుఁ
బర్వతాగ్రము సింహపతి యెక్కినట్లు । దగ్గఁ దెచ్చిన తేరు పావని యెక్కి
నెఱచిచ్చు తూపు లనేకంబు లప్పుడు । పఱపి దూరంబుగా బలములఁ దఱిమి
కురుపతి నొనేయఁ గోపించి యతఁడు । సుగుతర నారాచయుగళంబు దొడిగి
బకవైరి వక్షంబు పగులనేయుటయు । బకవైరి భీకరాంబక దళకమున
నురగకేతను మోము నురము నెత్తురులు । దొరఁగ నేసెఁ, దోఁగుతోడనె యతఁ
పదిపదు లతిశితాంబకములు పఱపి । యదగుగుంకియ వక్ష మా భుజద్వయము
నసుకు నెత్తుట నోలలాడ నేయుటయుఁ, । గనుఁగవ నురురక్త కలితుఁడై యతఁడ
కినిసి యా రాజుపై ఖేచరుల్ వొగడ । సునిశితాస్త్రంబులు చొనుపుచు నుండె.
అంతలో నొకరథం బాయత్తమైన । నెంతయు వెసనెక్కి యిట ద్రుపదజుఁడు
కలశజుతో నల్లకల్లోలమైన । కలహము దొడఁగొని కడుఁగడువడిని
దూపులేయు నితండు దునుమాడె నతని । చాపదండము జోదు శకుని కేతనము.
అతఁ డొంగు వింట ద్రోణాచార్యదత్త । శితశరకోటిచేఁ జించెఁ దత్తనువు
ఈరీతిఁ బోరుచో నిటఁ గుమారకులు । మారుతిఁ బట్టుకుమత మెన్ని వచ్చి
యన్నకు మున్నాడి యటునిటు గగియఁ । గన్నెఱింగి సుభద్రగాదిలిసుతుఁడు
కేకయు[2]లును ధృష్టకేతుఁడు ద్రుపద । జాకుమారులు నద్రిజాకుమారునకు
నరి వచ్చి నీపుత్రసమితిపై నేయ । నఱిక వేభంగి వాయుజుఁడును గూడి
తఱిమిన నీదు నందనులు డెందముల । నఱిమిన భయముల నందంద వఱచి
వెంటఁ బెట్టు బకారి వీరుచేఁ దప్పి । [3]బం టొక తెరువునై పాఱిరి యకట!
పట్టిన గద కొక్క పబ్బంబు పెట్ట । నట్టుకొట్టితి బ్రహ్మ నాకు నీడయ్యె.
అనునంత సేనా సహాయుఁడై నృపతి । యనిలజుఁ డాదిగా నచటి యోధులను

---
1. నేరికి నిక్లైన 2. లను దుష్ట 3. యొండొక (మూ)

దలపడి యేయుచోఁ, దపనమండలము । విలసిల్లె నపరాహ్ణవేళ చూపట్టి
అప్పుడు నృపునకు ననిలసూనునకఁ । జెప్ప నాశ్చర్యమై చెల్లె రణంబు.
శరవృష్టియే కాని జనులచూపులకు । నిరువురఁ గానరా దేమి చెప్పుదిది!
తోరంగిరి తునిసిరి తుమ్మురైరి తూలి । రిరువురు ననిమోసె నిందును నందు.
పతికిఁ దోడై యంతఁ బఱతెంచి రథిప, । సుతగతిఁ జిత్రసేనుఁడు వికర్ణుఁడును
అయ్యిరువురఁ దాఁకె నభిమన్యుఁ డపుడు । ప్రయ్య విస్ఫ నడంగ వారిసైన్యవ
కర్ణు పెన్నుద్ది వికర్ణుఁ డన్నిల । వర్ణు మేనల్లుని నక్షంబు చాయఁ
దూపులు పదునాల్గు దూఁబ నేయుటయుఁ । గోపాంధుఁడై పార్థసుతుఁడు కక్ష్య-
తేరి గుఱ్ఱంబులఁ ద్రెవ్వ నేయుటయుఁ । దేరు డిగ్గి యతండు దివ్యవేగమునఁ
జిత్రసేన రథంబుఁ జేరెఁ, జేరుటయుఁ । జిత్రసేనుని దాఁకి జిష్ణునందనుఁడు
సేనలతో వానిఁ జెలఁగి నొప్పింప, । భూనాథ, ద్రౌపదిపుత్రు లవ్వేళ
నురగకేతనుఁ దాఁకి యురగాళిరాము । శరము లేసిరి మేను జర్జరితముగ.
నీ కుమారుఁడు నేసె నిశితాస్త్రవితతి । నా కృష్ణసుతులపై నమరులు వొగడ
అత్తఱి గాంగేయుఁ డరిసైన్యజలధిఁ । జొత్తేర నవ్వీరుఁ జూడను నోడి
సింహపోతముఁ గన్న జింకలు వోలె । సంహతి విచ్చి భూస్థలి దాఁటి పాఱ,

తెరలిన సైనికుల నర్జునుఁడు మరలించుట

నోడకుఁ డోడకుఁ డున్నాఁడ ననుచుఁ । గ్రీడి యప్పుడు కపికేతువుఁ దానుఁ
బూడచూపి భీష్మునోఁ బోరాడె, నప్పు । డెడ సొచ్చి నీసేన లింద్రజుఁ బోదువ
నృప, వారిసేనయు నీసేనఁ బోదువ । నపుడు ఘోరంబయ్యె ననోన్యరణము.
అట్టి రణోత్సాహ మూడుచున్నట్టి । యట్టలే వివరించె నంతరిక్షమున.
సేనలు బహురక్త సింధు మధ్యమున । యానపాత్రములుగా నరదంబు లూడ్డి
యవి ద్రొక్కుకొని పోరి రస్త్రసంజనిత । వివిధాగ్నికణములు విపులమై పర్వ.
లలి నొక్కఁ డొకని నోలలు చాటి చాటి । పిలిచి పిల్చి రణోర్వీ బెనఁగిరి కడి
రవి యంత వీరవర్గము చించి చించి । దివికేఁగ నేఁగఁ జిందిన రుధిరముల
నెట్టనై డాఁగఁ బోయిన భావమనఁగ । జట్టిన నస్తాది చఱులకై జాత్రె.
ఇతఁడు గ్రుంకకమున్న యేఁ బగదీర్చి । కృతకృత్యభావంబు గీల్కొందు ననుచ

వేగఁ బోఁ దేరు విభునిసన్నిధికిఁ । బాపని తోలించి పల్కెఁ గేలెత్తి :
ాహుకాలముననుండి ప్రార్థించుకోర్కి । యహింకుండలుఁడు నేఁడు హత్తించె నాక
ంతి సంకటపాటు గొంతి కోడలికిఁ । జింతింప మీరు చేసిన యపకృతులుఁ,
లువులోపల నులూకునిచేత మన్ముఁ । బలికించు పరుషంపుఁ బలుకులఫలము
ము [1]వెలారింతు నిలు పాతిపోక । వాఁడిమి వదలనివాఁడవు మొదల.
ర్యోధనుండను దొడ్డపేరొకటి । శౌర్యమూలంబయి చనుదెంచె నీకుఁ
ర్ధ గా." కని నాల్గుశరములు నాటి, । తుత్తుమురుగ విల్లు తూపున నటికి
స్రాంతరము దాల్ప ననువీక భయద । శస్త్రుఁడై సూతు నశ్వముల ఖండించి
ంగునోరనిపించు భీకరాస్త్రంబు । దొడిగి యేసిన, మూర్ఛదొరసి రారాజు
కురోహణాచలం బొఱగినయట్లు । ధరమీఁద నొఱఁగినఁ, దటుకున వచ్చి
ంధవుఁ డెడసొచ్చి సైన్యంబుఁ దాను । గంధవాహజునిఁ గేకయుల సౌభద్రు
గాపఁ దేయులఁ దాఁకి తన బాహుబలము । [2]దీపింపఁ బెనఁగిన దేవ, యా వేళఁ
త్తసేనుండును జిత్రదర్శనుఁడుఁ । జిత్రాక్షు పుషమిత్ర చిత్రబాహులును
ిదోపనందు లెన్నఁగ [3]నులోచనుఁడుఁ । గ్రందైన రథనేమి రవములతోడ
ిమన్యుఁ దాఁకి సాయకసహస్రములు । రభసవై ఖరి నేయ, రవళి నైకొనక
ందఱు నైదును నారుబాణముల । నందంద నాటి బలారిపౌత్రుండు
ర్చిన, మున్ను తన్నాజి మార్కొనిన । కార్చిచ్చుతునక వికర్ణుఁ డన్వాఁడు
ాయినరథమును బోయిన విల్లు । నాయితంబుగఁబూని యరుదెంచెఁ గాన
కని నవ్వుచు భీషణాస్త్రసంతతుల । వెత గుడువఁగ నేసి విల్లు దున్మాడి
రథి హాయపంక్తిఁ జట్టలువాప । నారథికుఁడు నొచ్చి యాజి వెల్వడియె.
త్తఱిఁ జిత్రసేనాది కుమార్లు । తత్తరించి వికర్ణ దశకు శోకించి
ాభద్రుతో ఘోరసమరంబు సేయ । శోభిల్లు [4]ద్రౌపదిసుతు లదిచూచి
పించి యవ్వు డా కురుకుమారకుల । నాపోశనము గొన ననువు చింతించి
ాఁకిన రథముల ధరణిఁ గూల్చియును । వీఁక నొక్కొక్కని విల్లు దున్నియును
త్రపతాకలు చక్కఁజేసియును । గాత్రసంధుల సాయకముల గ్రుచ్చియును
ఱమి యెక్కిన సిగ్గుదలఁచి నీసుతులు । విఱుగక యేసిరి వీరి నందఱను.

. 1 వేళ. 2 దీపింప పెనఁగిన 3 సుచారుండు. 4 అచ్చిన (మూ)

అందు శతానీకుఁడగు శతానీకుఁ । డొందును దానవై యొగచెఁ గౌరవుల.
అతనిచేఁ దునియని యరదంబు గజము । నతనిచే గెడయని హయముఁ గాల్బంట
వెదకిన లేదయ్యె విను శతానీక । విదితప్రతాపంబు విశ్వమోహనము.
అంత నాతనికి సహాయులై నకల । కౌంతేయయోధులు క్రందుగా నెక్కఁ
గౌరవభటులు నాకరణి నెక్కుటయుఁ । బోరు ఘోరంబయ్యె భువనంబు లగల.
రవి యంత రణభూమి రాలినమణుల । భువనాంధకారంబుఁ బోఁగొట్టనోపు
నేనేల యని వార్ధి నిటఁదూఱె నపుఁగఁ । దా నన్తమించె సంధ్యాదేవి పొడమ.
అంధకారంబు రజోంధకారంబు । బంధురమై నేత్రపదములఁ గప్పఁ
గౌరవ పాండవ గణములు రణము । బోరన సేనాధిపులు మాన్ప మాని
కరదీపికాకోటి కరముల వెలుఁగ । నరుదెంచెఁ దమ తమ యావాసములకు.”
అని యిట్లు సంజయుం డారవనాఁటి । యనుపమ రణవిధం బర్థిఁ జెప్పుటయు
గాంబికేయుఁడు పల్కు. “నట్లు రారాజు । బంబిన భీముచేఁ బడి కడునొచ్చి
యుమూర్ఛదెలిసి యెట్లాజికిఁ గడఁగె? । నుమ్మలికము మాను నొగిఁ జెప్పు.” వ
నసువుగా సంజయుఁ డాంబికేయునకు । వినిపించె. “నీకథ వినుము సర్వమును.
ఎకవైరిచే నిట్లు పటుమూర్ఛఁ జెంది । యొకభంగి రారాజు నొయ్యన దెలిసి

భీష్మ గాంధారేయుల సంవాదము

యారాత్రి భీష్ముతో నల్లన పలికె: । “ఏరీతి చెప్పుమా యీవు మొగ్గరము
నన్నుదు పాండవభటు లది పగులఁ । దున్నుదు రెట్టిదో దైవ నిర్ణయము!
అదియును గాక బకారి మీయెదుట । నదయుఁడై నన్నింత యలజడి పెట్టె!
నను గాని పాండవనికరంబు గెలువ । మనమున నమ్ముదు మందాకినేయ!
అది బొంకు సేయ నీకభిరతి గాక । యెదిరి యెవ్వరు నీకు నింద్రాదులందు!”
అనిన నవ్వుచు భీష్ముఁడధిపతిఁ బలికె: । “నిను నుపేక్షింతునే! నేరవు తెలియ;
ఎడ లోముకొనక నాయోపినయంత । నడపుదుఁ గయ్యంబు నలువ కానంగ.
పాండుసూనుల గెల్వ బ్రహ్మకునైన । నిండదు తపమని నీమనంబెఱుఁగు.
పర సేయక నీకు యుద్ధజయంబు । గోరుదు నటుగానఁ గురురాజతిలక!
నగవకు” యనిన నవ్వఁగ [illegible]

భీష్మపర్వము, చతుర్థాశ్వాసము

సప్తమదివస యుద్ధక్రమము

బ్రియతుఁడైఁ యోజికిఁ బయనమై తాను । రయమొప్పఁ బోవుచో రథినీవిభుండు
మండలాకృతిఁ బర్వ మనసేనఁ బన్ని । మండలాధిపుఁ డందు మధ్యసీమమున
నిలిచి యందుఁ గుమారనివహంబు దొరల । వలసిన యెడలందు వారక నిలుప
మొఱవడి [1]నాయొడ్డు మిహిరమండలము । తెఱఁగున నాయుధదీప్తి నిండుటయు,
నటఁ బొండుసుతులు నయ్యోజికి వెడలి । భటుల నద్రిక్ష్యూహభాతిఁ బన్నించి
తూర్యధ్వనుల మిన్ను తూఁటులువోవ । శౌర్య ప్రధానులై జయ మాత్మ నెన్ని
ప్రతిసేనఁ దాఁకి నిర్భర నిరాఘాట । చతురతఁ బోరుచో, జగదీశ, వినుము
ద్రోణుఁడందు విరాటుతోఁ దలపడియె, । ద్రోణసూతి శిఖండితోడ మారొక్కని
రాజు ధృష్టద్యుమ్ను రణవిద్యఁ జెనకె; । నోజతోఁ దాఁకె శల్యుఁడు మాద్రిసుతతో
డగి విందానువిందులు యుధామన్యుఁ । దొడరిన, నృపతోటి దొడరె నర్జునుఁ
చిత్రసేనుఁడు దుస్సనేను, వికర్ణుఁ । జిత్రసైన్యారిఁ దాఁకె జిష్ణునందనుఁడు.
పగగొని కృతవర్మ పావనిఁ దాఁకెఁ, । భగదత్తుఁ దాఁకె నేర్పడ ఘటోత్కచుఁ
బూని సాత్యకి యలంబుసు వీరుఁ దాఁకెఁ, । దాను బైకొనఁ జేకితానుపైఁ గృప
తొడరెను ధృష్టకేతును సోమదత్తి, । యుడరె ధర్మజుఁడు శ్రుతాయువుతోడ.
పెక్కండ్రు రాజులు భీష్మునై నడరి । రొక్కట గిరిపైఁ బయోదముల్ పోలె.
ఎక్కటికయ్య మిట్టిందును సందుఁ । దక్కక కలుగుచో ధవళవాహనుఁడు
హరిఁ జూచి యిట్లను. "ననఘ, నామోద । ధరణీశు లెందఱో తఱిమిరి తేర్లు
అటు చూడుమీ మదీయాస్త్రవేగమున । నెటు వీరలగుదురో! యీవె మెచ్చె
భీష్ముఁ డొడ్డిన యొడ్డు భేదింత మనెడు । నూష్మ మెవ్వనియందు నుదయింపవె
ఈ యొడ్డుపసనమ్మి యెల్ల కౌరవులు । రాయ నోపుదురు సంక్రందునైన".
అని సాయకావళి నారాచమూక । పెనఁగొనఁ బఱపినఁ, బెకలకమ్మూక
బాణంబులకుఁ బ్రతిబాణంబు లేసి । బాణారిమఱఁది నంపఱవెల్లి ముంపఁ,
గురుసేన యార్పులుఁ గురురాజసవ్వఁ । బరికించి కినిసి బీభత్సు మేఘుంబు
గ్రాలి దానై చండకాండ సింధువులఁ । దేలియాడ బలంబుఁ దివుటనై నేసి
ద్విరద సంహతిఁ గూల్చి తేరుల నతికి । తురగ పదాతులఁ ద్రుంచి తూటాడి

---

1. వ యొండు (మూ)

పఱపిన భగ్నమై బలము సర్వమును । వెఱచి భీష్మునిమాటు వేదూఱుటయును,
తానని వచ్చిన దైత్యుల కర్ధి । లోనిచ్చుగతి రాజలోకంబునకును .
ఽభయదానముచేసి యూపగేయుండు । విభుఁడు మెచ్చఁ గిరీటి వెనఁ దాఁకి యేఁడ
రాజుల గమిఁజేరి రారాజు పలికె . । " తేజంబు మీకేల తివిచి పట్టయ్యె ?
పురుహూతతనయుతోఁ బోరాడు భీష్మునఁ । బరికింపరా బాహుబల మెన్నఁడింక
ఽనిన సిగ్గు నరేంద్రు లాత్మఁ బాలించి । యనిమిషేశ్వర సూతి కడరి రెంతయున
ఽప్పుడు గురుఁడు మత్స్యాధీశుఁ జెనఁకి । కుప్పలు పడ నస్త్రకోటులు పఱపి
పుటీయు విరాటుని మహితచాపంబు । శరమొక్కటను ద్రుంచి సారథి నొంప,
నతఁడు వేఱొకవింట నాచార్యువిల్లు । ధృతిఁ గేతుదండంబుఁ దేరి సారథిని
గొప్పించి గురుమేను నొప్పించి హరుల । నొప్పింప, నతఁడు కన్నులఁ [1]గెంపుదేర
పురుఁడు విరాటుని ఘోరబాణముల । విరథునిజేయ, వేవేగ నాసృపతి
ంఖుని తేరెక్కి- శంఖుండుఁ దాను । బుంఖానుపుంఖాస్త్రముల గురునేయ,
గొడ్డనారనముల ద్రోణుఁ డా శంఖు । నొడ్డెల్లఁ గొనియాడ [2]నురము నాటుటయ
ల్లునమ్ములు జాఱవిడుచుచు నతఁడు । త్రెళ్లె మత్స్యబలంబు దీసుతై పఱవ.
గొడుకిట్లు చావఁ గన్గొని విరాటుండు । వడిఁ బాఱె సీయోధవర్గంబు లార్వ.
ట్టి-చోట శిఖండి యాచార్యసుతుని । గట్టి శాలముచాయ కాండత్రయంబు
గాటిన, నతఁ డల్లి నాల్గింటఁ బడిట । మూఁట నేడింటను ముమ్మూఁట నతని
రగ ధోదండ కేతుచ్ఛత్ర సూత । హరణంబు చేయ, వాఁ డరదంబు డిగ్గి
లకయు వాలును బాహుద్వయమున । వెలుఁగ ద్రోణజుఁ డేయు విశిఖంబులెల్ల
లకచే జడియుచుఁబఱ తేర, నితఁడు । పలక యారమ్ముల భగ్నంబు చేసి
నానిచే వెలుఁగొందు వాడి పట్టెంబు । పూని రెండుగ బాణములచేత నటికె.
ఱకికి యంతటఁ బోక నవవిశిఖములఁ । దెఱపవుట్టగు వాని దేహంబు దూఱ
ద్రోణజుండేయ సత్తునక శిఖండి । పాణి నాయుధముగాఁ బట్టి మంత్రించి
ిచిన, నది సుంత వ్రయ్యలు గాఁగ । నాచార్యసుతుఁడేసె నధినాథ, వినుము.
ఽపుడు భీష్ముఁడు నవ్వ నాజిచాలించి । ద్రుపదజుఁ డొండొక దొర తేరి కరిగె.

. గప్పు. 2 నురము. (మూ).

ధృష్టద్యుమ్నుఁ జే దుర్యోధనుఁడు విరథుఁడగుట

ండవ సేనాధిపతికి రాజునకు । భండనం బొదవుచో బాణాలవాన
యురు శింజినీ ఘోష మురుములు గాఁగఁ । గురిసె రక్తంబు వాఁగులుపట్టి పాఱ.
ట్టివర్షంబులో నధినాథు విల్లు । నట్టన నడిచుకి నఱికె సైన్యపుఁడు.
తఁడు వేఱొకచాప మందకమున్న । శిత[1]భల్లమున సూతు శిర ముత్తరించి
ాడుగును బడగయు ఘోటకంబులను । గెడపిన, గురురాజు ఖిన్నుండుగాక
లకయు వాలును బట్టి యాక్షణము । యిలకు దాటి విరోధి కెకురుగా నడనఁ,
య్యన పఱతెంచి శకుని యవ్విభుని । నయ్యెడఁ దొలఁగించె నర్థిఁ దేరిచ్చి.
ట నలంబుసునకు హారిసోదరునకుఁ । ఒటువిశిఖంబుల బవరమైనఫుగు
ాత్యకి ధను వర్ధచంద్రబాణమున । దైత్యుండు దునుమాడి [2]తనపేరు వాడి
ాలమ్మునను వృష్ణివరుశరీరమునఁ । గీలింపఁజొచ్చినఁ గినిసి సాత్యకియు
ండొకవింట దైత్యుని శరాసనము । ఖండించి వానియంగము లుచ్చిపాఱఁ
ాఱమ్మ లెనిమిది పఱప రాక్షసుఁడు । కోఱల చానాగ్ని గుములుకొనంగఁ
నమాయ గైకొని దశదిశావీథి । ధనువులు దీపింప చారుణాస్త్రములఁ
ారిసోదరుని గ్రువ్వ నా మాయలెల్ల । శరవహ్నిఁ గాల్చి రాక్షసుఁ జిక్కఁబఱచి
ాఱదోలిన శినిప్రభు పరాక్రమము । మాఱు కీర్తించిరి మింటివారెల్ల.
ాయుజుతోఁ గృతవర్మ సంగరము । చేయ నప్పటినాడి చెప్ప నక్కఱము.
న నేదు పెరిగిన విధ మిర్వురకును । నాసపరిమై యుండు నుగ్రబాణములఁ.
ంతఁ జేమిగిలి బకారి యవ్వీరు । నంతఁ జంపి హా కూళి నటయున్న చూచి
ురదంబు [3]విల్లు సాయకవహ్నిఁ గాల్చ । బిరుదు వాడితనానఁ బొనఁగరాదనుచుఁ
న పరాక్రమముఁ గ్రోధముఁ గట్టిపెట్టి । మొనలార్వఁ గృతవర్మ మొగమిాకపాఱె
ున కరిఘటల నమ్మారుతాత్మజుఁడు । తన తేరు పఱపి మోదఁగవచ్చె.” ననఁగ
మ్మహీపాలుఁ డిట్లను సంజయునకు: । “నమ్మ కూర్చుంటి రణస్థలి వినఁగ,
ర్ణశూలములుగాఁ గొంతేయ జయము । వర్ణించెదవుగాని వాజ్మాత్రమైనఁ
ురురాజువిజయంబు గొనియాడవైతి, । గురు భీష్మ శల్య ముఖ్యులు నీకుఁ బగదొ
ున విని యతని కిట్లనియె సంజయుఁడు । “మన దోధులెన్న సామాన్యులుగాఁ

---

1 భల్లమున నూతి. 2 తను పేరు దాటి 3 లిట్లు. (మూ)

తమయోపుకొలఁది యుద్ధమునడపుదురు , । వివత్సైన్యముఁజొచ్చి వీఁకఁబొఱుదు
జలధిఁజొచ్చిన యేర్లచందమై గూపు । దెలియరాకుందురు దేవ, మీమొనలు.
ఇంతయు నీకృతం బేమనఁగలదు ? । సంతసింపక విను సమరక్రమంబు.
విందానువిందులు వెస నవంతేశు । లందు యుధామన్యు నవలీలఁ దాఁకి
విరథులై యతనిచే విండ్లను వితిగి । శరములు గాఁడి జర్జరితులై చనిరి.
భగదత్తుఁ డేనుఁగుపై వచ్చి రిపులఁ । బగులఁ ద్రొక్కించుచోఁ బొరెడు బలము
నదివాఱ నడ్డమై నగమజ్జలంబుఁ । గుదురుకొల్పినమాడ్కి గుణి ఘటోత్కచుఁడు
ఆధారమై నిల్వి యూహాస్తినయన । వీధికి సింహమై వీటఁ దోఁచినను,
భీతి నక్కరిరాజు పెడమొగంబిడిన, । వాతూలపోత్రుఁ డావైపునఁ జొచ్చి
బాణాష్టకమునన భగదత్తు నేయఁ । బ్రాణంబు తూలియుఁ బడక యయ్యసుర
తలచూప కొదిఁగెడు దంతికిఁ గాక । వలకారమున నేయు వైరికిఁ గాక
సోమరియయ్యును సునిసితాస్త్రముల । భీమజు నొప్పింప, బీరువోకతఁడు
చామరంబులచేత సవరణలైన । తోమరంబులు నైవఁ దోడ్తోన వాని
సరకతనూజుండు నతికి యా దైత్యు । విరథుఁగా బహుబాణవితతు లేయుటయుఁ,
బాఱక దైత్యుం డపారవైచిత్రి । జాఱక యొకశక్తి సంధించివైవ,
భగదత్తుఁ డది త్రుంచి బహుసాయకములు । తెగగొని యేయ దైతేయుండు బె
నముచి వజ్రాయుధునకుఁ బొటిసట్లు । సమరసన్నాహంబు చాలించి పాఱె,
పాఱిన నద్దైత్యబలము నల్దెసలు । దూఱెఁ గౌరవసేన దొరఁగొని యార్వ.
కవలు శల్యునిఁదాఁకి కాండవర్షములు । నవథంగిఁ గురియుచో నగుచు శల్యుండు
సకులు తేరొకకోల నడిమికిఁ దునుమ । భ్రుకుటి భీమాస్యుఁడై బోరన నతఁడు
సహదేవు [1]తేరెక్కి- చండనారాచ । మహసీఁకువర్షంబు మామపైఁ గురియ,
శల్యుఁ డొక్కమ్మున సహదేవు విల్లు । ఖల్యంశజుఁగు మెచ్చ ఖండించి యార్చె.
సకులుఁ డప్పుడు దొడ్డనారసంబొకటి । వికటార్కరుచి [2]మాఱు వేగ సంధించి
యందుఁ గొంతయు రక్త మంటక మున్న । వింను ఱొమ్మునఁ గాఁడి వీఁపున వె
నేసిన మూర్ఛిల్లి యెన్నఁడో చేవ । పాసిన వీనుఁగుపగిది శల్యుండు
వ్రాలినఁ దేరు సారథి తోలుకొనుచుఁ । బాలదూరము వోవ, శంఖంబులూత్తి

---

[1] తేఱి [2] మీఱు (చూ)

వలు నీసేనల[1]గము లవియంగ । సినమెత్తి చేసిగి సింహనాదములు.
ఎత్తుడప్పుడు దేవ, మింటి నెన్నడుమ । సూత్రపట్టిన యట్లు శోభిల్లు చుండ
శములు తమనీడ దాగు త్రొక్కుచును । జలమునఁ బోరుచో శమసనందనుఁడు
ియువు దలఁక శ్రుతాయువు మేన । సాయక నవకంబు చతుష్కుఁడై పఱుప,
నాఁడవి మరలించి వాలమ్ము లైదు । భోఁడిమి నారాజుఁ బొందఁ గీలించి
ల్లు ద్రుంచిన నొండువింట నారాజు । త్రెళ్ళ నేసెను వానితేరి గుఱ్ఱములు.
హరుల నిట్లు వధించి యంతటఁ బోక । ధరణీశుఁ డతని శేతనముఁ జాపంబు
తికి వరాహకర్ణముఁ బోని యలుగు । పఱపె వానియురంబు పటియలు వాఱ
ంత వేయొక తేరి కలవడ వచ్చి । యంత శాత్మజుని శ్రుతాయువు తాఁకి
వెండియు విరథుఁడై విల్లువోనాడి । కాండంబు లెక్కక (కడువడిఁ) బాఱె.

చేకితాన కృపాచార్యుల ద్వంద్వయుద్ధము

శబ్బును స్రుక్కును నొగి నిందు నందు । సుబ్బ శ్రుతాయువు నొరగినచోటఁ
జేకితానుఁడు కృపుఁజెనకి బాణముల । నాకుల పఱపుచో నతఁడు కోపించి
వానిగుఱ్ఱంబుల వధియింపఁ జేకి । తానుండు కృపు తేరు ధరఁగూల్చి యార్చి
వెనుకకు లంఘింప, వెంటనె కృపుఁడు । చని వానిఁ బదియారు శరములు నాట,
వాఁడొక గదనైచి వడిఁ గృపాచార్య । వాఁడిమిఁ బాపుచో వదలక యతఁడు
నట్టిగదాదండ మవలీలఁ దునుమఁ । జెట్టతనంబునఁ జేకితానుండు
నరదంబుపైనున్న యసి యశ్రమమున । ధరియించి కృపునిపై దాటుకొనంగ,
నాకృపాచార్యుండు నసిపాణియగుచుఁ । జేకితానుని త్రేయఁ, జేకితానుండు
కృపునేయ నిరువురి కీలాలజలము । తపనబింబముడాక ధారలై యొగసె.
నిట్టి త్రోటులచేత నిరువురు మూర్ఛ । పుట్టి మేదిని త్రాల బోరన వచ్చి
కరకర్షుఁడను రాజు ఘనుఁ జేకితానుఁ । బరఁగ సగ్గాంధారపతి కృపాచార్య
ధృతిఁ బట్టి తమతమ తేరులమీఁదఁ । జతురులై యిడుకొని చనిరి భూపాల!
తెగువ భూరిశ్రవోధృష్టకేతులకు । మగఁటిమిఁ గయ్యంబు మతి గల్గుచోట
నొడళ్ళుల నేతూపు నోపదు కాఁడ । నడుమనే తమలోన నజ్జవుఁగాని.

---

1 గజ సీయంగ – శివమతి 2 సుబ్బి సుతాయువు సొరగిన 3. నృపు. (మూ)

ఒక యింద్రధనువర్థి నుదయించునపుడు । ప్రకటమ్మా నృష్టి కుంభద్రోణలీల ,
ధరనింద్ర ధనువులు తగరెండు వొడువ । శరవృష్టి యెట్టిదో శక్యమా పొగడ !
ధీరత నిటుపోరి ధృష్టకేతుండు । భూరిశ్రవుని బాణముల కోడి పాఱె
నొగులంగఁ జిత్రసేనుఁడు నికర్ణుఁడును । దగ యువరాజు పార్థుఁ దాఁకఁ-చోట
నరనూనుఁ డీరాజనందనత్రయము । విరథులఁ గావించి విశిఖవేగమున
మృతులఁజేయఁ దలంచె మీఁదట భీము । ప్రతిన యెట్లోయని పరికించెఁ గాని.
ఆ తెఱఁగుంగున నాజి సభిముఖ్యచేత । నీ తనూజులు చాల నిక్కతి నొందుటకు
వగచి భీష్ముఁడు కూడ వచ్చి వారలకుఁ । దగు రథత్రయ మిచ్చి తాను ననేక
రాజవర్గములు నింద్రజిత్రుతోడ । నాజి సేయుఁగఁ బార్థుఁ డావలినుండి
పలికెఁ గృష్ణుని. "రణప్రౌఢు లీ నృపులు , । తలఁప బాలుఁడు సుభద్రాతనూభవు
ఆపగేయప్రతాప మాజిభీకరము ; । వేపోయి సాధింతు వీరి నందఱిని.
పెక్కండ్రు యోధులు పిన్న పాపనికి । నొక్కటఁ గదిసినా రుచితమె యకట !
యటఁ దేరు గదలింపు." మనినఁ గృష్ణుండు । పటు నేమిరవము భూభాగంబు ;
దేరట నడపుచోఁ, దేటి సుశర్మ । యూరథికుని త్రోవ కడ్డ మే తెంచి
యర్జును మారొక్కన్న, నతఁడింత నవ్వి . । "నిర్జింపవలెనన్న నీవెంత నాకు !
నొంటి వచ్చితి నేననొకచోటఁ బెట్టి ; । బంటవై నిలువుమీ పాటినఁగాదు."
అని ఘోర శరవృష్టి నాతని నతని । ఘనసూతు రథతురంగములఁ గప్పుటయు,
గతిగూడి యంతలోఁ గౌరవసేన । శత లక్షశతములై శక్రజుఁదాఁకి
వెసనేయ నవ్వానపికిఁ దలకడచి । పసగల పాండవభటు లేఁగుదెంచి
దొరసి కౌరవసేనతోఁ దలపడిన । ధరణీశ, మిగుల సందడి కయ్యమయ్యె.
ఆయాజి నెసఁగు రజోంధకారమునఁ । గూయు గూబలఁబోలె ఘోరఘూంకృత
ఆమిషార్థము గ్రద్దలాడెడి ననఁగ । నామోదఁ బిల్లదీపై యట్టలాడె ;
ఎత్తి రేగడినేల యేరులనంగ । [1]వత్తోడి నెత్తురు వాగులై పాఱె.
గాండీవి రాచమూఁకల కప్పుమతికి । శుండాలతతిని వ్రచ్చు మృగేంద్రుభాతిఁ
గేతనంబులు వ్రాల్చి కింకిణుల్ నటికి । సూత రథ్యంబులఁ జూర్ణంబుచేసి
మహిఁ నాతపత్రచామరకోటిఁ గూల్చి । బహుభంగి నస్త్రచాపముల నుగ్గాడి

1 చతుడి. (మూ)

ర్మంబు లిటఁ జించి వసుధేశు హృదయ । మర్మంబు లస్త్రసంపదలచే గ్రుచ్చి
నించియు నొంచియు జీవనాశములు । త్రుంచియుఁ బటహాదుందుభు లణంచియును
పంచియు వ్రాల్చియు వ్రక్కలించియును । బంచిలై పాఱంగఁ బరసేనఁ దటిమి
నుడుఁగుచొచ్చి కలంచు మాతంగమనఁగ । నడరి పోరాడుచో నపరాహ్ణమయ్యె.
అంత నన్నద్ధుఁడై యా త్రిగర్తేశుఁ । డెంతయుఁ బార్థున కెదిరించుచోట
నము లందుఁ ద్రైగర్త చక్రరక్షకులు । రమణ నుప్పది రెండు రథములవారు
దేవేంద్రసందనుఁ దివిరి తాఁకుటయు । నా వీరుఁడును మందహాసంబు చేసి
యరువదినాల్గు సాయకముల వారి । శిరములఁ దున్మివైచిన, సుశర్ముండు
కూలిన భటులఁ గన్గొని యుల్లి తేరు । తోలించి పార్థునితోఁ దలపడినఁ,
జూచి యాతనికెడచొచ్చి శిఖండి । యేచి పోరాడె ననేకభంగులను.
పార్థుఁడప్పుడు తనపైఁ బూనివచ్చు । పార్థివేంద్రుని సింధుపతిని గైకొనక
కడఁకతో వానిఁ గ్రీఁగంటఁ జూచుచును । నడచె భాగీరథీనందను మీఁద.
అదిచూచి ధర్మజుండటు తనుఁజెనక । వెదకి వచ్చిన మద్రవిభునిఁ గైకొనక
సహజన్మ్యులగు వాయుసంభవ నకుల । సహదేవయుతము వాసవికిఁ దోడగుచుఁ
దానును నడచి యత్తటిసీకుమారు । పై నెక్కుటయుఁ జూచి పన్నగధ్వజుఁడు
సైంధవాశ్వత్థామ శల శల్య కృపులు । బంధు భావనఁ గొల్వఁ బఱతెంచి యార్చి
యాపగా సుతునకు నటనెడసొచ్చి । యాపగఁ బాండుపుత్రావళిఁ దాఁకి
వెఱవక పోరుచో, వినుము శిఖండి । పఱతెంచి భీష్మునపై బాణంబు లేసి
యార్చిన లెక్కసేయక వాని భీష్ముఁ । డోర్చి యొండుదలంప నొల్లక యపుడు
తన [1]నాచికొన్నచందమున విల్లు తీసి । బెగడించుటయు, వాఁడు బీరంబు వదలి
భూతంబు సోఁకినబుద్ధి నుండుటయు, । నాతఁడి ధర్మరా జల్లంతఁ గవిసి
యితని పంతపుమాట లెత్తిపెట్టుచును । గతిగూర్చి భీష్మ డగ్గఱఁ బురికొల్పఁ
దానును గడఁగి మద్రపుఁడు భీష్మునకుఁ । బోసిక పాంచాలపుత్రు నదల్చి,
"దూడగాఁడపు నిన్ను దొడరుట దోష, । మీసుగాని రణంబు లేల మీకిట్లు?
అదె పాఱు." మని యొకయస్త్ర మేయుటయు । నది నడుమనె త్రుంచి యాశిఖండియ
వారుణాస్త్రంబేయ, వారణాంకుఁడు । సైరణమతి లేక శల్యుండు నలిగి

1. నాచు. (మూ).

తవిలి యట్టి శరంబు తానునేయుటయు । నవిరెండు శాంతంబులయ్యెఁ బోరాడి
అపుడు భీష్ముండు ధర్మాత్మజుఁ దాఁకి । విపుల కేతువు విల్లు వితిచి యార్చు
మదసింహాభాతి నమ్మారుతాత్మజుఁడు । గదగొని రథము దిగ్గన డిగ్గనుటకి
గజముపై గజవైరి గవిసినయట్లు । గజపురాధిపునిపైఁ గవియుట చూచి
రెడసొచ్చి సైంధవుఁ డేనూరు తూపు । [1]లడరించె మెఱుఁగుల యాటపట్టుగన
వడముడి గద నట్టి వాలమ్ములెల్ల । జడియుచుఁ గదిసి యాసైంధవు తేరి
తేజులఁ జదియమోఁదిన వాఁడుతొలఁగి । యాజి వేఱొక్కని యరదంబు నెక్కె
అంతటివాని కిట్లలజడిమైనఁ । జింతా వివర్ణులై చిక్కిన దొరలు
ధృతి నేయ నవి గోపదృష్టిఁ గైకొనక । .. . .
వడముడి గదత్రిప్పి వాని వైవంగ । వడి నది పెఱుగుకై వడి వచ్చుఁ బెఱిగి
యిది తనమీఁదనే యేఁ తెంచు ననుచు । నొదిఁగిరి నీయోధు లొడళ్ళులు వడఁక.
అట్టిచోఁ బలకయు నడిదంబుఁ గొనుచు । గుట్టుపోనాడి నీకొడుకుఁ గుట్టియును
అరదంబు డిగి పాఱ, నాగద వాని । యరదంబు సారథి హరుల నుగ్గాడె.
చెడి యిట్లు పాఱిన చిత్రసేనునకు । [2]నెడయిచ్చెఁ దెంపరై యిట వికర్ణుండు.
ఆసహాయంబున యమసూను విరథుఁ । జేసి గాంగేయుఁ డాక్షితిపుని మేను
నంపవెల్లువ ముంప నతఁడు ధైర్యమునఁ । గంపింప లోక శక్తి కరమునఁ దాల్చి
నదికుమారుని వైవ నడుమనే దానిఁ । బది తునియలు చేసెఁ బ్రభువ, నీతండ్రి.
అంత మాద్రేయుని యరదంబు మీఁది । కంతకాత్మజుఁ డేగ నతఁడు వెన్నాడి
పోయి మాద్రేయుని బొదివి మహోగ్ర । సాయకంబుల నొంవఁ జలమొప్ప నృ
యా శాంతనవుతోడి యాహవక్రియకు । నాశాంతనృపుల రండని చేయి వీవఁ,
గాంతేయసేనలోఁ గలరాజు లెల్ల । నంతకాకారులై యార్చుచుఁ గడఁగి
యుదయవేళఁ బతంగ నుగ్ర రాక్షసులు । పొదివినగతి భీష్ముఁ బొదివి యేయం
రాజులఁ బొరిగొన్న రాముబాణములు । యోజించుకొనిన మహోగ్రుండు గా
నట్టి బాణావళి నా రాజసమితి । గిట్టి వధించు గాంగేయునితోడ
ననిచేయఁ గవియ డాయను వ్రేయఁ జెనక । మొనకట్టలేక భూముల రాజులెల్లఁ
జిక్కులు పడి యొండు చేష్టలు మాని । వెక్కసపడఁ బాండవేయులఁ జూచి

---

1. లడరించె 2. నడయిచ్చె (మూ)

డితారాతి శిఖండి యిట్లనియె. । "భండన పాండిత్య బలశాలి నేను,
వృద్ధు నాకెంత! యీక్షింపుఁ." డనుచు । దేవవ్రతుని సన్నిధికిఁ దేరుపఱుప
స్రభోజనములో నీఁగఁ గన్నట్లు । దృష్టింప రోసి యాదిత్యునిఁ జూచి
రాయణస్మరణము చేసి తొలఁగి । చేరి నృంజయ సేనఁ జెండాడఁ దొడఁగె.
త ధృష్టద్యుమ్నుఁ డాచార్యబలము । నంతకాకారుఁడై యణఁపఁ జొచ్చుటయు
దానువిందు లవ్వీరునిఁ దాఁకి । ప్రమదించి రతని సారథిని గుఱ్ఱములఁ.
రీతి విరథుఁడై యితఁడు శైనేయు । తేరెక్క, సైన్యంబు దృష్టించి నృపతి
రువురికై తమ యెల్లసైన్యములఁ । గరసరోరుహసంజ్ఞ గలయుఁ జేయుచును
నును దటిమిన, ధార్తరాష్ట్రుండు । సేనల కారీతిఁ జేసన్నచేసి
మ్మలుఁ దాను మందాకినీసుతుఁడు । సమూహ్యాకపైనెక్కి నంతలో, నరుఁడు
బడబౌనల జ్వాలాముఖమునఁ । గురుసైన్యవారాశిఁ గ్రోలఁజొచ్చుటయు,
రుఁ డడ్డపడి బాణకోటి నప్పార్థు । హరులఁ గేతన [1]సూత హరులఁ గప్పుటయు,
యమేది యూద్రోణిప్రాపున నెక్కి । రయ మొప్ప నపుడు కౌరవసేనలెల్ల.
ర్మనందనుఁ డఁతఁ దనసైన్యములను । నర్మిలి నెలుఁగించి యూజికి నడుప
కువాగుఁ బెనఁగి యనేకమార్గములఁ । బొరిపొరిఁ బోరుచో భూకంపమయ్యె.
ని యిట్లు గంపింప నెంత ప్రేఁగగునో । మొదలి పామునకని ముచ్చట చెప్పఁ
తాళకుహరంబు ప్రాపించె ననఁగ । వే తోయనిధిఁ గ్రుంకె వేఁడివెలుంగు.
జచే మిగులఁ గెంజాయ వెలుంగ । నంబుదురాసులు నమలు భూతములు
హుభంగిఁ దమలోనఁ బొదులు తెగక । కుహనారణంబు మార్కొని చేయుటొప్పె
ఆప్రాణములతోడఁ గూయి కూయనఁగ । వెఱవక సక్కలు వెడ పీనుఁగులను
డువ వారివా రేతెంచి పెనఁగు । లాడెడు కలకలం బం దుగ్రమయ్యె.
ట్టిపోరునఁ ద్రిగర్తేశాది నృపులఁ । బట్టి సాధించిన ప్లవగకేతనుఁడు
ంధవాది నృపాలసమితి సాధించి । బంధురోన్నతి వచ్చు పవనసూనుఁడును
మయన్న సన్నిధిఁ దలసూపుటయును । సమర మానృపతియుఁ జాలింపఁ బనిచి
నలఁ దివిపించి శిబిరంబుకడకు । నానసంబులఁ దెల్వి యలుగులువాఱ

.. .. । . . ..

జయమగుటయుఁ బరాజయమగుటయును । నియతి దైవవశంబు నీకోర్వవలయు
ననిపల్కెఁ.” ననిచెప్ప నాంబికేయుండు । “మనకేటి జయమింక మరణమే జయఁ
రోహణ వింధ్య మేరువులఁ గైకొనని । మోహపుఁ గొడుకుల ముద్దుప్రాయమున
బలియిచ్చుచున్నాఁడఁ బవసనూనుకుఁ । దలఁప నాబనుకేల దైవికంబేల.
గురుఁడు భీష్మండును గురుకుమారుకుల । దురములోఁ గాపాడ దొరకమి యెట్లు ?
జనని చెప్పినబుద్ధి జనకునిబుద్ధి । వినని దోషమునుమీ విషధరాంకునకు.
తడయక నేనింకఁ దలపోయుటెల్లఁ । గడచన్న నీళ్ళకుఁ గట్ట యిడ్డట్లు.
ఆవాక్యకథలెల్ల నట్లుండ నిచ్చి । యీవు సంగరభంగి నెఱిఁగింపు మింక.
ఆజిఁ గుమారు లిట్లగుట వీక్షించి । యేజాడఁ బని నిర్వహించె భీష్మండు ?
తెలివి యేరీతి నంధిల్లె రాజునకు ? । బలిమితోఁ గృపుఁడెట్లు బవరంబుచేసె ?
కలశజుండేలావు గావించె ?” ననినఁ । బలికె సంజయుఁడు భూపాలశేఖరుని .
‘అపుడు భీష్మండు భయంకరాకార । విపులాట్టహాసుఁడై వెస భీముమీఁదఁ
దేరు దోలింప నత్తీవ్రత చూఁచి । దారుణాటోపుఁడై ధర్మనందనుఁడు
పురికొల్పఁ బొంచాల పుత్రశిఖండి । హరిసోదరులు భీష్మ నరికట్టుకొనిరి
అట మున్న పతియాజ్ఞ ననిలజుమీఁదఁ । దుటుముఁలై యెక్కిన దొరల నిందతిని
చొవదిసుత చేకితాన మత్స్యపులు । నాపార్థుఁడును గూడి యరికట్టుకొనిరి.
వలు హైడింబుఁడు గాండీవికొడుకు । నవనీశుతమ్ముల నరికట్టుకొనిరి.
తెఱఅంగున యోధులిందందు మూఁడు । మొత్తంబులై కయ్యములుచేయుచుండఁ
బొంచాల బలములపైఁ గలశజుఁడు । సంచితకోపుఁడై శరవృష్టి గురియఁ
ండి కోయఁగనైన పైరుపై మొగిలు । కుండతో జడివాన గుప్పినట్లుండె.
డముడి గాంధారవల్లభు కరుల । బెడిదుఁడై గదవ్రేయఁ బెకలి యా ఘటలు
ట్టి చీఁకటిగుంపు కమలాప్తకిరణ । ఘట్టనఁ బెడిపోవుకరణి రూపడఁగె.
గఁ జొచ్చి గుట్టపుదశములఁ గవలు । తెగ వేయఁ దునుకలు తెట్టువగట్టి
వారి రక్తంబు వాగులై పాఱఁ । ద్రోవఁ బోరాదు తేరులకు యోధులకు.

ఇరావంతుఁడు గాంధారపతులఁజంపి యలంబుసునిచే మృతుఁడగుట

ప్పు డిరావంతుఁడను క్రీడితనయుఁ । డొప్పఁ దొల్లియులూచి కుదయించినతఁడు

కరవాలుఁడై చొచ్చి కౌరవభటులఁ । గరమిడి ఖండించుతఱి వానిమీఁద
శకుని సోదరులైన శర్మవంతుఁడును । శుకుఁడు నార్జవుఁడు గజుండును వృషుఁగు
వడి గవాక్షుండనువాఁడు నశ్వములఁ । బెడఁగుతోఁ గరవాలభీషణులగుచు
రారాతిఁ దాఁకిన రవళిఁ దాఁకుటయు । మీఱి ఖడ్గాగ్నులు మెఱసె దిక్కులను
శతముఖపౌత్రు నశ్వములు గాంధార । పతుల యశ్వముల నేర్పడఁ దలపడిన
నిత రేతరము చేయు హేషితంబులకుఁ । బ్రతి హేషితములిచ్చె భానుగుఱ్ఱములు
అంకవన్నియలతోఁ నంకవన్నియలు । పొంకముగల కళ్ళెములకుఁ గళ్ళెములు
బాహులు బాహులు బంధనములైన । సాహసింపఁగరాని సందడి యయ్యెఁ.
శాతులు తమలోన రణవిద్యఁ బెనఁగి । హేతిఘట్టనఁ ద్రెవ్వి యిల [1]బ్రుంగుచోట
గాంధారు లార్వురు గాండీవిసుతుని । గ్రంథులుగా సెలకట్టె వాటులను
గడలపోటులఁ జక్రగదల ప్రేటులను । గను నొత్తరించినఁ గలఁగక యతఁడు
తురగంబు నచ్చోటు తొలఁగ దాటించి । సరవి సింగిణి[2]వెంట శరములు పఱపి
కార్తికేయుండు రాక్షసులఁ జెండాడు । మూర్తితో [3]నయ్యిరుమువ్వుర నొంచె.
అటమున్న [4]ప్రేటుల నాటులఁ జాల । లటపటలైనఁ దల్లడముచే హాయము
గిరి గూలునట్లు సాగిలఁబడి చావ । ధరకు గాండీవినందనుఁ డర్థిదాఁటి
వారేయు వాలంపవాన యాఖడ్గ । ధారచే జడియుచు జడియక తిరుగ
శకుని తమ్ములు నిర్విచార మిట్లన్ని: । "రకట! భూచారి నేయఁగరాదు మనకు
మనము నుర్వికి డిగ్గి మూర్కొని వాని । ననువుగా వధియింత." మని వారు డిగ్గి
చుట్టుముట్టి కిరీటిసుతుని బిట్టేయ । దిట్టతనంబుచేఁ దెమలక యతఁడు
పట్టిన హేతితో బ్రమరిగాఁ దిరిగి । కొట్టిపోవైచె నార్గురి మస్తకముల.
వైచి యూర్చినఁ జాల వగచి కౌరవుఁడు । లోచనాంబుజములలోన నీరూర
శూరు నలంబునుఁ జూచి యిట్లనియె. । "చోరి కంటివె యిందు నేనల నఱుక
వినవవి త్తటమీఁద విజయునిసుతుఁడు, । మసిచేసె నా మేనమామల వీఁడు.
కలహించి వీని నాకన్నులెదుటఁ । బొలియించి మాంసంబు భుజియింతుఁగాక.'
యని పంపువెట్టిన నట్లకాకనుచు । దనుజుండు దనమాయఁ దలఁచి రప్పించి

---

1. బొంగులైన. 2. విరటు. 3. నయ్యురు మువ్వుర నొంచె 4. ప్రేట్లనాట్లజాల.

యండజకులునిపై నడరింప నదియు । రెండుసైన్యములవారికిఁ గానరాక
యయ్యారావంతుని యశ్వసేనలకుఁ । జయ్యనఁ బ్రతిసేన సవరించి తెచ్చి
పోరాడఁజేసి భూభుజులెల్లఁ జూడఁ । గౌరవకార్యంబు గావించి పిదప
నాసైన్యములు దాను నస్తమించుటయు । వానవి కొడు కొంటివాఁడయ్యె ననుచు
నెక్కటి నతనితో నీయలంబుసుఁడు । గ్రక్కున దలపడి కాండత్రయంబు
భుజమధ్యమున నాటఁ బోలివోని కడిమి । భుజగవంశ్యుఁడు ఖడ్గమున వానిఁ వేసి
ధనువు ఖండింపఁ బ్రతాపించి యసుర । ఘనతరఖడ్గంబు గైకొని వచ్చి
విజయుఁ ఖడ్గంబు విఱుగ వ్రేయుటయు, । భజన గోల్పోక యప్పన్నగకులుఁడు
కనచేతి తునుక నద్దైత్యకంఠంబు । దునుఁగవైచిన జీవి దొలఁగిన వాఁడు
ఏనువీధి దనుజుఁడై వేఱొక్కవింట । సునిశితాస్త్రంబులు చొనుపఁ బార్థుఁడు
గొచ్చి కోపించి తానును మింటికెగసి । యచ్చోట దైత్యువిల్లవలీల విఱిచి
పనఁగులాటకుఁ జొచ్చి బిగియించి దైత్య । ననువునఁ బడఁద్రోవ నవనిపైఁ దొరిఁగి
ధనుర నొచ్చియు నట్టహాసంబు చేసి । వెనఁ గిరీటితనూజు వెతకుచో నతఁడు
ల్లివంగడమునఁ దాఁగన్న మాయ । నుల్లోకసర్పమై యోజనసీమ
నైకొని విషవహ్ని గ్రక్కు నేత్రములు । జోఁకతోఁ బెనుగాలి జుట్టు నాసికయు
గ్గజంబులఁ బట్టి తిగుచు నాలుకయు । నగ్గిరిగుహపంటి యాననబిలముఁ
వనలోకముఁ బ్రాకు పడగయుఁ గల్గి । పవిలి నీఫుత్రుని పడగయు వణఁకఁ
న్నగకులశ్రేష్ఠు బలసి సేవింప । నున్నచో నముచారి యురగారి యగుచు
డరి పైవచ్చు మాయాపన్నగముల । నొడిసి యన్నిటిమ్రింగి యోధులుచూడఁ
తికి లోనైన జిష్ణునందనుని । యాతల యసిఁద్రుంచి యాతల వైవఁ,
న్నగాకారంబుఁ బాసి యయ్యోధు । [1]పున్నమచంద్రునిఁ బురడించుచుండె
ంటిచక్రటికొక్కి మిహిరుఁ డావేళఁ । గంటికి [2]వేంద్రమై కనుపట్టె. '' ననిన
ంజయుఁ బతి పల్కెఁ. "సంజయా, వైరి । భంజనం బొనరింప భయహారంబయ్యె.
రుకులంబు నులూచికొడు కింత చొచ్చి । కలఁచెను మాయావి గావున మొదల.
ంతటివాఁ డాజి నీల్గినపిదపఁ । గాంతేయు లెట్లు సంగరము గైకొనిరి?
తిఁగింతుగాక నా కింతయు." ననిన । నెఱిఁగింపఁ దొడఁగె మహీపతి కతఁడు.

---

[1]పున్నమి, [2]వేత్రమై. (మూ)

ఘటోత్కచుఁడు కౌరవసైన్యము నుఱుమాడుట

అని నిశావంతుఁ డిట్లణఁగుట చూచి । యసయంబు కోపించి హైడింబుఁ డప్పుడు
సురనాయకులు గజాహ్వయులగుచు । నెసఁ దన్ను సేవింప వీరవైఖరిని
రమున శూలంబు ఘనతరద్యుతుల । నురుతగ ప్రళయసూర్యుల నీనుచుండ,
ననసేనఁ జొచ్చి సామజభటాశ్వములు । గొనకొని యందంద గుదులుగ్రుచ్చియును
శ్రభంకషణులైన హస్తుల గమ । విభగుంబుఁ జేర్లు విఱిచి యొట్టుచును,
ంతకాకారుఁడై యరుదెంచు కీచ । కాంతకి సుతుఁజూచి యధిపతి కడఁగి
ంధబంధు మఱాంధ గంభీరవేది । బాధురవ్యూహ సంపద నెసరొక్కినన,
తనికిఁ దోడు వంగాధినాథుఁడును । శతసహస్ర గజేంద్రసహితుఁడై గవియఁ,
ండఁ దాకు బకారికొడు కాగజబలు । భండనోగ్రబలాగ్రపతులును దాను
దితల యిదితొండ మిది దంతయుగళ । మిది పాద మని నిర్ణయింపరాకుండ
లఁగుమ్మిసయట్లు రూపుమాపుట యుఁ, । గాలాంతకుఁడు పోలెఁ గారవేశ్వరుఁడు
ఁడి నారనములు విఱ్ఱు సంధించి । వాఁడి రక్కసిసంపు ప్రవచ్చుచో నందుఁ
ొడిఁబడ వేగవ్రస్తంతుఁడు నేలఁ గ్రిలిసె, ।

। బలియు విద్యుజ్జిహ్వు ప్రభాణంబు వోయె ;
మున్ని పాలయ్యె బహ్వశ్వియన్వాఁడు, । సమ్మసైఁ గరాళలోచనుఁ డనువాఁడు
రీతి నిజమంత్రులీల్గఁ గ్రిమ్మార । వైరిపుత్రుండు క్రోధవహ్ని మండుచును
రము వంటి శరాసనము ధరియించి । విగళిత(?)భ్రకుటియై విభున కిట్లనియె :
పాడియు సత్యంబుఁ బరహింసోన్నతియుఁ । దోడునీడైన పార్థుల నట్లు సభను
ంగపెట్టిన నీకుఁ బాడియు నిజ ము । సంగ సక్కట మీసమంతైన లేదు.
తెఱంగున వారి నలయించు ఫలము । చేతులఁ బడఁగఁ జేసెద నీకునేఁడు."
ని పల్కి కృష్ణసర్పాకృతిఁ బరఁగు । సునిశితాస్త్రములు నా క్ష్మోణీశు నొంచె.
ంచినఁ దెమలక సుతశక్తి నతఁడు । కాంచన పుంఖ ప్రకాండ వర్షములు
ట నిర్వది రెండు వేవేగ దోడిగి । కంటకు వక్షంబుఁ గాడనేయుటయు
యేట్ల మూర్ఛిల్లి హైడింబుఁ డొరఁగి । ధీయుక్తి వేవేగఁ దెలిసి రోషమునఁ
ప్తతి సమవర్తి కర కాలదండ । కల్పమై మృత్యుసంకాశమైసట్టి

శక్తి నా నృపు భావంశక్తి వైచుటయు । దిక్తటంబులఁ బర్వు తేజంబుతోడ
నది ఘోర ధారాభయం కరంబగుచు । నది భానుభానుమానాకారమగుచు
నది లోకపాల లోకాభీలమగుచు । నది ఫాలనేత్ర నేత్రానూనమగుచు
నేతేర వంగకుఁ డిభమ్మునై వచ్చి । యా తీవ్రతరశక్తి కడ్డంబు నిలువ
నది ఎచ్చి కరిప్రాణ మగాహంతి గొనుచుఁ । ద్రిదశులు చెదర ధాత్రీధారఁ గూలె.
వంగుఁ డక్కఱి డిగ్గి వడిఁ బాఱిపోవ । నంగదఁ గరివడ్డ యాయెడరునను
నీ సేన నొకఁడైన నిలువక తొలఁగ । వాసి పట్టునను భూవరుఁ డంత నిలిచి
నర సిద్ధ సాధ్య కిన్నరులు నుతింప । నరుఁడైన యొక్క రౌద్రాస్త్రమేయుటయు
నక్కజమై వచ్చు నమ్మహేశరము । చొక్కలుగా దైత్య సింహుండు చేసి
యనుపమ మణిభూషణాంచితంబైన । తనువున నారాచతతి నాటి యార్వ,
నదివిని గాంగేయుఁ డతి నంభ్రమమున । నెదిటి పోఁజూచరాన నేతేర రాక
యాచార్యుఁ డాదిగా నచటి యోధులకు । నేచిన రవళిఁ జేయెత్తి యిట్లనియె :
" ఓద్రోణ! యోకృప! యోచిత్రసేన! । యోద్రోణసందన! యోసింధురాజ!
వాఁడె సైంధవుండు వసుధేశుఁ దాఁకి । వాఁడిని నెఱపెడు వలసినశ్లెల్ల.
మాన్యుఁ డీయోధు సామాన్యుఁడే! దనుజ । సైన్యంబుఁ దాను నసాధ్యుఁడెవ్వరికి.
[1]తొడిఁబడకుండ నెత్తుఁడు కారవేంద్ర!। అడరి యేయుఁడు దైత్యు. " నని యెత్తిచ
నురు జయద్రథ బాహ్లికులు బృహద్బలుఁడు । గురుపుత్ర కృపులు మక్కువ వికర్ణుఁ
బొరిఁ జిత్రసేనుండు భూరిశ్రవనుఁడు । సొరిది వివింశతి సోమదత్తులును
ఎన్న నవంతి దేశేంద్రులు ననఁగఁ । బన్నిరువురు వీరు పౌరుషప్రియులు
శరమిడి తమతమ దళములు గొలువ । గురుతరనూర్ణితనేతోద్యోగమునను
బోరన తమరథంబులు దోలుకొనుచుఁ । గౌర వేశ్వరు సమ్ముఖంబున నిలిచి
యనివార్య శరవృష్టి నపరాహ్ణవేళ । దనుజునిఁ గప్పుచోఁ దలఁకక వాఁడు
నిలిచి పోరాడుచో, నృప, వానియొద్దఁ । గల సైన్యమును దాఁక ఘనమయ్యెఁబోర
తొంటి దేవాసుర తుములంబు వింటిఁ । గంటి నిప్పటి దైత్య కారవ్యరణము.
బకవైరిసుతుఁడంతఁ బన్నిరువురకు । నొకఁడు చాలి మహోశరోగ్రత నెఱవఁ
గొందఱి సూతులు గోల్పోయిరుసురు, । గొందఱి హయవంక్రి కుతలంబు పట్టె ;

---

1. తొడుపడ. (మూ)

కొందఱి రథములు గునికిల పడియె , । కొందఱి ధనువులు గొనకొని విఱిగె ,
కొందఱి తనువులు కోలలఁ జిఱిగె , । నందఱు నిర్విణ్ణులైరి భూపాల !
అంత నందఱు సాధనావళి గూర్చి । యంతకాకారులై యాదైత్యు మీఁద
వాలంపజడిముంప వాఁ డోర్వలేక । తూలుచు సైన్యంబుతోఁ మింట నణఁగి,
హాహారవము సేయ, నమ్మహాధ్వనుల । నూహింప బ్రహ్మాండ మూరక పగిలె
పగిలెఁ గారవసేన , పార్థివుగుండె । పగిలె , శేషుం డొదిఁగె , పాతాళ మెగఁ
అత్తఱి యమసూనుఁ డాధ్వని చెవులఁ । బొత్తేర మారుత సూనునిఁ గదిసి,

భీముఁడు ఘటోత్కచుఁకుఁ దోడగుట

" భీమ, నీసుతుఁ డుగ్రబిరుదు హైడింబుఁ । డే మెఱుఁగో వాపోయె నిట నొవ్వని
కారవేశ్వరునకుఁ గలయోధులెల్ల । వారక యచ్చోట వడలకున్నారు.
గుంపులుగాఁ గూడి కురువీరులెల్ల । నొంపుచున్నారొ సూనుని ఘటోత్కచుఁ
ఎప్పటినుండి వీరిట్టు పోరెదరొ ! । గుప్పనోపు నితండు కురుసేన నొవ్వ.
ధవళాశ్వునకుఁ ద్రిగర్తలతోడి రణము । తోపకి రారాదు ప్రొద్దుచు గ్రుంకఁ ఴ
పోవయ్య యింతటఁ బుత్రుఁ గాచుటకు । వేవేగ. " ననవుడు విని వాయుసుఁ
తేరు తోలించి యద్దిక్కున నున్న । వీరులఁ దన బాణ విద్య నొప్పించి,
భూరిశ్రవసు నూరు భూరిబాణముల, । మూరిఁబోవ వికర్ణు మూఁడు బాణముఁ
జిత్రసేనుఁ బదేను చిత్రబాణముల, । ధాత్రి వివింశతి దశబాణములను,
తగ బాహ్లికుని బృహద్బలు రెంట నొకటఁ, । బగతు నవంతీశుఁ బ్రబర వింశతి
ద్రోణుమూఁటఁ జయద్రథునిఁ బదారింట । ద్రోణజ సోమదత్తుల నూటఁ బదిట
నొప్పించి యార్వ్య ద్రోణుం డొక్కరుఁడును । దప్ప సమస్తయోధప్రకరమును
విండ్లు పోనాడియు విఱిగిన బండి । కండ్లు కానఁగరాని కండ్లునై చెదరి
తోడిసైన్యముఁ [1]దానుఁ దొలఁగెను దేవ ! । రూఢి నప్పటి భీమురువ్వు లెట్టివి
ఇట్లు కౌరవయోధు లెవ్వరు నిలక । చిట్లి పాఱిన భీమసేనుండు నగుచు
సింహనాదముసేయఁ జెలఁగి యద్దైత్య । సింహుఁడు దివినుండి సేనయుఁ దానుఁ
బొడచూపి యచ్చోటఁ బోవకయున్న । బెడిదు ద్రోణాచార్యు బృథుధైర్యు

1. తాము తోఁదొలంగి. (మూ).

చొచ్చి యాతనివిల్లు చూర్ణంబుచేసి, । యచ్చోట నృపుఁ డుండ నతనికై తాఁ
యతని పన్నగకేతు వపలీలఁ బెఱికి, । మృత్యుఁజేయఁ దలఁచుచో, మిన్నేటికోఁ
నకలమోహులుఁ దాను స్వామికిఁ దోడు । ప్రకట సేనాసహస్రములతో వచ్చి
హ్మోడింబుఁ దాఁకిన నప్పటిరణము । చూడ నోడిరి సురాసురకోటులయిన
ఆ మహాకలకలం బాలించి నరుఁడు । దా మోదరునిఁ జూచి తగవొప్పఁ బలికె
"ఖనిపొమ్ము మనతేరు కుదుసేసమీఁద , । వనజాక్ష, త్రైగర్తవరుఁ డొడిపాఱె
అవె శరాగ్నులు తోఁచె నచట నెవ్వాఁగి । బవరంబొ కాని యుత్పాతమై యిఁక
మన హిడింబాసూతి మాటలై చెవికి । వినఁబెచ్చె, నచటికి వెసఁ బోవవలయు"
అని పలికిన శౌరి యతులవేగమున । ఘనసైన్యములమీఁద మఱఁది రథంబు
నడపుచో సతఁడు బాణప్రవాహములు । నడపఁబొచ్చినఁ జూచి నరకాత్మజుఁడును
గాంగేయ కృపులు త్రైగర్తనాథుఁడును । రంగుమీఱఁగ నెదుర్పడిరి క్రీడికిని
శైనేయుతో శల్య శల వికర్ణులును । బూని భోజుఁడు సలంబుసుఁడు మారొక్కఁ డీ
అనిలజుండడఁచిన నస్త్రగురుండు । ఘనతఁ గుమారవర్గము మారుకొనిరి.
కలశసంభవు ప్రాపుగల ప్రతాపమున । నలయక నీకుమారావళి యెక్కి
మారుతాత్మజు మేన మహనీయ ఘోర । నారాచధారలు నలుగడ నింపఁ
గాలదివిమాలిన నెయ్యిగ్రుమ్మరింపంగఁ । జెలఁగి నాలక్కలుగ్రోరు శిఖఁబోలె నతఁడు
నుండి మహోద్దండ మార్గణవిద్య । నిండారఁ జూపిన నృపచంద్ర, వినుము
నుండభేదిశరంబు కుంభినిఁ ద్రెళ్లె, । నుండొ నగాధృష్యుఁ డుసురుమోనాఁడి;
గనకధ్వజుఁడు రెండు ఖండంబులయ్యె, । తునిసె విరావికుత్తుక మృదులీల;
మతి సుబాహుఁడు భోమె మఘవుకొల్వునకు, । నెఱి దీర్ఘబాహుండు నేలఁబోలఁ
బట్టినగతిఁ గూలె దీర్ఘలోచనుఁడు, । పట్టీకి పెఱవారు పాఱిరి విఱిగి.
రియూథములఁ దోలు కంఠీరవంబు । కరణి నీ మునుల బకధ్వంసి తోలి
యార్చె ; నప్పుడు గ్రుంకె నరుణగభస్తి, । కార్చిచ్చు కెంజాయ గగనంబు డాయ
నుగాలి నంటిన ప్రేతవస్త్రములు । ఘనకటిసీసు నీర్కావిదోత్రముగ,
న్నతి భుజముల నునుచుకొన్నట్టి । సన్నపు బ్రేవులు జంధెముల్గాఁగ,
మిల్లదోయిళ్లను మించి యొండొరులఁ । జల్లెడు కీలాలజలము లర్ఘ్యముగ,
ట్టిమాటికి వీరమండలిఁ బొగ్గడ । ఘాటలు ప్రణవాది మంత్రముల్గాఁగ
విధభూతావళి విప్రులు పోలె । నవిత్రగుంకఁగ నిట్టిసంధ్యలు వార్చె.

తమ్ములు సమసిన శాపభారమున । నెమ్మి నింటికిఁబోక నీపెద్దకొడుకు
సేనలఁ బురికొల్పుఁ జెలఁగి పార్థులును । సేనలఁ గొలుపఁ నాసేనలు దాఁకె
బలిసి పూర్వాపర పవనవేగమున । లలి నిందు నందుఁ దొలంకు కడల్ల
క్రమమొప్ప వారాసిగతి సంగరాంగ । ణము భొల్చె సపుఁజు సేనల యొడ్పులూఁ
తునిసిన తొడవులు దొరఁగిన విగులు, । పెనఁగొన్న కవచముల్ ప్రిదిలిన వలువ,
గతిభరగమనగల్గి కదనోర్వి యభుము । రతికలహాంత వారస్త్రీని బోలె.
అప్పుడప్పుడు తిమిర మందందుఁ బర్వుటయుఁ । జప్పనైన రణప్రసక్తి చాలించి
సేనలఁ దిరిపించి సేనాధిపతులు । మానవనాథు నమ్మతిఁ బాళెములకుఁ
జనుదెంచి రందఱు సమరదినంబు । లెనిమిది నేటితో నీడేరె ననుచు."
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు ।। అని మునిజనమేయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యామీఁద । నెప్పాటఁ గథ చెల్లె నెఱిఁగింపు మనిన
శరణాగతత్రాణ ! జానకీరమణ ! । కరుణాఢ్య ! సత్యసంకల్ప ! సర్వజ్ఞ !
అతులితవిఖ్యాత ! ఆశ్యంతరహిత ! । క్రతుకర్త ! క్రతుభోక్త ! కామితఫలద !
నీలమేఘనిభాంగ ! నిగమాంతరంగ ! । వాలి వాసరభంగ ! వర జయోత్తుంగ !
సుజనరంజన ! రామ ! సుమహితోద్దామ ! । విజయంబు రఘురామ ! విజయాభిరామ
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సదయస్వభూష కాశ్యపగోత్రదీప
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । యతిసుద్విధేయ తిమ్మయనామధేయ
రచితమై భీష్మపర్వమున నాశ్వాస । ముచితార్థయుక్తముగా నొప్పె నాలవది.

పంచమాశ్వాసము



శ్రీకంజదళనేత్ర, సీతాకళత్ర, । ప్రాకట శుభగాత్ర, భవ్యచారిత్ర,
లలిత మన్మథ కోటి లావణ్య దివ్య । కలితవిగ్రహ, నిత్యకల్యాణ, రామ!
అవధారు మఱియు సంయమి చెప్పఁదొడఁగె । నవినయస్ఫూర్తి కాజనమేజయునకు
'ఆరీతి నగరికి నరిగి రారాజు । గారాబుతమ్ములు గడచన్న వగను
కాలఁ జెమర్చి దుశ్శాసనుఁ జూచి । "యీలోనఁ గర్ణుని నీవు సాబలునిఁ
గూడితె" మ్మని యంచి తోడియోధులను । వీడుపట్టుల కంచి వెన్నెలబయటఁ
గస్తూరి నమగిన కమ్మని విరులు । విస్తరించిన రత్నవేదికమీఁద
ంహాసనంబుపై జెలువైన యువతి । సంహతి గొలువ విశ్రాంతి నున్నంతఁ,
ర్ణగాంధారులఁ గపటలక్షణులఁ । దూర్ణవైఖరిఁ దెచ్చి దుశ్శాసనుండు
న్నిధిఁ బెట్టిన సముచితంబైన । మన్నన మన్నించి మనుజేశ్వరుండు
గారల కిట్లను . "వాహినీ సుతుని । పోరుచూచితి, ద్రోణుపోరుచూచితిని,
బాతిగా వారెల్లఁ బొండవపట్ట । పాతులుగాని నాపనినారు గారు.
య్యుపేక్షలఁ గదా యష్టావశేష । మయ్యె నాబలము లొయ్యన వచ్చివచ్చి.
.. .. | . . .
గ నాడు మాట ముందఱనుయ్యి వెనుక । దగరను గాభయుఁ దలకూడె నాకు.
ుసేయఁ గలాఁడనిటమీఁద?" ననిన । నామహేశ్వరుఁబల్కె సంగాధిరాజు :
పగయెంత దేవరబంట నేఁగలుగ! । తెగఁ జూచువాఁడఁ గౌంతేయులనెల్ల
కుము గాంగేయుఁ దేకుము ద్రోణు । నీకార్యహానికి నృప, వీరలాను.
కుమారకు లిట్లుకూలుచోఁ దారు । పరికించుచెల్లఁ [1] దప్పక మోనమూను.
ై పార్థులలోన నిద్దఱి ముగురిఁ । ద్రైల్ల నేయక మాన దేవ, నీయాన
ానుపు రణమింక మందాకినేయుఁ, । బూనుపు మీఁదకుఁ బవళింప నరుగు."
ని పలికిన నాత్మ నధిపుఁడుబ్బొంగి । యనుజునిఁ జూచి "యెయ్యన నీవు నేను
పగేయుని యింటి కరిగి పోటునకు । రేపు రాకుండఁ బ్రార్థింత మాతనిని."

---

1 చెప్పక భీమసేను. (మూ)

భీష్మపర్వము, పంచమాశ్వాసము

దుర్యోధనుఁడు భీష్ముని నిష్ఠురములాడుట

ని చెప్పి సౌబలు సంగాధిపతిని । జనపతి వీడ్కొని సముచిత స్థితిని
విధ సౌరభవస్తు విన్యాసవిభవ । నవపరిమళ భవ్య నవ్యతోయముల
ళమాడి సుగంధి చందనంబాడలఁ । బలుచగాఁ బన్నిటఁ బదనిచ్చి యలఁది,
త్రినిజవరాలి చిత్తంబు కంటె । మెత్తనై వెన్నెల మేళాపమైన (?)
లిపట్టు ధరియించి వేల్పుసొమ్ములను । వెలిఁబెట్టు తొడవులు విలసిల్లఁ దొడిగి,
మ్మని నెత్తావి గండుతుమ్మెదల । రమ్మను విరులు శిరమ్మునఁ దుఱిమి,
లసూర్య ప్రభాపటలంబు నేలఁ । జాలు కిరీటంబు సంప్రీతిఁ దాల్చి,
మ్ములు దొరలు మొత్తమ్ములై కొలువఁ । గొమ్మలు నలుఁగడఁ గుంచియలిడ
ళ సౌరభ్య పరంపరాభరణ । విస్మయకర నవ తైల విపుల మైనట్టి
దీపికా కోటి గదిసి యేతేర । సురగాంక రథమెక్కి యొయ్యనఁ గదలి
టఁ దొలంగు తొలంగు మని వేత్రకరులు । పటుగతి సందడి పాయ వ్రేయఁగన
మూఱు పారక పరస క్రమంబు । పులకాంకురంబులు పుట్టించుచుండ,
లి [1]హెగ్గడికాంద్ర హుంకారరవళి । శైలరంధ్రంబులఁ జరియింపుచుండ
ందాకినీ సూను మందిరంబునకు । నిందువంశాధీశుఁ డీరీతి వచ్చి
వరదేశమున రథంబంత డిగ్గి । గారాపు తమ్ముని కరమూఁదుకొనుచుఁ
క్ష్యాంతరంబులు గడచి [2]కృష్ణైక । లక్ష్యచిత్తుని భీష్ము లాగొప్పఁ గాంచి,
తని పాదములపై నొఁదల చేర్చి । యతఁడు పెట్టించిన యర్హాపీఠమున
భక్తి దైవాఱఁ గూర్చున్న యంతఁ । గురు పితామహుఁ బల్కెఁ గురుకులేశ్వరుఁడ
మయ్య భీష్మ, నన్నిట్లుపేక్షింప ? । నేమయ్య పార్థుల నెచ్చనిచ్చితివి ?
పల్కిన ... ము నీటిపై వ్రాఁత, । గావున ధర్మజు ఖండింప లేవు,
వి... యుని మోదఁగలేవు ; । తగఁ జూచిచూచి యింద్రజుఁ గూల్పలేవు ;
...దేయుఁ ముద్దాడఁబోదు ; । ఇదియేమివిధమన్న నిన్ని చెప్పెదవు.
...యము...ని లోభగుణమో! । మమ్ముఁ దానోడించుమార్గమో యెఱుఁ
...దునందనుల । నిట్టి నీ హృదయమే నెఱుఁగ నమ్మితిని.

...క (మా)

తెగువ నీ యెనిమిది దినములలోన । మగఁటిమి నేమేలు మూకుఁజేసితివి ?
అన్నియు నయ్యో స్నీవాఁజాలించి । మన్నింపవే నన్ను మనికితపడక.
పచ్చితి నారాక నమ్ము గాసీక । పుచ్చవే కిర్ణనిఁ బోటున కెల్లి.
వాఁడొక్కఁడుఁడె నాకు వశ్యుఁడుగాని । నేఁడెల్ల మీరు మీ నేర్పుల ఘారు."
అనిన నమ్మాటలన్నిమనోవీథి । ననయంబు నొప్పింప నటఁ గొంతసేపు
ఆనతవదనుఁడై యతఁడూఅకుండి, । సీనందనులఁ జూచి నిట్టూర్పుపుచ్చి
1పలుకు నోరికి రాక పలుకరభోని । బలవంతమున నిట్లుపలికె భూవిభుని .
" అక్కటా ! నాచేతనై నంత నేను । ముక్కంటి సాక్షిగామోఁదుదు రిపుల
నరుని భీముని నిల్పు నాప్రయాసంబు । హారియొక్కఁడెఱుఁగు నాయాత్మయునెఱుఁగు
మకుట వర్ధనుల భూమండలేశ్వరుల । నికట శౌర్యుల నిత్యవేపురఁ ద్రుంతు.
ప్రాణవంచనలేక పడిన ప్రాణెల్ల । రేణువు చేసి యీరీతి నాడితివి.
నెవబలంబు చేఁదని పురుషులకు । నేవెరవున జయంబీడేర నేర్చు ?
కాదువో పార్థునిఁ గదనోర్విగెల్పఁ । నాదివిష్ణునకైన నలవియే మొదల ?
పటనాటకుఁడు రక్షకుఁడైన కృష్ణుఁ । డుపకారి పార్థు యెద్దనె యుండ
ట్టి పార్థుని గెల్వ నెవ్వరి తరము ? । పట్టునే బట్టి నోఁబలికితి నన్ను
గాల్పడ్డ వేల్పులఁ బొరిగఁ ద్రోలి । కాల్పఁడే వాసవు ఖాండవవనము
వరంబులోపల భవుని మెప్పించి । తివుటనైఁ బడయఁడే దివ్యభాణములు !
ంధర్వులకు నోడి కర్ణుండు నీవు । బంధుసమేతంబు పట్టువడంగ
ఁ గయ్యమున గెల్చి వాడిచే మిమ్ము । విడిపించుకొన్నాఁడు విజయుఁడొఁగాఁడొ !
ను నన్నుఁ గర్ణు మున్నిడి ద్రోణుఁ గృపుని । ఘనసేనలను గెల్చి మత్స్యపురిని
ఁబట్టువడిన గోవ్రజము నొక్కఁడుఁడ । విడిపించుకొన్నాఁడు విజయుఁడొఁగాఁడొ !
కుల పాంచాలీ స్వయంవర వేళ । నితరుల కెడయొకయిషువిద్య నెఱపి
అవఁ గైకొని యెల్ల దేశాధిపతుల । విఱుగఁ గొట్టినవాఁడు విజయుఁడొఁగాఁడొ ?
కి బలాఢ్యత్వతో నిన్నాళ్లు నేను । బట్టి పెనఁగితి బలము గోల్పడక.
ని యెఱుంగక నన్ను నాడితి నొవ్వ । వెదక నిట్టివిగదా విభులచిత్తములు !
కుగాని విరోధమీవు పాండవుల । తోడఁ దొడంగితి, తొడఁగిన నేమి
రి వీరిని జూపవచ్చునే ! నీవ । పోరాడుదువు గాక భుజశక్తినొలఁది.

పలిశ నోరి కిగాన

నిపల్కి మతియు నిట్లను రాజుఁజూచి । " వీను నాకుగాండీవి విజుప దుర్ఘట
తనిశోప, శిఖండి నీక్షింప నోప, । నితరుల సాధింతు నెందఱినైన.
టుగాక పాంచాల యాదవ మాత్స్య । లట చేది మగధ పాండ్యాదులు నను
డరి తాఁకినఁ ద్రుంతు నదియుఁ జూచెదవు, । కుడువఁ బోవుచు నేలహూరాకుల
ానఁగఁ బార్థుల కొక్క పోరామి దెత్తు ; । పసనెల్లి నాబాహుబలమున హైత
పాటి పనికి నీవిట్లు రానేల ! । వేపొమ్ము నగరికి విడుము కూర్మి. " యనిన
దంబులో నూఱడిల్లి రారాజు । మందిరంబున కేఁగి మంత్రుల భటులఁ
మ్ముల ననిచి యంతఃపురంబునకు । సమ్మదంబున నేఁగి సౌభాగ్య లీల
రత్న కీలితోన్నత మహాస్తంభ । వివిధ కేళీకూట విశ్రాంతభూమి
వ్యాంబరచ్ఛన్న దేదీప్య మాన । భవ్య కర్పూర దీపప్రభామిళిత
ిత సద్గంధ సారభ [1]పూర్యచూర్ణ । ఖచితైక మృదుతూలికా తల్పమునను
ంకుమగంధులు గొమరొప్పఁ జేరి । కంకణ ఝణఝణాత్కారంబు లడర
యూరములతోడ నుపచారవిధులు । చేయ నెంతయు సౌఖ్యసిద్ధిఁ జెన్నొంది
రాత్రి నిద్రించి యమ్మరునాఁడు । భేరులు ఘోషింపఁ బ్రియముతోఁ లేచి
్య కృత్యంబులు నిష్ఠతోఁ దీర్చి । ప్రత్యంత నిజమూలబలములు గొలువ
నరథారూఢుఁడై కదనోర్వి కేఁగి । తన సైన్యపతిఁ జూపి తద్జ్ఞులఁ బలికెఁ :

నవమ దివసయుద్ధ ప్రకరణము

ఁడు శాత్రవసేన నెల్ల వధించి । నుతగతిఁ బొండుసూనుల గెల్తుననుచు
త్రి పల్కినాఁడెల్ల భంగులను । ఈరథికోత్తము నింక నిందఱముఁ
సి లావులుచూపఁ గలవార. " । మనినఁ [2]గొనుకక దొరలియ్యకోని రట్టిపనిఁ
రనదీసూనుఁ డాత్మలో నతని । తమకపుమాటలఁ దలపోసి పోసి,
ని పత్నుఁడైన వెట్టి నేఁగాక । యేనాటఁ గల." రని [3]యెంతయు నొచ్చి
ికిఁ గర్ణునిఁ బంపుమనిన వాక్యంబు । తనమది భీణమై తన్నుగారింప
రనన్నాహంబు చప్పనైయున్న, । సమరనదీసూను నాత్మకీలెఱిఁగి
శీశుఁ డతని కుత్సాహంబు పొడమ । ... ...

ార్షమాన 2 గొడగక. 3. యిన్ని యు నోరి. (మూ)

"మనమెల్లఁ గురుపితామహునిఁ జేరువను। మొనకట్టి రణయత్నమున నుండవలయు.
వారకీతనికి నిర్వదిరెండువేలు। తేరుల వీరులు తేరిముచ్చట్లు
నుండంగవలయు; శల్యుఁడు గురుకృపులు। వెండియుఁ గురువీరవితతి సర్వమును
గాంగేయుకడకు శిఖండి రాకుండ। సంగరక్షయి యవశ్యము నుండవలయు.
మెనుకకు భీష్ముండు వినిపించుఁ గాదె। తనకు శిఖండికి దవ్వైన తెఱఁగు.
నేఁడు వాఁ డితనిసన్నిధికి రాకుండఁ। బోఁడిమిఁ గాచుట పుణ్యంబు మనకు."
అనుటయుఁ దమ్ములయ్యధిపువాక్యంబు। విన నియ్యకొని; రట్టివేళ నాసృపులు
అట సర్వతోభద్రమను మహావ్యూహ। మెటువంటివారికి నిలనసాధ్యముగ
నిలిపిన నొడ్డునన్నిధిఁ దాను గృపుఁడు। కలశజ కృతవర్మ గాంధార నృపులు
సైంధవ శల్యులు సరవిఁ గుమాళ్ళు। బంధురంబుగ సైన్యపతి నిల్చి రధిప!
తన వలపట సోమదత్త బాహ్లికులు। సనఘుండు ద్రౌణి విందానువిందులును
బన్ని; రా భీష్ము డాపట హలాయుధుఁడు। నున్నతిఁ ద్రిగర్త లొగిఁ గృతాయువును
భగదత్తుఁడును గానఁ బడి నిల్చిరంత। జగదీశ్వరుండు సుశర్మ శలుండు
నాయలంబునుఁడు వ్యూహమునకు నడుమ। వేయిపోఁజులఁ గూడి విలసిల్లిరధిప!
అంతఁ గాంతేయులు నాజికి వెడలి। శంతనసూనుని సర్వతోభద్ర
ఘటన వీక్షించి యీగతి బలవ్యూహ। ఘటన యొక్కటి దీర్తుగాక నీవనుచుఁ
బొంచాలనూనుని బనుప నాతఁడును। మించిన తనసేన్ను మెఱసి యచ్చోట
సైన్యవిన్యాసంబు సమకూర్చునపుడు। ధన్యశౌర్యుఁడు కపిధ్వజుఁ డొప్పఁ బలికెఁ:
"పాంచాల, చూచితే! పరులమొగ్గరము; । మంచికయ్యము నేఁడు మనకుఁ గాఁగలదు.
ఆపగేయునితేరి కఖిలవీరులును। బ్రాపునై నిలిచిరి పదిలంబుతోడ.
ఈతని సందఱు నిట్లు రక్షింప। నీతండు [1]జయసిద్ధి యీనున్న వాఁడు.
ఇంక నీవు శిఖండి నితని కట్టెమర। సంకురితోత్సాహమై యుండఁ బన్ని
యతని సంరక్షణం బందఱుఁ జేయ। మతముగా వ్యూహం బమర్తుగా." కనిన
నతఁడు విరాట సాత్యకులు దాపటను, । నుతిఁ గేక భూభిమన్యులు వెలుపటను,
మనుజేంద్రుఁ గవలతో మధ్యభాగమున। విను ద్రౌపదేయుల వెనుకను నునిచి
యెలమి గాంగేయు కట్టెమర శిఖండి। నిలిపి, పార్థుఁడు దాను నెఱి ఘటోత్కచుఁడుఁ

1. జయనిధినున్న వాఁడు. (మూ)

బావనియును వాని బలసి యేమఱక । వేవచ్చుగతి చేసి విను సైన్యపిభుఁడు
ఎడనెడఁ దగువారి నీయొద్దు గలయ । నిడియె దేవాసురు లీక్షించి మెచ్చ.
ఇట్టు సన్నద్ధమై యిరువాగు నభము । ముట్టి తూర్యంబుల మ్రోఁతలు చెలఁగఁ
గవులకుఁ బ్రణుతింప గణుతింపరాని । జవమునఁ దాఁకి యార్జవమునఁ బోరఁ
నభిమన్యుఁ డావేళనరుణాశ్వరథము । రథసంబుతోడఁ గౌరవ సేనమీఁద
నడపించి దూఁదిపై నడచు పావకుని । వడువున నిజబాణవహ్నిఁ గాల్పంగ,
నొకబాణ మతనిపై నోపదు నాట, । నొకరథం బతనిపై నోపను నిగుడ,
నొక యోధు నతనిపై నోపఁడు గవియ, । నకట సామాన్యుఁడే యభిమన్యుఁ డధిప!
అతనిచే నీసైనికావళి యెల్ల । హతమౌఁగావచ్చిన నధిపతి కలఁగి
యసుర నలంబుసు నప్పుడు పలికె : । "వసముగా దభిమన్యు వారింప మనకు

అలంబుసుఁ డభిమన్యునిపైఁ గవియుట

నరున కెక్కుడు గాని నవవిక్రమమున । సరిగాఁడు మనుజకేసరి యగుఁగాని ;
ఇట్టివాని నడంప నీవె యౌషధము ; । ధట్టించి పాండవతతి కేమెచాలు."
ననిన ననేకదైత్యావళిఁ గూడి । దనుజుండు ధవళాశ్వతనయునితోడ
దనుజ సేనలుఁ దానుఁ దాఁకిపోరాడ । ... ...
నలుగులు దూఱసి యసురమూర్తులకుఁ । గలఁగి పాఱఁగఁ జొచ్చెఁ గాంతేయబలము.
అదిచూచి ద్రౌపదేయావలి కినిసి । త్రిదశేంద్రపౌత్రు తేరికి నెడసొచ్చి
దైత్యసేనల నెల్ల ధరఁ గూల్పఁ, బ్రథమ । దైత్యుండు వారినందఱి నేయ, వారు
క్రూరనారాచ మగ్నునిఁ జేయ, నపుడు । తేరిపై మూర్ఛిల్లి త్రెళ్లె నయ్యసుర.
త్రెళ్లి యంతనె తేఱి దితిజవల్లభుఁడు । విల్లుగైకొని వారి విపుల కేతువులు
పెల్లైన గొడుగులు పృథులాశ్వచయము । దుల్లిపోవఁగఁ బలుతూపుల నేసి
ధనువులు నడఁగ నస్త్రమ్ములు తొడిగి । తనువుల నైదైదు తాఁకించి యార్వ,
నోడకుఁ డోడకుఁ డున్నాఁడ ననుచుఁ । గ్రీడితనూజుఁ డాకితవుపై నడరె.
వీఁడు రాక్షసుఁ డస్త్రవేది పార్థజుఁడు । వాఁడి కయ్యంబిట్లు వర్తిల్లఁ గలదు
చూడ రండని సురాసుర సిద్ధ సాధ్యు । లాడంబరము నేయ నయ్యిరువురును
వివిధ పర్వతవృష్టి వీరాస్త్రవృష్టి । నవ మహోరగవృష్టి నారాచవృష్టి
దంభోళివృష్టి గదాశక్తివృష్టి । సంభృతోద్ధతిఁ బోరి జడియక యంత

నిత రేతరాస్త్ర సంభృత రక్షసిక్త । వితతాంగ భయదులై వీరహాసములు
సేయుచో, దైత్యుఁడాజిష్ణుజిమూఁద । మాయాబలంబున మబ్బుపుట్టించి
బాలుని లోచనపథము గప్పుటయు, । బాలుండు నదివిప్పె భాస్కరాస్త్రమున.
అసుర వెండియు మాయలతనిపైఁ బన్న । విసువక దివ్యాస్త్ర విద్య నన్నిటిని
బాలుఁడు తోడ్తోన భంజించివైచి । వాలమ్ము లడరింప వాఁడోర్వలేక
యసుర పాఱినఁ బొండవాసీకమార్చె; । వసుధేశ, కౌరవావళి చిన్నవోయె.
అప్పుడు గాంగేయుఁ డధిక రోషమున । నప్పిన్న వానిపై నతిరథశ్రేష్ఠ
శతములుఁ దాను నుజ్జ్వలరేఖ నడర । శతముఖ పౌత్రుఁ డాసమితి గైకొనక
యందఱి కందఱై యాజి సేయంగ । నందనుధృతికి నానందించి నరుఁడు
ఆపగేయునిమీఁద నడర, నుప్పొంగి । భూపాల, యిర్వాగుఁ బొదివె నిద్దఱను.
అట్టి సంకుల యుద్ధమందు సౌభద్రు । గిట్టి తాఁకఁగఁ బోవు కృపునిఁ బోసీక
సాత్యకి శరసహస్రముల నొప్పింప । నత్యంత రయముతో నరుదెంచి ద్రౌణి
శైనేయు శరసహస్రములఁ దానొంచి । బానొప్ప నొకకోలఁ జాపంబు దునిమి
యార్చిన, నొండు విల్లతఁడు ధరించి । కార్చిచ్చువంటి మార్గణము సంధించి
యేయ, నేటున ద్రౌణి హృదయంబు పగిలి । యాయువు కలదో లేదన మూర్ఛపోయి
తేరి కంబంబుపై దేహంబు నిలిపి । ధీరుఁ డంతన మూర్ఛ దేఱి కోపమున
సుశ్రాతకేతువు నొరవెట్టుతూపు । తాత్పర్యచిత్తుఁడై ధనువునఁ దొడిగి
శైనేయ, వడుమని జవ మొప్ప నేయ । దాని నమోఘాస్త్రధారఁ దున్మాడి
హరితమ్ముఁ డట్టి సాయక సహస్రముల । గురుతనూభవు ముంప, గురుఁ డెడచొచ్చి
యతని విల్లు పతాక యాతపత్రంబు । శతఖండములు సేయఁ, జయ్యన వచ్చి
యర్జునుఁ డెడచొచ్చి యవుడు గాండివము । గర్జిల్లఁ దూపులఁ గప్పె నగ్గురుని."
అని సంజయుఁడుపలక్ నాంచికేయుండు: । "మును ద్రోణుతోయుద్ధమున ధనంజయుఁడు
ఎదురు గానన్నవాఁ; డితఁడును నరుని । నెదురకు మన్నవాఁ డెన్నఁడు నాజి.
ఆమాట మఱచెనో, యట్టిప్రతిజ్ఞ । తామరసాక్షుండు తా మాన్చినాఁడొ!
గురువు తోడనె గుటగుట లనుమాట । పరికింపఁ గలిగె నీపార్థులయందు.
పైపాటుగా వచ్చి పార్థుఁడగ్గురుని । నేపాటు గావించె నెఱిఁగింపు." మనిన

అర్జునుఁడు ద్రోణాచార్యునితో యుద్ధము సేయుట

నెఱిఁగింపఁ దొడఁగె వాఁడిట్లని : "రణము । తరువాత గురుఁడగుఁ దండ్రితానగును
సుతుఁడగు హితుఁడగుఁ జూడనున్న దియె ! । గతి గూర్చవలెఁ గాక క్షాత్రధర్మంబు.
కావున శిష్యునిఁ గావంగ వచ్చి । యేవెంట గురునేల యీతండు విడుచు ?
వినుము ద్రోణునిమీఁద విజయుఁడిట్లడరి । మునుకొని నారాచములు మూఁడుపఱపి
యంప తెట్టువ ముంప నతఁడు భేదిలక । నొంపఁజొచ్చె సితాశ్వ నుతసాయకముల.
అంత నింతటఁ బోవదాజి యీదొరల । నెంతటఁ బెట్టునో యేఁబోదు ననుచుఁ
గ్రీడిపైఁ బడఁ గడంగిన పతిఁగడచి । యేడుతోట్ల త్రిగర్త లెడసొచ్చి నరునిఁ
బొదివిన, నతఁడల్లి పోఁద్రోవరాని । మదరిపుగణముపై మారుతాస్త్రంబు
తొడిగి యేసిన సేన తూలముభంగి । వడిఁ దూలి పాఱుచో, వారించి గురుఁడు
పర్వతాస్త్రంబేసి పటు వాయుబాణ । గర్వరేఖ యడంచెఁ గౌరవ్యులలర.
గాండీవి యలిగి త్రిగర్త కులంబుఁ । జండ నారాచ నర్పంబునఁ బొదువఁ
బతి యంతఁ గృపశల్య బాహ్లీక పతుల । ధృతిఁ గూడి నరునేయఁ, దెమలక యతఁడు
కరవీరదళ సాయకముచేత భీతి । కర వీరదళ సాయకములు ఖండించి,
కలశజుండాదిగాఁ గల యేవురకును । దలమునుకలుగాఁగ దర్పించె నధిప !
నరుఁడిట్లు దర్పింప నాథ, యీవలను । సురనదీసూనుండు శూరత మెఱసి
శమనజుకడనున్న సైనికోత్తముల । సమయింపఁగాఁ జొచ్చెఁ [1]జలము రెట్టింప.
పొరిపొరి గాంధార భూరిశ్రవసులు । దురము మాద్రేయులతోఁ దలపడిరి.
భగదత్త కాళింగ పతులయూథములు । జగము వట్టని దంతి సమితియుఁ దారు
కరువలితనయుపైఁ గవియ నజ్జోదు । శర శరాసనములు చయ్యన డించి
గదగొని రథముడిగ్గఁగ, మూర్తిచూచి । మదగజఘటలెల్ల మదము నుడిగి
యంత నంకుశముల నాఁగ నాఁగంగ । నెంతట నిలువక [2]యేఁగె నబ్బీతి.
కరులిట్లు పాఱినఁ గాళింగపతియు । నరకసూతియుఁ బోక నానాస్త్రసమితి
వాయుజుఁ బొదివిన, వారి వాయుజుఁడు । నాయతగద వైవ నాయుద్ధ మమరె.
అంతలో నక్కడ యమనసూనుభవుఁడు । శంతన సుతుతోడి సమరంబు తనకుఁ
గడు బెడిదంబైన గడిఁది నానృపుఁడు । ముడివడి దిక్కులు మొగ మెత్తిచూచి,

---

1. సైనికోత్తముల. 2. యేఁగినభీతి. (మూ).

భీమునిఁ బొడగాంచి భీతి నిట్లనియె : । "భీమ, చిక్కితి రా వె భీష్మునిచేత ;
రథము ఖండించె సారథి నుక్కడంచె ; । వృథచేసెఁ దూపులు విల్లుదున్మాడె ;
హయములఁద్రుంచె ; దేహంబెల్ల రక్త । మయము గావించె ; సామర్థ్యంబుఁ బెంచె.
ఏకాధ్వరము నేయ నెత్తికొన్నాఁడు । భీకరాకృతిఁ [1]దొంటిభీష్ముండు గాఁడు.
చెల్లఁబో నానేన చించుచు మట్టి । మల్లాడుచున్నాఁడు మాయపుఁదాత.
దేవేంద్రజునకై నఁ దీరదీవేళ ; । కావవె యీవేళఁ గడముట్టు." ననిన
భీముండు లయకాల భీముఁడై పేర్చి । భూమీశు దశ చూచి భుజశక్తి పెంచి
భగదత్త కాళింగ భర్తలతోడి । జగడంబు చాలించి చయ్యన నపుడు
నెత్తురు జొత్తిల్ల నిజశరీరంబు । తత్తరింపఁగ వసంతాగమవేళ
నిగురు వెట్టినమావి యిదియని తోఁప । దగ వచ్చె ధర్మనందనుని సన్నిధికి.
అతఁడిట్లు రాకున్న యంతకుమున్న । పతిరక్షకై మత్స్యపతి సైన్యపతులు
నాశిఖండియు ద్రుపదాధీశ్వరుండు । నాశుగంబుల భీష్ము నలజడి పెట్టి
[2]యాసానఁ దలలు పోనాడు కొన్నార । యాశిఖండి కతాన నది తప్పెఁ గాని.
కందుపోలె శిఖండి గలుగుటఁ జేసి । యందఱితోడి కయ్యము భీష్ముఁడుడిగి
కాంతేయముఖ్యుపైఁ గదలించె నరద । మంత భీముఁడు చేర నదియుఁ జాలించె.
భీమసేనుండంత భీష్మునన్నిధికి । భూమీశ రక్షకై పోవుట చూచి
పులియున్న గవికి నాఁబోతు డగ్గఱిన । నిల నమ్మవచ్చునే! యేఁగుఁడందనుచు
ధృతిఁ గేకయ ద్రౌపదేయ శైనేయు । లతి సంభ్రమమునఁ దోడైరి భీమునకు.
అంత నక్కడి యోధు "లకట భీష్మునకు । నింతఁ బోదు శిఖండియెనురుగాఁదొడఁగె.
విలు గోల యతనికై విడిచి యయ్యోధు । తల గోలుపోవునో దాయఁలచేత!
కాతము రండని కలశజ ద్రోణి । గౌతమ శల్యాది గణ మొక్కమొగిని
ఆపగేయునకుఁ దో డాలంబు నేయ, । నీపొఁజు నాపొఁజు నేకమై గవిసి
నిస్సాణ పటహాడిండిమ భేరిశంఖ । నిస్సర దారావ నీరంధ్రగతిని
బోరాడుచో మింటిపొడుపు మధ్యాహ్న । ధార చూపట్టె నాధారమై దివికి.
నెత్తురుటేరులు నింగితోరాయ । మొత్తులాడఁగ రాక మొనలనాయకులు
తేరు గుట్టము దంతి తెప్పగా నెక్కి । పోరాడఁ జొత్తురు పొగడ దేవతలు.

---

1. తోటి. 2. యాకాశ. (మూ).

కలిగె నెత్తురు జొత్తు గజ భట తురగ । ముల కింక సమరంబు ముగియునోయనుచు
వైరంబు తలపెట్టి వచ్చెననంగ । నారదుం డేతెంచె నభము చక్కటికి.
ఇట్టి ప్రజాక్షయం బీక్షించు ప్రజలు । నెట్టన తమలోన నృపులు వినంగఁ :
" బుట్టఁ గానని పుట్టు పుట్టియుఁ గుడిచి । కట్టి సుఖంబుండఁ గానక ప్రజలు
ఈ చావు చత్తురే ! యిది ధృతరాష్ట్రు । మోచిన పనిగాని మోసంబు గాదు.
జూదమాడఁగ నేల ! చుట్టాలలోన । వాదులాట యదేల ! వైరంబులేల !
ఎంతటిదోకదా యీరాజ్యకాంక్ష ! । యెంతకాలము నిల్వ నెన్నిరి తమ్ము ! "
అనుకొని రామాట లందఱు వినియు । వినసివారైరి మీవిధము లెఱింగి.
కౌరవ కాంతేయ గణమట్లు గడఁగి । పోరాడుచో వాయుపుత్రుని రథము
సారథి తెచ్చినఁ జండదోర్దండ । చారు గదాదండ సమరంబు మాని
ధనువు గైకొని బాణతతుల బాష్కించుఁ । జెనకి యాతనితేరు క్షితిఁ గూలనేసె.
చిత్రమై సౌభద్ర చిత్రసేనులకు । ధాత్రి వణంక యుద్ధము గల్గుచోట,
చిత్రసేనురథంబు జిష్ణునందనుఁడు । పత్రపంచకముచేఁ బడనేసి యార్చె ;
నక్కుమారుఁడు దుర్ముఖాఖ్యు తేరెక్కి ; । నక్కజమైన కయ్యము చక్కవినుము.
ద్రుపదజుఁ డావేళ ద్రోణునిఁ దాకి । విపులాస్త్రముల నొంప వెడనవ్వుశోడ
నతని విల్లును జోడు హయముల సూతు । శితశరంబుల నుగ్గుచేసె నగ్గురుఁడు.
సైన్యంబుఁ దాను సుశర్మ్ముండు నరు న । నన్యమూ రణకాంక్ష నప్పుడు తాఁకి
యతని నంబుజనాభు నగచర[1]ధ్వజము । శితశరప్రతతి నొంచినఁ జూచి నరుఁడు
కాలకేయ నివాతకవచులఁ గూల్చు । వాలిక తూపుల వానిని బలము
ముంపఁ జొచ్చిన, సైన్యములు వాఁడు విఱిగి । యంపశోలలు వైచి యరిగెలు వైచి
ధనువులు విడిచి రథంబులు విడిచి । పెనఁకువ తలఁ జిచ్చుపెట్టు నన్నట్లు
తెగము ప్రాణములెంత తీపన్నయట్లు । మగిడి వచ్చిన నోట్లు మా కన్నయట్లు
చిందఱవందఱై చీఁకులై పఱువ । నందంద హరి నవ్వె ; హరి సూతి నవ్వె.
ఆవేళ గ్రీడిపై నలిగి యే తెంచు । దేవవ్రతుని పూన్కి దెలిసి యయ్యెడకు
శైనేయుఁ డేతెంచి చండకాండముల । సోన నాతని ముంప, నుసిశితశక్తి
శైనేయుపై వైచి శాంతనవుండు । శైనేయ, యింతటఁ జనుము నీవనుచు

---

1. ధ్వయము. (మూ)

వైచిన, నతఁడది వదలక పట్టి । వైచెఁ గ్రమ్మఱి సైన్య వల్లభుమీఁద.
అతఁడది మూఁడు[1]సాయకములఁ గూడి । శిత శరౌఘంబుచే శిరము ద్రుంచె.
అంతఁ బాండవసేన లా భీష్ముఁ బొదివి । కుంతీ చక్రాది శస్త్రాలు మొనసిన
నానాస్త్రముల నొంప నాగకేతనుఁడు । సేనానియునికి సీక్షించి కలఁగి
యువరాజుఁ బల్కెఁ : "నీవూఱక యున్న । నవుకె సంగరజయం ; బటుగాఁ బోరుము
గాంధారుఁడును నీవు గ్రక్కునఁ బొండు । సింధుతనూజాతు చేయూఁతకొనుము. "
అనిన వారిరువురు నడచుచో ధర్మ । తనయుండుఁ గినుకు నుగ్గడి నాఁటి నిడిగ
సర్పకేతుఁడు చాలఁ జలమరి గాన । దర్శించి యయ్యస్త్ర దమ్ములు మీఁద
రాతులతోడ సర్వము సాజమైన । వీతిపుంజము పని వేలకేర్పఱచి
పురికొల్పఁ, నది నభంబునకు దాఁటుచును । దొరయఁ దొరికిన చోటఁ ద్రొక్కఁ, కేగుచును
భంజిల్ల వల్లన భ్రమరి మార్గముల । రంజిల్లుచును బరాక్రమలీలఁ జొచ్చి
కాంతేయసేనలఁ గలఁగుండు పెట్ట । నంతకాత్మజుఁ డగ్గి యనుజులుఁ దానుఁ
బటుతర శరపరంపర పరఁగింపఁ । గుటిలాశ్వ పటలంబు కుప్పలు వదలి,
మోఁకాళ్లు తునుకలై మునిఁగి త్రెళ్ళియును, । వీక వాగెలు త్రెవ్వి విచ్చిపాఱియును,
నిడు[2]పొడవులు వ్రస్సి నేలపాలయ్యె, । మెడ నమములు త్రెవ్వి మిగిలి పోయెయ్య,
గుండెలు నలిగి నగ్గగు నూచమయ్యె । నిండు రౌతులు సైచి [3]నెప్పళాలయ్యెఁ
గీటకంబులు పోలెఁ గిచ్చళ్ళు గొన్న । ఘోటకంబుల పాటు కురురాజుఁ గాంచి
యాదరంబున శల్యు సప్పుడు పలికె : । "ఏగి జయంబు నాకీ వ్రజారకున్న ?

దుర్యోధనుఁడు శల్యునిఁ బాండవులపైఁ బురికొల్పుట

సొలవక నీవు చూపకయున్న । నిలువు వీథిక మెక్కు. నీమ ధర్మజుఁడు.
నీవు వేలాద్రివై నిలువక యున్నఁ । బోవును జయలక్ష్మి పోరఁ బెడలి. "
యనిన శల్యుఁడు పాండనాగ్రజుఁ గవల । నని మొగఁ దాఁకి స్థూణాస్త్రశస్త్రములఁ
జిక్కులు పడ నేసి చెలఁగి యిట్లనియె : । " ఎక్కడఁ బోనిత్తు నీవింక మిమ్ము ?

---

1. సాకంబుల. 2. పొగలు వృష్టి. 3. నెప్పళేలయ్యె. (మూ)

ఎక్కడ గెల్చినా రెచ్చోటఁ గీర్తి । దిక్కుల నిడినారు దేవాంశులార?
ఏలిక లై ధాత్రి నేలఁజూచెదరె? । చాలుఁ గౌరవసొమ్ము జయము మీకగునె!"
అనుచు ధర్మతనూజ నతనిసోదరుల । సునిశితాస్త్రమ్ములఁ జుట్టుముట్టుటయు,
బీభత్సుఁ డావేళ భీముండుఁ దాను । భూభర్తముందట బోరన నిలిచి
శరవార్థి నొక్కట శల్య ముంచుటయు, । గురు భీష్ము లొదవి యకోలలు నటికి
యిషువృష్టి ముంచుచో నిరువాగు నపుడు । విషనిధి విషనిధి విధమునఁ దాఁకి
యాజి గావించుచో నపరాహ్ణమయ్యె । రాజేంద్ర, విను మిట్టి రణ మెందుఁగాన.

భీష్ముఁడు విజృంభించి పాండవసేనల నుఱుమాడుట

ప్రొద్దుదికుక్కనుజూచి పోరాట బయట । గర్దించు కౌంతేయగణమును జూచి
భీష్మసింహము పెచ్చుపెరిగినభంగి । నూష్మతో విమతేభయూథంబు చొచ్చి
చతురంగసైన్య మస్తకములు డొల్ల, । నతు లాతపత్ర సంహతి పెల్లగిల్ల
నురుపతాకావళి యువ్వెత్తుగాఁగఁ, । దురగ[1]యూథములు నెత్తుట దొప్పదోఁగఁ,
దెగి బండికండ్లను దిశలకుఁ బఱవ, । నొగిలి పదాతులు నోళులఁ దెఱవ,
నాగదంతంబులు నలుగడఁ జెదర, । రాగెవాగెలు ద్రెవ్వి రాతులు బెదర,
గాలుమానుసులు వ్రక్కలువాసి తూలఁ, । గీలూడి విపుల కింకిణు లుర్విరాల,
నేనికతుండంబు లిలవ్రాలి నవియ । ఘోనైనదొరల యీలుపులెల్లఁ బొలియ,
మేనిభూషణములు మేదిని బ్రుంగ, । నానాస్త్రహతి చూర్ణము లై యడంగ,
వెన్నడించిన నాజి విడువక దొరలు । మిన్నేటికొడుకుపై మిన్నక కవిసి
చేయార్పవచ్చినఁ జెలరేగి యతఁడు । సాయకంబులవాన జడివట్టఁ గురిసి
పవనజు ధర్మజుఁ బదిటఁ బదింటఁ । గవల నాల్గిట మూఁటఁ గపికేతుఁ బదిట
నా భీమసుతు మాత్స్యునెదింట నొకట । ద్రుపదు యయుత్సునిఁ దొమ్మిదిటఁ బదిట
సౌభద్రు శైనేయు సగిమూఁటఁ బదిట, । ద్రుపదాత్మజులను బదూఁటఁ బదూఁట
నొప్పింపఁ, బాండుసూనులసేన కడిమి । ముప్పిరిగొనుచు భీష్మునిపైని బడినఁ,
బడనీక ద్రోణుండు బాణప్రవాహ । మడరించి వాఁగుల నాఁగుచునుండ
నట్టిసేనలు సొచ్చి యాపగేయుండు । కట్టలక్క రౌద్రరేఖావైభవమున

1. నాథుల. (మూ)

బాహుగర్వమున నిర్భరమదోద్వృత్తి । సాహసంబున మహాశౌర్యసంపదను
ఘోరంబుగాఁగఁ బ్రేగులు జార్చి జార్చి । భూభుజాస్తంభములు చెల్లి చెల్లి,
ముఱియుచుఁ జెదర నెమ్మొలు రాల్చిరాల్చి, । తఱచు నెత్తుట వసంతము లాడియాడి
చట్టలు వాయ మాంసము చెక్కి చెక్కి, । ఱట్టుగా వెఱచి పాఱఁగఁ ద్రోలి ద్రోలి,
యజితలీలల గుండియలు చెండి చెండి, । గిజగుగాఁ దలలు పగిల్చి పగిల్చి,
యిల నృసింహుఁడుపోలె నెండైనఁ గలిగి । బలువిడి నుగ్రరూపఁ బు చూపుచును,
ఘటికసిద్ధుఁడువోలెఁ గొండొక చెడక, । నిటలాక్షుఁడునుఁబోలె నృత్యమాడుచును,
ఘనదవాగ్ని యుఁబోలెఁ గడుఁ బొదలుచును, । బాసరఁ బ్రవాహంబుపోలెఁ బ్రెంచుచును,
వూని వీణాపాణిపోలె మీటుచును, । సూనరిపోలె నజ్ఞగ నఱుకుచును,
గుఱి హలికుఁడువోలె గుంపు విప్పుచును, । భోరి పోరి గ్రహవేధపోలెఁ దాకుచును,
శరవర్షమేఘమై చర్చింప నొక్క । శరపయోరాశియై సైన్యసంహార
నిరతిఁ బదాతుల నీఱుసేయుచును, । గరి సమాహూతుల గండడంచియును
తేరులొక్కటఁ గడతేఱఁ జేసియును, । దేరిచూడఁగరాక తేజంబు కడిమి
రథచిత్రగతుల నుర్వర పెల్లగిలఁగ । రథమహాధ్వని దిశల్ రంధ్రముల్ సేయు
రణమెల్లఁ దానయై రక్తప్రవాహ । రణితంబు భువనాంతరాళంబు నిండ
నల పదునెనిమిది యక్షౌహిణులును । నిలుచునే యితనికి నేఁడని తోఁప,
కారంబుగా నాచకట్టలు దురిగి । భూప్రతాపాగ్ని పుటముగా నూఁది
సాయకమయముగా సచరాచరంబు । చేయఁజూచిన యాదిసిద్ధుండు పోలెఁ
దలయూఁచి పలుమాఱు ధాత మెచ్చుచును, । జెలఁగి రారాజు గర్జించి యార్వఁగను
జరియించుచో, వారి సైన్యంబులెల్ల । శరములఁ దునుఱయ్యుఁ జక్కయ్యు ధూళి
పటమయ్యుఁ బగిలియుఁ బలు[1]వ్రయ్యలయ్యుఁ । జిటిలియుఁ బెటిలియుఁ జీకాకుపడియుఁ
బగుల నానేనలోఁ బాఱుఁ డెక్కఁడనొ! । నొగిలిన ధర్మతనూజుఁ డెక్కఁడనొ!
భీముఁ డెక్కఁడనొ! దీపింపక తలల । వాము లొండెను రక్తవైభవంబొండెఁ
బ్రేవు తెట్టునలొండెఁ బిశితాస్థివసల । ప్రోవులొండెనుగాని పొడగానరాక
సురనదీసుతుఁ డిట్లు శూరత మెఱయ, । మరలుప మానుప మగ లెందులేక
కరిమధ్య వినిబద్ధ ఘంటికావళులు । గిరినిభ తురగాంక కింకిణీచ్ఛటలు

---

1. వచ్చు. 2. మధ్యఖండి. (మూ)

దుందుభి పటహాది తూర్యచయంబు । క్రందైన శరచాప ఘనగుణశ్రేణి
ధారుణిఁ బడి రూపుదప్పఁ జెండాడె । నౌర మేలని దివ్య లభినుతి నేయ.
వాహనాయూథుల వధియించులావు । లూహింపఁ గరిసొచ్చి యుపవనతతులు
కొసరారఁ [1]గొండాడి కొమ్మలు విఱిచి । వెస మోడుపఱచిన విధమున నుండు.
తల డొక్కఁ కేల్గాలు ధరణి నేర్పడక । కలగలుపై యున్న కరులును హరులుఁ
జండికాదేవికి నకల మాంసములు । వండంగఁ దఱిగిన వడువున నుండు.
క్రొవ్వాఁడి తూపుల గుంపులై త్రెవ్వి । కువ్వలు [2]వడు వెలిగొడుగులు చూడ
నాశుగ నిహతిచే నటు నిటు పడిన । కాశసంహతికి సంకాశమై యుండు.
శరములఁ ద్రెవ్వి భూషణ చామరములు । పొరిపొరి బహువర్ణములఁ బడ్డ మెడలు
కవిసి లులాయంబు కలఁచు కల్హార । కువల యూంబుజముల కొలనయి యుండె.
ఇట్టు పాండవసేన నితఁడు చేకొలఁదిఁ । గొట్టి చాఁగ నైన గోవిందుఁ డలిగి
నరుఁ జూచి పల్కె : "ధనంజయ, కంకె ! । సురనదీసూనుని శూరత్వక్రమము;
నిమిషమాత్రములోన నీసేన నెల్ల । సమయింప నున్నాఁడు చాటి చెప్పెదను;
ఇవ్విధం బెఱిఁగియు నేల యుపేక్ష ? । నొవ్వదే ధర్మసూనుని చిత్తవృత్తి ?"
అనిచెప్ప వినియును నన్మాటలెల్ల । విననివాఁడై క్రీడి విన్నై యున్న
వెండియు హరి పల్కుఁ: "విరటు పాళెమున । నుండి సంజయుతోడ నొగి వెనుకకును
ఏనును వినుచుండ నేమంటి వీడి ? । మానవచ్చునె నాఁటిమాటలక్రమము ?
ఒరులు నవ్వకయుండు నునికి మే." లనిన । నరుఁ డిట్లుచెప్పె మనంబు కందెల్ల :
"చంపుటకేఁ బ్రతిచంపక మానఁ ; । జంపుచో బాంధవచక్ర మింతయును.
బంధుచక్రముఁ జంపి పడయు రాజ్యంబు । బంధమేకాక లాభము భంగి యగునె !
ఐనను నీవు నాకధైర్యతబోధ । మానవనిచ్చితిఁ గాన నాప్రభావమున
నరివధ చేసెద ; నాభీష్మమీఁద । నరుగ నిమ్ము రథంబు యదువంశతిలక !
ఈతని వారణం బీక్షింప సురలు । కౌతుకు లైనారు కానంగ వచ్చు."
అనినఁ గృష్ణుఁడు నట్లు నాతనిరథము । చననిచ్చె గాంగేయు సమ్ముఖంబునకు.
అదిచూచి వారిసైన్యముదైన్య ముడిగి । త్రిదశేంద్రసుతుఁగూడి దిట్టతనమున
గాంగేయు తేరిపైఁ గవిసిన నతఁడు । పొంగుచు దివ్యాస్త్రములు ప్రయోగించి

---

1. గ్రొడ్డాడి. 2. వలిపేలి. (మూ).

యాసేనఁ బఱపి బిట్టార్చి హుంకార । భాసురుఁడై వచ్చి పార్థుపైఁ దాఁకి,
"అర్జున, చూచి పోరాడుమీ నిన్ను । సర్జింపరాదని [illegible]
సురగరుడోరగాసుర సిద్ధ సాధ్య । నములఁ గెల్చిన [illegible]
అడరితి నీమీఁద ననఘాత్మ, నన్ను । నడఁచి [illegible]." [illegible]
ఘోర నారాచ సంక్షుభితాంగుఁ జేసి । నారాయణుని [illegible]
వెండి మేడలవంటి వెలిమావురముల । గుండియ లుబ్బిపోఁ గోలలు [illegible],
నైదుతూపుల వానరాంకంబు నాటి, । యా దివ్యరథము [illegible],
రథ తురంగములు తీవ్రత యోర్వలేక । [1]శిథిలసత్త్వంబులై [illegible]
విముఖంబులైన వేవేగఁ గృష్ణుండు । నమరఁగొన్న [illegible]
ఘోటకంబుల నూలుకొనఁ జేసికొనుచు । మేటి భీష్ముని మీఁద [illegible]
నరదంబు పఱపిన, నర్జునుండొక్క । శరమున గాంగేయుచాపంబు [illegible].
నఱికిన నతఁడొండు నవశరాసనము । తెఱచు దీప్తుల నింద్ర ధనువుతో [illegible]
దొరికించుకొని తూపు తొడగక మున్న । నరుఁ డదియును [illegible],
తునిమిన నింద్రపుత్రుని మెచ్చియతఁడు । ధనువు [illegible]
రాముచేఁ గొన్న నారాచ సప్తకము । సోమార్క వహ్ని [illegible]
నరుని వక్షోవీథి నాటనేయుటయుఁ, । గరలాఘవము [illegible]
రక్తాయమానుఁడై రశ్మిగుందియును, । భక్తవత్సలుఁ [illegible]
సొలయక నిలిచి భీష్మునిమీఁద నస్త్ర । జాలము [illegible]
"ఆపగేయుఁడు నొచ్చె; హరిసూతి నొచ్చె; । [illegible]." [illegible]
నాజి సేయకయున్న యన్నిభావములు । రాజీవనేత్రుండు [illegible],

శ్రీకృష్ణుఁడు తేరు డిగి భీష్మునిపైకిఁ బోవుట

"యూరకే నేనున్న నుచితంబు గాదు; । సారథ్యమిఁకఁ జాలుఁ [illegible];
తప్పెఁ గార్యము పోటుతడకట్టఁబట్టి; । తుప్పసట్టిన యున్న తూపు[illegible];
అవియేల మునికోల నడఁచెద." ననుచు । ధవళాశ్వముల డించి [illegible]
పదరుచు నొగలిపైఁ బగ్గముల్ వైచి । యదువంశ తిలకంబు యుక్తిచేఁ గొనుచుఁ
గిటి శేష కచ్ఛప క్షితిధర కుంభి । పటలి పాతరలాడఁ బగుల నిమొనలు

---

1. శిథిలయంబులై. (మూ).

అవనికి [1]లంఘించి యంతంతవెనుకఁ । దవిలి పార్థుండు రాఁ దనువు చెమర్ప,
'వడి మనుమని మీఁద వలదాగ్రహంబు । విడు' మని పాదారవిందంబు [2]గంగ
చిందెననంగ నూర్జితపు ముత్యాల । యందియల్ ఘల్లుఘల్లని మ్రోయుచుండ,
బీతాంబరము జీఱఁ బింఛంబు జాఱ । జాతైనతొడవులు జవముచే జాఱ
గంగాతనూజుపైఁ గవియుచో, నతఁడు । పొంగుచు సంతోషపులకలతల్ నిండ
"హరిహరి! గోవింద! యచ్యుత! యమిత! । మురవిరోధి! ముకుంద! ముచికుందవరద!
రావయ్య మృతి తృణప్రాయంబు నాకు ; । నీవు చంపుదువట! నేఁ జావలేనె!
విరజ యెవ్వఁడెఱుంగు విష్ణులోకంబు । తెరువు లెవ్వఁడెఱుంగు దేవేంద్రవంద్య!
కానఁబోయెడి తీఁగె కాళ్లఁబెనంగె ; । నే నిన్నుఁ గలిసెద నేయవే తెగను.
వేమాఱు నీకింత వ్రేఁగైన నేను । భూమిసుండిన నేమి పోయిన నేమి ?
పడఁజాలఁ బడఁజాల భవమహాజలధి । కడలేము కడలేము కావవే తండ్రి!
వచ్చెదు పోయెదు వధియింప వెపుడు ; । మెచ్చుగా నిండదో మిగిలి నాతపము ?
దాసునిఁ గృపఁజూచు తలఁపున నీవు । భాసిల్ల వచ్చితి భళిరె నాసామి!
చెచ్చెర నీవు వేంచేసి చంపంగఁ । జచ్చుటలో జన్మసాఫల్యమాట."
అనునంత నర్జునుం డామహావిష్ణు । వెనువెనుకనె డాసి వెసనిల్వఁ బట్ట
నీతఁడు తగులక యీడుచుకొనుచు । [3]నాతతగతిఁ గొన్నియడుగులు గడవ
నడుగులఁ బదిలంబు నాత్మసత్వంబు । నెడలంగ గాండీవి యెట్టకేలకును
శౌరి నిల్వఁగఁ బట్టి చాల దైన్యమున । నీరెలుఁగునఁ బల్కి : "నేమయ్య కృష్ణ!
ఆజి మానఁగలాడనని బాస పల్కి । మోజించితివి నన్ను యుద్ధకార్యమున.
సత్యవాదివి నీవు సరణి దప్పినను । సత్యమెక్కడఁ బోవు జగదేకవరద!
వినుండ నీతని కెక్కిత్తుకొంటి ? । వేనాఁట డయ్యరే యెవ్వరు నాజి ?
ఎగ్గులుమోప నన్నిట జాఱవిడక । దిగ్గున రావయ్య తేరిమీఁదికిని.
హితమేది భీష్మ్ను నేనెంత నొంచెదనొ । ధృతిఁజూతు రావయ్య తేరిమీఁదికిని.
నీవులేని రథంబు నేనెక్కి వెఱతు । దేవ, రావయ్య నా తేరిమీఁదికిని."
అని యని ప్రార్థింప సమ్మోటలకును । వనమాలి నవ్వుచువచ్చి తేరెక్కి
పార్థునిఁ దేరెక్కఁ బనిచిన నతఁడు । నర్థిఁ దేరెక్కి శరాసనంబెత్తి
దేవదత్తంబొత్త దేన, నీమొనలు । జీవంబులెడలి మూర్ఛిలి తన్ను గొనఁగ

---

1. బంపించి. 2. గలఁగ. 3. నాతని. (మూ).

నప్పుడు ప్రళయకాలాంతకు పగిది । నిప్పులు కన్నుల నిగుడ మీతండ్రి
యార్చి శేషసమంబులైన బాణములఁ । బేర్చి యా సేనలఁ బేరెత్త నేసి
[1]గాలిధూళులఁ బుచ్చి ఘనుఁ డంతఁ బోక । వాలికతూపుల వనమాలి నరుని
నొప్పించి భీమసేనుఁడు మొదలైన । యప్పాండవానీక మతిభీతిఁ జూడ
యాదవబలమును నా మత్స్యబలము । చేదిబలంబును సింధుబలంబుఁ
బాంచాలబలమును బలిసి పైఁబడిన । నించుక దయలేక యీ శాంతనవుఁడు
క్షితి బలుమానిసి చీమలఁ దెట్ట । ధృతిఁ గాలబ్రౌమిన తెఱఁగు దీపింప
మార్గణంబుల రూపుమాపుచునుండ । భర్గు రెండవకన్ను పడమటఁ గ్రుంకె.
ప్రొద్దుగ్రుంకినఁ బెద్దపొద్దు పార్థులకు । నద్దేవనదినూనుఁ డర్కుఁడై తోఁచె.
'ఆపగేయునిచేత నడఁగి పాండవులు । [2]వేపట్టివ్రత్తురో వీరులై నన్ను
నొదిఁగెదఁ గాక పయోధి' నన్నట్లు । చదురొప్ప రవి యిట్లు చరమాద్రి నొదిఁగె.
యమసూతి యట్లు సంధ్యాప్రవర్తనము । తమసైన్య మట్లున్న దైన్యంబు జూచి
కుందుచుఁ దలయూఁచుకొని వెచ్చనూర్చి । చెందినవగఁ గొంతసే పూరకుండి
'ధృతి నిప్పటికి నేనఁ ద్రిప్పుటే కార్య । గతి యని తలపోసి ఘనుఁ డట్టిపనికిఁ
దగువారి నియమించి తాతచే మిగుల । నొగిలిన తమ్ములు నొగిలిన దోరలు
వెడజూదమున నాఁడు విఱిగిన బిఱుగు । తడవి వెండియువచ్చెఁ దమకని తోఁప.
మానంబుతోఁ గొల్వ మానవేశ్వరుఁడు । సేనానివేశంబు చేరె దైన్యమున.
నీతనూజులు నిట నిజసేనఁ ద్రిప్పి । కౌతుకంబున భీష్మ్ము కడిమిమెచ్చుచును
మ్రొక్కుచుఁ దెలివిమోములఁ బిక్కటిల్ల । మక్కువ నచ్చిరి మందిరములకు.
దురమున యమసూతి తొమ్మిదోనాఁడు । కురుసేన కిట్లు నుగ్గులుగాఁగ విఱిగి
యారాత్రి నొంటిమై ననుజులుఁ దాను । నారాయణుండున్న నగరికిఁ బోయి
యుచితాసనంబుల నున్నచో సొలపు । పచరించి హరిఁజూచి పలికె ధర్మజుఁడు :
" చూచితిగా నేఁడు సురనదీతనయుఁ । డేచి సేనల నెదురెందును లేక
చెండాడె ; నేమిచేసిన మాను వగపు ? । అండాన నెల్లి యేమని వత్తు ననికి ?
ఇప్పుడు నాత్మలో నితసకాద్రంబు । డెప్పరంబై తల్లడింపంగఁజొచ్చె.
అఖండపరశువో ! యాఖండలుండో ! । యేఖండములఁ గాన నింతటివాని !

---

1. గాలిధూళ్లి. 2. వ్రేపట్ట వ్రంతురో. (మూ).

సర్వాంకుఁ డింతటి సత్వంబులేక । దర్పించి మనతోడఁ దానెట్లు పోరు ?
కావున నాకునై కలసేనలెల్లఁ । జావంగ నేటికి సమరంబు చాలు.
అటుగానఁ దపమున కరిగెద ముక్తి । ఘటియించు పుణ్యులఁ గనుఁగొందు నధిప !
కడునొచ్చె నిదె నాకుఁగా నీబలంబు ; । కడపట సమరముఖంబున కీక
యొద్దనే యిడుకొని యుండెద ; దీని । కెద్ది హితంబు నాకెఱిఁగింపు దేవ !"
యనిన నించుక నవ్వి హరి నృపుఁ బలికెఁ : । "వినుఁ నీకుఁ దపమేల ? విపినంబులేల ?
అనుజులు నీకు మహాప్రతాపాఢ్య । ఘను లరి భంజనక్రము లున్న వారు ;
ఏనున్న వాఁడ నీకేల యీవగపు ? । భూనాథ, విమతులఁ బొరిగొందుగాక.
వగవకు నరుఁడు దేవవ్రతుమీఁదఁ । దెగఁ జాలకున్నను దెగువమై నేను
బగ యణఁగించెదఁ బట్టక నన్ను । దగిలి చూడుము చాలధైర్యంబు పట్టి.
సంజయుతో సవ్యసాచి యేవినఁగ । [1]నెంజిలిమాటలు నెఱి నాఁడెఁ గొన్ని.
అవి వెలారింపక యతఁ డేలమాను ? । నవనీశ, యేనేల యవి మాననిత్తు ?
అవిగాక యేనును నాడితిఁ గొన్ని । వివిధవీరోక్తులు వినఁగ సంజయుఁడు.
అవియేల నరుఁడు నేయక పోవనిచ్చు । నవనీశ, యీకార్యమంతయు." ననిన
నారాజు తనకోపమంతయు మాని । శ్రీరికయ్యము[2]మాట జాఱ నిట్లాడెఁ :
" రణ మహాభార నిర్వహణ విద్యకును । గుణిఁ బార్థుఁ జాలించి గోవింద, నీవు
తన సహాయుఁగదా ! తలకొంటి మొదల; । అనిసేయు మాట లిట్లాడుట తగవె !
ఆపని యట్లుండె, నాది కాలమున । నాపగేయుండు నాకనుర క్తితోడఁ
గారవకార్యంబు గావించునపుడు । కోరుదు హితమని గుణమాడినాఁడు.
నవఖండ రాజ్యంబు నాకు నీవలసి । తవులాటముగ నాడెఁ దాత యీమాట.
మముఁ దండ్రితరువాత మక్కువఁ బెంచి । విమతుల రాయిడి వెల్లిఁ గాపాడి
కడపట రాయిళ్లు గలిగినయపుడు । విడువఁ జాలని తాత వెదకినఁ గలఁడె !
ఇట్టి పుణ్యాత్ముని నిలఁ గూల్చియైనఁ । బట్టంబు గైకొనఁ బదరెడు మనసు.
కాల్పనా యీ వృథా క్షాత్ర ధర్మంబు ! । బేల్పెట్ట విధి నన్ను బెనఁచినాఁ డిందు."
అనిన నచ్యుతుఁ డాత్మ నతఁడు గాంగేయుఁ । గనుఁగొనఁబోయెడు కథలు మున్నెఱిఁగి
దేవవ్రతుఁడు తన్ను దిగిరమ్మనిన । యీవాక్యమున కేఁగునదియును నెఱిఁగి
ధర్మజుఁ బలికెఁ : "నీతలఁ పెల్ల లెస్స ; । ధర్మాత్ముఁడగు భీష్ము దర్శింపఁ బొమ్ము.

---

1. నేఁజీరి. 2. చోటు. (మూ)

నీవు గానఁగఁ బోయి నెయ్యంబులాడి । యీవీరు నేఁడాజి నాఁపకయున్న
నేనఁ జూర్ణంబుగాఁ జేయు నజ్జోదు; । దీని నెఱింగి చింతింపు హితంబు.
నీవిప్పు డగుగుము నిజనధోపాయ । మీవీరుఁ డెఱిఁగించు నది తప్పరాదు.
మనమందఱము గుప్తమూర్ఛంబుగాఁగఁ । జని యమ్మహాత్ముని చరణపీఠమున
శిరములు మోపి నిశ్చింతత నెట్టి । వర మడిగిన నిచ్చు వరదయీమూర్తి.
అతఁడు చెప్పినత్రోవ నందఱు నడువుఁ । డితర మేటికి ?" నన్న నిదిశార్యమనుచు

పాండవులు రహస్యప్రకారమున భీష్మునియొద్దకుఁ బోవుట

వంచనావృత్తి నెవ్వరుఁ గానకుండ । నెంచఁ గృష్ణునిఁ గూడి యెల్లపాండవులు
సామ్య వేషములతోఁ జనుదెంచి భీష్మ్ము । రమ్య హర్మ్యస్థలి రయమొప్ప నెక్కి-
సముచితగతిఁ జొచ్చి జాహ్నవీతనయు । మమతపెంపునఁ గాంచి మక్కువ మొక్క-
నత్యాదరంబున నతఁడు దీవించి । ప్రత్యేకకుశల సంప్రశ్నలు చేసి,
"హరి పూర్వకముగ నిట్లందఱు నిచటి । కరుదేరఁ బనియేమి ? హరిశౌర్యులార !
ఏమిగావలె వరం బెఱిఁగింపుఁ." డనిన । దామోదరుని బుద్ధిఁ దలఁచి ధర్మజుఁడు
అవనత వదనుఁడై యప్పుడిట్లనియె: । "దివిజనదీపుత్ర, తిరుగకు వరము;
ఏ వరంబున రాజ్యమే తెంచు నాకు । నే వరంబున సేన యిటు నాకు నిల్చు ;
నా వర మిమ్మున్న నతఁడు చింతించి, । "భూవర, యే నాజిఁ బోరాడునపుడు
నీకు రాజ్యముఁరాదు నిలువదు ప్రజయు । నాకు నీవరమును నడపను వలయు;
నానాక్రమంబుల నన్ను నిర్జించి । పూనుము శుభములు భూనాథతిలక !"
అనిన నంజలిచేసి యారాజు వలికె: । "నిను గెలువఁగరాదు నిర్జరాదులకు;
నిప్పుడు చూచిన నీవు మనుష్యు । చొప్పు దాల్తువుగాని శూరత నాజి
మిక్కిలి చేదోయి మిక్కిలి కన్ను । నెక్కినగోరాజు నిల దాఁచి హరుఁడు
పోరాట కేతెంచుహోల్కి నుండుదువు । తేరిచూడఁగరాదు దేవ, నిన్నపుడు.
ఇచ్చట నీకృప యేమాశ్రయింప । వచ్చితి మెఱుఁగనివారము గాము.
ఇట్టి నిన్ను జయింప నేదియుపాయ ? । మెట్టైన నది నాకు నెఱిఁగింతు గాక."
అనిన భీష్ముఁడు నవ్వి, "యదియట్ల తగును; । నను గెల్వఁగాదంటి నరనాథ, నిజము.
అది యెఱింగియు గెల్వ నను వడిగెదవు; । తుదిఁ జెప్పకుండుట దోషంబు నాకు,

విల్లు వట్టుచునుండి వినుమేను దొల్లి । యెల్లరు విన నిర్ణయించిన ప్రతిన.
జోడుఁ బుచ్చినవాని, స్రుక్కుచు శిరము । వీడినవానిని, వెలఁదిగ్గై పుట్టి
పురుషత్వ మట మీఁదఁ బొందినవాని, । ధరణిపైఁ దనయాయుధముఁ బెట్టునతని,
[1]సిడము వంచినవాని, స్త్రీవేరు తనకు । నడవ నుండెడువాని, సందనహీనుఁ,
దోడఁ బుట్టినవాఁడు దొరకని యతని । నోడుదు నాజిలో నొగి నెదిరింప.
నారిగ్గై మునుపుట్టి నడుమఁ బొరుషము । చేరినట్టి శిఖండి నేనాని మీకు.
అతఁడు తొల్లిటి జన్మమందును మగున. । హితము చెప్పెద మీకు నింద్రజుఁడాజి
వాని మున్నిడుకొని వచ్చి యే నేటు । మూనినతరువాత మఱి నొంచునేని
పడుదు ; నంతన బంధుపరివారయుక్తిఁ । బడుగురు కౌరవభటులు మీచేత.
ఇది నాకునుపకార మీవుగాదనక । వదలక నేయుము వచ్చుఁ గోరికలు.
అనయంబు నిందు దోషాదోషచింతఁ । బనిలేదు మీకు నాపనుపునఁ గాన. ”
అనిన వా రట్లుకాకని సాగి మ్రొక్కి । కనుఁగవలను బాష్పకణములు దొరుఁగ
నింతదయామూర్తి నింత సర్వజ్ఞు । నింతటిపురుషార్థహితుఁ గాన మనుచు
మనసున శోకంబు మడతలు గొనఁగ । మనుములు తాత నస్మృతి పీడుకొనుచుఁ
దమపాళెములకు నందఱుఁ బోవుచోటఁ । గమలనాభునిఁ బల్కెఁగాండీవధరుఁడు :
“ సంసారభారంబు చాలించెఁ గాన । హింసకు ననుఁ బెట్టె నీపుణ్యధనుఁడు.
వంచన నితని సుర్వరఁ గూల్చి యేను । బంచపాతకులలోఁ బడఁగలవాఁడ.
బాలుండనై ధూళిపటలిలో నాడ । నాలింగనముచేసి యటఁదెచ్చి ననుఁ
బాండుఁ బోలిన బాహుబలుఁడు వీడనుచుఁ । బుండలించిన తాతఁ బోనాడఁ గలనె!
అక్కటా! తండ్రి లేడనకుండ మమ్ము । నొక్కలాగునఁ బెంచి యుర్వి యేలించి,
నేఁడును హితచూత్మ నెఱపెడుతాత । వాఁడి తూపులఁ జంపువాఁడను గలఁడె!
గురుని ధర్మజ్ఞుని గుణి వయోవృద్ధుఁ । బరమశౌర్యు దశూళు బరతత్వవిదుని
సురనదీసుతుఁ జంపఁ [2]జొచ్చునే మనసు! । బిసుదుతో నేనఁ జంపినఁ జంపుఁ గాక. ”
అనినఁ గృష్ణుఁడు నవ్వి యర్జునుఁ బలికెఁ : । “ విను రాజవై బుద్ధి విడుతువే నీతి!
క్రూరతకోర్చి శత్రుల రోయకణఁచి । ధారుణిఁ బ్రజలచేఁ దగుపాలుగొనుచుఁ
బాత్ర వ్రయంబు దప్పని ధర్మరతియుఁ । జిత్రసాహసము ప్రసిద్ధి రాజులకు.

---

1. శిరము. 2. నేర్చునే. (మూ)

అదియును గాక నీ వాపగాతనయుఁ । గదనంబులోఁ జంపఁగలవాఁడ ననుచు
నాడితి వీమాట లఖిలంబు నెఱుఁగ; । పాడియే యిమ్మాట ప్రతి వాల్పకునికి ?
పలుకులేటికి భీష్ముఁ బరిమార్చుటకును । నలువ నిన్ను సృజించినాఁడు మేదినిని. ”
అనిన గవ్వడి పల్కు : “ నశ్లైన నాజి । నెనయ శిఖండి మున్నిడుకొని యేను
నితరుల నేయుదు ; నీతఁడా భీష్ముఁ । ధృతిఁగూడి యేయును దెగువతోడుతను.
వాహినీతనయుండు వానిచేఁ గాని । దేహంబు విడువఁడు దేవతాఘటన. ”
అనిన నవ్వి మురారి యాక్రీడిఁ బలికె : । “ అనఘ, మంచున సూర్యుఁడణఁగునే యెందు !
వలలకుఁ దగులునే వాలుసింహంబు ! । చెలఁదినూలున్ఁ బోయి చిక్కునే గరుడి !
కమ్మని గాడ్పునఁ గదలునే కొండ ! । యిమ్మహాబలుఁ జంప నీతనితరమె !
నీయేట్లకును గాని నీతాత వజ్ర । కాయంబు దునియదు కడపటిమాట.
ఆచార్యు మెప్పించి యాతని కృపను । నీచేతఁ దగిలిన నిశితబాణములఁ
దెలిసి నీవు శిఖండి దీముగా నొడ్డి । బలిమి నేసినఁ గాని పడఁడు భీష్ముండు. ”
అనుటయు ననుమాన మర్జునుండుడిగి, । “ ఘనుఁడ, నీవాక్యంబు గాదన వెఱతు ;
అప్పటి కొకకార్య మయ్యెడుఁ గాక । చెప్పనేటికి ?” నన్నఁ జెలఁగి రందఱును.
వినుము భూవర, పాండవేయు లీరీతిఁ । జనుదెంచి శిబిరంబు సంప్రీతిఁ జొచ్చి
జలజాక్షు నిజ నివాసమునకు ననిచి । తలకొని తామును దమ తమ యిండ్ల
ననిచిరి సుఖనిద్ర నారాత్రి.” యనిన । జనలోక విభుఁడు సంజయుఁ బల్కె నిట్లు :
“ పౌరుషోపాయంబు పాసి పాండవులు । శౌరి వాక్యముల వంచనకు లోనగుచు,
గౌరవార్ధవిధేయు గాంగేయుఁ జంపఁ । గోరి రెంతసుఖంబొ కువలయాపేక్ష !
ఏయకుండెడువాని నేయఁ బార్థులకుఁ । జేయి యెట్లాడె నార్జితశౌర్యులయ్యు ?
వినిపింపు తరువాతి వృత్తాంత .” మనిన । జనవల్లభునకు సంజయుఁ డిట్లు లనియె :

భీష్ముని దశమదివస యుద్ధక్రమము

“అరుణోదయమ్మున నమ్మఱునాఁడు । పరివార సహితులై పాండునందనులు
వెడలి మొగ్గర మర్థి విరచించు చోటఁ । బుడమి రేని యనుజ్ఞఁ బూని సేనాని
మొనకు దండి శిఖండి ముందట నిలిపి, । ఘనపార్శ్వముల భీముఁ గవ్వడి నునిచి,
ద్రౌపదేయుల సుభద్రాతనూభవుల । దాపట వెలుపటఁ దగనుండఁ బనిచి,

యానికటములఁ గృష్ణానుజుఁ జేసి । తానుల నిల్పి, నందఱకు ముందఱను
దానును దన సహోదరులును మాద్రి । సూనుండు మఱి ధర్మజుఁడు నిల్చిరధిప !
వీరి సూరెల మత్స్యవిభుఁ డాదిగాను । ధారుణీశుల నిల్పి దండనాయకుఁడు
కేకయులను ధృష్ట కేతుని [1]నితము । గైకొని ముంగలగా నిల్పె నధిప !
గట్టి మొగ్గర మిట్లు గావించియపుడు । నెట్టన బహుతూర్య నినదంబుతోడఁ
గాంతేయు లేతేరఁ, గారవాధీశు । లంతకుమున్న కయ్యమునకు వెడలి
గాంగేయు నగ్రభాగంబున నిలువఁ । ... ...
గాంభోజ మద్రేశ గాంధారముఖ్య । కుంభీసపతు లంతఁ గూడి సైన్యముల
రాజుచుట్టును రామరక్షయై నిలువ । రాజేంద్ర, మీ మొగ్గరం బిట్లు గూడి
కదిసిన రెండు ముగ్గరముల నస్త్ర । [2]భిదుర ఘట్టన వహ్ని పృథివీవేఁచుచును
అన్యోన్య ఖడ్గధారాహత ప్రహత । విన్యస్త శోణితావృతలోక మగుచు,
నిత కేతరాహ్వాన హీంకృతధ్వాన । విత ప్రతిధ్వాన విపులాద్రియగుచు
రణము చెల్లఁగఁ బరాక్రమశాలి భీష్ముఁ । డణిమాదిగుణ మూర్ణావళి వఱపి
ప్రకట శాత్రవ సహస్రముల ముబ్బాము । లకుఁ దెచ్చుచో నందు లయమైన విండ్లు,
విఱిగిన పడగలు, ప్రేలినజోళ్లు, । చిఱిగిన గొడుగులుఁ, జీకాకుగాఁగఁ
గెడసిన హయములుఁ, గీలూడిధాత్రిఁ । బడిన తేరులు, స్రగ్గఁబడిన యేనుఁగులుఁ,
గాల్గాలఁ బెనఁగిన కాల్బంట్లు, దిశలు । నాల్గు దాఁటిన రక్తనదులును గలిగి,
లయకాల రుద్రలీలా తాండవోగ్ర । భయద ప్రతాప సంభ్రమమయ్యె రణము.
కనుఁగొని యార్చి శిఖండి యాభీష్ము । నొనర మార్కొని నాల్గునుగ్రబాణముల
నాటిన విముఖుఁడై నవ్వుచు భీష్ముఁ: । "డేటికిఁ దిరుగుదువీవు కయ్యముల ?
మడఁది పుట్టునుగాక మగపుట్టుఁ గాక । యెడకాటమైన పుట్టెట్లు మోసెదవు ?
ఆఁడు చందము చెందినట్టి నీవెంత । వాఁడిచూసినఁ జూపు వనిత, యేనలుగ.
ఓశిఖండి, తొలంగు మోసి! ఖండింప । నాశయే యీతి నాట దానికిని ?
[3]పంపులు పడి వచ్చి పాండవసేనఁ । జంపసీయక యేడ సంగడమైతి ?"
వనినఁ గోపించి వాఁడనియె భీష్ముసకు: । "ననునేల యాడుచందము చెందె నంటి!
వాడలిలో నగమిట యువిదయైనాఁడు । మృడుఁడు లోకులకింత మెత్తనై నాఁడె!

---

1. నితల 2. బిరుదుకట్టిన. 3. పప్పులు. (మూ).

ఆడదియే పోరె నది సత్యభామ ; । యాఁడదియై పోరె నది భద్రకాళి.
ఏనును నీతోడ నిప్పుడు పోరి । మేనితోఁ బాపెద మేటివై నిలుము.
ఇరవొప్ప నృపతుల నిరువదియొక్క । తరముల నారి సంతకుఁ గూర్చినట్టి
పరశురాముని కీవు ప్రతి ననుకొందు. । ... ...
ధృతి నన్ను గెలువుమూ దీర్పుడిపోక. । ... ...
ఆరయ మగవాఁడవై న నీవొక్క । నారాచ మేయుమూ నామేను నాట.
ఏయు మేయకయున్న నే నిన్ను దీవ । సాయకంబులు నాటి సంహరించెదను.
ఇమ్మైన నిన్ను నే నిలఁగూల్పకున్న । నమ్మిక నేఁ బట్టినది విల్లుగాదు."
అనుచు వెండియు భీష్ము నతఁడేయుచుండ । ననిమిషేంద్రతనూజుఁ డాత్మ నుప్పొంగి,
"వింతయైనది నేఁడు వీని చందంబు ; । శంతనుసుతునకుఁ జావు కాలంబా !
ధర భీష్ముఁ ద్రెళ్ళొక్కు దైవంబవీనిఁ । బెరఁచి యాడించె బీరంబు లిట్లు.

అర్జునుఁడు ప్రోత్సహించి శిఖండిని భీష్ముని పైఁ గవియించుట

ఏను నీయుత్సాహ మినుమడింపంగఁ । బూని పల్కెద." నని పురుహూతసుతుఁడు
ఔరా శిఖండి ! నేఁ డడరియున్నాఁడ । వౌరాసి ఖండింపు మాపగాసుతుని.
మానకు మీ వైరి మండలితోడ । మానవేంద్రులు నగ మగమాటలాడి.
వెనుకకుఁ బోకుమీ వీరెల్ల నన్ను । ఘనత నొత్తుకయుండఁ గాపాడువాఁడ."
అనియె నప్పుడు ; భీష్ముఁడప్పుడు తొలఁగి । చని బల్మిఁ బాంచాలసైన్యంబుఁ దాఁకి
కలఁప నయ్యెడఁ జొచ్చి కౌంతేయబలము । బలభేదినందను ప్రాపున నెక్కి
కురుసేన నాహవతిగొనుచుండఁ జూచి । కురుపతి మిన్నేటికొడుకును డాసి,
"కటకటా ! నీవుగల్గఁగ నాబలంబు । ఇటు కొల్లఁ బోవునే యితరులచేత !
ఈ వూరకున్నచో నెవ్వారు దీనిఁ । గావఁ బ్రోవను దిక్కు కతినప్రతాప !"
అనిన దేవవ్రతుం డారాజుఁ బలికె : । "వెనుకకు నీసేన వెనఁగాతుఁ బ్రోతు ;
తటుగని యట్టి సత్యము నేఁడునాకుఁ । దటిగినట్లున్నది దైవకృతంబొ !
నిత్య వేవుర వర్ణనీయ సాహసుల । మృత్యువునకుఁ జేర మీఁకొడువ్రతము
నీకెక్క నేటితో నిప్పుడు తీఱె. । నాకు నీచేయు మన్నన దొడ్డయప్పు.
నేటిచందముచూడ నృప, వారునన్ను । మీఁటుదురో వారి మీఁటుదో పాఱి.

ఒనర నీ కెంటిలో నొక్కటి నిజము ; । విను వారి నే మీఁటువిధము సంశయము.
మర్త్యమాత్రులచేత మడియరు వారు ; । మర్త్యమాత్రులచేత మడియను నేను ;
నరనాథ, యట్లయ్యు నాచేతి బలువు । పరికింపుమీ." యని బాహుగర్వమునఁ
బటుతర వివిధాస్త్ర పావకశిఖల । నటు నిటు వైరిసైన్యాటవిఁ బోదివి
కౌంతేయవరులకుఁ గనుఁగొనరాక । యెంతయుఁ గ్రూరుఁడై యితఁడగ్ని పోలె
వెలుఁగుచు నాసేన వెసఁ గాల్చుచోట । బలు గామ్చుచందసై ప్రభువ, నీ మినలు
తోడైనఁ దొడఁగి 'నిర్ధూమధామంబు' । జూడనేయఁగఁ, జూచి వైద్య పాంచాల
పాండవ యాదవ పాండ్యకేకయుల । దండనాథు లెదిర్చి తఱిమిరఁ బేర్చి
ధార్తరాష్ట్రబలంబుఁ దఱిమిన వ్రేలు । దూర్తమనఁ గాని తుములంబు బలసె.
అట్టిచోట శిఖండి నాక్రీడి చూచి: । "చుట్టుముట్టును భీష్ముఁ ; జొరుము పోటునకు ;
ఏనున్న వాఁడ నీకేల శంకింప ? । నీ నిర్ణయములేల నెఱపవు తెగవు ?
ఈతని పనియెంత యీవటు నిలువు । శాత సాయకములఁ జంపెద నేను."
అనిన మాటలు విని యఖిలసేనలకుఁ । దనచేయి ద్రుపద నందనుఁ డెత్తి పలికెఁ:
"మన యోధులందఱు మందాకినేయు । నినుపుఁ డమ్ములవెల్లి నిశ్శంకఁ బోదివి.
ఇంద్రజుండున్న వాఁ డీ సమీపమున ; । నింద్రాయుధముఁ బోలు నీతనివిల్లు ;
ఏనున్న వాఁడ మీకేల కొం." కనుచు, । సేనాధిపుసిఁ బల్కె జిష్ణుండు తాన :
"ఏవింటి నిదివేళ యీభీష్మునడఁప । నీవంటి వానికి నేలయుపేక్ష !
తోడుగలప్పుడే తొడఁగి శాత్రవుల । నోడఁజేయక యుస్కి యుచితమే !" యనిన
గణనకు నెక్కుడై కౌంతేయభటులు । గుణనినాదములు దిక్కులునిండఁ గవిసి
యేయుచో వారితో నిట్లను భీష్ముఁ: । "డాయువు-ల్లగో యజ్ఞానులార !
భారమతులు మీరు పాఱక యేల । తూఱరనచ్చెదరు మృత్యువునోరిలోన ?
కొలఁదులఁ బోవు నాకోలలు గుండ్ల । కొలఁదులు మీకు గ్రక్కున నెక్కఁదగునె ?"
అని యనివారణ నాభీష్ముఁ డేచి । తనువులొల్లసి వారి దళముల నేసె.
మహి తాత్ముల్లపుఁ ధర్మజ భీష్మ నకుల । సహ దేవులును సైన్యసంరక్షకుండు
కేకయులును ధృష్ట కేతు సాత్యకులుఁ । జేకితానుఁడు మాత్స్య జిష్ణునందనులుఁ
బాంచాలి కొడుకులుఁ బరఁగ సూగధుఁడుఁ । బాంచాలుఁ డాదిగాఁ బనివైన దొరలు
ఏకయత్నంబున [1]నెక్కు-చో, నిచట । నీకుమారులును ద్రౌణియు ద్రోణ కృపులు

---

1. నొక్కు-చో. (మూ)

భూరిశ్రవసుఁడు కాంభోజ సైంధవులు । సార బలప్రౌఢి సహరయత్నమున
గాంగేయునకుఁ దలకడచి యాదొరల । నంగలించి యొనర్చి రాహవక్రీడి.
ఇట శిఖండినిఁ గ్రీడి యెదురుగా నొడ్డి । తటినీసుతమాగుతోఁ దలపడఁ గడఁగఁ
దొడిఁబడ నెడసొచ్చి దుశ్శాసనుండు । వడిఁ గ్రీడి వాలంపవాన ముంచుటయు
నరకుఁగాఁ గొనక వాసవి దంతిముఖుఁడు । విరులవానఁ జెలంగువిధమునఁ జెలఁగి
సానఁబట్టిన నారసము లక్కుమారు । మేన ముప్పదిగ్రుప్పి మిగులఁ నొచ్చియును,
యువరాజు పార్థునియురమున నైదు । పవులక హరి మేనఁ బరియు నాటుటయు
నగుచు నర్జునుఁ డని నఱకి యయ్యనుజు । మొగమున నాలుగమ్ములు నిల్వ నాటి
విల్లు ద్రుంచిన నొండువిల్లు వాఁ డమరు । లెల్ల మెచ్చఁగఁ దాల్చి యుగ్రజు మేన
నారాచములుసింప నలిఁద్రుంచి యశనిఁ । గ్రూరాస్త్రములు మూర్ఛసూర్చ సజ్జునుఁడు.
అప్పు డాతనిఁదెచ్చె హయచోదకుండు । తప్పక భీష్మ్మరిథంబు మాటుసకు.
భూవర, విను మద్రభూపతి దొడర । నావేళఁ బద్మనాభానుజుతోడ,
అరయ సుదక్షిణుం డభిమన్యుతోడ, । సరిద్రౌణి మత్స్య పాంచాలురతోడ,
ధృతి సహదేవుతోఁ గృపుఁడు, నమ్మాద్రి । సుతు సన్నతోడ సచ్చుగ విక్రమంబు,
దొరయ ఘటోత్కచుతోడ దుర్ముఖుఁడు, । పొరి పొరి భీముతోఁ భూరిశ్రవసుఁడు,
నంత ధర్మ్మజుతోడ నస్త్రగురుండు, । వింతగాఁ బోరాడ వెలసెఁ గయ్యంబు.
అన్యోన్య కేతనాయత ఖండనములు, । అన్యోన్య సూతసంహార కర్మ్ములు,
అన్యోన్య జవనవాహన హరణములు, । అన్యోన్య చాప సాయక భంజనములు
కలిగి యాయెక్కటికయ్యంబు చూడఁ । బ్రళయ కాలాభీలభంగి దీపించె.
మెఱయు బాణార్చులు మెఱుఁగులు గాఁగ । నుఱుకు సూర్వీభ్రను లుఱుములుగాఁగ,
నారక్తధారాళి యత్యంతవర్ష । ధారలుగాఁగ, యుద్ధము మీఱునమయ
మహిమ దానైయుండె మనుజేంద్ర! దాని । నహాణు వీమసిచెప్పనచ్చు మాటలను.
అట్టిమేఘుఁడు తన్ను నాక్రమించుటయు । గిట్టినరణము వీక్షింపలేదనుచుఁ
దప్పించుకొన మింటితల యెక్కెనఁగ । నప్పుడు మధ్యాహ్నమయ్యె సూర్యునకు.
ఒగి నంతలో మార్చ యువరాజు తెలిసి । మగుడ నచ్చి కిరీటి మూర్కొనఁ గడిమి
నారాచశతకంబు నాటి యారీతి । నారాయణుని మేను నాటిన, నలిగి
రారాజు తమ్ము నురంబునఁ గ్రీడి । నారాచశతకంబు నాటి బిట్టార్చి
పాంచాలి నీడ్చిన బాహుదండంబు । త్రుంచెదనని తూపు తొడుగుచో, శౌం

వారించి యిట్లను: "నాయుజు సూడు। మేరదప్పి యిదేల మీఁదవుచ్చెదవు?
మొండి కూడొల్లక మును వీఁడు మగియ। గాండీవి, భీమునిగద చిన్నఁబోదె!
నొంచిపుచ్చుము వీని నోడువు లే?'' లనిన। నంచితశరపంక్తి యతఁడును బఱపి
యువరాజు రథము విల్లురుతరధ్వజము। కవచ సూత హయాళిఁ గడు రూపుమాపి,
నుగ్గవిచేసి వంచుటయు వాఁ డలిగి। దిగ్గనఁ గృతవర్మ తేరెక్కె నధిప!
ఇటఁ గిరీటి శిఖండి నెదురిడి భీష్ముఁ। బటు విశిఖంబులఁ బొలాడవలసి
యతని ముండఱిసేన నతిఘోర విశిఖ। శతములఁ బొదువ, నచ్చటికి ద్రోణుండు
భీషణ భ్రూభంగ పిచ్ఛిలక్రోధ। రూషిత నేత్రసరోజుఁడై [1]యడర
నెడసొచ్చి సేనాసమేతుఁడై జముని। కొడుకు ద్రోణునితోడ ఘోరాజి సేయ

ద్రోణుఁ డశ్వత్థామను భీష్మునకుఁ దోడంపుట

నతఁ డంతఁ దనపుత్రు నల్లనఁ బలికె:। "సుతుఁడ, నాయుల్లంబు చొరదు పోటునకు;
తతిదప్పె దివ్యాస్త్రతతి; మంత్ర తంత్ర। గతి తప్పె; వడఁకెడుఁ గార్ముకయష్టి;
[2]చేతులు సేయవు చెప్పినయట్లు;। భీతియయ్యెడు; నాత్మఁ జేటొత్తెఁ గడఁక.
ధవళ[3]వాహుఁడు నేఁడు తనపూన్కి దీర్చు। ధ్రువమని మనసులోఁ దోఁచుచున్నదియు.
అటు నిక్కచూడుమా యాతని మునుము। పటుభంగి నేపాటు పడుచున్నయదియొ!
కూలెడు హయములు, [4]కుంభముల్ పగిలి। వ్రాలెడు గజములు, వసుధ రూపఱిన
తేరులు, నుగ్గులై తెగిన పదాతి। వీరులునై చూడ వెఱపు సేయుచును
బ్రలయకాలాంతకు పల్లెంబులోని। కలగంపు బోనాలకరణిఁ జూపట్టె.
పడిన బలంబులఁ బ్రాణానిలంబు। లుడువీధి మొయిలుల నుండంగ నీవు.
మఱి సైన్యముల మీఁద నులియుచు గ్రద్ద। పఱియాడఁ జొచ్చె నుత్పాత సూచనగ.
కడలేని వేల్పుల కన్నీరువోలె। నుడుపరంపర రాలుచున్నది ధరను.
ఈ చావుశకునంబు లింత భీష్మునకు। నేచావు తెచ్చునో యింద్రజు చేత!
రోషాగ్ని ధర్మపుత్రుని వదనమున। భీషణాకారమై పెద్దయుఁ దోఁచె.
తెగి కవలను ద్రాపదేయులఁ గూడి। మగఁటిమిఁ బోరు ధర్మజు డించి నీవు
రారాజుతోడ శీఘ్రము పోయి భీష్ము। తేరికి రక్షయై దిక్కుల మెలఁగు.

1. యతఁడు. 2. చేతలు. 3. వాహనుఁడు. 4. కుంచెముల్. (మూ).

నలువొప్ప మనకుఁ బ్రాణంబులు దాఁచు । కళది గాదిది స్వామికార్యంబు కళది(?)
గణుతింప నామూఁకుగా నేఁగు." మనిన । గుణి ద్రౌణి గురువాక్యకుశులుఁడై పోయె.
అక్కడ భీముఁ డయ్యజ్ఞను పూన్కి । యిక్కఁగాఁ జెల్లుచో నేనును గొంత
తోడు చేసెదనని తురగరథ్నములు । వేడుక నచటికి వేగఁ దోలించి
గాంగేయు ముందటి గారవసేన । భంగపెట్టెడి చేతిబరువు వీక్షించి
కృత వర్మ భగదత్త కృప శల్య సింధు । పతి చిత్రసేను లేర్పడ వికర్ణుండు
వినుము దుర్మర్షణ విందానువిందు । లనఁగ నిట్టి పదుండ్రు ననిలజుమీఁద
నొక్కట నెక్కి యత్యుగ్రబాణములు । పెక్కుభంగుల నేయ బెదరక యతఁడు
పడగండ్ల వాన దిగ్గజముగైకొనని । పడువునఁ గొనక దుర్వారుఁడై వారి
నొప్పింప, వారును నొప్పింప, నిమ్మి । దప్పట యీక్షించి ధవళవాహనుఁడు
తటుకున నచ్చోటు దరియంగ నుఱికి । పటు శిలీముఖ[1]పాత బలముచే వారి
ధనువుల ప్రోవులుఁ దఱుగైన తూపు । తునియలు పడగలతుమురును నాత
పత్ర ఖండములు నాభరణ రేణువులుఁ । జిత్ర చామరలవ శ్రేణిని క్ష్మోణిఁ
గప్పిన, నీక్షించి కౌరవరాజు । తప్పక యీ యన్నదమ్ములమీఁద
నపరివారముగ సుశర్మమున్నైన । నృపులఁబెక్కండ్ర నంచిన వేగ వాతు
లొంటి పదుండ్రును దోడుగా వారి । నంటఁగఁ దాఁకి గుణారావ మెసఁగ
దంభోళి నిభ శరోత్కరములఁ బొదువ । సంభృతాటోపులై జడియక వారు
శ్రావణ ఘనములై శరమహావృష్టి । నా వీరకోటి వ్రయ్యలువాఱ నేయ
సుర్వీశ్వరుఁడు చూచి యుగ్రుఁడై పనిచె । సర్వ సైన్యములను శత్రులమీఁద.
ఈ రీతి మొనలెల్ల నేచి పైఁ బడిన । ఘోరాహవంబైన కొలఁది వీక్షించి,
అభిమన్యు సాత్యకు లాదిగా గధికు । లభినవోత్సాహులై యహితులమీఁద
సేనాసమేతులై చెలఁగి యెక్కుటయు । భూనాథు నందులోఁ బొడగానరాక
కడఁగి భీష్ముఁడు నేమి ఘుర్ఘరారావ । కలితమైన రథంబు గాండీవిమీఁదఁ
దఱిమిన నటమి యోధవ్రాత మెల్లఁ । బఱపైన కెంధూళి భాస్కరు మ్రింగ
నందడిగా నెక్కి జామ్నవీతనయ । నందంద యేయుచో నలిగి యమ్మేటి
దశ దిక్కులందు "శతం భీష్మ"యనెడి (?) । విశదోక్తి నిజముగా వెసఁ గానవచ్చి

1. వ్రాత. (మూ)

రథము వేగంబు నా రాచ వేగంబు । పృథివి నెన్నిక కెక్కఁ బేర్చి యేయంగ
డొల్లెడు శిరములు డుల్లు కేతువులుఁ । ద్రెళ్ళెడు హయములు దివిఁ బ్రాఁకు భటులుఁ
గూలెడు గజములు గుండియలవిసి । వ్రాలెడు దొరలునై వారి సైన్యములు
వ్రగ్గును మగ్గుడై నవచెడి నసుసి । [1]గగ్గులకాఁడై కకాపికలైనఁ
బరికించి దయపుట్టి భాగేరథేయుఁ । డరుదారఁ దనలోన నప్పుడిట్లనియె :
" సమరోర్విలో శత్రుసైన్యంబులెల్ల । నసుయించి నసుయించి చదిసినట్లయ్యె.
వచ్చు వెండియుఁ బొఱుఁ వైరిసైన్యములు । హెచ్చు వెండియు వచ్చు నేలికలనుప.
వేసరి నట్లయ్యె విభవంబు మీఁది । యీస తా నెట్టిదో యహితకేతనునకు !
ఏను దా నెన్ని నా ళ్ళీ శరీరంబు । భూని మోవఁగలాఁడఁ బుట్టె వేసటయు.
నాఁటి బాల్యము పోయె ; నడుమ నీముదిమి । నాటిన నది మర్త్యునకు వ్రేగు గాదె ! "
అని నిశ్చయించి సైన్యముఁ దోలుకొనుచుఁ । జని యట్లు భీష్ముండు శమనజుఁ గదిసి
నిరతి నొయ్యనఁ బల్కె : " నృప, యేను ధరణి । నరుఁడనై పుట్టిననాఁటనుండియును
జంపితి రిపుల హింసకు నోసరిలక ; । యెంప శక్యంబుగా దింక వేసరితి.
ఇంత వధింపఁ గా నేకార్య మయ్యె ? । జంతువు తనచావు చర్చింపఁ డకట !
ఇంక శిఖండి మున్నిడుకొని మీరు । కొంకక యిందఱుఁ గూడి నన్నేసి
యమరలోకమునకు ననుపుట మేలు ; । క్రమమొప్ప మనుమలు గల ఫలం." బనుచుఁ
జెప్పి సంగ్రామంబు సేయుచు వచ్చు । చొప్పునఁ దమసేనఁ జొచ్చె భీష్ముండు.
అట సైన్యపతికి నిట్లనియె ధర్మజుఁడు : । " తటినీకుమారుపై దండుతోఁ గూడి
యేక యత్నంబున నెక్కి యేయుటకు । జోక నేయుము దాని సూచించె నతఁడు.
వాయు సూనుఁడు నీవు వాసవాత్మజుఁడు । నేయుఁడు మీనేర్పు లిన్నియు మెఱసి.
ఇందఱు మనముండి యిటు సేయకున్న । మందాకినేయుని మఱి గెల్వరాదు. "
అనిన నత్తెఱఁగు వాఁ డనిలజనరుల । వినఁ జేసి మా త్స్యాది వీరుల నెల్లఁ
జేనూపి భీష్ము సుస్థితి నాక్రమింపఁ । జేసెసి, వారును జిష్ణువాయుజుల
ప్రాపున వెఱవక బలనాథుఁ దాఁకి । తూపులేసిరిగాని దూరదొక్కటియు.
అప్పుడు సరపతి [2]యనుజులుఁ దాను । దప్పక దొరలనందఱుఁ గూడికొనుచుఁ
గాంతేయ యోధనర్గనుఁ దాఁకి సమర । మెంతయుఁ జేయుచో నిరువాగునకును
ఘోరయుద్ధంబయ్యె గురునకు నైన । నారణస్థితి యెన్న నలవి గాకుండ.

---

1. గగ్గుల కాటక కాచీకలైన 2. నరులును. (మూ).

అంచు నీసుతునొంచె నభిమన్యుఁ డడరి ; । యిందు ద్రౌణి కలంచె నెలమి సాత్యకిని ;
అంచు సాత్యకి శల్యునలుగుల గ్రుచ్చె ; । నిందు వివింశతి నేసెఁ బొంచాలుఁ ;
డందు నలంబుసు నాఁగె హైడింబుఁ ; । డిందు యుధామన్యుఁ డొడిగె వికర్ణు.
నతి భీష్మ నీతి నొంపను బెంప । నిత రేతంబుగా నిందును నందు
దొగలు నెఱడియు నిట్లు దొరకొని పెనఁగఁ । గరిపురాధీశ్వర, ఘనమయ్యెఁ బోరు.
అప్పుడు నరుఁడు సింహముఁ బ్రతిసింహ । మొప్పఁ దాఁకినమూఁడ్కి నుగ్రుఁడై భీష్ముఁ
దాఁకఁ బోనఁగఁ మహోగ్రతి యువరాజు । వీఁకఁ బోవఁగనీక విశిఖ వేగమున
నడ్డపెట్టిన, వాని నాయంబుచాయ । దొడ్డనారసమునఁ దొలిగట్ట నేసి
విల్లుఁ బతాకయు విఱిచి నరుండు । త్రెళ్ల నేసెను సూతుఁ దేరి గుఱ్ఱములు.
అంతట యువరాజు హతగర్వుఁడగుచు । శంతనుసుతుమూఁటు చయ్యనఁ జొచ్చె.
భగదత్తుఁ డప్పుడప్పార్థుఁ బోనీక । పగులక వెలిదంతిపై వచ్చి తాఁకఁ,
దండివాహన మిది తగదు నీకనుచు । వేండ్రంబుచూపిన విధమునఁ గ్రీడి
చిల్లగోలల మేను చించిన దంతి । తెల్లఁదనముమాని ధృతి నెఱ్ఱనయ్యె.
వాఁడంతఁ బొంచాలవాహినిమీఁద । వేఁడిమి ప్రకటింప వెసఁబోయెఁ దొలఁగి.
గాండీవి యప్పుడు శిఖండిఁ [1] గన్గిఱిపి । దండాధిపతి నేయఁ దలకొల్సుటయును
నిలిచి వాఁడును నేయ నీయోధులప్పుడు । బలభేది తనయుపై బొబ్బగర్వమునఁ
బెల్లేసి చూర్చిన బీభత్సు నంప । వెల్లిలో బ్రుంగిరి వేగసాకృతిని.
చెనక శిఖండి యేసిన తూపులైన । ననువొప్ప భీష్మదేహముఁ దాఁకి తాఁకి
విఱుగును బడ్డాఱి వృద్ధుపై మనసు । విఱిగెడు విధమున విశ్వంభరేంద్ర !
అతని నేయక మందహాసంబుతోడ । నితరుల నేయుచు నితఁడూరకుండు.
గాండీవి యిట్లు శిఖండి నాడింప । మండుచు యువరాజు మఱియును వచ్చి
ఆ యర్జునునిఁ దాఁకి యపరులు మెచ్చఁ । బాయక యేయుచోఁ బలికెఁ గర్జునుఁడు :
"తొడుకైన నొకమాట తోలినఁ బోవు ; । గడుసైన నొకపరి గాదన్నమాను ;
చేచిక్కు ఘనియైన ఛీయన్నఁబోవు ; । సిచాఁ, నీకొక్కనికి సిగ్గులేదు.
విసువక తాఁకెదు విఱిగి పోయెదవు ; । పొసఁగునే యిది వీరపురుషలక్షణమె !
ఇంకఁ బొతిన బొఱనీను వధింతుఁ । గొంకక నిలు " మని ఘోర బాణములు
ఏయఁ దానును గ్రీడినేసి నీసుతుఁడు । చేయూడ కంతలోఁ జెదరుట చూచి

---

1. గ నురికి. (మూ).

నరునిపై సకలసైన్యంబుల నృపతి । పురికొల్పు సవి వార్ధి పొగరెత్తినట్లు
ఏచి నేలయు మిన్ను నేకమై సవ్య । నాచిపైఁ గపిసినఁ జలియింప కితఁడు
దివ్యాస్త్రతతులు సంధించి సవ్యాప । సవ్యధారల నేయ, జడిసి కా మొసలు
పతికార్యమని నిల్చి ప్రతియేసి ప్రేత । పతి కార్యపరులైరి బలిమి నాక్షణము.
అప్పుడు భీష్మునేయఁగ నుపాయంబు । చెప్పిన సగుమాటఁ జెలఁగి శిఖండి
దొనలు శూన్యములుగాఁ దూపులు తొడిగి । యసమిషనదసూను నంటించి యార్చె.
నృపచంద్ర, యాలోన నీ పెద్దకొడుకు । కృపుని శల్యుని వికర్ణుని వివింశతిని (?)
మూఁకగాఁ గూడి భీష్మునఁ కెడసొచ్చి । వీఁక సజ్జును నేయ వీరినేగురను
విరథులఁ జేసి యచ్చిజయుండు విప్పఁ । గురురాజు గదిసి యత్నులఁ గెంపుగడుర
ననుజరత్నంబుల నాజానుభుజుల । సనవసు సేనాసహాయులై పొదిఁ
బులిమీఁద మృగములఁ బురికొల్పునట్లు । బలభేది సుతుమీఁదఁ బనిచిన, వారు
పురుహూతసుతుఁ దాఁకి పోరుచో వారి । యురుతరశైన్యంబు నొక్కఁడఁ గపిసి
సందడిగాఁ బోర సంతోషదృష్టి । మందాకినేయుఁ డా మనుజులఁ జూచి
కనికరంబున వింట ఘనఘోరమైన । యసలాస్త్ర మమలాసైన్యముఁ గాల్పఁదొడఁగి
యేయఁ జూచి శిఖండి నెదుట వీక్షించి । యీ యత్న మటుపెట్టి యూతాలఁ దొలఁగి
యచ్చోట మగధమత్స్యాది బలంబు । వ్రచ్చి వాల్చి తెరల్చి వధియించుచుండఁ
గరములు శిరములుఁ గంఠనాళములుఁ । జరణంబులును నిండె సమరభాగమున.
ఇతని మార్కొనువీరుఁ డింక లేఁడనుచుఁ । జతురంగబలములు చలియించె సధిప!

శతానీకుఁడు భీష్మునితోఁబోరి మడియుట

అప్పుడు భానున కపరాహ్ణమైన । నుప్పొంగి శీతవాయువులు సైఁబొలయ
నరిఘోరమూర్తి శతానీకుఁ డనఁగ । విరటుని తమ్ముఁడు వెస భీష్మునాఁకి
నెఱయ మార్వినేమి నినదంబె కాని । తఱచైన శరవృష్టిఁ దనుగాసరాక,
వాహినీసుతు కాల్లు వడఁకెడిపాటి । సాహసోన్నతి మాప, సైరింపకతఁడు
విల్లు పతాకయు విచ్ఛిత్తిచేసి । యల్లన సూతుని హయములఁ గూసిమి
యతఁడు వైచినశక్తి సవలీల నటకి । యతనిని నటకెకె మహాచక్రధార.
ఇట్టు శతానీకు నిలఁగూల్చి భీష్మునఁ । డట్టిపెంపున సైసకానళినెల్లఁ
బడుగు పేకయునుగా, నడియాలుగాఁగ । నిడియును బొడియుఁగా, నెఱచి యుసర్చి

యార్చి శంఖంబొత్తి హరి క్రీడిఁ బలికెఁ: । "నేర్చిన శరవిద్య నేఁడేల దాఁప?
చూరఁబోయె బలంబు సుడిగిని దొంతులు । పాఱెడిరక్తంబు పలలంబు బలిసె.
త్రిప్పి త్రిప్పి శిఖండి ధృతి నొడ్డనేల? । గుప్పరాదో భీష్మునిఁ గుటిలారి భీష్మ."
నని యెచ్చరించిన ననుజూసి ముడిగి । విసుము గాండివపాణి విల్లు సాఁచించి
మందాకినేయు సమున్మదశస్త్రాస్త్ర । సందోహమునఁ గప్పి సారథి రథ్య
రథకేతనాతపత్రమ్ములఁ గొంప । రథముఁ బోలి శిఖండి రభసాన మండి
సంగరంబునఁ దాను సవతుల వారి । సంగడిఁజొచ్చి యస్త్రము లేయుచోటఁ
దెగి వానినేయక దేవవ్రతుండు । తగువై న శరనిష్ఠ తన్నుద్రెళ్కొనఁగ
మిన్నక యున్నచో, మేఁకుమీఱి । యున్నాకపతిసూనుఁ డనుపమాస్త్రములఁ
దాత దాల్చినయట్టి ధనువు ఖండింప । నాతతక్రోధుఁడై యర్జునుమీఁద
శల శల్య కృప వివింశతి చిత్రసేన । జలసంధ కృతవర్మ సైంధన శకుని
భగదత్తు లాదిగా బహుబాణపంక్తి । నిగిడించుచును శిఖండిని నాక్రమించి,
"ముట్టుఁడు నరుని భీష్మునిఁ గడ్డపడుఁడు । పట్టి తెండు శిఖండిఁ బొమ్మనీ." కనుచు
సేనాముఖంబులై చెలరేఁగి తఱుము । నానాముఖంబులై నరనందనుండు
పవనతనూజుండుఁ బొంచాలిసుతులు । కవలు సాత్యకి ఘటోత్కచ ధర్మసుతులు
విరటుండు ద్రుపదుండు వీరసైన్యపుఁడు । నగునకుఁ దోడు సేనాసమేతముగఁ
గడచిరి వీరమండలి నాక్రమింప ; । నడుగని రణమయ్యె నుభయవాదులకు ;
నేపురాణములందు నేఁగోకమందు । నీపాటి సంగ్రామ మేనది గాన.
అందులో గాండీని యర్థినందఱకు । [1]నందఱై యెదుర యోధావళినెల్ల
నెఱి నైంద్ర వారుణాగ్నేయాది శరము । లుగ్రముఖీఁ బఱపి బాహుశక్తిఁ బరఁగి,
తెఱపినూపి శిఖండి తెగి భీష్మునేయు । తెఱఁగు చేసి యతండు దివ్యాస్త్రములను
వెస భీష్మునిఁ డెత్తెడు విండ్లనేకములు । భసితంబులుగఁ జేసె బాణాగ్ని నధిప!
అంతఁ గిరీటిపై నతఁ డొకశక్తి । సంతకదండచండాకృతిదాసి
నెడపక కొలిమిలో నెఱ్ఱఁగాఁ గాలి । వెడలిన లోహంబు విధమైనదాని
వడిఁ బ్రయోగింప, నజ్వాలావిభూతిఁ । దడయక యతిరథ ధనళవాహనుఁడు
తడఁబాటులేక యెంతయు విచిత్రముగ । నడుమనే తునుమూడె [2]నవవిశిఖములు.
తునిమి యాభీష్ము సూతునిఁ గేతనంబు । దునిమిసి, నాత్మలో దుఃఖంపగతఁడు

---

1. నందరికందరై యోధాళి. 2. నవ్వివిశిఖముల. (మూ).

ఇట్లు వితర్కించె: "నేఁ బొండుసుతుల । నెట్టన గెల్వఁ నే సమిష్టి త్రమున!
నలిననాభుని రక్షణము కల్గఁబట్టి । యెలమి 'లింగముటూఁది యెలుఁక' లై నాఁగు.
నారాయణునిగూడి నడురేయి వచ్చి । వీరు నన్ను జయించువిధము ప్రార్థింపఁ
జెప్పకపోదని చెప్పితి దీనిఁ । జెప్పుకోఁ బనిలేదు చెడునె దైవాజ్ఞ!
సమర ముపేక్షించి శాంతిన్మై నుండి । నమసెద నాకు భూషణ మివ్విధంబు."
అని తలంపఁగ వేల్పులతని పూఁపెఱిఁగి, । "యసఘు, నీకిది లెస్స యఖిలసమ్మతము
అమృతత్వ మిది నీకు" నని యాడుకొనిరి. । వినుచుండె భీష్ముండు పినె నేను వింటి
నెవ్వరు వినరు నాకిది పూర్వసి[1]వరము । నివ్వెఱపడి యన్నియుఁ జక్కఁ జినుము.
అతఁ డిట్లు నిశ్చయం బొత్మలోఁ జేసి । నతిసూక్ష్మ శీకరాయత పవనంబు
కమ్మనై యల్లన గాంగేయుమీఁద । నిమ్ములఁ రణఖేద మీఁటూఁ బాలిసె.
సురదుందుభులు మ్రోసె సురపుష్పవృష్టి । గురిసె నప్పు డసన్యగోచరంబుగను.
... ... । .. ..
ఏనూరకుండిన నిదియేటి మెచ్చు । గానేరదని యెన్ని గాంగేయుఁ డపుడు
ఒక్కవిల్లెత్తిన నుఱక శిఖండి । పెక్కు బొణంబు లాభీష్ముపైఁ బఱపి
యపు గాడకున్న లజ్జావిష్టుఁడగుచు, । ధనళాశ్వఁ డీక్షించి దరహాస మొదవి

శిఖండిని మున్నిడుకొని యర్జునుఁడు భీష్మునిఁ దునుమాడుట

మొఱుఁగాను వాలిక మేలు క్రొత్తమ్మ । నెఱిగొన్న శేషాహి కెనయైనదానిఁ
దటినీకుమారుని తనుశాలలోనఁ । బటుగతి నించుచోఁ బగిలెఁ దత్తనువు.
ప్రజలును బగిలిరి భరతవంశమున । సుజనహింస జరించెఁ జూడఁ గాదనుచు.
కెలని మెచ్చులకు గాంగేయుఁ డా సరుని । నలుగుల వాసిచే నాక్రమించినను
ఎంతకుఁ బెట్టునో యీ వానియనుచు । సంశాత్మఁ గలంగి యమ రేంద్రసుతుఁడు
ఏచి యవగ్రహం బింద్రచాపంబు । వేఁచెఱిచినమాడ్కి వృద్ధుచే నున్న
చాపంబు దునిమిన శాతభల్లముల । నాపుణ్యమూర్తి రక్తాంగుఁగా నేయ
వాసవి తనుకెల్ల వారింపరాక । యాసమీపమున నాయోన్ముఖై యున్న
నీకొడుకులఁ జూచి నృపుఁబల్కె నతఁడు: । "నాకు వశముగాదు నసు పరాక్రమము;

---

1. ప్రతము. (మూ).

నచేమై విల్లు దాల్చిన వాని నాజి । దేవదానవులకు దృష్టింపరాదు;
ఒక మర్త్యమాత్రుండె యోర్చు నివ్వీగు! । నకట నరుండు నారాయణసఖుండు.
ఇతఁడు కోపించి విల్లెత్తినచోట । నితరుఁడు విల్లెత్త నెంతటివాఁడు!
వీనిఁ బాసిన పాండవేయులనైన । నే నిమిషములోన నెక్కి త్రొక్కుదును."
అనునెడ గాండీవి యాద్రుపదజుని । ధనువుపొందిక పిఱుందన ధనువునిచి
వాఁ డేయుచున్న భాణము దోఁప భీష్ముఁ । వాఁడినారసముల వ్రక్కలింపంగ,
నంచిత రామసాయకములఁ బగలు । క్రొంచశైలముఁబోలె గంగాసుతుండు
ఒడలు తూఁటులుపోయి యువరాజుఁ బలికె: । "[1]కడు వాఁడినోఁ గాఁడిగా బాణతతులు
కవ్వడితూపులుగాక శిఖండి । కివ్వాఁడి సెలగోల లెన్నఁడు గలిగె!
క్రన్నన[2]గర్కటిగర్భమై పగులు । చున్నది నాదేహ మొగి నివి గాడి.
మహి యపదూతలై మడిపెడి నసురు; । మహితవిపాగ్నులై నుడపెడు మూర్ఖు.
ఇట్టి దీప్తాకృతి యాలక్ష్యశుద్ధి । యిట్టి ముష్టిద్యుషత్వ మితరుల కెద్ది?"
అంచు నాతఁడు శక్తి నర్జును వైన । ప్రుంచె నర్జునుఁ డది తుత్తుమురుగను.
వాలును బలుకయు వాహినీతనయుఁ । డాలోనఁ గైకొని యరదంబు డిగ్గె.
తోన యారెండును దుమురుగా నటికి । నేన కిట్లని చెప్పెఁ జెయ్యెత్తి క్రీడి:
"ఏనున్న వాఁడ మీయిచ్చ భీతిలక । పూని మీ యాయుధములను గైకొనుచుఁ
బైపడి పొదువుఁడు భాగీరథేయుఁ । జూపుఁడు మీలావు సారెదికొలంది."
అనిన నార్చుచు సేన లనుపమతూర్య । నినదంబు దివిముట్ట నీసైన్యనాథుఁ
బోదువుచో, రాజాజ్ఞఁ బోదివి నీబలము । నెదురునై తాఁకుచో నిరువాగునకును
ఘోరయుద్ధంబైన గోత్రారిసుతుఁడు । కౌరవయోధుల ఖండింపఁదొడఁగె.
ఆ సత్వమునఁ జొచ్చి యమసూతిసేన । భాసురంబుగ మహాప్రబలమై గూడి
హరివాఁడు నడకవాఁ డరదంబువాఁడు । కరివాఁడు గదవాఁడు ఖడ్గంబువాఁడు
అసివాఁడు లగుడివాఁ డాయష్టివాఁడు । ముసలంబువాఁడునై ముసుకుగ్రమ్మించును
ఒకటొక్కటియు దూఱి నొండొంటి రాయ । నకలాంగముల భీష్ముఁ జాలగుచ్చుటయు
నలుగులకుప్పయై హరి హరి యనుచు । నొలసి భూస్థలికినై యొఱిగె నజ్జోను.
జగతి సోకక పడె శరశయ్యమీఁద । నగుమొగంబునఁ దాను నాథ, మీతండ్రి

---

1. కడువాడైకాడు. 2. కర్కటభర్గమై. (మూ).

దక్షిణాయనమని తలఁచి ప్రాణములు । రక్షించి నీసేన రక్షింపలేఁ.
దక్షిణాయనమిది తగును జీవింప । దక్షత నెఱుఁగ నితనికిఁ జెప్పుదము
అని కొంద ఱమరులు నా వియత్తటిని । పనుపున హంసరూపములైన మునులుఁ
జనుదెంచి నిలిచిన జూహ్నవీసుతుఁడు । తనబుద్ధిలో వారి తలఁపెల్ల నెఱిఁగి,
"హితులార, మీకృప నింతయుఁ దెలియు । మృతియున్న నాయాజ్ఞ మీఱికి రా వెఱుఁగు.
వరము సత్యవతీ వివాహంబునాఁడు । కరుణించి శంతను క్ష్మాపతి నాకు.
సరి నవధ్యత్వ మిచ్చామరణంబు । నరయంగ నానశంభై యుండునెప్పుఁ.
ఉత్తరాయణవేళ యోగ్యంబు మృతికి । నుత్తములార! నేనుండెద బ్రతికి."
అనిన సంతోషించి యరిగిరి వారు. । వినుఁ మహీనాథ, యవ్విన్నపువేళఁ
బడిన గాంగేయుని పాటు వీక్షించి । నడినార్చు కౌంతేయ వాహినీధ్వనియుఁ
బటహ నిస్సాణ నిర్ఝర నినాదములు । నట దేనకోటి హాహామహాధ్వనులుఁ
బ్రతిసేన విఱిగి తీవ్రతఁ బాఱు రనళి । వితత కౌరవయోధ విప్లవార్తరవము
నేకమై బ్రహ్మాండ మెంతయు నిండె; । భూకాంత, యేమిచెప్పుదు నిట్టివిధము!
విను ద్రోణునకు వీపు విఱిగినట్లయ్యె; । తనలోన ఖిన్నుఁడై ద్రౌణి ఘూర్ణిల్లె;
వాపోయెఁ గృపుఁడు; భూవరుఁ డాదియైన । నీపృతు లేడ్చిరి నేలపైఁ బొరలి.
అప్పుడు భీష్మ మహాప్రతాపార్కు । చొప్పున గ్రుంకె నా సూర్యుఁ డపరాబ్ధి.

కౌరవ పాండవ యోధులు శరతల్పగతుఁడైన భీష్మునియొద్దకు వచ్చుట

అంత దుర్యోధనుం డనుజులు దొరలు । నంతతో నాయుధావళి యటుపెట్టి
మరపులు మాని వే మరువులు నూఁది । యరుదెంచి కురువృద్ధు నంతంతఁ గదియఁ
దారును నిబ్భంగిఁ దగఁ బొంగుసుతులు । ధారుణీశులు గొల్వఁ దాత డగ్గరిరి.
పార్థుఁ డొక్కఁడు ధనుష్పాణియై యరిగె; । పార్థివ, యీకథాపద్ధతి వినుము.
ఆరీతి నిరువాగు ననోన్య రోష । దూరులై శాంతులై దుఃఖంబు లడర
నుభయపార్శ్వంబుల నుండి సేవింప । నభినవానందుఁడై యాపగాసుతుఁడు
కొలిపించుకొని యుండి కురురాజుఁ బలికె: । "తలక్రింది కొక్క యాధారంబు వలయుఁ
గలుగు నెఱ!" ట్లనవుడుఁ గడు మృదుత్వంబు । గల తలగడఁ దేను గౌరవ్యుఁ డనుప
నవ్వచ్చు భీష్ముండు నరుఁ జేఁ బిల్చె. । కవ్వడియును బొప్పుకణములు దొరుగ
గాండీవ మటుపెట్టి కదియనచ్చుటయు । దండితో నీతండ్రి ధవళాశ్వుఁ బలికె:

"తలదిక్కు భావమై భరియింపరాదు; । తలగడగాఁగ నస్త్రము వేయుము." మనిన
నరుఁడేయ నోపియు నతని కన్నొల్లఁగనుచు । మఱిఁ గొంకుచును వేగ మరలి విల్లెత్తి
యల్లటు దొలఁగి గూఁడమ్ము లేసూటయుఁ । బెల్లుగా నది భీష్ము పెడతల నాటి
చక్కనాఁడల మెత్తి జగతిఁ బుంఖంబు । లొక్కట మోఁచిన, నుప్పొంగి యతఁడు
ఈ తలగడ మెప్పె నీశస్త్రమ్ము ననుచు । నాతనిఁ గొనియాడి యాపగేయుండు
మనుజులఁ జూచి నెమ్మనమున మోద । మినుమడియై తోఁప నిట్లని పలికె:
"అక్కాన క్షత్త్రాయణ మగుదారిఁ । దార్కొని ప్రాణముల్ ధరియింప వలయు;
కలుగోట పెట్టించి కావలిఁ బెట్టు । బలసి విచారింపఁ బరిచారకులను
నెర నెఱింగినవారి నేనఁ బెట్టుఁ డనినఁ । గురుపాండుసుతు లియ్యకొని రట్టి పనికి.
అంత వైద్యులు చేరి యతని దేహమున । వింతగా నెలకొన్న విశిఖ వేదనకు
మంత్రించుచో హరిస్మరణంబు కంటె । మంత్రంబు లేదని మఱి వారి ననిచి
తగు గీత వాద్య వేదధ్వనుల్ వినుచు । జగదేకపుణ్యుండు సంప్రీతి నుండె.
"ఇప్పుడు శరముల నేప్పులు పుట్టి । డప్పి జనించెఁ దెండా నాకు జలము.
శరతల్పగతునకు సదముల దివ్య । శర సాధితోత్తమ జలములు గాని
చిఱు బుద్ధి మీరు తెచ్చిన యుదకంబు । నరయ నాస్వాదింప నర్హంబుగాదు.
నీళ్ళు దెమ్మనినఁ గిన్నెళ్ళతో రెండు । వీళ్ళవారు "నిదేల వెట్టి దవ్వేదరు?
అర్జునుచేఁ గాని యదియును గల్ల । దర్జున, తె." మ్మన్న నతఁ డర్థి లేచి
చెలఁగి తాతకుఁ బ్రదక్షిణముగా వచ్చి । నెలకొని మ్రొక్కి గాండీవము సారించి
దివ్య తేజోమయ దీప్తాస్త్ర మొకటి । దివ్యవల్లభ సమంత్రితముగాఁ దొడిగి,
యేసిన నది భూమి నెంతయు గాడి । భానుచిచ్ఛాయ సుపావనంబైన
తోయంబు లమృతతోయంబు వరిను । ఛాయత్తనుచు నయ్యస్త్రమార్గమున
భాగీరథీయుగుఁ బకిలిప గంగ । యీగతి వచ్చెనో యిచటికి ననఁగ
ధారగా [1]నెగసి మందాకినీసుతుని । నోర జాఱిన నర్జునుని మెచ్చె శౌరి;
పొగడిరి సురలు; భూభుజులెల్ల నతనిఁ । బొగడిరి; ఘన దుందుభులు మ్రోసె దివిని.
పులకితదేహులై పొంగి కౌంతేయు । బలములు సంతోష పారవశ్యమున
నార్చి శంఖములొత్తి రా మహాధ్వనులు । పేర్చి దిక్కులు నిండెఁ బిక్కటిల్లుచును.

1. నెనరి. (మూ).

వినుఁ నీకుమాళ్లు నిర్విణ్ణులై లజ్జ । చెనఁగొన్న ముఖములు పృథివికి వంచి
ధవళాశ్వ మదిలోనఁ దారు కీర్తించి । రవసీశ, యేనుండు సర్జును మహిమ!
ధృతి నట్టిజలములఁ దృప్తుఁడై భీష్ముఁ । డతి మోదితాత్ముఁడై యర్జునుఁ బలికెఁ:
"కోదండరామ, ఫల్గున, [1]మహామేరు । కోదండవిజయ, నీకు నసాధ్యమేది!
అవధానములనేర్పు లాశ్చర్యవిద్య । లవుర! నీకేకాక యన్యులతరమె!
మునినాథుఁగా నిన్ను మును నారదుండు । వినిపింప వినియుండు వీరాగ్రగణ్య!
నారాయణుఁడు లోకనాటకకర్త । శ్రీరమణీభర్త చెలికాఁడు నీకు.
ఇట్టి మీ రిరువురు నేకమైయుండ । నెట్టికార్యములైన నీడేర్చు నెంత!
ఏనెంత చెప్పిన నీ కురురాజు । మానఁడు మీమీఁది మాత్సర్యచింత;
అక్కటా బంధుమిత్రామాత్య సహిత । మొక్కట ధరఁగూల నున్నాఁడుగాక.
పుడమిలో నగఁబాలు బుద్ధితో మీకుఁ । బుడికిన ద్రొంతేసి పుట్టునే పనులు!"
అని యూరకుండి దీనాననుఁ డగుచు । జననాథ, వెండియు జాహ్నవీసుతుఁడు:
"ఓ ధర్మరాజ, దుర్యోధన, మీరు । సాధుపద్ధతిఁ బోరు చాలింపరయ్య!
ఏలిపోయెడిఁగాక యెవ్వఁడే నుర్వి; । చాలు ననిత్య మీ సంసారసుఖము.
మానరే యుద్ధంబు మఱి గొందఱైన । మానవనాథులు మడియకుండుదురు."
అనిన వారేమియు ననక తాతకును । వినయంబుతో మ్రొక్కి వీడ్కొని కదలి
పోవుచో, నటఁ బాండుపుత్రులు హర్ష । భావులై విజయ సంగరకళాస్ఫూర్తి
నాయుధంబులు తొంటియట్ల ధరించి । పాయక తము నెల్లబలములు గొలువ
గొడుగులుఁ బడగలుఁ గోటానుకోటు । లుడువీధిఁ గప్పి వాయువుఁగూడి మెలఁగ
దుందుభి పటహాది తూర్యఘోషములు । క్రందుగా దిశలెల్లఁ గప్పుకొనంగఁ
గర్పూర కరదీపికాసహస్రములు । దర్పంబునకు నొక్కదండి పుట్టింపఁ
జనుచోటఁ గృష్ణుండు శమనజుఁ జూచి । ఘనతరహర్షంబు గాసరాఁ బలికెఁ:
"గరుడోరగామర గంధర్వ సాధ్య । వసుల కసాధ్యుఁడై వర్తించు భీష్మ
ధరఁగూల్ప నెవ్వరితరము దుర్వార । కరసత్వులగు మీకెకాక భూపాల!
కురుశేష మాహవతిగొని యింక భూమి । పరిపాలనముఁ జేయ పట్టంబు దాల్చి;
సంతోషమూర్తివై సకలభాగ్యముల । నెంతయు విహరింపుఁ డిది మాతలంపు."

---

1. మహామేరు. (మూ).

అనిన గృష్ణునిజూచి యధిపతి పలికెఁ : । " నిను జేరినార మిన్నిట నేమికొఱత ?
మమ్ముఁ జేరసివారి మహితసూత్రంబు । బొమ్మల నాడించుపోల్కి నాడించి
చేకొని యిట్లు శిక్షింపుచుండుదువు । డాకొన్న కపటనాటక సూత్రధార !"
అనుచు నొండొరుల నిట్లభినుతింపుచును । వినుత మాగధ వందివితతి కీర్తింప
హరిపుత్ర ధర్మజు లనిలజుముఖులు । హరియుతంబుగ వచ్చి రావాసములకు."
అన సంజయుని బల్కె నాంబికేయుండు : । "విన నోర్చేఁగా నిట్టివిధము నాయాత్మ ;
యినసుతుఁడఁ జేసికో యీశరీరంబు ! । ఘన శోకవహ్నిచే గ్రాఁగుచున్నదియు.
దైవాజ్ఞ దాటంగఁ దరమె యొక్కరికి ? । వేవిధంబుల నాకు వినకపోవశమె !
అట్లుండెఁ ; గురుపతి యూతరువాత । నెట్లు సంగరమున కేతెంచె మగిడి ?
వాహినీనాథు నెవ్వనిఁ జేసె ? నప్పు । డూహింపఁ గర్ణుఁ జేయూరికిఁబోయె ?
ఎఱిఁగింపుమా మాకు నెంతయు." ననిన । నెఱిఁగించె విభునకు నెంతయుఁ దెలియ :
విను కొరవేంద్రుఁ డవ్విధమున మరలి । చనుదెంచి నిజనివాసము ప్రవేశించి
కొలువుండి దొరల వీడ్కొలుపక భీష్ముఁ । దలఁచి యాతని ఘోరదశకుఁ జింతించి,
"యక్కటా ! యిట్టిమహాత్ముఁ బోనాడి । యిక్కడ రణములో నే నిల్చుకొట్లు !
పరులకుఁ గుత్తుక బంటియై రణము । నెఱపు సాహసమూర్తి నేఁడెందుఁ గలఁడు ?"
అని వగచియు నాతఁ డాత్మలో మతియుఁ । దనయిష్టసఖుని రాధాసూనుఁ దలఁచి
బహుళ మేఘచ్ఛన్న పద్మాప్తుఁగన్న । విహిత పద్మముఁ బోలె వికసించి నృపుఁడు
కర్ణుఁడొక్కఁడు నాకుఁ గలఁడు శాత్రవులఁ । దూర్ణవైఖరి వాఁడె దునుమాడ నోపు.
వగవ నేటికి నని వానిఁ దోడ్తేర । జగదీశుఁ డనిపినఁ జని వేత్రకరులు :
" రాధేయ, వారమ్ము రాజు మమ్మనిచె ; । సాధు భీష్ముఁడు గూలె శరశయ్యమీఁద.
అధినాథుఁ డింక నేఁడఖిలసేనలకు । నధికారిగా నిన్ను నలరింపఁ గలఁడు.
ఇందఱు నిరాక కెమరుచూచెదరు । సందనయుతముగా నడతెంతుగాక."
యనిన సంభ్రమముతో నతఁడును వచ్చె । జననాథుఁ డున్న యాస్థానభూమికిని.
వచ్చి యవ్విభు దీన వదనంబుచూచి । యచ్చపు భక్తి నిట్లని పల్కె నపుడు :
" నీబంటు నేఁగల్గ నీకేల వగపు ? । ప్రాబల్యమైన నీపగ యణంచెదను.
చేవ్రతుని పెంపు తీఱిన నేమి । దేవ, నా సంగర స్థితియును జూడు.
చెలఁగి పాండవసేనఁ జెండాడునపుడు । ప్రలయ కాలాంతక ప్రభఁ బేర్చువాఁడ.
భీమార్జునాంగేయుఁ బొడగాంచి రణము । చేయ ననుజ్ఞగాంచిన నాకు జయము."

కర్ణుఁడు భీష్ముని యుద్ధకేగి రణమొనర్ప ననుజ్ఞ వేఁడుట

అన విని రాజుచే ననిపించుకొనుచుఁ । జను కర్ణుఁ డారణస్థలి మధ్యసీమ
మునుపు పాండవ కురుముఖ్యులయత్న । మున ఘటించిన శిలీముఖమంటపమున
శరమయ గాత్రుని జాహ్నవీ సుతుని । హరి పద ధ్యాన సహాయుఁ డౌ వాని,
ఘన విభవానురాగంబు చాలించి । తనురక్తి విభవంబు దాల్చినటాసి,
యోగనిద్ర మురారి యురగ తల్పమున । బొగొందుగతి నంపపానుపుమీఁదఁ
గనువ్రాల్చి హరినామకథలు సాతకులు । వినిపింప వినుచున్న వీరాగ్రగణ్యుఁ
గని భక్తితో మ్రొక్కి ఘనశోకవార్ధి । మునిఁగి యాహారవముఁలు చేసియతఁడు:
"ప్రకట కీర్తివిధేయ, భాగీరథేయ, । యకట నిక్షితి మమ్మరయ నెవ్వారు?
మానుగా బ్రోవవే మమతతో నన్ను! । నేను జేసిన తప్పు లిన్నియు మఱచి;
యురు సుధారసధారలొలుకు నీదృష్టి । నిరవొప్పఁ జూడవే! యేను గర్ణుఁడను."
అనినఁ గన్నులు విచ్చి యంగాధినాథుఁ । దను జేరఁ బిలిచి మంచాకిసీసుతుఁడు
ఆలింగనము చేసి, "యన్న రాధేయ! । పోలంగ వచ్చితి పొసఁగ నన్నరయ.
బుద్ధి చెప్పుదు గాక పుత్రునితోడ । బద్ధ కోపుఁడఁ గాను బగవాఁడఁ గాను.
అదియును గాక నీ యవతారవిధము । మొనల వేదవ్యాసమునిని నాకుఁ జెప్పె.
నీ తండ్రి పాండుఁడు నీతల్లి గొంతి । నీ తోడ నాప్తంబు నేఁడు చెప్పెదను.
మున్ను గొంతికి మంత్రమున సూర్యవలనఁ । గన్నియవయసునఁ గన్న బిడ్డఁడవు.
కావున నుత్తమ క్షత్రియ, నిన్ను । వే విధంబుల నెంచు వేఱుగాఁ జూడ.
ఒకమాట వినుము నే నుభయవాదులకు । సకల రీతులఁ బోరు చాలింపుఁ డనుచు
బుద్ధి చెప్పితి; వారు పోయిరప్పటికి; । బద్ధంబుగా నది ప్రతివాల్పు నీవు.
హరినహాయులఁ బొండవావలి గెలువ । హరిహర బ్రహ్మాలకైన దుర్ఘటము.
మనుజుయోధనుఁడు నీమాట గాదనఁడు; । చను మిద్వీధము సర్వజనసమ్మతంబు;
వారింపవయ్య దుర్వార సంగరము. । వీరమండల మేల వెలితి చేసెదరు?"
అనినఁ గర్ణుఁడు పల్కుఁ: "నది మున్న వింటి; । విను తాత, యేఁ బొండవేయుండ నగుదు.
ఎంత చెప్పినఁ జెప్పమేనొల్ల నిఁక । బంతంబు చెడినట్లు పార్థులఁ గలియ.
ఇంత రణంబు నాకెన్నఁడు దొఱకు? । కొంతైనఁ దీర్చెదఁ గురురాజు నెగులు.
బవరభంగి మీకిట్టి భాషలాడుటయు । సహజంబు లవి యాకు జరుగవు గాని,

ఖండింతుఁ దండింతు గొంతేయవరుల । నిండింతుఁ గౌరవ్య నిజ మనోరథము.
ఇంక రణానుజ్ఞ యిచ్చి నన్ననుపు । శంకింప వల." దన్న జాహ్నవీసుతుఁడు
ఒక కొంతతడ వూరకుండి యిట్లనియె: । "వికల కయ్యంబీవు విడువవేనియును
ఆజిసేయుము నీకు నాజ్ఞ యిచ్చితిని. । రాజు నేమఱకుము రణములో నెపుడు;
మారుతి మనరాకుమార్ల్లపై కుఱికి । మారఁ జంపెడివేళ మఱియడ్డపడుము (?)
నరుఁడు మిక్కిలి కోపి నారాచవృష్టి । గురిసినఁ బోకుమీ గుండెపట్టైన; (?)
చనుము ధర్మ్మజయేత్సంగరే." యనుచు । ననిచిన రాధేయుఁ డాప్రౌద్దెవచ్చి
కొలువు విప్వకమున్నె కురురాజుఁ గదిసి । పలికె నుత్సాహంపుభాషలు దోఁప:
"దండాధిపతి లేక ధరణీశ, మనకు । దండితో నేన యుద్ధమునకుఁ జనదు.
ఎవ్వండు గలఁడొకో యీయోధ వితతి । నొవ్వకుండఁగ రక్ష నూల్కొల్పు మేటి?"
అని విచారించి ద్రోణాచార్యుఁ జూచి । మనుజేశు వీక్షించి మఱియుఁ గర్ణుండు:
"సాక్షాత్కరించిన శంభురూపంబు । దక్షుండితండు ఎో దక్షముల నడుప!
జయమేమి బ్రోతి నిశ్చయముగానతనిఁ । బ్రియముతోఁ బ్రార్థింపు భీష్మునిమాఱు."
అనిన భూపతిలేచి యాచార్యుఁ గదిసి । తనకేలు మోడ్చి యెంతయు భక్తిఁ బలికె:
"ఖండిత రిపుధైర్య, కార్ముకాచార్య! । దండాధిపతివి కాఁదగుదీవు నాకు.
తాతల్లె తర్వాత దాయలచేత । భీతి నొందకయుండఁ బెర్చి రక్షింపు.
నీ పరాక్రమమెల్ల నెఱిపి నీవిద్య । చూపుము నీకు శిష్యుల గెల్చుకొంత!
నన్ను మన్నించి సైన్యముల రక్షించి । యిన్ని కార్యంబుల నీడేర్పు." మనుచు
జాగిలి మ్రొక్కిన జననాథుఁ జూచి । బాగొప్ప నిట్లని పలికె ద్రోణుండు:
"అట్టిద కాక మహాప్రసాదంబు; । గట్టిగా నీయాజ్ఞ గాదన నెపుడు.
కృతవర్మ యున్నాఁడు కృపుఁడున్నవాఁడు । హితశాలి రాధేయుఁడే యున్నవాఁడు.
ఏనుగాకుండిన నేమి మన్నింతు । గాన భూవర, నన్ను ఘనుని జేసితివి.
కొట్టి పాఱఁగవైతుఁ గుంతినందనుల । నిట్టిచో నీచిత్త మేను బట్టెదను."
అనిన సంప్రీతుఁడై యధిప, నీసుతుఁడు । కనక కుంభముల గంగా తీర్థజలము
దెప్పించి యాప్రౌద్దె దీపికానిచయ । మొప్పార మదిలోన నుత్సాహ మెసఁగ
భయద భేరీశంఖ [1]పటహనిక్వాణ । చయమును జయజయ స్వనమునుఁ జెలఁగఁ

1. భయద నిస్వాణ. (మూ).

బుణ్యాహవాచన పూర్వంబుగాఁగఁ । బుణ్య వేదధ్వానములు రంగుమీఱఁ,
వివిధ దిగ్దేశభూవిభులును దాను । నవనీశుఁ డాచార్యు నభిషిక్తుఁ జేసి
వరవస్త్రభూషణ వ్రజలాంఛనములు । తురగ రథేభ బంధురముగా నిచ్చి
పసయైన సేనాధిపతుల భూపతుల । వసుధేశుఁ డాచార్యు వశము చేయుటయు
విను మెల్ల యోధులు విజయము నమ్మి । మునుకొన్న సంతోషమున నుండిరధిప!
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మ్నాఁద । నెప్మాటఁ గథ చెల్లె నెఱిగింపు మనిన.
(ఈ *పుణ్యకథ నెవ్వరిల వ్రాసి చదివి । యోపిక వినిపింప నురుభక్తి వినిన
నట్టి వారికిని నూఱశ్వమేధములు । నెట్టన చేసిన నిజఫలం బబ్బి
చింతితసిద్ధి సుస్థితి భాగ్యసుఖము । నంతయు సిద్ధించు హరికథగాన.
అని యిట్లు సూర్యవంశాధీశుపేర । జనలోక రక్షాభిజన వీరుపేర
మండిత శాత్రవ మత్తభూపాల । శుండాల కేసరి శుభచూర్తి పేర
హరినామ సంస్మరణానందుపేర । శరణాగతాభిరక్షణ శీలుపేర
బ్రహ్మకల్ప స్థాస్యబవాకీర్తి పేర । బ్రాహ్మణాశీర్వాద ఫలవర్తి పేర
విభవ నిర్జిత దేవవిభుపేర శాహా । విభుపేర సకల ప్రవీణుని పేరఁ
బృథు రసోక్తంబైన భీష్మపర్వంబు । ప్రథిత విష్ణుకథా ప్రబంధంబుగాన
వ్రాయించె నింబాజి వరమతీయుతులు । మాయురే యని పలుమాఱును మెచ్చ
నిటలాక్ష పదపద్మ నిహితప్రసన్న । పటుచిత్తుఁడైన కుప్పయమంత్రిచేత.
ఎందాఁక రవిచంద్రు లెందాఁక జడధు । లెందాఁక తోలి మిన్కు లెందాఁక నలువ
లెందాఁక శైలజాధీశు సత్కీర్తి । యందాఁక నిది పూజ్యమై యొప్పుఁగాక.)
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సదయస్వరూప కాశ్యపగోత్రదీప
స్తుతిపాత్ర వల్లభసూరిసత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మ్యయనామధేయ
రచితమౌ భీష్మపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతముగా నొప్పి నైదవది.

---

* ఈకుండలీకృతభాగము తంజావూరి వ్రాయసకాండగు కుప్పయమంత్రిచేఁ బ్రక్షిప్తమైయుండును – ఈ తీరుగాన క్కడక్కడఁ గొన్నిపర్వములలోఁ జూపట్టుచున్నది. వివరములను ఈపోష్టాతములోఁ జూచునది.

ద్రోణపర్వము

(తిమ్మయ)

ప్రథమాశ్వాసము

శ్రీరత్నయుతవక్షు, సితసత్కటాక్షు, । కారుణ్యనిధి, రామ, 1కౌసల్యరామ,
కపినరు నేనానిఁగాఁ జేసి నడచి । రిపుల సాధించు శౌరీ! చిత్తగిఁపు.
జనమేజయునకు వైశంపాయనుండు । మును వినిపించిన ముఖ్యమార్గమున
నక్కథకుఁడు శౌనకాది సన్మునుల । కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె:
వర్ణాధిపతులార, వ్రతులార, మీకు । వర్ణింతు ద్రోణపర్వము కథ వినుఁడు.
శంతనుతనయుండు సమగ్రోర్వీ బడుట । యంతయు సంజయుం డాంబికేయునకు
విపిపించి మఱియు నవ్విభుఁడు దన్ననుప । నని చూడఁబోయి వృత్తాంతంబు లరసి
యరుదార నంత నేనవనాఁటిరాత్రి । యరుదెంచి యతని కిట్లని చెప్పఁదొడఁగె:

యుద్ధవిశేషములను సంజయుఁడు ధృతరాష్ట్రున కెఱిఁగించుట

"అయ్య, నీపనివింటి ననిఁ గనుఁగొంటి । నయ్యెడనైన వృత్తాంతంబు వినుము.
నియ్యాజ్ఞఁ దలమోచి నీపుత్రకుడకుఁ । జయ్యన నేఁ జన్న సమయంబునందు
సొలసి కోలలవారిఁ జూచి రారాజు । బలముల రప్పింప బ్రమసి యాసేన
తరువుగూలిన పక్షితతియునుబోలె । శరధియింకిన మత్స్యసంఘంబుఁ బోలెఁ
2బురుపాశ్రయములేని పొలఁతియుఁ బోలె । సురనదీసుతుఁ బాసి స్రుక్కుచు వచ్చి
నన్నిధి నిలిచినఁ, జాలశోకమున । విన్నన్నై తొలినాఁటి విఱుగు దలంచి
తలత్రిప్పుకొని కొంతతడవు చింతించి, । "నిలువ నెక్కడివాఁడ నేఁడు కయ్యమునఁ!
గర్ణుండు నాపట్టు గలఁడు ప్రాణమున; । జీర్ణుండఁ గానేల? చింతింపనేల?
యాతనిఁ దోడితెం." డని హస్తిపురికి । దూతలఁ బనుప సద్దూతలు వోయి:
"రారాజు పిలిపించె రమ్మయ్య నీవు; । ఘోరాజిలో నిన్న గూలె భీష్ముండు;
ఆతండు వడక నీవనిసేయ నంటి । వీతరువాత నిన్నెఱుఁగ నయ్యెడిని.
వసుమతి భటులు నీవచ్చునందాఁక । దెసలకు నోళులు దెఱచియున్నారు."
అనిన భీష్మునివార్త కాత్మలో వగచి । తన పుత్రమిత్ర బాంధవులతోఁ గూడ

1. కాశ్యప. 2. పురుషాలయము. (మూ).

నేసలఁ గొని మన శిబిరంబునకును । రా, [illegible]
యా కర్ణవదన చంద్రాలోకనము । [illegible]
యాతని యతులిత నోయ్యాన [illegible] । [illegible]
గర్ణుఁ డాతని బాష్పకణములు తుడిచి । " [illegible]
ఏ నీకుఁ గలుగుట యెన్న [illegible] ? । [illegible] :
చక్కఁడఁ గలవాఁడఁ [illegible] ; [illegible] ;
చనియెద భీష్మ [illegible] । [illegible]
కలుమంటపంబులోఁ [illegible]
బెడఁగునొ [illegible]
నెగయునూర్పుల [illegible]
గట్టియోర్పుల [illegible]
బొడగాంచి పుర [illegible] । [illegible] :
" అక్కటా ! భీష్మ [illegible] ! [illegible] !
ఆ శాత్రవులు [illegible] ; । [illegible] !
ఇంక నెక్కడికయ్య ! మక్కడిరాజ్య ! । [illegible]
అకట ! గాండీవి [illegible] । [illegible] !
అరి ఘోరలీల [illegible] । [illegible] !
నీకుఁ [illegible] । [illegible] !
పడియెనఁ బాండవ [illegible] ; । [illegible] ;
తరమిడి నా చేయు [illegible] । [illegible] ."
అనిన [illegible] । [illegible]
యంగాధిరాజు నొయ్యనఁ గౌఁగిలించి । " [illegible] !
బిరుదనై యేమను [illegible] ; । [illegible] ;
చచ్చెద [illegible] ; । [illegible] :
చెప్పెద [illegible] , । [illegible] ."
అనినఁ గర్ణుఁడు మందహాసంబు చేసి । " [illegible]
ఏమండి నృపతుల నేల చాలింతు ? । (పూని శాత్రవులను [illegible])

1. [illegible]. 2. నొరూరుచు. 3. రణంబు. [illegible].

వీటికి వలదన ? నెప్పుడు నీనాఁడ ; । మాట కూడితి వీవు మఱి విసంగాని.
ఇనుఁడదె పొడ తెంచె; నింకఁ గయ్యమున । కనుప్పుము పోయెద.” నని మ్రొక్కుటయును
బొనఁగ భీష్ముఁడు పెద్దప్రొద్దు చింతించి, । “ మనలకు నీవును మానవేనియును
బోవని నణఁచి బీభత్సుని నణఁచి । భూవరు నాజిలోఁ బూని రక్షించు.
పులి లేళ్ల కుఱుఁకొప్పున నాతఁ డుఱుకు । నిలిగి కుమార్ల్లపై నప్పు డేమఱకు.
దురమునఁ గదిసి యోధులు వీఁగునప్పుడు । తరమిడి నీకొప్పి తడవకుపయ్య.
‘అదెగెల్చి రదెగెల్చి’ రని పాఁపసుతులఁ । బ్రదశులు పొగడుచోఁ దెమలకనిలువు.”
మని బుద్ధిచెప్పి రణానుజ్ఞ యిచ్చి । యనిసిస, నుప్పొంగి యంగాధిరాజు
వివిధతూర్యంబులు వెసమ్రోయఁ గదలి । [1]నివిడిన గొడుగులనీడ నే తెంచి
మానవేశ్వరుఁ బల్కి: “ మనకింక నొక్క । సేనాధిపతిలేక సేన నూలొక్కనదు;
[2]కలఁడొకొ ? గాంగేయుగతి నాజిలోన । మలయుచు రిపుకోటి మర్దించుమంత్రి ?”
అనిపల్కి యుత్సాహ మానసాబ్జమునఁ । దనరార మఱియు నాతఁడు రాజుఁజూచి
“ అక్కట! మఱచితి నాచార్యుఁడుండె ; । తక్కి కీ వతనిఁ బట్టముఁగట్టు లెమ్ము.
దినకర తేజుండు దివ్యాస్త్రవేది । మనకు నాతఁడు గల్ల మఱి చింతయేల ?”
అనుటయు ‘ సది కార్యమా ’ సని నృపతి । గొనకొన్న వేడ్క సగ్గురుఁ జేరఁబోయి
భూరి ప్రసక్షిణంబుగ వచ్చి మ్రొక్కి । గారాము ధైర్యంబుఁ గాసరా బలికె :

ద్రోణాచార్యుల సర్వసేనాధిపత్యము

“ [3] ఆనతరిపురాజ, యాచార్య, నీవు । సేనాధిపత్యంబు సేయుంగలయు ;
పెద్దవాఁడవునీవు భీష్మునిమాత్ర ; । ఇద్దెస నుడుకార్వ నెవ్వరున్నారు ?
చేయక చేసిన సేనాధిపతివి ; । నీయాజ్ఞ కెప్పుడు నిలుచు నాబలము.
పడుచోట భీష్ముండు పౌరుషంబెల్ల । మెఱఁ గట్టుకొనిపోఁడు మీకిచ్చుఁగాని ;
తగుఁగాదె సూర్యుండు తాఁ గ్రుంకుచుండ । నిగిడిన కాంతి సగ్నికి నిచ్చుకొల్ల.
సమ్మతింపుము సర్వసమ్మతం.” బనిన । నమ్మానవాధీశు నతఁడాదరించి :
“ నీచిత్తమెట్లుండె నృప, యట్లెచేయు ; । నాచేత నైనంత నడపెద మొనల.
గాంధారుఁ డున్నాఁడు కర్ణుఁ డున్నాఁడు । సింధురాజున్నాఁడు చిక్కువనులు.

---

1. నివిరిన. 2. కలదకొ. 3. ఆనతి. (మూ).

చీకాకుపఱిచి ప్రాల్చెద శస్త్రకోటి; । [illegible] !
ఏను నేర్చినవిద్య యెన్నటికిని? । [illegible]
గనక కుంభంబుల గంగాజలంబు । [illegible]
బంచపల్లవములుఁ బంచపల్లవములు । [illegible]
సరవిఁ బుణ్యాహవాచనము సేయించి । [illegible]
మంత్రపూర్వకముగా మఱి ద్రోణుఁడు । [illegible]
ఫాలపట్టంబునఁ బట్టము గట్టి । [illegible]
యాతపత్రము నడి[1] [illegible] । [illegible]
సేనాధినాథులఁ జేతికిచ్చుట యు । [illegible]
ఆనేర్పునకుఁ దగ నాచార్యుఁ [illegible] । [illegible]
యంతకాంతకుఁ బోలి యా [illegible] । [illegible]
దురములో నభిమన్యు [illegible] । [illegible]
యంత నంతకసూనుఁ [illegible] । [illegible]
బాంచాలతనయుండు పఱతెంచి [illegible] । [illegible]
ఏనును నీతోడ నిది యెఱ్ఱింపఁ । [illegible]. " [illegible] :
" ఏమంటి సంజయా! యేమంటి [illegible]! । [illegible] !
అతని యౌన్నత్యంబు [illegible] । [illegible] ! [illegible].
ఆరయఁ గల్ల కేలా [illegible]! । [illegible] ద్రోణుఁడు [illegible] !
సూతజా! రణమింకఁ జూడకుఁ [illegible] । [illegible].
ఏనిట్లువణఁకెద నీవార్త విని । [illegible] ! " [illegible]
నాచావు తనదిగా నాత్మఁ [illegible] । [illegible]
నాతులు చేరి యన్నరనాథునకును । [illegible]
గుబ్బునఁ దెలిసి డగ్గుత్తికవెట్టి । [illegible] :
" అన్న, ద్రోణాచార్య! యకటా! నీవు । [illegible]
ప్రాకృతుండును బోలెఁ బ్రాణమిచ్చితివి; । [illegible] !
ఏమని తలఁచితో యీవునందనుని! । [illegible] !

1. యూలపు. (మూ)

ఆ యంగకాఠిన్య మా బ్రహ్మతేజ । మా యనుష్ఠానంబు లా వివేకములు
పరమేశ్వరునకైన భావన కొదవు । (దురములో నీవట్లు దునియుట తెలిసి)
నరుఁ డెంత పొంగెనో నాఁడు కయ్యమున ! । హరి యెంత మెచ్చెనో యనఘ, నీమృతికి !
గుణధామ, నీవిట్లుకూలినవెనుక । రణమంట ! యింక రారాజు నేమందు !
చచ్చినఁ గొదలేదు సంయమీశ్వరులు । చొచ్చెదులోకంబు చొరుమయ్య తండ్రి !"
అని విలపించి యిట్లను సంజయునకు : । "మనయోధు లెందఱు మడిసిరో నేఁడు ?
నలి నెందఱణఁగిరో నాతనూభవులు ? । కలన నేమయ్యెనో కర్ణునికోలఁది ?
బ్రమసి యెట్లోదిఁగెనో పన్నినబలము ? । క్రమమునఁ గయ్యమేర్పఱతుగా." కనిన
సంజయుఁడిట్లను : "స్వామి, నీమనము । రంజిల్ల నేనెట్లు రణము వర్ణింతు ?
ఆ పాండవులు గెల్చిరనవలె నాకు ; । నీపుత్త్రు జయము లేనిది చెప్పరాదు ;
జూదంబులోఁ బాండుసుతుల యోటమికి । మోదించి నేఁడిట్లు మునిగినఁ జనునె !
చెప్పెదవినుమట్లు సేనాధిపత్య । మొప్పఁబూనిన ద్రోణుఁడుప్పొంగి పలికె:

ధర్మజుఁబట్టియిచ్చునట్లు ద్రోణుఁడు దుర్యోధనునకు వరమొసఁగుట

"కురురాజ, మీ తాతఁగూల్చిన చిచ్చు । శరవృష్టి నాకెప్పద సైఁపుమీ నేఁడు.
నా బాణమహిమ లెన్నఁడుఁ జూప నీకు । నీ బలంబులఁ గాచి నేఁడు చూపెదను.
అనఘుండు కృపుఁడుండ నటుకర్ణుఁడుండ । నను పెద్దచేసి, సేనలకు నన్నిటికిఁ
బతిఁ జేసితివిగానఁ బరితోషమయ్యె ; । హితమతి వరము నిచ్చెద." ననిన :
"పాండవాగ్రజు నాకుఁ బట్టి తే చాలు । నొండొల్ల." ననియె నా యుర్వీశ్వరుండు.
అడిగిన మదిస్రుక్కి యప్పీకారంబు । వెడలనీక గురుండు వెడవెడ నవ్వి
దుర్యోధనునిఁ బల్కె దొరలెల్ల వినఁగ : । "కార్యంబు గానక కపన నాడితివి ;
అతనిఁ బట్టఁగ నీకు నయ్యెడి దేమి ? । అతివేగమునఁ జంపుమననేరవైతి ;
వేమిసేయంగ నీవిట్లు దెమ్మంటి ? । పేమర్మ మెఱిఁగింపు మెఱిఁగెద." ననిన :
"ఏ నేలచంపింతు ! నింత మూఢుఁడనె ? । చానేల యిచ్చు నచ్చట శౌరి యతని ;
నీదైనకడిమి నా నృపుఁ దెత్తునేని । జూదమాడింతు నిచ్చోఁ దొంటియట్లు.
సౌబలుఁ డున్నాఁడు జయసిద్ధి గలుగు । నీబుద్ధిఁ దెమ్మంటి నెఱుఁగు ధర్మజుని."
అని కౌరవేశ్వరుండాడినమాట । విని : "క్రీడియున్న నవ్విభుఁ బట్టగాదు ;

ఆపార్థు నెక్కొన్న నని నుండనీక । పాపుము తోలఁగ నాప్రతిన చెల్లింతుం.
సాగరోదక మెల్లఁ జల్లిన పిదప । సోగముత్యము దేర సులభమైనట్లు,
సరి నుగ్రగోచులు శాంతిపొందుటను । నరుణబింబము చూడ సలభమైనట్లు,
నిజమంత్ర మహిమ లన్నియు జాఱఁ జూచి । ద్విజుఁ డిక్కృతినేయుఁ దివిరిన యట్లు
ఒక్కచోటికిఁ గ్రీడి యొదిగినఁ జాలుఁ । జిక్కరా." జనిన నాక్షితిపాలుఁ డలరి
యతి శౌర్యుఁ డాచార్యుఁ డాడిన ప్రతిన । చతురంగ సేనలోఁ జాటంగఁ బనిచి
యనుపమోత్సాహుఁడై యాచార్యుఁ బలికె: । "మునులు దీర్థపు గాక మొగ్గరంబునకు;
జలజాప్తుఁడుదయించి జామున కెక్కఁ; । బలిమిఁ దాఁకుఁడుగాక పాండుసందనుల."
అనిన ద్రోణుఁడు విని యర్థిదేలెక్కి । ఘన తూర్యముల మ్రోత గగనంబు గప్ప
క్షితిపులు సేనలు సేనాధిపతులు । నతివేగఁ గూడిరా నాజికి వెడలె.
కౌరవసేనపైఁ గలువాన గురిసె; । వారణంబులు మ్రొగ్గె; వాజులు క్రగ్గె;
పడగలన్నియుఁ జిక్కుపఱచె వాయువులు; । పిడుగులు పడఁజొచ్చెఁ బృథివినెల్లెడల;
గురుని కెక్కెము మీఁద గూబ కూర్చుండె; । సారిది నెత్తురువాన చోద్యమై కురిసె.
కోఱగాని శకునముల్ కురుసేనలోనఁ । దఱుచైన వెఱవక దండనాయకుఁడు
శాకట వ్యూహంబు సంధించె: నందు । నాకర్ణుఁ డొప్పారె నగ్రభాగమున;
వానికి ముందట వాజివైభవము । గానుపింపఁగ నిల్చె గాంధారరాజు;
చెచ్చెరఁ గాళింగ సింధులఁ గూడి । వచ్చె విశర్ణుండు వలపటిదెసకు;
జానొప్పఁ గృతవర్మ శలవివింశతుల । తో నిల్చె దాపట దుశ్శాసనుండు;
చిత్రసేన సుశర్మ శిబి సూరసేన । ధాత్రిపు లంతంతఁ దను జుట్టికొలువ
ద్రోణునిమాటున ధూమకేతువన । రాణమిమాఱఁగ నిల్చె రాధాజు నడుమ.
అంత నంతకసూనుఁ డటమున్న గురుని । వింతలాగు ప్రతిజ్ఞ వేగుచే నెఱిఁగి
యింద్రసూనున కది యేర్పఱించుటయు । సాంద్రపుభక్తి సంజలిచేసి యతఁడు:

ద్రోణుని ప్రతినకు వెఱవవలదని యర్జునుఁడు ధర్మజునకు ధైర్యముగొలుపుట

"ఉర్వీశ, నే నీకు యుద్ధరంగమున । సర్వాంగరక్షయై చనుదెంచుచుండ
గురుఁడేల గురుఁగన్నగురుఁడు వచ్చినను । గురుసింహా, నిను బట్టుకొన నెట్లువచ్చు!
నాకులు నోపరు ననున్ను బాప; । వ్యాకులమే!" లన్న వసుధేశుఁడలరి

దుందుభిపటహాది తూర్యముల్ మొరయు । నందఱుఁగొనుచు ఘోరాజికి వెడలి
పక్షి బొగుస నేన వన్నింపుచోట । నీక్షింప ముందట నింద్రజుఁడొప్పె ;
ఆతనికెలన నేనాధినాథుండు । హేతి జాల జ్వాల లేర్పడ నిలిచె ;
మారుతి గవఱఁ గుమారవర్గంబు । వీగులు విరటాది వితతబంధువులు
దండాధినాథులుఁ దక్కటి నృపులు । మెండుగా విడిసిరి మెఱసి యెల్లెడల ;
గాంభీర్యమునకుఁ దగంగ ధర్మజుఁడు । సంభృత బలుఁడొప్పె సైన్యమధ్యమున.
ఈరీతి వ్యూహంబు లిగువాగుఁ బన్ని । పోరాడఁ దొడఁగి ; రప్పుడు దివినుండి
కనుఁగొనుచుండిరి గరుడ గంధర్వ । ముని సిద్ధసాధ్యులు మొనలైనవాగు.
అప్పుడు బిట్టార్చి యతి ఘోరధూళి । యుప్పతిల్లఁగఁ దాఁకి రుభయసైన్యములు.
'పొడు పట్టు పొరిగొను పోసీకు పొదువు । మకు కొట్టు' మనుమాట లఖిలంబు నిండ
సకల దిక్కుల నస్థిశకల కపాల । శకటాంగములు ద్రెవ్వు చప్పళ్ళెసంగ
ఘనతర శస్త్రాస్త్రఘట్టన నెసఁగి । యనలకణంబు లాహవభూమి నిండ
హుంకారములతోడ నుబ్బులతోడ । జంకెలతోడ నిశ్శంకఁ బోరాడ
నా మహాసేనలో నాచార్య రథము । నేమిఘోషము గల్గి నేల చించుచును
ఆకాశమునఁ బక్షి కడ్డంబు లేక । గైకొని చరియించుగతి యచ్చుపడఁగఁ
గరి దాఁకి పిఱుగక, గదఁ జక్కనడక, । యెరుతేరి గదలక, యూనంబు గాక
సెగ నొగ బెళుకక, చెనకి చేయూక, । మగుడుట నిగుడుట మహిఁ గానరాక
చరియింప గురుసిచేఁ జదియు తేరులును, । ధర వక్కలైవ్రాలు దంతావళములుఁ,
దుత్తుమురై ధరఁ దొరుఁగు నశ్వములు, । మొత్తమునై త్రెవ్వి మొగ్గు కాల్బలముఁ,
బడియెడు దొరలునై పాండవసేన । తడఁబడఁదొడఁగియు ధైర్యంబుకలిమి
గురుని మార్కొని యేయు గుంపులుగట్టి ; । పరఁగి పాఱియు నిల్చు ; బైఁబడి వ్రేయు ;
నెడ త్రెవ్వియును గూడు నెదిరించు నొంచు ; । నడఁపరాకయుఁ ద్రోచి నడచుఁ గయ్యమున.
అప్పుడు గగనమధ్యమున మార్తాండుఁ । డొప్పార, ధర్మజుఁ డొక్కింత యలిగి
'యడ్డపెట్టుఁడు గిట్టుఁ డాచార్యు' ననుచు । నొడ్డుకర్తకుఁ జెప్ప నొదుఁగక యతఁడు
కవ్వడి తోడుగాఁ గలశేజుఁ దాఁక । నవ్వడి పొడగాంచి యఖిలకౌరవులు
వసుధాధిపుని యాజ్ఞ వారిపైఁ బడిన । నెసఁగి పార్థుబలంబు నెక్కొ ; నెక్కొనను
ఆజి ఘోరంబయ్యె ; నందు నంగాధి । రాజుతో విరటుఁ డుగ్రతఁ దలపడియె.
మహిత శస్త్రాస్త్ర భీముఁడై న రణము । సహదేవునకుఁ గల్గె శకునితో నప్పుడు.

అనుపమభుజవీర్యుఁడగు వివింశతికి । ననిలజునకు నయ్యె నతిఘోరరణము.
పొనర శిఖండికి భూరిశ్రవునకు । ఘనపరాక్రములకుఁ గలిగెఁ గయ్యంబు.
నవకోపమున శల్యునకు నకులునకు । బవరంబు గలిగె నప్రతిమరౌద్రమున.
ఆకీర్ణశరముల ననువిందుతోడఁ । జేకితానున కప్డు సిద్ధించె రణము.
హైడింబునకుఁ గల్గె నయ్యలంబుసుని । తోడ మాయాప్రౌఢి దొరయు రణంబు.
పెనఁకువ గుణఘోష భీషణంబగుచుఁ । దనరె సుశర్మ సుత్రామసూనులకు.
ధీరతఁ గృపునకు ధృష్టకేతునకు । ధారుణి యుద్రుమవంగఁ దలపాటు గలిగె.
చతురవిక్రము లిట్టిసందడిలోనఁ । గృతవర్మయును సాత్యకియుఁ దలపడిరి.
పగ దెగవలెనని పాంచాలపతియు । భగదత్తుఁడును దలపడిరి ఘోరముగ.
అట్టి సంకులమున హయహేషితములు । ... ...
రౌద్రంబులైన వారణబృంహితములు । ఛిద్రితదిశలైన శింజినీధ్వనులు
నుర్వి కోర్వఁగరాని యుగ్రహుంకృతులు । సర్వభూతాట్టహాసంబుగఁ జెలఁగె.
నింగిని నొరసిన నెత్తురుటేరు । సంగరంబునఁ బాఱె జగతి కెంపెసఁగ.
అంత దుర్యోధనుఁ డభిమన్యుఁ దాఁకి । వ్రంతగా నొకకోల వక్షంబు నాఁటి
నఱిమి యొండొకకోల నారి ఖండింప, । నెఱచిచ్చుగతి మండి యింద్రపౌత్రుండు
వేఱొక్కశింజిని వింట సంధించి । పాఱమ్ముఁదొడిగి యప్ప్రభుసూతుఁ జంపి
రథికుపై నట్టిమార్గణమె సంధింప । రథవేగమున జయద్రథుఁ డెడసొచ్చి
యిలఁ దేరు కుప్పగా నిరుసులు నఱుకఁ, । బలకయు నడిదంబుఁ బట్టి యజ్జోదు
సైంధవు తేరెకి జవమొప్ప దాఁటి । సంధించి హరులతో సారథిఁ జంపె.
వెన వాఁడు గదఁ దన్నువ్రేసెను ; వ్రేయ । నసిదట్టి మూర్ఛతో నాతనిఁ గొట్టి
తలపట్టి యీడ్చునంతట శల్యుఁ డెఱిఁగి । యలయక నకులుతో నాజి చాలించి
గదగొని యాత్రోవఁ [1]గదలినంతటనె । మదిలోన వివరించి మారుతాత్మజుఁడు
నెటుపోదువని తాఁక నిరువుర కపుడు । పటుగదారణమయ్యె భటు లోలిఁ జూడ.
వూఁపులుఁ జూపులుఁ బొనఁగఁ గ్రుంగుటలు । డాపులుఁ ద్రోపులు డాసి వ్రేయుటలు
నలపులు సొలపులు హస్తలాఘవము । లలి వాట్లు పోటులు నందుఁ గ్రందయ్యె.
ఒంటికొమ్ములతోడి యుక్షద్వయంబు । గెంటక పోరాడు క్రియ నల్లు పోరి
యల్లుండు మామయు నన్యోన్యహతులఁ । ద్రెళ్లి మూర్ఛిల్లుచో ధృతిఁ గృతవర్మ
మద్రేశుఁ గొనిపోయె మారుతి [2]విగత । నిద్రుఁడై గదఁబూని నిలు నిలు మనఁగ.

1. గదలెడు గదలు. 2. వినఁగ. (మూ).

అంతఁ బొండవసేన లాభీమసేను । నెంతయుఁ బొగడుచు నెసఁగు ధైర్యమున
నొత్తుక నడవ, దుర్యోధనాదులును । మొత్తమై కవిసి యమ్ముల నిల్వలేక
వెనుకకు వీఁగుచో, వీక్షించి ద్రోణుఁ । డనుపమకోపుఁడై యపరాహ్ణవేళ
ఘనసేను వృషసేనుఁ గర్ణునిసూను । ననిఁ బొండవులకు ప్రేఁగై పోరువాని
వీడు బంక్షానని వినుతించి రథము । వాఁడిమి నతని సవ్యంలికి దాఁటించి

ద్రోణుఁడు పాండవసైన్యముపై విజృంభించుట

నలి నెదిర్చినవాని నకులనందనుని । బలిమి శతానీకుఁ బొడుంగఁగొట్టి,
తఱిమి వెండియుఁ దోడి ద్రౌపదేయులకుఁ । జుఱుచుఱు వేడినిఁచూసి స్రుక్కించి,
గతదయ యవన కేకయ వీరభటుల । శతసహస్రులఁబట్టి చట్టలువాపి,
పఱతెంచి తాఁకిన పాంచాలసుతుల । నఱువదియార్వుర నందంద మెదిపి,
సైన్ధింబుసేనల నసురనాయకుల । వేడుకఁ బదునాల్గువేల నుక్కణఁచి,
వికటంబుగాఁ దగ వెల్లి బాణముల । నకలంక రిపుచక్ర మాక్రమించుచును
ఇభకుంభ శకటాంగ హేమకిరీట । సుభటాశ్వపటలంబు చూర్ణంబుగాఁగ,
గరళాగ్నికణములు గ్రక్కెడు శివుని । వెరవున శరములు వెదచల్లుకొనుచు
నరిసేనవిచ్చి యయ్యగ్రభాగమున । నరదంబుఁజోఁ బొండవాగ్రజుఁ గాంచి
పైపడి యతనిచాపముఁ ద్రుంచివైచి । యేపుమీఱిన దృష్టి నిషువులు గురియ
సుకుమారు లాధర్మసుతు చక్రరక్ష । ప్రకటించు నృపతు లేర్పడ ద్రోణుఁ డాఁకి
నిమిషమాత్రము పోరి నిలువక పడిన । గమికొని ద్రోణుఁ డక్కొంతేయుఁ గదిసె.
అత్తఱి దొరలెల్ల నతని కడ్డంబు । సొత్తెంచుటయు వాఁడిచూపులఁ జూచి
నకులుని నాలుగు నారాచములను । నకులాత్మజుని నైదు నారిసంబులను
విరటుని దొమ్మిది వేఁడితూపులను । బరువిడి సాత్యకిఁ బది సాయకములఁ
బవమానతనయుని బాణాష్టకమునఁ । దవిలి, ధృష్టద్యుమ్ను దశవిశిఖములఁ
దూలించి వెండియు దొరలను నేసె. । ఆలోన ధర్మజు నతఁడు డగ్గఱిన
నడరి యు[1]గంధరుఁ డనురాజు గురున । కెడసొచ్చి పోరాడి యిసుమునై కూలె.
శీఘ్రత నారీతి సింహసేనుండు । వ్యాఘ్రదంతుఁడుఁ బోరి వసుమతిఁ బడిరి.
'అదె పట్టఁ బట్టె ద్రోణాచార్యుఁ డధిపు; । నదె తీరెఁ దీరె నాయన బాస' యనుచు

1. గాంధారు. (మా).

అర్జునుఁడు ద్రోణునాఁగి కౌరవసైన్యము నుఱుమాడుట

భటులొక్కమోఁతగాఁ బలుకఁ గల్పాంత । చటుల మేఘారంభ సంరంభలీలఁ
గపికేతు ఘనరావ గాండివారావ । విపుల శంఖవిరావ విక్రనుక్రీడ
భ్రూభంగ విభ్రమాస్ఫుత ముఖోద్దాను । శోభి దివ్యకిరీట సురుచిగస్ఫుగణ
నద్భుతక్రోధియై యచ్చోటఁ గ్రీడి । యుద్భవించినమాడ్కి నుగ్వీశునెదుట
సమ్మేలిమ్మలఁ గప్పి యాచార్యుతనువు । గ్రమ్మిన బహుబాణగ్రంథిగాఁ జేసి
ముట్టడ విడిపింప, మున్నాడి యొకనిఁ । బట్టఁ బదుండ్రుగాఁ బఱచి కౌరవుల
శాతాస్త్రముల ముంప, జడియక నగుఁడు । నేతువుదెగి పాఱు చెరువునుబోలె
హత్తిన హరిసహాయత్వ మేర్పడఁగ । నెత్తిన రణభూమినెల్లఁ దా నగుచుఁ
బదియు నూఱును వేయి పదివేలు లక్ష । పదిలక్ష యొకొక్కభటు నుచ్చిపోవ
విశిఖప్రవాహంబు వెడలించునపుడు । పిశితపుఁ బంకంబుఁ బ్రేవు పంకంబు,
తలపుచ్చె గుదులు రక్తంబుల నదులు, । నలిఁగొవ్వు నసలు బొణమ్ముల యిసుమును,
బాతితధ్వజములు బహుళాస్థిరజము । లాతపత్రలవంబు లాహారవములుఁ
దొట్టినపునుకలుఁ దొడవులతునుక । లిట్టలంబుగ నాజి నెల్లను బర్వె.
అంత [1]నీశరవార్ధి యపరాబ్ధి మింగు । నింతట నిటఁ జొత్తు నే నన్నయట్లు
దినపతి గ్రుంక, నత్తీవ్రాస్త్రతిమిర । పునరుక్తి భావమై పొడసూపెఁ దమము.
అప్పుడు కురుయోధు లట సైన్యవృత్తిఁ । దప్పి పాటిసవారిఁ దగఁ గూడుకొనుచుఁ
బటియును సేనాధిపతియును ద్రిప్ప । నతిరయంబునఁ బోయి రావాసమునకు.
అట మందుభులు మ్రోయ నార్పులుసెలఁగఁ । బటుజయోత్సాహులై పాండవబలము
విజయునిఁ బొగడుచు విజయునేవించి । నిజనివాసములకు నెమ్మితోఁ జనిరి.

ద్రోణుని ద్వితీయదివస యుద్ధము

గురుఁ డంత మఱునాఁడు కోపంబు సిగ్గు । బెరయ సల్లనఁ జేరి పృథివీశుఁ బలికెఁ:
"క్షితివ, నీ కే మున్ను చెప్పితిఁ దెలియఁ; । బ్రతిన చెల్లదునాకుఁ బార్థుఁ డుండఁగను.
అతనినొక్కనిఁ బాపు మంత నే ధర్మ । సుతునిఁ బట్టెద నేఁడు సురలజ్జపడిన.

---

1. నిశారాబ్ధి. (మూ)

కలఁడొకొ మనలోన గాండీవధరునిఁ । దొలఁగఁ దోలొక్కనిపోవు దొర కయ్యమునకు!
నతఁడు నావాఁడు పొ.” మ్మనిన సుశర్మ్మ । పతిసమ్మ్మఖమునఁ జాపముఁ దానునిలిచి
“ నను బంపు ధాత్రీశ, సరునిఁ బొపుటకు । సనయంబు నోపుదు నాజి నిల్పుదును.
ఘోరాజిలోనఁ దోడొక్కని చన్నఁ పిదఁప । నూరక సరుగెల్తు నొండొని చత్తు.
చావక గెలువక చనుదెంతునేని । భూవర, విను నాదు భూరిప్రతిజ్ఞ.
వెరవేది మధువు(దానినవాని గతికి । (శరణార్థిఁ జేపిడి చనువాని గతికిఁ)
జనువాఁడ.” నని యగ్గి నాక్షిగానాడి । తన మూఁకుకోట్ల రథంబుల దొరల
మగఁటిమిఁ గేరళ మూళన ద్రవిళ । మగధ కాశ్మీర భూమండలాధిపుల
నెట్టన నారాయణీయ గోపకుల । గట్టి మొత్తంబుగాఁ గైకొని మ్రొక్కి
విభుఁడు ద్రోణుఁడు వేట్కఁ వీడ్కొల్వఁ గదలి । త్రిభువనంబులు భీతిఁ దెమలనార్చుచును
గౌంతేయు సేన డగ్గఱఁ బోయి నిలిచి । యొంతయుఁ బనఁ ‘గిరీటి!’ యని పిలిచి
‘చూత మేఁ బిలిచిన-చోటి కొక్కఁడవు । నేతేర నోపుదో యొక్కటిఁ బోర?
నిన్ను నేయుటగాని నేరుపుగాదు ; । నిన్ను వ్రాల్చుటగానినెఱి కీర్తిగాదు ;
గోగ్రహణమునాఁడు కురుసేన నొంటి । నిగ్రహించిన నీవు నేఁడు రావలయు ;
నోపకుండినఁ జెప్పు మొకమాట.” యనినఁ, । గోపశోకము లాత్మఁ గొసరనర్జునుఁడు
యమునానునకుఁ(మొక్కి : “ యక్కటా ! నిన్ను । విచుతులు పట్టెము విధమీవిధంబు;
తను చావులకుఁ దెగి దాయలు పిలిచి ; । రమరంగ దీని కెయ్యది యుపాయంబు?
చెదరక నిన్ను గాచెదసన్న నాకుఁ । బొదివి వైరులు పిల్వఁ బోకుండరాదు ;
పోదునో!” యనుటయు భూపాలుఁ డలికి : । “ ఏ దిక్కుఁ గలదని యేఁగెదు నాకు?
నీవు గల్గఁగఁ దప్పి నిన్నాటి చావు ; । వావిరి గురుఁ గావ వశమె యేరికిని?
రాధేయ శల్యుల రణమెఱుంగుదువు ; । క్రోధి యశ్వత్థామ గుణమఱుంగుదువు ;
భగదత్తుఁ డనువాని బలిమెఱుంగుదువు ; । పగలులో మనసేన పాటిఱుంగుదువు ;
ఏసుని భొమ్మ్మందు నిపుడు ని.” న్ననిన । నా మానధనుఁ డొక్కయనువు చింతించి
కౌంతేయుఁ బతిఁ బల్కెఁ గరమునఁ జూపి: । “ చింతింపకుము సత్యజిత్తుండు వీఁడె
పాంచాలకుండు దోర్బల ధురంధరుఁడు । నించిన రణములో నిను గాననోపు ;
జయమేది యితఁడాజిఁ జచ్చినఁగాయుము । భయ మొప్ప మతిభొమ్మ్మి రణమాసపడక.”
అనుటయు నొడఁబడి యర్జును సనిచి । జనపతి సంగరస్థలిఁ జేర నడిచి
దండాధిపతిఁ జూచి ‘తగఁ దీర్చు గాక । మండలార్థంబుగా మనసేన’ ననఁగ

నతఁ డట్ల కావించె; నంతఁ గౌరవులు । సోమకులు [illegible]
కలశజు పనుపున గారుడ వ్యూహ । [illegible]
కురుభూమి యూథుల కూటువ ప్రజలు । [illegible] ;
వెలయ నశ్వత్థామ విందానుపింఛ । [illegible] ;
కురురాజు తమ్ములుఁ గొండదుదొరలు । [illegible] :
వెన్నున సమరిరి వివిధ దేశేంద్రు ; । [illegible] :
'పగదీర్తు నే' నని పంతంబు [illegible] । భగదత్తుఁ డేనుఁగు [illegible]
ఈ రీతి జోకమై నిరువాగుఁ గదిసి । [illegible]
గంగయు యమునయుఁ గలిసి కల్లోల । [illegible]
గలిసి పోరాడుచోఁ గలశజుఁ జూచి । [illegible] :
"బ్రాహ్మణుచేఁ బట్టువడి పోవ [illegible] । [illegible] !
సత్యజిత్తుఁడు నీవు శైనేయు భీము । [illegible] కావుఁ." డనిన
"వారలీ పనికెంతవారు నాచెంత । నో రాజ, ననుజూడు యుద్ధమధ్యమున ;
సత్యజిత్తుండేల ? శైనేయుఁడేల ? । నన్య మెవ్వరు నేల ? శంక యే ?" యనుచు
ద్రోణుపై ద్రుపదపుత్త్రుఁడు బిట్టుగవియఁ । బ్రాణాంతకుని [illegible]
పెలుతెరువునఁ దేరు వే పంచి యతని । యురు సేనఁ జెండాడు [illegible].

అర్జునుఁడు సంశప్తకులపైఁ దలపడుట

అటఁ గ్రీడి ధర్మరాజట్లు తన్ననుపఁ । [illegible]
[1]సంశప్తములు పల్కి [2]చనుదెంచి తట్టి । సంశప్తకాఖ్యులఁ [illegible]
హరితోడనిట్లను: "నదెకంటె దేవ ! । [illegible] ;
అన్నఁ బాయుట నాకు నగుదయ్యెఁ గాక । [illegible] !
త్రిప్పుదు రథములు దివ్యాస్త్రసృష్టిఁ । గప్పుదు దశ [illegible]
బఱపుము రథ." మని భక్తితోఁ జెప్ప । [illegible]
ఇలరోహణాద్రికి నెనయైన రథము । వెలయ [illegible] దోలుచుండియు,
నెప్పుడు తునిసెనో యెఱుఁగరాకుండ । నప్పుడు మూఁడు వేలరథంబు [illegible] ;

1. సంశోపములు. 2. చనుదేరఁబట్టి. (మూ)

గజలక్షయును నేలఁగలసె ! గుఱ్ఱములు । నిజముగా నాకికోటి నీఁదెయ్యో జూడ.
పదివేల సుభటులు పాండవాస్త్రములఁ । జదియుచో నప్పుడు సుశర్మ భీతిలక
దొరలతో నటు మంగ దురము బొణాగ్ని । పరిచుంబి తాస్త్రమై బహుభంగిఁ బరఁగె(?)
అందు నందఱు నూఱు నాగును వేయి । క్రందుకోలల నహీనకణములతోన
హరి హరులను గ్రీడి నాతపత్రంబు । హారికేతనముఁ గప్ప, నప్పార్థుఁ డలిగి
వికటాస్త్రముల వైరివిశిఖంబు లణఁచి । సకలమోధుల సస్త్రజాలనిరోధార్చి
విచ్చుచుఁ బొదువుచు వివిధచూర్ణములు । నిచ్చుచుఁ ద్రచ్చునో, నాగుఁ బోరాడి
లయముగాని జయంబు లవమైన లేని । భయముసఁ బాఱుచోఁ బలుకె సుశర్మ :
" పాఱక నిలువుఁడు బలులార ! మేర । మీఱితి రెటఁబోదమె మీభాగ్యములెల్ల ?
ఇతఁడింతవాఁడని యెఱుఁగరే మొనల ? । గతశంక నెందుఁ బోఁ గలదింకమనకు ?
[1]ఎగిరెడు విశిఖంబు లెఱుఁగఁ డీతండు । తగమనుష్యుఁడుగాని దైవంబు గాఁడు ;
పొడువుఁడు పొడువుఁడు పోనీకుఁ." డనుచు । నడలించు నారాయణాఖ్య గోపకులు
పదివేవు రాహవప్రౌఢిమఁ దిరిగి । యదువంశ విధుసంశు సమ్ములు ముంప,
మయుఁడు మున్నిచ్చిన మాయాశరంబు । నియతి స్రక్కునుఁడు సంధించియమ్మోఁక
లక్షించియేసిన, లలినొకఁడొకని । కీక్షింప వేగ్యలి యింద్రజా డగుచుఁ
దోఁచిన, దమలోన దొమ్మిగాఁ బోరి । యా చతుర్భుజు లిల్లి గదుములు నవ్వ.
అట నందు హతశేషు లర్జునుఁ గదిసి । యట నటనీడ్చుచో సమ్ములవాన
యంచిత నరమేఘు మచటు మిక్కిలియు । వంచిన హాతులై రి వార లాక్షణము.

సంశప్తకులెల్ల రొక్కుమ్మడి సర్జునుఁ బొదువుట

అంత నల్లఁ ద్రిగర్త లక్షల సంపీరు । లంతంత నిక్ష్వాకులట శిబిసతులు
మాకియుఁ గేరళ దుండి మాళిక మగధు । లరవాయి గొనక నాహవసమునఁ జొచ్చి
హరివాఁడు నడవాఁడు నరదంబువాఁడు । కరివాఁడు గదవాఁడు భిడ్డగువాఁడు
నసివాఁడు లగుడివాఁ డాశక్తివాఁడు । ముసలంబువాఁడన్నె ముసురు గ్రమ్మినను,
బహుళ [2]దుర్వాసంకుర శూల పత్రపుష్ప । విహితవిష్ణ్వర్చుఁడై [3]పెనుసొండె సరుఁడు.
పోయెఁగ్రీడి యడంగిపోయె నసంగ । వేయు విభఁజుల వినువీథి [4]నెగసె.

---

1. ఎగరెండు ... లెఱుఁగనోయితఁడు. 2. దుర్వాసంద. 3. వే పొంది. (మూ).

కాలుచేయాడ వెక్కస మువ్వాడగుచు । నా లోకనాయకుం డర్జును బిలిచి,
"నాయన్న, నరుఁడ, యున్నాఁడవే బ్రదికి! । యేయుక్తిఁ బాయుద మీ సంకటమును?
కరమున నన్ను జక్కము దాల్పనీవు; । పరుల కెవ్వా రడ్డపడియెదువారు?
పలుకవే! యొకమాటు భయమయ్యె." ననిన । నలపువంగ్రీడి 'యేమీ!' యని పలికి
యనిల బాణంబున నాసంకటంబు । మును [1]పుచ్చి కూడినమునుము [2]విప్పంగ
రథముచెక్కలు గాఁడి రక్తంబు పడిపి । పృథివిఁ గూలిన యశ్వబృందంబు గలిగి,
చదిసి యమ్ములువచ్చి సందులఁ బడినఁ । గదలనేరని బండికన్నులు గలిగి,
యొకతేరు వాఱంగా నొరసుల్లు నచ్చి । యొకతేరు తునుకలై యొఱగుట గలిగి,
కూలురూపును దన్నుకొనియెడురూపుఁ । బోఁబ్రదెవ్వెడురూపుఁ బోరలెడురూపు
రూపుదప్పినరూపు చూపింప వికృత । రూపమై యొరలెడి రూపును గలిగి
యరులు గీడ్వడి; యంత నక్కడ గుగాఁడు । వెరవొప్ప నాజిష్ణు విఘ్నులు లేక
యొదుగంగ రిపుసేననొత్తుచో, వారు । సదలించి [3]నిల్వఁ బో రతిఘోరమయ్యె.
అందు మహారథు లతిరథశ్రేష్ఠు । లందలి సమరథు లిట నర్థరథులు
క్రోధాగ్ని వెసనొక్కకొలఁదులై పెనఁగి । నాథరాధూళి యాకాశాగ్రంబు బ్రాఁకి
తనకుఁగాఁ బ్రదెవ్విన ధారుణీధవుల । ననుపఁబోయిన ధాత్రియున బిట్టువచ్చి
కరి ఘటా భటకోటి ఖడ్గరక్తములఁ । బరిలూనమయ్యె నేప్పడియుండె మింట. (?)
తక్కక కురురాజు ధర్మజుమీఁద । నెక్కనిమ్మన సేన లెక్కను వడిని.
అరయఁ గాల్బంటుపై హరి, హరిమీఁదఁ । గరి, కరిమీఁదఁ బొంకఁగఁ దేరు వాఱ
మ్రగ్గు, మ్రగ్గినఁ బోకమఱియుఁ [4]బైఁబడును; । అగ్గలించి బలంబు లాహవకాంక్షఁ
దేరులు మ్రోల్లునై ధృతిద్రెవ్వ రథికు । లారయఁ బ్రాలుకు రవ్వలి తేర్ల.
ఆయుధంబులు దీసినప్పుడు పరుల । వేయుభంగులతోడ వ్రేయుకాల్బంట్లు,
నెమ్మి మాంసము క్రొవ్వు నెఱసి రక్తములు । నుమ్మలించిన [5]చోట నొఱగు గుఱ్ఱములు,
కరియూథములు త్రొక్కి కాన్పింపరాక । దొరసి యా పంకంబుతో మెట్టువడును.
వదలి పీనుఁగులెల్ల వరదఁబో రక్త । నదులు వాఱిన నేల నలి నాశనంబు
ఎఱ్ఱనికెంధూళి [6]యెగసిప్రాలంగ । నిట్టింకు[7]లింకె నయ్యెడ యుద్ధభూమి.
వీరహోపోల్లాన వివశ భావమున । నారాజ భటరాజి యట్లాజిసేయు

1. విచ్చి. 2. విప్పనఁగ. 3. నిల్చుచో. 4. బైపైల. 5. తొంటి. 6. వెసఁగి. 7. లింకినయుద్ధ మధ్యమున. కెడు, (మూ)

నమ్రతాఁకని మేను, నసివోని రథము, । సొమ్మవోవనిబంటు, సొలుగని హయము,
ప్రక్కవాఁజనివిల్లు, పడఁ[1]గని గొడుగు, । నిక్కదప్పని జోడు, నీల్గని గజము,
పొడిగాని కత్తియుఁ, బొలియని తలయు, । నిడియని టెక్కెంబు, నెసఁగని ధూళి,
పడని బొమ్మిడికయుఁ, బరివోని గదయుఁ । దడవిన నాసేనఁ దఱచు లేకుండె.
అంత ద్రోణుఁడు పాండవాగ్రగుఁ బట్ట । నెంతయుఁ గదియుచో, నెలుఁగిచ్చి చొచ్చి

సత్యజిత్తు ద్రోణు నెదిర్చి మడియుట

సత్యజిత్తుఁడు సవ్యసాచి పెన్నద్ది । సత్యంబుకలిమి నాచార్యునిఁ దాఁకి
తూపుల సరదంబు ద్రోచిరాకుండ । నాఁపిన, మెచ్చి యయ్యతిరథోత్తముఁడు
విలుద్రుంప, వేఱొక్క విలుదాల్చి యతని । నలుగులఁ బెట్టుచో, నతనిబంధువుఁడు
విలసితోత్సాహుండు వృకుఁడనువాఁడు । తలమీఱి కలశజుఁ దాఁకియుగ్రతను
బాణాంబురాశి ముంపఁగ, ద్రోణుఁ డతనిఁ । బ్రాణంబుతోఁ బాపెఁ బటువిశిఖమున.
అంత నొండొకచాప మూని సత్యజిత్తు । కౌంతేయసేనకుఁ గడిమిరాఁ [2]దాల్చి
చిత్తజల్లునుబోలెఁ జిత్ర[3]మగునటుల । [4]మొత్త మౌ ద్రోణాంగములు నిండనేయ,
నా సత్యజిత్తుతో నాచార్యుఁ డపుడు । చేసిన కయ్యంబు చెప్ప నచ్చెరువు.
తనువైన ధనువైన ధౌరేయమైన । దోసనైనఁ బెసనైన దోకిసనైనఁ
గరమైన నురమైనఁ గంకటంబైన । నిరుసైన శిరసైన నెమ్మొగమైనఁ
దాఁకనిబాణ మద్ధరయందు లేదు ; । కాఁక యేమనిచెప్ప ఘటికాద్వయంబు !
అంత ద్రోణాచార్యుఁ డా సత్యజిత్తు । నంతకుఁ గూర్చిన, నాత్మలో నులికి
తమ్మునివాక్యంబు దలఁచి ధర్మజుఁడు । ముమ్మరంబగు భీతి మొనలెల్లఁ గడచి
పాఱుచో, వెనువెంటఁ బాఱు నా ద్రోణుఁ । జీరుచుఁ బాండవసేనాధిపతుల
మరణంబునకుఁ దెగి మలసి మార్కొనిన, । ‘ శరణంబు వీరి కెచ్చటి ’ దని గురుఁడు
భృగురాముచేఁ గొన్న బిరుసునారసము । లొగిఁ బరంపరలేయ, నోర్వక వారు
‘ నిదెవచ్చె! నదెవచ్చె! నెటఁబోద! ’ మనుచుఁ । గదుపులు కదుపులై కదనంబువిడిచి
రిత్తరథంబులు రిత్తయేనుఁగులు । నెత్తురుఁ గనుపట్ట నిలువక చనిన,
నా దెస దళమంత ననిలవేగమున । దూది తెట్టయుఁ బోలె ద్రోణుచేఁ జెదర
‘ నోడకుఁ డోడకుఁ డో సేనలార ! । చూడుఁడు న ’ న్నని సూర్యదత్తుండు

1. కెడు. 2. నార్చి. 3. చిత్రమై. 4. మొత్తమై. (మూ).

విరటుతమ్ముఁడు శాఁకి వెస ద్రోణుచేతఁ । బరువడి చిద్రుపలై పడిననూత్రమున,
శ్వేమనామక చిత్రసేనాదినామకులు । హేమకిరీటు లయ్యెడ ద్రోణుఁ దాఁకి
శరపరంపరలు వర్షిఁపఁగాఁగఁ గురిసి । గురుచేతఁ దునుకలై కూలి రాక్షణమ.
అనువార వసుదామఁ డంతశ్వేముండు । ఘనుఁడు సుమిత్రుండుఁ గలశేజుఁ దాఁకి
సుడివడ్డ తరువులచొప్పున వారు । పొడవడంగిరి కురుభూపతి యార్వ.
అంత 'ద్రోణునిచేత నడిచిక్కెఁ జిక్కెఁ । గొంతేయుఁ' డను ప్రాంత గగనంబునిండ
రాధేయుఁ జూచి కౌరవరాజు పలికెఁ: । "ఈ ధర్మజుని కింక నెక్కుడి జయము!
ఈవేళ ద్రోణుని యేపు వీక్షించి । పావనియును వీఁడె పాఱుచున్నాఁడు.
శ్వేనేయుబలము ధృష్టద్యుమ్ను బలముఁ । గానరాక యడంగెఁ గడిమియు లేక.
తనబలంబును జూచి తనపాటు చూచి । మనమెంత కుందెనో! మానాధ్యుఁ డితఁడు;
బవరంబులోఁ దన్నుఁ బార్థుండు విడిచి । యవలఁబోయినదోష మక్కటా! గలిగె.
... ... నతని కేమయ్యెఁ. । ... ...
ఇతని ప్రాణంబున కెట్టెట్టిమగలు । హితమతిఁ దమ ప్రాణ మిచ్చుచున్నారు.
నరునిసమానులున్నతమహాబలులు । దొర లీమహారాజు ద్రోణున కేరు?
హెచ్చటికలు గల్గి యిచ్చు ద్రోణునకుఁ । బుచ్చుట తగుఁ దోడు పొందైన దొరల."
అనునంతఁ దగులక యరిగెఁడు ధర్మ । తనయు ద్రోణుఁడు మహోధ్వనితోడఁ బిలిచి,
"నిలు పార్థ, పట్టుట నినుఁ జంపఁ గాదు । కలసు సమ్మును వేఱెకార్యంబు మాకు.
చావరు మంత్రులు సైన్యంబు తెగదు । పావని నీ సుతప్రముఖు లున్నారు.
తెమలుదురయ్య యుధిష్ఠిరా యిటుల! । సమరంబు విడుచుట చందమా నీకు?
పెద్ద గంగెద్దువై బిరుదంబు విడిచి । యిద్దెసఁ బొఱిన నే బొఱసీను.
అనిన గోపాగ్నియు సమ్మానధనుఁడు । నొనరిన శౌర్యంబు నూఁతగా నిలిచె
శశివర్ణహరులతోఁ జంద్రికాధ్వజ । శశికేతనముతో నజాతశత్రుండు,
రురువర్ణహరులతో నిచిరమాణిక్య । హరికేతనంబుతో ననిలసూనుఁడును,
హరి[1]తవాజులతోడ నంబరాభరణ । శరభకేతనముతో సరి నకులుండు
కస్తూరి[2]వర్ణయుగ్యములతో సహిత । హస్తిపతాకతో సత్యనితమ్ముఁడును
దిరిగి బిట్టార్చిరి; దిరిగి సైన్యములు । గురుమోద సఖులదిక్కుల ముంచుకొనినఁ,

---

1. రత్నములతో. 2. రాజయోగ్య (మూ).

గురురాజు యోధులు గొలువ నచ్చటికి । గురుఁ గానఁబోవ సంకులయుద్ధమయ్యె.
ధృతిమతి నకులుతో శుశ్రూషనునకు, । శ్రీతి సహదేవుతో సింధురాజునకుఁ,
దొవకి ధృష్టద్యుమ్నుతో ద్రోణజునకు, । భువి శతానీకుతో భూరిశ్రవసునకు,
దొరయ వార్ధక్షేమితోఁ గృపునకును, । దొరఁకొని శ్రుతకీర్తితో విరిఁగశతికి,
అరయ శిఖండితో నంగరాజునకు, । విరటుతో విందానువిందనాములకుఁ,
దూఁకొని యభిమన్యుతో లక్ష్మణునకు, । నా కేకయులతోడ నటఁ గేకయులకు,
నల ఘటోత్కచుతోడ నాయలంబుసుకుఁ, । దొలుత యుయుత్సునితో సుబాహునకుఁ
భువి మణిమంతుతో భూరిశ్రవునకు, । ... ...
వడముడితోడ భూవర, సౌబలునకు, । నడరిన ద్రుపదుతో నా బాహ్లికునకు,
దొరయ సేనాబిందుతో నులూకునకు, । దొరఁకొని ధర్మజుతో నుద్రపతికి,
నలుక సాత్యకితోడ నంతభోజునకు, । నిల క్షత్రధర్మ్మతో నిసజఘ్రతునకుఁ
దలపాటు గలుగుచోఁ దపనమండలము । విలసిల్లె నాకాశవీథి నెన్నడుమ.
అప్పుడు కురురాజు హస్తీంద్రునెక్కి । తప్పక రథికులై తమ్ములు గొలువ
ఘోరఘంటలమోఁతఁ గుంభిని యదువ । మీరు తాత్కాజుమోఁద మదగజకోటి
కొలిపిన, నమ్మహాక్రోధి కోపించి । తలకొని గదతోడ ధరణికి డిగ్గి
1ఖర కరుఁ డయ్యంధకారంబు విప్పు । సరుసునఁ గరి ఘటాపటవి మోఁదఁగను
ధారల బహుర క్త ధారలుప్పొంగఁ । జారుకుంభంబునఁ జదిసెఁ గుంభములు.
కాండఘట్టన దంత కాండంబులురలె; । తుండాగ్రహతిఁ ద్రెవ్వెఁ దుండమండలులు.
బెరసి యంతటఁ బోక భీముండు వాని । శిరమున మూర్ఖాలు చెదరఁ దన్నియును,
వెలికిలఁ ద్రోచియు విఱుగఁ ద్రోచియును । ఒలిమిఁ గొన్నిటిఁ గొట్టి పాఱవైచియును,
దలలు తొండములతో దంతముల్ మెఱయ । నులివిప్పవైచియు నుగ్గునూచములు చేసి
వానికి నధిపుఁడౌ వంగాధి నాథు । నాసవోఁబోడించి ప్రాణత్యాగిఁ జేసి
యెదుటఁ గౌరవరాజు నీక్షించి కినుక । నదలించి యూర్చి 'యూహా పోకు!' మనుచు

భగదత్తుఁడు సుప్రతీకము బఱపి పాండవసేనలఁ గలంచుట

గదియఁ దేరఁగ, నది గాంచి యుగ్రాంశు । విదళించు నిజదీప్త విభవంబుతోడఁ
గొండలు విరివిగా గోరాడి వెండి । కొండ దిమ్మలఁబోలు కొమ్ములతోడ,

1. కరము ల. (మూ)

ఘర్ఘరికా ఘోర ఘంటానినాద । నిర్ఘాత భీత సైనిక పంక్తితోడఁ
బెడగొండలను నాల్లుపెనఁచికో యనఁగఁ । గడుమివ్వు బొడవొప్పు గాత్రంబుతోడ
గర్జిల్లు సుప్రతీకంబను గజము । పర్జన్యనిభుఁడైన భగదత్తుఁడెక్కి
భీముపైఁ గొలిపిన, బెదరి ధర్మజుఁడు । తా మున్నుగా నెల్లదళములు నెక్కి
యాకరినేయంగ, నదియుఁగైకొనక । భీకరా కారమై పెలుఁగుఱుఁ జొచ్చి
ఘనరథంబులు మొన్న కరమునఁ బట్టి । వినువీధిరథములు విసగివైచియును,
బటులీల మోపుగాఁ బట్టి యేనుఁగుల । నటుచూపి యిటుచూపి యవనివైచియును,
జాపకట్టుగఁ బట్టి సైనికోత్తముల । వేపోయి యురులతో వ్రేసియు నిట్లు
కలగుండువెట్టుచోఁ, గాంతేయసేన । నిలువక పాఱుచో, నిలిపి భీముండు
స్యందనాగ్రంబెక్కి సారథిఁ బలికెఁ: । "సొందొంద గజముపైఁ బోనిమ్ము రథము;
సారిది మున్నను గజాసురవధచేయు । హరునిఁబోలుదు." నన్న నట్లకాకనుచు
నరదంబు సారథి హస్తిపైఁ దఱుమఁ । దురగంబులెక్కక దూరదూరమునఁ
గరికరశీకర కాండ వర్షమునఁ దిరిగిన, । భీముఁ డాతేరొప్ప డిగ్గి
కరిమీఁదఁ బర్వతాగ్రముఁ దెచ్చివైవ । శిరముపట్టది తాఁకి చిద్రుపలై రాలె.
అంత దశార్ణదేశాధీశ్వరుండు । కౌంతేయ హితముగాఁ గరిమీఁద నడరి
యసిగొని కుంభమధ్యమునకు జాఁటఁ । బొసఁగ ఱొమ్మున వ్రేసి పోనీక గజము
శినిపౌత్రుఁ డా భీమసేనునిఁ గడచి । తనసేన గజముపైఁ దఱిమి యేయఁగను
అమ్మహాత్మునితేరు హస్తిరాజపుడు । కొమ్మునఁ బొడిచి యక్కునఁ బొఱిపైన
విరథుఁడై సారథి వేఱొక్క రథము । పరికించునెడ వాసి బలమును గూడి
రాజిల్లు నభిమన్యు రథముతోఁ బట్టి । యోజ నాయతసీమ నొగిఁ బొఱివైచి
నిలువక భీముపై నిగుడుచో, సైన్య । కలకలం బాలించి గరుడాంకుఁడచట
నమలమా సంశప్తకాఖ్య సైన్యంబు । సమయింపుచున్న వాసవి కిట్టులనియె:
"ఏమొకో! మనసేన నింత అంతయ్నె? । భూమీశుఁ బట్టెనోపొదివి ద్రోణుండు!
ఏ సైన్య నాయకుఁ డీల్గెనో! దొమ్మి । నేసిరో కౌరవ సేనాధిపతులు!
అనురుల సాధింప సమరులు దొల్లి । రసికతఁ జేసిన రథసాధనంబు
సుప్రతీకము వాయునుతునిపైఁ గవియ । నప్రతీకారమై యుడరెనో మ్రోత!
ఇంతట నటఁబోయి యెఱిఁగి రాకున్నఁ । బంతంబు గా." దన్నఁ బార్థుండు గలఁగి,
"తలఁపఁ జెల్లితిమి ధర్మతనయు సంకటము; । వలసిన రణ మెంతవలసినఁ గలదు;

ఘనులు త్రిగర్తులెక్కడఁ బోయిరేమి? । ఘన వీరధర్మ మెక్కడఁ బోయెనేమి?
బావ, నీవటు తేరు పాఱని.” మ్మనిన । నావిష్ణుఁ డటు సేయ నార్చి శాత్రవులు
లావొప్ప ముప్పదిలక్షుల రథము । లా పీరవరునకు నడ్డమై నిలుప
నిజరథవేగంబు నిలువకియుండి । విజయుఁడా రథరాశి విన్వనేయుచును
మఱియును గుంపులై మూఁగి కులము । నెఱిజోరు లాశ్వికనికర మ్మఁగినను
జెదరఁ జిక్కులనడఁ జెడిపాఱఁ జదియ । గుదియఁ గుప్పలునడఁ గూలనేయుచును
గలహోర్వీవెడలఁ ద్రిగర్తరాజనియె: । “నిలు నిలు గాండీని, నీకుఁ బోరాదు;
ఇనుఁ డస్తగిరిచేరఁ; డేము వొమ్మనము; । నిను బిల్వఁ బెన్వారు; నీవు గెల్వవును;
యమసూతి రక్షింప నెదిరిచేఁ గలరు; । సమరధర్మంబు విచారింపు.” మనినఁ
దూలిపోవరు కాలితొడుఁగు పీరనుచు । నాలకుఁ బులివోలె నతఁడందు మరలి
లలివెల్లి దువ్వుకోలలు మించినట్లు, । కలువాన వృక్షశాఖలు వ్రాల్చినట్లు
కరువలి మొగిలు వ్రక్కలు చేసినట్లు, । హరిచింత చురితాద్రి నటఁ ద్రుంచినట్లు,
చిలుక కెంజిగురాకుఁ జీల్చినయట్లు, । మెలవేది హరి గిరుల్ మెదిసినయట్లు,
వంచియు వ్రాల్చియు వ్రక్కలించియును । ద్రుంచియుఁ జించియుఁ దూలనేసియును
వారించి తిరుగుచో, వాయువేగమున । నా రథికుని రథం బక్కఱి కొదవ
సామజ భీముల సంధిఁ బెట్టుటయు । దామోదరుని నేర్పు తడవిరి సురలు.
అర్జున భగదత్తు లప్పుడొండొరుల । నిర్జించు తలఁపుల నిష్ఠుగాస్త్రముల
జల్లు పోరాడెడుసరణిఁ గప్పఁగను । అల్లార్చు కరముతో హస్తిరాజపుడు
అగముల గములఁ బైనడరి వ్రైచినను । మగఁటిమి నింద్రకుమారుపైఁ బడిన
దైత్యుల సమృతంబు దప్పించునట్లు । దైత్యారి సరునిరథంబు దప్పఁగను,
ఘనపార్శ్వములఁ దెచ్చి కదియుఁగ, సరుఁడు । కినిసియు మృనుభాషఁ గృష్ణునకనియె:
“ఒక్కవేలెఁడు నేల యొనరించి నన్ను । దక్కువభటునకుఁ దగ వైరియెదుట
వెన్నిడఁ, నిన్నాడ వెఱతునుగాక । నన్నిట్లు [1]తొలఁగింప సరకారి, తగునె!

అర్జునుఁడు భగదత్తతోఁగూడ సుప్రతీకమును మడియించుట

కరిసన్నిధికిఁ జేరు గదియింపు.” మన్న, । “హగిసుమా, యెఱుఁగవే హస్తి ప్రశస్తి;
దివ్యగజంబిది; దేవతార్థంబు । భవ్యుండు నిర్మించెఁ బరమేష్ఠి మొదల.

---

1. తొరగింప. (బహూ).

అనుచులఁ బెక్కండ్రఁ నడఁచె నీగజము ; । పసనారసములేసి భంజింపు." మనుచు
సమ్మఖంబునఁ దేరు చక్రి దోలుటయు । సమ్మదగజముపై ననుర బిట్టార్చి
నచ్చినమ్ములఁ సరనారాయణులను । గ్రుచ్చుచుఁ గపి భూతకోటి వ్రచ్చుచును
బసతోడఁ జొచ్చినఁ, బొగ్గుంపు వాని । పసిఁడికట్టులవిల్లు భగ్నంబు చేసి
యేనుఁగు పక్కెర యిసుముగా నేయ, । దానవుండతని యుద్ధతి సైఁపలేక
యంకుశంబున నైష్ణనాస్త్రసుత్రంబు । సంకల్పితము చేసి శక్రజుమీఁద
వైచిన [1]నది నైరి వాతూల [2]మథన । వాచాల వలపుంఖ వలయమై నిగుడ (?)
సర్వతోముఖ శంఖచక్రి గదాసి । దుర్వహ మణిదీప్తి ధుర్యమైనిగుడ,
పగ్గంబులటు ముడ్చి పద్మనాభుండు । దిగ్గనలేచి యాతీవ్రాస్త్రమునకు
నెమరు నిల్చిన, వచ్చి యిందిరాపతికి । నది పుష్పమాలయై యఱుత వెలింగె.
అప్పుడు హరినూతి హరిఁజూచి కినిసి: । "ఎప్పుడే నిటుమూన వేమిసేయుదును!
ఏ నస్త్రముల కస్త్రమేయలేకున్న । దానవుచేఁ జచ్చుతగ వొప్పఁగాక
యఱుక సిగ్గునఁ జావనోర్తునే!" యనినఁ । జిఱునవ్వు దళుకొత్త శ్రీకృష్ణుఁ డనియె:
"దేవాసురులకైన దెమలని వీని । నీవెంట నదరంట నేసియు నీకు
జగదేకవీర, లజ్జకుఁ బనియేమి? । తగవిని కథల విధంబెఱిఁగింతు.
హరి తొల్లి యోగనిద్రావసానమున । నురగేంద్రు శయ్యపై నున్న వేళకును
విశ్వంభరాదేవి విభుచిత్త మెఱిఁగి । విశ్వమోహనమైన వేషంబుతోడ
నోయూరమున భాస్కరోదయవేళఁ । బోయి యావిభుఁబొందెఁ ; బొందినక్షణము
కాలదోషమున రాక్షసుఁడగు నరకుఁ । డాలోన నిరువుర కర్థి జన్మించి
హరిచేశ నీవైష్ణనాస్త్రంబుగాంచి । సురపతికైనను స్రుక్కక తిరిగి
తనయుండుగాన పితనికిమ్మహాస్త్ర । మొనర నిచ్చెను దంతియుక్తంబుగాఁగ ;
దీని కడ్డములేదు తేములుదెగిన । గాని మిన్నకపోదు ఖండించుఁగాని.
నీవు దంతిని వీని నిష్ణురాస్త్రములఁ । వేవేగ నడఁపుము వెఱచె సైన్యములు;
పూని సంధ్యాకాలమును జేరనచ్చె ; । దానవుఁ డతిఘోర దర్పపీడితుఁడు."
అనుచుఁ గూర్చున్నచో హరి నూర్జితాగ్రహి । ఘనముష్టి నుద్దండ కాండంబు దిగిచి
గజకుంభ మధ్యంబు గాఁడనేయుటయు । విజయాస్త్రధార న వ్వేదండవరుఁడు

---

1. నరిపైర. 2, మదన.(మూ)

హరివజ్రధారచే నంజనాచలము । ధరమీఁద వ్రాలుచందమున వ్రాలినను
ఆక్రిందఁ బడిచచ్చె హయసహస్రములు । జోక దంతిశతంబు సుభట లక్షయును.
కరి యిట్లు ఘీంకార కలితమై చావ । నరకజుం డపుడగాను నాకియుఁ బోలె
నంబరచారియై యసుర ఖేటకము । డంబుగఁ గొనియెఁ గాండీవ కృత్తిపోలె.
సవ్యసాచి యొసర్చె శరపంజరములు । దివ్యులు ఘోషింపఁ ద్రెవ్వవేయుచును,
గపికేతనంబు భీకరలీల వ్రేయఁ । గపికేతుఁ డతని ఖడ్గముఁ ద్రెవ్వనేసె.
రౌద్రాస్త్రమురిఁబోసి రవిసుతు నణఁక । భద్రంబుగా మింటఁ బటువృష్టి నిలిపి,
కడఁగి విరాధుపై గారుడాస్త్రంబు । విడుచు రామునివోలె నెసనేయు నప్డు
కురుసేనవివ్వంగ క్షోణి విలపింపఁ । గురురాజు తలపంపఁ గుంభినిఁ గూలె.
అంతలో నపరాహ్ణమయ్యె; నయినను । గౌంతేయుసేనలు కడుసంతసమున
నరుఁడున్నయప్పుడే కొందము జయంబనుచుఁ । బరునిసేఁ బ్రస్సైని పఱఁగి యొక్కినను,
గురు కృప కృతవర్మ గురు[1]సుత శల్య । కురురాజ కర్ణముఖ్యులు దలకడచి,
నేమి ఘోషంబులు నిగుడ సంగ్రామ । భూమి ధూళిమునుంగఁ బొరపిరి నెక్క-
భగదత్తుఁ డీల్గినపగ నవ్బలంబుఁ । డెగి చంపఁ ద్రోణఁగిసఁ, దేవాలక నరుఁడు
గాండీవఘోషంబు గగనంబు చింపఁ । జండకాండంబుల జడివెట్టి నప్పుడు
దొరలెల్ల రథములు దునిసి చాపంబు । లురిసి టెక్కెములూడి యూసంబుగలిగి
సూతరథ్యములీల్గి జోళులు చిరిఁగి । యేతెరువునఁ బోవ నే యస్వ లేక
చిందఱవందలై చెడిపాఱి రప్పుడు । ముందఱగానక మొగ్గుచు మగలి
'మముఁగావు రాధేయ, మముఁ గావు' మనుచు । రమణ మాఱుంగున చేరంగ నర్జునకు
తమ్ములుఁ దనయులుఁ దనుజుట్టికొలువఁ । గిమ్మోగనై గిట్టిఁ గ్రీడిపై రథము

కర్ణార్జునుల యుద్ధము

కలుపించి తాఁజిమినఁ గర్ణార్జునులకుఁ । గలిగె లోకైక భీకరమైన రణము.
రామ రావణులన రవిజ శక్రజులు । నా మేటినింభ్యర్థయముఁ గోరిరప్పుడు.
ఇరువురి నడుమ నయ్యెఁ ఘనుసుట్టపాగు । లరుగఁ బర్వఁ గ్రోధనంగు లంబు.
వచ్చుశరంబును నడిఁ ద్రోవుశరము । నచ్చోటఁ దేయ నాగమ్మోఁ గ్రికు లఱసి.
ఘనదండ గాండీవ కాలపృష్ఠముల । నినదంబులకుఁ గాక నింగి బిట్టుపిసి.
తోఁటఁగిరి తునిసిరి తునియమై రసఁగ । నిరువుర ముంచు నస్త్రవృష్టి ఘోరవృష్టి.

1. మాన. (మూ).

రథచిత్రగతుల ఫరాధూళి పర్వె । శిథిలచేష్టలఁ దమ్ము సేనలు చూడ.
పవిముఖ కర్తరి భల్ల నారాచ । వివిధాస్త్రముల దివ్యవిశిఖసంతతుల
నసి ముసల ప్రాస హల కులిశములఁ । గసమున సిరువురుఁ గయ్యంబుసేయ
గదగొని భీముఁడక్కర్ణ సోదరులఁ । బదివేవురను గిట్టి పటుపరాక్రముల
... ... । ... ...
... ... । నెంత వారికిసన నిలఁ గూలనేసి
సింహనాదముసేయఁ జేరువాననుజ । సింహులఁ గానక చెదరి కన్గొండు
చేతులాడక క్రీడిచేతి శస్త్రములు । భూతళిఁ గాకి సంగరభూమివిడిచి
పాఱె 'ధర్మజునట్లు పటుపు దోపాగ్ను । లాఱునే' యన్నట్లు హరి మెచ్చిగూర్వ.
అంత సూర్యాస్తమయంబైన నృపతి । చింతావివర్ణుఁడై సేనలఁ ద్రిప్పి
ర్ణముచాలించి వారణములక్రిందఁ । దృణముకంచెను మ్రగ్గి త్రెల్లినభటుల,
దివ్యాస్త్రధారలఁ ద్రెవ్వి నడ్డైనల । నవ్యయగతినొప్పి యణఁగు తేరులను,
గదలచేఁ దలలు వ్రక్కలు వాసి యొఱిగి । యొదవ మృత్యములొల్కుచున్న యేనుఁగుల,
మూఁతులు మోపుక ముడుగు పక్కెరల । యూఁతఁ జీ జచ్చియునొఱగని హరుల,
కోఱప్రాణములతోడ ఘోరపిశాచు । లుఱుక [1]మింగఁగఁ గుక్షినొదుఁగు రౌతులను,
వ్రేలాడి వేట్లను వెడగన్ను వెట్టి । లీల వ్రాలుచు నావులించు మూఁకలఁ,
బెక్కు భూతంబులు వీకుక తినఁగఁ । జిక్కునై ధరవ్రాలు సారథికులను,
నిండి మెండైన పాఱు నెత్తురుఱేర్ల । గుండుగూలిన రాజకోట్లఁ గన్గొనుచు
వేలంబులకుఁబోవ, వేట్కఁ బొండవులు । నాలీల నట వోయి రావాసమునకు.
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయు క్షితిపతికిఁ
జెప్పిన గతిఁజెప్పఁ జెలఁగి యమ్మౌద । నెప్పాటఁ గతచెల్లె నెఱిఁగింపుమనిన
శరణాగత త్రాణ సద్ధర్మబిరుద ! । కరిరాజభయ తమఃఖండనాదిత్య !
భార్గవగర్వ నిర్భగ్న ప్రావీణ ! । భర్గధనుర్దండ భంజనోదగ్ర !
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సభయస్వరూప కాశ్యపగోత్ర దీప
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మాయ నామధేయ
విరచిత ద్రోణాఖ్య విపుల పర్వమున । నరుదు మీఱఁగఁ బ్రథమాశ్వాసమయ్యె.

---

1. లుఱుక. (మూ).

ద్వితీయాశ్వాసము



శ్రీజలజాతాక్ష, చిరకృపాభవ్యాక్ష, । రాజిత గుణపాంద్ర, రఘురామచంద్ర,
రావణు లోకవిద్రావణుఁ జంపి । దేవిఁ దెచ్చిన వినోదీ! చిత్తగింపు.
అక్కథకుఁడు శ్లోకకాది సన్మార్గము । కక్కథాసూత్రమిట్లని చెప్పఁ దొడఁగె:
"ఇరువాగు నీతి నేగి యమరాత్రి । సుగుచిర నవభోగ సుఖసుప్తిఁ గడపి
[1]వేగెనఁగఁ దేరు విలుగోల జోడు । రాగె వాగె మనోహరము చేసికొనఁగ (?)
నిట ద్రోణుఁ జేరి నాగేంద్ర [2]కేతనుఁడు । కుటిలంపుఁ జిత్తుఁడై కొమరొప్పఁ బలికె:

ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధము

"అక్కట! నమ్మితి నాచార్య! నిన్ను; । చిక్కని నీబాస చెల్లింపవైతి;
అరులపై నిజముగా నలుగవు గాక । సురలగెల్తువు పాండుసుతు లెంతవారు!
తెలియంగ నీబాస తిరుగఁ గాటింప । నలయునే."డనిన "దేవా! యింతవలదు;
సారెకు సారెకుఁ జనుదెంచు క్రీడి । నోరాజ, కావవే! యుద్ధంబు విడిచి.
అతని కిక్కడప్రాణ మక్కడ బొంది; । ప్రతిన త్రిగర్తల బవరంబు వృథయ.
ఒక్కెడనే తాఁకుకుండ నిక్కడికి । నక్కడికిని దేరు హరి చేర్పఁగలఁడు.
ఇప్పుడేమిటఁ దప్పి! నే దప్పనూట; । నప్పార్థుఁ దొలఁగింపు సుధిపుఁ బట్టెదను."
అని ద్రోణుఁడామహిచో నా సుశర్ముండు । జనపతి కుద్దామ శౌర్యుఁడై మ్రొక్కి:
"తపనుండు గ్రుంకుసందాక సర్జునుని । నృప, యిటు రానీను నేడని పోయి
హరినూనుఁ బిలిచిన, సపుడు యోధులకు । నరపతి రక్ష వినంజాటి పోయె.
అటు పాండుసందను లగుణోదయమునఁ । బటహాభేరులు మ్రోయ బలముఁ బన్నించి
పూఁపు చక్కనఁగాఁగ బోరికి నడచి । యాపట్టు గదియుచో నటమున్న గురుఁడు
తొల్లి దేవాసుర తుములంబు నాఁడు । పెల్లుగా గురుఁడు గల్పించిన యట్టి
యెడ్డు నేఁడు జయార్థ మొనఁగూర్తు ననుచు । గడ్డరితనమునఁ గదనరంగమున
వరుసలు మెఱయ భూవరులు రేకులును, । సరవిఁ గుమార్లు కేసరవలయములు,

---

1. వేగినగతిరు. 2. నందనుఁడు.(మూ.)

శకుని చాపమ్ము కుశాసనుఁ గొలువ । వికసిల్లు భటులతో విభుఁడు కర్ణికయు,
నరుణ వర్ణాల్యాది భయంకరాకృతుల । దొరలు పరాగ సందోహంబు గాఁగ
నుగ్రవజ్రనఖాహి మొనరించి యుంకు నగ్గమై తానుండ నగియుఁ గైకొనక
పాండవ సేనలు వైవైని నెక్కి । యొండొండ యూర్చి యేయుఁడు, నగ్గరుండు
1పొందొందఁగ మహాగ్ని భుగభుగ నెగయ । నందంద బహుభీషణాస్త్రంబు లేసి
విప్పఁగోలెఁ, బోక వ్యాప్తివీరుండు । నవ్వాయునుతుండు సేనాధినాథుండుఁ
గవలు కుమారనందనుఁ గుటోత్కచుఁడు । వివిధ దేశేంద్రులు విభుఁడును దటిమి
యేసినఁ గోపించి యిలయును మిన్ను । రాసిన శరము లా రాజులమీఁద
గుఱుఁడు నూఱును నారుఁ గొని కాఁడనేయఁ । దెగువులు గానక 2తిరితీవ్రులాడి
పెనఁగి పద్మవ్యూహ భేదనంబునకు । ననుఁ బెంగుఁ గానక యటు నిటు చెదరి
తనలోన మిన్నఁడై ధర్మనందనుఁడు । తనయుని సభిమన్యుఁ దగఁ జేరఁబోయి
మాట నోటికి రాక మోమెయుఁ జిత్తమున । నాటిన లజ్జ మిన్నకయ పోనాడి,
యనయంబు భీతిఁ గార్కొంబు కక్కుఁగతిఁ । దన వద్ది యోధులు తలవంపఁ బలికె:
"ఓ రాకసూన, నీ వీ యొడ్డు విప్ప । నేఱుతు నానేర్పు నెఱిఁ జూపవన్న !
విన్నచ్చుకొనుకవు వినయశీలుఁడవు । నవ్వుఁ బాటిది కూర్చి ననుఁ గావుమన్న !
ఎచ్చోటఁ గౌరవు లెచ్చోటఁ గర్ణుఁ । డెచ్చోట శల్యాదు లీమొగ్గరమునఁ ;
జొచ్చి విదారించి చూర్ణంబుసేయ । నిచ్చోట నొరుఁగాన నే నిన్నుఁ గాని ;
నీవుఁ బ్రమ్మమ్ముంబు నీ తండ్రినగుఁడు । గోవిందుఁడునుగాని కొలుప రీ మొనకు.
నీవు చొచ్చినగంటి నిఖలయోధులము । వేవేగ చొత్తుము విరివి యేర్పడఁగ ;
ఇని నేఁడు చింపక యేగిన మనల । మదినొవ్వ నార్చుచు మఱి శత్రుఁడార్చు."
అనిన నాతండు మహాప్రసాదంబు ; । జననాథ, ననుజూడు సైన్యంబుఁ జొరఁగఁ ;
ద్రుంతుఁ గదల్చు యోధుల వ్రక్కలింతు । ముంతు నమ్ములవెల్లి ముసమందఁ బజలు.
ముడివడఁ జించి యీమొన సొరఁగాని । వెడల నుపాయంబు విరఁ దండ్రిచేత ;
అప్పటి కొక కార్య మబ్బుఁజే!" యనిన । నప్పాననియుఁ బల్కెఁ: "నల్లేల పుత్ర!
తెఱపి నీవించుక దీర్చినఁ జాలు ; । వఱుద సొచ్చినయట్లు వత్తు మందఱము.
నిన్నొంటి విడుతుమే నేటిపట్టునను! । గ్రన్ననఁ జొరఁ ద్రోవగానము గాని."

---

1. పొండపొండ 2. తిండీపు. (మూ)

అనిన సారథిఁ జూచి యభిమన్యుఁడనియెః । "చననిమ్ము మన తేరు చక్క ద్రోణునకుఁ;
తల్లిదండ్రులు మెచ్చ ధర్మజు నాజ్ఞ । చెల్లింతు నితఁడు పెంచిన ప్రాభవమున.
చాయచూపిరిఁ దేరు చయ్యన దూఱఁ । జేయుమీ సర్పులు చెప్పితి నన్న !"
అనిన సుమిత్రాఖ్యుఁడను సూతుఁడనియె: । "వినుము నీతోఁ జొచ్చి పీగు రాలేరు ;
చొర నెఱుంగుదుగాని చొచ్చి యారాయొద్దు । మగలి రా నేరవు మఱియు భేదించి ;
కాచు కార్యంబిది ; కవ్వడి విన్న । వాదగు ; మిక్కి పిన్న వాఁడవు నీవు ;
పెరసి యెఱుంగవు పెక్కాహవములు ; । కురువీరు లెంతటి కుశలులో చెపుము !
లీల నగ్గురుఁ డిందు లేసిచో రిపులు । బాలుని నిను జంపఁ బన్ని రీ పన్ను ;
వలదు సాహస." మన్న వానిఁ గోపించి । చలము నుత్సాహంబు జమలింప నతఁడు :
"నాదు సూతుఁడవయ్యు నడిఁకెద వకట ! । ఏది నా కెదు రెందు నింద్రాదులైన ?
బాఠలింపక తేరు పాఱని." మ్మనిన । నాతఁ డొండాడ కయ్యాచార్యు మీఁద
వే తేరు నడిపించె వెంట సైన్యములు । నేతేర మన సేన యిల నొత్తి నడవ

అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించి ప్రవేశించుట

అతిఘోరరణమయ్యె నంత నాచార్యు । ధృతి [1]వాఁకి యార్చి యా దివిజులు చూడ
వాతవాఁడి మెఱుఁగు వాలిక తూపు । లాతనిపై నేయు నబ్బిరుసునకుఁ
దనతూపు లెక్కక ధనువు పోనాడి । తనువు చిల్లులు వోవఁ [2]దడఁబడుచున్న,
గురు లఘుగతి దాఁటి కురుసేన బెదర । నరిగి పద్మవ్యూహ మజ్జోదు చొచ్చె ;
చొచ్చిన నార్పులు సురపురిఁ గప్పె. । నచ్చుగాఁ గురుసేన లభిమన్యుఁ బొదివి
జలద కులంబెల్ల సమకాల వృష్టిఁ । గులగిరి ముంచిన క్రోలఁది నవ్వీరు
మిగిలి బిట్టేయ, న మ్మేటి విల్కాఁడు । తగనట్టి వృష్టి వృథావృష్టి చేసి
జ్యానాద [3]హరినాద శంఖనాదముల । భూనభో మధ్యంబు పుక్కిలించుచును,
గారాకుగతిఁ గర్ణికార కేతనము । తారాపథంబెల్లఁ దానై చరింప,
వసుధ పీరరస ప్రవాహమో యనఁగ । వెసవెల్లి విరిసిన విషధియో యనఁగ,
మండలీకృత చాప మార్తాండ బింబ । చండాస్త్ర గోచులు జగమాక్రమింపఁ,
జల్లఁజల్ల జలంబు జల్లనఁ జెలమ । పెల్లూరుగతి సేన పెరుగు నంతటను,

1. 'అభిమన్యుఁడు' అధ్యాహార్యము 2. 'ద్రోణుఁడు' అధ్యాహార్యము. 3. సింహనాదము (మూ).

జట్టలు వాపియుఁ, జదియ నేసియును, । పొట్టలు వ్రచ్చియుఁ బొరలు సుట్టియును
గొంతులు నఱికియు గుదులు గ్రుచ్చియును । వ్రంతలు సేసియు వ్రాలు సేయుచును
జిక్కులు వఱచినఁ జెదర కానేన । యొక్కఁడు వీఁడని యుద్దండవృత్తి
గరవాల ముసల ముద్గర భిండివాల । శరజాల తోమర జాల సద్గుణముల
బిరుసు చూపిన, నల్గి బీభత్సు కొడుకు । పరిగోల పోటుల భద్రేభసమితి
గలఁగక తొలఁగక గరిగంట గాక । యలయక సొలయక యొయ్యారమునను
దెమలక సంధాన దృఢముష్టి సౌష్ఠ । వములఁ దేగులు విప్ప వాజులు నొప్పఁ
గరుల డొక్కలు డొల్లఁ గాల్బురు ద్రెవ్వఁ । బరఁగ నెమ్ముల్ వ్రాలఁ బడగలు గూల
సూతులు తెగిపాఱ జోళ్లెల్ల జాఱ, । నాతపత్రము వ్రీల నొరగంగ మీఁద
ధనువులు మెదుగ మధ్యంబులు చదియ । ఘన పేటులువిడఁగ యుగ్యంబులు చదియ
బహురక్తముప్పొంగ బలములడంగఁ । గుహనాస్త్రములతోఁ గుట్టాలు సడల
దొరలు నిల్వఁగలేక త్రోచిపోలేక । పగువడి విచ్చియుఁ బాయవిచ్చియును
ఖండఖండములయ్యెఁ గడికండలయ్యెఁ । బుండు ప్రాయము లయ్యెఁ బొడిపొడియయ్యె,
వెఱచియు నఱచియు వెసఁ జిక్కువడియుఁ । బఱచుచో, నట్టి సౌభద్రుని మీఁద
క్షితినాథుఁ డదరఁ జూచినకథ లెఱఁగి । యతిభీతి నాచార్యుఁ డటఁ దేర గ్రిప్ప,
"యోకర్ణ! యోశల్య! యోకృపాచార్య! । యోకృతవర్మ! మీరు హరిణాక్షులు గారు;
మొదలి రా జభిమన్యు మునుమున వాఁడె; । యొదవుఁడు పోగవుఁడీ యుగ్రాత్మజోడు;
నుతికెక్కు కృష్ణార్జునులకుఁ గయ్యమునఁ । బ్రతివచ్చుఁ దొంటి సౌభద్రుఁడే వీఁడు.
వెఱఁగులఁబడక నొప్పికి నోహటిలక । తఱుముఁడు మొఱమఁడు గొంగుశస్త్రముల."

తనపై నెత్తివచ్చిన కురుయోధుల నభిమన్యుఁడు గంపించుట

అనిన రాజును దోన నదర నయోధ్యాధు । లనివార్య నభిమన్యు నలుకన్మైఁ దాఁకి
క్రొవ్వాఁడి యమ్ములు కోటులకోలఁది । నవ్వీరుఁ దెరలంగ నాఁగనైచినను,
అమ్ముల నభిమన్యుఁ డయోధ్యధనగుల । యమ్ముల్ లాఘవాతిచేసి యుంతలఁ గోసి
తడఁబడ నెడనెడఁ దా వైచుగదలఁ । జిడిముడి పడి నస నీసన్నైఁ గడఁగ
నొడ్డెల్ల భేదించి యొక్కొక్కకోల । జిడ్డునెత్తురుగాఱఁ జివ్వాను నేపల
వాఁడు వీఁడని యాత్మ వగవ ద్రొద్దెది । వేఁడితూపులవాన విసువక గురియ

గాఁడె నశ్వత్థామఁ గాండపంచకము ; । విడువక కృపుఁ దాఁకె విశిఖశతంబు ;
సరవిఁ గర్ణునినాఁటె శతసహస్రంబు ; । పరఁగ శల్యుని దూఁటె బాణలక్షయును ;
ఆసదీఱఁగఁ జించె హార్దిక్య నూఱు ; । శాసించెఁ బెలుచ దుశ్శాసనుఁ ద్రిశతి ;
బరు లుచ్చిపోవ సాబలుని నిన్నూఱు ; । నొరసి సైంధవు గుచ్చె నొకయూరునూర్లఁ ;
దనువు చేకొనె సోమదత్తి నిన్నూఱు ; । మునిఁగె రారాజు ఱొమ్మున రెండువేలు ;
తక్కటియోధులఁ దగ నాఱునూఱు । సుక్కిఁంప, నక్కుమారుని మగఁటిమికి
నలుగులపడుచు మహాయోధులెల్ల । నిలువక పాఱిరి నేల గ్రక్కదల.
అంత సౌభద్రుపై నాచార్యుఁ డడర । నంత నింతఁ గుమారు లా దొరలెల్ల
సేనతోఁ రథ శంఖ శింజినీరవము । నీనుచు నేసిన, నింద్రపౌత్రుండు
నదలించి యాసిస నంటంగఁ గోల । లదయుఁడై నిగిడించి యంతటఁ బోక
సారంబులైన యక్షయ్యశస్త్రుగ ప్ర । నారాచ ఘనకూర్మ నఖరభల్లములఁ
గల్పాంతమేఘునికరణి వర్షింప । నల్పసన్యమువోలె నాసేన మునిఁగె.
అందు నశ్మంతఖండను సాల్వనృపతి । డెందమింపుగఁ గిరీటిజు నాక్రమించి
తగ నేయుచో, వానిఁ దగ నొకకోల । నగుచు నార్జుని త్రుంచి నలినొత్తి నడప
బాణాక్షయంబుగాఁ బొండుపౌత్రునకు । ద్రోణకర్ణులతోడ దురమయ్యె నపుడు.
పరశురామాస్త్రంబు భావంబుచూపి । విరచించి బహుబాణవితతుల నపుడు
తెగిచూపి రిరువురు దివ్యాస్త్రమహిమ, । మగఁటిమి నతఁడు నడుమనె ద్రుంచుఁగాని ;
సూత కోదండ వాజుల నొంచిచూచి । రాతఁ డావిధము సేయఁగనీఁడు గాని.
ఇట్లు పోరాడుచో నిరువురఁ గడచి । నెట్టన నెక్కిరి నీ కుమారకులు.
వారిని వారిఁ దీవ్రప్రదరముల । శౌరియల్లుఁడు గర్వశాంతిగా నేసి
దుర్నివారణ నొక్కతూపున మఱియుఁ । గర్ణునిగర్వంబు ఖండించి యంత
ద్రోణునినట్ల నెత్తుట జొత్తుగట్ట । బాణధారాప్రౌఢి పరఁగించి యార్భ
నా యిరువురు నొచ్చి ; రంత నీ సుతులు । పాయలువాఱ సౌభద్రుండు దఱిమి
మించిన రిపుల [1]దానెనకట్లు నఱకు । [2]నంచున నఱకుచో, శల్యుండు దాఁకి
బలు[3]వింటఁ దెగఁబొదు పాఱవాతమ్ము । లలుకమై జడిగొన్న, నభిమన్యుఁ డపుడు
పిడుగులువర్షించు బెడిదంపుమొగిలు । సుడివడ వడిఁదాఁకు సుడిగాడ్పువోలె

1. దానేకట్లు. 2. చంచు. 3. నిండు. (మూ).

నా శల్యు నమ్మిల నటఁ జిక్కుపఱచి । యీ సుశర్మ్మని తమ్ము సర్థితోఁ చూఁకి
పోసిక శరములఁ బొదివి నమస్త । సేనలు చూడంగ శిశువు క్రాల్గిడిని
విగతాశ్వ విరథుని విచ్చిన్న చాపు । విగతజీవులఁజేయ విచ్చె సైన్యములు."
అని సంజయుఁడు పల్క, నాంబికేయుండు: । "వినఁజోద్య! మెన్నఁడు వినమిది క్రొత్త
రాజు బొమ్మనిన గర్వమున సౌభద్రుఁ । డేజాడ నరిగె? నింకేమునవచ్చు!
చెలఁగి యిట్లు కుమారసింహంబు నడనఁ । గలిగిన వాని నాఁగఁగ నొక్కఁజోదు?
వినిపింపు సంగ్రామ విధమెల్ల." ననిన । జగలోకపతికి సంజయుఁ డిట్లు పలికె:
"మొన లిట్లు విచ్చిన మూర్ఖులై ద్రోణ । తనయుఁడుఁ గర్ణనందనుఁడుఁగర్గుండుఁ
గృతవర్మ కుంభజ కృపులును మద్ర । పతియు సౌబల బృహద్బలు లాదిగాఁగఁ
బతి నమ్మఁగలయట్టి భటులెల్ల సైన్య । శతకోటి సంఖ్యతో సౌభద్రుఁ దాఁకి
శరవహ్నిఁ బొదువుచోఁ, జాపమధ్యమునఁ । బరివేష మధ్యస్థభానుఁడై శిశువు
అర్జునదశకంబు హరిశతకంబుఁ । బర్జన్యలక్షయుఁ బ్రభవించె ననఁగఁ
జిమ్మేఁ గేతువులూడ శిరములు గూడ । నెమ్ములు గొనికాడ నిమపరంపరలు;
చొనిపె వాజులు క్రైళ్ల సూతులు డొల్లఁ । గనకభూషలు డుల్లఁ గశిసభల్లములు;
పఱపెఁ దేరులు క్రొగ్గఁ బలువిండ్లు క్రగ్గ । నెఱిరాతు లిల క్రమగ్గ నిడు నారసములు;
ఏసె జోళులు వ్రాల నిభములు వ్రీల । సీసకంబులు వ్రాల జిలుగంపసోన;
కురిసె నెత్తురులూర గొడుగులు వాఱ । హరిశిరంబులు తూఱ నర్ధచంద్రములు.
ఈరీతి నరునూతి యేపును బ్రాపు । దారుణ రణ[1]మహాగోద్ధతి నుత్తరింపఁ
గొంతయైనను నిల్వ గుండియలేక । పంతలఁ గ్రొవ్వులు వడిసి యద్దొరలు
సేనాసమేతులై చెదరినఁ జూచి । పోసిక యడ్డగింపుచుఁ గ్రీడిసుతుఁడు
పగిలి పాఱెడుమందఁ బశులవాఁ డెత్తఁగి । మగిడించుగతిఁ [2]ద్రిప్పె మగతనంబునను.
శిశువునై యుండి చొచ్చిన నేమి వ్యూహ । విశదనివోలెఁ జరింప నబ్బురమునకు
మదిమెచ్చి గురుఁడు సామంతులఁ బలికె: । "అదెచూడుఁ డన్న లా! యభిమన్యురణము
... ... | ... ...
వలెనన్నఁ బొడుతురు; వానికిడ్డంబు । గలదె! యెల్లగుగాక కార్యక్రమంబు;
సేనాధిపతులెల్లఁ జెడి బెండువడిరి; । కానము వీనితోఁ గలహించు దొరను;

---

1. గుణోద్ధతి సుద్ధరించి. 2. గొప్ప. (మూ).

ఏకాధ్వరము నేయ నెత్తుకొన్నాఁడు ; । మీకు మిగా లెక్కింగి ద్రో... బోడు." డనినఁ
గంటఁ గెంపు పరుదేరఁ గౌరవుండనియె : । "వింటి ... ! ఏమదు నెక్కించి
దండాధిపతిపల్కు తగవులు ; భటులు । గుండియ ... లవియు నీ ... విని ;
తా నాత్మశిష్యుని తనయు నీభంగి । ... చోరంగ ... మే !
వచ్చిన నేమి యెవ్వరు గారు వెనుక ; । చొచ్చి ... సుర రాజు పౌత్రుఁ."

దుశ్శాసనుఁ డభిమన్యుచే మూర్ఛితుఁ డగుట

అనిన దుశ్శాసనుఁ డధిపతిఁ బల్కె : । "పనివడి నేఁటికిఁ బలుకు ... ?
నన్నుఁ జూడుఁడు చాలు సరసూతిఁ జంపి । క్రొన్నెత్తు రెల్ల భూతకోటి కర్పింతు."
అని వంతమాడి సైన్యముచూడ నలఁడు । కనకచక్ర రథంబు గిదనొర్వి మెఱయ
నేమి మార్వ్రీ కంఠ నినద ఘోషమున । నా మీటఁ బాఁకిన, నగ్నియై యుండి
తొడుగుట దివియుట దురములోఁ దూపు । విడుచుట దెలియక వెసఁ గ్రీడిపట్టి
వాసిని రథమును వాలంపవెల్లి. । లో నోలలార్చి విల్లును జోడించి
మెఱుఁగు నారసములు మేనేర్పులడర । గఱులబంటిగ గ్రుచ్చి కదనోర్విఁ ద్రాల్చి
యతని కిట్లను : "నోరి ! యన్యాయకారి ! । హితమేమి పాంచాలి నీడ్చిన ద్రోహి !
మిమ్ము బకారికి మీఁదెత్తియుండ । మమ్మేల వేఁడెదు మరణదానంబు ?
అన్నఁ గూడుక మాయలర్థి మామీఁద । ... కొట్టిమాటినను
బొడిచిన నాటునో ! పోలనిపోటు ; । నడుపుము నేఁటి ...."
అనునంత సంగరాజనతికిఁ బాఱి । ఘనమూర్ఛ నొంది ... బట్టి
రథముపై నిడినంత, రధికులు గూడి । ప్రథనంబుచేసిరి పార్థజుతోడ.

పద్మవ్యూహంబుఁ జొచ్చి పాండవుల సైంధవుఁ డడ్డగించుట

ఇటఁ బాండవులు ద్రోణుఁ డేపుట లేనన్నఁ । ... దొప్పవట్టి
కూడి వ్యూహముదూఱఁ గూడసిలజ్జఁ । బీడితులగుచు ... సున్న
యొద్దను బాహువులై యొఱగిన ... । ... రేయఁగుల
నారయ మాంసమయంబైన భటులఁ । దేరులపై నుండి త్రెళ్లి ...
దెగ నాలు మొగములఁ బెగ రథ్యములు । నొగి శరంబుల నొచ్చి యొఱగిన భటులఁ

గింకిణీ [1]గుచ్ఛంబు క్రియనొక్క-కోలఁ । గొంకీక సమసూతకులముఁ గన్గొనుచు (?)
శ్రుతరక్త నదు లీదుచును మాంసశైల । తతు లెక్కు-చును గేతుదండాటవులను [2]
భూతలంబద్రువ నార్పులతోడఁ దటిమి । యే తేర, విఘ్నమై యింతలోపలను
రమణీయ రత్న వరాహ కేతనము, । విమలేందు నిభమైన వెలిపట్టుగొడుగు
వలమాన బాలార్క-వర్ణ వాహములు । [3]వెలుఁగొంద నెదిరించి వన సింధురాజు
తా మున్ను వనములో ద్రౌపదిఁ బట్టి । భీముచే నొకమాటు పీనుఁగై బ్రదికి
సిగ్గున నటఁబోక శివునకుఁ దపము । తగ్గక యెనరించి తత్ప్రసాదమున
నొగిఁ గ్రీడి లేనిచో నొకనాఁటిజయము । వగవఁ బార్థుల గెల్చువాఁడయ్యెఁ గాన
దై వాజ్ఞకతమున దాయకాప్రొద్దు । చేవచూప రణంబు సిద్ధించెఁ గాన
భావరత్నము ఎోలెఁ బట్టంగరాక । భూవిభుండును బోలెఁ బూలియింపరాక
తన నీడయునుబోలె జూఁటంగ రాక । మనసు మార్గముఎోలె మఱి కూడరాక
యేవంకఁ దానయై యేసి బిట్టార్చి । లావుసేయఁగ, వానిలగ్గకుఁ గాక
తనువులు నొచ్చియుఁ దల రాయిసేసి । కొని యర్జునాత్మజుఁ గూడెడు కాంక్షఁ
[4]దటిమి చొచ్చిన, వాఁడు తనవేరు వాఁడి । చిఱుచిఱుఁ జిచ్చులు చిందు బాణముల
దొరల మహాభీతి దొరల నేయుచును । మఱలఁ బొఱుఁగ, నంత మారుతి తాఁకి
వాని కేతువు విల్లు వర్మంబు [5]గొడుగుఁ । బోనేయ, నొకవిల్లు పుచ్చుక వాఁడు
నతని కేతువువిల్లు నజ్జోడు గొడుగు । క్షితిఁ ద్రవ్వి సూతు మూర్ఛితుఁజేయ, నతఁడు
(సాత్యకియరదంబుఁ జయ్యన నెక్కె-) । సాత్యకియును ఘోర శరవృష్టిఁ బొదివి
విలువిద్య నేమియు వీడాడలేక । తొలఁగిన ధర్మపుత్రుఁడు చోద్యమంది
విల్లుభల్లంబును విఱువ, వేఱొక్క- । విల్లుగై కొని వాఁడు విభుఁ జిక్కు-పఱచెఁ.
అప్పుడు వానిపై నధిపుసైనికులు । ముప్పది లక్షల మూలబలంబు
కత్తులు శూలముల్ కంకటంబులును । గత్తళంబుఱుఁ బ్రాస ఘనకేశనములు
ముసల ఖడ్గంబులు ముద్గరంబులును । మిసమిస మెఱవ నమ్మేదిని యెరవ
సైంధవుఁ బొదివిన, సమరకల్యాణ । బంధురుఁడై వాఁడు భవు కృపామహిమ
నందఱ కందఁజై యందు రౌతులకు । నందరాని మహాప్రయత్నంబు మెఱయఁ

---

1. గురుంబు. 2. 'దాఁటి' అధ్యాహార్యము. 3. పెలిగొండ. 4. దమిచొచ్చి నావాఁడు.
5. జోడు. (మూ).

బడు కుంభికయునయ్యెఁ బడు నబ్బలంబు(?)। నుడివ్రుచు నటఁబోయి మఱ్ఱెశుఁదఱిమి
కుంతి భోజుని సేన గుదిగొని నఱికి, । దంతులతోఁ జేకితానుని బఱపి,
యుత్తమూజు శిఖండి నొదుఁగులువాఱ । మొత్తి, యుధామన్యు మూలకు నొత్తి
తొడరి ధృష్టద్యుమ్ను ద్రుపదు బాణాగ్ని । నుడికించి, మించి ఘటోత్కచు దంచి,
లలి ద్రౌపదీపుత్త్రులకుఁ జేకయులకుఁ । జలమొప్పఁ గవలకుఁ జాల వడ్డించి,
యార్చి పైఁబడిన బాహ్లీకురంధరులఁ । గార్చిచ్చుతునుకలఁ గసిమసంగుచును,
ఆల జాలమువోలె నంతట మిలఁగి, । తూల సేనల నేర్పుతోడ నిల్పఁగను,
సూనునిఁ దలయెత్తి చూడనులేక । వానితోఁ బోరాడవలసెఁ బార్థులకు.
అభిమన్యు శరముల నంతంతఁ జెదరి । యుభయ భాగంబులనున్న సేనలను
గూడుక నీపెండ్లికొడుకు సత్త్వమున । నోడక పాండవేయులఁ దాఁకి పెనఁగె.
ఇట రాజు తనతమ్ముఁడిట్లు సౌభద్రుఁ । బటుశరంబుల నొంచు భంగికిఁ గినిసి
మొనలకు మున్నాడి మూర్ఖభావమున । ననుజులుఁదానుఁ గయ్యమున కెక్కినను,
[1]దొలఁగకఁ గర్ణుఁడద్దొఱకు మున్నాడి । బలు నారసపునానఁ బార్థజుఁ గప్పె.
అతఁడు సూతునిఁ జంప నలిగి సారథ్య । కృతి వాఁడు దానయ్యె కేలిఁ గర్ణుండు
పటుశక్తి వైవ నప్పార్థజుమీఁద । నటు నొక్కశరమున నది త్రుంచివైచె.
ప్రాసంబువైచె నబ్బలునిపై రవిజుఁ ; । డా సవ్యసాచిజుం డది వ్రాల్చె నసిని.
చక్రంబు గొని వైచె సౌభద్రు నతఁడు ; । సక్రోధుఁ డది వేగఁ జదిపె శూలమున.
ఈరీతి మఱియు ననేకబాణములఁ । బోరాడునెడఁ గ్రీడిపుత్త్రుఁ డాకర్ణు
డెబ్బదికోలల డెందంబు నాట । [2]నుబ్బు నెత్తుటిలోన నోలాడె వాఁడు.
ధరయు మిన్ను వెలుంగ ధారాశబహళ । శరములేసియు నొండు సాధ్యంబుగాక
యలసెఁ గర్ణుండని యభిమన్యుమీఁద । బలి యను రాజు సంభ్రమలీల నెక్కి,
విలుగోల వెనుగ్రాల వెస నవలీల । బలిఁ బట్టి సంగ్రామ బలివెట్టి యతఁడు
అంగాధిపతికిసై యంగలించుటయు, । నంగద నిలువక యతఁడు వాజినను
హతశేషులనుగూర్చి యపుడు పదాతి । శతముతోడ రథాశ్వశతములతోడ
గురు నృపాలుఁడు వచ్చి కోలాహలమునఁ । గరము భీతిలి యెదుఁగఁగఁ జొచ్చె నంత.
అప్పుడు రణకాంక్ష నందంద తఱిమి । యప్పార్థసుతుఁడు సైన్యముఁ గూడ ముట్టి

---

1. దలఁకుచు. 2. నుబ్బున నెత్తుట నోలలై వాఁడు. (మూ).

శాత వజ్ర ప్రభా చటుల బాణములు । నానతగతి నేయ నాహవస్థలిని
బలువుమై(ద్రెవ్విన భుజగాగములు । పులుమూం(డ గులు సేయ (మ్రగ్గిన హయములు,
బలుండొక్కచెక్కలై పడిన తేరులును, । [1]విలువమ్ములును జాఱవిడిచిన భటులు,
నోడక తెగిపడ్డ యోధులమీంద । నూంగుకొనం గూలియున్న ఘోటకములు,
నానిన గుజ్జుపుట్టలమీంద(। బీనుంగుపెంటలై ప్రిదిలిన భటులు,
భూరి మాంసపుఱొంపి (బ్రుంగుచుపడిన । చూడాఢ్య రత్నమహాకిరీటములు,
వడింబాఱు నెత్తురునఱద గండములు(। బడిన [2]ప్రకోష్ఠక బాహుదండములు,
మెడ మోదుగంటులమీందను పడుంగ(। బడం దొఱగిన యాతపత్రఖండములు,
కాంచన మణి పీఠకటకములల్ మెరయుం । బంచుగాం దెగి చిక్కువడు చరణములు,
మొండెమై రక్తములు మూసికొనంగ । నిండొంం దొరంగిన హేమఖండములు,
వాలిన మొదసుబబ్బల నూండి ట్లు । కీలూడి కెడసిన కేతుదండములు(,
గనకభూషలురాయ(గాల్కులం బెనంగి । తునిసి నెత్తుటం దొప్పదోంగిన దారలుం,
బెందికెలగు కంఠబిలములనుండి । క్రందుగా దివిం బ్రాంకు రక్తధారలును,
వాకువప్పంగ వ్రాలి వలం జిక్కినట్లు । మోకులం బ్రేవుల ముడివడ్డ తలలు,
నజ్జుగా నాల్కలు నడిచుంకిం గఱచి । పిజ్జునం దస్నక వ్రీలు రథ్యములుం
దఱచయ్యె; నప్పుడు తపనమండలము । నెఱివేంది పసనెక్కె నింగి చక్కటికి.

వృషసేనుం డభిమన్యుం దాంకి మూర్ఛితుం డగుట

అప్పుడు వృషసేనుం డభిమన్యుమీంద । ముప్పిరిగొను రోషమునం దేరు ద్రోలి
యమ్ములపస గొనయమ్ము సారించి । యెమ్ములేయుంగ, నొప్పి యెన్నక యతండు
సారథి భంగంబుం జాపభంగంబు । నా రథికుని కేతనాశ్వభంగంబు
రౌద్రవక్షోవిదారణమును జేయు । నుద్రేకగతి వాండు నొకశక్తి వైచె;
గదవైచె శూలఖడ్గంబులవైచె. । బదంగి వాం డవి ద్రుంప నొడలెల్ల నొంప
... ... । ... ...
వాండట్లు పాఱిన వచ్చి పార్థుజునిం । గాండి రసాతిరేకమున వసాతి
యడ్డమై తాంకిన నభిమన్యుం డతని । దొడ్డనారసముచం దునుమాడి యార్చి

1. వల. 2. ప్రకంటక. (మూ).

యచ్చటి నృపులు మహాసైన్యయుతులు । గచ్చువిచ్చుగఁ దస్సు గదిసిన, మారి
నెఱయ నేరులఁ ద్రావు నీరథిభోలెఁ । దఱచు మిడుతఁ గాల్చు దానాగ్నిభోలె
జంతుపారణసేయు జముఁడునుబోలెఁ । బంతమూడిసయట్లు పగిరూర్వఁ జూచి
యని నేను గర్ణుండ నని, నేను గృపుఁడ । నని, నేను ద్రోణుండ నని యు, శల్యుండ
నని, దుస్సనేనుండ నని, నేను నేన । యనియు, నశ్వత్థామ యనుకొనఁ వెఱచి
యధికులు నొదుఁగుచో, నంత శల్యజుఁడు । విధి తన్ను బ్రేరేప విజయజుఁ దాఁకి
రా రాజు మదిమెచ్చ రణమొనరింప । నా రుక్మరథునిపై నభిమన్యుఁ డలిగి
చట్టలతోన మస్తక ముర్వీగతూల । గట్టి పాఱమ్ములఁ ఖండించినైన,
వగనొంది పలుపురు వాని నెచ్చెలులు । మగటిమి హరునైన మారొక్కనువారు
సారథి రథ రథ్య సహిత మజ్జోదు । నారసంబులవాన నడుకొని ముంపఁ,
గవ్వడిచేఁ గన్న గంధర్వమాయ । యవ్వీరుఁ డడరించి యప్పుడు వారలకుఁ
దముఁ బెక్కు-బలములు తాఁకినట్లగుచు । బ్రమయుచుఁ జొచ్చి సౌభద్రుఁ డద్దొరల
నూఁచకోఁత యొనర్ప నొకట మొండెములఁ । బాఁచె మస్తకములు పడి యావులించి.
అంత రా జతని సాహసవృత్తి కలిగి । యంతంతనున్న సైన్యముఁ గూడఁదిగిచి
కరటి ఘంటా తురంగమ కింకిణీక । నరకంఠ రథనేమి నాదముల్ బెరయ
నకరుణ ఘనజన్య నభిమన్యుఁ దాఁకి । వికటాస్త్ర శతుశస్త్రవిద్యఁ బ్రేఁబడినఁ,
దనబారిఁ బడిపడి దట్టమైయున్న । ఘనసేనఁ బోనీక గాండీవికొడుకు
అంగఖండముల రథాంగఖండముల । సంగతి వస్త్రభూషణ శకలముల
హతహస్తి హయ విక్రతాకార తతుల । నతవీర సుభటుఁడైన ట్లాజిఁ గప్పి,
బలములఁ జదిపి, భూపతి యొత్తిపాఱ । నలుగులఁ బఱపుచో, నాభయంబునకు
'నోడకుఁ డోడకుఁ డోకఁ డింతె' యనుచుఁ । గూడి కొందఱు రాచకొడుకులు నిగిడి
ప్రిదిలి రాతనిచేతఁ బెనుచొఱ నోరఁ । బ్రిదిలిన చిఱుచేప పిండునుబోలె.
అట్లు సత్యశ్రవుం డాదిగా నృపులు । చిట్లుట రారాజు చేరుట చూచి
కాళ్లు వణంక సంగములు చెమర్ప । నోళ్లెండఁగా నీతనూజులు విఱిగి
పగిలి పైపైఁ బాఱఁ బతి చూచి వగచి । మగిడి కోల్తలసేయ మది నీసువుట్టి
పరఁగ సౌబల బృహద్బల కర్ణకృపులు । గురు కృతవర్మలు గురుతనూభవుఁడు

---

1. బోర. (మూ).

యెడచూచి చించుక యీాయొద్ద మనవు । వెడలుట బుక్కి వి(క్రమ(క్రముగను.
చట్టలు వాపితి సైనికోత్తముల ; । మట్టి మల్లాడితి మండలాధిపుల ;
విచ్చితి కర్ణాది వివిధో(గ్రభుజులఁ ; । దెచ్చితి రారాజు దిక్కు చుకుక్కనకు.
తొంటి దేవాసుర తుములంబునందు । వింటి నేఁడగులావు వింట లే దెందు.
వేమాఱు నీచేత విఱిగిన వెనుక । నేము తలంతురో యింకఁ గౌరవులు!
కావున సైంధవు గలకల సంజ్ఞఁ । ద్రోణచూచుకి గెల్పుతోడ సింతటను
గౌంతేయ వీరులఁ గలియుట యొప్పు ; । నెంతయు నలసితి నేను నీ యాన ;
తెగినయట్లున్నారు తెగరు కౌరవులు । తెగఁ బాఱ నిగిగాని తెలుపితే.'' దనిన
'కురుశేష మాహుతి గొనక యేనేల । మరలుదు ?' నని యభిమన్యుండు వలికి
సైంధవుపైఁ దేరు సారింప, నెదిరి । గాంధార రాజును గర్ణుండుఁ గృపుఁడు
గురు కృతవర్మలు గురుతనూభవుఁడుఁ । బరఁగ శల్యుఁడు బృహద్బలుఁడు నదల్చి
నరి నుగ్రమృగములు శరభంబు గూన । నరికట్టుకొన్న యా యనువునఁ బెనఁగ
నందఱ శరములు నతఁడు వారించి । యందంద నఱువదియమ్ముల గురుని
బలియు నశ్వత్థామఁ బదిసాయకముల । నలువది నాల్గు బాణంబులఁ గర్ణు
వెనఁ [1]బదేనమ్ముల విను కృతవర్మ । ... ...
... ... । పోఁడిగాఁ ద్రిదశాస్త్రములఁ బృహద్బలుని
నాఱు నిర్వదినాల్గు నమ్ముల శల్యుఁ । దూఱించి, కృపు తేరు దునుమాడి యార్చె.
అందఱు భయముల నస్త్రముల్ మఱచి । స్పందడి పడఁగ, వాసవపుత్త్రుఁ దాఁకి
పరభీకరుఁడు సూర్యభానుఁడన్ రాజు । శరవేణికలఁ గప్పి శక్యంబు గాక
యతని నారాచ ధారాచుమనమున । మృతుఁడైనఁ దత్సేన మొదపెఁ గోడ్త్రోస.
అదిగాక ద్రోణ కర్ణాదుల బలము । పొదివి భగ్నంబయ్యెఁ బురుసింహుచేత ;
వడి [2]మేఘవేగ సువర్చసులట్లు । కెడసి రాగతిఁ జంద్రకేతుండుఁ బడియె.
అంతఁ [3]క్రోధవిలిప్తులైన భూపతులు । దంతి భీకరులు బృందారకు లనఁగ
నవ్వీరుఁ దాఁకి సహస్ర ఖండములఁ । దెవ్వి ; గప్పడు సాఱె దెసచెడి సేన.
నృపుఁడంత [4]నరదంబు నెక్కి చే వీచి । యపుడు పాఱెడుసేన నటు మరల్చినను
ఆవీరవరుని బాణాసన విద్య । నెవ్వని యక్షంబు నెక్కి గింతయును.

---

1. బదియేనునమ్ములఁ గృతవర్మ. 2. మోఘలెగసు వర్చలులట్లు. 3. (క్రోధసవు(త్రులైన. 4. తన సేన రథమెక్కి-చూచి. 5. నృపుఁడుసాఁజెడుసేన నిలుమని పించె. (మూ).

కర్ణుఁడంతటఁ గర్ణకుమారకేతనుని । దుర్నివారత చూచి తొలఁగక నిగిడి
పెనఁగి యించుక సేపు భీమాస్త్ర భిన్న । తనుఁడయ్యు నతని శస్త్రములు చింపఁగను
శాంతుఁడై యొఱగెఁ; గోసల బృహద్బలుఁడు । సంతతధారాస్త్ర జటిలుఁడై తాఁకి
సౌభద్రు సూతాశ్వ సహిత రథంబు । వేభంగి నొంచి యవ్వీరు బాణముల
ప్రతికృతై వ్రాలిన, నాని బంధువులఁ । జక్కాడె నార్జుని శతసంఖ్య నపుడు.
మఱియు మాగధుని నశ్మకేతనాముఁ । దఱిమి యార్జుని త్రుంచి, తగనొక్కకోల
నురమున నొక్కకోల నూరువు వెడలఁ । దొరఁగించి తూలించె దుశ్శాసనునిని.
శకుని తాఁకిన వాని సకలసంభ్రమము । నొకకోల దిగమ్రింగి యుగ్రుఁడై యతఁడు
అట్టహాసముచేసె; నతని కోల్తలకు । నెట్టివాఁడును నిల్వ నెక్కడివాఁడు!
అర్జుని యీకీర్తి నాజిఁ గౌరవుల । నిర్జించియును దృష్టి నెగడక యంత
రారాజు తేరికి రా, రాధకొడుకు । చేరి ద్రోణునిఁ బల్కెఁ జిత్తంబు వణఁక:
"ద్రోణ, యెన్నఁడు నిట్టి దురము నేనెఱుఁగఁ । బ్రాణాతురము వచ్చె బలములకెల్ల.
తలపడి చూచితి ధవళాశ్వుతోడఁ; । గలహించి చూచితిఁ గడు భీముతోడ;
నించుక నిటు నొవ్వ; నిప్పు డీతనిని । వంచనఁగాని గెల్వఁగరాదు మనకు.
భటుల మానము వోయెఁ బలుమాఱు వినుఁగ; । నిటువంటివాఁడు పోనిచ్చునే మనల!
ఇందఱుఁగూడి యేకయత్నమున । బ్రమందఁ జేసినఁగాని మడియఁడు వీఁడు;
ధర్మంబు లెన్నినఁ దప్పఁ గార్యంబు; । నిర్మలయశ, యింక నీ చిత్త." మనిన
ఆచార్యుఁ డిట్లను: "అది నీవు మాకు । సూచింపనేటికి సూతజ, తెలియ?
వలనేది మీవంక వ్రాలిన చూడఁ । దలఁపోయ నున్నవే ధర్మమార్గములు!
ఈవు వినఁ బ్రమంపిన నే సూతుఁ బ్రమంతు; । నావల కృపుఁడు రథ్యములఁ జెండాడు;
కన్నవారము నుఱుకన్నట్టులేయు । నున్నతి గొనుఁ గాని యొదుఁగఁడు వీఁడు;
ఇది నీవు మోహముల కెదిరించి తోడఁగు । పిదప నార్జుని యెంత పెనఁగినఁ బెనఁగె;
శరచధారణ విద్యాలిమిఁ గయ్యమునఁ । బవులఁడు మనమెంత పగులనేసినను."

కర్ణాదియోధవర్గము వంచనచే నభిమన్యు మడియించుట

అని ప్రసన్నాలకర్ణు నటు చెప్పఁ బనిచి । యనుపమ యత్నులై యపరాహ్ణవేళఁ
గలశాక్షి విహరించు కలభంబు మ్రింగఁ । దలఁచు నుగ్రగ్రాహ తతివోలె వారు
తలపడి సేనాఘోష దిశావీథి । నెలకొన సౌభద్రు నృపరుద్రుఁ దాఁక

కర్ణుఁడంతటఁ గర్ణికారకేతనుని । దుర్నిరీక్షత చూచి తొలఁగక నిగిడి
పెనఁగి యించుక నేపు భీమాస్త్ర భిన్న । తనుఁడయ్యు నతని శస్త్రములు చింపఁగను
శాంతుఁడై యొఱగెఁ; గోసల బృహద్బలుఁడు । సంతతధారాస్త్ర జటిలుఁడై తాఁకి
సౌభద్రు సూతాశ్వ సహిత రథంబు । వేభంగి నొంచి యప్పీరు బాణముల
వ్రక్కలై వ్రాలిన, వాని బంధువులఁ । జక్కాడె నార్జుని శతసంఖ్య నపుడు.
మఱియు మాగధుని సశ్మబలకనామఁ । దఱిమి యార్జుని త్రుంచి, తగనొక్కకోల
నురమును నొకకోల నూపిరి వెడలఁ । దొరఁగించి తూలించె దుశ్శాసనునిని.
శకుని తాఁకిన వాని సకలసంభ్రమము । నొకకోల దిగమ్రింగి యుగ్రుఁడై యతఁడు
అట్టహాసముచేసె; నతని కోల్తలకు । నెట్టివాఁడును నిల్వ నెక్కడివాఁడు!
ఆర్జుని యీరీతి నాజిఁ గారవుల । నిర్జించియును దృప్తి నెగడక యంత
రారాజు తేరికి రా, రాధకొమకు । చేరి ద్రోణునిఁ బల్కెఁ జిత్తంబు వణఁక:
"ద్రోణ, యెన్నఁడు నిట్టి దురము నేనెఱుఁగఁ । బ్రాణాంతరము వచ్చె బలములకెల్ల.
తలపడి చూచితి ధవళాశ్వుతోడఁ; । గలహించి చూచితిఁ గడు భీముతోడ;
నించుక నిటు నొవ్వ; నిప్పు డీతనిని । వంచనఁగాని గెల్వఁగరాదు మనకు.
భటుల మానము ఓయెఁ బలుమాఱు విఱుగ; । నిటువంటివాఁడు పోనిచ్చునే మనల!
ఇందఱుగాఁ గూడి యేకయత్నమున । ముందఁ జేసినఁగాని మడియఁడు వీఁడు;
ధర్మంబు లెన్నినఁ దప్పఁ గార్యంబు; । నిర్మలయశ, యింక నీ చిత్త." మనిన
ఆచార్యుఁ డిట్లను: "అది నీవు మాకు । సూచింపనేటికి సూతజ, తెలియ?
వలనేది మీవంక వ్రాలిన మాకుఁ । దలపోయ నున్నవే ధర్మమార్గములు!
ఈవు విల్ ద్రుంచిన నే సూతుఁ ద్రుంతు; । నావల కృపుఁడు రథ్యములఁ జెండాడు;
కన్నవారము మఱి కన్నట్లులేము । సున్నతి గొనుఁ గాని యొదుఁగఁడు వీఁడు;
ఇది నీవు యోధుల కెఱిఁగించి తొడఁగు । పిదప నార్జుని యెంతపెనఁగినఁ బెనిఁగె;
కవచధారణ విద్యకలిమిఁ గయ్యమునఁ । బవులఁడు మనమెంత పగులనేసినను."

కర్ణాదియోధవర్గము వంచనచే నభిమన్యు మడియించుట

అని సైనికులకెల్ల నది చెప్పఁ బనిచి । యనుపమ యత్నులై యపరాహ్ణవేళఁ
గలశాబ్ధి విహరించు కలభంబు క్రియఁగఁ । దలఁచు నుగ్రగ్రాహ తతివోలె వారు
తలపడి రణధూళి నశదిశావీథి । నెలకొన సౌభద్రు నృపరుద్రుఁ దాఁక

నప్పుడు గలకాక యది వీరి కనుచు । నప్పూఁపు గానక యాతఁ డాభటుల
బాణాగ్నిహోత్ర వైభవమునఁ గాల్పఁ । బ్రాణభీతియు సిగ్గుఁ బరఁగఁ గర్ణుండు
వెనుక చుట్టుకవచ్చి విజయనందనుని । ధనువు భీకరభల్లధారఁ దున్మాడె ;
ఆలోన గురుఁడు రథ్యమ్ములఁ దునిమె ; । నాలోనఁ గృపుఁడేసె నడఁగ సారథిని ;
శరము లేసిరి నిల్చి శల్యహార్దిక్య । గురుసుత శకుని బాహ్లీకు లాదిగాఁగ.
విరథుఁడై చాపంబు విఱిగి ఘోరాస్త్ర । భరితుఁడై విస్తరింపఁగ రాక యతఁడు
పలకయు వాలును బూనుదండముల । నలిఁగొని మింటికి నవలీల దూఁటి
యట వచ్చు శక్తుల నమ్ముల గదలఁ । బటు శూలములఁ దాఁకి పడఁ జరించి
యెట వ్రాలునోయని యెల్లరు నొదుఁగఁ । బటులీలఁ గుంభజుఁ డై నుఱుకుటయుఁ,
దునుమాడునెడఁ గని ద్రోణుఁ డవ్వాలు । ఘనచూర్ణముగఁ జేసెఁ ; గర్ణుఁడప్పలక
... ... । ... ...
అవియును నిష్టైన సర్జునాత్మజుఁడు । తవులక చక్రంబు తన తేరి మీఁద
నున్నచోఁ గైకొని యుడువీథి కెగసి । కిన్నరుల్ గంధర్వ గీర్వాణ వరులు
మొదలైన దేవతల్ మున్ను గీర్తింప । (వదనంబు క్రోధవిహ్వలమై చెలంగ)
నొడలి శోణిత ధార లుర్విపై నురలి । తడుప మండలగతిఁ బార్శ్వుఁడై తిరిగి
యెట్టి యభ్యాసమో యిది యని తోఁప । నిష్టైతి నని వింత యింతయు లేక
ధర వ్రాలి గురుని ముందట మహాసేన । దొరఁగొని నఱకుచో, దొరలెల్లఁ గవిసి
చయ్యన వ్రయ్య నచ్చక్ర మేయుటయు, । నయ్యుక్తి గదగొని యసురేఁడు బిట్టార్చి
జడియక గవిసి యశ్వత్థామ మీఁదఁ । బడిన నాతఁడు వాఁడె బ్రాణంబు నలసి.
అతనిసూతు రథంబు హరులఁ జెండాడి । ప్రతిపీరతతి ఘోరభావుఁడై యతఁడు
భీమాస్త్రముల నేదుపెరిగినయట్లు । రోమాంచమైనట్లు రూపుచూపట్ట
గాంధారుఁ గెలఁకులఁ గాంచి యచ్చటికి । సంధించుకో, వాసి సంబంధు లెయిది
విపుల తేజులు సప్తవింశతి సంఖ్య । నృపతులు హతులైరి నీ పొత్తువలన.
అతఁ డంత వీరసాతిశేకమున । గతికిఁ గాల్దేలు చాకయుఁ దీవ్రగతిని
[1]దడవి వసాతేయ దశకంబుఁ జదిపి, । కడఁగి కేకయ సప్తకంబును గెడపి,
[2]తునురయ్యి నిందఱఁ దునుము వీఁడనఁగ । సమసియు నింతఱఁ చదుపువీఁడనఁగ

---

1. యడలివసాతియ్య. 2. తునుమయ్యె. (మూ)

నలసినవారి హాస్యముగఁ బల్కుచును, । దెలిసి తాఁకినవారిఁ ద్రెన్వనేయుచును
జరియింపఁ, గదిసి దుశ్శాసను కొడుకు । శరకోట్లునేయంగ సౌభద్రు నొడల
నేసాయకము నాట నెఱుఁగనిచోట, । నేసాయకము లేక యితఁడు నగ్గదను
ఆతని రథసూత హయముల మెదుపఁ । జేశ వాఁడును గద శీఘ్రుఁబై గొనుచు
జగతికి దాఁటి నిశ్శంక నవ్వీరథుఁ । దగుచాయ నేయ నాతఁడు తప్పఁ గ్రుంగి
పదపడి తా వ్రేసెఁ ; బ్రభువ, మీవాఁడు । గదక ట్టె యొకవ్రేటు కరమునఁ గొట్టె.
పొనఁగ నేమనిచెప్పఁ బులి వేదవడినఁ । బసులవాఁ డెక్కు-నన్ పలు కొప్పుఁగాక
సౌభద్రుఁ డెట్లు ? దుశ్శాసని యెట్లు ? । వేభంగి రణమెట్లు ? వినుమిట్లు పెనఁగి
కాఁకమై నిద్దఱు గదలెత్తి వైచి । తాఁక మేదిని వ్రాలి తవిలిరి మృతికి
భేరీరవంబులు భెరయ నవ్వేళఁ । గౌరవు లార్చిరి గగనంబు నూఁగ.
నెత్తుటఁ బోన నీలాలకములు, । మొత్తులఁ జెదరిన ముత్యాలసొమ్ము,
వాలుగుండెలఁ బట్టి వ్రస్సిన యురము, । లీలమై దొరఁగి వ్రాలిన కన్నుఁగవయుఁ
గలిగి విమాన భగ్నంబునఁ బడిన । కలికి వేలుపుఁ బోలె గాండీవికొడుకు.
అట్లున్నగతికి భూతా క్రోశ మయ్యెఁ ; । జిట్లిరి విమతులసేనాధిపతులు.
తరలు భూషా మణి తారలు చెదరఁ । దను రక్తరాగ సంధ్యారాగసీమఁ (?)
గ్రొన్నెలగతి వ్రాలు గొమరు సౌభద్రుఁ । గన్నారఁ జూచి పొక్కనివారు లేరు.
కరిశైల నరనక్ర కరవాల మీన । హరిభంగ రుధిరాప్త లమరు దుర్ధాబ్ధి
యోగనిద్ర మురారి యున్నయట్లున్న । మూ గుణో త్తముఁ జూచి యడ లెట్లుగాదు?
కూలిన యఱపీనుఁగుల యార్తరవముఁ, । గాబువలై పాఱు ఘనరక్తరవము,
దివి నట్టలాడి మేదినిఁ బడు రవముఁ, । బవిలి యోధులు భీతిఁ బాఱెడురవము
సౌభద్రుఁడున్నట్లు సమరమున్నట్లు । నాభూమిఁ దోపించె నాటోపమునను.
అంత హాహాధ్వను లడరఁ నామృతికిఁ । గాంతేసు సేనలు కదనంబు విడిచి
తవిలి పాఱిరి శోక దందహ్యమాన । వినశాత్ములై మిన్ను విఱిగినట్లగుచు.
అంత సైంధవుఁ డుబ్బి యార్వ నీసేన । నెంతయు సంతోష మిమ్మడింపంగ
నిక్కము తోడుగా నిలిచి ధర్మజుఁడు । చక్క- నేనలఁ బిల్చి సన్నలు చేసి
" ఇనుఁడు గ్రుంకఁడు నిల్వఁ డేల పాఱెదరు ? । మనకేల భయ మభిమన్యపాటునకు?
వాఁడు పాండవులకు వాఁడిరా రిపుల । వేఁడిఁ జెండాడి యావిధిఁ బడ్డ నేమి ?
వాశార్చినను గెల్చువారము మనము ; । చేరుఁ డిప్పుడె రాజుఁ జిక్కెంత." మనఁగ

దెలివి పాండవసేన తిరిగి మీసేనఁ । దలపడి పోరుచోఁ దపనుండు గ్రుంకె.
క్రుంకినఁ బ్రాణేశుఁ 1గూడఁ బ్రతీచి । కుంకుమ మూడెనాఁ గొమరొప్పె నందె.
హరియల్లుఁ డీల్గి రేఁబోడిన భంగి । నగుఁగుఁ డంబుధిఁ గ్రుంక సఖిలభూతములుఁ
దలఁకి తారు శివాతంబుల తోడ । 2నెలుఁగు పుచ్చిన మూడ్కి నే తెంచె సపుడు.
నెత్తుటఁ దోఁగిన నేలయు నపుడు । లత్తుక సలికిన లాగయ్యెఁ జూడ.
శవభక్షణము సేయు శకుని పిశాచ । రవములు లోక భైరవములై మెఱసె.
సరినంతఁ దోసరోషంబుల తోడఁ । గురుపాండవుల సైనికులు వేలములకు
నడతెంచి సమర సన్నాహంబు లూడ్చి । యడలున సాంధ్యకృత్యము లొనరించి.

అభిమన్యువ్యథితకి ధర్మజుఁడు శోకించుట

రందు ధర్మజుఁ డాత్మ నధికశోకమునఁ । గుందుచు దొరల వీడ్కొలుపన మఱచి
యొంటి వస్త్రముతోడ నుర్వీ గూర్చుండి । కంట బాష్పములొల్కఁ గరుణవిస్ఫురణ
నూనిన వేడినిట్టూర్పులు నిగుడ । నూనుచుఁ దలఁచి యర్జునుని దలంచి
మోము గదల్చి భీముఁడు మొదలైన । సామంతులకు లజ్జ జనియింపఁబల్కెఁ :
“ఒచ్చెమయ్యెఁ గుమారుఁనొప్పించి మనము । వచ్చితి మచటఁ గావఁగ ననువు గాక
అది యెఱుఁగక లోకు లాడుదు ; రింకఁ । గదన మేటికి ! రాజ్యకథయు నేమిటికి !
పోదుఁ దపంబుండఁ బుణ్యాశ్రమముల ; । జోదులు వొండు మీ క్షోణుల కింక.
ఏమని యుత్తరంబిత్తు నగ్గునన ? । కామహాత్ముండు వచ్చి యభిమన్య నడుగ ;
అల్లుని నడిగిన హానికి నేమందు ? । చెల్లఁబో ! యిదియు నేఁ జేసినకీడు.
ధరయేలుకాంక్షఁ బద్మవ్యూహ మేను । జొరుమంటి బాల్యంబు చూడక సుతుని.
‘వెరవునఁ జొరఁగాని వెడలిరానెఱుఁగఁ । దెరు’ వని వాఁడాడెఁ దెలియలేనైతి !
బెబ్బులికూన గోబృందంబుఁ జొచ్చు । గబ్బున వైరిచక్రముఁ జొచ్చి యొకఁడె
యెన్ని తేరులు గూల్చె ! నెందఱఁ గూల్చె ! । నెన్నఁడు వింటిమే యింతటివాని !
‘చొరుము నీ వెంటనే చొచ్చెన’ మనఁగ । నరిగె నామాటకు నక్కటా ! నమ్మి.
ఏ చిన ముట్టడ నెంత నా కెమరు । చూచెనో ! యితరుండు చొరఁ డెవ్వఁ డందు.
తనయునిఁ జంపించు తలఁపునఁగాదె । యెసరంగ సైంధవు నొడ్డె విధాత !

---

1. గూడినప్రతిచి. 2. యెళ్ళవు వచ్చిన. (మూ)

[illegible] యేనెందుఁ జొత్తు! । భగ్గునఁ బోవొకో ప్రాణనాయువులు!
[illegible] నైన । నించుక యాఱునే యీశోకవహ్ని!
[illegible] యేమి గాఁగలవాఁడో! యిదినాకు చింత.
[illegible] బోరామి తీర్చు । పురుహూత సుతునకా పుత్త్రశోకంబు!
[illegible] యోధులు పొదివి । చక్కాఁడిరని విని శక్రనందనుఁడు
[illegible] గూల్చునఁ; గూల్చినను । సరియైన మరణమే సౌభద్రునకును!"
[illegible] సందఱుఁ బట్టి । జననాథుఁ దెల్పి యచ్చట నిల్వఁబెట్టి
[illegible] రచ్చటికి వ్యాసుండు । సంతత సుఖకళా చతురుఁ డేతెంచి
[illegible] పల్కఁదొడఁగె: । "క్షితిప, యేమున్నది చింతింప నింత?
[illegible] దొడరు జంతువుల; । కా చావు మఱియు మర్యాదతో రాదు;
[illegible] చచ్చు ముత్తాత నిలుచు; । ప్రమ్మరవ్వయుఁ జచ్చు గర్భస్థుఁ డుండు;
[illegible] సీల్లు గుర్బలుఁడు చాకుండు; । నిల నధార్మికుఁ డుండు నీల్లు ధార్మికుఁడు.
[illegible] చేసె! సౌభద్రుఁ బోలు । చావురా; దిటు వైరిచక్రంబు వ్రాల్చి
[illegible] బ్రాపింపరాని । నిరుపమగతిఁ గాదె నీ పుత్రుఁ డేఁగె!
[illegible] సృంజయుఁడను రాజు । శమియించె నారదసంయమి పలుక.
[illegible] యమశమనయ!" । అని తగ నా యితిహాసమ్ము చెప్పె:

సువర్ణనిష్ఠీవి చరిత్ర

సృంజయుఁ డనువాఁడు శివునకుఁ దొల్లి । సంజాత భక్తితో సంతాన కాంక్షఁ
[illegible] మెప్పించి తగ నిట్లు నడిగె: । 'త్రిపురారి, పుత్త్రు [2]నర్పింపుము నాకు.
[illegible] మూఁగ సృష్ఠీవనముల । మెఱయు బంగార మిమ్మిన్న దినదినము;
[illegible] సిచ్చె నీశ్వరుఁడు; । పదపడి యతఁడట్టి పట్టిఁ బుట్టించె.
[illegible] నిష్ఠీవి । నా సిచ్చి పెనుచుచు, నానాఁటఁ బసిఁడి
[illegible] గడించి కోట్లకొలంది । యోడక బ్రదుకంగ, నోర్వలే కపుడు
[illegible] వాసిఁగొనుచు । నడవికిఁ బోయి యొయ్యనఁ బుట్టవ్రచ్చి
[illegible] సుతుఁగాంచి వాని దహించి । తన వీటి కరిగి యెంతయును జింతింప

---

1. శమ. ... నర్పింపుము. (మూ)

నను బోలె నచటికి నారదుఁ డేగి : । " ఓనరాజ, యేటికి వేగఁ జిత్తమున ?
పోయెడు పిండంబు పోవు నెప్పుడును ; । ఈయని కొలఁదులే యిటఁ జన్నన్నపులు.

షోడశ మహారాజ చరిత్ర

సంనర్తుఁడను మహానయమి నవన । సంవిధానంబులు సకలంబు నడపఁ,
బురుహూతముఖ్యులు బొందితో వచ్చి । చూయింపఁ గాఁ, దగుసాముగ్రి మెఱయ
క్షితిఁ బెక్కుఁ-ద్రతువులు చేసె మగుత్తు ; । అతఁడు పోయెను గాక యనని నున్నాఁడె !
కనక [1]పాత్రీన సక్రములతో నజ్ర । పసివడి యేఁ లోటఁ బడిఁడి నర్పింప
నర్థుల కయ్యర్థ మర్థి నిచ్చుచును । బార్థివముఖ్యుఁడై బహు పుణ్యనదుల
సనిశంబు నశ్వమేధాది యాగములు । నొనరించినట్టి సుహోత్రుఁడున్నాఁడె !
కనకాశ్వములు వేయి కరులొక్క-వేయి । కనకంబుతోఁ గన్యకలు నొకలక్ష
(గసక శృంగంబులుగల పశుల్ కోటి) । యొసర విప్రుల కిచ్చి యోరంత ప్రొద్దు
సాంగంబుగాఁ జేసె సకల యజ్ఞములు । సంగడొత్తఁడు వోయె నవనిపై లేఁడు.
తే కెల్లదీవులఁ దిరిగిరా నెచట । వైరి నూత్రము లేక వాజిమేయములు
భవుఁడు వెచ్చము నమపఁగఁ బెక్కుచేసి । కువలయము సురులకుఁ గోటికోట్లిచ్చి
యడిగిన నిజమాంసమైన నర్థులకుఁ । బుడికి యిచ్చిన శిబి బొంది నున్నాఁడె !
హరువిల్లు విఱిచి మృగాక్షికై పూని । శరనిధిఁ గట్టి రాక్షసరాజుఁ గొట్టి
విశ్వంబు తనరాజ్యవిధినంబు గోర । సశ్వమేధ శతంబు లనవేక్షఁ జేసి
బ్రదుగ బ్రాహ్మణులకుఁ బదివేల కోట్లు । మొదవుల నిచ్చె రాముఁడు భువి నేఁడి ?
తాతలు గతిలేక తపసి శాపమున । భూతియై పడియున్నఁ బోయి యొక్కఁడును
మించినతపమున మిన్నేరు ధరకు । డించి మోక్షము సంఘటించె వారలకు ;
చేసె జన్నము లెన్నో ; చెల్లఁబో ! నిట్లు । రాసి కెక్కిన భగీరథుఁ డున్నవాఁడె !
తను జేరి గగుడ గంగగ్వలు గొలుప । ధనములఁ బ్రజనెల్లఁ దనయట్ల దనిపి
యన్న పర్వతముల నాజ్యపు నదుల । మన్న కాలము విప్రమండలిఁ దనిపి
వాసవుగతి నూఱు వాజిమేయములు । చేసె దిలీపుఁ డీక్షితి నున్న వాఁడె !
పురుహూతుకరమునఁ [2]బుట్టునాజ్యంబు । నురభి చేపినపాలు జుఱ్ఱి వర్ధిల్లి

1. పాత్రిపనవపత్ర. 2. బుటినిత్యంబు (మూ)

యవనికి డిగ్గి యేకాతపత్రముగ । నవనిసొలుచుఁ బెక్కు యాగముల్ చేసి
న్యాయమార్గంబున నడపి భూప్రజలఁ । బ్రోయె నా మాంధాత భువినేఁడు గలఁడె!
తొల్లి దేవాసుర తుములంబునందు । నెల్ల దైత్యుల గెల్చి యింద్రు కొప్పించి
శుక్రుని యల్లుఁడై సుచరిత్రుఁ జారు । విక్రమాఢ్యుఁ గులంబు వెలయించు వానిఁ
బట్టిగాఁ గాంచె నేర్పడ దివ్యమహిమ ; । నట్టి రాజు యయాతి యణఁగఁడా పుడమి!
వానధర్మంబులుఁ దగ వైరిజయము । నే నృపాలుని కంటె నెల్లగాఁ గలిగి
దుర్వానుతోనైన దొడరి సత్యమున । గర్వింపనోపి, చక్రము పనిసేయ,
వారాసివలయిత వసుధ పాలించె । నారాజు నిలిచెనే! యంబరీషుండు ;
అరుణుని నడిగి ధర్మాసక్తి గాంచి । ధరఁ గొంతక్షేత్రంబు తనపేఁ బరఁగఁ
గడఁగి ముప్పదియాఱు ఘన యోజనములు । వెడలుపు నిడుపుగా వేదిఁ గట్టించి
యందు యాగముచేసె సయుతవర్షములు । బ్రమందకి మానెనే! మహి నట్టిగయుఁడు.
అలర భార్యలు లక్ష, యందు నొక్కొక్కఁ । వెలఁదికి వేవురు వేవురు సుతులు
నట్టి గృహస్థుఁడై యఖిలయాగములు । పట్టిన ధనమిచ్చి పలుమాఱు చేసి
నాకి వీడన విమానంబెక్కి తిరిగి । చాకుండ నేర్చెనే శశిబిందుఁడైన!
విడువక యిరువది వేవురు వండఁ । బుడమిపై నిష్టాన్నములు ప్రజ కిడుచు
ధృతి మమ్మఁ దొలుత వధింపవే యనుచుఁ । బ్రతిపశువును వచ్చి ప్రార్థింపఁ గ్రతువు
రంతిదేవుఁడు చేసె రమణ మాఱాఁడు । లంత రాజును నిత్యమై యున్న వాఁడె!
కలభంబు శరభంబుఁ గంఠీరవంబు । సులభంబుగాఁ బట్టి సూరతనెక్కి
తపసులచే సర్వదమన నామంబు । నృపులు మెచ్చఁగఁ గాంచి నేల యేలుచును
ధరఁ బెక్కువాజిమేధమ్ములు చేసి । భరతుఁ డంతటిరాజు పడకుండఁ డయ్యె.
రమణ రథంబులురాఁ బోవవలసి । సమతలంబుగ నుర్వీ జమదినరాజు
గోరూపధారిణిఁ గుంభినిఁ బిసుక । మేరువుఁ బనిచిన మిహిరప్రతాసి
తనపేరు పృథువుగా ధరణిలో మనిన । ఘనుఁడు పృథుండట్టి క్రతుకర్త వేఁడి?
వేనరకయ గార్త వీర్యుని గెల్చి । రాసినన్పుల నిర్వది యొక్కమాఱు
అడపి ధారుణి నాలుగించులు గెలిచి । కడపట నాభూమి కశ్యపుఁ జేర్చి
రాజయోగ్య మహాధ్వరంబులు చేసి । యా జామదగ్న్యుండు నడఁగెనో లేదొ!
కావున నెంత మీ కనక నిష్ఠీవి! । భూవర, వగవకు బుద్ధి నాతనికి.'
అని చెప్ప సృంజయుం డాత్మఁ జిచ్చారి । మని నంచినట్టివి మున్నును గలవు.

వీరధర్మమునఁ ద్రెవ్విన తనయునకు । వీర, ధర్మముగాను విను మిట్లు వగవ.
తమ్ములుఁ దనయులు దండాధపతులు । నెమ్మి జయ ప్రాప్తి నీకు నీఁగలరు.
ఆసుఖంబు దలంపు మనుశాంతి.” ననిన । వ్యాసవాక్యంబుల వగలాఱి నృపుఁడు
కడుభక్తి ముని నించి క్రమ్మఱ నాత్మ । వడఁకేఁ గవ్వడిఁకైన వగఁ దలపోసి.
అని సంజయుఁడు చెప్పి నాఁబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యామ్నాఁద । నెప్పాటఁ గథ చల్లె నెఱిఁగింపు.” మనిన
సాకేతజన మోక్షసరణి సోపాన ! । నాకలోక భయూపనయన ప్రవీణ !
పరమ యోగానంద భరితాంతరంగ ! । సరమారమణి నిత్యసంస్తూయమాన !
కనక సీతా యోగ కల్పితయూగ ! । జనకనృపాల రక్షాసేత చరణ !(?)
గుహదత్త నౌకానుకూల విహార ! । బహు జనాశ్రిత తుంగ భక్తాంతరంగ !
ఇది సదాశివ భక్త హితగుణాసక్త । సదయ స్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతి మద్విధేయ తిమ్మయ నామధేయ
విరచిత ద్రోణాఖ్య విపుల పర్వమున । నరుదు మీఱఁగ ద్వితీయాశ్వాసమయ్యె.

తృతీయాశ్వాసము



శ్రీ మందిరాకార, శిలితాకార, । కోమలోత్పలధామ, కోసలరామ!
వారిధి వ్యూహంబు నడిఁజొచ్చి యసుర । వైరి వధించు దేనా! చిత్తగింపు.
జనమేజయునకు వైశంపాయనుఁడు । మును వినిపించిన ముఖ్యమార్గమున
నక్కథకుఁడు శౌనకాది సన్మునుల । కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె:
ఆరీతి వ్యాసుని నసిచి తా నాత్మ । నారాజు పొగులుచున్నంత, నక్కడను
అనికి వైరులుపిల్వ నరిగిన క్రీడి । వనజాప్తుఁ డపరాబ్ధి వ్రాలునంతకును
ఎండినవనము దహించు పావకుని । చండిమ నరిగి సంశప్తక కులము
పొరిగొని శంఖంబు పూరించి యంత । హరితోడ భయచేష్ట నప్పు డిట్లనియె:

అర్జునుఁడు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తములఁగని కృష్ణునకెఱిఁగించుట

"దనుజారి, యేలొకో తలఁకె నుల్లంబు । అనిఁ బట్టువడఁడు గదా ధర్మసుతుఁడు!
కడుఁగడు మనసునఁ గళవళంబయ్యె; । పడఁడు గదా యొక్క పాండవుఁ డందు!
అనయంబు నెడమకన్నదరెడి; నేమి । వినఁ గల వారమో విషమపు వార్త!
హరుల వేగమె తోలు." మని వచ్చివచ్చి । నరస నొక్కట నిల్చి సంధ్యలు వార్చి
కదలివచ్చుచుఁ దొల్లిగల పెంపు సొంపుఁ । జెదరి చేడ్పడియున్న శిబిరంబు చొచ్చి
పలికెఁ బార్థుఁడు: "కృష్ణ, ప్రజలు నాతోడఁ । బలుక రిదేమొకో! పగిలి మూఁచెదరు!
ఏమొకో! వీణాదు లేమియు మ్రోయ! । వేమొకో! యభిమన్యుఁ డెమరుగ రాఁడు;
కొడుకులు కుశలులొకో! చెప్పఁ గనవె! । కడు నాత్మ చేవెట్టి కలఁచి నట్లయ్యె."
అని యిట్లు పనవుచు నధినాథు నగరు । వనజాక్షుతోఁ గూడ వాసవి చొచ్చి
యనఘు, మోసాల నొయ్యనఁ దేరుడిగ్గి । వనమాలి గొనిపోవ వణఁకుచుఁ బోయి,
యొకచోట ధర్మజు నురుకాంతి చెదరి । సకల మంత్రులుఁ గొల్వ సభనున్న వాని
వీక్షించి, యచ్చోట వెడకీయు సుతుని । వీక్షింపలేక నివ్వెఱఁగంది యందు
నడుగులు తొట్రిల్ల నంగంబు వడల । నొడలు చెమర్ప నయోధులఁ జూచి
"యేను మీ దైన్యంబు నిందభిమన్యుఁ । గానని శూన్యంబుఁ గాంచి పొక్కెదను;

ఎక్కడఁబోయె వాఁడెందుఁ బొమ్మంటి? । రక్కట! చూపరే యభిమన్యుఁగొడుకు;
అలుకఁ బద్మవ్యూహ మాచార్యుఁ డొడ్డ । మెలఁగి యుక్కినఁ జూప మీచేతఁగాక
[1]మితిచెడఁ ద్రెక్కొను మీ రాజ్యకాంక్ష । సతతఁ బొమ్మనిరుగదా! యుందుమీఁద
శిశువు ఘోరాజిఁ జొచ్చిన ప్రౌఢ గాఁడు. । వశమె యొక్కనికి సర్వవైరుల గెల్వ?
వినియె నాచేతఁ బ్రవేశింప ననువు । వినఁ డందు నిర్గమ విధి వీఁడు తొల్లి.
కొఱ దీర్చి మహి వీఁడు గూలనిమ్మనుచుఁ । దఱిని యేచిరుగదా దాయల చేత?
చొచ్చి మీ రొకరైనఁ జుట్టును లేరి । వచ్చి వైరుల వ్రాల్చి వ్రాల్చి చేనొవ్వ
నడరి కౌరవుల యన్యాయ యుద్ధమునఁ । బడఁడుగదా [2]వాఁడుఁ బ్రాణంబు లేఁగ?
సాత్యకి యుండి ధృష్టద్యుమ్నుఁ డుండి । ప్రత్యక్షు మనిలజ పాంచాలు రుండి
విరటుఁడాదిగ నుండి వేవురునుండి । యరుదార రక్షింపరైతిరి సుతుని.
భోగకాలమున రాఁ బోఁ గొన్న ఋణము । నీఁగువాఁడు నృపాజ్ఞ నెఱపుగా కేమి(?)
ఆతని కొఱకుఁ గారైతిరి మీరు; । చేతి యస్త్రములేమి శృంగారములకొ!
ఒకఁడైన నిందు నయ్యోద్ధున కేఁగ । రకట! మీ సంగరాభ్యాసంబు లేల?
కాట కోటీల(?) నిక్కడ మిమ్ము నమ్మి । పోటునఁ బోయితిఁ బుత్రుఁ గోల్పడితి;
అపకీర్తి తెచ్చెనో? యటుగాక కొంత । రిపుల నాజిని సంహరించెనో మించి?
ఒకఁడు వి ల్లొకఁడు తే రొకఁడు రథ్యములు । నొకఁడు సారథి మఱియొక్కఁడు జోఁడు
నీ భంగిఁ ద్రుంచిన నెఱుఁగము గాక । సౌభద్రుఁ డొకనిచే సమయునే యనిని!
ఆ యుగ్రమైన కర్మారంభ వేళ । దాయ లేఁగలనని తలఁపకుందురె!
అభిమన్యు నతిధన్యు నభిమాన మాన్యుఁ । ద్రిభువన సౌజన్య దీపితామాన్యుఁ
గొడుకుఁగా నను బెట్టుకొన నేలయిచ్చెఁ! । గడు కృపమాలిన కష్టదైవంబు."
అని వాని తలకట్టు నతని రూపంబు । వినయంబుఁ దలపోసి విజయుండు మఱియు:
"ఓ వంశవర్ధన! యోవైరిమథన! । ఓ విష్ణుసమశౌర్య! యో మానధుర్య!
ఓ కవ్వడిప్రాణ! యోజగత్త్రాణ! । ఓ కుమారోత్తంస! ఓ యనవద్య!
ఎన్నఁడు పొడగాంతు నే నింక నిన్ను? । ఎన్నఁడు నీసేవ కేఁ బాత్రమగుదు?
భద్ర, సుభద్ర నీ పడిన పాటులకు । విభ్రమాధరి యెంత వేఁగ నున్నదియొ!"
అని చదికిలఁబడి యతఁడు ధర్మజునిఁ । గనుఁగొని గద్గదకంఠుఁడై పలికె:

---

1. మితిజడ. 2. మీకు. (మూ)

"హితమతి నీకుఁగా నెచ్చోటఁ గూలె? । సుతుఁడు నా కచ్చోటు చూపింపుమయ్య!
ఆ మేను విడిచి యెట్లరిగెనో ప్రాణ! । మేనుని బాలుండు నెడలెనో మేను!
జగమెల్ల వెలిఁగించి చరమాబ్ధిఁ బడిన । భగుఁ బోలకుండునే పడిన నా సుతుఁడు!
ఏడు దీవుల ముంచి యీఁదిన వార్ధి । జాడ నుండకయున్నె సౌభద్రుఁ డడఁగి!
తను ధూళి దుడుతు మస్తకము మూర్కొందు । నెనయఁ గౌఁగిటఁ జేర్తు నెత్తిఁగింపవయ్య.
ఇంతముట్టడ నాకు నెత్తిఁగింపవైతి! । పంతమె? నే వచ్చి పాపుదు నెగులు;
అన్యాయ మన్యాయ మనువమాట యపుడు । సైన్యంబులో మ్రోసె శౌరి యాలింప;
ఏను విన్నాఁడ; నేఁ డిచట అంతయ్యె; । రానైతి నకట! నా రణకాంక్ష కాల."
అని వేఁడి నిట్టూర్పు లందంద నిగుడఁ । గినుక నూఱకయున్న క్రీడి నెవ్వరును

కృష్ణుఁ డర్జునునకు శోకోపశమనంబుగాఁ బల్కుట

బలుక భీతిలియున్నఁ, బద్మాక్షుఁ డొయ్యఁ । ... ...
బలికె నిట్లని "నీకుఁ బాఁడియే క్రీడి! । నిలుము దుఃఖింపకు నీ సహోదరులు
తగ్గుదు రింతకుఁ దగు మాటలాడు; । మగ్గలికయు లావులన్నియు సమయు.
చా వనవచ్చునే సౌభద్రు చావు! । వేవేగ వెలితిగా వేసె శాత్రవుల
ఆయుధజీవులమగు మన కింకఁ । జేయునున్నదె చింత! చెప్పకు మింత.
తన్ను బోలినవారు తమ్ములు చావ । నెన్నునే కురురాజు? హితమేమి లేదొ?
మరణ మెచ్చట లేదు? మనము తప్పితిమె? । పరశాంతి నొందుము పగచూచుకొనుము."
అనినఁ దమ్ములఁ జూచి యన్నలఁ జూచి । యనిమిషేంద్రకుమారుఁ [1]డాప్తులఁ జూచి:
"వినవలెఁ జెప్పరే! విమతు లవ్వీరు । ననలోన గ్రుంగిన యా ప్రకారంబు;
తమకు నున్నదిగదా! తగినలా." గనిన । ముమునూతి యనఁ గిట్లని చెప్పఁ దొడఁగె:

అభిమన్యుఁడు గూలిన తెఱఁగు ధర్మరా జర్జునున కెఱిఁగించుట

"సంశప్తకుల నీవు సాధింపఁ బోవ, । సంశయింపుచు మేము సమరోర్విఁ గదిసి
యలిగి పద్మవ్యూహ మాచార్యుఁ డొడ్డఁ । దలపడి యేము విదారింపలేక
వలఁ జిక్కువడియు నవ్వుల నభిమన్యుఁ । బిలిచి యీ వ్యూహంబు భేదింపవయ్య

1. డాత్మల.(మూ)

నీవు చించిన వెంట నిఖిలయోధులము । వేవేగ నత్తము విరివిగా. ననిన
'చొరఁగాని వెడిలెడి చొప్పు నే నెఱుఁగ । నరనాథ, యట్లైన ననుజూము' మనుచు
నా మొగ్గరము చొచ్చె సహఁ; డేము నతని । నేమఱుకెక్కుచో, నెదుట సైంధవుఁడు
మమ్ము నింద్రుఁ నాఁగె మఁచటి దాఁక ; । వమ్మైరి దొరలెల్ల వానితోఁ బెనఁగి ;
నిను దప్ప నొకనాఁడు నిఖిలపాండవుల । నని గెల్వ వానికి హరుఁ డిచ్చె నరము.
ఆభంగినె సహాయమైనఁ గైకొనక । సౌభద్రుఁ డా వైరిచక్రంబుఁ జొచ్చి
మాణిక్యకుండల మణిమస్తకముల । క్షోణికి భారంబు శోభిల్లఁ గప్పి,
గురు కృప శల శల్య గురుపుత్ర కర్ణ । కుఱు నృపాలుని నొక్కకోలకుఁ దెచ్చి,
యక్షాణాంతకులను నట బృహద్బలుని । ఆ క్షితిఁ జంపి వసాతి ఖండించి,
దొరఁకొని మఱియు యోధుల వ్రాల్చి వ్రాల్చి । పరవీరబలము కోపానకుఁ దెచ్చి,
లక్కాణు నటు చంపి రపుణమైఁ బోర । నక్కురువరుల నుక్కణఁచి యణంపఁ,
దగిలి యన్యాయ యుద్ధంబున నంతఁ । బగతు రొక్కనిఁ దన్నఁ బలువురు పొదివి
యొకఁడు విల్లొకఁడుఁ తే రొకఁడు రథ్యములు । నొకఁడు నూతుని నాఁగ నొక్కట నఱికి
యలయింప, దుశ్శాసనాత్మజుఁ డంతఁ । దలపడి పోర, గదాయుద్ధమునను
బెరసి యాతనిఁ దోడఁ నీనుఁగుఁజేసి । ధర వ్రాలె నేఁడు నీ తనయుఁ డేమందు!"
అని చెప్ప నిజముఁ గా నాత్మజుచావు । విని యర్జునుఁడు శోకవివశుఁడై పడినఁ
బట్టి యెత్తిరి శౌరి పాండుతనూజు. । లట్టిచో నరుఁ డంత నా మూర్ఛఁ దెలిసి
సైంధవుఁ దలఁచి నిశ్శ్వాస వివర్ణ । బంధురముఖ కోపపాటలచ్ఛాయ
బొమముడి సక్కించి పుష్యగాగములఁ । క్రమమునఁ గన్నులు కడుజేవురింప
మేను చెమర్చ నమ్మెయి నౌడుగఱచి । సేనాధిపులఁ జూచి సేనలఁ జూచి
పలికె నిట్లని : "నేఁడు పాండవోత్తములఁ । జలముతో నాఁగిన సైంధవు శిరము
నిను డస్సగిరి యెల్లి యొక్కకమున్న । తునుముదు ధర్మపుత్రునకైన విమువ.
లీల నీగతిఁ గున్నలేకుంటినేఁ । గాలుదు నగ్నిలో గాండివయుతము ;
వేఁడనీ యభయంబు విష్ణుని దండ, । తేరనీ (?) యటుగాక త్రిపురారిఁ గోరి,
విధిమాటు దూతన వీని వధింతు ; । బుధులు మెచ్చఁగఁ దీర్తుఁ బూను ప్రతిజ్ఞ.
ఇంతకుఁ దప్పిన నే మిద్యపాయి । సంతఁ బోవక బ్రహ్మహత్యా విధాయిఁ,
గుతలంబు సోసిన గురుతల్పశాయిఁ, । గత లేల మఱి నేను గాంచనన్తేయి,
నఱర బ్రాహ్మల కిత్తు ననుట్టి దీక । పలుమాఱు ద్రిప్పిన పాపిష్ఠి నగుదు."

అని గాండీవము [illegible] సారించి | ఘన దేవదత్త శంఖంబు పూరించె;
హరి యొత్తె [illegible] పాంచజన్య; | మరయ భేరులు మ్రోసె; నాసేన యార్చె.
అప్పుడు క్రోధాగ్ని [illegible] శోకాగ్నిఁ | దెప్పరి నగుఁచున్న తెలివి యొఱింగి
[illegible] పలుకు: "[illegible] | కౌరవ హృదయంబు కాఁడు నింతకును;
తల [illegible] సైంధవునకు; | గెలుతు గాండివి, నీకుఁ గృష్ణుండు గలఁడు."
అనియె నక్కడ నంత [illegible]ధ్వనులు | విని కౌరవులు వీపు విఱిగినట్లగుచు
[illegible] బార్థుఁ డనుచు | దెప్పర [1]వణఁకుచుండిరి బిట్టు వగచి.

అర్జునుని ప్రతిజ్ఞకుఁ దల్లడపడి సైంధవుఁడు దుర్యోధనునితోఁ జెప్పికొనుట

బాగుగా [illegible] ప్రతిన | వేగుల వారిచే విని సైంధవుఁడు
కొలువు [illegible] కురురాజుఁ గాంచి | తలఁకుచుఁ బాదపద్మములకు నెఱఁగి
చింతచే నుల్లంబు చెదర నిట్లనియె | *(నంత: "నే నొక్కఁడనా యభిమన్యు
నంత మొందించిన యది! లేరా యొరులు! | కొంతగానఁడు క్రీడి కోపించె నుఱక;
[illegible], పొద్దు పోవకమున్న) | నా తల యొల్లి దున్నఁగ బాసపూనె!
[illegible] దొరలెల్లఁ జూడ | విను మగ్నిఁ బడునఁట! విల్లును దాను.
(ఆ [illegible] నర్జును [illegible]) | భూనాథ, రక్షింపఁ బోలునె నన్ను!
[illegible] | గురుపుత్త్రునకుఁ గావఁగూడదుఁ గూడినను;
[illegible]; | గణుతించుచే వీరి గాండీవి మొదల!
[illegible] బహుభాష లేల? | పాఱిన మఱి వెంటఁబడరు పాండవులు."
అనిన [illegible]: "[illegible]! నేను | ననుజులు సేన నీ కడ్డమయ్యెదము.
[illegible] కిందఱను? | అకట! సమ్మవు మమ్ము నతి భీతిమహిమ;
[illegible] గ్రుంకించి | వీరుఁ డగ్నిఁ జొరంగ వీక్షింత మెల్లి."
అని [illegible]మ్రోల | జనపతి నిలిపి వాసవిశాస తెలిపి
'[illegible]?' యనిన | నావీరుఁ: "డదియెంత! యట్ల చేయుదము;
[illegible] | వ్యూహంబు పన్ని యందునుతము వీని."
అని సైంధవునిఁ జూచి: "యక్కటా! నీవు | చవిమొదనంటేల సమరంబు విడిచి?
[illegible]; [illegible] చేసితివి; | తుది నాజి బంటవై తునియుట కీడె?

[illegible] * కుంపలీకృతము గ్రంథపాతపూరణము.

చచ్చుట యిష్టంబు చాకుంబె కష్ట । మెచ్చోట నృపులకు నిద్ధయుద్ధమున ;
కలఁగకు ; మట్లయ్యుఁ గాతము నిన్ను ; । మలఁగక నా వింటిమాటున నుండు ;
తెగి పోడుతము, జేపు తివుటఁ బాండవుల ; । నగపడమియుఁ జూచి హర్షియు నవ్వెడిని
నమ్మిపో.” మ్మనిన సైంధవు చింత దీఱె । రన్మని కొనిపోయె గాంధారాజు తిరుగ.
నరనాథ, సేనాని నరపతి యతనిఁ । దిరము కొల్పుట గాంచెఁ దెలిసి నీప్రజయు.
అట ధర్మజుఁడు శ్రేణి యనుజులుఁ దక్క । భటుల వీడ్కొలుపుచోఁ బన్నగాభుండు
నరుఁజూచి యిట్లను: “నాయచూ నీకు! । పరుల ప్రేఁ గెఱుఁగక ప్రతిన పట్టితివి!
ఏ విఁటి, సైంధవుఁ డిపుడు నీప్రతిన । వేవుల వారిచే విని భీతిఁ బోయి
రారాజుతోఁ జెప్పి ‘రణములోఁ బాస్థు । నేరాజు గలఁ డాప? నేఁ బోదు డాఁగఁ;
జానోప’ ననిన విచారించి యతఁడు । సేనాధిపతి కది చెప్పిన నతఁడు:
“ చింగిపో నేటికి సింధురాజునకు? । అంగాధిపతి గల్గ నకట నేఁ గల్గ
నీవుఁ దమ్ములుఁ గల్గ నిఖలంబు గల్గ; । ఆవల నరుఁడేమి యనమఁగోచనుఁడె!
రచయింతు నగునకు రారానియొడ్డు; । పచరింతు నా బాణపాండిత్య మెల్లి.
అనిన భూపతి నమ్మె నాతండు నమ్మె । ననయంబు భటు లార్చి రా సంభ్రమమున.
(కలన సైంధవుఁ గానఁ గావించి యొడ్డు) । నిలుపరింపఁగ నోపు నిన్ను ద్రోణుండు.
కడఁక నేల ప్రతిజ్ఞ గడపఁ బల్కితివి? । ... ...
సకల యోధులు చావ సైంధవుఁ జూప; । రొకనాఁటి నిందఱి నోర్వ నీ వశమె?
కలదు విచారింపఁ గార్యాంశ.” మనిన । నలుక నప్పుడు క్రీడి హరిఁజూచి పలికెఁ:
“పట్టిచచ్చిన కిన్కఁ బట్టితిఁ బ్రతిన; । పట్టి పల్లార్చక ప్రభువ, చెల్లింతు
వారి నే నెఱుఁగుదు; వారును నాదు । ఘోరాజిపస యెఱుంగుదు; రింత యింతఁ
బూని యుపేక్షింపఁ బోదురు గాక; । వీను గల్గఁగ నిల్వనిత్తునె వాని?
శక్రాదు లిచ్చిన శరము లెన్నఁటికి? । చక్రి, నీతోఁజేయు సఖ్య మెన్నఁటికి?
విను ద్రోణుఁడిచ్చిన విద్య యెన్నఁటికి? । అనఁగుఁ డిచ్చిన తేరు హరులు నెన్నఁటికి?
ఈ చరాచరమెల్ల నెత్తివచ్చినను । నీచు సైంధవుఁ ద్రుంతు నీ చూన యెల్లి.
ననుఁ నుద్ధరించు యత్నంబుఁ గాదె । మనసు చూచితి.” వని మఱియు నిట్లనుఁడు
“ భారపురణ మెల్లి; పని చాలఁగలదు; । నీరజోదర, నీవు నిఁదింపఁ జనుము.
ద్రౌపదియును సుభద్రయు నుత్తరయును । ఈ పాపవార్తకు నెంత వేఁగెదరో!
వచ్చియున్నా రిందు వారిశోకములు । చెచ్చెర మాన్పవే శీఘ్రంబెపోయి.”

అని వీపుగొలిపిన నతఁడు లోపలికిఁ । జనుదెంచెఁ బొండవసతుల నూరార్చ.
అందులోన సుభద్ర యధికశోకమునఁ । గుందుచు మోము వక్షము మోఁదుకొనుచు,
"మను నిభ, నాయభిమన్యుకుమార! । నినుఁ బుత్త్రుఁగాఁ గాంచి నీ ప్రోవు గుడువఁ
గోరుదు నాకోర్కి కుఱుచాయె నిట్లు; । ఘోరాజిఁ గూలితి గురుశౌర్య, తగునె!
వెడలి రానేరవు విజయుండు లేఁడు । కొడుక, ధర్మమె మన్నిగొను మొన నొఱగ.
పరఁగ ధర్మజుఁ డుండెఁ బవనజుఁ డుండెఁ । జొరుమని పంచిరే! సుతుఁడ, నిన్నందు;
అనదఁ జేసితి నన్ను నారడిఁబుచ్చి । తనఘు, యెక్కడఁజొత్తు? నడలఁ బాలైతి.
మురవైరి నిన్నును మును విప్రసుతులఁ । దిరుగఁ దెచ్చినమాడ్కిఁ దేఁడొకొ మాకు!"
అనుచు వాపోయిన, నశ్రుపూరములు । తనకును జనియింప దా మోదరుండు:

కృష్ణుఁడు సుభద్ర నూరార్చుట

"ఎలనాగ, యేడ్వకు మెల్లి సైంధవుని । తలఁద్రొక్కి నీళ్లాడు తాపశాంతికిని.
వాసవాత్మజుఁ డెల్లి వాని వధింప । బాస పూనినవాఁడు పగలింటిలోన.
వీరపత్నివి నీవు వీరమాతవును । ఘోరాజిఁ బడిన కొడుకున కేడ్వఁదగునె!
ఉత్తమగతికేఁగె నుత్తముఁ డతఁడు; । ఉత్తర నూరార్పు ముకుపుద్రౌపదిని."
అని పెక్కుభంగుల నబల నూరార్చి । చనుదేర నంత నజాతశత్రుండు
హరి ననుజుల నంచి యభ్యంతరమున । కరిగె; నప్పుడు వోయె హరి క్రీడిఁ గూడి.
పోయి యాతనియింటఁ బుణ్యసీమమున । (*నాయత దర్భశయ్యను రచియించి
నరవిని గంధపుష్పములఁ గైసేసి । పొరిఁగొన నాయుధంబులనెల్ల నునిచి
యిందుండి యభవు నర్చింపు మీవనుచుఁ । బొందికఁ బల్కి భూభుజుఁడు సంప్రీతి
సావధానములతో శైవార్పణముగఁ । గావించు పూజలఁ గైకొని యలరి
యాయుధవాస్తుల నటు నుండఁ బనిచి । పోయెద సుఖనిద్ర పొందుమీ రాత్రి."
యని పల్కి శౌరి నిజావాసమునకుఁ) । జనుచు దారుకుఁడను సారథిఁ దలఁచి

అర్జునుప్రతిజ్ఞఁగూర్చి కృష్ణుఁడు దారుకునితోఁ జెప్పుట

రప్పించి వాని గారాముతోఁ బలికెఁ: । "ఇప్పార్థు ప్రతిన యె ట్లీడేరనేర్చు?
దొరలు సామాన్యులే ద్రోణాదులందు! । ధరఁ గూల్పవశమె యిందఱ నొక్కనాఁటఁ!

---

* కుండలీకృతము. లుప్తపూరణము.

అట్లు సేయకయున్న నగ్నిలోఁ బడుట ! । ఎట్లు గాఁగలవాఁడో యిటమీఁదఁ గ్రీడి !
ధను రస్త్రహేతి పతాకలతోడ । మన తేరు గొనితెమ్ము నుఱవక రేపు.
ఆజి నేఁ బాంచజన్యం బూత్తినపుడు । ఆజాడ తేరుదెమ్మది నీకు నన్న.
నరుఁ డితరుఁడుగాఁడు నాలోన నగము ; । శరముపట్టని బాస చాలు నాకెల్లి.
తమ్ముఁడు నీవును ద్వారదేశమున । నిమ్ములఁ నిటునిల్వఁ డిలుచొచ్చి నత్తు."
అనిన సూతుఁడు వల్కఁ : "నజ్లేల దేవ ! । అని నిన్ను శోధింపఁ డర్జునుఁ డుండి ;
కలుషింపనొల్లఁడు గాక నీమఱఁది । వలె నన్నఁ ద్రిజగముల్ వానికి నెదురె !
తెచ్చెద నేనును దేవాజ్ఞఁ దేరు ; । వచ్చెద శంఖరావము నీవునేయ."
అని పల్కఁ దారుకుఁ డచ్చోట నిల్వఁ, । గనకగేహముచొచ్చి గరుడవాహనుఁడు
జవ్వను లుచితోపచారముల్ సేయఁ । బవ్వళించియు వేగ వడి మేలుకాంచెఁ
బొండవహిత మెన్నుపరిపాటి ; నచట । గాండీవి కనుమూసి కలయిట్లుగాంచె :

కలలో నర్జునుఁడు కృష్ణునితోఁగూడి కైలాసమున కేఁగుట

తనునిట హరిచేరి, "ధవళాశ్వ, లెమ్ము । చనుదెమ్ము పోదము శంభునిఁ గాన.
జతనంబుగా నింక శంభునివలన । నతఁడు నున్నిచ్చిన యా పాశుపతము
స్థానకముష్టిసంధానంబు లెఱుఁగ ; । మానక యదిగాని నుడుపదు వాని."
అనిచెప్పి వలకేల నాతనిఁ గొనుచు । వినువీథి నతఁడేఁగి వృషభాంకపురము
జొచ్చి యావేల్పు తేజోమయగృహము । జొచ్చి యిర్వురుఁ బోయి శూలికి నెఱఁగి
యాగమగతిఁ గొనియాడి, నమ్మునుల । యాగమనము తెఱఁగాహరుఁ డెఱిఁగి :
"నుత నరనారాయణులఁ బూర్వమునుల । వితతపుణ్యుల మిమ్ము వీక్షింపఁగలిగె ;
భూవలయంబునఁ బుట్టి యిర్వురును । దేవకార్యము నిట్లు దీర్చుచున్నారు ;
రయమొప్పఁ గంటి మీరాకకుఁ గతము ; । జయము మీకబ్బు విచారంబు వలదు ;
ఉల్ల కొలంకులో నున్నవి వోయి । విల్లు నయ్యమ్ములు వేగ తెం." డనిన
నందిరువురుఁ బోయి యా మనువునను । దండశూకాకృతిఁ దలఁకక చూచి
దివ్యాస్త్రమహిమగాఁ దెలిసియు వెఱచి । భవ్యమంత్రంబులఁ బ్రస్తుతి చేసి
యమ్మును విల్లునై యవి గానఁబడిన । నెమ్మిఁ దెచ్చిరి ఫాలనేత్రు సన్నిధికి.
అప్పుడు శిశుచ్ఛాల నటమునెన్నెయున్న । యొప్పుల నటుమాపుఁ డొక్కఁడు లేచి
యావిల్లు మోపెట్టి యస్త్రముల్ దొడిగి । వేవేగఁ దివియ, నవ్విధమెల్ల నెఱిఁగి

నరుఁడు నేరిచె; నంత నందీశుఁ డలరి । శరమంత్ర మునకు జతనంబుచేసి
తానంత హరికి నాతఁడు నమస్కరించి । మానిత నవపుష్పమాలిక యిచ్చి
యనిచిన, నచ్చాన మఱచోటఁబెట్టి । ననిచినభక్తి నన్నాథున కెఱిఁగి
యుడువీధి నిమువుకు నొయ్యన వచ్చి । ధరణి వ్రాలినయట్లు తగఁ గలఁగాంచి
పులకితదేహుఁడై భోరనఁ దెలిసి । తలఁపునఁ దమకించి దాయఁ దలంచి
కోపింప, నతనిఁ గన్గొన నెట్టివుట్టె; । యాపింప నపుడు తూర్పున నెఱ్ఱవుట్టె.
కెంజాయ యిట్లు వ్రాచిని నంధరించి । గుంజాప్తుఁ డుదయాద్రిఁ గదియునంతకును
శుభగానముల ధర్మసుతుఁడు మేల్కాంచి । యభినవజనముల నభిషేకమాడి,
ధౌత మంగళ పరిధానంబు గట్టి, । నూతనభక్తి భానున కర్ఘ్యమిచ్చి,
జపహోమ దేవతార్చన ధర్మనియతు । లుపచరించి నిజాంగమొప్పఁ గైసేసి,
ఘన వేత్రహస్తుల కంతఃపురములఁ । బినుచు నిజాస్థానవేదికి వెడలి,
యుదయాద్రి నెక్కిన యుడురాజు పోలెఁ । గదిసి మాణిక్యపు గద్దియ యెక్కి
యున్నచో, హరి వచ్చి యుచితాసనమున । నన్న రేంద్రుఁడు చూప నాసీనుఁడయ్యె.
పాంచాల మాత్స్యాది బాంధవోత్తములు । సంచిత సైన్యులై చనుదెంచి కనిరి;
వడముడి కవలతో వచ్చెసచ్చటికి; । కొడుకులు వచ్చిరి కొలువెల్ల నిండ.
నరుఁడంత వచ్చి ప్రణామంబు సేయఁ । గరమున నతని నగ్రజుఁడు లేనెత్తి
విజయివి గన్మని భినయోక్తి బలుక । విజయుండుఁ గూర్చుండె వెన్నుని వెనుక.
అద్దర్మసుతుఁడంత హరిఁ జూచి పలికె: । "ఉద్ధరింపుము మమ్ము యుద్ధార్ణవమున;
భయమేది గాండీవి పట్టిన ప్రతిన । నియతిసై నిండింప నీది భారంబు.
రమణఁ గ్రీడికిఁ జొరరాని మొఱ్ఱలము । సమకట్టి రణభూమి శరమునఁ గిట్టి
యాయత్తపడినవా డాచార్యుఁ." డనిన । నాయెడ నిశ్శంక నతఁడప్పుడనియె:
"నరుని ప్రతిజ్ఞకు నాథ, భీతిలకు; । సురుని యత్నమునఁ బెళగొలుపునె కుసకు!
[1]కలశజకలిత్రసూ కారసుబలము । కలయఁ బాతెమువేళఁ గనుఁగొందు మమ్ము.
నాచెయి మోయ నగ్నిస్తుఁ డయ్యె । నే చెలియలిభర్త నేల యేమనుము?"
అని నోరి యాడిన, నంత సజ్జనుఁడు । తన కన్న కలయు నందఱు వినఁజెప్ప
జయము సత్యంబని సైనికు లార్చి । రయమొప్పఁ గదలిరి రాజంప ననికి.

---

1. కలశజకులమైన (మూ)

శైనేయ సహితులై శౌరి పార్థులును । మనుజనాథునకు నమస్కృతుల్ మ్రొక్కి
యతఁడంప నాజికి నరుగుచు నింద్ర । సుతుఁడిల్లు సొచ్చి యచ్చోటు రథమునకు
బోరన బహువిధపూజ గావించి । భూరి ప్రదక్షిణంబుగ వచ్చి మ్రొక్కి
యెక్కెరి; సాత్యకి యగ్రజు వెనుక । నొక్కట శస్త్రాస్త్రయుక్తుఁడై యుండె.
రథియనుమతి నంత రథము కృష్ణుఁడు । ప్రథితభూమిఁ దోలుచోఁ గిరీటి
తిరిగి సాత్యకిఁ జూచి, "ధీర, నీ వింక । మరలుము నృపుఁ గావ మన కవశ్యంబు ;
అతనిఁ బట్టెదనన్న యాచార్యు ప్రతిన । మతి మఱవఁ దగదు మనతమకమున.
రాజురక్షయు సింధురాజు శిక్షయును । ఓజ నేఁడెన్నను నొక్కరూపంబు."

ద్రోణుని నాల్గవనాఁటి సమరము

అనిన నాతఁడు వోయె; నట ద్రోణుఁడంత । ననుపమ సేనాసహాయుఁడై కదలి
శ్వేత ధౌతాంబర సితవరోష్ణీష । ధాతు నూతన రథ్య ఘనశర వర్మములు
రక్త వేదిధ్వజ రణభీమ చాప । ముక్తా సితచ్ఛత్రములు దనకమర
బలముల మెలఁగి యేర్పఱచి యేర్పఱచి । పలికె నిట్లని భీతిపాయ సైంధవుని:
"విను నీవు కృపుఁ గర్ణు వృషసేను శల్యుఁ । బూనక నశ్వత్థామ భూరిశ్రవసుని
నొద్దఁ బెట్టుకయుండు; మొకలక్షహయము, । లద్దెసఁ బదిలక్ష లర్థిఁ గాల్బలము,
వినుము ముప్పదివేల పీఁచులు రథికు । లెనయఁ బదేనువే లిభములు గొలువఁ
గలయ నేఁదీర్చు మొగ్గరమున [1]కవలఁ । దలఁకక యోజనత్రయమున నిలుము.
నీతలఁ జూపకు నేఁడంతయిట్టు; । చూపకు ననుదాఁటి చొచ్చి కయ్యమిని!"
అనుటయు మేలని యాసేనఁ గొనుచుఁ । జనియె రాధేయాది సహితుఁడై యతఁడు.
శకట రాక్షసవైరి సఖుఁడు ద్రోణుఁడు । శకటవ్యూహము నిటఁ జాలఁ దీర్చఁ డతఁడు
నిరువది నాలుగు నిడుపైన క్రోసు । లరయ నిప్పుడు వెడల్పై గవ్యూతిఁ బన్ని,
యందుఁ బద్మవ్యూహ మపరార్థమునఁ । బొందమై లోపల సూచిగాఁ బన్ని,
చెనసి యాలోనుండి సేనాముఖమున । మొనలు సూచీవ్యూహమును సంఘటించి,
మునుకొని యా సూచిమొనఁ గృతవర్మ । ఘనుఁ డతనికి వెన్కఁ గాంభోజరాజుఁ,
దగు మూలబలములతోఁ దమ్ములతోడ । నిగిడి సౌబలుతోడ గృపుని నవ్వెనుక

---

1. కలప. (మూ.)

ద్వి ప ద భా ర త ము

[illegible] మూలభాగమునఁ । దనర సేనలను సైంధవు సంత [illegible]
[illegible] ంటికిఁ దాను । మోహమైనఁ, జూచి యా మొగ్గరంబు [illegible]
[illegible] మెన్నఁడునిట్టి । చదురు చూడమటంచు జగములు [illegible]
[illegible] వభవుండు తెలియు । వదనంబుఁ బోలె నుజ్జ్వల [illegible]
[illegible] మెందలి నడఁపఁ । బుట్టెనో! యన భీతి పుట్టె దివ్యులకు.
[illegible] వ్యూహమునకు । వీక్షింప నొకలక్షవిండ్ల దూరమున
[illegible] నిల్పడంచు సేన । తో నిల్చె నంతట దుర్మర్షణుండు.
[illegible] మొగి యువరాజు । తన సేనపసనుండె ధవళాశ్వ [illegible]
[illegible] : “ గాండీవి । యేలకో రాఁడయ్యె నింత సేపయ్యె !
[illegible] కాగ్ని ! । మహి నింత వెలిచెనో మాటాడి వెనుక !
[illegible] భేదింప ! । నిచ్చట గురుఁడని యెఱుఁగఁడె మొదట !
[illegible] లీల తడసి? । రర్మిలి నేలకో హరి నారిఁ దేఁడు ! ”
[illegible] : “ వార లభిమన్యుఁ డీల్ల । నని మాని యడవుల కరిగెద ” రనిరి.
[illegible] ష్టీల మనకబ్బు జయము ! । పలితెంతు రిదె వారు ప్రతినకు ” సనిరి.
[illegible] నాభీల కీల । యుప్పతిల్లఁగఁ దీవ్ర హుంకృతితోడ
[illegible] శంఖనాద । చండ భూత నినాద చటులత తోడ,
[illegible] తోడ, । ... ...
[illegible] ములు నట్టికురియ । మూరిఁబోఁ బన్నిన మొగిలును బోలె
[illegible] నేలఁ । గురుసేనఁ గదిసి యుగ్గోవిందుఁ బలికె:
[illegible] రుద ; । మిదిగాక యింతలో నింక వ్యూహంబు
[illegible] గురుఁడు ; । తన్నుఁ జూచితె! యొద్ధతల నున్న వాఁడు :
[illegible] । నే తెఱంగున నోడుదినియెడ దాయ ?
[illegible] । నాసంతో నొంటి నన్నాఁగ రానోపు (?)
[illegible] మర్మహాంథుని మీఁదఁ దోలుము రథము. ”
[illegible] నసిచ్చి భీకరాస్త్రపుజడి వెట్టి
[illegible] ములును । తూలఁ దుత్తుమురుగాఁ ద్రుంచి తూటాడి
[illegible]

యొక్కటఁ ద్రెవ్విన యోధకంతముల । నిక్కి నెత్తురు నింగి నీలిమఁ గడఁగ,
లీల సౌభద్రుఁ గూల్చిన యల్కఁబోలె । నోలిఁ బెక్కమ్ము లొక్కొక్కనిఁ బొదువ
గాండీవి లయకాల కాలుఁడై మఱియుఁ । జండిమఁ దను గప్పు శత్రుల చేతి
శరపంజరంబులుఁ జక్రమండలమును । బరిఘ ప్రవాహంబుఁ బ్రౌన సంచయము
ననమ గదావ్యూహ మసిపత్రననము । ముసల ముద్గరముల మొత్తంబుఁ జదిపి
యతని సైన్యము నిమిషార్ధమాత్రమున । క్షితిమీఁదఁ బడనేసి చెలఁగి యగ్గలిక
మర్మవర్మంబులు మఱి తెన్వనేయ । దుర్మర్షణుఁడు పాఱె ద్రోణుని కడకు.
అంత వేగంబుతోఁ నరుదెంచునరుని । దంతావళంబుల తఱుచుతోఁ వచ్చి
యువరాజు తాఁకిన యుద్ధమయ్యెడను । దివిజ భీకరమయ్యె దేవ, యేమందు!
మారుత హతముక్త మాంసపంకముల (?) । వారణంబులు గ్రుంగ వానిపైనుండి
కీలూడి రథములు కెడయ నమ్మీఁదఁ । గాలుబంటులు దాఁటి కడిమినేయుదురు.
ఒంటివాఁడని మొననొనర నాసాస । గెంటుక చొచ్చి యాక్రియ నేసి యేసి
... ... | ... ...
హరిమీఁద హరులపై నట హరిమీఁద । నరదంబుమీఁద నిజాంగంబు మీఁదఁ
బడనీఁడు తూపులఁ బార్థుఁ; డప్పార్థు । వెడతూపులైన నీవీరులఁ దాఁకి
శిరములు [1]చరణముల్ సెలవులు మొలలు । నురములుఁ గరములు నూరులు బరులుఁ
దనువులు హనువులు ధ్వజసుతులు భుజము । లొనరఁ ద్రుంచుహరించు నొగిఁ జించునొంచు.
అంతఁ గాల్వురు నొవ్వ హస్తులు వివ్వ । హొంతకాఁడై పాఱుయువరాజుఁ గ్రీడి
నిలువు దుశ్శాసన, నీకుఁ బోఁదగునె! । తలఁపవె! తొల్లింటి దారుణ క్రియలు;
నాఁటినారమె కామె నడుక నేమిటికి? । పాటించి తెమ్ము సాబలుఁ డెందుఁ బోయె?
ప్రాణశాంతి యొనర్పు పరిపాటి నకట । ద్రోణునిమాటల దూఱఁబోయెదవు?
ఇటు మాయమృగమవై యెంతుఁ బోయిననను । వేఁటాడ కుండునే భీముండు నిన్ను (?)"
అని వాని పెడతల యమ్ములు నాటి । తనపూనిక తలఁచి యెంతయుఁ దత్తరమున
ద్వారభీకర భరద్వాజు చాపమునఁ । బోరాని యొడ్డనంబున కగ్గలించి,
సురము ద్రోణాచార్యతోఁ గొంతసేపు । దొరఁకొని యది పెద్ద త్రోవీకయున్నఁ
గటకటఁ బడుచోటఁ గైటభారాతి: । " యిటుగాదు, ప్రొద్దుపోయెడు నీకు నిచట

1. శరములు శలములు మలవు. (మూ).

గురుని నింద్రా పలగాను గెలువనారి; । నర, యాగ్రహము మాని నాబుద్ధి నతని
ననుచరింపుము కొంత నమ్మోదకే గాదు; । అనుపుగాఁ బక్కన యానోగుపోము."

అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుఁడై మొగ్గరంబు చొచ్చుట

అనినఁ బ్రదక్షిణం బొనసికి రథము । చననిచ్చి గాండీవి శరముల ప్రొక్కి
యా పార్థుఁ డిట్లను: "రాజు నేమఱక । చేపట్టి విడుతురే శిష్యుని నన్ను!
తూలక నీతోడ గురుగ మొనగొను । వేళ గాదిది ద్రోణ, విడు నాకుఁ ద్రోవ;
సత్యమే నీకు నశ్వత్థామ గూఱు; । నిత్యంబు గల కృప నేఁడేల మఱచ?
ఎన్నఁడు నెదిరి నన్నేయకు మయ్య! । నన్నేయ నిన్నేయ న్యాయమా మనకు!"
అనిన నవ్వుచు ద్రోణుఁ: "డర్జునా, తగునె! । నిను జొరనిచ్చుట నృపకార్యహాని;
కొలిచిన వారికిఁ గూడునే కృపలు! । నిలిచి పోరుము గాక నీకేది త్రోవ!
గురుఁడని నన్ను డక్కులఁ బెట్టి చొచ్చి । పరులఁ ద్రుంచిన నీకుఁ బట్టునె బాస!"
యనుచు ద్రోణుఁడు భీషణాస్త్రవర్షమున । వనవాలి నరు తేరు వాజులఁ గప్పి
గాండీవ శింజిని ఖండించి యాగ్ర, । నొండునారి బిగించి యుగ్రుఁడై నరుఁడు
లయకాల కీలి కీలాలోల విశిఖ । చయముల గురుని నచ్చోఁ జిక్కుపఱచి
చొచ్చినమాత్ర, నర్జునశరావళియుఁ । జొచ్చె నొడ్డారగల సుభట దేహముల.
మకరి ముఖమునఁ దొల్లి నాగతి చొచ్చు । ప్రకృతి మొగ్గరమిట్లు పార్థుండు చొచ్చె.
తన పార్శ్వములు చూచి తనతోడఁ గూడి । చనుదెంచు యోధులఁ జక్రరక్షకుల
నొనర యుధామన్యు నుత్తమౌజసునిఁ । గనుఁగొని వారిరాకకు సంతసించి,
త్రెళ్లఁగాఁ గాలొక్కని దెసలెల్ల నృపుల । పెల్లైన నచ్చోట బెదరక నడచి
వెనుక నాచార్యుఁ గదా నిలువక తగుల, । మునుకొని కృతవర్మ ముందటఁ దాఁకఁ,
గలఁగి శ్రుతాయువుఁ గాంభోజపతియుఁ । దన పార్శ్వముల నెక్కఁ, దగుసేన లెక్క,
నక్కడి కాముఖంబై యున్న పగిది । నెక్కడికిని ముఖంబెడలని పగిది
నన్నిముఖంబులై యనుగొంపసుతుఁడు । వెన్నుఁ డాగతిఁ దేరు వేరొప్పనేసె
ధ్వజచర్మ సూతాశ్వ ధనురస్త్ర గణము । గజములు సేయ నుగ్రత ద్రోణుఁడలరి
నరుని డెబ్బదిమూఁడు నారాచములను । సరసిజోదరు నన్ని సాయకంబులను
నాటించి దివ్యబాణంబులు మఱియు । మీటినఁ, గ్రీడి యేమియు రేఁచికొనక
యలుగు లేసినయట్లు యతని వంచించి । తొలఁగి యా కృతవర్మతోఁ దలపడినఁ,

జేయ నేదియులేక సేనా ముఖమున । కాయత్రగురుఁడేఁగె హరి నిక్కిచూడ.
ఇటఁ గృతవర్మ యయ్యింద్రజు శౌరిఁ । బటు బాణములఁ గప్పఁ బదరక నరుఁడు
విల్లు ద్రుంచెను ; ద్రుంప వివరింపరాని । యల్లీల నొండు వి ల్లతఁడు ధరించి
మున్నటికంటెను మోపుగా నేయ, । వెన్నుఁ డర్జునుఁబల్కె : "వీఁడుగ్రబలుఁడు ;
మోమోడఁ బనిలేదు ; ముందఱఁ గలఁడు ; । నీమార్గణాగ్నులు నిగిడింపు." మనిన
నవ్వచ్చు నిరువది నారసంబులను । విచ్చుఁ డాజోదు వివశుఁగా నేయ,
నటఁజొచ్చి కాంభోజుఁడగు శ్రుతాయువుని । బటుగతిఁ దాఁకిన పరిపాటి తెలిసి
చయ్యన నర్జును చక్రరక్షకుల । నయ్యెడఁ గృతవర్మ యమ్ములనాఁగె.
అట్టాఁగ వారు[1]ను హార్దిక్యమీఁద । గట్టిపాఱమ్ముల [2]గతిగతి మోవఁ
బరఁగింప, నప్పుడు పాంచాలవరుల । యురుతర ధోదండయుగము ఖండించి
ముఖమున శితశిలీముఖముఖమున నాట । సుఖమాత్ర వార లర్జునుఁ గూడలేక
యద్రిఁ జిక్కిన ప్రవాహములును బోలె । నుద్రేకమునఁ గానకుండిరి తెరువు.

అర్జునుఁడు శ్రుతాయుధ ప్రముఖ యోధులఁ జంపుట

అంత శ్రుతాయుధుండను మహారాజు । కాంతేయుమీఁద నక్కాంభోజుఁ గడచి
యురదంబు పఱపి సాయకయుగళమున । హరినాటి హరిపతాకాగ్రంబు నాటి
సవ్యసాచిఁ బదాఱుశరముల నాట, । నవ్యయుఁడై పార్థుఁ డవ్వీరు తేరు
సుభటవర్గంబుతోఁ జూర్ణంబుసేయ । నభినవ గదగొని యతఁ డుర్వ్రాలి
యాగద నటువైవ, నది పుష్పనూల । బాగయ్యె నురముపై బార్థివ, హరికి.
వరుణాత్మజుఁడు వాఁడు ; వానికగ్గదయు । వరుణుని యాఁగి ; యవ్వరుణుఁ డట్లిచ్చి,
"యన్న, కుమార! యీ యాయుధంబున్న । నిన్ను నింద్రాదులు నేరరు గెలువ.
[3]వెడ నిరాయుధుమీఁద ప్రేయకు దీని. । నెడపకవైచితే నిది వానిఁ గాచి
తిరిగి నిన్ను వధించుఁ దెలియుమీ." యనిన । వరుణవాక్యము నాఁడు వాఁడును మఱచె.
విను మాలికాకృతి విడిచి యగ్గదయు । వెనుకకు నిజపూర్వ విధమొప్పఁ గదలి
పార్థునిచే మున్ను బాహులు దెగిన । పార్థివు నాతని భస్మీకరించె.
అతఁడిట్లు గూలిన నంతఁ గాంభోజ । పతి దాఁకఁ గవ్వడి పది నారసముల
ననువున నాటిన, నా సుదక్షిణుఁడు । ననువున బాణారి నైదు బాణములఁ

---

1. మహాధిక్యు. 2. గరగరి. 3. వడి. (మూ)

జవమొప్ప సప్తుల శరసప్తకమునఁ । గవిసి యగ్గాండీవిఁ గాండత్రయమున
గ్రుచ్చి యార్చినఁ, గ్రీడి కోపించి వాని । యుచ్చలతోఁ దండ మొకకోల సఱికి
కాయంబుతో గుండెకాయ వేఱొక్క । సాయకంబునఁ ద్రుంప సమసె నయ్యోధ.
ఎచ్చోట నేవీరుఁ డీల్గు నింద్రజుఁడు । నచ్చోట నతనిసైన్యము బారి[1]సమరు.
ఇందఱఁ ద్రుంచియు నిచ్చలోఁ బ్రీతిఁ । బొందఁడాతఁడు దాయ పొడగానమికిని.
ఆరీతిఁ గాంభోజుఁ డనిలోనఁ బడిన । మేరువు మూఁగిన మేఘుంబులనఁగ
[2]సేనలార్వ వసాతి శిబి శూరసేన । మానవనాథులు మఱి క్రీడిఁ బొదివి
ముట్టడ చేసిన, మునుకొని యతఁడు । గట్టికోలల జడి కడముట్టఁ బెట్టి
యూఱువేల రథంబు లందు రూపణఁపఁ । బాఱిరి నిలువక భగ్నులై వారు.
అట శ్రుతాయువు నయుతాయువు ననఁగఁ । బటు శౌర్య వీరులు పార్థివోత్తములు
శక్రజు నుభయ పార్శ్వంబులఁ దాఁకి । విక్రమంబునఁ దీవ్ర విశిఖంబు లేసి.
రందుఁ దోమరము శ్రుతాయువు వైచె ; । నందు శూలము నయుతాయువువైచె ;
నవి రెండు నర్జును నదరంటఁ దాఁక । వివశుఁడై మనసేన వెసనార్వ నొఱగి
హరితెల్పఁ దెల్ప రూక్షాశ్వుఁడై తెలిసి । హరిసూతి వానిపై నైంద్రాస్త్రమేయ,
నది వివిధాయుధాయత రూపధార । లొదవ మంటలు మింట నొలుకుచు నిగిడి
యశ్రమలీల సైన్యములతోఁగూడ । నా శ్రుతాయువు నయుతాయువుఁగూల్చె.
అంత నయ్యిరువురి యాత్మసంభవులు । కొంతేయ, నిలుమని కడిమిమైఁ దాఁకి
యనిసేసి నియుతాయువనఁగ దీర్ఘాయు । వనఁగఁ దండ్రులఁ గూడి యరిగిరి నృపులు.
మఱియు నెవ్వరుఁ గ్రీడి మార్కొన వెఱచి । చఱచిపోఁ జూచిన, సర్పకేతనుఁడు
ప్రాచ్య కళింగాంగపతులఁ గైరాత । వాచ్యులఁ గరిషుటావంతులఁ జూచి,
యర్జునుపైఁ బడుఁడని పంపువెట్ట । గర్జిల్లి నీలాభ్రగతి వారు గదిసి
శిలల [3]వ్రజములు వర్షించి ఘోరముగఁ । బలుతూపు లర్జునుపై జడివెట్ట,
ననలాస్త్రమునఁ గ్రీడి యయ్యంపగములు । నును ధూళి చేసి వెన్నుఁడు మెచ్చ నపుడు
గారుడాస్త్రము ప్రయోగమునేయ నచట । లేరైరి లెక్కమాలిన బోయలెల్ల.
నంతఁ బాఱె దశార్ణయవన సైన్యములు. । నెంతయు మొనవివ్వ నెదురేది క్రీడి
మడుఁగుఁ జొచ్చి కలంచు మాతంగలీల । జలధి చొచ్చి కలంచు శైలంబు పోలె

---

1. సరమి. 2. జేనసాల్వ. 3. వ్రజముల. (మూ)

వనము చొచ్చి కలంచు వనవహ్ని పగిది । మనమూఁకలకుఁ జొచ్చి మర్దించునపుడు
మిట్టుఁ బల్లము నిండి మింటితోఁ రాయ । నట్లాడె నెత్తు రయ్యాజిరంగమున.
అంబష్ఠవిభుఁడు శ్రుతాయువునపుడు । పంబినగతిఁ గ్రీడిపైఁ దేరు పఱపి
ధారాళ శరవృష్టి ధనువుఁ గేతనము । శౌరిరథంబు నశ్వములఁ గప్పుటయు
శంబరాంతకుఁ దొల్లి శంభుండు వోలె । నంబకశిఖిఁ గ్రీడి యతనిఁ దాఁ జూచి
యందంద పైపైని నతి నిబిడముగ । నందడించు బలంబుఁ జక్కాడఁ దొడఁగె.
జగదేక రథికత జగతి నేర్పడఁగఁ । దగులక నరుఁడిట్లు తఱిమిరాఁ జూచి
నిట్టూరిచి కలంగి నృప, నీకుమారుఁ । డొట్టిన తనపాఁజు నొకభంగి నిలిపి,
సేనాముఖమునకు శీఘ్రంబె వచ్చి । యా నెలవుననున్న యాచార్యుఁ బలికెఁ:

దుర్యోధనుఁడు ద్రోణుని చూఱనాడుట

"క్రీడి రా విడిచితి కృతమేది యింకఁ? ।బొడు గావలియుండఁ బనియేమి యిచటఁ?
బడె నోపకుండ సర్పము చావకుండ । నడపెదు కార్యంబు నా మ్రుచ్చు గురువ!
పాతకంబున నిన్ను బొండవపఱ్ఱ । పాతి సమ్మితిఁ గోలుపడితి సైన్యములఁ.
నీ వర మెటు వోయె? నిజమెందుఁ బోయె? । నేవెంట నమ్ముదు నెవ్వని నింక?
వలెనన్న నీకును వైరులు వ్రేఁగె! । మెలఁప నిట్టివియయ్యె మీతోడి పనులు ;
నమ్మెఁగదే! మిమ్ము నా ముద్దుమఱఁది ; । యిమ్మెసఁ యపకీర్తి కేల భీతిలవు?
అతని కడ్డంబున్న యంగఱు నింద్ర । సుతుని కయ్యమునకు స్రుక్కుచున్నారు.
తేనియపూఁతక త్తివిగాక నీవు । మానిసివే! యిట్టిమాటలు వలసె.
నీబాణములఁ బార్థు నిలుపఁ ర." మ్మనిన । నాబేలఁ జూచి ద్రోణాచార్యుఁడనియె:
"కూడ, దేముదుసలిఁ, గూడఁ రానోప ; । నీడాక నర్జును నిలుపుము బొమ్మ.
పగగలవాఁడవు ; భావ్యంబు నట్ల ; । తెగువ మాచే నంతఁ దీఱనివనులు.
కవచధారణ మనఁ గల దొకవిద్య । యవనీశ, యిత్తు నీ కవసరంబగుట.
అది [1]గల్గ నెచ్చోట నర్జునాస్త్రములఁ । జెదరవు బెగరవు శ్రీపతికైన.
చతురాననుఁడు తొల్లి శంభునకిచ్చె ; । నతఁ డంత దీని బృహస్పతి కిచ్చె ;
అగ్నివైశ్యున కిచ్చె నాబృహస్పతియు ; । నగ్నివైశ్యుఁడు మఱి హత్తించె నాకు ;

---

1. గల్గియిచ్చిన. (మూ)

అది సాధనంబుగా నాఁగుము నరుని ; । కదలక నాకు నిక్కడఁ గావవలయు.
పరఁగి పాండవసేన పఱతెంచు నింక । నురలఁ ద్రొక్కెడి మఱి యొడ్డెల్ల నధిప!
ఏనున్న మఱి నీకు నిచ్చిన వరము । రానేర్చు నరుఁ బాసి రాజున్నవాఁడు.
ఇంద్రతనూజు ని ట్లేను రా విడున । నింద్రాదులును వారి కెదురె కయ్యమున!
ఆ నరనారాయణాఖ్య యోగంబు । మానదు రాజేంద్ర, మున మన్నిగొనక.
ఎట్టైన గెలుతు మనేక యత్నము.లఁ । బట్టుచు బిట్టు నోఁ బలుకకు నన్ను."
అని ద్రోణుఁ డప్పుడు నట దివ్యకవచ । మొనరిన మంత్ర ప్రయోగంబు చేసి
దుర్యోధనున కది తొడిగి దీవింపఁ । దూర్యరావంబులతో మిన్ను దాఁకి
గురునకు ఁమొక్కి యక్కురురాజు గదలి । పరువడి పోచుండెఁ బార్థు వెన్ దగిలి
ఆ పాండురాజ పుత్రావళి సేన । యీ పార్థుఁడేఁగిన యిక్కువ నడచి
ద్రోణాది యోధులతోఁ దలపడినఁ । బ్రాణ భీకరమయ్యె బవర మచ్చోట.
నాగ నాగతోఁ దాఁకి నుగ్గైన రథము, । పగ పగతోఁగూడ భగ్నమా బంటు,
తల తలతోఁ దాఁకి తగ్గు నేనుంగు, । నలి నలిగాఁ బోరి నాశిల్లు హయము
నిడివి గల్గుటఁ జేసి నెత్తురుఁబేరఁ । బడి పాఱె నయ్యాజిఁ బార్థివ, వినుము.
అడగొని పీనుఁగు లాప్రవాహమున । వడిసెల మెఱుములు వైచుచు డొల్లె.
ఎక్కలి వెట్టిన ట్లిభతురంగముల । డొక్క లొక్కొక్కచోటునఁ దఱచయ్యె.
అట్టి జన్యమున సైన్యము లొక్కఁడొకని । గిట్టియదల్చుచుఁ గినుకమై నెక్కి
లయకాల కీలి కీలలఁబోని కోల । లయుత సహస్రసంఖ్యల నేసి యేసి,
యతుల శూలములు మహోముసలములు । ప్రతిలేని గదలు నేర్పడ వైచివైచి
శక్తిపాతమ్ములఁ జక్రపాతముల । ముక్త ముద్గర పాతముల నొంచి నొంచి,
పల్లవితాశోక ఫలితవటాభ । సల్లలితాకృతి చాలఁ బొందియును
జావు నొప్పెఱుఁగక జయకాంక్షఁ బెనఁగె. । ఆవేళ భీమునై నంగాధిపతియు
సరభసమతి వివింశతియును దాఁకి । శరభసమాన శస్త్రములేసి రధిప!
ద్రౌపదేయులఁ దాఁకెఁ దనర బాహ్లికుఁడు । చాప విద్యాప్రౌఢి జర్జరితముగ.
పంచేంద్రియంబులు ప్రాకృతుఁ బోలె । వంచిరి శరముల వాని నా నృపులు.
దుశ్శాసనుఁడు తేరుదోలి శైనేయు । నిశ్శంకఁ [1]దాఁకి తునియఁ జేయుటయును

---

1. గోపించి. (మూ)

గుధరంబు వఱదఁబోఁ గురియు మేఘుంబు । విధమున నతఁడేసె వేపాఱ నతని.
నకులుని సహదేవు నానాస్త్రతతుల । శకునిఁ గప్పిన వారు చలము రెట్టింప
రవిచంద్రు లంధకారపు గుమి విప్పు । తివుట విప్పిరి వాని దిశలకు నొడుఁగ.
ఖండితారి శిఖండిఁ గడు నలంబుసుఁడు । నందానగొని యేయ నలిగి శిఖండి
గుహుని శిఖండి రక్షోవీరునొంచు । వహణి నాతని నొంచె వాలంపగోళ్ళ.
సైంధవుఁ గాచున్న శల్యుండు సమర । బంధురుఁ డప్పటప్పటికి వచ్చుచును
ధర్మనందనుఁ దాఁకి ధర్మజు పూర్వ । కర్మము దాఁకినగతి నొంచిపోవు.
తక్కటి యోధులు తమయీడు వెదకి । యొక్కొక్కటిఁ బోరి రీభంగిఁ గవిసి.
అంతఁ బోవక పాండవావలి నరుని । నెంతయుఁ గూడఁబోయెఁ తమకమున
నొత్తి యెక్కిన, మనయోధులు కలఁక । నెత్తిపాఱఁగ, ద్రోణుఁ డెదురెక్కియార్చి
శమనజు భీము ధృష్టద్యుమ్ను నొంపఁ, । దెమలెఁ బాండవసేన తెలిసె నీసేన.

ధృష్టద్యుమ్న ద్రోణాచార్యుల యుద్ధము

అందు ధృష్టద్యుమ్నుఁ డాచార్య రథముఁ । గ్రందుగాఁ దఱుము నుగ్రపుసాహసమునఁ
గరముల నసి ఫలకములు వెలుంగ । గురుబాణములఁ ద్రోచుకొని నొగలెక్కి
యరుణాశ్వముల నొంప, నతఁ డొకభంగిఁ । బరఁగ నాతనివాలుఁ బలుకయు నఱికి
పారువంబులవన్నెఁ బరఁగు తద్రథము । వారువంబులఁ ద్రుంచి వానిపై మఱియుఁ
జంపనోపిన నారసము ప్రయోగింపఁ । ద్రుంచె సాత్యకి నడుమఁ దుమురుగా దాని.
అట్టిపోటున బాణ మతఁ డెత్తి శ్వేతు । నెట్టన నిజరథనిహితుఁ జేసినను,
అబ్బినమాంసంబు హరియింప నలుగు । బెబ్బులిచందమై పృథివీశ, గురుఁడు
బలుపెల్ల నాత్యకిపైఁ ప్రయోగించు । తలఁపున నిగుడ, నాతఁడు నోసరిలక
సారథి కాజి వెచ్చరిక తాఁ జెప్పి । తోరపు ధృతి ద్రోణుతోఁ దలపడిన,
గుహ జామదగ్న్యల ఘోరాజివోలె । మహితరణంబయ్యె మఱియు వారలకు.
బాగైన జగమెల్ల బాణమయంబు । గాఁగలదో యని కంపించె బ్రహ్మ.
బాణానిలంబులుఁ బ్రాణానిలములు । త్రాణదప్పఁ గలంచె దాయాదిభంగి.
హరిముద్దుతమ్ముఁ డన్నంతకుఁ గలిగి । హరిసూను శిష్యుఁ డన్నంతకుఁ గలిగి
శైనేయుఁ డేయ, నాచార్యుఁ డయ్యెట్లు । రానీఁడు కూల్చు మార్గణవహ్నిఁ గాల్చు.

అంత ద్రోణునిచాప మతఁడు ఖండింప । నెంతయు వెస ద్రోణుఁ డితరచాపమ్ము
నమ్మెయి సంధింప నదియు ఖండించె ; । ఇచ్చూడ్కి ద్రోణు విండ్లిలఁ బెక్కు విఱిగె
మే లని ద్రోణుండు మెచ్చె శైనేయు ; । ఆలావు గొనియాడి రపరులు మింట.
అంత నొండొకవింట నాగ్నేయశరము । కాంతేయ హితునిపైఁ గలశఱు జేయ
వైరులయార్పులు వదల సాత్యకియు । వారుణాస్త్రంబున వారించె దాని.
ఆలోన గురునిది క్కఖిల కౌరవులు । చాల సాత్యకిదిక్కు సకలపాండవులుఁ
గైకొని యెక్కినఁ గల్పాంత జలద । భీకరసమర సంభృతమయ్యె రణము.
అటఁ గ్రీడి రవివంక నరిసేనవంకఁ । జిటు చిటుఁ జూచుచుఁ జేవేగిరమునఁ
బఱపైన తనతేరు పాఱెడుపాటి । తెఱపిగా వ్యూహంబు త్రెంచుచుఁ జొరఁగ

విందానువిందు లర్జునుచే మృతిఁ బొందుట

వీకునఁ బోనీక విందానువిందు । లేకరథస్థులై యేతెంచి యార్చి
చీఁకటిదిక్కులఁ జేర నేయుటయు । (నాఁకటఁ గినియు సింహముఁబోలె గ్రీడి)
విందుని ధనువు గోవిందుఁడు మెచ్చఁ । బిందికలొనరించి భీతిగా మఱ్ఱియు
ననువిందు నవల మూర్ఛాయత్తుఁ జేయ, । ధనువు వేఱొక్కటి దాల్చి విందుండు
రథచిత్రగతుల మూర్ఖణచిత్రగతులఁ । బృథనూనుఁ జిక్కులఁబెట్టఁ జూచినను
విందునిఁ జెనక నానందు సర్జునుఁడు । క్రందైన బాహాయుగ్మమునకుఁ బాపి
తురగ కేతన సారథులతోడ వాని । శిరముఁ ద్రుంచినమాత్రఁ జెడక యయ్యసుర
యను విందుతనువున హత్తెనో యనఁగఁ । దనమూర్ఛ దెలిసి యాతఁడు నిట్టనీల్గి
యన్నఁగానక దుఃఖమాత్మలో వ్రయ్య । యున్నతగద గొని యుర్వికి దాఁటి
వడిఁ గ్రీడిశరముల వాఁడితాఁకునకు । జడియక పఱతెంచి శౌరినేసినను,
అన్న [1]దమ్ములమేల మనునట్లు వాని । నెన్నఁడు మొకకోల నెఱిఁ ద్రెవ్వనేసి,
చిందంబు వట్టినఁ, జెదరక వాని । క్రందైనబలములు గాఁడిసభ్రపునిఁ
దాఁకె, నింతియకాని తనువుతో నొకఁడుఁ । బోక క్రీడిశరాగ్నిఁ బొడిపొడి యయ్యెఁ.
మతియుఁ గవ్వడి పూర్వమర్యాద రిపుల । నఱుకుచు నధిగాఁకి వచ్చుచోట
నాతని [2]యలపు రథ్యంబుల యలపు । చేతఁప్పి రిపులు సుస్థితినున్న యలపు

1. దమ్ములు మేలు యనెడువాని. 2. యొలపు.(మూ).

జయమని కౌరవసైన్యంబు లార్చి । దయలేక యేకయత్నంబునఁ బెనఁగ,
శ్వేతవాహుఁడు వారిఁ జీరికిఁ గొనక । పీతాంబరునిఁ జూచి ప్రియమొప్పఁ బలికెఁ:
"అలుగులు పాతుకొన్నవి శరీరమున । నిలుపు మట్టులు పిప్పి నీ తురంగముల ;
తాఁకనీ రిపు లేను ధనువు నున్నార । మూఁకొని హయముల నూల్కొల్పి లెమ్ము.
పని తమకంబున బంటు నేమఱిన । జనుల కాపను లేల సాధ్యమగా?" ననిన
హరి యట్లకాకసి యరదంబు డిగ్గి । హయుల యట్టుల వీడ్చి, నతిసాహసమున
ధరకుఁ గ్రీడియు డిగ్గి ధనువు సారించి । యురిసేన శరముల నాఁగఁ జొచ్చినను,
దేజీన యొక్కఁ-ని తెఱపిఁ బెక్కఁండ్రు । దూఱుచు నీపుమోధులు మహోగ్రమునఁ
బిడుగును బామును బెనఁచినట్లగుచు । మృడుమూపుఁ గార్చిచ్చు మెదచినట్లగుచు
గరళము మృత్యువుఁ గడఁగినట్లగుచుఁ । గరమార్చి ముట్టడఁగాఁ జుట్టుముట్ట
హరుని వ్రేసిన ధీరుఁ డది లెక్కఁగొనక । శరములు దీర్చిన చాపంబు ద్రిప్పి
పొనర నుత్తర బొమ్మపొత్తిక లొలువ । ననిచి కౌరవుల నాఁ డాఁగినయట్లు,
నాకితోఁటఁ గృశానుఁ నమలంగఁ బెట్టి । యాకడ సురల నాఁ డాఁగినయట్లు,
బాణబీరంబునఁ బరులబాణముల । చేణుచేణువు లొనరించుచుఁ బరఁగి
రథశకలములు వారణశకలములు । ప్రథనంబులో వాజిభటశకలములుఁ
దొడవుల యిసుము నెత్తురులవాఁగులును । నడుగొన నఖిలసేనల నిల్వరించె.
అంత జిష్ణుని విష్ణుఁ డల్లనఁ గదిసి : । "కాంతేయ, యివె తురంగములును దేరు ;
నలుగులు వెఱికితి ననువుచేసితిని ; । జలములఁ ద్రావక చాలఁ బన్నడవు ;
అలసె నేఁటి ప్రయాస మది యెంతలేదు ! । కలదొకొ యుదక ? మిక్కడ నెల్లుగలుగు!
అడరున నింతసేపైనది చాలు ; । ముడుతునే మెడ ?" లన్న మురవైరిఁ జూచి
కవ్వడి : "ముడువకు గలిగింతు జలము ; । త్రిప్పుఁ డీ మనికివి తృషనున్నఁ బనులు !
అవధాన మెన్నఁటి ! కినువులెన్నఁటికి ! । నవధంగిఁ జూడుమీ నన్నింత." యనుచు
నుర్వీపై గొలనుగా నొక దివ్యశరము । సర్వజ్ఞుఁ డాయోజి జరపుచు వేసి
దానికి రక్షణార్థము శస్త్రశాల । గా నేయ నాశ్చర్యకలితులై సురలు
'ఏ యాజిఁ గంటిమే యీసేర్పు!' లనుచు । నాయర్జునుని గొనియాడిరి ప్రీతి.
అట్టి బీభత్సు రౌద్రాద్భుతంబులకు । నెట్టనఁ బొగడిరి నీవారు నతని.
అంత నారాయణుం డఱనవ్వుతోడ । నింతవానికిఁ గదా నేవత్తు ననుచుఁ
దనువులు నిమిరి రథ్యముల నచ్చటికిఁ । జననిచ్చి దప్పిలో జలముఁ ద్రావించి

నీరార్చి యప్పుడన్నెలవుల మొలచు । పూరి దిన్పించి నేర్పునఁ గొనితెచ్చి
నిజయత్నహానికి నీసేన వగవ । గజపురీశ్వర, యెయ్యఁగట్టెఁ దేరునకు.
అతఁ డిట్లు గట్టి రథారూఢుఁడైన । ధృతి నర్జునుఁడును నత్తేరికిఁ బాఱి
యుదయాద్రి రవియెక్కి నొదిఁగి చీకట్లు । కదలున ట్లురులు డగ్గఱవింకి నగుచుఁ
జాతుకి నిలుచుచో సర్పాంకుఁ డివల । నాతడవునఁ గ్రీడి నటఁ గూడవచ్చి
కదనంబు సేయఁ బొంకంబైన చోటు । వెదకుచుఁ బ్రచ్ఛన్న వృత్తియై నడచె.
ఇరువురు కృష్ణులు సిట్లు తేరెక్కి । కరమార్భటముగ శంఖములు పూరించి
'వ్రాలెఁగదా ప్రొద్దు వలసినం' తనుచుఁ । ద్రోలిరి సైంధవు త్రోవకై రథము.
అప్పుడు "సిగ్గుగదా ! యింక మనకు । నిప్సార్థుఁ దాఁకి జయించెద మనుట ;
భూవరునకుఁ బ్రొద్దుపోదు సైంధవునిఁ । గావ నెక్కఁడివాఁడు ! కదిసెఁ గార్యంబు ;
వేఁడి రథంబిట్లు విడిచిన మనల । నాఁడువారినిజేసి యనిఁ బేర్చువాఁడు.
అప్పుడులేని శౌర్యము మనకింక । నెప్పుడు రానేర్చు నిలను శుద్ధముగ ?
ఓసరించియు వీని నొగిఁజూత." మనుచుఁ బాసిరి కొంద అప్పటికి నీ భటులు.
కొందఱు రాజులు 'కురురాజు వినిన । నిందయా' నని క్రీడి నెట్టోర్చి తాఁకి
శివుఁడుచుట్టినఁ బోవు జీవరాసులకు । వివరింప సరియైరి విజయాస్త్రములను.
కొంద ఱాసైంధవు కూటుగా నుండి । యందంద తలలెత్తి యర్జునుఁ జూచి,
"వాఁడి చూపులఁ గ్రీడి వాఁడెపో వచ్చె । లేఁడయ్యె నొకఁడు నిల్పినవాఁడు వీని.
కుంభజభోజులు కూర్మిరో వినము ; । కాంభోజు శరములఁ గ్రాఁగెనో వినము ;
విందానువిందులు వెండియు నృపతు । లెంద ఱేల్గిరో ! కాన మిదె వచ్చెఁ గ్రీడి ;
మనమును మున్నమైతిమా ! వీని. " కనుచు । మనమునఁ గలఁగుచో నూఢవనరులు
అలయక కొంతవవ్వటు పోయిపోయి । తలలెత్తి కనిరి సైంధవుఁ దోటివారి.
కని పల్కి : "రక్కటా ! కర్ణుని గర్ణ । తనయు శల్యుని సోమదత్తునిఁ గృపుని
ద్రౌణిని సమ్మి సైంధవుఁడున్న వాఁడు ; । ప్రాణి గానఁడుగదా ! ప్రాణభయంబు.
వీరేల హరి హర విధు లడ్డపడిన । వైరి సాధింపక వదలము మనము."

కవచధారణంబున దుర్యోధనుఁ డర్జునుఁ దలవడుట

అని యిట్లు సకలసైన్యము విన నాడి । చనుదేర నడ్డమై సర్పకేతనుఁడు
ఔషధబలమున సహితుండికుంకు । రోషితభోగి మూర్ఛొనిన నిశ్శంకఁ

గవచబలంబునఁ గదియవచ్చుటయు । దివిజేంద్రసుతుఁ బల్కె దేవకీసుతుఁడు :
"పరునిఁ జూడుము బల్లి పాలలోఁబడిన । కరణి నిరుకునఁ జిక్కెఁ గార్యగర్వమున.
మూలము మీఁబన్నములకెల్ల వీఁడు ; । శూలము భరతవంశముకెల్ల వీఁడు.
ఎక్కడి పవనజుఁ! డెక్కడి ప్రతిన! । చక్కాడు సుతశోక శాంతిగా నీని.
వీఁడుగదా పెట్టె విషముతోఁ గూడు! । వీఁడుగదా యిండ్లు వెదకి కాల్పించె!
వీఁడుగదా యాడె వెడఁగు జూదంబు! । వీఁడుగదా ద్రోఁచె విపినాద్రి మిమ్ము!
అట్టివాఁ డబ్బిన నక్కటా! శిరము । గొట్టవు నీ మోహ్య కూలవా! యిచట!
సైంధవుఁ జంపుట శక్య మెట్లైన; । సైంధవుఁ డాళీతిఁ జరిపెను జయము.
అనిన వాసవి 'యట్ల యయ్యెడుఁ గాక । చననిమ్ము వీనికై చక్క రథంబు.
వెనుక సత్వమురాక వీఁడట్లు రాఁడు ; । కనుఁగొంద మదియు నొక్కొక్కటే."యనిన
... ... । ... ...
కమతముగతి జన్మకారిన్యవర్తిఁ । దెమలనిపతి వారి ధృతిఁ జూచి పలికె:
"ఒక్కింత నిల్వుఁడీ యోకృష్ణులార! । చిక్కితిరిదె మిమ్ముఁ జెండాడువాఁడ."
అనిపల్కి మనమూఁక కాశ్చర్యమెసఁగ । జనపతి వారి నస్త్రవ్రపోన ముంపఁ
'గవ్వపైకొని యిట్లు కఱచునో!' యనుచు । నవ్యార్థుఁ డతని సాయకపంక్తి నఱకి
పోయెఁ గౌరవుపని పోయె నన్నాటి । ధీయుక్తి నతఁడు పృథ్వీశు నేయంగ,
నిడు జంగ జాతిపై నిర్ఘరాంబువులు । పడినట్లు మిడిసి యబ్బాణజాలములు
అగ్నిరోముని భీషణాకృతి వోలె । నగ్నికణంబుల యాకృతి నిగిడి
యవివచ్చి క్రమ్మఱ నాత్మదేహమునఁ । దవులుచో, నెక్కఁగి మాధవుఁ జూచి నరుఁడు :
"కవచధారణమనఁ గల దొకవిద్య; । ధ్రువమతి నితనికి ద్రోణుఁ డీ నొసఁగె.
గోత్రారికిని నాకు గురునకుఁ గాని । ధాత్రి నన్యుల కిది తలపోయ లేదు.
ఏమాయ నితఁడున్న నేమాయె! నతని । మేమఱు వేఁదుంతు మొత్తునే!" యనుచు
నది త్రుంచుమున్న గోత్రారిచేఁ గన్న । ప్రదరంబు తొడుగుచో, ఒరికించి యనల
తెగ లోనువెడలి యే తేరకమున్న । తెగనేసె ద్రౌణి యా తీవ్రసాయకము.
అట్టియ మఱియును నమ్మహాశరము । పట్ట నూహించిన పార్థుండు మాని
వింటిలావున యుక్తి వెరవున దీని । గెంట నేసెద నని కృతముష్టి నేసె.
నీ సుతుఁడును గృష్ణు నిశితాస్త్రయుగళి । నా సవ్యసాచి బాణాష్టక యుగళి
సైంధవధ్వజముల శరసప్తయుగళి । సైంధవు నాఁకగా సంధిల్ల నాటి

యింద్రజాస్త్రంబుల నెడనెడఁ దునిమె. । నింద్రజుఁ డతనితే రిల డొల్లనేసి
కరతలసంధులు కాడఁ గాండములు । వర శక్తిఁ బఱపన వ్వసుమతీపతియు
నాదట మేనెల్ల నలుగులు నాటి । వేదనయంతటి విధము జనింపఁ
'గపటపు జోడిచ్చిఁ గలశసంభవుఁడు । రిపుఁడుగదా పిడారించె న' న్ననుచు
(నొండొక మైమఱు వొనపరిఁ దాల్చి । భండనాధిపులు కవ్వడిఁ జుట్టుముట్టి)
యెదుట నేలికయుండ నెంతయుఁ బొంగి । పదిమొగంబులఁ బర్వి పార్థు సేయుటయుఁ,
జెలఁగి తేరు సహస్ర శీర్షుండు వెలుప । మెలఁగి యోధుఁడు నట్టిమెండు గైకొనక
కాళి కరాళ హుంకారముల్ వోని । వాలిక తూపులవాన ముంచుటయు
వీట తాటంబులై విఱిగెడు రథము, । లోటి వీగణములై యొరగు నేనుఁగులు,
నడరి [1]యోధవ్రాతమై త్రెళ్ళు హారులుఁ, । బడుగు వీకయుఁ బోలెఁ బడు కాలుబలము,
లల కేలు కాలు మధ్యము నేరుపడక । యిలకు వ్రాలెడు ధారుణీశులుఁ గలిగి
సమరోర్వి మాంసపచన [2]పాత్రగర్భ । సమరేఖయై పార్థశరవహ్ని [3]నుడికె.
అటు వెచ్చమయ్యె సైన్యము దైన్యమేది । పటులీల గాండీవపాణిఁ బోనీక
మదమున గిరిఁ బ్రాఁకు మత్తగజంబుఁ । బొదివెడు భూరుహంబులగుంపు వోలె
బలుపునఁ బెనఁగ నప్పాండవుఁ డాత్మ । నలిననాభునిమాట నాటుటఁ జేసి
పతినింతఁ జంపక ప్రతినరాదనుచు । నతనికి నడచుచో నానేనలెల్ల
విచ్చె; నప్పుడు రాజు విముఖతఁ బాఱఁ । జచ్చెఁ బొమ్మని మ్రోసెఁ జదఁ; లట్లుమ్రోయఁ

కర్ణాదిరథికు లొక్కుమ్మడి నర్జునుఁ బొదువుట

దునిసిన కవచ మద్దురోధనునకు । నెనిమిది రూపులై యే తెంచె ననఁగ
మెఱుఁగులు తళుకొత్తు మృగరాజు సిడము । మెఱయఁగయ్యములందుమేటి ద్రోణియును,
ఉడురాజు సరివోలుచున్న వారణము । పడగతో నాహవప్రౌఢిఁ గర్ణుండు,
నలిఁ జిత్రవర్ణపు నమిలిపతాక । యలరు మహాక్రోధి యతనిసూనుఁడును,
వెలుఁగున రవిఁబోలు వృషభకేతనము । వెలయ ధనుర్వేదవేది కృపుండు,
శ్రీలక్ష్మిఁ బొడవైన [4]సీతకేతనము । గ్రాల బాహాబలగర్వి శల్యుండు,
చెలువైన నవరత్న సింధురధ్వజము । వెలుఁగొందు రణకళావేది శలుండు,

---

1. యోధవ్రాతత్రె, 2. మాంత్ర. 3. గురిసె. 4. శిరము. (మూ)

నుడువీథి మాణిక్య యూపప్రుఁ బడగ । పొడవున రిపుహారి భూరిశ్రవుండు,
[1]రాజతమైన వరాహకేతనము । రాజిల్ల సమరభైరవుఁడు సైంధవుఁడు
నిజనిజ సేనతో సృంజయునకు నొదవి । విజయుపై నాటోపవృత్తి నెక్కొనను
ఆ వీరసైన్యంబు లట్టిట్టు పడఁగ । దేవదత్తంబొత్తి దేవేంద్రసుతుఁడు
అఱమంటకోలల నందఱఁ బొదివి । విఱిచె శల్యునివిల్లు వెడఁదతూపునను.
అంత నశ్వత్థామ యందఱఁ గడచి । కౌంతేయు నుగ్రమార్గణ పంచకమునఁ
గమలాక్షు నాఱుత్రోఁకపు నారసముల । విసలాశ్వములఁ బది వేఁడిబాణములఁ
బురహరుగతి భూతములు గొల్వనున్న । హరికేతనము పదాఱుమ్మొలనేసె.
అతనికి మిగిలి రాధాత్మజుఁడస్త్ర । శతమున గాండీవిచాపదండమును
శరశతద్వయిఁ గ్రీడి జతనపు జోడు । శరలక్ష నరుతేరు సరిగ్రుచ్చి యార్చె.
ఆ యిరువుర కెక్కుడై కృపాచార్యుఁ । డాయత శరవృష్టి నర్జు నాస్త్రములు
నారాచకోటి నన్నరు కిరీటంబు । ఘోరభల్లంబుల గొడుపులఁ బొదివె.
వీరుఁడందఱికన్న వృషసేనుఁడలరి । దారుణాస్త్రముల నింద్రజు శింజినియును
శూలపాతములఁ గృష్ణుని కత్తళంబు । వాలువాట్లను [2]నరు బాహాయుగమును
భూరి చక్రంబుల బోరన గదల । శౌరివర్మంబు సీసకమును నొంచె.
భూరిశ్రవుండు నప్పుడు రథరథ్య । సారథిరథికులు చాపంబులనఱ
యోలి నిన్నియుఁ గూడి యొకబాణనగముఁ । బోల నొక్కటనేసె భుజసంభ్రమమున.
శల్యుఁ డార్ద్రశస్త్రచండిమకంచె । నెల్ల తామూరెడు నెక్కుడైనట్లు
నలి నరనారాయణప్రభ వొగ్గి । కలదు లేదనిపించెఁ గాండవర్షమున.
శల్యుండు నొండొకచాపంబు సమర । లౌల్యమేర్పడఁబూని లావుసఁగదిసి
ఘోరమృత్యువువేడి కోలలఁ బోని । నారాచములఁ ద్రుంచె నరు నరసఖుని.
వీరుఁడు తానయ్యు విజయుభయమున । వీరిమాటునఁ దూఱి వెనసైంధవుండు
మొగిళ్ళుల మాటున మొగి మేఘనాథుఁ । డొగి నేసినట్లేసె హుంకృతి నరుని.
తోడుగల్గిన యాస చుర్యోధనుండు । క్రీడినేసె ననేక కృత్రిమాస్త్రములు.
సేనలు నప్పుడేసిరి కట్టతెగినఁ । బూసివచ్చు ప్రవాహమును బోలె వాని.
నిర్జరులంత నా నిండు కోల్తలకు । నర్జునుఁ డగపడునని యెన్నుకొనిరి.

---

1. రాజిత. 2. నత్యవద్రియుగములును. 3. చర్మంబు. (మూ)

ఏనును [1]మతిఁజెడి యింద్రనందనున । కైన యాపదయని యధిప, చింతిలితి.
అప్పుడు దరహాస మూననాబ్జమునఁ । జిప్పిల్లఁ బార్థుఁ డశేషయోధులకుఁ
గుత్తుకబంటియై గొడుగులు విండ్లు । నెత్తినపడగలు నిరుసులు హారులు
నూతులు రథములు జోళ్ళాదిగాఁగ । శాతసాయక సహస్రములఁ గప్పుచును
నెఱసి యెల్లెడ నూర్మినికరంబు తాఁకఁ । దఱుగని జలధిమధ్యము గొండవోలె,
నుగ్గుగుఱ్ఱోఁ జిక్కని నులివేఁడినెత్తు । రురల వారిలమేను లోలిఁ జించుచును
దనబారి నిందఱుఁ దగులుట దోఁపఁ, । దన తెల్వి యితరులదైన్య మేర్పడఁగఁ,
దనువులు మఱచి యిందఱు వెనుదివియఁ, । దనియ దివ్యాస్త్రసంతతిఁ బెచ్చుపెరిగి,
నిలువరించియు నైరి నిజవృష్టి వీధి । [2]నిలుచుట చింతించి నెఱి సంతసించి
వానిపైఁ బఱపిన వాఁడితూపులును । మూనవాధిప, నూఱుమాత్రము గలవు.
విఱిగె శల్యునివిల్లు వేఁడినయట్లు ; । నుఱుమయ్యె దుర్యోధనుని పోటుజోక ;
జలజనాభుఁడు నిజశంఖ మెత్తుటయు । నలుగుల నరికట్టె నఖలసైన్యముల ;
విముఖత కడమగా విఱిగియు యోధు । లమరేంద్రసుతునేసి రాజిల్లో.” ననిన
వైచిత్రిఁ గొనియాడి వైచిత్రవీర్యుఁ : । “డోచెల్ల ! సంజయ, యొప్పెఁ గార్యంబు ;
విభువఁడు సుతుఁడు తా విజయ జయాశ ; । వడఁకెద నక్కటా ! వాని నే మందు !
ఈవు చెప్పిన యట్ల యిది నాయుపేక్ష ; । యేవెంట దైవాజ్ఞ నేమనవచ్చు ?
అనుజుని కాసరా యరుదెంచు ధర్మ । తనయుఁడు దొరలు నెంతటఁ జొచ్చి ?” రనిన
ననఘుఁడాతనికి నిట్లని చెప్పఁ దొడఁగె । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మ్నాఁడ । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు, మనిన
భానుకులాంభోధి పావన చంద్ర ! । భానుకోటి నిజప్రభా భాసమాన !
కరుణా కటాక్ష వీక్షణ ! దయాలోల ! । సురరాజనుత ! మహాసురరాజవర్య !
ఇది నదాశివభక్త హితగుణానక్త । సదయస్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మ్నయ నామధేయ
విరచిత ద్రోణాఖ్య పిపుల పర్వమున । నరుదుమీఱఁగఁ దృతీయాశ్వాస మయ్యె.

---

1. మదినిడి. 2. నిలువుము. (మూ)

చతుర్థాశ్వాసము

శ్రీవైష్ణవాధార! స్థిరకృపాపూర! । [1]పాపితమునిసీమ! పరమాత్మ! రామ!
భ్రాంతి నంబుధిఁగట్టి పతిదైత్యుఁగొట్టి । సీతఁ దెచ్చిన సాహసీ! చిత్తగింపు.
అక్కథకుఁడు శౌనకాది సన్మునుల । కిక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె:

ధర్మరాజు ద్రోణునితో యుద్ధమొనర్చి యోడిపోవుట

పలికె సంజయుఁ: "డిటుఁ బాండవాగ్రజుని । బలము ద్రోణునిమీఁదఁ బజ తేరఁ [2]గదలి
పైఁబడఁ గడఁగ నిల్వఁగఁబోవు దిగిచి । వేఁబోవు నాఁడు రుష్మనఁ బోవు దిగిచి(?)
యాయన్న గాదని యంతఁ దూర్యములు । మ్రోయ భీమాదులు మూఁగూడి నిగిడి
బోరన నెక్కిన, భూపాల! యపుడు । ఘోరరణంబయ్యెఁ గురుపాండవులకు.
తగ నందు సహదేవుఁ దాఁకి దుర్ముఖుఁడు । నిగిడి పోరాడియు నిలువకే వాఱె.
నకులునిఁ గర్ణుండు నవభంగిఁ దాఁకి । యొకముహూర్తము నిల్చి యుసిఁగె నవ్వెనుక.
[3]శీఘ్రుబాహునిరూఢి శిసపౌత్రుఁ దాఁకి । [4]వ్యాఘ్రదత్తుఁడు గూలె వ్రయ్యలై ధరణి.
దోరకొని బకవైరితో సలంబుసుఁడు । దురమొనరించి యోధులు సన్నఁ బాఱె.
శరశక్తి మాగధ సహదేవుఁ దాఁకి । నిరమిత్రుఁడను రాజు నిశ్శేషుఁ డయ్యె.
చనుదెంచి చనుదెంచి శల్యుండు ధర్మ । తనయుతోఁ బోరాడి తన సేఁకుచుండె.
ఒకమాఱు శలుఁడు శల్యునియట్ల వచ్చి । యకరుణ ద్రౌపదేయులమీఁదఁ దాఁకి
మరలవారల ధనుర్మధ్య నిర్ముక్త । శరముఖ ఘోరాగ్ని శలభమై క్రాఁగె.
అంత ధర్మజుఁ దాఁకి యాచార్యుఁ డతనిఁ । బంతంబుతో మట్టి పలిమిమైఁ బెనఁగ
గురునివక్షము దూఱఁ గుశలత మీఱ । నిరువది బాణంబులేసె నామ్మృపుఁడు.
శరపంచవింశతి చాల నొప్పెసఁగ । గురుఁడును నేసె నక్కువలయేశ్వరుని.
ఏసి వెండియు నన్న రేశు ఇల్వఁజేచి । యోపరింపక కప్పె నస్త్రప్రవృష్టి.
'అప్పుడు తగులునో! యటుగాక తెగునో! । తప్పదీన్మృపుఁ' డని తలఁచె నీబలము.
మిసిమింతుఁడునుగాక మేదినీపతియు । వెస వేఱె విలుదాల్చి నిపై [5]శర[6]వృష్టి

---

1. పావన. 2. గణఁగి. 3. సేగ్ర. 4. వ్యాగ్ర. 5. తగవేల. 6. వృష్టి. (మూ)

విప్పినఁ, గోపించి విభునిపై ద్రోణుఁ । డప్పుడు బ్రహ్మాస్త్రు మరిఁబోసి యేసె.
నతఁడును నలిగి బ్రహ్మాస్త్రంబులేయ । హతములై యవి వ్రాలె ననోన్యహతుల.
గదవైచె నప్పు డక్కాంతేయు ద్రోణుఁ ; । డది తునియఁగ నేసె నతఁ డుగ్రశక్తి.
గురుఁ డంతఁబోక యక్కునలయేశ్వరుని । హరుల సూతునిఁ ద్రుంచి యట విల్లుదునుమ
భయమంది నృపుఁడూర్ధ్వబాహుఁడై నిలువ । లయముఁబొందింపఁ జాలక సైన్యపతియు
నాతనిచుట్టు సైన్యముఁ దైన్యపఱుపఁ । జాతురి నతఁడొక్కఁ సహదేవురథము.

అలంబుసుఁడు ఘటోత్కచునితో యుద్ధము సేయుట

అడరి యాదెసచూచి హైడింబుఁ డంతఁ । దొడిఁబడ గురుఁ దేరితో ద్రుంగఁబోవఁ
బోకుపోకని యలంబుసుఁ డొగ్గి యతని । వీఁకఁ దాఁకినఁ జూడ వెఱఁగయ్యె రణము.
కనలి యిర్వురువైచు గదలు శక్తులును । దునియలై చెదరి యోధుల వచ్చితాఁకె.
శరతరంగోత్తుంగ సంఘర్షణముల । నరుణబింబముఁ దాఁకె నయ్యొక్కఁ ధూళి.
జేగురుఁ గాల్వల క్ష్మితి [1]ధర యుగము । లాగైనగంట్లఁ గీలాలముల్ దొరుగ
... ... । ... ...
అందు నలంబుసుఁ డందంద పాండు । నందన సుతు నేసె నలిఁదేరు విఱుగ.
అసిఁగొని మింటి కా యసుర దూఁటుటయు । వెసఘటోత్కచుఁ డంత వెంటనే దాఁకె.
అసురు లచ్చట మొత్తులాడి భూస్థలికి । వెసడిగ్గి గదలతో వెండియు నెగసి
వారివాహంబులు వాయువశ మొసఁగ । బోరెముగితిఁ బోరి [2]బ్రాలివోకవచ్చి
యొక్కఁడొక్కనిఁ బట్టి యురుసత్త్వ మహిమ । నొక్కట నెసఁగుచు నుర్వపై వ్రాలి
మల్లయుద్ధము సేయ మఱి యలంబుసుని । బ్రేళ్ళవైచి యురంబు ధృతి నెక్కివాఁడు
మొగము మోఁచేతుల మోఁకాళ్ళఁ బొడువఁ । బొగడి రప్పుడు పాండుపుత్త్రులప్పుత్త్రు.
ఆ సమయంబున నాచార్యుఁ డంత । భాసురంబుగఁ గోపభరితుఁడై తాఁకఁ
గినిసి సాత్యకి యడ్డగించుచో నతనిఁ । *దన పేరుగాఁ ద్రుంచు త ... ...
... ... । ... ...
... ... ఉగ్రగ్రహంబు । మరలించుగతి వాని మరలించి యతఁడు

---

1. ధారయుగళ. 2. వోవక. (మూ)

*ఈ పట్టున తాటాకు కుడివైపు సగముముక్క లేదు.

ఇతని కీతఁడె యోర్చు; నితనికి నితఁడె। ... ...
... ...। ... ... ణుండును ...
శాతబాణములు పింజలబంటి దిగను। ఆతని నాటింప నతఁడేర్చునట్టి
... ...। ... ...
కాంతేయులకు నవగాహింపలేక। ... ...
కౌద్రముద్రా విద్ధ రణ గర్వమహిమ। రుద్రుఁడై పెనఁగి పార్థుఁడు మ ...
... ...। ... .
... ... లు లందు। పంచవింశతిసంఖ్య పడిరి కేకయులు.
తొంటకి నప్తతి సుఖ్య తూలిరి మాత్సు। లవనీశ, మఱి ... ...
... ...। ... ...

ధర్మరాజు సాత్యకినర్జునసకుఁ ద్రోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట

... ... శైనేయుఁ। గనుఁగొని తమకంబు గానరాఁ బలికె
చెన్ను మీఱఁగ హరి శంఖరావంబు (?)। క్రన్నన వినరా ... ...
... ...। ... ...
... ... డ్డి కంటికిఁ బోయి। పడఁడుగదా వైరి భటుల కొక్కఁడును!
వాఁడొఁడుఁ జిత్తంబు వడఁకెడు నొడలు। తో ... ...
... ...। ... ...
... ... దు శిష్యుఁడ ననుకొందు। పోరామి గావవె పోయి సీగురుని.
అతనిఁ గాచుట నన్ను హరి భీమ ...। ... ...
... ...। ... ...
... ... కుండు। పొడువఁ బోరుము రొంటిఁ బోయె నాతమ్ముఁ
డొడుపవే మిగుల అంతొదవె నచ్చోట.। .. ..
... ...। ఆతఁడిట్టి ప్రతిజ్ఞ యాడుకొన్నాఁడు."
అని పెక్కుభంగుల నతఁడు ప్రార్థింప। శిని పౌత్రుఁ డంజలిచేసి ... ...
... ...। ... ...
... ... దనియు। నిలిపి పోయెఁ గిరీటి నినుగావ నన్ను.

రాజరక్షయు సింధురాజ శిక్షయును । ఆజి నేఁ డొకటని హరి విన నాఁడె.
పొమ్మన్నఁ బోయెదఁ బోలేకకాదు । చిమ్మెద రిపుసేనఁ జీకాకు పడఁగ.
ఇచ్చోట నీకొక యిమ్ము దప్పైనఁ । జచ్చియు వృథగాఁ దె సైంధవుఁడచట!"
అనిన ధర్మతనూజుఁ డతనితో మతీయు: । "ననుగాని యోధులున్నా రెందఱైన;
ద్రుపదుండు ద్రుపదపుత్త్రుఁడు విరాటాది । నృపులు సామాన్యులే! నిన్ బోలువారుఁ.
హరిసూతి గలిగిన నండఱుఁ గలరు । చొరుమువ్యూహము వాయుసుతుఁడుతోఁగొను.
ఇరువురుఁ బోకున్న నేనమ్మ నతనిఁ । బరమూర్ఖ." మనుటయు భయముంది యతఁడు:
"నన్నేఁగ నితఁడేల? యిచటికి వలయుఁ; । గాన నిర్వారుఁ బోవఁ గడు దూఱు క్రీడి.
ఎంతటిపనియిది! యేల చి తిల్ల! । నంతకు నన్నంచి యటు చూడు." మనిన
నాతని కార్య స్థైర్యములకా నృపతి । కాతుకితాత్ముఁడై కడుఁ బ్రయత్నమున
సారథి కశనంబు జవనాశ్వములకు । నీరును ఘాణంబు నియతిఁబెట్టించి
యావీరు మదిరామ[1]దాస్యునిఁ దలఁచి । దీవింప మ్రొక్కి యాధీరుండు గదలి
పులి లేడిగమిఁ జూచుపోల్కి నీసేనఁ । గలయఁజూచుచుఁ దూర్యకలకలంబెసఁగ
వలుదమృత్యంబుల వడి [2]వ్రజ సూచి । నెలకొన్నగతి నొడ్డు నెలవునఁ జొచ్చి,
చుక్కల చారులఁ జొరఁ బొమ్ము తోఁక । చుక్కపూఁపునఁ జొరఁ జూచి ధర్మజుఁడు
అతనికి నేన సహాయుఁడై పనుప । నతఁ డందుఁ గూడక యరిసేనఁజొచ్చి
శిరములు వ్రక్కలుచేసి చెండాడి, । యురములు వ్రయ్యల నూఁగుఖండములఁ
గుత్తుక తునకల ఘోరాజి జనుని । కుత్తుక కడి నేయఁ, గోల్తల పడకి
పన రాతి పాటునఁ బక్షులువోలె । వెన నీబలంబులు వీఁగఁ జొచ్చినను
'ఓడకుఁ డోడకుఁ డోసేనలార! । నూడుఁడు న'న్నని చొరవచ్చి గురుఁడు
శైనేయుఁ దాఁకి రోషము మించ నంప । సోనముంప నతండు స్రుక్కక పలికె:

సాత్యకి మొగ్గరంబుఁ బ్రవేశించుట

"యమసూతి పనుపున నాజి నేఁ జొచ్చి । యమరేంద్రసుతుఁ గాన నరుగుచున్నాఁడ;
నున్నవా రెఱుఁగఁగ యోధుల మిమ్ము । నెన్నవచ్చునె నాకు నేలికపనుపు.
పోనిమ్ము నీకిది పురుషార్థ వేళ । నేనొంటిఁ జొచ్చిన నింత నేమయ్యె?"

1. మదాద్యుల. 2. వ్రజినూతి. (మూ)

అనిన ద్రోణుఁడు వల్కుఁ: "నారా! వాసవియుఁ। జనియె నీయట్లు తచ్చన మాటలాడి.
పోరాడి గురుఁ ద్రోచిపోయెదే!" యనిన। దారు కానుజుఁడైన దననూతుఁ బలికెఁ:
"పోరాదు రణ [1]భీమ భుజుఁ డీద్విజుండు;। వారణ హయభట వ్రాతంబు మెండు;
తప్పఁ దొలంగి చొ త్తము; రాచపనులు। తప్పు నీతనితోడఁ దడవైన మనకు.
ఇదె బాహ్లీకునిసేన, యిదె కర్ణుసేన,। అదె [2]దాక్షిణాత్య సైన్యము చక్కఁజూడు.
ఇంచిన శరశక్తి నింకొక్క వంక। చించుక చొ త్తము చిమ్మనీ రథము."
అనిన వాఁ డట్లకా కని యంగసేన। మును మున్న చొచ్చుచో ముందఱనార్చి
కృతవర్మ మూఁట నాల్గింట నేడింట। నతని సూతు రథంబు హయముల నొంప,
నూట వఱుము చోటు నూట సాత్యకిని। గాటంపుఁ గోలలఁ గప్పె నజ్జోదు.
కప్పిన శైనేయు కార్ముకభంగ। మప్పురుషుఁడు చేసి యార్చె; నట్లార్వ
శక్తిఁ [3]గైకొని వాని సారథిఁ జంపి। ముక్తి వదాన్య తమ్ముఁడు నొండు విల్లు
ధరియింప, భోజుఁ డాతని దిక్కుఁ-చొరక। యరదంబునడుపు కార్యమువాఁడు నగుచుఁ
బవనజు ముఖమైన పార్థు వాహినికి। నవఘళించిన, ద్రోణుఁ డాకథలెఱిఁగి
రాజార్హ్య నొక్క-సారథిఁ దెచ్చియిచ్చి। భోజు సేనాముఖంబునకుఁ జాలించి,
నిలు పోకు నిలుమని నిలిపి శైనేయుఁ। జలమొప్పఁ దాఁకి భీషణమూర్ఛఁబెనఁగె.
అటఁ గృతవర్ముని నసమగాఁ దలఁచి। పటుగతిఁ బొండవభటు లార్చి యెక్కి-
వెనుక ముందఱఁబర్వి విశిఖావశిష్ట। తనుని గా నేయ, నాతఁడు నుగ్రభంగి
ద్రుపదు నైదింట మాత్స్యుని బదేనింట। ద్రుపదాత్మజాతపుత్త్రులఁ బది పదిట
నవనవకముల సేనాని శిఖండి। నవతిఁ గేకయులను నాటించి యార్చి
చెల్లాక చెదరుగా సేనల నెల్ల। భల్లాది శరపరంపర బిట్టుపఱపి
మైనకు మూలము వీఁడు మూర్ఖుండటనుచు। ననిలజుఁ వై చె మూర్ఛాయత్తుఁగాఁగ.
అతఁడంత నమ్మూర్ఛ యల్లనఁ దెలిసి। గత [4]కృపఁ గెంజాయ కన్నులతోడ
శూలంబులైదు భోజుని మీఁదవైవ। వాలమ్ముగైదేసి వాఁ డవి ద్రుంచి
నూతాశ్వ తనువులు జొ త్తిల్లనేయ। నాతండు నతని విల్లసిఁ ద్రెవ్వనేసె.
వైచి వెండియు విల్లు వాఁడు ధరింప। నాచందమున నేసె నదియును ద్రెవ్వ.
ఈ చందమున భోజుఁడేయ బకారి। చూచి సేనలను భోజునిఁ గప్ప నతఁడు
పెల్లునెత్తురు చిమ్మఁ బెద్దకోపమున। విల్లు విప్పుగఁ బోయి వేసె వాయుజుని.

---

1. భీల. 2. దక్షిణాఖ్య. 3. వాకిటి జోదు. 4. కృత. (మూ)

వేయంగ నెడసొచ్చి వీరు లాభోజుఁ | [illegible]
జగదేకవీరుండు సాత్యకి యుప్పుడు | “ [illegible] ;
వెనుక అంతయ్యోఁపు విభునకే కీడు | [illegible] .”
యని ద్రోణుతోఁడి కయ్యంబు చాలించి | [illegible]
యతనిఁ దాఁకఁగ నిష్ఠురారావ ఘనుఁడై | [illegible]
అందు వే రథ్యంబుసంగ భోజుఁడును | [illegible]
వీఁగు సేనలఁ దగ వీక్షించి చూచి | [illegible] ; [illegible]
గురుఁడు మార్కొనఁడయ్యెఁ ; [illegible] | [illegible]
వారల్లు రాఁజూచి [illegible] | [illegible]
కృతవర్మ [illegible] | [illegible]
వచ్చునంతకు మున్న [illegible] | ([illegible])
సాత్యకి గురుఁ డంత [illegible] | [illegible]
దుర్ముఖ దుస్సహ [illegible] | [illegible] (?)
గౌరవపతియును గదిసి సైనేయు | [illegible]
‘వీరితో మార్కొన వీరె చాలుదురు | [illegible] ’ యనుచు
సాటి [illegible] (?) | [illegible] సాత్యకి [illegible] .
విశిఖ [illegible] | [illegible] ;
హుంకారములు [illegible] | [illegible] ;
తొల్లి బాల్యంబున దోయధి [illegible] | [illegible] .
... ... | ... ...
వీఁగె నప్పుడు సేన ; వీరు [illegible] | [illegible] !
విల్లు [illegible] ద్రెవ్వ [illegible] | [illegible] ...
సేనలచ్చట [illegible] భోజుఁడు | [illegible]
నలంబోయి [illegible] | [illegible] సాత్యకి [illegible] శస్త్రములఁ
బింజలతోఁడ నింపినను భోజుఁడు | [illegible] .
విల్లట్టు దునుమ నవ్విభుఁడు [illegible] | [illegible] నెడమీఁద [1] [illegible]

1. వేరొప్ప. (మూ).

గదతిప్పి భోజువక్షము దాఁకనైచి । యదణింప మూర్ఛితుఁడై వ్రాలె నతఁడు.
వ్రాలిన నదియ చూవని నిర్ణయించి । యూలోన నతనిసైన్యము నొండువెంట
వీటఁతాటంబుగా విశిఖంబులేసి । నాటిపోవఁగ, భోజనాథుఁడు తెలిసి
క్రీకంట నతని వీక్షించుచు మరలి । భీకరగతిఁ దాఁకె భీమాదిభటుల."
అన విని వెఱఁగంది యాంబికేయుండు: । "శినివరుఁ డక్కటా! చిక్కకచొచ్చెఁ
బతి తన్ను ననిచిన భక్తి; నాతనికి । నతిమానుషంబైన యాలావు వచ్చె;
మఱి యిందుఁగలిగిరే మరలించు యోధు? । లెఱిఁగింపు సంజయా! యేవిందు." ననిన
ఆ సంజయుఁడు చెప్పె నధిపతి కిట్లు: । "వానుదేవానుజు వరశక్తి వినుము
ఒకవంక నీపుత్త్రు లొదుఁగులు వాఱి, । నొకవంకఁ గృతవర్మ యులికి యే తేర,
నొకవంక సాత్యకి యొడ్డు వేదూఱి, । నకలంకచిత్తుఁడై యటఁ జాపగురుఁడు
పాండవశిష్యునిపజ్జ దాఁ బోయి । (భండన పాండిత్య పటిమ యేపారఁ
బూనిన కినుకతో బొమనుడి వైచి) । శైనేయ, నిలుమని సంధించి పిలిచి
తూపులఁ గప్పినఁ దోఁ దొట్రుపడక, । చాపాంతరము పూని సాత్యకి కడిమి
వేఁడి నారసమున వెచ్చని నెత్తు । రోడిగిల్లఁగ ద్రోణు నోడక యేసి
పడగయు గొడుగును భంజింప, గురుఁడు । పిడుగుల మొగిలు రొప్పినయట్లు రొప్పి
(చతురుఁడై సూతు మూర్ఛానుగున్నఁ జేసి) । యతని నెత్తుటనోలలాడ నేయుటయుఁ,
బటుబాణములఁ బట్టువడక సాత్యకియుఁ । (గటుకున సారథిత్వము తాన పూని
పొరిగొని యంబకంబులఁ బ్రయోగించి) । గురుసుతో గురుసూతు కుత్తుక దునిమి
(యతిరయంబున వాయు వచలంబుఁ ద్రోయు) । గతి వానిరథము వెనక్కుఁ బడనేయ
గురుఁడు నాతనిసూతుఁ గూల్పంగ నుండె । హరులు లేవు హరింప నది తప్పెఁగాని.
అట్టు సారథిలేని యరదంబు మరలఁ । [1]బట్టుగొల్పఁగలేమి భగ్నుఁడై గురుఁడు
ఈలోలఁది గెల్వరా దిఁక నని యదియ । పోకఁగాఁ బోవ, నప్పుడు మొనలెల్లఁ
గన్నది కన్నవంకల విచ్చె; వివ్వ । మున్నిటికడకేఁగి మొదలి సేనాని
భీమాది భటులతోఁ బెనఁగుచు నుండె. । ఆమేటిదెసకుబ్బి యట సాత్యకియును
ద్రోణాస్త్రములఁ జాల దూలిన సూతుఁ । బ్రాణభీతికిఁ బాపి పలికె విశ్లేలమి:
'భీమార్జునుల లావు పిఱుఁదముండటను । నోమిత్ర, గలుగఁగా నొదుఁగ మెవ్వరికి.

---

1. భట్లు గొల్పఁగ. (మూ).

నేఁడు పార్థులమీఁది నెమ్మి నా నేర్పు । వాఁడిమిఁ బ్రకటించువాఁడఁ గయ్యమున.
నా తేరు నడఁకక నడపుమీ నేఁడు; । సూత, చూతము నిన్ను శూరమధ్యమున.
బీభత్సుశరములఁ బీనుఁగుతెట్ట । లేభంగిఁ దఱచయ్యె నీ యనూనము ముదట.
అది నీకుఁ దెరువు రథ్యంబులఁ ద్రోలు । పొదపొమ్మ." ననుటయు నుబ్బొంగి సూతుండు
"ఇక్కగా నీకాఁక కేఁ దేరు గడప । నెక్కుడి వాఁడ! మున్నెఱుఁగ నిక్కగుట.
నను జూడు మట్లయ్యు నా విమానంబు । ఘనవీథిఁ దచ్చినగతిఁ దేరు దెత్తు.
అదె గాండివము ద్రోఁత; యదె శంఖరవము; । నదె కిరీటము కాంతి యనతిదూరమున.
దండనాథాంబుధి దాఁటిన నీకు । వెండియు నడ్డమే యెన పస్తుగాక.
సురలు రెండవయింద్రసుతుఁడు వీఁడనుచుఁ । బరగఁగనంతురు నింగి బహుభంగి నిన్ను."

సుదర్శనుఁ డనురాజు సాత్యకితోఁ దలపడి మడియుట

అనినఁ గౌతుకమెత్తి యనివార్యవృత్తిఁ । జను శిసివరు సుదర్శనుఁ డనురాజు
తాఁకి పోరాడుచో, ధనువుతో వాని । వ్రేకపుఁ గుత్తుక నిఱసించి యతఁడు
శాత్రవ దుర్నిరీక్ష ప్రతాపమున । [1]మిత్రుఁడై మాయచే మొగి నుఱుఁ బోవఁ,
గైరాత బర్బర ఘన [2]శకమ్లేచ్ఛ । పారద యవనాది బలములు తాఁకి
యార్పులు చేసిన నతఁడు నారసము । నేర్పడ సంధించి యేసి యందఱును
గుదివడి రథ వాజి కుంజరంబులను । మునుకీర్పడఁగ నొక్కముగ్గమై పడిరి.
అంత సిగ్గు దలంచి యనవ, సౌబలుఁడు । సంతోష మశ్వాసనాది వర్గంబుఁ
'బోవకు శైనేయ! పోవకు' మనుచు । నాసంబు క్రోధసాంద్రము దూలఁ జీర
నగుచు సారథికి సాత్యకి యిట్టులనియె: । "తగిలెఁ గదే కుయ్యు; ధార్తరాష్ట్రుండు
వేఁడి చూపక పోఁడు వెలయఁ బైఁబడక. । నాఁ డల్పబలములనచ్చిన వాఁడె!
ఒయ్యనఁ బోవను వీని నొక దెబ్బగొనక; । చయ్యనఁ బోరాడు సమితి సున్నారము."
నా మందగతి వాఁడు నడపించుచుండ, । వామిపెట్టిన నేలు వచ్చిన యట్లు
మొనలు రాజులుఁ జుట్టుముట్ట శైనేయుఁ । డనుపమ ధైర్యసహాయుఁడై నిలిచి
నరుకృపఁ గన్న బాణ త్రాణ విద్య । నిగిడింపఁ, దేరులఁ బైపైని హయులు
దంతులుఁ గాల్వురుఁ దమచావు [3]నోవుఁ । జింతింప కతఁపుని శిక్షనెక్కియును

1. మైత్రుఁడై మాయనేమైఁ బోవఁబోవ. 2. శంఖ. 3. నోవు. (మూ).

బొటారొండె పగులొండె భస్మమూలొండె । దూటొండె దూలొండె కుమురగుటొండె
వడఁకొండె వదరొండె వ్రాలుట యొండె। దడ[1]యొండె వెడఁగొండె దనుయంచుఁ గలిగి
జయము మోమెఱుఁగక చయ్యన వీఁగ । బయ [2]లెత్తి యొంటిని భయమింత లేక
కనుఁగవ యెఱ్ఱనై కవిసి రారాజు । శిని రాజు నలుగుల సిలుగులఁ బెట్టి
గొడుగు విల్లును జోడు గ్రుచ్చి పోనేయ, । నడుగు దిరుగక వాఁడు సన్నియుఁదాల్చి(?)
ఫాలపట్టము బీట వాఱి వాలమ్ము । గీలింప శకుని యాక్షితిపసోదరులు
ఎడచొచ్చి పోరి యనేక మార్గములఁ । గడపట వానికిఁ గాలేక పాఱి;
రట్టు నిలువక పాఱి నధిపుండు పాఱి । నెట్టన కాఁకతో నేపాళతతులు
తుటములు గట్టి దుందుభిశంఖపటహ । రటనోగ్రులగుచు నా రథికుఁ దాఁకినను
ద్విరదంబు లిన్నూఱు తేరులునూఱు । హరులు మున్నూఱు భటౌఘముల్ వేలు
మడియునంత రణంబు మాధవానుజుఁడు । కడిమి వాటించి యా ఘట్టంబు గడచి
డుస్సినోఁ జూడఁ గడున్ విచారమునఁ । ... ...

దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధమొనర్చి పాఱిపోవుట

... ... । గచ్చెకు యువరాజు కాలు ద్రవ్వుచును
అన్న తోడనిపిన యనుచరుల్ లక్ష । తన్ను సేవింప సాత్యకిఁ దాఁకి యవుడు
ఱురుతర శైలంబు నొడిసెల త్రాతి । కరణి భుజాశక్తికడిమి వైవంగ
భటులు పిడుగులువోని బాణంబులేయఁ । జిట చిటఁ గోపించి శినివంశకర్త
భల్లాగ్రమునఁ గొండ బరిద్రెవ్వనేయ । నెల్ల-చో మిడుఁగురు లెగయ నత్తుమురు
తిరిగి తమ్ముఁడై తాఁక దృష్టులు చెదరి । కరి రథంబులు గూలి కౌరవభటులు
తెల్లగాథులు గొని దెరలినఁ, బోక । చిల్లకోలల దుస్ససేనుండు నతనిఁ
గప్పియు నతఁడు వక్షము గాడనేయ । నొప్పికిఁ బాఱి ద్రోణుని మాటు దూఱె.
అంత [3]నిత్తెఱఁగున నరి యరుగుటయు । వంత నొంది గురుండు వాని కిట్లనియె:
" యువరాజ, యెక్కడ నొదుఁగ వచ్చితివి? । తొవకి రావలసెఁ గా [4]దోక నీర్మట్టి!
బలిమిఁ జేతులుచాచి పాంచాలివలువ । లొలిచినగతి గాను యుద్ధంబు నేఁడు.
అంత చేసిన నీవు నని చూప లేవు; । వింతయే [5]రతీపనివిసువె ప్రాణములు!

---

1. గొండె. 2. లైతి నొంటినీ. 3. నివ్వరుగుట. 4. దొంకనిర్మట్టి. 5. విసువైతినని ప్రాణమగుట. (మూ)

ఒక్క-సాత్యకికింత యొదిఁగితే నింక । నక్కి-రీటి బకారి యడర నేమగుదో!
శరణని బ్రదుకుము శమనసూనునకు । మరలి సాత్యకినైన మఱితాఁకు వోయి. ”
అని యిట్లు గురుఁడాడ నాతండు లజ్జ । జనియించి వెండియు సాత్యకిఁ దాఁకె.
ఇట ద్రోణుఁ డమ్మ్లల నెత్తి క్కాంతేయ । భటులప్రాణంబులు హరణసేయ
వీరకేతుండను విభుఁడు పాంచాల । వీరుఁ డగ్గురుఁ దాఁకి విలువిద్యనోడి
తలఁగిపో నుండినఁ, దమ్ములాతనికిఁ । గలవారు నలువు రక్క-లశజుఁ దాఁకి
చిత్రకేతు సుధన్వ చిత్ర వర్మ్మలును । జిత్రరథుఁడు నాజిని మృతిసొంద,
నంత ధృష్టద్యుమ్ను ఁ డా బంధుమృతికిఁ । జింతిల్లి ద్రోణు మూర్ఛితునిఁగా నేసి
యసిఁ ద్రెవ్వ నేయుదునని తేరుడిగ్గి । వెస ద్రోణు తేరెక్కి- విన్నాణమునను
సారథిఁ బడఁ దన్ను సమవేళఁ, దెలిసి । యూరథికుఁడు భీతి యూత్మలోలేక
చేరిన లక్ష్యంబు చెండాడుపాటి । దారుణాస్త్రములేయఁ, దన పూఁపుదప్పి
కుంభినికడకు మ్రోఁకులవెంట జారి । సంభృతగతి నిజస్యందనంబెక్కి-.
వానిసారథిఁ జంపి వాలంపసోన । సేనాని నిగిడింపఁ జెదరి రథ్యములు
సారథిలేని ధృష్టద్యుమ్ను రథము । దూరాన కీడ్చెఁ బొర్థులు తల్లడింప.
మఱి ద్రోణుఁ డాఱుని మంటయై రిపుల । నుఱుమాడఁ జొచ్చెఁ బీనుఁగుపెంటగాఁగ.
ఒక-చోట గురుఁడును నొక-చోట నరుఁడు । నొక-చోట సాత్యకియును నేపుఁ రేగి
చంపుచో నపుడు ప్రజాక్షయమయ్యె ; । నింపేది ధృతరాష్ట్ర! యిది నీయుపేక్ష.
వినుమిట్లు ద్రోణుచే వేడి వాక్యములు । విని దుస్సనేనుఁడు వేవేగఁ బోయి
త్రైగర్త రథములు తను మూఁడువేలు । చేగ యేర్పడి కొల్వ శినివరుఁ దాఁకి
రథ చిత్రగతుల ధరాధూళి యెగయఁ । బ్రథనంబు లోకైక భయముగాఁ జేయ,
నక్కు-గా రథికుల నామంత్రణముల । నుక్క-డంచి శినీంద్రుఁ డుబ్బి వీక్షించి
దుశ్శాసనునిఁ బదితూపుల గ్రువ్వ, । నిశ్శంక సతఁడును నిష్ఠురాస్త్రముల
రథ రథ్యకేతుసారథి రథికులను । మథన సమూహంబు మలయ నేయుటయు,
మేలని యువరాజు మెచ్చి, సాత్యకియు । వాలిక తూపులవాన నాటినను,
సారథిఁబోనాడి చాపంబు విఱిగి । తేరికి మోసమై దేహంబు వ్రస్సి
యువరాజు మూర్ఛిల్లి యెఱఁగిన, సతఁడు । పవనజు ప్రతినఁ జంపక కాచివిడిచె.
అంత సాత్యకిమీఁది యాత్రచాలించి । దంతిపురీశుండు తమ్మునిఁ గొనుచు
గురుని కయ్యంబు గన్గొనవచ్చి యపుడు । పరఁగిన పాండవబలమ్ముపై నుఱికి

శరములేసినఁ ద్రెవ్వె జమిలి నేనుఁగులు ; । ఖురపుటంబులు ద్రెవ్వఁ గుండె గుట్టములు ;
గుణములు దెగి యొండు కొనిరి విల్ కాండ్రు ; । మణియుగ హతిఁ దేర్లుమలమట్రగొనియె;
నేల [1]రోహిణివోలె నెత్తురు వాఁకె ; । చాల లోఁదాఁకిరి నచివు ల య్యనికి.
ఈ భంగి రాజరాజేటున మెఱయ । భ్రూభంగముగ ధర్మపుత్రుఁడు గినిసి
ప్రతిదాఁకి యతని చాపము ద్రుంచివైవ । నతఁడు నొండొకవింట నమ్ములు దొడిగి
ధర్మాత్మజుని ఫాలతలము భేదించి । కార్ముక కవచ భంగములు చేసినను
గదవైచెఁ ద్రుంచెఁ జక్రమువైచెఁ ద్రుంచె । నదలించి యసివైవ నదియును ద్రుంచె.
ఇట్టు పార్థుఁడువైవ నితఁడు ఖండింప । ముట్టడఁ గని భీమముఖ్యు లెక్కినను
ద్రోణుఁ డిందఱి వివ్వఁ దోలిన మరలి । క్షోణీశుఁడేఁగె నర్జును పోరుచూడ.
అంత బృహత్ క్షత్రుఁడను కేకయుండు । కాంతేయ హితముగాఁ గలశజుఁ దాఁకి
బ్రహ్మాస్త్రమేసిన భయమేది యతఁడు । బ్రహ్మాయస్త్రంబున భయమూర్వనేసె.
అతుల హాహాకార మాసేనఁ జెలఁగ । శితశరంబుల వానిశిర మట్టఁ బాపె.
ధృతిఁ జేదిపతి యంత ధృష్టకేతుండుఁ । బతిమెచ్చ ద్రోణునిపైఁ దేరుపఱపి
సారథిఁదెగటార్చి చాపంబు దునుమ । దారుణశక్తి యాతఁడు ప్రయోగింప
నదియు వానిశరాగ్ని నణఁగిన నొక్క । గదవైచె; నదియు మ్రగ్గఁగ నాత్మలోన
పోకిరింతఁ జెలంగఁబోలు వీఁడనుచు । నేకాండమైన విల్లెత్తి గురుండు
మెఱుఁగునారసమున మెడ దూరనేయ । నొఱలుచునెగసివాఁడుర్వికై గూలె.
వాని పుత్రుఁడు దాఁక వాని గురుండు । సేన లార్భటములు సేయ ఖండించె.
చొచ్చి జరాసంధ సుత సహదేవుఁ । డచ్చటఁ దాఁకి కయ్యము చాలఁజేయ
రమ్య కుండలములు రాయు తచ్ఛిరము । యామ్యభాణాగ్నికి నావాఁతి చేసె.
దొరల ద్రోణుండట్లు దొరఁగొని చంపఁ । గరువలిపట్టి శంకాతంకమునను
(సేనానివంక వీక్షించి, " యీచాచ్యుఁ । బూని యీపకయున్నఁ బొందునెజయము!")
అనునంత క్షత్రవర్మాఖ్యుండు శ్వేతు । తనయుఁ 'డాతని నేనె తఱుముదు' ననుచు
దీమసంబున ద్రోణు తేరంతఁ గదిసి । హేమపుంఖములైన యిషువులఁ బొదివి
వింటికొప్పాకకోల విఱిచిన, గురుఁడు । కంటికప్పుడు కెంపుగదుర నయ్యమర
పగతు పౌరుషము సైఁపక నొండువింటఁ । దెగ నిండ సాయకత్రితయంబు దిగిచి
విడిచిన, నది డేగవిధి వాని శిరము । నడిగొ త్తి కొనిపోయె నరములతోడ.

---

1. రోగిణి. (మూ)

ఆ[1]వటుగఁజొచ్చిన నపుడాత్మలోన । నోవునఁ జేకితానుండు తానెక్కి-
గురుతూపులకు భీతి [2]గుఱికొని యడర । గుసుబలంబులు గేలిగొన వెనఁ బాఱె.
మఱి యెవ్వరును నిల్వ మగఁటిమి లేక । నెఱిఁ బొండుతనయ సైనికు లట్లు పాఱ
ద్రుపదుఁ డొక్కఁడు సిగ్గుతోనిగ్రహించి । యపుడు పోరాడె ద్రోణాచార్యతోడ.

ధర్మరాజు భీము నర్జునునకుఁ దోడంపుట

విను మాంబికేయ, యవ్వెనుక ధర్మజుఁడు । మును పాంచ జన్యపుర్మోఁత యూలించి
వెనుక నర్జును శంఖ వితతస్వనంబు । వినక భీమునిఁ జేరి విన్నపై పలికెఁ:
"అన్న ! భీమ ! కిరీటి-కుచ్చోటి నొంటి ; । మిన్ను జఱ్ఱున జాఱె మిహిరుండు నకట !
"పోవన్న తోడుగాఁ బుణ్యాత్మ నేయు । నా వెంటఁ బంపియు నాత్మ నేనమ్మ
విష్ణు శంఖరవంబు వినసయ్యెఁ గాని । జిష్ణు శంఖరవంబు చెవులార వినము.
ఏ దాయనో డాయకినేల ! యచ్చటకుఁ । బో, దాయలకుఁ బోయి పొడచూపవన్న !
ఆకడ కరుగుట కనుజుఁ గాంచుటకు । నాకును నీ సింహ నాదంబె గుఱుతు.
నరుఁడు తీఱిన వెన్క- నాకుఁ బోదనుచు । హరి పోరుచున్నాఁడొ యదియు నేనెఱుఁగ.
ఒకని తమ్ముఁనిఁ బంచి యొప్పరికించి । రకట పాండవులని యపకీర్తి మనకు. "
ననఁగ భీముఁడు నవ్వి : "యల్లుల దేవ ! । మన కిరీటికి నేల మహి నిట్టి దశలు !
అనలు తేరును విల్లు హరియును గలుగ । ననిసురాసురులకు నతఁడు భీతిలఁడు.
క్షితిఁ దోడఁబుట్టిన చిచ్చునా నీవు (?) । మతిఁ దలంకితి దీని మాన్తు నేఁబోయి. "
అని భీముఁ డచటి సేనాధీశుఁ గదిసి, । " విను ద్రోణుబారికి విభుఁ గాచికొనుము.
నృపున కెవ్వనిఁ దోడు నీవిడి తనిన । నపుడు క్రీడికి నిన్ను నటఁ జెప్పవచ్చు.
పోయెద నేలిక పొమ్మన్న పనులు । సేయరాదనరాదు సేవకులకును. "
అనిన ధృష్టద్యుమ్నుఁ : " డరుగు మేఁగలుగ । విను ద్రోణుఁడెవ్వఁడువిభుఁ దేఱిచూడ.
[4]ఉప్పనబట్టితై యున్నది గురుని । దప్పించుకొన సేన దండింపు చొరుము. "
నా విని భీముఁ డానందించి నచ్చి । భూవరునకు మ్రొక్కఁ బొసఁగ నాతఁడును
ఆలింగనము చేసి యనుజు దీవించి । చాల శంఖాది నిస్వనములు బెరయ
ననిచినఁ గదలి సైన్యమున విశోకుఁ । డనువాని నిజసూతు నల్లనఁ బలికెఁ:

---

1. కటుకట్టిన. 2. గురుతనంబడర. 3. సెల్లనచ్చోట. 4. ఉప్పెన. (మూ)

'బాణధారల చాయ పదము చూపెడిని । ద్రోణునికై చక్క ద్రోలు మీ రథము.
అదె కుమారులమూఁక, యదె రాజలోక, । మది గొని నసరోలు హత్తిపుర్వురుని.'
అని చెప్పి నిశ్శంక నరు దేరఁ దాఁకె । మును యువరాజు దుర్ముఖ సుదర్శనులు
వింద సువింద వివింశతి హస్త । బృందారకాభయభీములన్ వారు
జననాథ, దుర్విమోచన రౌద్రకర్మ । లనువార లాదిగా నందంద యేచి
జాతి వైరమునఁ బ్రచండ కాండములు । భీతిగాఁ గురిసి యా భీముచే నపుడు
పర్వి బృందారకాభయ రౌద్రకర్ము । దుర్విమోచనులు మృత్యువుపాలఁ జనిరి;
విందానువిందులు ద్రీలిరి; మఱియు । నందు సుదర్శనుఁ డంతకుఁ జేరె.
చిక్కినవారలు చెదరి పాఱంగ । నిక్కగాఁ బెడతలనేసి భీముండు
రువ్వనఁ బిడుగువాఱుట దోఁప గురుని । నవ్వనఁ గదియుచో నమ్ములఁ గ్రాఁగి
యుగ్రుఁడై భీము: "నోహహో పోకుపోకు । నుగ్రహమని పోవఁ జూచెద విడువ.
నన్ను గెల్వక నీవు నరుఁడును బోలె । నున్నని మాటల నుడివి పోయెదవా!
అట నిన్నుఁ బోనిచ్చి యతనిఁ బోనిచ్చి । యిట బ్రొక్కుబడికినే యేనున్నవాఁడ!"
అనినఁ గోపాంధుఁడై యనిలజుఁ డనియె: । "నిను వేడుకొనుటయు నిజమె యర్జునుఁడు!
పూని దేవవ్యూహములు చొచ్చుచోట । మానుష వ్యూహంబు మఱి క్రీడి కెంత?
గురుఁడని యొకబ్రొక్కు గొమ్మన నతని । వరుస యెఱుంగక వాక్రుచ్చి." తనుచు
గద త్రిప్పి వైచినఁ గడఁగి యాచార్యుఁ । డొదిఁగిన నదివోయి యురు తేరుదాఁకి
మసిప్రోవు చేసి క్రమ్మఱ భీముకడకు । వెసఁబోయె; నతఁడును వేఁజొచ్చె నొడ్డు.
చొచ్చినభీము నీసుతు లడ్డగించి । వచ్చి చిచ్చారు దీవ్రపుఁ దూఁపులేసి
యిం దేమి బ్రదికెడి నితఁడని తోఁప । సందడించిన, రౌద్రసంపత్తి నతఁడు
గదగొని పూఁచిన, గర్భముల్ గలఁగి । చెదరిరి; సైన్యంబు చెదరె నచ్చొంత.
ఉన్నతి గురుఁడంత నొక్కతేరెక్కి । మున్నాడి వెసఁబోయి ముద్దర గట్ట
రువ్వజివ్వను గాడ్పు రువ్వ బాణములు । త్రవ్వితండములుగాఁ దఱిమి యేయఁగను
దన సాయకములెంత తానెంత యనుచు । ఘనుఁడంతఁ దన తేరు గదగొని డిగ్గి
వానలో వృషభంబు వచ్చున ట్లింప । సోనలోఁ దలదూర్చి చొచ్చి యేతెంచి
... ... । ... ...
ద్రోణుఁ డప్పుడు మేనుతుడుచుక లేచి । ప్రాణాశచేఁ దన్ను భావించుకొనుచు
నొండొకరథమెక్కి యొద్దువాఁకిటనె । యుండెఁ బాండవసేన లొత్తి రాకుండ.

భీముఁడు ద్రోణాదిరథికుల నుత్తరించి యర్జునుఁ జేరఁబోవుట

అంత సారథి వచ్చి యటఁ దేరుచూపఁ । బంతంబుతోఁ నెక్కి పావని ముట్టి,
ఘోరాస్త్రశతి సకార్ముకఘోషంబు తెలుప । వారక వ్రేయుచు, వాఁడి వేఁడిమికి
భోజాధిపతులుఁ గాంభోజాధిపతులు । నాజాడ గలిగిన యధిపులు మఱియు
సోమరులై స్రుక్కి సుడివడి సురిగి । మోమోట ముసు జెడి మోడ్కుడి మ్రొగ్గి
పంచులై పసదప్పి ప్రాల్మాలి పగిలి । కంచుమించై పాఱఁ, గడుసంభ్రమమునఁ
దెఱపిగాంచి బకాగి తేరు గోలించి । తెఱఁగొప్ప నగ్గునుతేరు గవ్వలను
దివ్యాలాంఛనముచేఁ దెలిసి సెల్లార్చ్ । సవ్యసాచి యెఱింగి చయ్యనఁ దిరిగి
యనఁగనీఁ గాంచి చెలంగి హరియును దాను । వితత శంఖములొత్త, విని ధర్మరాజు
పావని జయము బీభత్సుసేమంబు । నావెంట నెఱిఁగి ధైర్యము దెచ్చుకొనియె. ”
అని చెప్ప భీతుఁడై యాంబికేయుండు : । “ మనకేటి జయమింక ! మారుతి చొచ్చె ;
శిసివరుఁ డొకఁడు చొచ్చినఁ జొప్పనడఁడు. । తనయుఁడేమని చింతఁ దగిలెనోయవుఁడు!
మొనలెంత నణఁకిరో మువ్వురి యనికి ! । వినవోప సంజయ, విడు కథ. ” యనిన
“ ద్రౌపది నొగిఁబట్టి తద్ద వాపోవ । నోపితి విది వినవోపవా భూప !
పరదుఃఖ నిజదుఃఖ పరిపాటియట్ల । సరిగదా శేషంబు నకలంబు వినుము. ” (?)
అని సంజయుఁడు చెప్ప : “ నట్లార్చు భీముఁ । గనుఁగొని యే తెంచి కర్ణుండు దాఁకి
భుజముల బవు బాణములు గ్రుచ్చి విల్లు । రజముగా నేసి సారథి మూర్ఛ పుచ్చ,
బూమముడితోఁ వాయుపుత్రుండు కర్ణు । విమల ఖడ్గము వైచి వింటికిఁ బఱపి
యెండువింట లలాట మురము బాహువులుఁ । గండలు గ్రమ్మ రక్తము చిమ్మనేయ
వాఁడంత వరశక్తి వైవ వాయుజుఁడు । మూఁడుతూపుల నది మొదలికి నటికి
నేసకంబొకకోలఁ జించి వక్త్రమున । నేసె నమ్ములు రక్త మిల మడుఁగుగట్ట.
అంతఁ గర్ణుని ఘోరమగు నవ్వు నవ్వి । యింతటఁ దెగఁ జూతు నేను నిన్ననుచు
ధనువంతఁ ద్రుంచి యంతన సూతుఁ ద్రుంచి । యనిలజుఁ డతని రథ్యములఁద్రుంచినను
అలసి కర్ణుఁడు వాఁడె ; నప్పు డా కర్ణు । బలమెంత చావను పావనిచేత !
అట్టు కర్ణుఁడు వాఁటి యాత్మజు రథము । మెట్టినఁ బఱతెంచి మేదినీవిభుఁడు

దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట

గురుని నిట్లని దూఱె : “ గూడునే ద్రోణ ! । చొర విడిచితి నేనచూరఁబో భీము.
శైనేయ పార్థులు చాలరే మొదల ! । నే నెట్లు రక్షింతు నింక సైంధవుని !

చేకొని వార్ధి శోషించుట గాక । నీ కొకఁడెక్కుఁడే నిలిపెద నిన్న ?
ఏము సాత్యకి కోడ నీ యపకీర్తి । నీ మీఁద వ్రాలదే ! నేరవు తెలియ ;
మా భాగ్య మిట్లుండె మాట లించేల ! । ఏభంగి మనకార్య మిటమీఁద ?" ననిన
నాతఁడిట్లను : " నాకు నణఁగనివారు । తో తెంచిరిట్లుల దూతెము నన్ను ?
భీమార్జునుల నడ్డపెట్టరాదనుచు । నే మున్నె చెప్పనా ! యిపుడెఱింగెదవు.
సైంధవుఁ గాపున్న సచివులు నీవు । బంధురగతి నడ్డపడుఁడు వీరలకు.
వీను నిక్కఁడనుక్కి హితవు నీవెఱుఁగు ; । రాసీక నిలిపితి రాజులనెల్ల;
కావున నే రాను ; గయ్యమచ్చోట । నీవున్న జయమగు నెమ్మిఁ బో." మ్మనినఁ
దను దానె పురిగొని ధార్త రాష్ట్రుండు । మరలి యే తెంచుచో, మధ్యభాగమున
మును బోరిఁ జేసినమ్మిలాఁ గ్రీడిఁ గూడఁ । జనరాక చిక్కిన చక్రరక్షకులు
నొగి యుధామన్యుండు నుత్తమౌజుండు । నగపడ నదలించి యతఁడు వోనీక
యనిసేసె." ననుటయు నాంబికేయుండు : । " వినిపింపు వారెట్లు వెడలిరయ్యాఁక ?
నిరువురఁ గృతవర్మ యెట్లు వోనిచ్చె ? । నరుగుట యెట్లు వారంతఁద ?" వ్వనిన
సూతజుఁడిట్లను : " ద్రోణేశ, భోజుఁ । డా తెఱంగునఁ దమ్ము నాఁగిన వారు
సంకేతములు చెప్పి చయ్యన రెండు । వంకలు నయ్యొడ్డు వ్రచ్చుక వెడలి
క్రీడి వోరెడు చోటు కేతులక్ష్యమున । నోడక [1]యెఱిగి యయ్యొడ్డున కేఁగి
చించుక మతియుఁ జొచ్చిరి క్రీడిరథము ; । నించుక మున్నాడి యితఁడంతఁ గూడె.
కూడి మువ్వురు నట్లు ఘోరాజినేయ । నోడక నృపుఁడందు నుత్తమౌజసుని
విరథునిఁ జేసిన, వెస యుధామన్యు । వరిథావోహాంబు వాఁడును జేసె.
ఇరువురుఁ గూడి యయ్యిభపురాధీశు । విరథు విగతచాపు వికృతుఁగా నేయఁ
గుపితుఁడై చాపంబుగొని వానితేరు । నృపుఁడు రెండుగినై వ నిలువక వారు
తేరులు విడనాడి దేవేంద్రతనయుఁ । జేరిరి ; పతి శల్యుఁ డేఁరి తేరెక్కె.
ఆలోన రథముతో ననువొంది కర్ణుఁ । డాలంబునకు భీము నలుకమైఁ బిలువ
బరిగోల పోటుల భద్రేభమనఁగ । వెరపుగాఁ దిరిగి యవ్వీరుండు గదియ
వెడతూపులకు మిన్ను విరివిలేదనఁగఁ । గడు నుగ్రరణమయ్యెఁ గర్ణభీములకు.
నొగులు పతాకలు నొచ్చు రథ్యములుఁ । బగులు రథాంగముల్ పప్పగు విండ్లు

---

1. యోఁగి యయ్యొడుగున. (మా)

తుమురగు గొడుగులుఁ దునియు వర్మములు । సుమరభావము దెల్పె సరి నిరువురకు.
కర్ణుసైన్యములంతఁ గవిసి సల్దెసల । దుగ్ని వాఁడని భీముఁ దూపుల ముంపఁ
బ్రళయానిలము మేఘపటలంబు విప్పు । పొలుపున నా వాయుపుత్రుండు విప్పి
కర్ణుని రథసూతు ఖండించి యార్వ । నగ్గింప నరదంబు వాఁడునై వాఁడు
హరియుగ గిరియుగ హస్తియుగముల । కరణి భీముఁగుఁ దానుఁ గలహించిరఘము.
రథవాజి లపుడు నారాచపాతములఁ । బృథివిఁ గూలఁగ మేను బెండును గాఁగ
ననిఁ గర్ణుఁ గావంగ నధిపతి తలఁచి । యనుజుని దుర్జయుండనువాని ననుప
నేతెంచి వాఁడు నయ్యెడఁ బొచ్చి రణము । వాతూలతనయుతో వారక చేసె.
తేరుఁ దానును గడతేఱునంతటికిఁ । జే రాయితము చేసి ధృతిఁ గర్ణుఁ డలిగి
యనిలజుఁ దాఁకి శౌర్యమును ధైర్యమును । ఘన[1]బలమును దెప్పఁగాఁ బోరిపోరి
జల్లన మెఱుపులుచల్లు మహోగ్ర । భల్లమేయఁగ నది పార్థివుఁ దాఁకి
మండుచు నటఁబోయి మహిఁగాడ, నొడలు । మండి చూరుతి వానిమకుటంబు నున్మి
గదవైచి రథము భగ్నముసేయ, వాఁడు । పదచారియయ్యుఁ దప్పక యేయుచుండె.
అప్పుడాతనిదైన్య మధిపతి చూచి । యిప్పార్థివునిఁ దాఁకు మిటఁ బొమ్మటంచు
దుర్ముఖు ననుప వాతూలజుఁ దాఁక । ధర్మమా నాకని తలఁకక వాఁడు
కర్ణున కడ్డమై కొంతేయు విల్లు । చూర్ణంబుగాఁ జేసి సూతు నొప్పించి
పడగయు గొడుగును బడవేసి యార్వ । పడముడి బొనుముడి వడినిడి కడిమి
నుత్తమాంగము కుమారోత్తముఁ బొత్తి । గ్రొత్త కార్ముకమెత్తి ఘోరాస్త్రమేసి
నగుచుఁ గర్ణుని నేయ నాకుఁగా నిట్లు । తెగుదురే నృపులని దీనుఁడై వాఁడు
దుర్ముఖు రథమెక్కి ధూమాయమాన । కార్ముకుఁడై భీముఁ గప్పె నమ్మ్రోలను.
వినవయ్య వైచిత్రవీర్య, నీకార్య । మనువు దప్పెడు భంగి నందంద క్రుంగి
దుర్జయు దుర్ముఖుఁ దోలి యాభీము । నిర్జింపఁ దలఁచి యా నృపుఁడంతఁ బనిపె.
ఆరీతిఁ గర్ణుఁడేయఁగ భీముఁడతని । నారాచ వింశతి నాఱు, నాటినను
లావేది కర్ణుండు లక్ష్యంబు చెదరి । భూవల్లభుని యాస పొడవడఁ బాఱి
సేనలలోనఁ జొచ్చినఁ, గుమారకులు । జానొప్ప విజయుండు జయుఁ డనువాఁడు
దుర్మద దుష్కర్మ దుష్ప్రహోఖ్యులును । గార్ముకంబులు త్రోయ ఘను భీముఁ దాఁకి

---

1. ధైర్యమును. (మూ)

సమరంబుసేయ నచ్చటఁ 'గురూరకులు । రమణ వత్తురుగదా రాజాజ్ఞ' ననుచు
లీల నగ్నుల నావులించు బాణములు । కీలించి యేవుగఁ గెడపె భీముండు.
అంతఁ గర్ణుఁడు బుద్ధి నధిపుమన్ననలు । చింతించి యిఁక నిల్వఁ జెల్లునె యనుచుఁ
బ్రాణంబులకుఁ దెగి పావనిఁ దాఁకి । క్ష్మోణి కంపింప నాశుగముల ముంప,
నాశుగతనయుండు నతని విల్త్రుంచి । యాశాంతములు ముట్ట నార్చి యక్కర్ణు
సూతహీనునిఁ జేయ, స్రుక్కక శక్తి । సూతసూతుఁడు మిన్ను సోఁకఁగ వైచె.
అదియు నాతఁడు ద్రుంప నన్యచాపమునఁ । బడనేసి కనవంబు పఱియఁ వాపి
శైశవంబున[1]రాలఁ జదిమిన మేను । లేశమాత్రము నెడలేకుండ గ్రుచ్చి
యతని విల్లును ద్రుంప నన్యచాపమున । నతఁడును నతని జో డణువుళ్ళు చేసె.
ఇట్లు పోరాడి రనేకమార్గముల । బెట్టిదులిరువురు బెదరకేయియును ;
ఉదయాపరాద్రుల నొక్కట భాను । లొదవిరో యన మేనులొడెర క్తములు.
రథమంతఁ జెడినను రా రాజుహితుఁడు । రథికుభీముని సరిరా నడ్డపెట్టు
[2]నంతటఁ, గర్ణుసైన్యములును డాయ । శ్రాంతిలేని బకారి శరములఁ బాయఁ
దలఁచుఁ గర్ణుఁడు పాఱఁ, దనకున్నె రాజ । కులులు చచ్చుటకును గొండొక నిలుచు.

భీముఁడు శత్రుంజయాది కురుకుమారుల మడియించుట

రాజంత నతని ఘోరము చూచి మఱియు । రాజకుమారుల రణ విచక్షణులఁ
జిత్ర చిత్రాయుధ చిత్రాక్షు చారు । చిత్ర విచిత్రులు చిత్రవర్ముండు
నట చిత్రకార్ముకుఁ డనువారి భీముఁ । బటుపరాక్రముఁ దాఁకఁ బంపువెట్టినను
సూత పతాకలు జోడు నశ్వములు । వాతవాఁడి యెసంగ వారును దాఁక,
వీరనాచారులు వీరనారాచ । ధారకస్థులు నని తలఁచి భీముండు
తెగ నిండ దూఁబఱి దిండిబాణములఁ । దిగిచి యేఘ్వర వంచె దీటఁ గొంతణఁగ.
అంతఁ దే రొడఁగూడి యంగాధిరాజు । కౌంతేయుఁ దాకి యుగ్రపుసాహసమున
నాంజనేయుని నేయు హరివైరి వోలెఁ । బిఁజపిఁజ చొరంగ భీము నోనేసి
గద గదఁ జించుచుఁ గదనోగ్రుఁ డగుచుఁ । బదరి చూచుచు విల్లు భంజించి యార్వ
నావేఁడి కులుకక యలుక విల్గొనిన । పావనిఁ బొగడిరి బలములు సురలు.

---

1. జాలజడిసిన. 2. లొండె. 3. అంతఁ గర్ణునిసైన్యగములును. (మూ)

పావని యిట్లు చాపము దాల్చఁ జూచి । చావు గండము వచ్చు శరముల ననుచుఁ
గర్ణరక్షార్థమై కౌరవేశ్వరుఁడు । వర్ణింప మదనుఁ డన్ వాని వికర్ణ
శత్రుంజయుని శత్రుసహుని సుదేహుఁ । జిత్రబాహు ద్రుమాఖ్యుఁ జేసూటిఁ బనుప
జూదంబునకు ధర్మసుతుఁడు ధనంబు । లాదట నొడ్డినట్లయ్యెఁ జూపఱకు.
మారక యిట్లు కుమార నప్తకము । భూరిసేనలు గొల్వఁ బొంకమైఁ గవిసి
గాడ్పునందనుఁ దాఁకఁ గర్ణుపై జేయి । మోడ్పక నతఁడు నసేక బాణములఁ (?)
బఱపి సేనలు త్రెవ్వఁ బఱిగొవ్వ వాఁడి । నఱకె దామెనకట్లు నఱికిన యట్లు.
అపుడు కర్ణుఁడు: "దీమమైతినే నేఁడు । నృపకుమారుల" కని నిట్టూర్పుతోడ
ముగియనిరణము భీమునితోడ మఱియు । జగములు బెదర సచ్చటఁ జేయుచుండ
నీసున బలములు నెక్కి పెల్లార్చి । యేసియు బండికిల్లెత్తి నైచియును,
అమ్మిసలముల మహాశూల గదల । [1]దిమ్మియుఁ బాసాణవృష్టి ముంచియును,
గరికళేబర తురంగమ కళేబరము । లురుశక్తి వైచియు నుతికిఁ బైఁబడియు
సూతాశ్వములఁ జంపఁ జూచియుఁ బెక్కు । రీతులఁ బెనఁగి రేకికిఁ ద్రోవ లేక.
అనలాస్త్రముల భీముఁ డాతట్టు మొట్టి । యనువుగాఁ జించి కర్ణుని విల్లుద్రుంచి
యది రయోల్కాపాతమని దోఁప వాని । పదకపురత్నంబు పడనేసి యార్చి
కలువదండ విధంబుగా నోలి నొసల । నిలిపె నారాచముల్ నెఱి నాఱు రెండు.
సైనికులపుడు మాంసపు మిట్టులెక్కి । వానిఁజూచిరి పోటుపదలి నిశ్చలత.
భీముఁడిట్లు జయంబు పెనుపఁ గర్ణుండు । హేమరేఖా చాపమెలమి సంధించి
ఘన భీమచాప భంగము రాము కరణి । నొనరించి యవ్వీరునురము నోనేసి
యనువొప్ప నతని యుగ్యముల పగ్గములు । దునిమి సూతునినొంపఁ దురగంబులంత
సాగక నొగలతో నందడి గొనఁగ । ధీగతి నతఁడు పృథివికిని దూటి
తలవీడఁ బాఱి యుథామన్యుతేరి । బలునొగ లెక్కి భూపా! చిత్తగింపు.
అరద మీతెఱఁగైన ననిలజుఁడలుక । నురు కార్ముకమున కుద్యోగించుచోటఁ
గర్ణుఁడావిల్లును ఖండించి పడఁగ । చూర్ణంబు సేయ నాశూరుండు గొనక
శక్తి వైచిన, బాణశక్తి నాశక్తి । రక్తుఁడై పతిచూడ రాథేయుఁ డడఁచె.
పలకయు వాలును బట్టి బకారి । పలక ఖండించినఁ, బట్టెది యతఁడు

---

1. విమ్మియ్యు. (మూ)

నసివైచి కర్ణు శరాసనంబణఁచి । వెస వాని తేరికి వ్రేఁగొప్ప దాఁటి
దాయ, చిక్కితివని తడవుచోఁ గర్ణుఁ । డాయెడ నిలువ ధైర్యములేక తొలఁగి
పడగ కంబమునకుఁ బట్టుగా నిడిన । పొడవైన పీఠకంబున మేను డాఁచి
వంచనగతి నుండ, వడిఁ బొంది బోలు । నంచుఁ బొత్తినచొప్పు నటగానకతఁడు
రథము క్రిందికిఁ బోవు రాధేయుఁ డనుచుఁ । బృథివికి దాఁటి యా భీముండు వెడక
దొంటి నేమంబునఁ దోఁచి కర్ణుండు । వింట నారసములు వేడిమిఁ దొడిగి
యన్ని రాయుధు భీము నరదంబు లేక । యున్న సాహసముతో నుగ్రుఁడై యేయ,
నలసియు వెన్నిక యాపృకోదరుఁడు । మలసి తేరికిఁ దాట మఱి యన్యగాక
యా నరుశరముల నటు నిటు నడిన । నేనావ యవయములచే నొడ్డి కొనుచు
నవి పుచ్చినైచుచు నంగంద బోవ, । నివిడిన వాని నన్నిటిని నున్మ్రుచును
ఖలు వాక్యములకంకెఁ గడు నాఁడియైన । యలుగులు వాఁడు దేహమున నాటింప
నిర్వహింపఁగ రాక నీకుమారుఁడును । సర్వసేనలు చూడ జనమొప్పఁ బోయి
తేరికి రారాని దెసఁ బార్థపతిఁ । వారణ శనపర్వతములలో డాఁగె. (?)
డాఁగిన వాఁడు వెంటనె తేరు డిగ్గి । యేఁగి ధర్మవిచార మించుక లేక
యారీతి రణమున నలసిన భీము । దూఁటొప్ప విరథుఁ గైదువులేనివానిఁ
జంప విచారించి జనని వాక్యమునఁ । జంపక కర్ణుండు సత్యసంధుండు
భీముఁడు సొచ్చిన పీనుఁగుప్రోవు । భూమీశ, వింటికొప్పునఁ బాయఁ ద్రోసి
యదిగొని వాని మహోజవరంబు । మద మొప్పఁ బొడుచుచు మాటలిట్లాడె :

కర్ణుఁడు భీమసేను నవమానించి నీచోక్తులు వల్కుట

" వండిపెట్టఁగఁ బొమ్మ్ని వాయుజ, నీకు । భండనంబేటికి బవలుభోజనుఁడవు ?
మునివృత్తి వనవాసమున కీవు దగుదు ; । తనర సన్నుఁడును క్షాత్రమునకుఁ బడకు.
అసికి నచ్చిన నేమి యసదల వెడకి । పెనఁగుము బలియురపైఁ ద్రోసిపోకు.
పోపొమ్ము బ్రదుకుము పొరిగొన నిన్ను ; । శ్రీపతి పార్థులఁ జేరుము పాఱి. "
అనునంతఁ గ్రీడికి హరి భీముఁ జూపి : । " వెనుకయట్టులు వీని విడిపింతు గాక
మనకుఁ దోడైవచ్చు మానైకధనుఁడు । తనకిట్టి దశ వచ్చె దైవాజ్ఞ నకట !
ఎప్పటినుండి వీరిట్లు పోరెదరో ! । గుప్పనోపు నితండు కురుసేన నొవ్వ. "
అని చెప్పఁ గ్రీడి ప్రత్యాలీఢ పాద । మొనర వెన్కకు విల్లు నొడలును ద్రిప్పి

పలునారసములేయఁ బొలిచె గర్ణుండు । సెలలవిసినయట్లు చిమ్మ నెత్తురులు.
పొనర మాంత్రికు మంత్రమున రావి విడిచి । చను బ్రహ్మరాక్షసు చందంబు దోఁపఁ
బొలిచెడు కర్ణు నస్త్రస్థుండు మఱియుఁ । దీఱఁజూడఁ దలంచి దివ్యాస్త్రమేయ
నద నెఱింగి పరార్థ మూహించుటకు । నది ద్రోణి గనుగొండె నర్థనూర్గమున.
తునిమిన ద్రోణిఁ బొగ్గుఁడు గాడఁ జూచి । యనలున కనలంబులైన బాణముల
వెన్నడించినఁ జేసువిడిచి వాఁడఁగి । పన్నిన కౌరవబలముఁ డాఁగె.
అంత [1]నివ్వెఱనూని యటలేచి భీముఁ । డంతనంత విశోకుఁ డరదంబు దెచ్చి
కూడినఁ జేరెక్కి కొఱఁత చిత్తమున । నాడుచు నరుఁజేర [2]నడినడి నడచె.
వారియోగము చూచి వగశక్తియెక్కి । తేరు సాత్యకి యట్టిదెసకుఁ దోలించి
నెఱి నలంబుసుఁడను నృపుఁడు చూర్కొనిన । నఱకి, వానిబలంబు నలుదెస పఱపి,
మదమున మఱియుఁ గుమారనర్గంబు । గదిసిన శరవృష్టి గప్పుచు నిగిడి,
యువరాజు విరథుఁగా నొనరించి వానిఁ । దవిలిపట్టఁ దలంపఁ, ద్రైగర్తలార్చి
వేయితేరులవారు వీరులు మఱియు । నాయెడ నెక్కఁజో, సతఁడెల్లనారి
భూరి బాణంబులఁ బొదివియు నూఁకు । తేరులు విఱిచి యద్దెస పోఁజు విప్పి
పోనడఁగించి విప్పున సూరసేన । సేన దాఁకిన నందుఁ జిక్కక యతఁడు
వీచులఁ గదలని వేదండ లీలఁ । ద్రోచుక చనిచని తోడ్తోన మఱియుఁ
గాళింగు లెక్కినఁ గలగుండు వెట్టి । యాలీల మఱియు సైన్యములెక్కఁ దఱిమి
జననాథ్ధి దాఁటిన సంయమివోలె । శినిసరుఁ డొకదరిఁ జేరినట్లగుచు
నేద దేఱఁగఁ జూచి జిష్ణునకతని । యాదవేంద్రుఁడు చూపి యప్పుడిట్లనియె:
'గురు భోజ కాళింగ కురుకురూరకుల । గురుశిక్ష గెలిచి నీ కూర్మి శిష్యుండు
ఇదె వచ్చె మనకింత హితకారి గలఁడె! । మది మెచ్చఁదగు.' నన్న మఘవాత్మజుండు:
"ఎక్కడి హితమది! యేఁ దన్ను బతికి । నక్కడ రక్షగా నర్థించి పెట్టి
వచ్చితిఁ; దనకు రావచ్చునే యిట్లు! । చెచ్చెఱ మఱిచెనో నేనాని ప్రతిన!
ఈ మారుతియు వచ్చె, నింతకు నృపతి । యేమాయెనో! వీరి నిటఁ దాన తలఁచెమె.
వైరి వ్రాలఁడు బ్రొద్దు వ్రాలెఁగా నని; । పోరామి యీరీతిఁ బుట్టునే మనకు!
అదిగాక సాత్యకి నలసిన వానిఁ । బొదివెఁ గదే వీఁడు భూరిశ్రవుండు!

---

1. నిట్టడ. 2. వడముడి. 3. భక్తి. (మూ)

తానింత డయ్యాఁడు తనడప్పి దీఱఁ । గానఁ డీతండేమి గాఁగల వాఁడొ!
ధూర్వహైరంబది పొమ్మన్నఁ బోదు । సర్వంబుఁ గూడె నీ సైంధవు వధకు."

భూరిశ్రవుఁడు సాత్యకితో యుద్ధమొనర్చి మడియుట

అనునంత: "నిలు నిలు మటఁ బోకు పోకు । శినివర, నాచేతఁ జిక్కి_తి గాదె!
పాఱిన విడువఁ బౌతాశ్వలోకంబు(?) । దూఱిన విడువను ద్రుంతు నధింతు.
నిన్ను బుత్తెంచిన నృపునకు భయముఁ, । బన్ని నీకొదిఁగెడి భటునకుఁ బ్రియము,
నీరాక కలరిన నేఁటి కిరీటి । శౌరుల కలపును నవరింతు." ననుచు
వీరుఁడు దివ్యాస్త్ర వేదియు నైన । భూరిశ్రవుఁడు భూరిభుజుఁడు దాఁకినను
దననొప్పి నూత రథ్యంబుల నొప్పి । మనసునఁ బెట్టక మాధవానుజుఁడు:
"ఓరి! నీవా నాకు నొకయెదురింక! । చేరి యిట్లూడిన జిహ్వ కోసెదను.
మెత్తనఁ బోవేల? మీకెల్ల వేరు । విత్తు నన్నెఱుఁగవే వృష్ణులలోన!
పోరాడి బొందితోఁ బోదుగా." కనుచు । ఘోరాజి ఘోరభంగుల నమ్మలేయ,
భూరిశ్రవుండు నప్పుడు పెచ్చుపెరిగి । దారుణ మర్మవిదారణాస్త్రములు
నావీరుఁ బొదువ మహాదంద్వ యుద్ధ । మావేళఁ జెలఁగె భయంకరమగుచు.
'పడె గెల్చె నొకఁడు లోఁబడె గెల్చె' ననుచు । నెడనెడ జనవాక్య మిరువురఁ బ్రాఁకె.
వింటిపోక పతాకవిఱుగు రథ్యములు । గెంపు దిరికి నెఱిఁగింపరు వెనను.
నొచ్చుట పగులుట నొగులుట బాణ । ముచ్చిపోవుట గాన రుల్లంబునందు.
చచ్చియు ఒఱుభంగిఁ జరియించి పడక । యచ్చలంబులు మానవని తోఁచెఁ బ్రజకు.
అంత నొండొరుల రథాశ్వ సారథుల । నింతలింతలు చేసి యిలకును దిగక
యేటులాటకుఁ జొచ్చి యిరువుగ విండ్లు । మోటులై జోడులు మొదలికిఁ బోవ
గదల ముద్గర పరిఘంబులఁ బోరి । పదపడి కత్తులుఁబలకలుఁ గొనుచుఁ
బాద సంచారులై పలుముష్టిఁ బోరి । మేదిని నెత్తుట మేదిల్ల నిలిచి
యలపులఁ దీర్చుక యతి చిత్రగతులఁ । దలపడి నెండియుఁ దమ యాగ్రహముల
వ్రేయుచోఁ, బలకలు వేట్లచేఁ దెగిన । కాయవంచనఁ గన్నుగలిగి తప్పుచును,
[1]దారొండొరులతోడఁ దాఁకి బిట్టెగసి । యూరుపు చెమటలు నుగ్గులైయంతఁ
గత్తులు దునియు చో ఘన మల్లవిద్య । మొత్తులాటకుఁ జొచ్చి మోములు దాఁకి

1. దారలొండొంటితోఁ దాఁకిచెచ్చెసంగి. (మూ)

యురముల భుజముల నొండొరునొత్తి । కరచరణంబులఁ గ్రమ్ముగాఁ బెనఁగ
హరి యిరువురఁ జూపి యర్జునుఁ బలికెఁ: । "పగకింపు శిష్యుని [1]పాటు కిరీటి!
యలసినవానితోఁ నలయసి వాని । కలహంబు విషమంబు గణుతింపవేమి?
ఒగి నొంటి మనకుఁ దోఁకొనిరంబు వచ్చెఁ । దగఁ గాన సాత్యకిఁ దలకొనఁ గాదె!"
యనినఁ బార్థుఁడుపల్కుఁ: "నదియట్లతగును । వినుము నాకేమయ్యెఁ విమతసంకటము.
ఎక్కటిఁ బోరుచో నిశ్శేయరాదు । తక్కటి స్నేహుఁడె తాతయు సోనుదత్తి!
ఇట్టట్ట్యు నీయాజ్ఞ నేసెదఁ." నినఁగ । నట్టిచో మేలుచేసైమె సోనుదత్తి
పృథివిపై శైనేయుఁ బెనఁగఁ బెనంగ । శిథిలునిగాఁ ద్రోసి చేయొకకాల
నుగమొకకాల నత్యుగ్రుఁడై త్రొక్కి । కరవాలశిఖను వాని కంఠలక్ష్యముగ
నాయెడఁ గరకంకణార్చులు మెఱయ । ప్రేయఁ జేయెత్తిన, వెన్నుండు మతియు
ప్రేయ మేయుఁగు పార్థ, వేయస్త్ర మసిన । నాయన తాతశౌర్యము మెచ్చుకొనుచుఁ
బూఁచి గాఢాకృష్ట భూరి భల్లమున । నాచేయి దునిమె సైన్యములు శోకింప.
ఆరీతి జయసిద్ధి యాఖండి యోన । భూరిస్రవుం డాత్మ బురపురఁ బొక్కి-
'యక్కటా! [4] యిట్లేసినతఁ డగ్గునుండు । తిక్కిన వాఁడింత ధన్విగాఁ' డనుచు
మోమాటు త్రిప్పి యుమ్మనిపూపుర్వఁ జూచి: । "యేపుయ్యపాండవ, యిదినీకుఁదగున!
నీ మును మిడిగాదు నిన్నేమి చెనక; । నీ మాఁడ్కి రణధర్మ నిధులును లేవు;
ఎవ్వరు చెప్పినా రీబుద్ధి నీకు? । అవ్విష్ణుఁడో? కాక యజుఁడో? హరుండో?
ఏమతిపాట నిశ్శేయుఁడే?" యనిన । "నోసుహృత్క! యధర్మ మొక్కింతసేయఁ;
దనవాని కాజిలోఁ దగవు మోడ్పఁటఁ । నిను నుపేక్షించిన నీవారి దూఱు;
మలసిన సాత్యకి గతిఁ బోనవేళ । నెలకొని నొంచితి నీ కేటితగవు?
అన్న! మీరందఱు సభిముఖ్యు నట్లు । మన్నిగొందురె ధర్మమూర్ధస్థులేని?"
అనిన [5]నేయుత్తరం బతఁడీయకున్న । మనుజ నాయకులును మంత్రులు భటులు
దూఱిన నట్లు పార్థుఁడు వారి బలికి । జాఱినధృతి నంత సంబంధిఁ జూచి:
"యకట భూరిశ్రవ! యాజి నీకట్టి । వికృతి వాటిల్లెనే వెడరాజనీతి?
కారవ్యుఁ డీకర్మగతిఁ బోవుఁ గాక । ధీర, నీకొదవెను వీరైక యుక్తి;

---

1. పాటి. 2. మెత్తి కరకంతలక్ష్యమున. 3. కృష్ణ. 4. యీయేటు అర్జునుఁడుగాని.
5. నిరుత్తరంబతఁ డియ్యకంత. 6. వీ రని కొవదని వీరైక యుక్తి. (మూ)

ఇంత నేఁజేసితి; నీవు నా ప్రతిన । చింతింపు నాకెల్లు సేయక పోను. ”
అనిన సాత్యకి వీఁగి యతఁడున్న నేల । ఘనబాణములు శయ్యగా వించి యందుఁ
బ్రాయోపవేశంబు పాటించి శాంతి । నాయాత్మప్రాణముల్ పై యర్థిఁ గూర్చుండ,
సాత్యకి లేచి శస్త్రము సంతరించి । సత్యభీతి నటించు శౌరి శిష్యుఁడును
ఘన కృపాశ్వత్థామ కర్ణులు నివారింప । వినక భూరిశ్రవు వెసఁ ద్రెవ్వ వేసె.
వ్రేసి వారించిన వీరులఁ జూచి । “నానాహవంబున నన్యాయ మెక్కడిది?
కర్ణ కృపాది రక్షకులుండఁ గాదె । వర్ణింప నే వీని వధియించి నాఁడ.
ఒంటిమై నలయుక నుండఁ బ్రాణంబులు । గొంట యెల్లభిమన్యుఁ గుల్తుంచదఱును?
తారువట్టిన నీతి తమకును గలిగె; । వారింపఁ బనియేమి వచ్చె నాపగయు. ”
ననియె నంత నసంతోషమున సద్గతికిఁ । జనియె దివ్యులు చూడ సౌమదత్తియును.
ఇంత వైరము వీరి కేట్లాయె ననినఁ । గొంత చెప్పెద విను కురురాజ, తొల్లి

సాత్యకి పరాభవ కారణము

దేవకుండను రాజు దేవకీ దేవి । కావల వీర స్వయంవరోత్సవము
సేయుచో, నచటికి శిని వీనితాత । యాయత యదువంశ్యుఁ డగిగి గర్వమున
రాజుల నోడించి యా రాజాస్యఁ గొనుచు । రాజమార్గంబున రాఁ, జూడలేక
భూరిశ్రవుని తండ్రి భూపసోమదత్తుఁ । డా రథికునిఁ దాఁకి యాలంబు సేయ
[1]వీరులు చూడనొచ్చి విరథులై ప్రాలి । ధారుణి నిరువురుఁ దలపట్లు పట్ట,
శిని సోమదత్తు నిర్జించి మూర్ఛపునిఁ । గొని కొప్పుపట్టి గాల్గొన నీక యీడ్చి
తన్నియుఁ జంపక దయవుట్టి విడువఁ । దన్నునడ్డ యతఁడు తడయక పోయి
హరునకుఁ దపము సేయఁగఁ బెద్దకాల । మరిగె; మింటికి శిని యరిగె నాలోన.
ఆతని సుతుఁడును నంతటఁ జూప । భూతేశుఁ డంతలోఁ బొడచూపి కృపను
‘ఓసోమదత్త, నీకు దయించు సుతుఁడు । చేసు (?) చావకి నొప్పి శినిమనుమనికి.
పోనగ్ర నీ’ యని చెప్పి పోవుట వీరి । కినుక ప్రసక్తి రణమయ్యె నిట మీఁద వినుము.
భూరిశ్రవుండట్లు పొలిసినఁ గ్రీడి । తేరు సైంధవునకై తిరిగింపఁ జేసి

1. వీరికి(మూ).

కర్ణుఁడు సాత్యకితో యుద్ధముచేసి యోడిపోవుట

వెనుక వీక్షింపుచో వినుఁ కర్ణుఁడప్పుడు । శినివరుతో నాజి సేయుచున్నాఁడు.
తమ జోదు వడినఁ గ్రోధమునఁ గర్ణుండు । శ్రమము దీఱిన నుబ్బు సాత్యకి పెనఁగ
నయ్యాజి ఘనమయ్యె ; నంత సాత్యకికిఁ । జయ్యన రణపుబ్బె జననాథ, వినుము.
ఇట్టున్న నాఁ డాజి కేఁగుచో నెదుర । నెట్టన హరియిట్లు నిజసూతుఁ బలికెఁ :
"ఒక నన్న శంఖ మే నొత్తెదఁ గాని । సకల యత్నపుఁ దేరు సారథి, తెమ్ము.
ఎచ్చట నెవ్వని కిమ్ము డెప్పరము । వచ్చునో నేటికి నలయు నిన్నియును. "
అనివచ్చి పాంచజన్యము హరియొత్తఁ । గొనివచ్చి కాంచె నక్కు-శలుండు తేరు.
తెచ్చి కాంచిన మెచ్చి దేవకీశనయుఁ । డిచ్చఁ బుత్తెంచె [1]శినీంద్రున కదియు.
ఇట్టి సాత్యకిఁ జూచి యింద్రసందనుఁడు । నెట్టన శౌరితోఁ : "నీ వింక రథము
బలువిడి రాధేయుపైఁ బోవనిమ్ము । చలము రెట్టింపంగ సాత్యకితోడ
నలుకఁ బోరాడెడి నంగ రా." జనిన । జలజాక్షుఁ డతనికి సాత్యకే చాలుఁ ;
బోనిత్తు రథమని పూఁపుమై నడవ । శైనేయుఁ డిటఁ దేరు చదిపి రాధేయుఁ
బఱపినఁ గౌరవబలము సెక్కఁండ్రు । తెఱపియీ కవ్వీరుఁ దేల్చి రత్న్రములు.
... ... । ... ...
అప్పుడు హరి రథంబగుట తద్రథము । ... ...
బ్రొద్దు పోకకు యుద్ధభూమి కేతేర । సద్దారకుండు సాత్యకిఁ గదియించి
హరి ఖురంబులు మ్రోయ హరితేరు గొనుచు । హరిఁ జేరె ననుటయు నాంబికేయుండు:
"ఎందు సంజయ, వినమిట్టి చోద్యములు ; । కుందు లేదసరాదె కుంతి సూనులకు.
అనిఁ గ్రీడి నింక సాత్యకి గూడె నెట్లు । మును గూడి నట్టి భీముఁడు చేసె ? " ననఁగ
నా సూతజుఁడు పల్కు : "నట్లు కర్ణుండు । వాసిపోఁ బలికి పోవఁగ భీముఁడేఁగి
బీభత్సు రథమెక్కి సెప్పయుఁ బ్రొద్దు । భ్రూభంగమున మాట పూన్పక యుండి
తగఁ బార్థు మఱిపల్కెఁ : "నమ్ముఁడా ! నాకు । వగపవు మీలోనివాఁడనా యేను !
చిక్కినచో నన్నుఁ జిన్నఁబో నాఁడె । నిక్కర్ణుఁ డోఁ బోయి యతనిపైఁ బడుమునఁ ;
జిత్తుఁ జంపుదు వాని సాగనీ. " ననినఁ । జిత్తంబులోఁ గుంది జిష్ణుఁ డిట్లనియె :

---

1. శైనేంద్రున. (మూ)

"అన్న, నా చెవి సోక నాడె నిన్నతఁడు; । నన్ను నాడుటగాని నలి నిన్నుఁ గాదు;
సైరింపు మది నే వివారించుకొందు; । నీరసాత్ముఁడు వాఁడు నిన్నాడువాఁడె!"
అని క్రీడి కర్ణున కభిముఖం బేఁగి । "వినర భీముని నేల వెడచూట నొడివి?
తతనికి నీకు లేదా యంతరంబు? । అతఁడు నిన్నాడెనే యందంద సిఱుగ?
ఇప్పుడు గదర శినీంద్రుండు తఱిమె! । ఎప్పుడు గలగర్వ మేటికి వీఁకు;
ఎడపక గెలుచు వారెల్ల నీయట్లు । ... ...
... ... । ఏపాటు పడుదువో యెఱుఁగు నాచేత!"
అని తేరు వానిపై నతఁడు తోలింప । ఘన రథంబటమున్న కర్ణుండు పఱపి
నిలిచి బిట్టెయుచో నీ నేనలెల్లఁ । గెలఁకుల నిగిడి కిరీటి నేకుఁగఁగు (?),
ఆ తీవ్రరణము దేవాసుగ రణము । తాత్తయై సిగుడుచోఁ, దలమోఁతి నగుఁడు
శైనేయు వాయుజ సహితుఁడై వారి । దానేయుసపుకు నీతనయుండు గదిసి
కర్ణునిఁ బలికెఁ: "నాకర్ణింపు కర్ణ! । యగ్గనంబున వాఁడె యస్కుండు జూఁడు;
నించుక *నిలుపు నాకిది నీవరంబు । పెంచికైఁ గాలెము బీభత్సుఁ డింక;
ఇతనికై మఱి చత్తు రితరపాండవులు; । క్షితి నాకు సీవ యిచ్చిన వాఁడ వగుదు;
శల్యుండు నేను నశ్వత్థామ కృపుఁడు । తుల్య తేజోనిధి దుశ్శాసనుండు
నీకుఁ దోడగుదుము నిక్కువం." బనిన, । ఆకర్ణుఁ: "డయ్య, నేనట్లు నిల్వెదను;
భీముచే నొడలెల్లఁ బిండయ్యె నైన । నేమాయె మాన సహితుఁడనై నిలుతు.
నీవట పంతువు నేడంత నన్ను । లావును జలము నేలా డాఁపనేర్తు?"
నని సర్వసేనల నర్జునుమీఁద । మొనకట్టఁ జేసి యమ్మూర్ధచిత్తుండు
శల్యాది భటులతో సన్నద్ధుఁడైనఁ । గల్యాణనిధి నాజిగెల్చిన సుతుఁడు
చిత్ర విచిత్ర విశేష బాణములఁ । జిత్రభానుఁ కృశానుఁ చేష్ట రానేసి,
యాసేనఁ బడిన రథావయవములు, । గీసిన ట్లొరగిన కేతుదండములు,
జబ్బుగాఁ దొఱగిన చాపదండములు, । గుజ్జైనగూడైన కుంజరాంగములు,
నట్టలై తునిసిన యశ్వదేహములుఁ । దెట్టువచేసె నద్దెన రక్తసదికి.
చేసి యంతటఁ గర్ణు శితబాణ నవతి, । నా సుయోధను గిట్టి యతులాస్త్రసృష్టి,
మద్రాధిపతిఁ గూడి మార్గణద్యుతి, । నా ద్రౌణి కుటికి శితాశుగత్రితతి,
యువరాజు మార్కొని యురుతర స్థితిని । దవిలి క్రోధింప నంతట విచ్చిపోక

---

* 'అర్జునాదుల' అనుకర్మ ఆధ్యాహార్యము.

యరుణు గ్రుంకించెడి యూన నందఱును । బగుపాత్రు కోటులు పఱుపఁ, గిరీటి
యొనరిన పస వాసినొక్కటఁ బెక్కు । తుంటియలు నేయుచుఁ గ్రోచుక నడవ
సైంధవుండును నారిసందుల వచ్చి । గంగకాళిను నేయఁ గాంచి యన్నగుఁడు
కర్ణాదు లడ్డంబుగావున వానిఁ । జూర్ణంబుగా నేయఁ జొప్పడ [1]కలిగి

కర్ణార్జునుల ద్వంద్వ యుద్ధము

శైనేయ వాయుజ సహితుఁడై కర్ణు । నోనేయ నాఁడును [2]నొప్పికి నోర్చి
వెడఁగులై వ్రేగైన వేఁడి నారసము । లఱికి మున్వారి శిరమెదలంట నేయుచును
నిలిపిన, నా నాయకులు నంతఁదెలిసి । లలి వాని రథము నల్లన నాట నేయ
నిట్టుగాదని క్రీడి యేనూటఁ గన్గ । ముట్టించి విలుగ్రమంప మూర్ఛిల్లి వాఁడు
నంతలోపలఁ దేఱి యస్త్రచాపమునఁ । గొంత యేమఱఁగఁ గ్రీడి కోపించి మఱియు,
వాని ప్రాణము ద్రోవ వడిగలతూపు । భూనభోంతరములు పొరయ నేయుటయు,
నది ద్రౌణి దునిమె నయ్యర్ధచంద్రమునఁ ; । బొదివెఁ గర్ణుఁడు నస్త్రముల మఱినరుని.
నరుఁడంతఁ బనికి విఘ్నము పుట్టుననుచు । మరణాంతధీరుఁడై (?) నూర్వి ఘోషింప
రాధేయు వివిధ నారాచ పాతమున । బొదివఁగ, నెడసొచ్చి పైపై బలంబు
పవనజు శైనేయుఁ బార్థు బిట్టేయఁ । దవిలి పార్థుఁడు విప్పి తనపేరువాడి
యలుగుల వఱ్ఱుగాసం గాధిగాఁజు । సలయించి విరథుఁ జేయఁగ ద్రౌణి యరిగి
తేరికిఁ గర్ణరా దివుచుక ఘోర । నాగాచములఁ బార్థు నాట శల్యుండు
వృషసేన కృపులును వెండి నేయ । నిషుపరంపరఁ ద్రెన్ని నిలిచెడు నేయుచును
దొరలెంత వెనుకకుఁ ద్రోచినఁ బోని । పురదారి సైంధవుఁ బొదువఁ జూచిరను,
అవనీశు పనుపున నఖిలసైన్యములు । వివిధ హేతిప్రాత శిఖములై గవిసి
విన్వచ్చు రక్తముల్ వెడలనేయుటయు । నొవ్వియెన్నిక వారి నోసేసి తఱిమి
తెఱపి సైంధవుఁ గాంచి దివ్యబాణంబు । పఱపి వాసిపఱాక పార్థుండు దునుము
వాఁడు నగ్గును శౌరి వాజులఁ బడగ । వేఁడి నారసముల వ్రేగుగా గ్రుచ్చి
తొడిఁబడుచున్నచో దొరలు కర్ణాను । లెడ చొచ్చి కాచి రనేకభంగులను.
అట్టుగా సైంధవు హరులును నొచ్చెఁ । దిట్టినగతి సారథియు భస్మమయ్యె.

---

1. గలిగి. 2. నొప్పికిఁ బోర్చి. 3. నెడనాట. (మూ)

పాండవుఁ డావేళ బాణంబు వాతి । కండగాని నరాతిఁ గానమి నలిగి
వెస నౌడుగఱచుక వీఁకల దిక్కు । బిసరుహాక్షుని దిక్కు బిట్టు చూచినను,
హరి నరుపాలిటి యాప్తదైవంబు । నరుని నొయ్యనఁ బల్కె: "నర, యిట్లుగాగు
చలము సత్యము నిలఁ జాలు; సైన్యంబుల । గెలుచుట చొప్పు తాఁకెడి దింతలేదు.
ఆ తిమిరారి కమాయాతిమిరమున । జాతిగాఁ గప్పును సంజ దీపింప.
అప్పుడార్తురు యోధు లసహాయు నఱచి । చప్పుట లిడుదురు సత్యంబు మసల
సైంధవు నత్తఱిఁ జంపుదము; లోక । బాంధవు[1]మఱి చూపఁ బరుఁ డేర్పఁ గాక."
అనిన నాగతిఁగాని యరిఁ ద్రుంపరామిఁ । దన శౌర్యహాని కాతఁడును బొక్కుచును
జింతింప, శౌరియు శీఘ్రమే యట్టి । మంతనంబొనరించి మాయ యంపినను
అదివోయి యావేళ నస్తమయంబు । గదిమినట్లుగ భానుఁ గప్పెఁ; గప్పుటయు
నంధకారముఁ బోల నొదల యెత్తి । సింధురాజార్పులు సేనచే వినుచుఁ
జల్లగాలికి లేచు సర్పంబు వోలె । నెల్లదిక్కులు చూడ నింతలో శౌరి
తేరిపై నిలుచున్న దేవేంద్రజునకు । వీరుని సైంధవు ద్రేలఁ జూపుచును

అర్జునుఁడు సైంధవు తల దునుముట

"ఏయుమేయుము పార్థ, యిదె వైరిశిరము । పాయక యున్నది పడమర దిరిగి;
ద్రౌణి యస్త్రమువచ్చుఁ దడసిన." ననిన । నేణాంకధరుఁ గ్రీడి యిచ్చలోఁ దలఁచి
యాశీవిషము వోలె నతిభీమమైన । పాశుపతాస్త్రంబు పదరక తిగిచి
గంధ మాల్యంబులు గానరాఁ దొడిగి । సైంధవు కుత్తుక చక్కఁ జూచుచును
విడిచిన నది వేగ విధముగ నెగసి । యుడువీధిఁ గోటి సూర్యులవోలె నగుచు
నరుదెంచి వ్రాలి నీ యల్లుని శిరము । హరియించెఁ బతిచూడ నశ్రమలీల.
హరియించి మింటికి నది పాఱనైచి । శరము క్రమ్మఱ వచ్చె సవ్యసాచికిని.
అంత మాయ హరించి హరి సూర్యుఁ జూప । నంతంత మనసేన లాజికిఁ గడఁగె.
మాయ యిట్లు హరించి మఱిఁదితో శౌరి: । "యేయుమేయుము తల యిలఁబడనీక;
యంబకంబులఁ నిల్పు మంబరవీధి; । శంబరరిపురూప, సత్య మీక్రియకుఁ
గథగల." దని చెప్పఁ గథయును వినుచు । రథికులు దెగి యేయ రణము సేయుచును

1. హరి. (మూ)

దలపడనీక శత్రుములు నొడ్డుచును । జెలువొందె నవధాన సిద్ధుఁడై నరుఁడు.
వీమని కథచెప్పె నిట శౌరి యనిన । భూమి సైంధవుతండ్రి పూర్వకాలమున
సింధురాజ్యంబు రక్షింపుచు నుండి । యంధకారిఁ దపంబునందు మెప్పించి
పట్టిగా నీతనిఁ బడసెఁ బెంపెసఁగ. । అట్టిచో నృపుఁబల్కె నాకాశవాణి:
"వినుము వృద్ధక్షత్ర, వీనిమస్తకము । తునుము నేమరియుండ సగరములో వైరి;
ప్రతికార మేమైనఁ బొటింపు." మనిన । సతఁడును బుత్రమోహమునఁ జింతించి
'యిల వీనితల సగన్ని యెవ్వండు వైచుఁ । దల వ్రక్కలై వాఁడు ధరఁ ద్రెళ్ళుఁ గాక'
యని తపోబలమున నాజి రాజ్యమునఁ । దనయు యూవనవేశ దగఁ బ్రతిష్ఠించి
చని యా శమంతపంచకమున నర్థి । నొనరించుచున్న నా ఘోగ్రతపంబు.
పాశుపతాస్త్రంబు పడపడి తొడిగి । యీ శిరంబచటికి నీవు వోనేసి
వాని యూగువుమీఁద వైపించు మిప్పుడు । దీని ధారుణిఁ ద్రోచి త్రెళ్ళు నాఁ."డనిన
నాడింపఁ గీలుఁరూపాడిఁయట్లు । క్రీడి యాయత్నంబు క్రీడఁ జేసినను
ఖండేందుధరుతూపు గగన మార్గమునఁ । గాండపరంపరాకారమై నిగిడి
తలగొని పోయి వృద్ధక్షత్రు నూరు । తలమున వైవ నాతఁడు కన్ను తెఱచి,
హా పుత్రకా! యని యది ధాత్రిఁ । ద్రోచి యా పజ్జ తలవ్రక్కలై తాను గెడసె.
అప్పుడు గొనియాడి రమరులు పార్థు । ముప్పులకలు మేన మొలిచె శౌరికిని.
శినిపతి భీములు సింహనాదములు । నొనరించి రప్పుడు నొచ్చె నీప్రజయు.
ఉపకరించిన తూపు నుపసంహరించి । రిపులఁ దోలె నరుండు [1]లేఖులు పొగడ.
తల గూలునందాఁక ధాత్రిఁ దాఁబడక । తులువ మొండెము నుండె దుక్కుదుక్కనుచు;
నీపుత్రు లేడ్వురి నేల గిక్కఁదల; । నా పాండవుల సేన లార్చె నవ్వలను.
పగతు రిట్లుప్పొంగఁ బతులు శోకింప । దగవుపట్టు దలంచి ద్రోణియుఁ గృపుఁడు
హరుని కంఠ విషాగ్ని యతని నేత్రాగ్ని । ధరఁ బర్వెననఁగ నిద్దఱుఁ బార్థుఁ దాఁకి
'కొంతయార్చిన నోరఁ గు' య్యను వగాట । కాంతేయ భటులకుఁ గలుగ నేసినను,
హరి నొచ్చి తానొచ్చి హరులు నొచ్చియును । నరుఁడట్టి యంపవానకు నోసరిలక
దిక్పాలురిచ్చిన దివ్యబాణములు । వాక్పుప్పములఁ బూజ వాటించి తొడిగి
యేసినఁ బ్రతిబాణ [2]మొక్కఁడ ద్రోణి । యోసరించెఁ; గృపుండు నొక్కింత నిలిచె.
నిలిచి మంత్రంబులు నేర్పువై నొడువ । నిలువక యది మంట నెఱయ నేతెంచి

---

1. లేఖులు గడవ. 2. మొక్కఁడ. (మూ)

కృపుఁ ద్రోచి యాతఁ డెక్కిన తేరు గాల్పఁ । నృప, ఘోరమూర్ఛ మునింగె నజ్జోదు.
చిక్కిన యోధులు చిక్కులై పఱవ । నక్కిరీటి మురారి యత్యాదరమున
నాలింగనము చేసి " యవుర గాండీవి ! । మేలు ! నీచేఁగాని మెదుగరు వీరు ;
నేఁడెంత వ్రాలదు నీచేత బలము ! । వాఁడి దెచ్చితిఁ బొండువంశంబునకును. "
అనిన సిగ్గున మూలి యతఁడంత వాంచి, । " నిను జేరినార మన్నిట నేమి కొఱఁత ?
నాగలు ద్రొక్కుక శౌర్యనుత ! నీవు గెలిచి । నెగడ నిచ్చితి కీర్తి నీ దానులకును.
అట్టుండె నది యింక నధినాథు నునికి । యెట్టిదో తెలియుద మిటఁ ద్రిప్పు రథము. "
అని చెప్పి శౌరిచే నట్లు చేయించి । ఘన శంఖిరవముతోఁ గదలి యర్జునుఁడు
శైనేయ భీములు చక్రరక్షకుల । తో నేఁగివచ్చినత్రోవనే పట్టి
వీసమంత ధరిత్రి వ్రీలక రథము । నా సీమ శవరాను లడగొన నడవ,
గురుఁడు నిల్పిన పోఁజు గురు కుసుభటులు । దురమున వెఱచి గొందులు దూఱవచ్చి
యరుణాస్తమయ వేళ నల్లంతఁ దోఁప । నరదంబు డిగ్గి ప్రియంబుతో రాజు
నెల్ల యోధులు గొల్వ నే తేర, ధరకు । నుల్లంఘనము చేసి యుభయ కృష్ణులును
ఎదురేఁగి మ్రొక్కిన నిరుగేల వారి । నుదురులు ధర్మసూనుండె త్తి దాల్చి
యొక్క కౌఁగిటఁ జేర్చి యురమున నొ త్తి । పెక్కు దీవన లిచ్చి బీభత్సుతోడ
" ఘనుఁడ, చేనెత్తురు గాకుండ రిపుల । వనమాలి కృపఁ జంపి వచ్చితే మరలి !
యెదురులు చూచితి నే. " నన్నఁ గ్రీడి : । " యది నీవు రిపులపై నలిగిన లావు ;
నీకు రక్షైన శైనేయ వాయుజుల । నాకు రక్షకు నీవు నడపిన వాఁడి ;
ద్రోణుని రానీక దొరలఁ గాల్గొలిపి । క్ష్మోణీశ, రణమీవు చూపిన కరుణ. "
అనునంత భీమ సాత్యకులు మ్రొక్కినను । జనపతి వారిని సరిఁ గౌఁగిలించి,
యొగి యుధామన్యుండు నుత్తమౌజుండు । మొగపడి మ్రొక్క నిమ్ములఁ నమ్మతించె.
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । అని ముని జనమేజయ క్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యామీఁద । నెప్పాటఁ గతచెల్లె నెఱిఁగింపు ! మనిన
భానుకులాంభోధి పావన చంద్ర ! । భాను కోటిసహస్ర భాభాసమాన !
కరుణా కటాక్ష వీక్షణ ! దయాలోల ! । సురరాజనుత ! మహాసురరాజ హరణ !
ఇది సదాశివ భక్త హితగుణానక్త । సదయ స్వరూప కాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్ర వల్లభనూరి సత్పుత్ర । మతిమద్విధేయ తిమ్మయ నామధేయ
విరచిత ద్రోణాఖ్య విపుల పర్వమున । నరుదు మీఱఁగఁ జతుర్థాశ్వాస మయ్యె.

పంచమాశ్వాసము



శ్రీవైష్ణవాధార, స్థిర కృపాపూర, । పావనమునిసీమ, పరమాత్మ, రామ!
భ్రాంతి నంబుధి గట్టి పతి వైత్యు గిట్టి । సీతఁదెచ్చిన సాహసీ! చిత్తగింపు.
అక్కథకుఁడు శౌనకాది నన్మునుల । కక్కథాసూత్ర మిట్లని చెప్పఁదొడఁగె:
ఇట నుయోధనుఁ డాత్మ 'నింద్రజుఁ డింత । పటుశక్తి మెఱయునే పగ' కని పొగడి
పాండునూనుల గెల్చు వగపింత యణఁగి । దండాధిపతి చూడఁ దడయక వచ్చి
యాతని కిట్లను: "నకట! నాకేటి । భూతల రాజ్యంబు! పోయెద నణఁగి;
ఒఱగె భీష్ముఁడు శయ్య నొకటికిఁ గాక; । నుఱిమె నేడక్షోహిణులు నేఁడు క్రీడి;
నమ్మిన సైంధవు నరున కీవలసెఁ; । దమ్ములు చచ్చిరి తగఁబోరి చాల.
పాండవకులమెల్లఁ బడ నీక వగపు । ఖండింప నేర్తునే కార్ముకాచార్య!
కయ్యంబు తలమోచి కర్ణుండు చేసె; । దయ్య మాతనికి సైంధవు నీక పోయె."
అనినఁ గోపమువచ్చి యాచార్యుఁడనియె: । "వినవె! మున్ను నుర్వీశుఁ డుపరాదంటి;

పాంచాలురఁ జంపక కవచంబు విడువనని ద్రోణుఁడు ప్రతిజ్ఞ సేయుట

శకుని వైచినయట్టి సారెలు నేఁటి । కకట! పార్థశరంబులయ్యెఁ దప్పేమి?
పడఁతి ద్రౌపది నట్లు పఱచిన పాటు । కుడుపక విడుచునే కురురాజ! మిమ్ము.
అడవులఁ దిరిగి వారరుదేర ననికిఁ । దొడఁగితిఁ గాని యందున శాంతిలేదు.
విదురవాక్యములేల వృథపోవు రాజ! । మది నింత తలఁకకు మాటిమాటికిని.
కలన సైంధవు నేల గాచికోవైతి? । వలదంటిమే? పగవాఁడవె నీవు!
పక్కలు పాంచాల పాండవుల్ గాల్వ । నొక్కెడ నీవును నుడికింపఁ దగునె!
మీరు పోరాడుఁడు మీ నేర్చినట్లు; । వీర, నా ప్రతినయు విను మీక్షణంబ.
ఏను బాంచాలుర నెల్ల వధించి । గాని కత్తళ మూడ్వఁ గలవాఁడఁ గాను.
అరుణాస్త్రమయమయ్యెనని జాఱకుండ । మరలింపు మనసేన మఱియుఁ బోటునకు.
నమయక తప్పు పాంచాల [1]సేనలను । నమయింపఁ జెప్పు మశ్వత్థామ." కనుచు

---

1. సేమంబు.

నాజిసంభ్రమమున నానసం బలర । నాజాడ సకలసైన్యముఁ గూడఁ దిగిచి
[1]యసమున రణయత్న మతఁ డాచరింప । వెసఁ గర్ణు డగ్గటి విభుఁ డంతఁ బలికెఁ:
" ముదుకఁ డాశ్చర్యపు మొన పన్నెఁ గాని । తుదిఁ జూఱవిడిచెఁ బార్థునిఁ జూచిచూచి.
ఇట్టైన సైంధవు నింటనే పెట్టి । కట్టడతో రామె కలహింపఁ గర్ణ!
సేనలు నీరీతిఁ జెడవు; చేసైన । నా నరుండును బోవు నది తప్పెఁ గాని.
ఇట్టి నమ్మినిపోటు నీద్రోణుఁ గొనుము । నెట్టాజి దొడఁగుద మెఱిఁగింపు. " మనినఁ
గొంకక వాఁడాఁడె: " గురుఁ డేమిసేయు! । నింకిపోఁ డేమిట నీ పాండవాబ్ధి.
ఇచ్చోట వాటమై యితఁడుండకున్నఁ । జొచ్చు పాండవసేనఁ [2]జుఱువుచ్చు నపుడు.
కావున గురు నాడఁ గడవకునొవ్వ । దైవమే చంపె సైంధవు నేమరించి. "
అనునంత వారిసైన్యములన్ని గవియు । మనసైన్యములు ద్రోణుమాటునఁగవియ
ఘోర రణంబయ్యె ఘోటక సుభట । వారణ రథ ధూళి పర్వె నవ్వేళ.
ఆధూళి ఖడ్గధారాహత భగ్న । యోధాంగ రక్త పయోధార నణఁగె.
అస్త్రపంజరముల నంధకారంబు । నిస్త్రాణమై తోఁచె నిజమైన యిరులు.
అందు దుర్యోధనుం డాదిగొన్నట్లు । డెందంబునందుఁ గడిందియౌ కాంక్షఁ
బాకశాసను బోలె బలమర్దనంబు । చేకొని సేయుచు జిష్ణునిఁ బదిట
ననిలజుఁ బండ్రెంట నధిపు నేనింట । శినివరు వింశతి సేనాని నవతిఁ
గవల నాటింట శిఖండిఁ దొమ్మిదిటఁ । దొవకి సాత్యకి మూఁట ద్రుపదు నేడింట
ద్రౌపదేయుల ఘటోత్కచ కేకయులను । రూపింప మతియు వీరుల నట్ల నాటి
మెలఁగఁ బొచ్చిన, నుక్కుమిగిలి ధర్మజుఁడు । తలపడి వాని ప్రతాపంబు మాపి
ముదురు వాలమ్మున మూర్ఛిల్ల నేయ । సదలించి ద్రోణుఁ డయ్యసూతిఁ దాఁకి
తేశేయునంతలోఁ దెలిసి రారాజు । దారుణగతి ధర్మతనయు నేయఁగను
అక్కడి శైనేయుఁ డతనికై యెక్క । నిక్కడి సేనలు నితనికై యెక్క
సంకులరణమయ్యెఁ జాపశింజినుల । టంకృతిఁ గమలజాండము తీండ్రవెట్ట.
కలశజుఁ డపుడు కేకయ పంచకంబు । నలుకమైఁ జెండాడి యంతటఁ బోక
ద్రుపదజు కొడుకులఁ ద్రుంచి తూటాడె. । నపుడు ద్రోణుని శిబియనురాజు తాఁకి
చాప సారథి రథాశ్వములతోఁ గూడ । నాపద్ధనంబయ్యె నతని వింటికిని.

---

1. ఆసయ్య. 2. సురపుచ్చు. (మూ)

ఒక్కచోఁ గర్ణవాయుజులకు రణము । నెక్కొన్నఁ గర్ణుఁ డానృపుని కోల్తలను
... ... । ... ...
పడిరి దుష్కర్ణదుష్ప్రహులను వారు । ... ...
ఉన్న వారిద్దఱు నొక తెఱువ గాక । క్రన్నన పాఱిరి కన్న తావులకు.
కరము భీకరముగాఁ గరువలి సుతుఁడు । తెఱఁగొప్పఁ దనసేన దిక్కుచూచపుడు
రక్తాబ్జములరీతి రౌద్రవిస్ఫూర్తి । యుక్త క్రమంబునై యొనరఁ గన్నులకుఁ
దరమిడి ధర్మనందను దిక్కు చూచి । కరములు ఫాలభాగమునఁ జేర్చుటయుఁ
బ్రళయ కాలమునాఁటి భర్గుండు ఓలె । నెలకొన్న భీముని నిజమూర్తి చూచి
ధర్మసుతుండును దనరంగ ద్రుపదుఁ । డర్మిలిఁ గవలు విరాటుఁ డాదిగను
సారిది నాతని దిక్కు చూడ శంకించి । తిగుగు మోముల వినుతించి రందఱును.
సొలవక శైనేయ సోమదత్తులకుఁ । దలపాటు గలుగ సాత్యకిఁ జూచి యతఁడు :
" [1]బోయ చాయ విశంక భూరిశ్రవసుని । డాయ, యేసితి వెందుఁ డాఁగెదు పోయి ?
బలియిత్తుని " న్నని పలికియు నతని । బలుతూపులకుఁ గాక పాఱెఁ; బొటిసను
సాత్యకి కలిగి యశ్వత్థామ వచ్చి । మృత్యుజిహ్వాలఁ బోలు [2]మెఱుఁగుటమ్ములను
దడవిల్లు గొని యేయఁ [3]దత్కాల లబ్ధ । బలములతో హిడింబాసూతి చొచ్చి
ఘోరశక్తుల నాఱు గురియ నాద్రాణి । నారసంబున నవి నఱుకుచు నిగిడి
యంజనగిరి రూపు నతని నందనుని । నంజసపర్వుని ననువులఁ బోవఁ
' గొడుకు గ్రక్కింతుఁ బోకుమి ద్రౌణి ', యనుచు । నుడుకున నైహిడింబుఁ డుగ్రబాణముల
వర్షించి యొకశక్తి వైవ సహస్ర । శీర్షియై యాశక్తి చేర నాద్రాణి
పట్టి హైడింబునిపై నది వైవఁ । బట్టిక భయముసఁ బాఱె నయ్యసుర.
వాని ధృష్టద్యుమ్న వాయుసంభవులు । పోనీక ద్రౌణిపైఁ బురికొల్పు కొనుచు
నెక్కి తారును నేయ నితఁడును నెక్కి । స్రుక్కక యొక్క యస్త్రోహిణి నఱకె.
ధరణీశ, యావేళ ద్రౌణి యుద్ధంబు । కరము భీకరలీలఁ గానంగ నయ్యె.
చలమెత్తి యంతఁ బాంచాల నందనులు । తలపడి సురథ శ్రుతంజయులనఁగ
... ... । ... ...
మొగమైన యేడ్వుర మువలించి చంపి । తగు కుంతిభోజనందనులఁ జెండాడి

---

1. బోయశాయని శాంభ ... కోశసేసితి వెందుబోయెదుదాయ. 2.యేరు. 3. బాల్కాలలబ్ధ, (మూ)

భీమజు మూర్ఛా సమేతుఁగాఁ జేయ (?) । నా మహాత్ముని కిక్క కప్పుఁడు వెఱచి
సోమకుం డా భీమసుతు నెత్తి కొనుచు । నీ మొన భటు లార్వ నిల్వక పఱచె.
అప్పుడు భీముండు యమసూతి కనలుఁ । దెప్పరి నిలిచిన దితిసంశప్తియు
సేనానియును సర్వసేనలు ద్రొణి । పై నాని నడివ నీప్రజ వారిఁ బొదివె.
అప్పటి నిష్ఠురాహవ విభవంబు । చెప్ప నెయ్యది జిహ్వా శేషాహికైన.
శరదీప్తి నృపుల భీషణదీప్తి తమము । జొరనీక తిమిరంబు నున్నగాఁపించె.

భీముఁడు బాహ్లికుని మడియించుట

వినుమంత రణములో వెడకి శైనేయుఁ । దన కోపమున సోమదత్తుండు తాఁకి
యనిసేయ భీముఁడు నాఘట్టోశ్మచుఁడు । శిన పౌత్రుఁడును దొమ్మిసేయవచ్చినను
గొడుకుఁ జకుసు బాహ్లికుఁడు తోడువచ్చి । నడముడిచేఁ జచ్చె వజ్రాస్త్ర సిహతి.
ఆతఁడిల్లిన మఱి యధిప, నీసుతులు । వాతూలసుతు తూలవై చు యత్నమున
ఘనశక్తి యుక్తులై గలిసిన, నాత్మ । గనలి యందొకపంచకము భీముఁ డడఁచి
వృషరథుం డనువాని వెసఁ గర్ణశమ్ము । [1]నిషుధారలకు బలి యిచ్చి వెండియును,
ఘనులఁబన్నిరువుర గాంధార విభుని । యనుజులఁ దెగటార్చి యార్చిసఁ గవిసి,
లలి సూరసేన మాళవ బాహ్లికాది । బలములు భీముపైఁ బర్వఁ బర్వనను,
అట యుధిష్ఠురు నాజ్ఞ నచటి దేశీయ । భటులు నెక్కిన నాజి బరవసం బయ్యె.
అప్పుడు రాజు ద్రోణాచార్యుఁ గదిసి: । "యెప్పుడు నీ బాస? యిదె ధర్మసుతుఁడు
అలసినాఁ డర్జునుం డటముగొన్నె యలసె; । తలఁకొని వారలఁ దలపడ." వనినఁ
బులి గోలవేసినపోల్కి నుగ్రమునఁ । దలపడి ద్రోణుండు ధర్మజుపూఁదఁ
దివ్యాస్త్రములు పెక్కు [2]తెఱఁగుల నేయ । సవ్యాప్తిఁ బ్రతిసాయకావలి నతఁడు
నడఁచిన, నంత బ్రహ్మాస్త్రంబు గురుఁడు । దొడిగి యజాతశత్రునిపూఁదఁ నేయ
శతమఖసుతుఁడార్వ సైన్యంబు వొగడ । నతఁడది నిలిపె బ్రహ్మాస్త్రంబు నేసి.
పడినంత నెడ సొచ్చి వారిసేనాని । కడు నొత్తిపచ్చినఁ గలశజుఁ డొత్తి
పాంచాల యోధులపై నంత నలిగి । త్రెంచెఁ దచ్ఛిరములు త్రిశతికిఁ గలుగ.
అంత భీమార్జును లట విరాటాదు । లంతంత నెక్కియేయఁగ ద్రోణుకొఱకుఁ
గాలాగ్ని నెదిరించు కౌరవభటులు । వ్రాలిరి పెక్కండ్రు వారి శస్త్రములఁ.

---

1. నిషుధారణకిచ్చె ములిచి వెండియును. 2. తెరగొని. (మూ)

అత్తఱి నృపుచిత్త మలరింపు తలఁపు । హత్తఁ గర్ణుఁడు చేరి యంజలి చేసి,
" రారాజ, నీకు భారంబైన పార్థు । మారుతి ధర్మజు మడియింతుఁ జూడు.
నా విశ్వరూప మెన్నఁడుఁ జూడవీవు; । నీవల్ల భోగినై యెట్టియుపేక్ష (?) "

కృపాచార్యుఁడు కర్ణుఁ బరిహసించుట

అని నేర్పుమై నాడ నావలఁ గృపుఁడు । చని, " పతి నమ్మోఁబో సత్యమాడితివి!
నీకుఁ జిక్కఁ రె పాండు నృపనూనులఘుమ! । మాకుఁ గ్రొత్తయె కర్ణ, మహి నీదుకడిమి!
నరులు గోగ్రహణమునాఁటి పౌరుషము । నరులు గంధర్వాజినాఁటి పౌరుషము!
పరిగణింతురు; నీవు పలికినఁ గలదె?" । ... ...
అనుచు నవ్వినఁ గర్ణుఁడతని వీక్షించి, । " వినుఁ నీకుఁ దక్కువా వేయింట నేను?
కోయుదు నాలుక గురువైన నైతి; । వేయుమా నాతోడ నెవ్వరు బిరుసా!
క్షితిపతి కెచ్చోట గెలిచి పెట్టితివి? । పతి కార్యహాని నిర్భయులార!" యనిన
వాలెత్తుకొని ద్రౌణి వానికి నలిగి । నేలకై దాటిన నృపుఁ డెడసొచ్చి
వారింపఁ గర్ణుండు : " వారింపనేల । చేరి నారణము వీక్షింపనీ యతనిఁ;
గుత్తుక దునిమెదఁ గొనగోర." ననినఁ । జిత్తశాంతిఁ గృపుండు క్షితిపతిఁ బలికెఁ:
" నీకు మాన్యుఁడు గాన నృప, మమ్ముఁ గర్ణుఁ । డేకీడు వలికిన నే మొల్లనులుగ;
నలుకకు వేళయేయకటనేఁ " డనినఁ । జలువగా నృపుఁడాడి జగడంబు మాన్చెఁ.
అంతఁ గర్ణుఁడు పాండవావలి మీఁదఁ । బంతంబునకుఁ దగఁ బైపాటుచేసి
నానూంక శరములు నాలుగు నైదు । నామొన వీరసైన్యము దూఱనేసి
రాజుల శిరములు రణవీథి గెడపి । వాజుల రథముల వడి నుగ్గుచేసి
సామజంబుల భటసమితిఁ జెండాడ । నీ చూడ్కిగాదని యింద్రజుఁ డడరి
వాని బాణములోలి వ్రయ్య బాణములు । వాని బాణములోలి వ్రాల విల్వితిచి (?)
యొండువింటికిఁ బాఱి యొగ్గిపునెడను । గుండియ యొక కోలగునికిలనాటి
తేరుఖండింప రాధేయుండు కృపుని । తేరెక్కి పాఱె బుద్ధికి సిగ్గు లేక.
అప్పు డర్జునుమీఁద నధిపతి యనికి । గుప్పింపఁ జూచిన గురుతనూభవుఁడు
మాటలు పెక్కాడి మరలంగఁ ద్రోచి । గాటంబు మెఱయ నక్కడఁ బార్థుఁ దాకి
కపికేతు రథ వృషాకపి కేతనములు । నపకారమతిఁ గప్ప నాయుగ్రతకును
బాండు బలంబులు పాఱె; నుద్దండ । చండిమఁ గదిసి ధృష్టద్యుమ్నుఁ డపుడు

ద్రౌణితోఁ బెక్కుచందములఁ బోరాడి । భీణధారలఁ దేరుపడిన భీతిల్లి
పాఱె ; నప్పుడు భీమ పాండవాగ్రజులు । చీరిన రావయ్యె నేనలయ్యనికి.
ఇట్టు ద్రౌణి చెలంగి యేయఁ గిరీటి । గుట్టుతోఁ బిల్చి యా క్రోధువిల్దునిమి
సూతహీనుని రథ్యశూన్యునిఁ జేయ । నాతని కెడసొచ్చి రఘుల కౌరవులు.
అంతఁ గాల్కొని యెక్కి యాసేనమీఁదఁ । గాంతేయసేన సంగరము నేయంగ,
మలసి వంగాంబష్ఠ మద్రమరాట । బలసుల [1]నఱికె నేర్పడ భీముఁడంత.
తక్కటి బలమును ద్రౌణి గాల్కొలుప । నెక్కుచు నరుఁడేయ నెడయుచుఁ బాఱె.

సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధమొనర్చి మడియుట

సుతునిఁ దండ్రినిఁ బాసి సోమదత్తుండు । మతిమండ శైనేయు మఱియును దాఁకి,
సూతునిఁ దునిమిన శోకించి యతఁడు । సూతుఁడు తానైయె సోమదత్తునుని
శరవిద్యఁ దలపడి శక్యంబు గాక । పరిఘశక్త్యాదులఁ బఱపి భేదిలక
గిరులెత్తి వైచి యాక్రియకులోపడక । కరముష్టిఁ బొడిచి యాగతి గెల్పులేక
సోమరియగుచున్నచో, ఘటోత్కచుఁడు । భీముఁడు నెడసొచ్చి పెద్దతోడ్పడిన
నాపన రథికుఁడై హరితమ్ముఁ డతని । నేపెనలార బిట్టేసి వధించె.
తమసేన కిట్టు లాధారమూ జోడు । సమసిన దొరలెల్ల సాత్యకి మీఁద
నేకయత్నంబున నేగినఁ దిగిచి । పోక యందఱు ధర్మపుత్రుండు విప్పి
ద్రోణునిఁ దనమీఁదఁ దోలిన రథికు । భీణభీకరుఁ దాఁకి భయమింత లేక
చేరువఁ గృష్ణుండు జిష్ణుండు నున్న । సారయుక్తి, ననేక శరములు పఱపి
మ్రోయు చాపముఁ ద్రుంచి మూర్ఛితుఁ జేయ । నాయెడ శౌరి యిట్లను నరపతికి :
" కోఱవిచేఁ దలగోకుకొన్నట్లు ద్రోణు । నెఱిగి యెఱిఁగి నీ వేలడగ్గఱుదు ?
భీముఁ డెంతకు లేఁడు పెనఁగెడుఁ గాక ; । శ్రీముఖ, నీవిట్లు చెయిచేసికొనకు. "
అనిన భీమునిపజ్జ నారాజుపోవఁ । దనమూర్ఛఁ జేసి యంతట ద్రోణుఁ డలిగి
యమసూతిగతి చూచి ' యటు పోకుపోకు । సమర ధర్మమును విచారింపు ' మనుచు
నటపోవ, భీమసాత్యకి ఘటోత్కచులు । భటులు వెండియు ద్రోణు బ్రదికి పోనీక
యడ్డగించిన, నీభటావలి వారి । నడ్డగించిన ఘోరమయ్యె రణంబు.

---

1. నఱికి కేర్పడ భీమనకులు. (మూ)

ఇందు ద్రోణుఁడు కర్ణుఁ డిట ద్రౌణిశల్యు । లందు సోమకుఁడు సాత్యకి భీమనరులు
నేలిక తానన నెల్లగాఁ బొడిచి । రా లోకసంహార మాశ్చర్యముగను.
అంతఁ గౌరవసేన యాసేనలకును । నెంతయు మీఁగిన, నెఱిఁగి కాల్కొలిపి
సేనాని యొకయొక్క నేసి యొద్దునకుఁ । దా నగ్రభాగమై తన పార్శ్వములకు
శకుని నశ్వత్థామఁ జాలించి నృపుని । [1]సుకుమారముగ వెన్క శల్యుతో నిలిపె.
అనిన సంజయుఁ బల్కె నాంబికేయుండు: । "ఘన తిమిరంబులోఁ గలవె కయ్యములు!
ఉపచారములు లేక [2]యొండొరు లెట్లోపె? । విపరీత !" మనుడు నవ్విభుఁ బల్కె నతఁడు :
"చీఁకటిలో నాజి సేయరు వీరు ; । భూకాంత, వినుము నీపుత్త్రుఁ డావేళ
సవరణ లటువెట్టి సరసఁ గాల్బలముల్లు । దివియకోలలు పట్టు తెఱఁగు గావించి
యరదంబునకుఁ బది హస్తికి నేడు । వాజికి రెండుగా నాయత్తపఱచి
పట్టించి పొడవుగాఁ బడగలు దెలియఁ । బట్టించు గతియు సంపద పేర్మిఁ జేయ
నితనిఁ గన్గొని వారు నిట్టి యత్నంబు । ధృతిఁ జేయ నది దీపదివసమై తోఁచె.
క్షోణీశుఁ డప్పుడు సుభటులఁ బలికె: । "ద్రోణునిఁ గావుఁడి ద్రుపదజు బారి ;
నతఁడింక మనల నియ్యాజిలోఁ గాచు ; । హతుఁ జేయుఁ బిదప నయ్యగ్నికుండజుని.
నరుఁడు కర్ణుని పాలు నాపాలు భీముఁ । డరయఁ జిక్కినవారి యల వెంత ?" యనిన

పాండవ కౌరవవీరుల ద్వంద్వ యుద్ధము

[3]నెక్కడి వక్కడ నెక్కి సైన్యములు । క్రిక్కిఱిసిన ధూళిఁ గేళిఁగైకొనక
యన్యోన్య జయకాంక్ష నాభీల లీల । జన్యము సేయుచో, శమన నందనుఁడు
కృతవర్మ దక్షిణగురు భుజావీథి । నతని నా అమ్ముల హయముల నఱికి
తరువాత వాసి చిత్రపువాయి వాఁడి । తఱచుటమ్ములఁ బాఱ ధరసంచలింప.
భూరిశ్రవుని సూను భూరి యసున్నాని । శౌరి తమ్ముఁడు ద్రుంచె శరములు పఱపి.
కలశసంభవ ఘటోత్కచులు పోరాడి । యిలఁ వ్రాలి రొక్కట నిరువురు మూర్ఛ.
మారుతితో నీ కుమారుండు రణము । వారక సేయుచు వాని నోనేసి
ధనువు ఖండించి యాతనిశక్తివాత । మున మ్రగ్గి మూర్ఛిల్లె మొనలెల్ల నేడ్వ.
ఎవ్వఁడు మూర్ఛిల్లు నిలఁ వ్రాలుఁ దెలియ । నెవ్వరి మఱిగానఁ డితఁడు సందడిని.

---

1. సుకుమారుగతి. 2. యొక్కెట్లుయోపె. 3. నెక్కడ నెక్కడ. (మూ)

కర్ణుఁడు సహదేవుఁ గలహించి [1]నొంచి । కర్ణశూలములాడి కాచిపో విడిచె.
నృప, మత్స్యపతి శతానీకుండు శల్యు । రిపు శౌర్యుఁ దాఁకి పోరికిఁగాక యొల్లె.
అనుజుఁ డీల్గి విరాటుఁ డా శల్యుఁ దాఁకి । మనసు నిల్వక పాఱె మనసేన దెగడ.
ద్రౌపదేయులకు నీ తనయులతోడ । నోపినంత రణంబు నొక్కటఁ గలిగె.
ద్రుపదుండు వృషసేనుతో ఘోరయుద్ధ । మపుడు సేసె యుగాంత మయ్యెనోయనఁగ.
నకులుతోఁ బోరాడి నారాచహతుల । శకుని చలించి జర్జరితుఁడై పాఱె.
కృపుఁడు శిఖండియుఁ గినిసి పోరాడి । యపగత చేష్టులై రన్యోన్య హతుల.
తలపాటు ద్రుపదనందన కుంభజులకుఁ । గలిగెఁ ; గల్గియంతఁ గలశబు నతఁడు
తెమలనేసి సిడంబు తేరును విల్లుఁ । దుమురుచేసి జవంబుతో మీఁది కుఱికి
యసి వ్రేయుచోట నయ్యసి కృపాచార్యుఁ । డిసుమువుగా వెస నేసె నీనలనుండి.
అపుడు ద్రోణుని గావ నాసృపుఁ ద్రోవ । నృప, నాల్గు దిక్కుల నీ భటు లెక్కి
యిరువుర నెడసొచ్చి యేయ నచ్ఛాయఁ । బరఁగి వారినెదిర్చెఁ బాండవబలము.
సేనకుఁ బ్రతి సేన చేతకుఁ జేత । హానికిఁ బ్రతిహాని యందిందుఁ గలుగ
వీఁగితి మనరాదు విమతసంకులము । నీఁగితి మనరాదు నృప, సైనికులకు.
సకల ఘోషంబులు సంప్రదాయమున । నొకట ఘోషము నొందునో యనరాదు.
ఆ దీర్ఘరణమున నంగాధిరాజు । యూదసింహు సాత్యకి నంటఁ దఱిమి
చేరువ భీముండు జిష్ణుండు లేమి । సారథి రథమును శరముల నాఁగి

కర్ణ దుర్యోధనులు దురాలోచనచేసి సాత్యకిని దలపడుట

విభున కిట్లను: " దేవ, వీని నందఱము । నభిమన్యుఁ జంపిన ట్లన్యాయవృత్తి
ఖండింత మనువుగాఁ [2]గడఁగి, యీకరణి । గాండీవి భీములు గావలే. " దనిన
సమ్మతించి నృపుండు నకులమంత్రులకు । సమ్మంత్ర మెఱిఁగించి యార్చి యెక్కుటయుఁ
గావలేక కలంగి కాంతేయు సేన । యూ వేళ సాత్యకి హతునిగా నెన్ని
హాహామహాధ్వను లాకసంబ్రదువ । వాహదు లనిని నిల్వక పాఱఁ బాఱి,
నేయుదు గాండీవి నీక నని శకుని । [3]యయుత ఘోటికల సహస్రదంతులను
వేయిరథంబుల విభునాజ్ఞ గొనుచు । నాయెడ నిగుడుచో, నది చూచి క్రీడి

---

1. నొచ్చె. 2. గళిది యీగళిది. 3యయిత ఘోటుల. (మూ)

తొలుతఁ ద్రిగర్తలతోఁ జేయుచున్న । కలహంబు చాలించి ఘను భీముఁ గొనుచు
నిలు మని నిజసేన నిలుపుచుఁ గదిసి । కలన సౌబలు గర్వగతి చూచి యలిగి
వానిఁ దీవ్రపుఁ దూపువాన ముంచినను । సేనల ఎగుల నొంచియుఁ దొంటిభంగి
విచ్చిపోని విధంబు వింతగాఁ జూచి । "యెచ్చట గెల్చిగో యిట్లు వా రుఱక!
కానము చేరువఁ గర్ణాదిభటుల ; । శైనేయుఁ గానము శంకయయ్యెడిని ;
ఉల్లమో ఘోరాగ్ను లుప్పొంగు రణము । చెల్లెఁడు నటునేను జేరెద." ననుచు
నోడ ముంచిన రీతి నొకని నానేన । నూడ నీక నధింప, ద్రునులకి సౌబలుఁడు
దెసచెడి పాఱినఁ దేరు శైనేయ । దెస వెస నడపింప ధృతి నటమున్న
సౌభద్రుఁ జంసిన నరణిఁ గౌరవులు । శోభితయశు శినిసూనుఁ జంపంగఁ
దలఁచి యాతని కేతు దండ రథాశ్వ । ములఁ ద్రుంచి సూతుని మూర్ఛితుఁ జేసి
మిగుల నోనేయఁ చో, మేటి బీభత్సుఁ । డగలించి యటకుఁ జయ్యన నెడసొచ్చి
మునుప సాత్యకి రథంబునకు రాఁదిగిచి । చనులపై నలిగి యమ్ములఁ జడివట్టి
కర్ణు సౌబలుఁ గృపుఁ గౌరవ్యు ద్రోణు । దుర్నిరీక్షములైన తూపుల ముంపఁ
బాఱిగి వారు భూ[1]భాగంబు వణఁక ; । నారూఢి నర్జును నసురారి వొగడె.

అలంబుసుఁడు హైడింబుఁ దాఁకి మడియుట

అప్పు డలంబుసు హైడింబదైత్యు । లొప్పుగాఁ దాఁకుచో, నుగ్రహుంకృతుల
శర ముసల ప్రాస శక్తి ఖడ్గములఁ । గరికళేబరము, ఘనరథాంగములఁ
దరుశిలాతతుల నిద్దఱసైన్యము లును । ధరచలింపఁగఁ గొంతతడవు పోరాడి
ప్రోగులు ।పోగులై పొర్లాడి పడిన । బాగునఁ బడి ఘోరభంగిఁ జచ్చుటయు,
వలమున నీఁటెలవంటి బాణములఁ । దలపడి యప్పుడు దైత్యు లిద్దఱును
రథఘోషముల నంబరంబు చలింప । నృథగాని పూఁపులు [2]విసువని చలము
నుడివోని కినుకలు నుడుగని పసలు । నెడగాని [3]యుజ్జులు నెసఁగ నంతంత
బోరాడి ధనువులు పోయి రథ్యములు । సారథులును ద్రెవ్వి, చలముల నెసఁగి
గరుడసర్పంబులగతి సింహకరుల । కరిణి నింద్రాసురుల్ కైవడిఁ దోప
నచ్చట విపుల బాహాశక్తిఁ బెనఁగి । రచ్చెరు వని తమ్ము నమరులు వొగడ.

---

1. భాగంబు. 2. విడుగని చరులు. 3. యుజ్వల నెసగు యందంద. (మూ)

సరిపోటు నొందుచో సైంధవ యపుడు । ధర నలంబుసుఁ ద్రొక్కి తన్నె భీముఁడు.
త్రొక్కి నరంబులతో వానిశిరము । చిక్కని నెత్తుగు చిప్పిల్లఁ బెఱికెఁ.
తెంచి దుర్యోధను తేరి ముచ్చట్టు । నించితగతిఁ ద్రిప్పి యం దది వైచి
యా రాజు విన నట్టహాసంబు చేసి । ... ...
"కర్ణు నమ్మితి వీవు కర్ణు ని ట్లనిని । నిర్ణ చుంబునఁ గూల్తు నెడచూడు" మనుచు
మాయారథంబెక్కి మారుతికొడుకు । నాయకాసనము హస్తమునఁ గీలించి
రాధేయు వెసఁదాఁకి రౌద్రనారాచ । వేధపుట్టఁగఁ జేసి విలుమన్మ, వాఁడు
పెఱవిల్లుగొని దైత్యు భీకరధనువు । నఱకి గ్రద్ద పతాక నడిమికిఁ దుమువ,
నందంద వ్రేచ్చిన యా దైత్యు మాయ । నెందఱో యోధు లయ్యెడఁ గానవచ్చి
యమ్ములవానలు నటఁ గర్ణుమీఁద । నమ్ములవానలు నడరించి మఱియుఁ
గురుసేనపై నద్రికోటులు గురిసిరి । దిరమేసి ఘనభీతిఁ దెరలె నబ్బలను.
అపుడు కర్ణుఁడు సిల్చి యవయ్యములెల్ల । విపులాస్త్రములఁ ద్రుంచె విభుఁడాత్మమెచ్చ.
నరుఁడయ్యు దానవునకు నట్టువడకి । శరపరంపరల నా సమరోర్వి నింప,
మఱియు నొక్కసుఁ డిల్లి మాయఁపుట్టించి । నెఱి వానితూపులన్నియుఁ [1]వ్రావఁజేసి
యసి గదా శక్తి శూలాదులఁ గురియ, । మసలఁ కాతఁడు నవి మాయతోఁ దునిమి
విరథుఁ జేసిన, వాఁడు వినువీథి కెగసి । గరుడుఁడై నఖములఁ గాడఁ బట్టుటయు
నారూపు దున్న, మహోహియై గవియ । నారూపు దునిమె ధైర్యమునఁ గర్ణుండు.
అసుర వెండియు సింహమై తాఁకఁ దునిమి, । అసుర వెండియు హస్తియై పట్టఁ దునిమి,
కడతేర్పలేక యక్కసుచేఁ దనకుఁ । జెఱు ప్రాప్తి గలదని చెదరెఁ గర్ణుండు.

ఘటోత్కచుఁడు అలాయుధుని మడియించుట

అంత నలాయుధుఁ డను బకానుజుఁడు । పంశంబుతో వచ్చి పతిఁగాంచి మొనకెక్కి
త న్నెతిఁగించుక దర్పించి పలికె: । "నిన్నింకఁ గవ్యంబు సృప, సోకనీను ;
కలశజుఁ గాచెదఁ గర్ణుఁ గాచెదను । గలసేనఁ గాచెద ఘనత్మనై చిమ్ము.
వీరుల మ్రింగుదు కీరి తోయములు । మాగతి నెఱుఁగనే మూ పగవాఁడు!"
అని యనుమతి గాంచి యట్టహాసములు । వినువీథి చించుకి వెస నలాయుధుఁడు

---

1 ద్రోవ (మూ).

తిరమైనగతిఁ గర్ణుతేరి ముచ్చుట్లు । తిరుగుచునేయు దైతేయుని దాఁకె.
అంగరా జంత సహాయ సత్త్వముఁ । బొంగి భీమాదులఁ బొదివి నొప్పించి
భీమ సోమక మత్స్య బీభత్స సకుల । [1]భూ మీపతుల సంతఁ బొరిగొని యప్పుడు
దురముసేయ, సలాయుధుండు హైడింబు । సరిశక్తిఁ దాఁకి యస్త్రములేసి నొంచి
మన సైనికులఁ గూడి మతియు హైడింబుఁ । జెనకి తేరును విల్లుఁ జిద్రుపలు చేసి
శూలంబువాటున శూలించి హృదయ । శూలంబుగా వాయుజున కది చూపి
'పంపుడు కూటికై బకుని మాయున్నఁ । జంపితి విటు నిన్ను సాధింతు' ననుచు
నతనితో నతిరౌద్రమైన రణంబు । దితిజుఁడు చేయుచోఁ, దెలిసి భీమజుఁడు
కవల సోమకుఁ దాఁకి కడఁకతోఁ బెనఁగి । యవలీల రణముసేయఁగ [2]నున్న దైత్య
నసిగదాముసల చక్రాదులఁ దునిమి । యసహాయు విరథు నిరాయుధుఁ జేసి
మాయచే శిలలును మాంసంబుఁ గురియు । నా యత్న మటుమాన్పి యంతట వాని
నసిగొని మెడ ద్రెవ్వనడఁచి యా శిరము । కసి నెత్తురుట్ట నాకసముపైఁ ద్రిప్పి
మున్నటిగతిఁ దెచ్చి మొనటి కౌరవుని । యున్నతరథముపై నునిచి బిట్టార్చి,
" వసుధేశ, యింక నెవ్వని ననిచెదవు? । వెస " నంచు ననిన నిర్విణ్ణుఁడై యతఁడు :
" అక్కట వీఁడింత నఖిల కౌరవులఁ । జక్కాఁడు నీ రాత్రి సందేహమేల!
ధూర్జటి వచ్చెనో తోడు పార్థులకు! । నిర్జరపతి తోడునెగడెనో యిట్లు!
కర్ణుపోటును బెద్ద గాడదు వీని; । దుర్నీతి రణ మేల దొడఁగితి రాత్రి!
కయ్యంపుటలజడిఁ గాసము గురుల । కియ్యాత్మజుల భక్తి యేమని చెప్ప!"
అనునంత రాధేయుఁ డనిఁ బాండవులకుఁ । దన దివ్య కాండ ప్రతాపంబు చూపి
దనుజునిఁ బరిమార్చుతలఁపున మతియు । నినుమిక్కిలై భీము నేయఁ జూచుటయు,
దివినుండి ధాత్రిపైఁ దేరును దాను । బవనపౌత్రుఁడు తోఁచి భయముగా నపుడు
క్రుంగి యదృశ్యుఁడై కొంతసేపునకు । నింగి [3]నీలాభ్రమై నృప, తోనవచ్చి
మెఱుముచు నుఱుముచు మేనినిఁ బిడుగు । లుఱక రాల్చుచు నుండ నొదిగి నీభటులు
' నెప్పు డెవ్వనివిఱ్ఱాద నేమైన పడునో! । తప్ప దీరిప్పుఁ ' డని తలలు దాఁపఁగను,
గొండరాజు చలంబుగొని జగజ్జాలు । గొండజ్వాలును మెండుకొని చాపజ్వాలు
కత్తిజ్వాలును ఘటోత్కచుఁడు నర్పింప । నెత్తులు వగిలియు నేల పాలయ్యె
నడుములు విఱిగియు నఱుకులు వడియుఁ । గడుభీతియైఁ బాఱెఁ గౌరవబలము.

---

1. భూమీశుఁ బొదివి యా బారిదొని. 2. దైత్యవరుని. 3. నీలాగ్రమై, (మూ)

అట్టిచోఁ బాఱక యంగాధిరాజు । దిట్టతనంబున దివి దృష్టి నిలిపి
భూరి మాయామేఘములు విష్వనేయ । ధారుణి దైత్యుండు తలచూపి మఱియుఁ
గర్ణునర్థ్యంబులు గదవేసి చుఱుఁ । గర్ణు డడ్గఱి యంతఁ గౌరవభటులు :
" పరిమార్పుచూ నీనిఁ బగవాయఁ గర్ణ ! । కురుసేన నిలిపితి ఘోరాజి నేఁడు.
నిక్క మాపదలకు నిన్నొడ్డు నృపుఁడు । చక్కఁబెట్టుము వీఁ శౌర్యాభిరామ !
ఇంద్రుఁ డిచ్చినశక్తి యెన్నాళ్ళకింక ! । నింద్రసూతికిఁగదా యీవు దాఁచితిపు !
అతని నెవ్వండెఱుఁగు ! నంతకు నేటి । మృతిదప్పు వీనిపై మీఁటవే శక్తి. "
అనుచుఁ బ్రార్థింప వాఁ డది వినలేక । దనుజుపై వాసవాస్త్రము ప్రయోగింప
నీవల నరుఁ డది యేసెఁ ద్రెవ్వంగ. । భూవర, విను మంతఁబోక కర్ణుండు

ఇంద్రుఁడిచ్చిన శక్తిచేఁ గర్ణుఁడు ఘటోత్కచునిఁ జంపుట

వేఱొక్క తేరెక్కి వెడ వాతి కోల । లాఱేసి గద ద్రుంప నసుగ వెండియును
గదగొని యాతేరు గాలిఁ బోనైచి । యదలించి మఱియు మహాగద నైవ
నొకభంగిఁ ద్రెవ్వనేయుచుఁ గర్ణుఁడాత్మ । " నకట ! వీని వధింప నాశక్తివలెనె !
యింక నింద్రజుగెల్వ నేదిసాధనము ! । శంక లిట్లణఁగునే శత్రుచిత్తములఁ !
వీఁ డర్జునునికంటె వేఱి నేఁ " డనుచు । వాఁడిమి తూఫు జిహ్వాలు గ్రోయుదాని
ఘుము ఘుమధ్వని మింట ఘోషించుదాని । మితుల దృష్టికి ద్రేగైనదానిఁ
దిగిచినైచిన మింట దేదీప్యమాన । మగుచు నాశక్తి లోకాభీలమగుచు
నొక్కట రవిగోటి యుదయించె ననఁగ । నక్కజ మగుచు రా నసుర తలంకి
తప్పివోఁ దలఁచునంతనె వోయి వాని । విప్పై ప్రసయురము ప్రవేశించి శక్తి
వీపున వెడలిన వికృతాస్యుఁ డగుచు । నాపజ్జ నొఱలుచు నట్టిట్టు వడుచు
నుచ్చిళ్ళు నోరనీనుచు నాల్కగఱచి । చచ్చె శక్తియుఁ బోయె శక్రు [1]సన్నిధికి.
అంత నీ సేనలో నార్పులు చెలఁగె ; । కౌంతేయుసేన నాక్రందసంభరితఁగె ;
తగువేడ్కఁ గర్ణునిఁ దనరథంబునకుఁ । దిగిచి కౌఁగిటఁ జేర్చె దేవ, నీ సుతుఁడు. "
అని సంజయుఁడు నల్క నాంబికేయుండు । " దనుజపాలయ్యో గదా యంతశక్తి !
కర్ణుఁడేమిటఁ గెల్వఁ గలవాఁడు పార్థు । వర్ణింప నిది నీలవర్ణయత్నంబు.

1. దీధితికి. (మూ)

బీభత్సు చావు దప్పించు నుపాయ । మీభంగి నొనరించె నేకునవచ్చు?
మునుమున్న యే ముదలంచిన కర్ణుఁ(?) । డనిమొన నరువైవఁ డయ్యె నీశక్తి.
నిది రాజు మఱచిన నేమి నీవైనఁ । గదిసి చెప్పవు దీనిఁ గర్ణునితోడ.
చెప్పినఁ గొంత యీ చేటుపాటునకుఁ । దప్పరే ప్రజలు రాధాసూను వలన!"
అన విని సంజయుఁ డారాజుఁ బలికెఁ: । మనుజేంద్ర, యిచ్చట మాపటిపూట
నిందఱుఁ [1]జెప్పరు 'రీశక్తి నింద్ర । నందనుఁ గూల్చు కర్ణా', యని చాటి.
అతఁడును "త్రోవగదా! చూచుకొందఁ । [2]మతఁ డెంత!" యనుఁ గాని యాజిలోమఱచు.
"హరిఁ [3]జంపు మతఁడున్న నర్జునుమృతియు । ధరవృథా" యఁదు రాతఁడు [4]వినిమఱచు.
ఏ వింటి సాత్యకి యీ వెడ్డినట్లు । గోవిందు నడుగ నగ్గోవిందుఁ డనియె:
"కౌరవార్థముగ నక్కర్ణుఁ డీ శక్తిఁ । బోరనర్జునుమీఁదఁ బూన్పఁగ నచ్చు;
ఏమఱపింతు; మీరెల్ల నైనేయ! । యీమహేంద్రకుమారుఁ డగుదురా నాకు!"
అనియెఁ గావున మాకు నాజిలో మఱపు । లొనరించెఁ గథచందమూర్వీశ, వినుము.
ఆరీతి దైత్యుండు హతుఁడైన నలరి । శౌరి యర్జునువీపు చఱచి నవ్వఁగను
ఆకులమతి నున్నయతఁ డాడె నతని: । "నీకు శోకపువేళ నీతియే యులర!
లోకనాటకము నాలోకింతు." వనిన । నా కేశసుతుఁ జూచి నారాయణుండు:
"చక్రగాండీవముల్ సాధింపలేని । యీ క్రూరసాధనం బిలఁ గర్ణుచేత
నుండ నే నిను నమ్మకుండితి; నదియుఁ । జండదైత్యార్థమై సమయఁ బొంగితిని.
ఏ నీకుఁ గలిగియు నీశుచే నస్త్ర । దాన మందియుఁ గడుఁ దగుజోదవయ్యు
వృథ యిది కర్ణుచే వెలుఁగొందునేని; । రథిచంద్ర, మిమ్ము ధర్మమె తలగాచె.
దివిజేంద్రుఁ డర్థించి దినకరాత్మజుని । కవచకుండలములు [5]గమిచియోవుటను
అనఘు, కర్ణుని మర్త్యుఁడనవచ్చుఁ గాక । యనిమిషుండును గాఁడొ యది విచారింపు.
ఆ కడ శిశుపాలు నా జరాసంధు । నేకలవ్యుని నేల యేన చంపితిని?
నేటిచో వారు దీనికి వత్తురేని । గాటమా నని సుమీ కవ్వడీ, యెఱుఁగు."
అనునంత ధర్మజుఁ డశ్రులు రాలఁ । దనయు శోకంబున ధనువటువెట్టి
పరవశుఁడై వ్రాలఁ బాఱి కృష్ణుండు । తిరముగా కొనఁ బట్టి దీనత డెలిసి
"యేమిమామహారాజ! యీధైర్యహాని! । నీమోపుదలఁపవు నీకిట్లు దగునె!

---

1. జంపుదు. 2. మతఁడంత. 3. జప్పనత. 4. వీని. 5. కపుఱు. (మూ)

తేరు మడంపుము దీనభావంబు । మాగుతి నగపాక్ష మనికిత తగునె!"
అనిన నాతనితోడ నధిపతి కొంత । దనుజుని భక్తిచందము గొనియాడి
"వీనిఁజంపినకర్ణు వేపోయి త్రుంతుఁ । బోనిమ్మ్ల నన్ను నాపోలెన్నఁటికిని?
నిన్నను నేఁడు వీనికిఁ బూనినచ్చి । యన్నిట మనకు ద్రోహయ్యె ద్రోణుండు;
ఇతని నేఁడు వధింప నే భీముఁ బనుతు; । శ్రుతిచోరహర, మమ్ముఁ జూడు మీవేళ."
అని సంకు ద్రొయించి యతనికెకదలి । వనమాలి తేరెక్కివచ్చి యత్తెఱఁగు
హరిసూనునకుఁ జెప్పెనంతలో వ్యాసుఁ । డఱ్ఱతోవ నడ్డమై యమసూతిఁ బలికె:
"ఓకుమారక, నీకునొంటిఁ బోదగదు; । జోకఁగూడుము గల్లు సులభమై జయము.
వగవకు మీక్రీడి వాసవుశక్తిఁ । దెగెనని నోర్తువా! ధృతిచెడ, మఱియు
నేటికేనవనాఁడు నిఖలరాజ్యంబు । వాటమై మిముఁ జేరు వాలాయ మెఱుఁగు."
అని యుపదేశించి యతఁడు వోవుటయుఁ । దనుఁగది శాంతుఁడై ధర్మరా జపుడు
కాలాగి యోధవర్గమునెల్లఁ జూచి । చాలఁ బ్రేమమున ధృష్టద్యుమ్నుఁ బలికె:
"ఆచార్యవధకునై యగ్నికుండమునఁ । దోచిన యోధవు ద్రుపదకుమార!
ఈవు శిఖండియు నేము చూడంగ । నావీరుఁ దునుమాడుఁ డది నాకు హితవు."
అనిపల్కి మఱి భీమసర్జునుఁ గవల । శినిపౌత్రు వెండియు సేనాధిపతుల
గురువధార్థము వేఁడుకొనిన నందఱును । గురునకుఁ గడఁగ, నగ్గురుని సేనలును
గన్నెతెంగి రణోర్వీ గలయఁ బర్వుటయు । నెన్న నక్కజమయ్యె నిరువాగురణము.
అల్లి కాయలను వ్రేట్లాడిన యట్లు । జల్లుగా వెస నస్త్ర చయములఁ బోరి
తెగుగతి చూచి చింతించెఁ బద్మజుఁడు । మగ పోడి మానెఁడమ్మక పోవదనుచు.
అట్లు భోరాడి బాహాశక్తు లెడలి । పట్టిన తూఁగున భటులిందు నందు
వ్రాలుచుఁ బోట్లాడు నరుస తప్పుచును । దూలుచుఁ దేలుచుఁ దూపు మార్చుచును
ఆఁకలి వీరున ట్లస్త్ర వేదనలుఁ । జీకాకు వఱుప వీక్షించి యర్జునుఁడు
ఉభయసేనలు విన నొకనీతిఁ జెప్పె । "సుభటులారా, వినుండు [1]చొక్కు-మడ్డుపడు
చంద్రోదయము దాఁక శ్రమహరించుకొంద; । మింద్రియపాటవం బిటుగాని లేదు."
అనిన నర్జునుమాట కందఱు నలరి । మనసుల దీవించి మంత్రిసమ్మతుల
నట్టిట్టు మెఱయ నయ్యాజికిఁ దప్పి । గుట్టు విప్పక నిల్చి కూర్కఁ జొచ్చినను,
తలలింత వ్రాల్చి కందములు విదల్చి । చెలఁగి హేపాధ్వని చేసె నశ్వములు;

---

1. చొప్ప (మూ).

కటములు కదలించి కరశాఖ లెత్తి । చటుల నిశ్వాస ఘోషముచేసెఁ గరులు ;
సతుల చన్నులరతిశ్రాంతాత్ము లొఱగు । గతి వీరులొఱగిరి కరికుంభములను
అప్పు డొప్పినదయ్యె నయ్యంధకార । మప్పోఁజులకు నిల్వ నను విచ్చెఁ గాన.
కొనియాడఁ బట్టైన కొంతసేపునకు । మనుమల [1]మేను నిమ్రఁగ వచ్చెననఁగ
నని డస్సిపడిన దేవాంశులక్కెల్ల । నెనయ సుధాధార లీవచ్చె ననఁగఁ
గువలయఁబుల మందు ఘుటికయుఁ బోలె । నివురు వెట్టిన [2]పాంథ హృదయాగ్నిఁ బోలె
బహుచకోరక తపఃఫలమును బోలె । మహిఁ బూర్వగిరి విద్రుమపులతఁ బోలె
(గొనకొని సకల దిక్కులవెలిఁగింపఁ । గనుపట్టె నంతఁ జుక్కలఱేఁడు మింట.
కురుకులేశ్వరుఁ డంత గురుఁ జేరవచ్చి) । " గురుఁడ, నీశ్వరశక్తి గొనిగూడునరుఁడు ;
వలెనన్న గెలుతువు వాసవాదులను ; । దలపోయఁ బాండునందనులు నీకెంత !
తగుశిష్యుఁడని నీవు ధనశాస్త్ర మిూఁదఁ । దెగువకుఁజొర[3] వింఁక దెగుట వారెట్లు ?
నడుమ వారికిఁగాక నాకును గాక । సుడివడు గతినుంటఁ జూడఁ బాతకము.
చెప్పెదు జరపనచాలవుగాక. । ఇప్పుడే తగునేన లిచ్చెదఁ గొంచు
నేవైరితతినైన నేర్పుడఁ దాఁకి । నీవు వధింపుము నిల్తు నే నిచట.
కలరు దుశ్శాసన కర్ణ సౌబలులు । తలఁప నా. " కనిన నాతఁడు నవ్వి పలికె :
" ఇట్టైన గెలుచుట కేమి సందియము ! । నెట్టన నేఁబోదు నీ చెప్పినట్లు.
కుడిచితి కట్టితి కుతలమేలితివి । నడవవే నిర్భీతి ; నాకింత లేదు.
పోరితి నేను నాభుజశక్తి కొలఁది । వారి ధర్మబలంబు వధియింపనీదు.
తలఁప మీరందఱు దైవోపహతులు । పలుకుల వేఁడికిఁ బనియేమి వెట్టి ! "
అనుచుఁ బొంచాలుర కాది కొనంగ, । విను కౌరవుఁడు పాండవేయుల కుతికె
వేగంబు మదిఁబొడమిన వేళగాన । లాగైనయుభయ బలంబులు దెలిసి
ప్రాణవంచనలేక పైకొన్న రణము । రేణువ నిగిడి దర్శింప [4]నీదయ్యె.
కలహంబులోపలఁ గౌరవేశ్వరుఁడు । లలిఁ బాండవాస్త్రములకు నోర్చియేసె.
గురునిచేఁ బొంచాలకులుల నేగియును । నరునిచే గురునిసైన్యముల నేగియును
జూడ నక్కజమును జోద్యంబు నయ్యె " । వీడాడె గురునర విలువిద్య లనఁగ.

---

1. మేలు. 2. పాద. 3. వీవు దిరుగుట యెట్లు. 4. నిండయ్యె. (మూ)

ద్రోణుఁడు విరాటద్రుపదుల సంహరించుట

అత్తఱిఁ దూర్పెఱ్ఱనగుచు వచ్చుటయు । నుత్తరంబుగ ద్రోణుఁ డొక్కింత దోలి
'యింతటినుండి నన్నెదిరించు బంటు । కొంతేయసేనలోఁ గలఁడొకో యిభుఁడు ?
కలిగిన నే తెంచుఁగా' కని పిలువఁ । బలుకకా సేనయు భయమునందు చోట
ద్రుపద విరాటులతోన కేకయులు । గ్రుపదసుత్తులు సాత్వతుఁడును సాహసమున
సేనలఁ గూడి యా సేనాధినాథు । నానెలవునకేగి యాక్రమించుటయు,
వాఁడి యంతంతకు వర్ధిల్ల నతఁడు । వాఁడు వీఁడనరాని వ్రయ్యలు గాఁగ
బలములఁ జెండియుఁ బొంచాలసుతుల । సలమి యింద్రసిఘ్ని కినిపి వేగమున
నుగ్రాస్త్రములఁ గేకయులఁ బోరి[1]కెడపి । యుగ్రత ద్రుపదుపై నిరొత్తుక నడవ,
నతఁడు కొండలఁ ద్రెంచునంత బాణముల । శత సహస్రాధిక సంఖ్యల నేయ,
నర్ధచంద్రాకృతి నలరు బాణంబు । వర్ధమాన క్రోధి వానిపై నేసి
పాండవయోధులు భయమంది చూడఁ । గుండలంబులతోడఁ గూల్చెఁ దచ్ఛిరము.
విరటుండు నప్పు డవ్వీరునిఁ దాకి । శరరయంబులఁ గొంతచలముఁ బెనఁగ
వననిధిఁ గలయు ప్రవాహంబె పోలెఁ । దనులీల నడఁగె నాతఁడు రణాంబుధిని.
ఆ తేరు దండి యోధావళిఁ జంప । శ్వేతుండు ద్రోణునిఁ జిచ్చుగాఁ జూచి
" వీని నిప్పుడ ద్రుంతు విడిచితినేని । యేను గులంబున కెడయైనవాఁడ
నడ్డంబురాకుఁ డీరందఱు. " ననుచు । శిస్డ్డినగతిఁ బక్షియును బోలెఁ గడఁగి
భటులతో ద్రోణునిపైఁ బడునంత । నటఁ బోయి దుర్యోధనాదియోధులును
నడుమఁ జొచ్చిరి ; మఱి నరుఁడు వారలను । దొడరఁగ సైన్యంబుతోఁ దుములంబుచేసె.
అంత సూర్యోదయంబయ్యె నయ్యినను । అంత నా నృపులు కాల్యక్రియల దీర్చి
యాఁకలి [4]కేయింటయలజడి నిద్ర । తాఁకిన బాణవేదనలు నీర్వాట్లు
ముడిపడ బలము పెన్మొనగట్టఁ ద్రోలి । నడపింప మఱియు రణంబుప్పతిల్లె.
అందు రారాజుతో నన్నకులునకు । నందంద కిర్ణతో ననిలసూనునకు
నల దుస్సనేనుతో నకులానుజునకుఁ । గలశసంభవుతోడఁ గసికేతనునకు
ననియయ్యె ; నపుడు ద్రోణార్జునరణము । వినఁ జూడఁ గ్రొత్తయై వివిధమార్గముల
వెనుక కయ్యములెల్ల వెలరానిపాటి । ... ...

---

1. గడఁగి. 2. నొత్తిక. 3. నొడ్డినగతి. 4. యేయింటి. (మూ)

రామభీష్మాల సంగరము మఱపించె. । (భూమిరాశ, యేమిచెప్పుదు నట్టివేళ)
నిడివికిఁ జొచ్చి సైనికులంత నొడిగి । యెడలు చొచ్చి పెనంగ నెడ (తెవ్వెఁగాని(?)
అట్టిసందడిఁ గన్నుఁ డనిలజసూతు । మట్టు పాటగు మూర్ఛ మునుఁగ నేయుటయు
గదగొని భీముండు కర్ణుని నేయ । నది లీలఁ గాలదండాగాగమగుచు
వే నచ్చుచోఁ, జూచి వెఱచి కర్ణుండు । పోవఁ దత్సేనలఁ బొడిచేసె గదయు.
శ్వేతుండు గనలు నీ సేనాధినాథు । ప్రౌఢిఁ దాకిరి వారిఁ ఒఱపె ద్రోణుఁడును.
సాత్యకిఁ దలపడి సర్వకేతనుఁడు । సత్యంతమును నొచ్చె సాత్యకుఁడును నొచ్చె.
అంతఁ బాండవసేన హాహణుఁడ బడక । కొంతేయసుఖ్ఖుని కడఁక నెక్కినను
గరళాగ్ని కెదిరిన కఱుకంఠుఁ బోలెఁ । గురుసాజు తనసేనఁ గొలిపి యెదిర్చె.
ఎక్కడ నెదిగె వాఁడెందుండె నధిప! । యక్కడ నంతకయ్యము వానికొదవు.
అట్టిచో మధ్యాహ్నమగుటయు గురుఁడు । పట్టిపల్లార్పక పాంచాలపతుల
యెత్తుగుత్త కొనంగ నీక్షించి యతని । యత్నకోలు నుతించి యట ధర్మరాజు
తమకును సిదియపో తరువాయనంగ । యమసూతి భయమంద హరి యాత్మనెఱిఁగి
యరదంబుఁ గదియించి యారాజుఁ బలికె: । “ గురుపయోనిధి వెల్లిగొన నోర్వఁదాదు;
మాపటి కెందఱు మడపునో తెలియ; । దోపినఁ దెగటార్పుఁ డొకయుక్తి గలదు
‘ కూలె నశ్వత్థామ ఘోరాజి ’ ననుచు । మీలోన నొక్కఁ డమ్మేటికిఁ జెప్పుఁ
గడునమ్మి పుత్రశోకమున విల్లతఁడు । విడుచు నప్పుడు చంప వెరవగు. ” ననిన
[1]గవ్వడి కొడఁబాటు గాకుండెఁ బలుకు; । నివ్వెఱపడి రాజు నిట్టూర్పు పుచ్చె.
అంత నశ్వత్థామ యనఁగ నేపాళ । దంతి నొక్కెఁడ వాయుశిశనయుండు గూల్చి
యొయ్యన గురుఁజేరి యుద్దండవృత్తి । ‘ నయ్య, యశ్వత్థామ హతుఁడయ్యె ’ ననఁగ
నాతఁడు బిట్టుల్కి ‘ హాసుత! ’ యనుచుఁ । జేతిచాపము కొంత శిథిలత నొంద
మారుతిమాట నమ్మక విచారించి । “ ఏరీతి నిశఁడీల్లు నిశ్వరాంశజుఁడు!
నేచినాఁడే నేర్పు నిఖలాస్త్రవిద్య! । చూచినాఁ డాహవక్షోణులు చొచ్చి;
యిందెవ్వఁ డతనికి నెదురైనజోదు! । పొందుమాలినయట్టి బొంకులే!” లనుచుఁ
దెలిసి ధృష్టద్యుమ్ను తేరికి నడచి । బలము లాతని కడ్డపడుచోటఁ గదిసి
పాంచాలరథికు లిర్వదివేలు చనియ । నంచితగతిఁ గరులన్నియ మడియ
నంత మత్స్యబలంబు నైదువేలడఁగ । నంతకంటెను బెక్కు హాయదంతు లీల్గ

---

1. నప్పటి. 2. జుండును. (మూ)

నారాచవర్షంబు నలువంకఁ గురిసి । ఘోరాత్ముఁడై రాచగుంపుల కుఱుక
నతనికి నప్తసంయము లడ్డమురిగి । "క్షితిదేవుఁడవు ద్రోణ! చింతించుకులము;
వేద వేదాంగాది విద్యలు నెఱిఁగి । కోదండమిద్య కెక్కుటు నీకుఁ దగునె!
వృద్ధుండ వెరుబది వర్షముల్ నీకు(?) । సిద్ధర్మ మిటమూసి యేతెమ్ము దివికి."
అని కానరాక తారడగిన గురుఁడు । మసమసు భీముని మూఁట దలంచి
భీతియుఁ బ్రీతియు బెరయఁ గుమారు । నాతఁడు భూముల సరసి కానకఁగు
'బొంకనొల్లని ధర్మపుత్రుచేఁ గాని । యింకఁ బుత్రుని వార్త యెఱుఁగ రా' దనుచు
నరదంబు దోలించి యాఁతనిఁ గదిసి । గురుఁడు డాత్మసందనకుశల మడ్గుటయుఁ
బలుక నేరకయున్న పాండవాగ్రజుని । జలజాక్షభీములు చయ్యన గదిసి

అశ్వత్థామహతుఁడైనట్లు కృష్ణాదులు ధర్మజుచేబొంకాడించుట

చింతింపనేల యీ సేనాధినాథుఁ । డింతటఁ బడకున్న నేది నీబదుకు?
కాదని గురునకుఁ గా రాజ్యకాంక్ష । గాదని విడువు సుఖింబబ్బు." ననిన
కల్లకు మాటయెక్కక మాటతోడ । నుల్లాడ నృపుఁ బల్కె మతియు మాధవుఁడు:
"ఏలధర్మజ, మమ్ము నితని గొప్పింప? । మాలాయమున బొంకవలె నేఁడు నీవు;
భయవేళ బొంకినఁ బాపంబు లేదు; । జయసిద్ధి యిటు గానఁ జాలదు నీకుఁ
జేయఁగడఁగి వృథ నేయు నేఁ." డనిన । వాయుసూతి యుఁ బల్కె వసుధేశుతోడ:
"వారణంబొకటి యశ్వత్థామ యనుఁగ । ఘోరాజి నాచేతఁ గూలిన నేను
నాచార్యునకు దఁ తియనఁగ యీ వార్త । సూచింప నతఁడు నాసుద్ది నమ్మకయు,
నిను నడ్గుచున్నాఁడు నీవును దంతి । మనుజుని నిడుకొని మాట యిట్లాడు.
హరిగల్గ మనకు దోషాదోషచింత । కురువంశ్య, లే." దన్నఁ గొంకుచు నతఁడు
సరి నసత్య భయంబు సమరభయంబు । నిరువంక దివియంగ నిటు తొట్రువడుచు
ద్రోణునితోఁ బల్కె 'దురములోపలను । ... ...
హతుఁడయ్యె మతియు నశ్వత్థాను' యనుమ । నాతతధ్వని నాడి యట్లని వెనుక
'ననుపమగజ' మున నప్పిన్న పూట । వినికి ద్రోణుఁడు భీతి విల్లట్లు విడిచి
భూమికి మిన్నెత్తుపోడవున నచ్చు । నేమపురథమందు నిశ్శంకఁ గ్రుంగి
పుత్రశోకాంధుఁడై బుద్ధిలోఁ బొంమ । పుత్రనిరోధ మున్నపుడు చక్కఁవిడిచి,

శత్రుని నెమకు ధృష్టద్యుమ్నుఁ డనియు । నా త్రాణ మా గర్వ మా కళ దొఱఁగి
సంకోచితాంగుఁడై చాల నిశ్చేష్టఁ । సుంకణంగిన కాంతి సూర్యుండు వోలె
హానిఁ గంఠంబంటి సణఁగుచునుండి । ఖరమరీచులఁ బొల్పు గరళాగ్ని పోలె,
నడఁగె నశ్వత్థామ యన్నమాత్రమున । జడమైన విషనీలసర్పంబె పోలెఁ
జేతికి లోనైనఁ జేర శ్వేతుండు । తాత, రా యని పోయి ధట్టించి తాఁకి
ద్రోణవధార్థమై యోచించినతలఁపు । [1]క్షోణీశు నెదుటనుగా సుచిరయత్నమున
సమ్మన్నలేయఁగాఁ జూచి యతఁడు కోపాగ్ని । నిమ్ములఁ జరిమి యయ్యోధుఁడై సరిపుల
దివ్యాస్త్రములఁ ద్రుంపఁ దివిరెఁ; దివురుటయు । దివ్యాస్త్రములు తమ తెగకు రాకున్నఁ
బగనొంది కోర్వక ప్రకృతి బాణముల । జగముల కతిభీతి జనియింప నేయ
నతనితూపులఁ ద్రెవ్వె హాతనుయ్యో విల్లు; । నతని సూతుఁడుగూలె; హయములు నీఱయ్యె;
నరదము నీఱయ్యె; [2]నడిమీఁదాల మడఁగె; । మురుకిరీటము రాలె; నొడలిజో డూడె;
నుదరు నారసమును నొగిదూఱి పాఱ । గద వాఁడు వైచె నక్కలశసంభవుని.
వైచిన గద ద్రుంచి వాఁడంత మఱియు । వైచిన శక్తియు వడిఁ ద్రుంచె గురుఁడు.
చలమున నంతలో జడియక వాఁడు । పలకయు వాలును బట్టుక కవిసి
యాచార్యుసూతు గాత్రములఁ జెండాడ । నాచార్యుఁడును వాని యసి ద్రెవ్వనేయ
నింతట వాయుజుఁ డేతెంచి శ్వేతు । నెంతయు దవ్వుగా నీడ్చుక తొలఁగఁ,
[3]దొలఁగఁగలో పొమ్మని ద్రుపదజుఁ డరుగఁ, । గలఁగిన మనముతోఁ గ్రమ్మఱ గురుఁడు
నాల్గునాళ్ళును నొకనాఁటి రాత్రియును । నాల్గైన లేవనాఁడు నాడికలు
చేసితి [4]నెఱసితి సేనాధిపత్య । మీసంగరమునందు నే నెసఁగి యట్లరుల
వెసనిటు పదియొక్క వేయుట్టలాడఁ । గసిమసంగితి నింకఁ గయ్యంబు చాలు."
నని శాంతివాటించి యస్త్రంబు విడిచి । మునివృత్తిమై వీరముఖ్యులఁ జూచి,
"ఓకృప! యోకర్ణ! యోకృతవర్మ! । యోకౌరవేంద్ర! నా యోపినట్లైను
బోరితి నిఁకఁ జాలుఁ బుణ్యలోకములు । గోరితిఁ బోయెదఁ గుశలత నేను."
అని పల్కి రథముపై నరఁడు గూర్చుండి । కనుదోయి మోడ్చి యోగప్రభావమున
నీరు నీరున [illegible] మారుతము । [illegible]తమ్మును మహిమహిఁ గూడినట్లు
వర కృప వాఁడె ధర్మనందనులెల్లఁ । బరికింపఁగా ముక్తి పదమునఁ జెందె.

1. క్షోణికి. 2. నడిమిసుడంగా. 3. తొలఁగఁ బొమ్మనియను. 4. పెఱికితి. (మూ)

ధృష్టద్యుమ్నుఁడు మృతుఁడైన ద్రోణుకంఠము నుత్తరించుట

శ్వేతుఁడప్పుడు నాలు చేత ధరించి । యాతని రథమున కలవొప్ప దాఁటి
హాహారవంబు సైన్యములెల్లఁ జేయ । నా హంత గురుసుతత్తమాంగంబు నట్టి
మును నెనుబదియేండ్లమునుల గురుండు । చనవని యాధర్మ శిక్రజులాఁగ
వంచిన కంఠంబు నాలుగఁ దఱిగి । యించుక దయలేక యిలఁ బడవైచి
యట్ట యావల త్రోచి యార్చినఁ బగిలి । భుట్టుగుండెల సంతఁ గుసుమేన పఱచె.
వారిపైఁ బాండవవాహిని తెఱుమఁ । దేరికి మగుడ నే తెంచె శ్వేతుండు.
అంత దుర్యోధనుఁ డాచార్యనధకు । నెంతయు భీతుఁడై : " యిఁక నేదిగిక్క్ !
పోయె నాధారమై పోయెఁ దివాఁడు ; । నాయత్న మేటికి సయములే దెందు !
పోదము పోయిన పోకున !" యనుచు । నాఁడెన మంత్రిసహాయుఁడై కదలి
గొడుగులు బడగలుఁ గుంభినిఁ బడఁగ । దడగొని పచ్చుచో ద్రౌణి వీక్షించి
యావల నొకచోట సనిసేయుచుండి । వేవేగ నే తెంచి విభుఁ గాంచి పలికె:
" కోదండపాణియై గురుఁడు ప్రాణమున । నాఁడెన సరిసేన లణఁగింపుచుండ
నేటికిఁ బాఱెన ? భీమయ్యో జెప్పుఁడ ! । మీకొద సలుపుఁడు మీభయంబెల్ల ;
అతనికి నేమయా ! యగిచెప్పుఁ." డనినఁ । బతి చెప్పలేనిచో బలికెఁ గర్ణుండు :
" గురునిచందము వినఁగోరెదు వినుము ; । గురుఁడు పాంచాలురఁ గూల్చుకోపమున
జనుదెంచె ; భీముఁ ' డశ్వత్థామ చచ్చె ' । నని యొక దంతిచా నతనికిఁ జెప్ప
నమ్మక మది ధర్మనందను ద్రోణుఁ । డమ్మాట యడిగిన, సతఁడు నేరుపున
' నణఁగె నశ్వత్థాము ' యని వినవాడి । కడుఁబిన్న యొలుఁగునఁ ' గరిసుమీ ' యనెను.
అది వినకతఁడు ' హాహా పుత్ర ! ' యనుచు । మొదలిటి మాటకు మ్రొగ్గి విల్విడిచి
నవయోగమహిమఁ ద్రౌణంబులు విడువ । శవమునకడరి ధృష్టద్యుమ్నుఁ డతని
తలవట్టి తివిచి కంధర మసిధార । నలిఁ గోసె ధర్మజనరులు వారింప.
వినుమిది కతముగా వీఁగితి మేము । జనకుని వెదక నెచ్చటికేఁగెదీవు ? "
అనిన మూర్ఛమునింగి యాశాండు వ్రాలి । తను రాజు తెలుప నెంతయుఁ దడవునకుఁ
దెలిసి కన్నులఁ గోపదీపాగ్ని లొలుకఁ । జలజాక్షు యత్న మీసకలంబు ననుచు
నధిపతి నీక్షించి " యక్కటా ! గురుఁడు । విధిశంబున మేను విముచుఁగాకేమి
తలయెట్లు ద్రుపదసందనుఁడు తాఁ గోసె ; । తలపోయఁడయ్యెఁగదా యని నన్ను !

నాకుఁగా నతఁడు ప్రాణము లిచ్చియుండ । నాకృతి నేనేల యతనిన్నికై చావ.
గురువధార్థంబుగాఁ గొడుకనై యేను । ధరఁబుట్ట నేటికిఁ దప్పెఁ గార్యంబు.
పార్థివ, వినుము నాపట్టిన ప్రతిన ; । పార్థుల సిదె పోయి భజించువాఁడ.
నరనాథ, నేఁ బదినాళ్ళలోపలను । అరులఁ జంపెదనని చూడనే నాఁడు !
అదియెల్ల నిజముగా నసృతంబు వలికి । బ్రబుకఁ జూచినరాజుఁ బట్టి నిర్జింతు.

అశ్వత్థామ పూనిక్కవలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట

మున్ను మాద్రోణుండు మురవైరిఁగూర్చి । పన్నుగా ఘోరతపం బాచరించి
యతనిచే నారాయణాస్త్రంబు గాంచె ; । ధృతి నాకు నతఁడుపదేశించినాఁడు
అట్టి నారాయణాస్త్రాగ్నిచే సిపుడు । నెట్టన రిపుకోటి నీఁదు గావింతు
ర." మ్మని రథమెక్కి రారాజుఁ గొనుచు । వాఁడున్మని కర్ణాది యోధులేతేర
భయద భేరీ శంఖ పటహాదితూర్య । హయ హేషితధ్వని నంబరంబద్రువఁ
దను జూచి గురుఁడీల్గు దగయెల్ల నణఁగి । ఘనసేనలార్చుచుఁ గదిసి యేతేరఁ
దిరిగి యెక్కెఁ, నటన్న ధృతరాష్ట్రుఁడనియె : । " అరయ సంజయ, యిది యాశ్చర్యకరము
ఆరీతిఁ దిరిగిన నచటి కౌంతేయు । లేరీతి వర్తించి రెఱిఁగింపు." మనిన
నతని కిట్లనిచెప్పె నవనీశ, యిట్లు । ధృతమతి ద్రౌణి వే తిరిగి యెక్కుటయు,
నచటఁ బాండుకుమారు లంతఱుఁ గూడి । ప్రచుర సన్నాహ మేర్పడి యుండునంత,
నంతలో ధర్మజుఁ డర్జునుఁ బిలిచె : । " ఎంతయుఁ గడుఁ జిత్రమిదె చూడు క్రీడి!
యింతకుమును గురుఁ డీల్గిన భీతి । నంతఁ బాటినయట్టి యఖిలకౌరవులు
నిలయును నింగియు నేకమై యద్రువఁ । జెలఁగి యార్చుచు వారిసేన లుబ్బొంగ
వేవచ్చుచున్నారు ; వెండియు వీర । లే విచారముచేసి యిటకు వచ్చెదరొ !
కాదేని గురునసంగతిఁ జంపిరనుచు । నాదివస్పతి వీరినటఁ గూడినాఁడొ !
ఏమి కారణము నాకెఱిఁగింపు." మనిన । నామహీపతితోడ సర్జునుఁ డనియె :
" సన్యస్తశరుఁడైన చాపజ్ఞుమరణ । మన్యాయ మని పిని యతని నందనుఁడు
త్రుంతు వధింతుఁ దుత్తుమురుగా ననుచుఁ । గొంతేయ విభులపైఁ గడుసల్గినాఁడు.
జనియించు వేళ నుచ్చైశ్శ్రవలీల । ఘనుఁడు ఘోషింపఁ దత్కారణమ్ముసను
అతని నశ్వత్థామయనిరి గీర్వాణు । లతఁడుసుమీ యిప్పుడరుదెంచు నాఁడు."
అని వెండియును బల్కు : " నకట నీ మాటఁ । దనయుని చావు తథ్యంబుగా నమ్మెఁ.

అనృత దోషము వచ్చె నపకీర్తి పచ్చెఁ । జనఁడని కొంత విచారింపవైతి.
అదియును గాక నిరాయుధు విప్రు । నగ్ను ముని నృద్ధు నాచార్య యోగాధ్యు
వలదు హా మాను శవ బు ద్రుంపఁగ । వలదని యేనెంత వారింప వినక
యతని ముందల నట్టి యసిఁ ద్రెవ్వనేసె । నతిపాపకర్ముఁ డీ యగ్నికుండజుఁడు."
అని పల్కుచుండంగ నంతఁ బొంచాల । తనయుఁడు ధవళాశ్వుఁ దప్పక చూచి,
"యనఘ, ద్రోణుని విప్రుఁడని పల్కితీవు । నిను విప్రుఁడే! రాజవిధ్వంసకుఁడు!
మా తండ్రిమీఁద నుమ్మలికమ్ముఁ జేసి । బ్రౌఁతిఁ జంపెడువాఁడు పగవాఁడు గాఁడె!
అతనిఁ జంపఁగఁ గాదె యగ్ని వెల్వడితి; । నితరునిభంగి నీ విట్లాడఁ దగునె!
మతమెప్ప నీ పితామహుఁడైన భీష్ముఁ । హతుఁ జేయువే! నిన్ను నాడము గాక."
అనిన నర్జునుఁడు బొప్పాకులుఁ డగుచు । ననఘుఁ డన్లేమియు ననరాదు గాన
నూరకయుండె సిట్టూర్పులు నిగుడ । నీ రూపమున ఓంతయేటికి ననుచు.

ద్రోణపరిభవంబునకు సాత్యకి ధృష్టద్యుమ్ను నధిక్షేపించుట

అపుడు సాత్యకి ద్రుపదాత్మజుఁ బలికెఁ: । "ఇపుడు నీవిట్లాడితేమిరా యోరి?
నీజిహ్వ గోయుదు నిక్కంబు ధర్మ । రాజు సన్నిధి గాన బ్రదికిపోయితివి.
గాంగేయు నట్లు శిఖండియే తునిమె; । సంగతియే క్రీడి చంపినాఁడనుట!
నోడివెదవే నిన్ను నోరు ప్రేయింతుఁ । దొడిఁబడ." ననుటయు ద్రుపదనందనుఁడు:
"వీలప్రేలెదురా! సహించిన నెఱుఁగ । వేల త్రుళ్ళెదు నిన్ను నెఱుఁగనా యోరి?
నీ ఓమ్ము త్రొక్కిన సింహోగరతుని । భూరిశ్రవుని నీవు పోరిగొనవైతె?
అలిగి నన్నంక నేమాడిన నిన్ను । దల ద్రెవ్వ నేయుదుఁ దథ్య మీపలుకు.
అదె వచ్చెఁ గురుబలం బొహళతి గొనఁగ । నదయాత్మ, కూడి రమ్మా పోదమందు."
అనిన శైనేయుఁ డుగ్రాకారుఁ డగుచు । ఘనరథంబపుఁ దిగ్గన డిగ్గనుఱికి
కాలాగ్నికరణి నాల్కలు గ్రోయుచున్న । వాలు చే నమరించి వసుధ గ్రక్కదల
శ్వేతునకై పోవ, వీక్షించి వాయు । సూతుఁ డంతట నెడసొచ్చి పోనీక
తనలావుకలిమి నాశను నిల్పఁబట్టి । పెనుపుగా రోజుచుఁ బెనఁగు శైనేయు
శాంతునిఁ జేయ ధృష్టద్యుమ్నుఁ డనియె: । "కొంతేయ, విడువిడు కడఁగి రానిమ్ము;
నీచేత నిలువంగ నేరఁ డీ వేళ; । నాచేతఁ గాని మానఁడు గర్వమహిమ."

[illegible] కృష్ణ ధర్మాత్మజార్జునులు । చనుదెంచి వారల శాంతులఁ జేయ
[illegible] నియతులై సేన । నజిత మహావ్యూహమై యుండఁ బన్ని
తాఁకి పటహ ఘణంఘణ ధ్వాన । మాకాశ పథమెల్ల నాక్రమింపఁగను.
అప్పుడు గుణారావ మంతఁ గల్పాంత । కుపిత ధనుర్ధర కృష్ణుని బోలె (?)
పార్థివులకు నల్గు భార్గవుఁ బోలెఁ । బార్థులకెల్లఁ గుంభజతనూభవుఁడు
[illegible] సేనాసఖ్యమున నిరువేయి । తేరులు వీరులఁ ద్రెళ్ళంగనేసి
[illegible] సహస్ర మదేభతతి రూపుమాపి, । యశనికల్పుఁడు లక్షహరులఁ జెండాడి
[illegible] యోధ యూథము నుక్కణంచి । దిశ లద్రువఁగ నార్చి తేజంబుమీఱి,

అశ్వత్థామ పాండవసేనపై నారాయణాస్త్రము ప్రయోగించుట

“ మేదినీశ్వర, చూడుమీ నన్ను నీవు । మోదింప రిపులఁ జంపుదుఁ ద్రుంతు” ననుచు
నడరించి నారాయణాస్త్రంబు దొడిగి । త్రిదశులు భీతిల్లి దివినుండి చూడ
[illegible] గడి మహాహిత గర్వతిమిర । శాసన రవిసహస్రప్రభఁ బొదలి
శరభ సింహ మదేభ శార్దూల మహిష । ఖర ఖడ్గ భల్లూక ఘన కాలభూత
గరుడ కిన్నర యక్ష గంధర్వ సిద్ధ । సురవర పన్నగాసురుల నీనుచును,
[illegible] సుభటవర్గములఁ గాల్చుచును । అరుదేర వీక్షించి యబ్జనాభుండు
సేనలకెల్లఁ దాఁ జేయెత్తి పలికె: । “ సేనాధిపతులార! చెప్పెద వినుఁడు ;
సామజ హయరథ చయముల డిగ్గి । భూమిపై నాయుధంబులువెట్టి నిలుఁడు.
ప్రతి [illegible] దివ్యసాధనము । హతులఁజేయను సేయుఁడాక్రమం.” బనిన
[illegible] భీముండు: । “ దిగకుఁడు రథములు దిగనేల మీకు !
[illegible] త్రుంతు.” ననుచు । దాయ తూర్పునకు రథంబుఁ దోలింప,
నా మహాస్త్రంబు రౌద్రాకారమగుచు । భీముపైఁ గవిసి సంభృతవహ్నిముంప
[illegible] భీము । నురువహ్నిఁ గాలకయుండ రక్షించె.
అంత [illegible] హరి భీముఁ గదిసి । “ యింతటఁ బోవునే యిమ్మహాశరము!
[illegible] ” యని వాయునందనుని । నలవోక డించి నిరాయుధుఁ జేసి
[illegible] నట్లకావింప, । నమిత సైన్యంబులు నట్ల సేయుటయు
[illegible] మెల్లఁ బయ్యనమాని శాంత । మయ్యె నద్దివ్య మహాసాధనంబు.
అంత [illegible] సేన హరియాజ్ఞఁ దురగ । దంతి రథంబులు దగ నెక్కి కదియఁ

గురురాజు ద్రౌణిఁ గన్గొని " యీ శరంబె । ఖర తేజ, వెసఁ దిగుగఁగ నేయు " మనిన
నెలమి నాతఁడు వల్కఁ: " నిఁక నేయరాదు । వలసి యేసినఁ దన్నుద్రవాల్చు నెట్లైన ;
కృతమతి నదియును గృష్ణుని వలన । హతమయ్యె నేమి నేయఁగవచ్చు ? " ననుచు
నిట్టూర్పు నిగిడించి సృఫునితో మఱియు । " నట్టయ్యుఁ జూడుమీ యధినాథ, నన్ను
హారునైన నరునైన నగ్నిజునైనఁ । బొరిగొందుఁగాని నేఁ బోనీ " నటంచు
గురువధ రోషసంకుల చిత్తుఁ డగుచుఁ । బరుసడి ద్రుపదజుపై నచ్చి తాఁకి
నమ్నాఱు తూపు లున్నత వక్షమందుఁ । జెన్నార నేసి మూర్ఛితుఁ జేయుటయును
అందు సుదర్శనుండను మాళవుండు । నందు దీర్ఘప్రభుండను గౌళవిభుఁడు
నందు సుకేతనుం డను చోళపతియు । నందంద ద్రౌణిపై నార్చి యెక్కుటయు
వారి మువ్వురఁ ద్రుంచివైచి ఘోరాస్త్ర । ధారల మేఘుచందమునఁ జూపట్టి
హరిమీఁద నరుమీఁద నసిలజుమీఁదఁ । గరి రథపుభట నర్గంబుల మీఁద
ద్రౌపదేయ శిఖండి ధర్మజ ముఖ్య । భూపాలకుల మీఁదఁ బూరి పోరి నేయఁ
దెరువులు గానక తిరితీవులాడ । దొరలెల్లఁ బొఱుఁ బొర్లుఁడు నిల్వరించి
' గురుపుత్ర, పోకుమీ కొంతసే ' పనుచు । శరముల జడినట్టి చాపంబు దునిమి
ఘన సూత రథ రథ్య కవచకిరీట । తను లసద్బాణ కేతనముల నటకిఁ
బోయె నశ్వత్థామ భూమిపై నణఁగి । పోయెఁ గౌరవపతి పోయెఁ బొమ్మనఁగ
హరి సంతసింప సైన్యములు కీర్తింప । గురునుతుఁ గ్రొవ్వాఁడి కోలల గ్రుచ్చి
సకల[1]సైన్యమును జర్జరితంబు నేయ, । ' నీకఁ జాలురా కయ్య మింతట ' ననుచుఁ
జేతులు విడ్రుచుచుఁ జేతికి మించి । [2]కాతర భావంబు గానరాఁ బొజ్జె.
పాఱుచోఁ గర్ణాది భటులు నవ్వేళ । తాఁతనధృతి ద్రౌణిఁ దగఁ గూడుకొనుచు
వివశాత్ములై మిన్ను విఱిగినట్లగుచుఁ । (బలిలి కౌరవ యోధవరులు శోకింపఁ)
గఱకుకొలుంగునఁ గాంతేయులార్వఁ । బఱచిరి యేమిచెప్పఁగవచ్చు నధిప !
అప్పుడు సూర్యుండు నాహవదశకు । ముప్పిరి శోకాబ్ధి మునిఁగినరీతి
యసదృశకాంతి దైవాఱుచు నుండ । వెనఁ బశ్చిమాంబుధి వీచుల మునిఁగె.
అటఁ బాండుసుతులు సైన్యముఁ దారుఁ గూడి । తటుకునఁ బోయిరి తమపాళెములకుఁ.

---

1. దేహములు జర్జరితేయ నాత. 2. కాతుర పాకంబు. (మా)

[illegible] బాసోధనుఁ డారీతి విఱిగి । సంతాపమున నివాసమునకుఁ బోయి
[illegible]తి దారల వీడ్కొలుపను మఱచి । పరవశుండగుచు బొప్పము లుప్పతిల్లఁ
గనుఁ జూచి లజ్జించి తలవాంచియున్న । ఘన వీరయోధ వర్గముల కిట్లనియె :
" అక్క[illegible]! యాచార్యు డాజిలోఁ గూలె; । దిక్కెవ్వరున్నారు! తీఱెఁ గార్యంబు;
[illegible] నెక్కడిరాజ్య? మెక్కడి రణము? । శంక యేటికిఁ బొండు జగతీశులార!
నరులచాపుఁ సంధి నైకోనితప్పు । తమకించి గురునాజ్ఞ దాఁటినతప్పు
నొప్పి సిరుమపల్కొల్లని తప్పు । తప్పునే నాకు నృథా గర్వి" కనుచు
నేడ్చుచుఁ, గోడేడ్చి మెలమిఁ బొంచాలి । నీడ్చిన రాజుతో నిట్లనెఁ గృపుఁడు :
" ధ[illegible] కాలవేళ, నీ వురక చింతిలకు; । నీకు మే మిటఁ గల్గ నీతియే వగవ!
కర్ణుఁడా! నీవాఁడు కర్ణుఁడున్నాఁడు; । భటులు పెక్కండ్రు దోర్బలు లున్న వారు.
అవనీశ, నీవు సేనాధ్యక్షుఁ గాఁగఁ । బ్రవిమలగతిఁ గర్ణుఁ బట్టంబు గట్టు.
అతఁడు సేనాపతియైనఁ బాండవుల । హతులఁ జేయుఁగనోపు నటునేయు. " మనినఁ
గాంత శోకము మాని కువలయేశ్వరుఁడు । సంతోషమున భానుసంభవుఁ బిలిచి :
" నరు గెల్తునంటి కర్ణా! నీవు నాకు । నరసి సేనాధిపత్యము సేయవలయు.
పాని తమ్ములనిఁ బట్టి నిర్జింప । నేవేళ నీవుగా కెవ్వ రున్నారు?
చేయక చేసిన సేనాధిపతివి । ధీయుక్తి రిపులఁ సాధించి రక్షింపు "
అనినఁ గర్ణుఁడును " మహాప్రసాదంబు; । అనఘ, నన్ బూన్చు సేనాధిపత్యమున.
నృపవర్య గుంజరస్తంభ కుంభజముఖ్య । లతిరథోత్తము లెందఱైన నున్నారు;
నిర్విచారులుఁ గాండవేయులనెల్ల । ఘోరాజిలోపలఁ గూలనేసెదను.
నే నర్జునుని నిల్వనిత్తునె వారఁ । భూనాథ!" యనవు డుప్పొంగి రారాజు
[illegible] కుంభములను గంగాజలముల । ననువారఁ దెప్పించి యతిసంభ్రమమునఁ
బోరిమి నుగ్గితూర్య ఘోషములు । భూరి మాగధ బుధాస్తుత స్తుతిధ్వనులు
[illegible] పృథులాద్యములుఁ । జారుసైనిక ఘన జయజయధ్వనులు
[illegible] నాయ సుహృన్నాథ చంద్ర! । యాకర్ణ సభిమేక మపుడుగావించి
[illegible] పలుఁగిడి ధ్వను లుల్లసిల్ల । నమ్మహీశుఁడు కర్ణు నభిషిక్తుఁజేసి
భానుసంభవునకుఁ బట్టంబు గట్టి । యానందమునఁ బొండె నఖిలసైన్యంబు.

ఏ నిట్టి తెఱఁగు నీ కింతయుఁ దెలియ । భూనాథ, యెఱిఁగింపఁ బూని యిచ్చితిని. ”
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యీమీఁద । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు మనిన
భానుకులాంభోధి పావన చంద్ర ! । భానుకోటి సహస్ర భాభాసమాన !
కరుణాకటాక్షవీక్షణ ! దయాలోల ! । సురరాజనుత ! మహాసురరాజిహరణ !
ఇది సదాశివభక్త హితగుణాసక్త । సదయస్వరూప కాశ్యపగోత్రదీప
స్తుతిపాత్ర వల్లభసూరి సత్పుత్ర । మతిమద్ధ్యేయ తిమ్మ్మయ నామధేయ
విరచిత ద్రోణాఖ్య విపుల పర్వమున । నరుసు మీఱఁగ బంచమాశ్వాసమయ్యెఁ.

కర్ణపర్వము

ప్రథమాశ్వాసము



శ్రీ వేంకటాధీశ, సృష్టిప్రకాశ, । భావజాతీతవైభవ, భోగనిలయ,
అక్కథకుఁడు శౌనకాది సన్మునుల । కక్కథానూత్న మిట్లని చెప్పఁదొడఁగె:

ధృతరాష్ట్రునకు సంజయుఁడు కర్ణునితెఱఁగెఱిఁగించుట

ఆరీతి సంజయుఁ డాలంబుచూచి । వారణపురికిని వలనొప్ప వచ్చి
తనరార నంబికాతనయు నుందిరము । ఘనతఁ బ్రవేశించి కరమర్థిఁ గాంచి
యా రాజునకు మ్రొక్కి యాతఁడు తన్ను । గారవించిన నొక్క కనకపీఠమునఁ
దిరముగాఁ గూర్చుండి ధృతరాష్ట్రుఁ జూచి । పరువడి నొకమాట పలికె [1]నిట్లనుచు:
"మనవారి మొనలును మఱి పాండురాజ । తనయుల బలములుఁ దలపడి రెండు
దినములు పోరిన తెఱఁగెల్ల నేను । దిననాథ సమతేజ, తెలిసి వచ్చితిని."
అని పల్కి రాధేయ నతుల విక్రమము । గొనియాడి మఱియు డగ్గుత్తిక వెట్టి
పలికెఁ "గుంతీసుత బలసముద్రంబు । గలయ మందరగిరిగతిఁ జొచ్చి కలఁచి,
మొన లేపుచూపిన మొనసి యువ్వెత్తు । గొనియు సామంతుల క్రొవ్వడంచియును
బొలమెల్లఁ బీనుఁగుప్రోగులుగాఁగ । నలిమిఁజూఱ యోధుల నటికిఁ బోసియును
అడరెడు కడిమిమై ననిలోన జనుని । కొడుకు నువ్వెత్తుగాఁ గొని చెలరేగి,
క్రీడి నెదుర్కొ క్రీడియుఁ బోలెఁ । జూడ నక్కజముగా శూరతఁ మెఱసి,
ఘళికగ్గష్మున యాఁబోతును బోలెఁ । బొలిసెఁ గర్ణుం డింద్రపుత్రునిచేత.
మనుజేశ, యదిగాక మన దుస్స నేను । ననిలనూనుఁడు వట్టి యందఱుఁ జూడ
ఘన ఖడ్గధార నాతని త్రొమ్మ్రుచించి । తనియక యుగ్రుఁడై క్రౌవె రక్తమును.
అయ్య, యింతలు పను లవునని మున్నె । నెయ్యు లాడినమాట నిజమయ్యె నేఁడు.
కొడుకు లాతనిసిరి గొన శక్తులనుచు । నడియాస [2]వారల యన్యాయములను
నీ వుపేక్షించిన నే డాఫలంబు । భూవర, కుడువక పోనేలవచ్చు?"
అన విని ధృతరాష్ట్రుఁ డా సుయోధనుఁడు । ననిలోనఁ దెగటారినట్లకా వగచి

---

1. సంజయుఁడు. 2. దారల. 3. పోవనే విచ్చు. (మూ.)

నిట్టూర్పు లెనఁగఁగ నెలకొన్న వగల । బెట్టున మూర్ఛిల్లి పృథివిపైఁ ద్రెళ్లె.
అప్పుడు విదురుండు నా సంజయుండుఁ । జెప్ప నచ్చెరువుగా శీతలక్రియలు
తెఱఁగొప్పఁగాఁ జేయఁ దెలిసి కూర్చుండి । ధరణీశుఁ డొక కొంత ధైర్యంబుపట్టి
మొగమున వేఁడియూర్పులు గ్రమ్మ్రుదేర । బొగులుచు సర్పంబుపోలె [1]రోఁజుమను
దనమదిఁ గోఁ దాఁకి, దైన్యంబు దూఁకి, । దనదైన సుగ్బుద్ధి తలపోసి రోసి,
చెచ్చెఱ సొబలు నేఁతలు దెగడి, । విచ్చలవిడిఁ బొండవేయులఁ బొగడి
"సంజయా, నీమాట చక్కఁగా వినను; । అంజక చెప్పవే యాలంబులోఁ
దొడిఁబడ నెగదించి దుర్యోధనుండు । పడఁడుగదా! నేఁడు పగవారిచేత."
అనవుడు "రాధేయుఁ డాతనిఁగోడఁ । దనతోడులు కొందఱు తమ్ములుఁ దెగిరి.
చెచ్చెఱ మన యస్సనేనుని మొమ్మ్ల । వ్రచ్చి నెత్తుగు ద్రావె వాయునందనుఁడు."
నావు డూఱకయుండి నరనాథుఁ డడుగు । భాఁపించి సంజయుఁ బలికెఁ గ్రమ్మఱను:
"మునుమిడి విభ్రాంతి మునిఁగిన చింత । యెనయ నా వాక్యంబు లేమియు వినఁడు;
దుర్మదాంధుండైన సుయోధనుండు । ధర్మజునకుఁ గీడు దలఁపుచు నుండు.
కోరి వారింపని కొఱగామిఁ గాదె । భూరి శోకంబునఁ బొగులుచున్నాఁడ.
పెల్లు శోకాంబుధిఁ బెనగొన్ననాఁడు । నుల్లంబు కొంచుక యూఱడు నెట్లు?
కలిమియు లావు సగ్గలికయు వెరవుఁ । గడఁకయు మగఁటిమిగల మహారథులు
తలపోయ నింక నెందఱు మనవీట । నెలమి నున్నారు? నా కెఱిఁగింపు." మనిన,
నంబికాసుతుఁ జూచి యా సంజయుండు । పంబి యిట్లనిపల్కె: "పార్థివ, వినుము
వరబాహు శౌర్య దుర్వారాతి శైల(?) । సురనాయకుఁడు ద్రోణసూనుఁ డున్నాఁడు
వినుత పరాక్రమ విద్వేష తిమిర । వనజమిత్రుఁడు కృతవర్మ యున్నాఁడు;
పీత [2]భయోత్సాత్త విమతోగ్ర గహన । జాతవేదుఁడు కృపాచార్యుఁ డున్నాఁడు;
అవినయవైరి మహావారి వాహ । పవమానుఁడగు మద్రపతి యున్న వాఁడు;
కపటశత్రువ్రాత గర్వసంహార । నిపుణుఁడు గాంధారనృపతి యున్నాఁడు;
అక్షీణ విక్ర మాహవ నిత్యకేళి । దక్షులు భవదీయతనయు లున్నారు;
క్రూర వీరావేశ ఘూర్ణాయమాన । ఘోరచిత్తులు కర్ణకొడుకు లున్నారు;
మఱియు నానా[3]దేశ మండలేశ్వరులు । వఱలియున్నారు దుర్వారవిక్రములు.

---

1. క్రొగుచును. 2. భయోత్సాహ విమలాగ్ర. 3. ఘోర. (మూ).

వీరలఁగొని పోర విజయంబు వడయఁ। గోరియున్నాఁడు నీకొడుకు.'' నావుడును
సూనునికడఁకకుఁ జోద్యంబు నొంది । భూనాథుఁ డొకకొంతప్రొ ద్దూఱకుండి
కడు నసహ్యంబైన కర్ణుని మరణ । మెడఁదలోఁ దలపోసి యెలుఁగెత్తి పలికెఁ:

కర్ణుని మృతికి ధృతరాష్ట్రుఁడు చురపిల్లుట

'' హా విష్ణుసమధుర్య ! హా మేరుధైర్య ! । హా వార్ధిగంభీర ! హా గుణాధార !
పోయితే రాధేయ ! పుణ్యనిధేయ ! । పోయితే రవిపుత్ర ! భుజబలపాత్ర ! ''
అని యిట్లు పలుమాఱు నందంద పసవి । యసియై సంజయుఁతోడ నాంబికేయుండు :
''నమ్మినయట్టి బాంధవకోటిపాటు, । చుమ్మలుగొనియెఁ సూనులచేటు,
కూరిమిగల తండ్రి గూలినలాగు, । ఘోరవిక్రముఁడైన గురునిపోకయును,
దుర్ని వారాహవ తోయధి గడపఁ । గర్ణధారుండైన కర్ణుని మృతియు
మనువాక్యమును బోలె మహిఁ గథలోలె । [1]మనికితపడక నెమ్మదినుండి వినుచు
నొక్కఁడ ప్రమందకయున్నాఁడ నిపుడు । తక్కుప్రాణంబులు తక్కినవాఁడ.
విషముభ్రింగైనను విడుతుఁ బ్రాణములు ; । విషధిలోఁ బడియైన విడుతుఁ బ్రాణములు ;
ప్రాయోపవేశంబు పాటించియైన । వేఁచి చెప్పఁగనేల విడుతుఁ బ్రాణములు.''
అని తెంపుమై నాడ నశనివాక్యములు । విని సంజయుం డంత విమలుఁడై పలికెఁ:
'' కృతమందు విశద విశ్రుతకీర్తియందు । మతియందు సధికసన్నాహంబునందు
యోగంబునందు నుద్యోగంబునందు । భోగంబునందును బురుషార్థమందుఁ
బ్రణుతింపఁ దొంటి భూపాలభుంగవులు । గణుతివెట్టఁగ నీమగారు నీతోడ.
అంతటివాఁడవై [2]యక్కటా యిప్పు । డింతకు వచ్చితే యింపుకులేశ !
వీరిడిభంగి వినేకంబు మూలి । యోరాజ, యిట్లూడ యోగ్యమే నీకు ?
తాలిమిదూలిన ధారుణిలోన । నాలివాఁడని నిన్ను నప్పరె జనులు !
బవరంబులో గతపడ్డవారికిని । దివిజ శోకింపకు ధృతి నూలుకొలుపు.''
అనవుడు వగపేది యా ధృతరాష్ట్ర । జననాథుఁ డా సూతసంభవుఁ బల్కెఁ :
'' యువరాజు మరణంబు నొప్పుగా వినియుఁ, । జెప్పులారఁ గర్ణునిచేటును వినియుఁ
దునియదు త్రుంగదు తుమురునుగాదు । చెనటిచిత్తము వజ్రశిల గాఁగఁబోలు.

1. మనకత. 2. యంతక. (మూ).

వందురి నందురి వనరి నా మనసు । డిండిం జట్టాతఁ గొట్టినఁ జావులేదు.
పరశురామాస్త్రప్రభావ కోవిదుఁడు । నిరుపము వితరణ నియత మానసుఁడు
అతిసత్త్వధనుఁడు లోకైకవీరుండు । చతుర విక్రముఁడైన సవిత్రినందనుఁడు
ఆరయ నైవోపహతుఁడయ్యెఁ గాక । పౌరుషబలమునఁ బడియెఁడివాఁడె!
పాండుపుత్త్రులతోడి పగకోర్చి వెఱవ । కుండె నెవ్వని నమ్మి యొగి సుయోధనుఁడు;
నై దేహ పౌండ్రాది వసుధాధినాథు । లాదట నెవ్వని కరిగాపులైరి;
పెనుపొంద నెవ్వని పెనుప్రాపు గలిగి । మనసేన లెప్పుడు మదవృత్తి మెఱయు.
నట్టి మహాబలుఁడఁట నీరజాప్త । పట్టి సంగరభూమిఁ బడిన పిమ్మటను
శతవృద్ధునకు రూపవతి సంగమంబు । కుతలంబుపైఁ బిచ్చు[1]కుంటుకుఁ బరువు
నెలకొని గ్రుడ్డివానికి లెస్సచూడ్కి । వెలయఁ గోరిన సంభవింపని మాడ్కి-
నయదూరుఁడైన యీ నాగకేతునకు । జయము సిద్ధింపదు సర్వయత్నముల.
'మనకేల కయ్యంబు మదిమది నుండి' । యనుచు ధర్మజుఁ డాడె; నతని వాక్యములు
బాగొప్ప మీపతి పాటింపఁడయ్యె । రోగి తాఁ బథ్యంబు రోసినభంగి.
శరతల్పముననుండి శంతనుసుతుఁడు । సరవిఁ బార్థుని దివ్యశరవైభవంబు
దెలుప జలంబులు తేరంగఁ బసిచి । "సొలసి పాండవులతోఁ జుట్టఱికంబు
నడపు, రాజ్యంబును నలువొప్పఁ బంచి । యిడుము యుద్ధముమాను మింతటినుండి
మనుము నీ." వనిన దుర్మదుఁడు కౌరవుఁడు । వినఁడింక శోకాబ్ధి వెసఁ గూలకున్నె!
బలిమి తెక్కలుత్రుంచి పడుచులాడించు । పులుఁగుచందంబయ్యె భూమి నా విధము.
ఎక్కడఁ [2]జొచ్చెద! నీ వగలుమాప । దిక్కెవ్వ! రిటమీఁదఁ దెఱఁగేది నాకు!"
అని పెక్కుభంగుల నడరి నెవ్వగల । మునిఁగి క్రమ్మఱి మొగంబునఁ దెలివొంది
దినకరపుత్త్రుండు తెగినవిధంబు । వినఁగోరి వైచిత్రవీర్యుఁ డిట్లనియె:
"తలఁకొన్న కడఁకతో ధవళవాహనుఁడు । చలమున నేసిన చండకాండముల
తాఁకున కోర్చెనే? దర్పమొప్పారఁ । బోరఁ బేర్చెనె భుజవీర్యంబు మెఱయ?
తన యుగ్రకోపంబుఁ దనప్రతాపంబు । దన ధైర్యమహిమయుఁ దన శౌర్యగరిమ
వెఱఁగంది యిరువాగు వీక్షింపుచుండ । నతిమెనే యోధుల నధికధైర్యమున?
తనుకుచుఁ గయ్యంబు దయ్యమె యెఱుఁగు । నని [3]పఱువడుగదా యర్కనందనుఁడు?

---

1. గుంటకు. 2. చొరువాఁడ. 3. పరుపడు. (మూ)

తెగువ శిఖండిని దీమంబుచేసి । మగఁటిమితోఁ వాని మూటున నిలిచి
గరిగంటిగాసీక కపటమార్గమునఁ । బొరిగొనె భీష్మునిఁ బురుహూతసుతుఁడు.
సామజంబొక్కటి సమసినఁ జూచి । భూమి నశ్వత్థామ బొలిసెఁ బొమ్మనుచుఁ
దప్పక యమసూతి తాఁ గల్లలాడి । చప్పుడు గాకుండఁ జంపించె గురుని.
కొంచక యీరీతిఁ గుటిలశాత్రవులు । వఁచనఁ జంపిరో వనజాప్తసుతుని ?
భర్గు శిష్యునిదయఁ బడసినవాఁడు । భార్గవాస్త్రంబును బ్రహ్మశరంబు
వడముడితమ్మని వధియింపఁబూని । యొడికమై యున్నది యుగగసాయకము.
తక్కక మంటలతఱచుసఁ బొలుచు । పెక్కు దివ్యాస్త్రముల్ పెంపారఁగలవు.
నుభటకోటులు చూడ శూరుఁడై నిలిచి । యభిమన్యు వీలు దునుమాడఁడె మున్ను!
సహదేవు గిట్టి దుస్సహలీల బట్టి । మహిమీఁద మర్దించి మందల విడిచె.
పవమానతనయుని బతిమాలుపించి । తవిలిపాఱఁగ [1]బొడుదలవట్టి విడిచె.
గ్రక్కున మాయతోఁ గడఁగిసవాని । నుక్కుఱ వైడింబు నుర్వరఁ గూల్చె.
ఇట్టి రాధేయుని కిబ్భగి చావు । కట్టడచేసెనే కటికిదైవంబు !
ఎన్నికకెక్కిన యియ్యాయుధంబు । లన్నియుఁ బదటిపాలై పోయెనొక్కొ !
అరదంబు క్రుంగెనో ! యరయ సారథికి । వెరవులేదయ్యెనో ! విలువిద్య వేర్మి
పనికి రాదయ్యెనో ! భాణజాలములు । మనసులోఁ దోఁచక మాయమై చనెనొ !
లేకున్న సంజయా, లేశమాత్రంబు । నీకీడు వచ్చునే యితనికిఁ దలఁప ?
ఆతతగతిఁ దన యరదంబు గడప । సూతు నెవ్వనిఁజేసె సూతనందనుఁడు ?
కృతవర్మ గురుపుత్ర కృప శల్య శకును । లతనికి నేభగి నయిరి తోడ్పాటు ?
అందఱఁ దలమాఱి యాజి నారాజు । బృందారకులు తన వేర్మి వీక్షింపఁ
గయ్యంబు సేయుచోఁ గౌరవేశ్వరుఁడు । నెయ్యంబు చూపెనో నిలిచి యత్తఱిని ?
కెలఁకులవారలు గీలొక్కొని నడవ । వెలయఁగ రారాజు వెన్నాడి నడవ
నా రవిపుత్రుని కనిలోనఁ గూలుఁ । గారణంబేమియుఁ గానఁ జొప్పడదు.
పాండవకోటి నిర్భరవృత్తిఁ గడఁగి । భండనంబునఁ గర్ణుపై నచ్చుఁ జెల్లు !
చావక నొవ్వక సర్వభౌమునఁ । కేవిధంబునఁ దప్పె నింద్రనందనుఁడు ?
ఏచి దినద్వయం బిరువాగు గదిసి । యేచందమునఁ బోరి గెల్తుఁగింపు నాకు.''

---

1. దాని. (మూ).

[illegible] ప్రము [illegible] బింబికేయునకు । ఘనతరప్రౌఢి నక్కథ చెప్ప[illegible]:
"[illegible] కర్ణుంబు మొదలను [illegible]యును । విను మెఱింగించెద విశదంబుగాను.
[illegible] [illegible] ద్రౌణి । యరుదారఁ దన యూపినంతియుఁ [illegible].
[illegible] శిక్షకుఁ [illegible] । ననిపని చాలించి యంతట మగిడి
[illegible] శిబిరంబు[illegible]డకు । దీనాస్యులై చనుదెంచి రందఱును.
[illegible] కొలువుండి యా రాజరాజు । తప్పక ద్రోణనందనుఁ జూచి పలికె:
"[illegible] కర్ణుంబు తుదిముట్టననుచు । విడిచి యూరకయుండ వీరధర్మంబె?
[illegible] కార్యంబు లేదు । మానుగా నెఱింగింపుమా యొక్కనలను."
[illegible] నాగాంకుతోడ । నావిరి[illegible] వాక్యుఁడై పలికె:
"[illegible] సంగరకళా పారీణులగుచు । రహిఁ గెక్క నుత్తమరథికులు తెగిరి.
[illegible] యిరటంచు [illegible] మనకు । నూఱకయుండుట యుచితంబుగాదు.
[illegible] నాలముఁ నేభంగుల గెల్వ । నగునొకో యని పెద్ద యాత్మఁ జింతిలకు.
[illegible] రథికు । లిప్పాట నల్పులే యుద్ధవిక్రములు;
[illegible] సుదోర్యోగవంతుఁడ వగుము । దైవసహాయంబు తానె గల్గెడిని;
[illegible] మాతంగ బంధుర కుంభ । సతత [2]భిదాకేళి చతురసింహుండు
[illegible] డేమగడయునై [illegible] । మనుజేశ, విజయంబు మన కేమిభ్రాంతి!
[illegible] నింకఁ దడయంగఁ దగదు । ధీయుక్తిఁ గట్టు రాధేయుఁ బట్టంబు.
[illegible] నితని ప్రాపునను । క్షితినాథ, కురుసేన చెడక వర్ధిలును."
[illegible] నాను మోదమునఁ । ననురాగమునఁ బొంది యతని కిట్లనియె:
[illegible] నీకుఁ । గలదు తాత్పర్య మగ్గల మేమిచెప్ప.
[illegible] క్తియు [illegible] సాహసంబు । నీ బాణసంపత్తి నిఖిలంబు నెఱుఁగు.
[illegible] దేవ్రతుండు । నాయూథ బలశాలియగు [3]నస్త్రగురుఁడు
[illegible] చేసి । వ్రాలసిచ్చిరి వైరివర్గంబు నిట్లు.
[illegible] । తగనార్చి వేళులు తలఁబెట్టి చనిరి.
[illegible]ంబు । నిలుపనిత్తువె పాండునృపకుమారకుల?
[illegible] చు [illegible] । మరములో నింతక ద్రుంపవా తడఁగి?

1. [illegible] 2. [illegible]. 3. [illegible]. ([illegible])

ఇంక నెవ్వరి దూఱ నేమంకాణము? । పంకజహితపుత్ర, భారంబు నీది.
పట్టంబుగట్టుకో పౌరుషంబొప్ప । నెట్టైన సీకార్య మూడెద్ది సీపు.
వహిని బృందారకవాహిని నడపు । గుహుని చండంబునఁ గుదుసేన నడపు."
అనవుడు రాగిల్లి యూ సగాతేసుతుఁడు । తన నేర్పు వెలసిల్లఁ దా నిట్టలనియె:

దుర్యోధనుఁడు కర్ణునకు సర్వసేనాధిపత్యంబు గట్టుట

"నన్ను నేసలకెల్ల నాథునిఁగాఁగఁ । బన్నుగా దళవాయి పట్టంబుగట్టు;
నిన్ను సంగ్రామంబు నెఱి జోకనీను; । కన్నార వేడుక గనుఁగొనుచుండు.
అదియునుగాక నీ కాదికాలమునఁ । బదరక యిచ్చిసబాస లేమఱిన.
కాలకంఠుని పినాకము కోలె నొప్పు । కాలపృష్ఠంబను కార్ముకంబంది
పరశురాముని నిశిత బడసినయట్టి । పగదివ్య సాయకవ్రాతంబు వఱపి
ప్రక్కలువాపెద పసుధాతలంబు । చక్కాడి విడిచెదఁ జదలెల్ల బెదర.
పిండలివండు గావించెద సంధి; । కొండలు [1]పిండియై క్రుంగఁ గూల్చెదను;
ఓర్చెద నింద్రుండు నురవడించినను; । బేర్చెద సమయు లేఁ దెంచినన్నైన.
నా బాహుశక్తియు నా దివ్యబాణ । ప్రాబల్యగతియు నా పౌరుషక్రమము
నీ సర్వరాజన్యులెల్ల వీక్షింప । బూసగ్రుచ్చినయట్లు పొగడంగఁ బేర్చి
[2]మిడుమిడు కసఁగ నెమ్మొగియఁ బొండురాజు । కోడనుకుల నేర్పుఁ గూల్తుఁ గాకేమి.
పరిజన హిత సుహృద్బంధుయుక్తముగఁ । బురుహూతసందను పోడిమిఁ బొపి
లలినొప్ప సామ్రాజ్యలక్ష్మి యుంతయును । ఎలమి సొంపారంగ నే సకునిత్తు.
వివిధయాగంబులు వివిధదానములు । తివిరి కావింపుచు దిశల నీయాజ్ఞ
[3]చెల్లఁగా రాజ్యంబు సేయుచుఁ గడపు । చల్ల దొలంకక చల్లఁగా నుండు."
అనిపల్క వినియుబ్బి యూ కురురాజు । తన హితులును దానుఁ [4]దగు ప్రయత్నమున
ఫలపుష్పములుఁ బంచపల్లవంబులును । బొలుపార నవరత్నములును దెప్పించి
పుణ్యనదీతోయరాముల నొప్పుచున్న । గణ్య కాంచనమయ కలశంబు లునిచి
బహు వేదపారగ బ్రాహ్మణోత్తములు । విహితసుగంధంబు గావింపుచు నుండఁ,
బేర్చి నౌదుంబర పీఠంబుసందుఁ । గూర్చి రాథేయునిఁ గూర్చుండఁబెట్టి

---

1. పిండలై. 2. బదమిద నిడుక. 3. చెల్లుగా. 4. దగు బ్రహ్మయత్నమున. 5. ములునోపు. (మూ).

పటుహ డిండిమ భేరి పణవ మృదంగ । పటువాద్యరవము లంబరవీథిఁ జెలఁగఁ,
నభిరామయుతుఁడైన యా సూతసూను । నభిషేక మొనరించి యనురాగ మొప్పఁ
'బ్రతిలేని కారవఁ బలమున కీవు । పతివి గ' మ్మని వేడ్కఁ బట్టాభిషిక్తఁ జేసె
అంత రాధాపుత్రుఁ డంతరంగమున । సంతోషముప్పొంగఁ జయ్యన నపుడు
హాటక మాక్తికహార మాణిక్య । ఘోటక రథ ధేను కుంజరంబులును
దాస దాసీజన ధనధాన్యములును । భూసురసమితికి భూరిగా నిచ్చి
సురుచిరాంబర రత్న శుద్ధ సువర్ణ । నిరుపమ గంధాది నిఖిలవస్తువులు
గాయక పాఠకగణముల కర్థి । నాయతమతిఁ దోరహత్తుగా నొసఁగె.
రారాజు మదిలోన రాగిల్లి యపుడు । చారుకిరీటంబు చామరద్వయము
నంగద కంకణ హార భూషణము । లంగాధిపతికిఁ బ్రియంబున నిచ్చి,
గొడుగులుఁ బడగలుఁ గొమరు దీపించు । నడియాలములు పెక్కు లలవడ నిచ్చి,
శుభతూర్యములతోడ సూతనందనుని । విభవంబు మెఱయించి విడిదికి నసిచె.
ఈరీతి నీపుత్రుఁ డెల్లసేనలకుఁ । గారవంబునఁ గర్ణు గర్తఁగాఁ జేసి
దొరల సామంతుల దుర్గాధిపతుల । వర మండలేశుల వరుసఁ జుట్టముల
మాననివేడ్కతో మన్నించి యనిచి । తానును జనియె నంతఃపురంబునకు.
జగదీశ, యారాత్రి చనుదెంచి యేను । దగ నీకు ద్రోణయుద్ధము వివరించి
క్రమ్మఱఁ బొమ్మన్న గరమర్థి నిన్ను । నిమ్ములఁ వీడ్కొని యేనటఁ గదలి
వారక తెలతెలవారునప్పటికిఁ । జేరితి నొయ్యన శిబిరస్థలంబు.
సురరాజుమేడపైఁ జూపట్టునట్టి । కరమొప్పు మాణిక్య కలశమో యనఁగఁ,
గవగూడి మెలఁగు జక్కవలపాలింటఁ । దివిరి కల్గినయట్టి దేవుఁడో యనఁగఁ,
దనయుకయ్యముఁ జూడఁ దా వచ్చెననఁగ । నినమండలం బుదయించెఁ దూర్పునను.

కర్ణుని తొలినాఁటి యుద్ధము

అప్పుడు రాధేయుఁ డాహవోత్సాహ । మొప్పారఁ గైసేసి యుజ్జ్వలుఁడగుచుఁ
గనకరసస్ఫీత ఘన కార్ముకంబు । తనరార నిజహస్తతలమునఁ దాల్చి,
లలితాహవోత్సాహలక్ష్మిచే మొగము । చెలువంబుపస వింతచెన్ను దీపింప,

---

1. వోత్సవలక్ష్మికి.

నారూఢ భటకోటి కానందమొదవ । భూరిశంఖము తనముందట మ్రోయ,
నక్షయంబుగను ధ్వజాశ్రితహస్తి । [1]కక్ష్యతోఁ గాంచన ఘంటికాబద్ధ
హంస వర్ణ తురంగమాంచితోదగ్ర । హంసాగ్ని సంకాశమగు రథంబెక్కి,
వీరభద్రోదార విక్రమసార । మారసమాస కుమారవర్గంబు,
విక్రమ క్రమశక్తి వినుతులు గన్న । చక్రరక్షకులును సామంతచయము
మెండైన తొండవుల మెఱుఁగుల [2]తోను । మండలోజ్జ్వలులైన మండలేశ్వరులు
నిరుఁగెలంకులను గ్రిక్కిరియంగఁ బేర్చి । పరువడి బరపంపుఁ బలుకులు చెలఁగఁ
బుడమిపైఁ బెండ్లికిఁ బోవు చందమున । నడవ, సొంపున మీఱి నడచెఁ గర్ణుండు.
తరమిడి లక్షబద్దలవాఁడు బనిచి । నెరవొప్పఁగా సేన వెడలింప నపుడు
సచరణతో యుద్ధసన్నద్ధమగుచు । వివిధముఖంబుల వెడలంగఁ దొడఁగె.
భూరి దంతశృంగములఁ జెన్నుమిగిలి । చారుమదాపూర ఝరములు నొప్పి
[3]రుంద్ర కుంభస్థల రూపితసాంద్ర । చంద్రగైరికముల సంపద మెఱసి
యాననబిలముల నలరారి పార్శ్వ । సానుజాలంబులఁ జాలంగ నమరి,
[4]గురు నిషాదివ్రజకుంజముల్ దనరి । కరులు భూధరములకైవడి నడచెఁ.
నరసుత, ధర్మగుణంబు దాల్చియును । కరమర్థి వాయువేగము వహించియును
హరినామ సామ్య విఖ్యాతినొందియును । బొరిపొరి శ్రీదేవి పుత్త్రులమయ్యుఁ
దివిరి పల్మాఱు కొంతేయుల జయము । వివరింప కేమేల విడుతమన్నట్టు
లెడపక దిక్కుల కెఱిఁగించునట్టి । వడువున హేషారవంబు సేయుచును,
బోడిఁ గల్యంశుఁ డీ భూమిపై నిలువ । లేఁడని చూపుపోలిక గానుపింప,
ఖురపుటాహతి నుర్వి గుఱుతులుగాఁగ । దురగంబు లరిగె బంధురవృత్తి నధిప!
రథికహసములు సారథిభాషణములు । పృథివిపై [5]ఘోటకహేషలు నెసఁగ
[6]నేమిభూతంబుల నేలబిట్టవియ । వేసూఱు విషధరవిభుఁ [7]డొనరింపఁ
[8]భగలు గొడుగు లంబరవీథి నొరయఁ । గడుఁ బెక్కుతేరుల
డుందుభి పటహాది తూర్యబృందములు । క్రందైన మ్రోఁతలు కప్పుకపోవఁ
జెలఁరేగి దిక్కులు చెవుడుపడంగఁ । దలకొని సింహనాదములు సేయుచును,
నిగిడి కన్నులతుద నిప్పులు రాలఁ । దెగువతో [8]మిన్ను భేదిల్ల నార్చుచును

---

1. కక్షి కాంచనమయ ఘంటికాబద్ధ. 2. లోను. 3. రుద్ర. 4. నురువిపాది.....కుంజ ములం దనరి. 5. భీషణఘోషలు. 6. నేమివిభూతల...బిట్టవిసె. 7. డొనరింప. 8. మిన్ను. (మూ.)

గాలునిపట్టితోఁ గయ్యంబుసేయఁ । గాలుఁడవ్వచు నేఁగెఁ గాలుబలంబు.
హయఖురోద్ధూత మహాపాంశుపటలి । భయదంబుగా దిశాభాగంబు గప్పె;
మానిత గజదళ మదధార లనెఁగి । నానలఁ బెక్కువ వాని నడంచె.
పటుతర వాదిత్ర భైరవారవము । తటుకున నంబరతలమెల్లఁ గప్పె;
చెలఁగిన గుణనాద సింహనాదములు । బలిమి సమ్మోహితము భారణచేసె.
ఏచిన భటకోటి హేతి మాణిక్య । రోచుల భూషణ రుచిర రశ్మిలను
చారు కేతుచ్ఛత్ర చామర నక్ర । భూరి రత్నంబులఁ బొలుచు దీధితులఁ
బగలింటి దీపంబు భంగిఁ జూపట్టె । జగదీశ, యప్పుడు జలజబాంధవుఁడు.
ఇవ్విధంబున సేన లేపారి నడవ । నివ్వటిల్లెడు వేడ్క నీదళమాయి
జనములు తనుజేరి సన్నుతిసేయ । ఘనతరాటోపుఁడై కలనికి నచ్చి
యూహించి మకరికా వ్యూహవిధాన । మాహవోచితముగా సప్పుడొనర్చె.
మండలేశ్వర, విను మార్తాండసుతుఁడు । తుండదేశమున బంధురవృత్తి నుండె;
చలపాది శకునియు సగి నులూకుండు । సొలయక కన్నులచోటు గైకొనిరి;
తలపట్టు ద్రోణునితనయుండు తనకు । వలెనని మదిలోన వాంఛించి నిలిచె.
తడయక రారాజు తమ్ములందఱును । మెడవద్ద నొప్పిరి మేదినీనాథ!
దురితవర్తనుఁడగు దుర్యోధనుండు । నరుదార మధ్యంబునందుఁ జూపట్టె.
గోపాలసహితుఁడై గుణి భోజపృథుఁడు । సేపార ముందట నెడమకాలయ్యె.
ఘన [1]దాక్షిణాత్య త్రిగర్తులతోడ । ననయంబు కుడికాల నమరె నాశ్వసుఁడు.
వెనుక డాకాలను వివిధదేశముల । జనినాయకులఁ గూడి శల్యుండు మెఱసె.
మఱి నుపేణుండను మనుజనాయకుఁడు । చఱలిన బలముతో బలకాలఁ బూలిచె.
ఆ విచిత్రుండును అతసితశ్యుండుఁ । జేవగల్గినయట్టి చిత్రసేనుండు
వాలస్థలంబున వారణిందఱును । వాలిరి చతురంగవాహినితోడ.
తక్కటియోధు లుద్దండవిక్రములు । తక్కక నిలిచిరి తగినతావులను.
అటమున్నె ధర్మజుఁ డాహవస్థలికిఁ । బటుతర చతురంగబలముతో వచ్చి
మనమున సమ్మోహమహుఁడు వీక్షించి । యనుఁగుఁ దమ్మునితోడ నప్పు డిట్లనియె:
"[2]కంటె ధనంజయ, కౌరవసేన! । కంటికిఁ గొంచెమై కాన్పించె నిపుడు.

---

1. దక్షిణాద్య త్రికర్త. 2. కంటివె సంజయ. (మూ.)

కలయఁ గూరిన వానకాలంబు వోవ । నిల నింకఁ బాఱిన యేటిచందమున,
అవగుణంబులకెల్ల నాటపట్టయిన । రవితనూభవుని సంభ్రమము చూచితివె!
పనుపడి యొకయొడ్డు పన్నుగాఁ బన్ని । మొదలఁ దా నందుకు [1]ముఖమయి నిలిచె.
పాటించి యొక పోటుబంటును బోలె । మేటికయ్యము తనమీఁద నహించి
బీరంబు లావును బేర్మియు నేర్పు । శూరత పెంపును సొంపారఁ జూపి
యెవుడు కయ్యము తుదికెక్కింతు ననుచు । విపరీతగతి విజృంభీఁగుచున్నాఁడు.
కాలకేయ నివాతకవచాది దైత్య । జాలంబుఁ ద్రుంచిన చండకాండముల
నీ నీచుఁ దెగటార్పు; మిటమీఁద మనకు । మానుగా శత్రునా మము లేకపోవు.
మగటిమి మిగిలిన మగలెల్ల దెగిన । వగపున మనతోడి నైరంబుకొఱకుఁ
గురురాజు తన్ను నెక్కుడు గమనించి । సారెదిఁ బువ్వులు తలఁజుట్టఁ గావునను
బోర నాతఁడుచూడఁ బూరి పనమీఁదఁ । జేరి యగ్గలికఁ జేసేయఁబోడు.
వాసవనందన, వసుధ చిల్లంగి । వేసిన విధమున వీఁ డొక్కఁడుండు
ద్రెళ్లినఁ గౌరవుల్ ద్రెళ్లినవారు । తెల్లమిసుమ్ము సందేహంబు లేదు.
అడవిలోఁ గందమూలాహారవృత్తి । నెడపక పదియురెండేఁడులు మనము
ఇడుమలఁబడుట యూహించి చూడంగఁ । గడపటఁ గర్ణునికితముసఁ గాదె!
క్ష్మితిలోన వీఁడు చేసిన చేతలకును । బ్రతిసీత సేయక పాయదు వగపు.
అటుగాన నీవిప్పు డనువైన [2]యొడ్డు । నిటఁ జేయుమనుజుఁడై యింద్రనందనుఁడు
రమణతో నర్ధచంద్రవ్యూహ మవుడు । సమకట్టి మధ్యదేశమునఁ దానిలిచె.
భీమునిఁ బాంచాల పృథివీశ సుతుని । నామేతర శృంగవాసులఁ జేసె.
శ్రీరమ్యులగు యుధిష్ఠిర మాద్రిసుతుల । ధీరుఁడై శిఖండి దెస నుండఁ బనిచె.
ఒగి యుధామన్యుండు సుత్తమౌజుండు । మిగులంగ బవరంబుమీఁది మోదంబు
జిగిమించి మొగములఁ జెలువంబు మీఱఁ । దగనిల్చి; రా ధర్మసుతసయునియందుఁ
గడఁక దీపింపఁ దక్కటి యోధవరులు । నెడనెడ నిల్చి రహీనసాహసులు.
నదమల జయలక్ష్మి నయిదోడుగాఁగ । నది చూడనొప్పె జనానందమగుచు.
ఈభంగి వర్పించి యిరువాగుఁ బన్ని । యాభీలగతినున్న యాసమయమునఁ
దనమదిలోపల ధర్మనందనుఁడు । నెనసిన ప్రీతితో నిట్లని తలఁచె

1. ముఖరియై. 2. యండు. 3. బంగలి. (మూ).

"మకరంబుఁ జంపి తమస్వినీచరుని । ప్రకటదర్పమడంచి బలువడిఁ [illegible]
సంజీవి యా రామచంద్రుని కొసఁగె । సంజనాసూనుఁ డీయలఘువి[illegible]
నాతమ్మునొద్ద నున్నతి నున్న వాఁడు । ఈ తెఱంగునకు నాకేల చిం[illegible]
ఓలి నక్రవ్యూహ మిర్విఁ జింపించి । కాలనేమినిఁ గోలె గర్జనిఁ జంపి
జయలక్ష్మి యనియెడు సంజీవి నేఁడు । రయనూఁడు బడయుదు రా[illegible]
అని యంతరంగంబునందుఁ గామించి । యనయంబు నెదిరించె నా [illegible]
అప్పుడు రెండుసైన్యములు నుబ్బుచును । ముప్పిరిగొని రణంబునకుఁ[illegible]
నించును నందును నేచిన బిరుదు । చిందంబు లందంద చెలరేఁగి [illegible]
గెరలుచుఁ దమకించి కెలఁకుల భటులు । నురుతరాటోపులై యురఁ[illegible]
వర రథనేమి నిస్స్వనపటంపరలు । నిరుపమ బహు కింకిణీ నినాదము[illegible]
జటుల తురంగ హేషానాదములును । బటు [1]ఖుర్రవాత విస్ఫారరావ[illegible]
గరిఘటాకోటి ఘీంకార శబ్దములు । భరిత భేరీ శంఖ భాంకారములు[illegible]
[2]వీర హుంకారముల్ విపులాట్టహాస । భూరి [3]సంరావముల్ బొబ్బలా[illegible]
బరిహాసజన వంది పాఠకశ్రుతులుఁ । [4]బరగి దిక్కులనెల్లఁ [5]బగిలించె [illegible]
గరుడ కిన్నర యక్ష గంధర్వ సిద్ధ । వరులు ఖేచరులును వచ్చి మో[illegible]
ఘనవిమానస్థులై కయ్యంబు సొంపు । గనుఁగొనుచుండిరి గగనమా[illegible]
చెలరేఁగి పూర్వపశ్చిమ సముద్రములు । తలపడి మొండొంటిఁ దాఁకి [illegible]
దితిజసైన్యంబును దేవసైన్యంబుఁ । దతిగొని యొక్కటఁ దార్కొన[illegible]
గౌరవబలమును గౌంతేయబలము । దారుణగతిఁ దాఁకి ధరణీశ, య[illegible]
మండలాగ్రంబులు మహితకుంతములు । భిండివాలంబులు పృథుముద్గ[illegible]
పరశుతోమరములుఁ బట్టిసంబులును । సురియలత్సలములు శూలము[illegible]
మొదలైన యాయుధంబులు మెఱయుచుఁ । గదసంబునేయుఁగఁ గడు[illegible]
బలువడిఁ బొడుతురు పంతంబుతోడఁ ; । బెలుకుర నడఁతురు పిరుఁదా[illegible]
త్రుంతురు హేతులఁ దొరుగంగఁ దలలు ; । చింతురు పొట్టలఁ [6]జెండి [illegible]
మొత్తుదు రంగముల్ మోఁదలుకట్టఁ ; । గత్తుల నెమ్ములు గాఁడనేయ[illegible]
పులులు కురంగాళిఁ బోలియించునట్టి । పొలుపునఁ బగతురఁ బుడమిఁ [illegible]

1. తర్వాత నిస్వార. 2. విరహ. 3. సంవారముల్. 4. పరఁగ. 5. పరగించె. 6.

అంచలు బిసముల నవని ఖండించు । సంచునఁ బ్రేవులు చక్కఁ ద్రెంపుదురు.
పరశుభూశంబులఁ బట్టిసహతులు । నురుశూలములఁ నెస్తురొలుకఁ జంపుదురు.
చెక్కులు ముక్కులుఁ జెవులు బాహువులు । నక్కలుఁ బిక్కలు నంసదేశములుఁ
1 గరములు శిరములుఁ గాళ్లుఁ జేతులును । జరణంబు లూరులు జానుదేశములు
బరులు పేరురములు ఫాలస్థలములుఁ । గరముగ్రముగ రణాంగణమున నిండఁ
గుంచియు నీడ్చియుఁ గూలఁగ్రుచ్చియును । నించియు వ్రాల్చియు నసుధవైచియును
ముసలమ్ములెత్తి యెమ్ములు నలియంగ । వెసఁ వేసి నడుములు విఱుగ వ్రేసియును
2 జేసేత విజయంబు సేకొనుపట్టి । కియూనఁ గయ్యము సేసి రమరులు వొగడ.
వెనుక దీసినవాఁడు వెడకీసు లేఁడు ; । మొనయకుండినవాఁడు మొదటికి లేఁడు ;
పాతిపోయినవాఁడు పరికింప లేఁడు ; । ఱూఁకకుండినవాఁడు నొకఁడును లేఁడు ;
పందయు మఱలేఁదు భావించిచూడ । నిందును నందును ఇభపురాధీశ !
" ఈ కురుక్షేత్రంబు ; ఇది పుణ్యభూమి ; । చేకొని యేలిన క్షితిపుని4మొద్ద
జచ్చిన సురలోక సౌఖ్యంబుగలుగు ; । మెచ్చుగా జయమైన మేలె " యటంచు
మిగిలినచేసలు మితి మేరలేని । తెగువలు నొండొండఁ దీయనియట్టి
దర్పంబులును ఘనసాహసములు । నేర్పులుఁ గడఁకలు నెఱయంగ, నంత
దాగుణ సింహానాదస్ఫురణములు । భూరి మహాహాసములను బొబ్బలను
హాటకగర్భాండ మవియఁ జేయుచును । వాటమై నిబ్బంగి వడి నిరువాఁగు
చండ దండాదండి సరి కిచాకిచిని । దండి ముష్టామిష్టి ధరఁ బోరుచోట
సందడికయ్యంబు సాగిన సమ్మఁ । పెంధూళి గగనంబు పెల్లుగాఁ గప్పె.
ఆవేళఁ దమవారి నటఁ బాతివారి । భావింపనేరక 4బ్రమసె జిత్తములు.
అతిమతి భటులదేహంబులఁ 5దోరంగు । తఱచైన శోణితధారలవలన
వారణ దానప్రవాహంబువలన । నారేణుపటలి తాసంతయు నణఁగె.
అప్పుడు సాత్యకి యాద్రుపదజుఁడు । చెప్పఁ జిత్రముగాఁగఁ జేకితానుండు
ధన్యవిక్రములైన ద్రౌపదేయులును । సైన్యసమేతులై చాలఁ గోపించి
కురుర ఘూర్జరలాట కోసల వంగ । శక కళింగాంధ్ర సాల్వ సౌవీర
మళయాళ కర్ణాట మగధాది దేశ । బలములతోఁ 6బోరి పాఱఁద్రోలుటయు,

---

1. కరమాల. 2. చెండేత. 3. యాజి. 4. బ్రమసి చిత్తముల. 5. మెఱుఁగు. 6. బొబ. (మూ).

నేనుఁగు [1]తండంబు లిరుగెలంకులను । మానుగా నేతేర మగఁటిమి మెఱసి
యైరావతారూఢుఁడగు వజ్రిపోలె । మూఁగుతి యొక మహామదకరి నెక్కి
"వేఁడి యశ్వత్థామ? వేఁడికృపుండు? । వేఁడి కౌరవరాజు వేఁడి?" యటంచు
వేఁడి వాలమ్ములు వెదచల్లుకొనుచు । వాడిమి పసమించి వచ్చుట చూచి
మార్కొన కరుదైన మగఁటిమివాఁడు । ధూర్తశీలుఁడు క్షేమధూర్తియన్వాఁడు

క్షేమధూర్తి యసురాజు భీమునితోఁ బోరి మడియుట

"అందెందుఁబోయెద వనిలజ, నీవు? । ఇందు ర" మ్మ్మనుచు బిట్టేచి [2]పిల్చుచును
దనదంతి భీమునిదంతిపైఁ గొలిపె । నసయంబు చిత్ర మేమని చెప్పవచ్చు?
అది గిరి గిరిఁ దాఁకునట్టుల భీము । మదసామజంబుతో మార్కొనె నపుడు.
వడముడి [3]తోమరవ్రాతంబు వఱపి । తొడిఁబడ నాక్షేమధూర్తిని నొంచె.
కసక కాండాభీల ఘనతోమరమున । నసిలసూనుని నొంచె నతఁడు కోపమున.
అంత బాణాసనహస్తులై వార । లంతకాకారులై యనిసేయుచుండ
నిరువుర చాపంబు లిష్వపరంపరల । మురిసినఁ గోపంబు ముప్పిరిగొనఁగ
మఱియుఁ దోమరముల మండుశక్తులను । అఱుక్రమ్మి మిగులఁ గయ్యము సేయునపుడు
వీడుతోమరముల నేపున నాతఁ । డొడికె భీము పేరురము నాటించె.
నాటిన మదిలోన నగటఁ గోపించి । 'నేటితోఁ గూల్తు నీ నీచు నే' ననుచుఁ
బవమానసూనుఁ డప్రతిమసాహసుఁడు । రవికరనిభతోమరము వీఁకనెత్తి
యతనిపై వైచిన, నంతఁ గరూశ । పతి నడుమనె దాని భగ్నంబు నేసి
యాఱుబాణంబుల ననిలజు మేనఁ । దూఱిపోవఁగ నేసి తొలఁగక యార్చె.
వేఱొక్కశల్లంది విషమబాణముల । మారుతి యాతని మదకరిఁ గప్పి
యా కిరూశాధీశు శరవాయిగొనక । దీకొని యాతనిదెసకును జనక
పటుగుణధ్వని దిశాభాగంబు వగులఁ । జటులసాయకములు చాల సంధించి
తొలఁగక యాక్షేమధూర్తి సామజముఁ । దలకొని జర్జరితంబు చేసినను
దటుకునఁ గనుఁమూసి దారుణగతిని । అటు[4]నిల్వనోపక యదిరొ మొగదిరిగి
[6]పాలుచు గంటల వెడ[5]మోఁతలు నిగుడ । నొలసి దిక్కులనున్న బలములు బెగడ

---

1. తుండంబు. 2. పిల్చుటయు. 3. భూచి. 4. గెల్వ. 5. మేన. 6. మొలచు. (మూ).

నంఖశంబున నొత్త నదియుఁ గైకొనక । ఘీంకృతధ్వనులతోఁ గెరలి వేపఱిచె.
పఱిచిన నార్చుచుఁ బొండునందనుఁడు । తఱిమె [1]దానిని వెనుదగిలి యుద్ధతిని.
ఆసమయంబున నధికయత్నమునఁ । జేసి యాకడిఁ ద్రిప్పి శ్లేమధూర్తియును
వెడమంట లుమిసెడు వెడఁదయమ్ములను । వడమండి వేనొంప, నడముడి గినిసి
యుఱక యాతనిచాప మొక్కటఁ ద్రుంచి । కఱకుఁబేనుఁగునొంచెఁ గడురభసమున.
చాపంబు వేఱొంది శరముల నతఁడు । చూపోప కా వాయుసూను నొప్పించి
దంతి నొక్కమ్మున ధర మ్రొగ్గనేయ । నంత నీఁబలమెల్ల నార్చె; నార్చుటయు
గిరినుండి లంఘించు కేసరిపోల్కిఁ । గరి డిగ్గనుఱికి యస్ఖలితసాహసుఁడు
గద చేతఁగొని లయకాలునిపగిదిఁ । ద్రిదశులు వొగడ నుద్వృత్తుఁడై పోయి
కుంభస్థలము బిట్టుగొట్టిన నతని । కుంభి రూపఱి కూలెఁ గుంభినిమీఁద.
అనముడింపక యతఁ డసిపాణి యగుచు । నెనవచ్చి యమ్మహావీరునిఁ గదియ
నిట్టిగదాహతి నింక సొంపెక్కఁ । నట్టకుఁ బెడఁబొంపె నతనిమస్తకము.
అతని మొండెంబు నూఱడుగులు వాఱి । పడపడి ధారుణీఁబడియె ఘోరముగ.
కులిశాహతంబైన కొండచందమున । నిలమీఁదనున్న యాయిభము చేఁగునను
బిడుగుతాఁకునఁ బడ్డ పృథులసింహంబు । నడువునఁ గెడసి మానిమీఱ్చి
కాకుత్స్థుచేఁ గుంభకర్ణుండు తెగిన । దాకొని పాతిన దైత్యులఁగిరి
ననయంబు ధృతిగుంది యతిభీతిఁ జెంది । మొనచూపలేక నీమొన వాఱుటయును
బనగల పాండవభటు లుగ్రవృత్తి । వెసనార్చి తఱిమిరి వెనువెంట నగిలి.
అంతఁ గర్ణుండు కాలాంతంబునాఁటి । యంతకుండునుబోలె నంతరంగమునఁ
గప్పినకోపాగ్ని కన్నులయందు । నుప్పతిల్లెఁగుమాడ్కి నొగి మంటలెసఁగఁ,
బొరిపొరి దానిపైఁ బొడము ధూమంబు । పరుసునఁ బొమసుడిపాటు వర్తింప,
ధవళహయంబులఁ దారొక్కొన్నరథము । అవసి విస్మయగతి నతిశయిల్లంగ,
నాతత శత్రుసైన్య[2]క్షయోత్పాత । కేతువునా దివిఁకేతువు మొఱయ,
దుందుభిపటహాది తూర్యరవంబు । వందిమాగధకోటి వర్ణితారవమునఁ
గోదండరవమును ఘోటకరవము । రోదోంతరంబుల రొదవెట్టుచుండఁ
దిరమైనవీరకఁ గాంతేయులమూఁక । శరజాలముల మఱి చతురుఁడై తాఁక,
[3]నాన యుల్లములోన [4]నాన నీసేన । పూని సేనానిప్రాపున నగ్గలించె.

---

1. నాతని. 2. క్షయోద్యాత. 3. వాని. 4. నానని. (మూ).

పాండవవీరులు పరమసాహసులు । పాంచాలయశులు దోర్బలధురంధరులు
దర్పంబుసొంపును ధైర్యంబుపెంపు । నేర్పు సురంబున నెఱపఁ జొచ్చుటయు
నిమిషాసురులకు ననిమైనయట్టి । యనువునఁ బేర్చె ఘోరాహవం; బందు
సూతపుత్రుని శరన్యూతంబులగుచు । భూతలంబునఁ బడి పొరలు నేనుఁగులు,
రంచలు వీడ సంరంభంబుతోడఁ(?) । గంచు[1]మించైపాఱు గంధనాగములు,
కుంభస్థలంబు నుగ్గులుగాఁగఁ బగిలి । కుంభినిపైఁ జచ్చి కూలు నేనుఁగులు
త్రుగ్గునేనుఁగులును మడియునేనుఁగులు । స్రగ్గునేనుఁగులును సమయునేనుఁగులు
విచ్చునేనుఁగులును వెచ్చునేనుఁగులుఁ । బచ్చునేనుఁగులును జదియునేనుఁగులు
నైయున్న సమగోర్వి నానకలుండు । నాయెడఁ గర్ణుఁ డా నరికట్టుకొనియె.
పెలుకుఱు నార్చుచు భీషునేసుంకు । తొలఁగక ద్రోణపుత్రుని నడ్డగించె.
వినుకు కేకయులగు విందానువిందు । లనువారి సాత్యకి యూనె నుద్ధతిని.
చిత్రసేనునితోడఁ జిత్రంబుగాఁగ । ధాత్రీశ, శ్రుతకర్మ తలపడి పోరె.
జితశత్రువుండైన చిత్రునిమీఁదఁ । బ్రతివింధ్యుఁ డేపార బవరంబుచేసె.
తగ సుయోధనుఁడును ధర్మపుత్త్రుండుఁ । దెగిసోరఁగడఁగిరి ధీశాత్ములగుచు.
సమసియు సమయని సంశప్తకులకు । నమరేంద్రసుతునకు నయ్యె యుద్ధంబు.
ఆ కృపాచార్యపై నగ్నికుండజుఁడు । భీకరాస్త్రములతో బిట్టేచి నడచె.
ఖండితనైజ శిఖండి కోపించి । దండి భోజేంద్రునిఁ బాఁకె నుగ్రతను.
క్రీడిపుత్త్రుండు శ్రుతకీర్తి రథంబు । కూడి మద్రాధీశ్వరుని తేరుఁ బాఁకె.
సహజవిక్రమశాలి సహదేవుఁ డలిగి । బహుభంగి యుసాజుపై వెసనేసె.
అడరి వైశ్యాపుత్త్రుఁడగు యుయుత్సుండు । తొడరె నులూకునితోడఁ బోరాడ.
ధర ధీరుఁడైన శతానీకుఁడార్చి । నరగర్వమునఁ గృతవర్మ మార్కొనియె.
సుబలతనూజాత శ్రుతసోములకును । బ్రబలనై సిద్ధించె బవరమంతటను.

సాత్యకిచే విందానువిందులు మడియుట

సారశౌర్యుండైన సాత్యకితోడ । వీరులు విందానువిందులు కడఁగి
దుర్మదంబునఁ బోర సురసములో వారి । కార్ముకద్వితయంబు ఖండించి యతఁడు

1. పెంచై. (మూ)

సునిశితాస్త్రంబులు చొనసె నంతంతఁ । దనువున శోణితధారలు దొరఁగ.
ఆ మహావీరులు నధికవేగమున । భీనుచాపములెత్తి పెల్లుగోపించి
యేయుచో మూవురయిప్పాసనములు । పోయెఁ దుత్తుమురులై భూరిబాణముల.
వేవేగమున వాసు విస్ఫుర్జుంబఁదఁ । జేవగల్గిన విల్లు చేత నమర్చి
మింట మంటలుగ్రమ్మ మీటిబాణంబు । మింట సంధించి యా విష్ణుసోదరుఁడు
'అనిలోనఁనిలుపఁగ నను వెందుఁగలుగు? । అనువింద, ద్రుంగిపో' మ్మని యేయుటయును
అసదృశ మకుట రత్నావళితోడ । వసుమతిపైఁ గూలె వాని మస్తకము.
అది చూచి కేకియు లతిభీతి నదిరి । మదమేది నిర్విణ్ణ మానసులైరి.
అనుఁగుఁ దమ్ముని మృతి యాత్మలోఁ గోప । మినుమడింపఁగఁ జేయ నేచి విందుండు
రుంద్ర బాహాబలగూఢి నిరస్త । తంత్రుఁడై యొండుకోదండంబు దాల్చి
మండుచు శినిరాజుమనుమనిమీఁదఁ । జండసాయకముల జడి వంచుటయును,
బదియుఁ దొమ్మిదియాఱు పటు భల్లములను । ఉదరి సాత్యకి వాని యుబ్బెల్ల నణఁచె.
ఒండొరు సూతుల నొక్కటఁ దునిమి । యొండొరు హయముల నుర్విపైఁ గెడపి
యొండొరు చాపంబు లుగ్రవేగమున । ఖండితంబులు చేసి కడు రోషమునను
అసి చర్మ శోభిత హస్తులై వారు । వసుధకు లంఘించి వరగర్వరేఖ
నిప్పులు రాలెడు నేత్రంబు లొప్పఁ, । జొప్పడి యొండొరుఁ జుట్టివచ్చుచును
గరవాల విద్యుదుత్కట చర్మ వారి । ధర [2]మధ్య సందీప్త తనువులై వారు
అంత నిక్కంబున నతి లాఘవమున । నెంతయుఁ జరియించి యిలమీఁద వ్రాలి
వ్రేయుచుఁ దప్పుచు వ్రేటుపూఁ బెఱిఁగి । పాయుచు డాయుచు బలిమి చూపుచును
గడిమి డింపక చిత్రగతిఁ బోరుచోటఁ, । బుడమి నొడ్డనమునఁ బొలసె ఖేటములు (?)
మేవెరవునఁ జొచ్చి మిగులుఁగ హెచ్చి । గోవిందు తమ్ముఁ డా కుటిలాత్ము విందు
కదలికా వృక్షంబు ఖండించు నట్లు । లదనున నడుము చయ్యన దెగ వేసె.
విందానువిందుల విషమసాహసుల । నిందిరావిభుతమ్ముఁ డీ భంగిఁ గూల్చి
వేవేగ విజయుఁడై విబుధులు వొగడఁ । దా వచ్చి యొక్కొ యుధామన్యు తేరు.
ఎక్కి యంతటఁబోక యేపు దీసించి । గ్రక్కున వేఱొక్క రథముఁ దెప్పించి
తలకొని శీఘ్రంబె తానందు నెక్కి । బలువిడిఁ గేకయబలముపై నెక్కె."

---

1. నిలువని యనుపెందుఁ గలుగ. 2. సుద్యదీపిత తరుణులైవారు. (మూ)

అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయ క్ష్మితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యూహింఁప । నెప్పాటఁ గథ చెల్లె నెఱిఁగింపు మనిన
వైకుంఠనాయక, ద్వారకావాస, । కాకోదరాధిప క్రైవేయ వినుత,
సగుణనిర్గుణ, దేవ, సహజప్రభావ, । నిగమగోచర, కృష్ణ, నీరజనాభ,
ఘనమౌని హృద్గేహ కలిత సందోహ । వినుతప్రకాశ, శ్రీ వెంకటాధీశ,
భక్తవత్సల, జగత్పావన, భుక్తి । ముక్తి ప్రదాయక, మ్రొక్కెద నీకు.
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పాన ద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్రవర్య
రచితమౌ కర్ణపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతముగా నొక్కఁటి యయ్యె.

ద్వితీయాశ్వాసము

శ్రీ భూసమేత, యాశ్రితపారిజాత, । శోభిత వైభవా, సురముని వినుత,
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁ దొడఁగె:
ఆరీతి సాత్యకి యతుల విస్ఫార్తి । దేరెక్కి మిగుల నుద్దీప్తుఁడై మెఱసి
తూరికాసి తోమర కుంత కుఠార । శరచక్ర కాంతులు చదలఁ గ్రిక్కిఱియఁ
గేకయ బలము తాఁ గిట్టి నర్వసును । బ్రాకటంబుగఁ గొట్టి పాఱ్వైచుచును
లక్షలు కోట్లు పోలంగ నర్బుదము । లక్షయ సంఖ్యమై యలరు బాణముల
విశ్వరూపము చూపి విజయ విఖ్యాతి । శాశ్వతుఁడన మించె జగదేకనాథ!
అత్తతి శ్రుతకర్ముఁ డాచిత్రసేనుఁ । డుత్తుంగ బాహాబలోద్ధతి మెఱయ
గండ భేరుండయుగ్మముభంగిఁ గదిసి । దండిఁ బెనంగుచో దంతిపురీశ,
నీ మనుమని వైదు సిష్టురాస్త్రములు । నామేటి చిత్రసేనాఖ్యుఁ డేయుటయు,
నాతఁడు నవబాణహతి వానినొంచి । సూతుని వైదంట నుడివడ నేసి,
దేవ, నీసుతఫాలదేశంబు వగుల । వేవేగ నేసిన వివశుఁడై వ్రాలె.
అతఁడట్లు మూర్ఛిల్ల నంతటఁబోక । యితఁడు పైపై నేయ నెంతయుఁ దెలిసి
శిశువుకోదండంబు చిత్రంబుగాఁగ । ననదృశగతిఁ ద్రుంచె నక్కారవుండు.
బాలుండు మించైన బంగారు కట్లు । మేలు విల్లొక్కటి మీఁదుగానెత్తి
బెట్టుతూపుల నేదు [1]పెరిగిన యట్లు । నెట్టన గావించె నీకుమారకుని.
శ్రుత కర్మ వక్షంబు చూడ్కిలక్ష్మించి । శితసాయకంబేసెఁ జిత్రసేనుండు.
అది యర్ధచంద్ర బాణాహతిచేతఁ । బది తునుకలు చేసి బాలుండు నార్చె.
ఆర్చియుఁ గోపించి యాశ్రుతకీర్తి । కార్చిచ్చుఁ బోలెడు కాండంబు దొడిగి
'బకవైరి కని యేగుపఱచినవాని । నొకభంగిఁ జంపకయుండితిఁ గాక
వీఁ డింత పోరునే! [4]వీనికిఁ గలుగు । పోఁడిమి నూపకపోనని.' ననుచు
రోషతామ్రాక్షుఁడై రుద్రుఁడువోలె । శేషజిహ్వాగ్ర విశేషబాణమున
మిత్రేంద్రముఖ్యులు మింట వీక్షింపఁ । జిత్రసేనుని శిరశ్ఛేదంబు చేసె.

---

1. రేగిన. 2. వర్మ. 3. వర్మ. 4. విండింత. (మూ)

[illegible] యాచిత్రసేనుని జూచి । శ్రుత¹కర్ముఁ డత్యేన చుట్టుముట్టుటయు,
[illegible] రథంబుఁగప్పఁ । జేసినయుద్ధతిఁ జెంపాగి యాతఁడు
[illegible] జోలు । వివిధరీతులఁ దోలె వినుము భూనాథ !

ప్రతివింధ్యుఁడు చిత్రుఁ డను రాజుఁ జంపుట

[illegible] ప్రతివింధ్యుఁ డైదుమబాణములఁ । నొప్పించెఁ జిత్రుని నుఱశక్తి నెఱసి.
[illegible] కేతుదండంబు ; । ముడివడ సారథి మూఁట నొప్పించె ;
[illegible] నోనేసె. । జయమొప్ప నీరీతి సమరంబు సేయుచుండ
[illegible] చిత్రుఁడు మండి । చిత్రరథస్ఫూర్తి క్షితి యెల్ల నద్రువఁ
దూర్య [illegible] శంఖ దుందుభి పటహ । తూర్యరావంబుల నద్రులు వగులనోయ,
[illegible] సుభట । సందోహ జయజయ శబ్దముల్ నిగుడఁ,
[illegible] కౌరవుఁడు । బమ్మెరవోవ ద్రౌపదిపట్టి నేసె.
[illegible] తేయువిభుకుమారకుఁడు । తాఁకి యాతనివిల్లు దళనంబుచేసి
[illegible] సత్వరంబునను । శక్తి బాహాశక్తి చతురతఁ బఱపె.
[illegible] వెలుగా నతఁడు । విదళించి సూతాశ్వవితతిఁ జంపినను
[illegible] బైన । యాతె యావిభునిపై నిశఁ డడరింప
[illegible] తోకచుక్కయుఁబోలె । గాటమై వచ్చుటగని కౌరవుండు
[illegible] కొ[illegible]వైచె [illegible] । జేయుచ్చిపోవ నచ్చిత్రాహ్వయుండు.
[illegible] ప్రతివింధ్యుఁ ⁶డలిగి । వ్యూహంబు చలియింప నుగ్రతోమరము
[illegible] యుక్తి [illegible] । నొడలు నుగ్రంబుగా నుచ్చిపోవుటయు,
[illegible] చందనమునఁ । జిత్రుఁ డురఁగఁ ద్రెళ్లెఁ జిత్రంబుగాఁగ.
[illegible] యెల్ల । జూచి [illegible] లక్షుల నుప్పతిల్ల
[illegible] । [illegible] రంబై [illegible]
[illegible] । [illegible] శక్తి [illegible]
[illegible] చు । (మిహిర [illegible] మెయి [illegible] కమింపఁ,
[illegible] బు లంతఁ) । ప్రతివింధ్యుఁ [illegible] దోడుపడుటయు, నపుడు

1. [illegible]. 2. [illegible]. 3. శౌర్య. 4. తుమ్మెద. 5. నొచ్చిన. 6. డరిగి. (మూ).

మనవారు వెన్నిచ్చి మరలిపోవుచును । మనుజేశ, పాఱరి మఱియేమి చెప్ప.
బలువిడి గురుపుత్త్రుఁ డతిదుర్దముండై । కలనంబు లోకభీకరముగాఁ జెల్లె.
పంబి యశ్వత్థామ పావనరథము । తొంబదితూపులఁ దూలనేయుటయుఁ
దళిమి యాద్రౌణిపై ధర్మజానుజుఁడు । పఱపె సాయకపరంపరలు పెల్లుగను.
చటులాస్త్ర మొక్కటి కీనిన నైనుమటయుఁ । బటుభంగిఁ గీలించె బ్రహ్మాస్త్రోత్తముఁడు.
కరువలిపట్టియుఁ గొండెత్తిపోవ మును । నెఱయ నశ్వత్థామ నటలంబు నాఁటె.
జననాథ, భీముండు చాపవిద్యలను । తనయుండు నీభంగి దర్పితుండగుచు
జన్యంబు తొంటిసామర్థ్యంబు మీఱి । యన్యోన్య జయకాంక్షులై [1]సేచుచునపుడు
మిహిరాంశువను తేజ, మోగని చాగ । మహితాస్త్రపటల సంబరమునఁ గప్పుటయుఁ
బగలు చీఁకటియయ్యె; భానుండు మాసె; । జగతీతలంబెల్లఁ జంచలం[2]బయ్యె;
దారుణసింహనాదంబుల దిగంత । పూరణకర్ణముల్ పడిఁ జెవుడ్వడియె;
కులగిరు లగలె; నా కూర్మంబుఁ బెగలె; । తలఁకు జనించెఁ బాతాళవాసులకు;
క్రాఁగిన యొసపులగతి సముద్రములు । గ్రాఁగె; బీటలువాఱె మొగి నాల్గుదిశలు.
వారలఁ జూచి గీర్వాణు లిట్లనిరి : । "ఔరా! ఈ యోధులు సూర్యసన్నిభులు;
పోరెంచఁ బాండవయోధులు భువిని నట్టి । సురాసురుల పోరులు చూడఁగఁ గలమె.
ఎక్కటియుద్ధంబు లీనియిలువుల మున్ను । వెక్కసపు విధము కానఁగఁ డదేల!
జమదగ్నిరామ నిర్జరనదీసుతుల । సమరంబు దీనితో సరిసేయరాదు.
కడచి నొండొరులను గడవంగలేరు; । కడిమి నొండొరులను గదలింపలేరు;
చలమున నొండొరు సమయింపలేరు; । (బలసి యొండొరులను మరలింపలేరు)
ప్రళయకాలోదగ్ర రవియుగంబట్లు । [3]తిలకితాస్త్రద్యుతిఁ దేజరిల్లెదరు.
కలిగిన బల మిట్లు కలుగంగవలదె! । బలిసినఁ జలమిట్లు బలియంగవలదె!
దొఱకిన యలవిట్లు దొఱకంగవలదె! । నెఱనైన వెరవిట్లు నెఱయంగవలదె!"
అని వినుతించుచు సంతోషితమున । ననయంబు వేడ్కఁ గన్గొనుచు [4]మారుచుచుండ
నొండొరు పాయమునుల యుద్భుతలీలఁ । యొండొరు నస్త్రాతుల నొక్కటఁ ద్రుంచి,
యొండొరు కాయంబు లొండిఘ్నులఁ బాల । నిండఁ గ్రుచ్చుచు పెను సగుచుండఁగ నోలి
ఘటజన్ముపట్టియుఁ గరువలిపట్టి । పటువీఱార్చ రథములపై బ్రేరపడుచు.
ఆరీతి నొరసిన యాహవమందు । సారథు లత్యంత సాహసులగుచు

1. పోరు. 2. బంటె. 3. తిలకాస్త్రద్యుతిదీప్త. 4. సేయుచుండు (మా).

వలనుదీపింపఁ గేవలముగా ననికిఁ । దొలఁగ రథంబులు దోలిరెంతయును.
నరతనూభవ ముద్రనాథు లుప్పొంగి । పొరి దిక్కు లల్లాడఁ బోరుచున్నెడ ని
తప్పక శ్రుతకీర్తి తనతాతయొడలు । ముప్పదియమ్ముల ముస్పూగా నేసి
సత్వరంబున మూఁడుశరముల సూతు । సత్వంబు స్రుక్కించి శౌర్యమెక్కిం
వాలంబుమెట్టిన వడి రోఁజునట్టి । కాలాహివిధమునఁ గనలి శల్యుండు
శ్రుతకీర్తి లోక విశ్రుతకీర్తిఁ గిట్టి । వితత శౌర్యప్రభా విఖ్యాతి మెఱయ
[1]స్యూత సాయకముల సోనలు గురిసి । సూతుని నొప్పించె సురలెల్లఁ జూడ.
అంత రౌద్రాకారుఁడై క్రీడి కొడుకు । దొంతి వాలమ్ములు తొమ్మిది తొడిగి
తనువుచ్చిపోవ నద్ధరణీశు నేసి । పొనరఁ గాండత్రయంబున సూతు నొంచి
పంచాస్త్రుఁడును బోలెఁ బంచబాణముల । ముంచి మద్రేశ్వరు మొగతిరిగింప,
భ్రూకుటితాస్యుఁడై బోరన విలయ । కాకోలకంఠసగతి శల్యుఁడేచి
చాపంబు ఖండించి సప్తబాణముల । నేపెల్ల నడఁచిన, నింద్రపౌత్రుండు
కోదండ వక్త్రుఁడై కోదండదండ । మాదండ గైకొని యధిక వేగమున
వారిదం బద్రిపై వర్షించుభంగి । ఘోరాస్త్రకోటులు గురిసె నందంద.
మనుమనిచాప మమ్మద్రనాయకుఁడు । దునిమి తొమ్మిది వాఁడితూపుల నేయ
దాతయమ్ములు నొచ్చి తాతను మెచ్చి । చాతుర్యగతి మించి వాలఁ గోపించి
దండహస్తుని గదాదండంబు వోని । దండ మాయత భుజాదండుఁడై యెత్తి
'యూడనిఁ బొడకు మో తాత!' యనుచు । నోడక యప్పుడత్యుగ్రత వైవ
నొగిఁ గృతఘ్నున్నకైన యుపకృతి వోలె । మొగి సూతఁడేచి ముమ్మురియలు చే
శక్తియొక్కటి భుజశక్తి సంధించి । యుక్తిచాలఁగఁ బెంచి యొగి నిగిడింప
నది మంట లుమియుచు ననిలవేగమునఁ । బది దిక్కులును జెపుడ్వడఁగ మ్రోయ
మిడుఁగుఱు లెగయంగ మిన్నేరు వేఁడి । నుడుకంగ సైన్యంబు లొక్కటఁ గ్రుం
శూలిశూలము భంగి సూర్యునిభంగిఁ । గాలకూటముభంగిఁ గడఁగుట చూచి
కలఁగి కొందఱు భీతిఁ గసవులు గఱవఁ, । దొలఁగి కొందఱు యుద్ధదూరులై వఁ
మరలి కొందఱు శల్యసూతునఁ గొదుఁగ, । దురములోఁ గొందఱు త్రొక్కిళ్లఁ వె
శల్యుండు రిపుమనశ్శల్యుండు రుద్ర । తుల్యుఁడుగ్రంబైన తూపు సంధించి
యాశాంతములు నిండి యరుదెంచుచున్న । యాశక్తిఁ దునుమాడి నటఁ బేరు

---

1. సూత.

పిన్న వాఁడయ్యును బెన్నెత్తురుట్టఁ । దన్నేయుచున్న మాతని లావుచూచి
'మనుమఁడు తాతకు మాటాడ నేర్చె' । ననుమాట నిజమయ్యెనుచు శల్యుండు
జవనారి కప్పుడు జవమునఁ దొడిగి । తివిరి సారథిఁల తెగ్రవేయుటయును,
అనిల వేగములైన యశ్వరత్నములు । అని వెడలఁగ నీడ్చె నాతని రథము.
అంతట శల్యుండు నధిక రౌద్రమున । నెంతయుఁ బెంపొంది యేఁగ్గఁించి
జ్యారవంబున దిశాచక్ర మంతయును । బూరించుకొనుచు నప్పుడు వెసనార్చి
పఱివఁ జొచ్చిన సేనఁబడి నూదివెంట । సొరిది సూత్రంబును జొచ్చినయట్లు
తెఱపి గనుంగొని తెగువతోఁ నంత । నతిమతిఁ జొచ్చి సాయకముల నటుట్టి
కాఱడవులఁ గాల్చు కార్చిచ్చు రీతి, । మీఱి దంతులఁగూల్చు మృగరాజుభంగి,
మూఁడూళ్లు గాల్చిన ముక్కంటి పగిది । వాఁడిమిఁ గాంతేయ వరబలంబులను
నమరోర్వీ బెక్కండ్ర సమయించి మించి । సమవర్తిపురికి విచ్చలవిడి ననిచె.

దుశ్శాసనుఁడు సహదేవునితోఁ బోరి మూర్ఛిల్లుట

సహదేవుఁడేచి దుశ్శాసనుమీఁద । బహుతరాస్త్రంబులు పరఁగించుటయును
బోఁడిమి యువరాజు భూరి శరత్రయము । వాఁడిమి సహదేవు వక్షంబు నొంపఁ,
జాపంబు ద్రెంచియించి శౌర్యంబు వెంచి । కోపంబు బల్మి భ్రూకుటికల్మి దోఁపఁ
గరువలి నెలవున ఘన పతాకంబు । మెఱయ శరవ్యతి మిహిరుతో నొరయ
రథగతి నిజమనోరథగతి మిగులఁ । బ్రథితాశ్వ[1]ఖురహతిఁ బ్రాతాళ మగల
నవ్య విక్రముఁడైన నకులానుజుండు । దివ్యులచ్చెరువంది దృష్టించి చూడ,
డెందంబు పెన్నొబ్బ డెబ్బటితూపు । లందించి యాతని యదటణఁగించి
కాండత్రయోపగ్ర ఘనతరాహతులఁ । గిరుకు మీఱిన సూతు గబ్బు మాన్పుటయు,
నతికోప రక్తాక్షుఁడై కౌరవుండు । చతురిత మాద్రేయు చాపంబు దునిమె.
అతఁడొండు కార్ముక మతిమతిఁ గొనుచు । వినత రణప్రౌఢి విలసిల్ల నపుడు
కపటాత్ముఁడై యొక్క కాండమేయుటయు । సహదేవమిత్రజ్వాల లడరి యే తేరఁ
గడు వెసనెత్తిన కరవాలమునను । దడయక యువరాజు దానిఖండించె.
ఇంద్రచాపప్రభ నెసఁగు చాపంబు । సాంద్రవైఖరిఁగొని చండ కౌరవుఁడు

---

1. నిజ (మూ).

కంకపత్రంబులు ఘనచతుష్షష్టి । పంకింప సహదేవుపైఁ బఱప,
వఱల మున్నూటిరువది వాఁడికోల । లతిమూఁతఁ గురియించి యశ్రమలీల
నీలకంఠము సర్పనిచయంబుఁ ద్రుంచు । పోలిక నబ్బాణములు పొలియించి,
హస్తలాఘవమును నస్త్రలాఘవము । శస్త్రమై పెనుపొంద సహదేవుఁ జేచి
శాతధారాభీల చటుల బాణంబు । లాతనిపైఁ బెక్కు లడరించుటయును,
అవి యంతవట్టును నవలీలగాఁగ । వివిధ ఖండములు గావించి కౌంతేయుఁడు
శరనవకంబున సారథియురము । నరుదార నాటించి యార్చె; నార్చుటయు
నాలోన సహదేవుఁ డలుకమైఁ గాల । కాలుఁడై భీముఁడు కనుపడి నిగుడ
"రమణి పాంచాలి చీరలు సభలోనఁ । గ్రమమేది యొలిచిన కష్టాత్ముఁ దెచ్చి
పరమేష్ఠి నా దృష్టిపథమున నిలిపెఁ । బరఁగ నాచేసిన భాగ్యంబు గాదె!
భీముప్రతిజ్ఞ తప్పినఁ దప్పెఁగాక । యీ మదాంధునిఁ బట్టియేఁ గూల్తు." ననుచుఁ
(బటు బాణమొకటి యంబరమున దీప్తి । పటలంబుపర్వ నుద్భట వేగవృత్తి)
నేసిన, నది సేనలెల్ల భీతిల్ల । నోసరపడక జో డుచ్చిపోవుటయు,
తొమ్మి వ్రక్కలువాఱి రుధిరంబు గాఱి । [1]దిమ్మరి మూర్ఛిల్లి తేరుపై వ్రాల
సూతుండు నురుభయ శోకాత్ముఁడగుచు । నా తేరు గొనిపోయె ననికి దూరముగ.
అతిరౌద్ర రుద్రవిహారుఁడై సోమాద్రి । సుతుఁడు తద్బలవార్ధి సొలవక చొచ్చి
మందరాద్రియుఁ బోలె మహితధైర్యమున । నందంద కలఁచి యెట్టెట్టు గావించె.

కర్ణనకులుల ద్వంద్వయుద్ధము

కర్ణుండు నకులుండుఁ గడు మచ్చరించి । దుర్నివారంబులంబులతోఁ బోరుచుండ
ఆ సూతనందను నలుకతోఁ జూచి । యీసున మాద్రేయుఁ డిట్లని పలికె:
"ఎన్నఁడు కర్ణుతో నెక్కటియుద్ధ । [2]మన్నది కల్గునో యనుచుండ నేఁడు
తలఁచి నిన్నిటఁ దెచ్చి ధరణి నాయెదుట । నిలిపిన బ్రహ్మను నెఱయ మెచ్చితిని.
కడు సుయోధనునింటఁ గడిమూఁడ సేయఁ । గుడిచి దేహమున నెక్కుడు కండ పెంచి
క్రొవ్వు వాతెరఁ బట్టి కుఱుబొజ్జ వెట్టి । క్రొవ్వాఁడి మించులగోల్లు మీఱుచును
గలహంబు పాండవ కౌరవులకును । దలఁకొని పన్నిన తండ్రివి గావె!

1. దెమ్మరి. 2. మున్నది కల్గునొక్కో యనుచుండ. (మూ)

అదిగాక ద్రౌపది నతిపుణ్యసాధ్విఁ । బదరి దుర్భాషలు పలికిన ద్రోహి !
నాశరంబుల నిన్ను నాశంబు చేసి । యాశతీఱంగఁ జూడ కాలు నే కినుక !"
అనవుడు మీనాసంబులదర సాంద్రేక్షుఁ । గనఁగొని యుగ్రుఁడై కర్ణుఁ డిట్లనియె :
"సత్క్షత్రియుండవు శౌర్యధుర్యుఁడవు । వీక్షింప దివ్యాస్త్రవేదివి గాన
బలుకులఁ బనియేమి భండనభూమిఁ । జులుకన నీలావు చూపుదుగాక."
యనుచు రాధాపుత్రుఁ డాతని మీఁద । జొనిపె డెబ్బదిమూఁడు సునిశితాస్త్రములు.
ధనువు ఖండించియుఁ దనువున నాటెఁ । దనకంగ ముప్పది దారుణాస్త్రములు.
కాండాసనంబొండు కడఁకతోఁ గొనుచు । గాండీవితనుల్గ డఖండ తేజుండు
ఈరేడు బాణంబు లిసజుని మీఁదఁ । గూరించి ముప్పదికోలల నొంచి
పాఱవాతమ్ముల బలువిడి మూఁడు । సారథి మీఁద ¹బింజలబంటి దించి
విల్లొక్కశరవానిన విదళించి యతని । త్రుళ్లడంచెను నాల్గుతూపులచేత.
సరవి నీరీతిని జాపంబు దునుము । సరసిజాప్తసుతుండు సరవిమై నంత
వొంకపండునుబోలె నొప్పులచేత । వింక విల్లొక్కటి వీఁకఁ గైకొనుచుఁ(?)
జుఱచుఱ నిప్పులు చూపులఁ దొఁగఁ । దఱిమి యా నకులు నుద్ధతిని దాఁకుటయుఁ,
బేర్చి యయ్యిరువురు భీకరాస్త్రముల । కోర్చి మహోగ్రులై యుద్ధంబు సేయఁ
గర్ణుండు నిగిడించు కాండజాలములు । తూర్ణవైఖరితోడఁ ద్రుంచుఁ బాండవుఁడు.
నకులుండు పఱపెడు నారాచపంక్తి । ప్రకటించి ఖండించుఁ బద్మాప్తసుతుఁడు.
తూపులొండొరులను దూలనేయుదురు ; । తూపులొండొరుల నెత్తురులముంపుదురు ;
ధృతిఁ బరస్పర ఘోర దివ్యాస్త్రములకుఁ । బ్రతిసాయకము లేసి బయలు సేయుదురు.
సారథి రథరథ్యచయముల మ్రోఁత । లా రథికుల యార్పు లా గుణధ్వనులు
వినవచ్చెఁగాని, యా వీరపుంగవులఁ । గన రాదు పెంధూళి గ్రమ్మిన కతన.
ఆ సమయంబున సవ్యాంశుపుత్రు । బాసటగా వచ్చి పాంచాలబలము
ఖరకరసూతి భీకరసాయకములఁ । గరములు దునిసియుఁ గంఠముల్ దెగియుఁ
బసదక్కి యొక్కట బన్నురించియును । దెసచెడి భయమునుచే దిక్కు²మొక్కయ్యు
నమ్మిన వమ్మయ్యెను వంజువాఱియును । ఎమ్మెదూలియుఁ బలాయితమయ్యె నపుడు.
అదిచూచి నీయోధు లదయులై యతనిఁ । ³బొదివి రక్కనిఁగప్పు మొగిళులుఁ బోలె ;

1. పిజ్జల. 2. ముక్కయ్యు. 3. పొదివిరి కప్పు మొగిళులుబోలె. (మూ).

పాండవు నత్యుగ్రబాణపాతమున । గండెల్లఁజెఱి దూరగతుఁలై రణిచి.
ఎడగలుగంగ నిట్టిరువాఁగు నిలిచి । కడఁగి వారల యుద్ధగతిఁ జూచుచుండె
సూతజుఁ డాపాండుసూనుని గెలువ । సూతాశ్వ కోదండ సూర్యునిఁజేసి
విక్రమలీలఁ ద్రివిక్రముండగుచుఁ । జక్రరక్షకులనస్త్రము లుగ్గిదొలిపి
పలకయు వాలు నబ్బలియుండు గొనిన । జెలరేగి నడిబంకిఁ జెక్కలుచేసె ;
తునుకలు తేరిపైఁ దొరఁగకమున్న । యనువార గదయెత్త నది గూపులాఁపి ;
విరథుఁడై నకులుఁ డుర్వికి డిగ్గదాఁటి । పరిఘాభిరాముఁడై పగతోర నిలిచి
పరిఘంబు పొలియించి భర్మపుంఖముల । శరనులు గురిసిన, జనిసి పాండవ్యుఁడు

కర్ణుఁడు నకులు నొవ్వనాడుట

ఎల్లవారును జూడ నేపెల్లఁ బోలిసి । పొల్లయై సంగ్రామభువి నోడిపాఱి,
వెనుకొని కర్ణుఁ డవ్వీరుకంఠంబు । తనచాపయష్టిచేఁ దగిలించి పలికె :
"పొల్ల, నీవెక్కఁడ పొడిచివచ్చితివి ? । ప్రల్లదంబున నొవ్వఁబలికితి నన్ను ;
అప్పటిబీరంబు లప్పటికాఁకు । లిప్పుడెక్కఁడవోయె ? నేల పాఱెదవు ?
నా లావుకొలఁదియు నాసాహసంబుఁ । జాలు నీ వెఱిఁగితి జననాథతనయ !
ఓపఁజాలక నన్ను నోవెట్టికాన ! । నీ వెన్ని పలికిన నీమీఁదఁ దెగను.
ఓపిన మార్కొను మోపకయున్న । వే పొమ్ము పాండవవిభునియొద్దికిని.
కాకున్న సర్జునుఁడకైనఁ బొమ్ము ; । రాకు మెన్నఁడు నిట్లు రణగంగమునకు."
అని కుంతివాక్యంబు లాత్మఁజింతించి । జననాథ, నకులుని జంపక విడిచె.
నినుపారుసిగ్గుతో నిట్టూర్పుతోడఁ । జని పాండవాగ్రజు స్యందసంబెక్కి
కుంభ వినిష్క్రిప్త కుండలివోలె । గుంభిపురీశ, నకులుఁ డుండె నంత.
తనయు విజృంభణత్వంబు వీక్షింప । నెనయంగఁ బొడవున కెక్కినో యసఁగఁ
దరణియు మధ్యాహ్నధారఁ జెన్నొందె ; । ధరణిఁ గర్ణుఁడు ప్రతితరణియై వెలిఁగె.
ఈతీతి నప్పాండునృపసూతిఁ గలహ । ధారుణిలోపలఁ దలపట్టి విడిచి
కలధౌత[1]కాశసంకాశ తురంగ । కలితకంబు ప్రభాకమనీయకేతు
సురుచిర మాణిక్య శోభి సమీర । నిరుపమగతియుక్త నిజమహారథము

---

1. కాల. (మూ).

పరఁగంగఁ గర్ణుఁ డున్కటవృత్తితోడఁ । బఱపించి సోనుకబలములఁ దరిసి
కాలాగ్నికీలలకరణి మెఱుంగు । లోలి మిన్నులఁ బర్వ నుగ్రబాణములు
చిత్రవానయుఁబోలె క్షితిఁ గదియించి । క్రొత్తగా సూతులఁ గొట్టినై చియును,
మూఁకలు మూఁకలై మొగిఁ బన్నిచచ్చి । తాఁకిన రథికుల తలలు ద్రుంచియును,
బడగలు గొడుగులు బహు చామరములు । పొడిపొడి గానించి పుడమి రాల్చియును,
అంకుశంబులతోడ హస్తాళితోడఁ । గొంకక గజములఁ గొట్టి త్రోచియును,
వేదండములఁ జంపి విపులకుంభములు । భేదించి ముత్యాలు పృథ్విఁ జల్లి యును
ముందఱి రౌతుల మోఁది గుఱ్ఱములు । కదనముల్ చెండాడి కాళ్లు ద్రుంచియును,
మొవలఁ గళ్లెంబులు మోరలఁగూడి । చిమురుపలై పోఁగ జెలఁగి చెక్కి యును,
శాతాసి తోమర చాప శరాది । రీతి సాధనములు రిత్తన్నచ్చి యును
చేతుల కసివోవఁ జెండి కాల్వురను । భూతకోటికి బలి పుడమిఁ బెట్టి యును,
బుట్ట లెక్కినవారిఁ బొరిఁ బ్రాణభీతిఁ । జెట్టు లెక్కినవారిఁ జేకాఁచి విసిచె.
అవనీశ, నీపుత్రుఁడగు యుయుత్సుఁడు । గనిసి యులూకునిఁ గడిదిబాణమున
నొంచినఁ గోపించి నుతశక్తి [1]నతఁడు । త్రుంచె నాతనిచిల్లు తునుకలుగాఁగ.
అక్కజహారకుఁ డంత నన్యచాపంబు । గ్రక్కునఁ గైకొని కడిమిఁ జీపించు
తూపు లర్వదినాల్గు తొడిగి నీమఱఁది । యాపున గ్రుచ్చియు రోషంబుతోడ
మొక్కలుండై సూతు మూఁడు బాణముల । స్రుక్కనేయుటయును సుబలనందనుఁడు
మిక్కిలి నొచ్చియు మితిలేని యలుక । నక్కజంబైన రౌద్రావేశమునను
సాయకం బొక్కటి సారథిఁ దునిమి । యాయెడ నల్గింట హయములఁ జంప
మర్మవిభేదన మార్గణహతుల । నిర్మథితాంగుఁడై నీకుమారుండు
అందఱుఁ దనుజూచి హాస్యంబుసేయఁ । జిందఱవందఱై చెడి పాఱిపోఁగ
నొండు రథంబెక్కి యుడుకున స్రుక్కి । యుండెఁ గాగస్సైన్య ముప్పొంగి యార్వ.
అంతటఁ బోవక యాయులూకుండు । సంతకాకాఁడై యురదంబు పఱపి
బలువడిఁ బొంచాల బలముల కూతికి । కొలఁది మీఱిన నాఁడికోల లేయుచును,
దవవహ్ని వనముల దహియించునట్టి । తిపుటఁ జరించె నుగ్రోగ్రంబుతోడ.
శ్రుతకర్మ నకులునిసుతు శతానీకు । ధృతిఁదాకి యార్చుచుఁ దెగి పోరునెడను
సారథిహానియుఁ జచ్చిన హరులు । నా రథులకు సమమయ్యె ; నాటయును

---

1. వరుఁడు. (మూ)

విరథులై యుద్ధంబు విడిచి వే చనిరి । తిరముగా వేఱొండు తేరుల కంత.
నతిశక్తి భీమసేనుని పుత్త్రుఁడైన । సుతసోముఁ దలపడి శూరుఁడై శకుని
యతఁడేయు శరములు నతనిరథ్యములు । నతని పతాకయు నతని రథంబు
మత్తుమురుగ నాఁగఁ దునుమాడుటయును, । అత్తఱి సుతసోముఁ డవనికిదాఁటి
విలు గేలఁబూని దోర్వీర్యంబు మెఱసి । బలు నారసముల సౌబలుఁ జాలనొంప
నాలోనఁ గోపించి యట సౌబలుండు । బాలునివిల్లు దోర్బలశక్తిఁ దునుమ,
విను మేమి చెప్ప నవ్వీరుండు చేతి । తునుక నాతనివిల్లు తునుకలు చేసి
శ్రుతకీర్తి రథము విశ్రుతకీర్తి నెక్కి । సుతసోముఁడుండె నక్షుల నిప్పులుఱల.
అత్తఱి వేఱె విల్లంది యా శకుని । యత్తెఱపిని చొచ్చి యార్పులు చెలఁగఁ
పాండవ రథికుల భట సమూహముల । గండు మీఱఁగఁ జొచ్చి కలఁచుచునుండె.
అంత మంథరధైర్యుఁ డా కృపాచార్యుఁ । డెంతయుఁ గోపించి యేపు దీపించి
పసిఁడి యాఁబోతునఁ బడగ యొప్పార । నసమాన తేజుఁడై హరునిచందమున
జ్యానాద హరినాద శంఖనాదముల । భూనభోంతరములు భోరుకలంగఁ
గమురయంబునఁ దేరు కదియఁ దోలించి । వడినార్చి పాంచాల వరునిపైఁ గదిసి
వధియింపఁజాలు దుర్వార బాణంబు । లధికుఁడై చాపంబునందొప్పఁ దొడిగి
హాని హాటకశైల[1]సంకాశ రథము । సారథి హయములఁ జదియ నేయుటయు,
నాతమాటోపంబు కౌంతేయసేన । లాతతగతిఁ జూచి యప్పు డిట్లనిరి :
"ద్రోణుఁజంపిననాఁటి కోప మీద్విజుఁడు । క్షోణి నీతనిమీఁదఁ జూపుచున్నాఁడు.
చలము సాధింప ధృష్టద్యుమ్నుఁ బట్టి । చెలఁగి గతప్రాణుఁ జేయ కేలుడుగు!
అతి బాహుబలుఁడు దివ్యాస్త్ర కోవిదుఁడు । క్షితిలోన వైరులఁ జీరికిఁ గొనఁడు.
ఇతఁడు విల్లందిన నెల్లదేవతల । హతము గావించెడినఁట లోకులెంత!
చేవ నీతం డేసు చెఱువుల నీళ్లు । ద్రావించు మనల నందఱ నేఁడు కడఁగి."

ధృష్టద్యుమ్నుఁడు కృపాచార్యులతోఁ బోరి యోడిపోవుట

అనుచోట సారథి యధిపతిఁ జూచి । తన నీతి వెలయంగఁ దా నిట్టులనియె:
"వినుము కుమార, యీ విప్రపుంగవుని । ఘన బాహువీర్య మగ్గల [2]మవార్యంబు.
భూమిపై నీవేయు భూరిబాణంబు । లేమి చిత్రము గాని యితనిపైఁ జనవు.

1. సంకాశ శతధృ. 2. మదార్యంబు. (మూ)

మగటిమిగల నీదు మహిత విక్రమము । జగతిఁ [1]దిట్టినయట్లు సమయుచున్నదియు ;
ఏ నిశ్చయించితి నితఁడవధ్యుండు ; । మానవనాథ, నామాట గైకొనుము ;
మన తేరు సంగ్రామమహి కెడలంగఁ । గొనిపోనుటదియె మేలు గురుకార్యసరణి.”
ననిన ధృష్టద్యుమ్నుఁ డనియె సారథికి : । “ ఎనయు సీతలఁగొప్ప నెంచి చూచితిని ;
మనసు విహ్వలమందె చూపంబు కుందెఁ । గనుఁగవఁ జీకటి క్రమ్మచున్నదియు.
వడఁకెడిఁ బదములు ; వదలె ధైర్యంబు ; । నొడలు తిమ్మిరి పట్టుచున్నది నాకు.
[2]అడిదీరమేటికి? నరదంబు భీము । కడకైన బొగ్గుని కడకైనఁ గడపు
రయ మొప్ప.” ననుడు సారథి నిజరథము । భయమేది తోలె నా బకవైరి కడకు.
దారుణ శంఖనాదము నెఱపుచును । ఘోరచాపధ్వనిఁ గుంభిని యుగ్రమవ
వెన్నాడెఁ గృపుఁడంత వెనఁ బర్వతంబు । వెన్నడించినయట్టి విబుధోగ్రకిరణి.
కెరలి శిఖండియుఁ గృతవర్మయుఁ గమ । కర ముగ్రశరపంచకంబును నొంపు,
ధీరుఁడై భోజుండు తెగి ద్రుపదజుని । నాతఁటం నొంచి విల్లతిముఁడఁ గ్రుంచె.
తోరంపువిల్లున ద్రుపదనందనుఁడు । భూరి బాణంబులు భోజుఁ జేసె బహుసఁ,
దోడనె యవి ద్రుంప, ద్రుపదజుఁ డలిగి । బీపుకుబీపుగా నిలునటంకుటయు,
యాదవోత్తమ్ముఁ డస్యచాపంబు । నాసటంగొని కోప సహితుఁడగుచు
ఫాలంబునందు దోర్బలశక్తి మెఱయ । నాలికతూపులు మిడి మూఁకొనఁ బొడి.
కలలావుపొలిసి శిఖండి మూర్ఛిల్లి । బలువిడిఁ దేరుపైఁబడిన, సారథియుఁ
దోలె నచ్చోటు బంధురగతిఁ దొలఁగఁ ; । దూలి యాసేనయుఁ దొడ్డుగోసి పఱిచె.
అటఁ ద్రిగర్తాధీశుఁ డర్జునుతోడఁ । దటుకునఁ బోర్చి యుద్ధము సేయుచుండ
సత్యసేనుండను జనసాయకుండు । సత్యసంధుండగు సత్యకీర్తియును
మిత్రవర్మాంశును మిత్రదేవుండు । క్షాత్రంబు గలయట్టి చంద్రదేవుండు
... ... । ... ...
వీరాదిగాఁగల వీరసంగవులు । ఆరయ [4]నారలయనుజులు సుతులుఁ
గ్రూర నారాయణ గోపాలకులును । సార శైబ్యాత్తిగర్త సాల్వాన్వైసైన్యములుఁ
గర ముగ్రగతిఁ దోడుగావచ్చి నగుని । యరద మత్యుగ్రులై యటు చుట్టుముట్టి
సరిగొని మూఁటను సత్యసేనుండు, । మెఱసి నాల్గింటను మిత్రదేవుండు,
మిహిర తేజుండైన మిత్రవర్ముండు । నిహసంఖ్య(?) నిష్ణాత నిశితాస్త్రములను,

---

1. బట్టిన. 2. అడిదమేటికి. 3. సప్త. 4. నాతని. (మూ).

చంద్రదేవుం డేసశాయకంబులను । ఇంద్రతనూభవు నేసి యార్చుటయు,
నప్పుడు మేఘుంబు లంబుధారలను । గప్పిన గిరిమోలె గదలక నరుఁడు
మర్కటధ్వజభూత మహితాస్త్రహాస । కర్కశధ్వనుల నాకము పెల్లగిల్ల
గాండీవ పటుశర క్షుణ్ణ బు దీపుల । గుండియ లవియ నెక్కుడుగాఁగ నెఱపి,
సరసమై నవ్యాపసవ్యమార్గములఁ । గరలాఘవము చిత్రగతి నుల్లసిల్ల,
నిజనామ విలసిత నిస్తులాస్త్రములు । విజయుండు హరిమెచ్చ వేవేగఁదొడిగి,
మిత్రదేవుని నూఱు మెఱుఁగుఁదూపులను, । మిత్రవర్మని నాల్గు మేటియమ్ములను,
మిగి సత్యసేనుని మూఁటి, సంశర్మ । దెగి నాలుగింటను ధీరుఁడై నొంచె.
ఆ *శృతింజయునిఁ బెక్కమ్ములు నుంచి । సోశ్రుతిఁ జంపె వింశతికాండములను.
విశేషాష్టకంబున నెసఁగ జంద్రదేవు । నిన రూపు నరివీరభద్రుఁడై మూపె.
అంతఁ గోపంబున నా సత్యసేనుఁ । డంతకాకారుఁడై యార్చుచు వచ్చి
కర ముగ్ర కాంచన కాండతోమరము । నురగతల్పునిభుజ ముచ్చిపో వైన
నీలాద్రిగైరికనిర్ఝరంబనఁగ । నోలి శోణితపూర మొండొండ దొరఁగె.
అది గనుఁగొని క్రీడి యధికరోషమున । వదల కెంశయు వాని వధియించి మించె.
ఆ సత్యసేను సిట్లనివిసి గెడపి । నాసవి పతి మిత్రవర్మను కుతికి
ఘన[1]వత్సదంత భీకరకాండమగ్నిఁ । జొనిపి మర్దించెను సూతయుక్తముగ
వెస మ్రుచ్చు వెండియు నెసఁగ ద్రిసప్తేషు । తమ్ములు పెనఁగ నుద్ధతిఁ గడంగినను
జిత్రవైఖరి నొక్క, శిలీముఖమున । మిత్రదేవు శిరంబు మృత్యువు గొనఁగె.
పరఁగఁ ద్రిగర్తాధిపతి తాపసుధ్య । ముఁగవడి నాటించె నుగ్రబాణమున.
అట్టిచో నిశప్తకాధ్వగణంబు । బెట్టిదంబుగ మిన్ను పెకల నార్చుచును
మండేహనికరంబు మూర్ధాంతరం బొదువు । చండంబు దోప వాసవసూనుఁ బొదిపి
నారాచ శూలాది నానాస్త్రసమితి । శూరపుంగవుమీఁద సోనలు గురియ
జంపులు వెట్టక సంశప్తకులను । జంపుట కార్యంబు చర్చింప ననుచు
భీమానుజుండు సంభృతకోపుఁడగుచు । నామూఁకమీఁద నైంద్రాస్త్రమేయుటయు,
నది వియచ్చర హృదయానందమగుచు । నది పాండవేయ సైన్యాహ్లాదమగుచు
నది ధార్తరాష్ట్ర భయంకరమగుచు । నది భూమి దిగ్గగ నావృతంబగుచుఁ
బరశు కార్ష్ణేయక పట్టిన కూల । పరిఘ ముద్గర భిండివాల నిస్త్రింశ

---

* శత్రుంజయుఁడని కవిత్రయ. భా. 1. సత్త్వదంతి. (మూ.)

ప్రాసాసి కణయక బాణ చక్రాది । భాసుర తోమరప్రతతిఁ బర్వటయుఁ,
జదియు రథంబులు సమయు సారథులు । మెదుగు హాయంబులు మృతిఁబొందు రథులు
నా రథికలకంటె నధికవేగమున । నారయ రాలు శ్వేతాగ్రపత్రములు,
గొడుగులకంటె నెక్కుడుగ మున్నాడి । కడురయంబునఁ గూలు ఘనపతాకములుఁ,
గరిసమూహముక్రిందఁ గడఁగి "జీవిడిచి" । పరువడిఁ [1]గెడసెడి భటసమూహములు
నగణిత భటసమూహంబులమీఁద । నిగిడి పాఱుచునున్న నెత్తుగుఁబ్లు,
నా రక్తనదులలో నఘుఁడు క్రొల్లుచును । బొఱుచుచునున్నట్టి శవంకబంధములు,
నా శవంబులఁ దిను నాశతోఁ గూడి । కాసెకట్టుక యూఁదు ఘనపిశాచములుఁ
గలిగిన జన్యరంగంబు చూపఱకు । విలయకాలమునాఁటి విధమున నుండెఁ.
హత శేష సంశప్తకావళి విఱిగి । భృతిచెడి నాలుగు దిక్కులయందు
విచ్చినఁ, బొగలెల్ల విడిసిన వెలుఁగు । నచ్చుగా శిఖిఁబోలె నమరేంద్రసుతుఁడు.

దుర్యోధనుఁడు ధర్మజునితోఁ బోరి విరథుఁ డగుట

కౌరవేశ్వరుఁడును ఘనుఁడు ధర్మజుఁడుఁ । బోరుచునుండ నప్పుడు సుయోధనుఁడు
ఆతని నవబాణహతి నుబ్బుచెక్కిచి । సూతుమేనొక్కటి చొలసేయుటయును
బగతుఁఅపూర్వపులు భగ్నంబుగాఁగ । మగఁటిమి నార్చుచు మఱి ధర్మరాజు
నిప్పులక్రుళ్ళు వెంట నిగుడఁ గోపంబు । ముప్పిరిగొన బాయుముసి వెట్టుకొనుచు
భీమాట్ట [2]హాసంబుఁ బృథు రథధ్వనియు । భూమాయతోగ్ర కార్ముక నిక్వణనము
బృథురథ్య హేషిత భీషణ ధ్వనియుఁ । బృథివిసి గగనంబుఁ బెల్లగలింపఁ
జతురుఁడై పదుమూఁడు శరములు దొడిగి । యతని యురస్థలి నదరంట నేసి
నాలుగు శరముల నఱచె నశ్వముల ; । తోలి యైదింటను ద్రుంచె సారథిని ;
ఆఱింటఁ బడగలావంతయుఁ దీర్చె ; । ఈరసంబునఁ జాప మేడింటఁ దునిమె.
అంతలోఁ గైకొన్న యష్టిఖండంబు । వింతగా ఖండించె పిశితాష్టకమున.
లలిఁ బంచశరహతి లావుదూలింప । నులికి భూమికి డిగ్గనుఱికె సీకొనుకు.
వికల [3]శితాంగు నుర్వీపతిఁజూచి । సకల సైనికులును సకల యోధులును
అరయ రాధాపుత్రుఁ డాదిగాఁ గలుగు । దొరలును మఱియు నా ప్తులు సహోదరులుఁ

---

1. గడిసెడు. 2. సంభృతరథంబునను. 3, శాంగు. (మూ).

ఒక్క నందఱు నొక్కట జూడఁగావచ్చి । తక్కక పన్నగధ్వజుఁ గూడుకొనిరి.
ధీమంతు లనుజులు పృథుబాహుసత్త్వు । లామాద్రిక నేతెంచి రన్న పొంతకును.
వారల మొత్తంబిట్లు దురముపై వేడ్క । సారిది నేపున నొక్కటఁ దాఁకొనిరి.
ఉభయ సైన్యములకు నొక్కటఁ జెల్లె । బుభువు లచ్చెరువంది యీక్షింప రణము.
క్రందు కయ్యంబులో గరిపురాధీశ, । యందఁద వెస నట్టులాడు మ్రోఁతలును,
ఆతత పరిఘ సాయక ముద్గరాది । హేతిఘట్టనముల నెసఁగు మ్రోఁతలును,
వరుసతోఁ గట్టికవారి మ్రోఁతయును । బరఁగి దిగ్వలయంబుఁ బగిలించెనధిప!
నెలి కుఱికిన కన్నులు విఱిగిన రొండ్లు । కలయ విఱిగిన విండ్లు కఱచిన పండ్లు
నఱుమైన మెడలును నుగ్గైన తొడలు । నఱుచైన తొడవులు నులిసిన గదలు
మురిసిన కాళ్లును ముడిఁగిన వ్రేళ్లు । విరియఁ బ్రాఁతిన జోళ్లు విచ్చిన నోళ్లు
నెఱయ మ్రొగ్గిన తేర్లు నెత్తురు టేర్లు । పఱదఁ బాఱినవార్లు వమ్మైననార్లు
నెమ్మల తిప్పలు నెఱచి కుప్పలును । వమ్మైన వాజులు పనరు రాజులును
గెడసిన యేనుఁగుల్ కీలూడి పడిన । పడగలు జగజంపుఁ బలుగొడుగులును
గరవాఁడి యమ్ములఁ గలయంగ నాటి । కొఱప్రాణములతోడఁ గూర్కు యోధులును
జిక్కని గుదియలచేతి గుంపులును । మొక్కరావుత్తులు మూల్గు మావుతులుఁ
గలిగి సంగరభూమి గజపురాధీశ! । ప్రళయకాలముభంగి రౌద్రమై యుండె."
అనవిని కంపించి యాధృతరాష్ట్ర । జననాథుఁ డా సూతసంభవుఁ బలికె:
"సంజయ, చెప్పుము సమరంబు సొంపు; । రంజిల్లఁ జెప్పుము రాజరాజు విధము.
చలమును మానముఁ జాలించి యనికిఁ । దొలఁగెనో విముఖుఁడై దుర్యోధనుండు?
నెఱయ సంజయ, నాకు నిక్కంబె చెప్పుమ । మఱి ధర్మజునితోడ మార్కొంట లేదె!
వెఱచి బిట్టనినొప్పి విన్నదిమొదలు । ఎఱియుచునున్నది హృదయంబు లోన."
అనవుడు సంజయుఁ డతని కిట్లనియె: । "అనఘాత్మ, వినుము నీయాత్మసంభవుఁడు
విరథుఁ డౌటయెగాని విడువఁడు రణము. । అరదంబు వేఱొక్క టనువొప్ప నెక్కి-
కనలుచు నిప్పులు కన్నుల రాలఁ । దన రథచోదకుఁ దప్పక పలికె:
"తెల్లని గొడుగుతోఁ దెలివినున్నాఁడు । అల్లవాఁడే పాండవాగ్రసుతుండు.
పరఁగ నచ్చోటికిఁ బఱపు రథంబు । తురగవేగంబు బంధురలీల మెఱయ."
అనుటయు నట్లాతఁ డాచరించుటయుఁ । దనసూతునకుఁ జెప్పె ధర్మనందనుఁడు

1. మింపు. (మూ)

'వాఁడె కౌరవపతి వచ్చుచున్నాఁడు । పోఁడిమి నెదురుగాఁ బోనిమ్ము రథము.'
అని పల్క- సూతుండు నట్లకాకనుచు । నసల వేగంబున హయములఁ బఱపఁ
జతురులై సురలెల్లఁ జయ్యనఁ జూడ । నతి ఘోర రణమయ్యె సయ్యారువురకు.
రారాజువడి ధర్మరాజుచాపంబు । నారసంబునఁ ద్రుంచి నలిమించి యార్చె.
ధనువు వేఱొక్కటి దాల్చి యారాజు । కనలుచుఁ మనుమూఁడె గౌరవ్యవిల్లు.
మెఱుఁగులు గ్రమ్మెడి మేటివిల్లెత్తి । మెఱసి యాతఁడు లెక్కమీఱఁగ నేయఁ
బొంగి పాండునృపాలపుత్రుండు చేర్చి । నింగియు నేలయు నిండ నేయుటయు,
నా వారిజాసనుఁ డస్త్రమయంబు । గావించెనోయనఁ గాన్పించె జగము.
గురుసింహనాదముల్ గుణనినాదములు । హరుల నినాదంబు లట వినవచ్చు ;
మంటలుఁ బొగలును మూర్ఖనావళుల । పెంటలుఁ గనవచ్చుఁ బెల్లుగాఁ బుడమి.
పోయె ధర్మజుపని పోయెఁ గౌరవుఁడుఁ । బోయె నన్నట్టు మూబుద్ధికిఁ దోఁచె.
అమ్మ్రోపుచ్చుటయును నరిఁ బోయుటయును । అమ్మ్రోయుటయుఁ దోఁప దప్పుఁడెవ్వరికి.
అత్తఱి రక్తధారావృతులగుచుఁ । గ్రొత్తపూచిన మోదుగులఁబోలిరెలమి.

దుర్యోధనుఁడు ధర్మజుతోఁ బోరి మూర్ఛిల్లుట

శక్తి యొక్కటివైవ సర్వకేతనుఁడు । యుక్తిమైఁ ద్రుంచిన [1]నుదరి ధర్మజుఁడు
పిడుగుకైవడి నొక్క- బెడిదంపుఁ దూపు । తొడిఁబడ నీపుత్రుఁ దూఁటనేయుటయుఁ,
గయ్యంబు తుదినేయఁ గలవాఁడె పోలె । నయ్యెడఁ గోపించి యరదంబు డిగ్గి
గదగొని కాంతేయుఁ గదిసిన, నతఁడు । గదలక శక్తి వక్షమునఁ గాఁడ వైవ,
మగఁటిమి చెడక యా మానధనుండు । మగిడి తేరికి నింట మార్కొనఁదలఁచి
బురబుర నెత్తురుప్పొంగ నీఁగొడుకు । అరదంబుపైఁ బడె నప్పుడు మూర్ఛిల్లి.
హార్దిక్యుఁ డెడసొచ్చి యసుసూతిమీఁద । దుర్దాంతశరములఁ దొడిగి యేయుటయు
వాయుసూనుఁడు కృతవర్మపైఁ గవిసి । సాయకజాలంబు సంధించి యేయ,
వాయువేగోద్ధూత వార్ధియుఁ బోలె । నాయెడ బలముతోడయ్యె భోజసకు.
అప్పుడు బీభత్సుఁ డమరులుప్పొంగ । నుప్పతిల్లిన [2]భూళి యుడివీధి మింగ
జ్యానాద హరినాద శంఖనాదముల । భూనభోంతరము లద్భుతముగా ద్రొయఁ
బటురయంబున వచ్చి బహుశరధార్వ । భట వారణంబులఁ బరిమార్చె ; నంతఁ

---


1. నువరి. 2. భూమి. (మూ)

గురుపతి తెప్పిరి ఘోరబాణముల । నరుమీఁదఁ బఱప నన్నరుఁడు కోపించి
[1]సప్త సారథి కేతు చాగుచాపములు । సప్తబాణంబుల సమయించి మించి
విల్లల్లె నతికి యావిభుని ప్రాణములు । కొల్లలాడఁగఁజాలు కోలలేయుటయు
మీఱి యశ్వత్థామ మేదినీనాథ! । యాఱింట నవిద్రుంచె నర్ధమార్గమున.
అతికోప రక్తాక్షుఁడై సవ్యసాచి । యతని కోదండరథ్యములఁ జెండాడి
యనిఁ దన్ను నెదిరిన యాకృపాచార్యు । ఘను శరాసనశూన్యుఁ గావించె నసఘ!
నిడుమును [2]మూపుఁ జేతిచాపంబు । గెడపె నెదిర్చిన కృతవర్మఁ గిట్టి.
నిస్సీమ విక్రమనిధి విజయుండు । దుశ్శాసనుని విల్లు తునుకలు చేసి
కపికేతనాగ్రీయ ఘన భూతవర్గ । విపులాట్టహాసంబు వినువీధిఁ గప్ప,
హరిరాన దేవదత్తాఖిలరావ । గురుగుణధ్వనులు దిక్కులఁ బిక్కటిల్లఁ
గర్ణుపైఁ గడఁగినఁ గర్ణుండు నపుడు । దుర్నివార క్రోధ ధూమ్రాక్షుఁడగుచు
విష్ణుపైనె గ్రుచ్చి విశిఖాష్టకమున । జిష్ణుని తనువు చెచ్చెర మూఁట నాటె.
ఈరీతి భానుజుఁ డేపుదీపించి । వారక దివ్యాస్త్ర వర్షముల్ గురియ
హరితముఁ డెడసొచ్చి యస్త్రపుంజములు । ఖరకరసూనుపైఁ గడఁగించుటయును,
అప్పుడు మాద్రేయు లాశిఖండియును । ఒప్పార ద్రౌపదేయులు యుయుత్సుఁడును
దండనాథుఁడుఁ జేకితానుండు మఱియుఁ । జండతేజులు పార్థ చక్రరక్షకులు
ఘనమాత్స్య చేది కేకయ శూరవరులు । సనిలోఁ బ్రభద్రకు [3]లా కరూశులును
గాంతేయ హితోయుగాఁ గర్ణుపై నొక్కి । కుంతాది బహుశస్త్రకోటులు పఱప
ససమాన వేగుఁడై యవి యెల్ల నతఁడు । నిశితాస్త్రచయముల నీఱు గావించి
దంతి శతాంగ పదాతి తురంగ । సంతతి సంగరస్థలి రూపుమాపె.
దివిజేంద్రసుతుఁ డంత దివ్యాస్త్రవహ్ని । వివిధరూపులఁ గప్పె విశ్వమంతయును.
అనయంబు గాన్పిచ్చు లడరసఁ బాఱు । ఘనమృగ నివహంబు కైవడిఁ ద్రోఁపఁ
గురురాజబలము నుగ్గులుగాఁగ విఱిగి । సరభసగతిఁ బాఱె జగతీశ, యంతఁ
బంకజాప్తుఁ [illegible] పశ్చిమవార్ధిఁ । గ్రుంకె రక్తచ్ఛాయ గుఱుతు గాన్పింప.
ఆ సమయంబున నిట నిరువాఁగు । వేసరి శిబిరప్రవేశంబు చేసి
కృతమతి సంధ్యాది కృత్యముల్ దీర్చి । క్షితిమించి సుఖనిద్ర చెంది రారాత్రి. ”
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ

1. సప్త. 2. మాపుల. 3. లా బలంబులును. (మూ)

జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మ్యాఁడ । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు మనిన
ద్వారకావాస, శ్రీవైకుంఠనాథ, । గౌరీశవినుత, లోకఖ్యాత చరిత,
నిత్య సత్యోన్నత, నీరజనాభ, । అత్యంతదృఢ, చిన్మయాకార, దేవ,
ఘనమూని హృద్దేహ కలిత సందోహ । వినుత ప్రకాశ, శ్రీ వేంకటాధీశ,
భక్తవత్సల, జగత్పావన, భుక్తి । ముక్తిప్రదాయక ! మ్రొక్కెద నీకు.
ఇది వేంకటా చలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమస సుకవీంద్ర పర్య
రచితమౌ కర్ణపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతనుగా నొప్పె రెండవది.

తృతీయాశ్వాసము



శ్రీవిష్ణు నిజనామ, శ్రీరంగధామ, । గోవింద, మాధవ, గోపికారమణ,
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె:

కర్ణుని రెండవనాఁటి యుద్ధము

ఆరాత్రి వేగంగ నమ్మఱునాఁడు । చారుతరంబుగా సకల జనంబు
మునుకొని సంగ్రామమునకును నడచి; । రసయంబు సంతలో నక్కడఁ జేరి
యమతనూభవుఁడు బృహస్పతి మతము । నమరి మించిన దుర్జయవ్యూహ మెలమిఁ
బన్నింప, మనవారు ప్రతి మోహరంబు । పన్నుటకై పద్మబాంధవ నూతి
కెదుటచూచుచు నుండి రెలమితో ననిన । నదను మీఱంగ నా యాంబికేయుండు:
"ఆకట సంజయ, వినుమటఁ జలిచేతఁ । బ్రకటితంబుగ బాధపడు మహీజనులు
అరయంగ సూర్యోదయము గోరుచున్న । కరణిని దనరాక గరిమతోఁ గోరు
జనుల కాతఁడు నిజస్వచ్ఛ తేజమున । ఘనమైన ప్రియ[1]మెసఁగఁగఁ దోఁచెనొక్కొ!
అమ్మెయిఁ దొలునాఁడు యమనూతిచేతఁ । గ్రమ్మనఁ బడ్డట్టి కష్టము చూచి
సకల బలంబులు సన్నాహలీల । నకలంకగతి [2]వచ్చి యాహవవీధి
... ... । ... ...
కర్ణుఁ డా కలనిలోఁ గాంతేయవరుల । వర్ణింప గెల్చెడినాఁడు! చాల్చాలు!
ఏమిచెప్పఁగవచ్చు నితని మూఢత్వ । మూమెయిఁ [3]జెఱుపక యది యేలమాను?
నెలకొని సొబలు నీతియుఁ గర్ణు । బలిమియుఁ గడఁకచొప్పడఁగూడి తనకు
నెలమితో సాన్నూజ్య మీయఁగా బలిసి । వెలయు[4]వాఁడైయుండు వెడఁగురారాజు.
మొనసి జూదమునాఁడు మొనసిన కీళు । ఘనముగాఁ బెరిగి దుఃఖము నేయకున్నె!
పూనినగతిఁ బాండవులలోన నొకఁడు । డేనియు నొవ్వఁడు ఎలమి దీపింప.
సఖులలో మెలఁగిన చాడ్పున మనదు । చతురంగ బలములో సంచరించెదరు.
ుమున ధీరులు వారు; । కావున జయమెద్ది కౌరవ్యునకును."

ఁగ. 2. వచ్చురాహువువిదియ. 3. జయపక. 4. నోడై యుండు రారాజు. (మూ)

అనిన సూతతనూజుఁ డాంబికేయునకు । వినుమని యెంతయు వినిపింపఁ దొడఁగె :
" పార్థివ, విను కృతపడిన కార్యంబు । అర్థిఁగ్రమ్మఱఁ గాననగునె ! డెందంబు
గుందు నింతయకాక; గొనకొని నీవు । పొడమఁగాఁజేసి యిప్పుడు వగచెదవు;
అదియసూ ఫలియించె; సకట యుద్ధంబు । పదపడి వలదన్నఁ బొండవులకును
గీడు దలంపుచుఁ గిల్బిషంబునకు । నోడక యొడిగట్టి యుంటివిగాదె !
కడచినపనికి వగవఁ బనిలేదు । కడఁకతోడుతను సంగ్రామంబు తెఱఁగు
విను " మనుటయు మహీవిభుఁ డిట్టులనియె : । ' ఒనరఁ గర్ణుండూఱకుండిన యట్టి
కారణంబేమి ? చక్కఁగఁ జెప్పు ' మనిన । నాగూఢి సంజయుఁ డనియె భూపతికి :
" కరమొప్పఁగా శేషకడ సర్వబలము । దురము సేయఁగఁ బోవఁ దొడరి యవ్వేళ
పరికించి నీతనూభవుఁడు తమ్ములును । దరణిసూసుండును దను గొల్చిరాఁగ
నాజికి వెడలె; నయ్యవసరంబునను । రాజుడగ్గతి దినరాజపుత్రుండు
మెల్లన నిట్లను : " మేదినీనాథ ! । యెల్లగాఁ గృపవిను మిపుడొక్కమాట,
నాకు సురాధీశనందనునకును । బ్రాకటంబుగఁ గల్గు బవరంబు నేఁడు.
అలవును జలమును నధికంబుగాఁగఁ । దలపడుదుము ఘోరతర సత్వలీల.
ఎలమితో దేవేంద్రుఁ డిచ్చిన శక్తి । నొలియుట నాతోడఁ బోరాడు సతఁడు.
దొరకొని కరము నెత్తురుగాక యుండ । విరివి నర్జునుఁ జంపువిధముఁ జింతింపు.
సలలితంబగు దివ్యశరసత్వమునను । దలకొని సరి నాకుఁ దలపోసిచూడ ;
ఘనదృఢత్వమున లాఘవ గుణంబునను । మును దూరపాతంబునను వట్రపడును ;
పటు శౌర్యధైర్య సంపద హీనుఁడతఁడు ; । చటుల సౌష్ఠవరేఖఁ జాలఁడెంతయును.
మనుజేశ, వినుమొక్కమాట చెప్పెదను । మును విశ్వకర్మ ముభయమ్మున కెలమి
విజయ నామంబున వెలయు చాపంబు । విజయుఁడై నిర్మించి వెసనీయ, సతఁడు
నావింట సిఖిలదైత్య శ్రేణిఁ ద్రుంచి । భావించి యంతలో భార్గవరాము
నకు నీయ, నాతఁడు నవ్యశౌర్యమునఁ । బ్రకటించి మించి యిర్వది యొక్కమాటు
భూవల్ల భులఁ ద్రుంచి భూమిగా నాకు । నావిరిఁ గృపచేసె వసుధాధినాథ !
నెలకొని యిమ్మహనీయ చాపమున । మలసి దేవేంద్రజుమద మణంచెదను.
అనఘ, నావిజయంబు నాగాండివంబు । మిను నీకుఁ జెప్పెద వెన నొక్కసమము.
తొలఁగక యక్షయ తూణీరములును । అలరనవధ్యరథ్యంబులు రథము
గల వవి యెక్కుడు గడఁగి వానికిని. । కలవు శస్త్రాదులు ఘనముగా బండ్లఁ

గొనితెత్తుఁ; దేరుల ఘోటకంబులను । వెనుకను బెక్కులు వివిధమార్గముల
నమరులకైనను నలవి గాకుండ । నమరించి తెచ్చెద హాస్తిపురీశ!
మఱి విను మొక్కటి మధుసూదనుండు । వఱులు సారథియయ్యె వానికి నట్లు
గాన నసాధ్యుఁడై కదనోర్వయందుఁ । బూని వర్తించు; నేర్పునఁ గృష్ణుపాటి
యనఁగ నన్నుతికెక్కు న మ్మద్రనాథు । ఘనత నాసారథిగా నొనరింపు.
మఱ్ఱైన గెలిచెద నమరేంద్ర సుతునిఁ । బోట్లాట ఖచరులద్భుతమంది చూడ.
హరికెక్కుడూహింప నమ్మద్రవిభుఁడు । హరుల చిత్త మెఱుంగు; నదిగాక యేను
మేదిని నరుకన్న మిక్కిలి బలిమి । పాదుకొల్పినవాఁడఁ బొరవాధీశ!
ఈ చనవిమ్ము నాకింతియ చాలు । ఖేచర పతినైన గెలుతు నిక్కముగ.
మనుజులయ్యిన పాండుమహీపతిసుతులు । పనుగొనఁగాఁ దృణప్రాయంబు నాకు".
అనవిని యుప్పొంగి "యంగాధిరాజ! । విను మిటులైన నీ వెనుకఁ దేరులును
అమ్ములబండ్లను హయములఁ దెత్తుఁ । దమ్ములఁగూడి మొత్తమ్ముగా." ననుచు

దుర్యోధనుఁడు కర్ణునకు సారథ్యంబు సేయుమని శల్యుని వేడుట

బహుతర సంతోష పారవశ్యమున । మహనీయుఁడై పోయి మద్రేశుఁ గాంచి
ప్రణతుఁడై వినయ సంభ్రమములు చెలఁగ । గణుతించి యిట్లనుఁ గౌరవేశ్వరుఁడు:
"సత్యవ్రతఁబును [2]శత్రుశిక్షయును । నిత్యంబు నీకును నిత్యప్రతాప!
అనిగాక నామీఁద నధిక తాత్పర్య । మదనుగాఁ గలిగుండు; వదిగాన నిన్ను
వినతిమైఁ బ్రార్థించి వేఁడెద నొకటి । మనుపుము నన్ను నామాట గాదనక.
అర్జును ననఁదెగటార్వంగవలయు । కర్జమూహించి యాకర్ణుని రథము
గడపు; మఱ్ఱైన విక్రమలీల నతఁడు । అడరి నీకృపఁ జంపు నఖలపాండవుల.
గురుఁడును భీష్ముండుఁ గూలినవెనుక । గురుతరంబైన యీ కొంచెపు మూక
తోడ జయముగోరి తొడరుచున్నాఁడ; । రూఢి నమ్మితి నిన్ను; రూపింప వరము
నీవేళ నాకిమ్ము; ఈవెపో దిక్కు; । సావధానతఁ గర్ణసారథి గమ్ము.
వినతాతనూజుని విమలసహాయ । మున విభావసుగతి మునుకొని విమత
నిబిడాంధకారంబు నిక్కంబణంచు । ప్రబలుఁడో." ననిన రారాజు నీక్షించి
కనుఁగవయందు నుగ్రంబుగా నగ్ని । మునుకొనఁగా బొమముడిపాటు గదురఁ

1. పొట్లమై. 2. సత్య. (మూ)

గటములుప్పొంగ నుత్కటకోపుఁ డగుచుఁ । ... ...
బలయకాలమునాఁటి ఘాలాక్షురీతి । వలనుఁబూఁగ గర్వస్ఫూర్తిఁ బలికె :
"నృప, విను సన్నింత నీచపుఁబనికి । విపరీతగతి నంప వెన నీకుఁ దగునె ?
ధర్మవిధంబును దప్పిదవేల ? । ధర్మమె కటకటా ! ధరణివల్లభులు
శూద్రుల కేనాఁటఁ జొప్పడ నేర్వ । [1]యుద్రిక్తులై చేసి రూహించిచూడ ?
సూతజు రాధేయు క్రోణిలోఁబలను । ఈతఱి దొరఁజేసి యిట్లు పలెక్కదవు.
కలయ నాకింతటికన్న [2]బన్నంబు । కలదె ? యుద్ధమున నొక్కనిఁ బొలువెట్టు
మలవడ నెట్టివాఁడైన గానిమ్ము । కలహారంగంబున ఖండింతు వాని.
అట్టిభంగియుఁ జాలదంచేని వినుము । గుట్టు[2]తోఁ దరవాయిగొని సంహరింతు
వివుతుల ; వినుమేను విక్రమింపంగఁ । గ్రమ మొప్పఁగా మాన్పఁగలఁడె యొక్కరుఁడు ?
కులశైలములఁ గూల్తుఁ ; గుంభిని వ్రక్కు ; । జలనిధుల్ గలఁతు ; నక్షత్రములు రాల్తు
నదిగాక మిన్నును నవనీతలంబు । వదలక ధరణిపై వాయింతుఁ దాళ
గతివిూఱి ; నాదువిక్రమ మెఱుంగకదొ । యతులితంబుగఁ బల్క తండు కేమాయె !
పొగడొంద రథికవిస్ఫురణంబు దక్కి । మొగిని సహస్రాంశుసకును సాటి
గాని సూతతనూజుఁ గష్టు దురాత్ముఁ । బూని సారథినైన భూజనుల్ నగరె ?
సరకసంహరుని సరునిఁ గైకొనను ; । ధరఁ గర్ణపక్షపాతంబున నన్ను
బెనుపొంద నవమాన పెట్టెదవేని । పొనర మాభూమికిఁ బోయివచ్చెదను."
అనిపల్క రాజమధ్యంబు తావెడలి । పొనుపొంద శీఘ్రతఁ బోవఁ జూచినను
భూపతి బహుమానపూర్వంబుగాఁగ । నాపజ్జఁ బ్రణమిల్లి యతివినయమున
నిలువరించి ప్రియంబు నిగుడ నిట్లనియె : । "కలయంగ నీ మహాకలహారంగమున
రమణ నీకధికులౌ రథికులు గలరె ? । క్రమ మొప్ప భూమిభాగమున నెందైన.
లౌల్యత [4]శత్రుజాలములకు హృదయ । శల్యంబ వగుటగా శల్యుఁడన్ పేరు
గలిగె నీకును విను కారుణ్యనిలయ ! । బలభేదిసూతి కుర్వర రథికత్వ
గుణములోయందు నెక్కుడు భానుజుండు. । గణనకెక్కినయట్టి కలితాశ్వహృదయ
సుజ్ఞానమున మధుసూదనుకంటెఁ । బ్రజ్ఞ మిక్కిలి నీకు భాసురతేజ !
వరికింప నింతటిపని నీకుఁదక్క । నొరుల కశక్య మత్యున్నతస్ఫూర్తి.

---

1. యుద్రవ్యక్తులై. 2. జన్నంబు. 3. తొందరవాయ. 4. శ్వేత. 5. నూనుని యుర్వర.
6. కంటె. (మూ).

పనివడి నావిన్నపంబు చేకొనుము । ఘనముగా నిలుపుము కౌరవకులము." ”
అనిన సంతసమంది యమ్మద్రవిభుఁడు: । “ నను మురిపై రికన్న ను నెక్కుడనుచుఁ
గొనకొని రాజన్యకోటి వినంగఁ । గొనియాడితివి గానఁ గురుమహీనాథ!
కడఁకతోఁ ఘనుఁడైన కర్ణుని రథము । నడపెద నొకమాట నాకీయవలయు.
ఈతనితోడ నాయిచ్చ నేమేని । ఘాతమాటలు దోఁపఁగా నాడుచుందు.
పనివడి యెగ్గులు పట్టకుండినను । మునుకొని యెంతయుఁ బొం దొనఁగూడు. ”
అనులయు రాధేయు నాతండు చూచి । యనయంబు నియ్యకొమ్మన సీయకొనియె.
అప్పటినుండించి యా కురురాజు । నెట్టన శల్యుని నిజచిత్తవృత్తి
యెక్కుడ దిరుగునో యనుచు శంకించి(?) । మక్కువదీపింప మఱియు నిట్లనియె:
“ అనఘాత్మ్మ, యీవిధం బాచరించుటకుఁ । జెనసి సుంతేనియుఁ జింతింపవలదు.
పెనుపొందఁ దొల్లింటి పెద్దలచరిత । మనయంబు వినిపింతు నది నీకుఁ దెలియ.
మలసి మార్కండేయ మహానిశేఖరుఁడు । చెలఁగి మాతండ్రికిఁ జెప్పంగ వింటి.

త్రిపురాసుర వృత్తాంతము

తారకుఁ డసియెడు దైత్యుండు సురల । ఘోర రణంబొనరించి తుదిఁ జన్నపిదపఁ
దనరంగ వానిసందనులు ప్రతాప । ధనులు విద్యున్మాలి తారకాక్షుండు
కమలాక్షుఁడు సనంగఁ గలుగు రాక్షసులు । కమలాససుతునిఁగూర్చి ఘనతపోనిష్ఠఁ
బరిగిరి, వద్మసంభవుఁడు వారలకు । వరునఁ బ్రసన్నుఁడై వలనొప్పఁ బలికె:
“ మీ తపఃప్రౌఢికి మెచ్చితి నిపుడు । ఖ్యాతిగా వరముల సఫలుఁ డిచ్చెదను. ”
అనిపల్క- నిపుడు వారందఱు నొక్క । మనసునఁ బలికిరి మహిఁ జాగిమ్రొక్కి,
“ భూతీనాయక, బ్రహ్మణ్యగణ్య, । నీరజోద్భవ, నిత్య, నిగమాంతవేద్య,
సలలితవిస్ఫూర్తి సకలభూతముల । వలన నేకాల మవధ్యత్వ మిమ్ము. ”
అని యడుగుటయు భూపాధీశుఁ డనియె: । “ ఎనయంగ నీచంద మెందుసు గలదె!
గొనకొని యిచ్చుటకును గొనుటకును । అనిశంబు దగినది యడుగుఁ డిచ్చెదను. ”
అనవ్రతు వారిట్లనిరి ధాతకును: । “ బూనరంగ మాకు ముప్పురకును మూఁడు
గ్రమ మెల్లసుఖంబు పొందుగాఁ గలిగి । సురగరుడోరగాసుర సిద్ధతతికి
సంపరాక నిశ్చలత దీపించి । యీ ధరణీస్థలి నెన్నికకెక్కఁ

[1]గలుగునట్లును గామగమనంబులగుచు । విలసిల్లునట్లుఁ గావించి యి.” మ్మనినఁ బద్మజుఁ డిట్లని పలికె వారలకు : । “ ఛద్మంబులేక నిచ్చలు నుండవలయు; నెడపక మూఁడు నొక్కెడఁ గూడెనేని । చెడు బలియునిచేతఁ ; జేరకయున్న వెన నసాధ్యంబులై వెలయు నెంతయును । వసుమతిలో.” నని వరమిచ్చి పోయె. అంతట రాక్షసు లత్యంత మహిమ । సంతోషమున నిజస్థానంబు కరిగి మయు వేడుకొనుటయు, మయుఁ డా పురములు । రయమున నిర్మించె రమణ దీపింప. వినుమవి కనకంబు వెండియు నినుము । నయంబునై నాలుగంచులు నూఱు యోజనంబులు గల్గి యుండు నెంతయును. । రాజిల్ల గార్తస్వరమునఁ జేసినది యెంతయు దివమున, నిట వెండిపురము । నంతరిక్షంబున, నవనిపై నినుము లై సంచరించుచు నత్యంత మహిమ । తో సాహసస్ఫూర్తితో విలసిల్లె. తారకాక్షున కొక్క తనయుండు పుట్టి । ధీరత హరినామ ధేయుఁడై మించి యపురూపముగ వారిజాసనుఁ గూర్చి । తపము నేయంగఁ బ్రత్యక్షమై ధాత ‘ వలనొప్ప నీకును వరమిత్తు నడుగు । మలవడ ’ ననిన హస్తాబ్జముల్ మొగిచి, వరుసతోఁ ద్రిపురంబువార లాయుధము । లరుదారఁగాఁదాఁకి హతులైన, [2]వారి పీనుఁగుల్ నీటిలోఁ బెట్టంగఁ [3]బడసి । మానుగా [4]నొకఁడు క్రమ్మఱఁ బదుండ్రగుచు శౌర్యంబుగలుగఁ బ్రసాదించు [5]బావి । వార్యమోఘంబునై వర్తింప నిమ్ము.” అనిన నిచ్చితినని యబ్జజుఁ డరుగ । ననఘాత్మ, రాక్షసు లట శంకలేక యేపుమై లోకంబులెల్ల బాధింప । నా పురందరుఁడు దేవావలిఁ గూడి పనివడి పురములపై నెత్తిపోయి । పెనుపొంద సుంతయు భేదింపలేక యెంతయుఁ జింతించి హితులును సురలు । నంతంతరాఁ బోయి యబ్జజుఁ గాంచి దండప్రణామ మత్తతిఁ జేసి నిలిచి । దండిగా నా పురద్వైత్యుల తెఱఁగు విన్నవించిన ధాత విబుధేంద్రు కనియె : । “ క్రన్నన నా పుర[6]త్రయ మేకబాణ మునఁగాని యణఁగదు ; భూతేశు నీశు । మనసిజసంహరు మధుమైరివినుతు గిరికన్యకానాథుఁ గిల్బిషదమనుఁ । బరమేశు శంకరుఁ బ్రార్థింపుఁ.” డనిన నమర సంఘములెల్ల నట్ల కాకనుచు । నమరంగ దివ్యసహస్రవర్షములు తలకొన్న నిష్ఠతోఁ దపమాచరించి । యలవడ శుద్ధాత్ములై యాశుకడుకు నరుగఁదలంచి పద్మాసనుఁ దలఁచి । సరవినాతనిఁ బురస్సరుఁజేసి పోయి

---

1. గలవియే. 2. యట్టి – పీనుఁగ. 3. దడవ. 4. నొకటి. 5. వుట్టి. 6. క్రమ. (మూ)

పరమ శరణ్యుని భక్తమందారుఁ । బరమాత్ముఁ బరమేశు ఫాలాక్షుఁ గాంచి
తలకొని సాష్టాంగ దండ పాతముగ । సలవడ మ్రొక్కిన, నాశంకరుండు
కరుణామృతము చల్లు కడగంటిచూపు । పరఁగించి "లేలెండు బ్రహ్మాదులార!
... ... । ... ...
అనవుడు లేచి హస్తాబ్జముల్ మొగిచి, । గొనకొని యాతనిఁ గొనియాడిరిట్లు :
"ఘన నీలకంఠాయ గంగాధరాయ । వనజాప్త శశధర వహ్ని నేత్రాయ
భూతాధినాథాయ భూతాత్మకాయ । చేతోజమథనాయ శేషహారాయ
దక్షయాగహరాయ ధనదమిత్రాయ । రక్షితభక్తాయ రాజజూటాయ
తుభ్యం నమోనమో ధూర్తులఁ జంపి । సభ్యుల రక్షింపు సర్వేశ, యీశ!
త్రిపురవాసులు మదోద్రేకులై జగము । తపియింపఁ జేసిరి దర్పవిస్ఫూర్తి.
శరణు శరణ్య, మో శాంభవీరమణ! । పరఁగ వారలఁ జంపి బ్రదికింపుమమ్మ్ము."
అని పద్మభవముఖ్యులాడు వాక్యములు । విని నవ్వు తళుకొత్త విశ్వేశుఁ డనియె :
"పనివడి వినరయ్య బ్రహ్మాదులార! । మొనయంగ నీపని కియ్యకోఁ జాల.
ధృతి మదీయములైన తేజోబలముల । నతులితంబుగ మీకు నర్ధ మిచ్చెదను.
అది పుచ్చుకొనుచు మీరందఱుఁ గూడి । వదలక చంపుఁడు వైరి వర్గముల."
అనుడు : "మా తేజంబులందులో నగము । వినుతింపఁగా నీవె వేడ్కతోఁ బుచ్చి
కొని వారి శిక్షింపు కుంభినిలోన । నొనరంగ రక్షణీయులము రక్షింపు."
అనుడు సర్వేశ్వరుం : "డసురులు సురలు । ననిచిన ప్రీతితో నాకొక్క సమము.
తగ శివం బఖల భూతంబులయందు । నగణితంబుగఁ జేయ ననిమిషులార!
శివనామ విఖ్యాతి చెల్లె; నట్లయ్యు, । భువిఁ బాపకర్ముల మూఢుల శఠులఁ
జంపంగవలెఁ గాని చనదూఱకుండ. । పెంపువహించి [1]చెప్పెద వినుఁ డొకటి
ఎనయ లోకంబుల కెల్లఁ బశుత్వ । మును నాకుఁ బశుపతి ముఖ్యత్వ మహిమ
వలయు; నట్లైన భూవలయంబు నందు । సలలిత విస్ఫూర్తిఁ జర్చించి చూడఁ
బశుహాననమునఁ బాపంబు [2]లేకుండు. । వశము సేయుఁడు నాకు వరదివ్యరథము
సూతుఁ డశ్వంబులు సునిశితాస్త్రములు । ప్రీతితో." ననవుడుఁ బృథివిఁ బశుత్వ
మునకు శంకించి యిమ్ముల విచారింపఁ । దనరంగ నద్దేవతల చంద మొఱిఁగి

---

1. చంపెద. 2. లేకుండ. (మూ).

భయపడనేటికి ? పశుభావ[1]ముక్తి । రయమున వినిపింతు రమణఁ బాశుపత
వ్రతనిష్ఠ నెంతయు వర్తింపవలయుఁ । బతి మీఱి ద్వాదశాబ్దము ; లరిగాక
పరఁగ నిష్ఠానుపూపమున వత్సరము । సరవితో నాఱుమాసములు రెండ్లిట్లు
పొసఁగ ద్వాదశదినంబుల మాత్రమైన । నసుమతి ఫలియించు వలనొప్ప.” ననిన
వారల్ల కాకని వైభవ లీల । నాహూఢి ‘పశుపతి’ వనిపల్కి యంత
రమణఁ జేజోబలార్థంబు [2]లర్చించి । క్రమమొప్పఁగా విశ్వకర్మ కిట్లనిరి :
“ఇమ్మహాదేవున కెలమి రథంబు । నెమ్మి సాధనములు నిర్మింపవలయు.”
అనిన నాత్వష్టయు నంగీకరించి । తనరంగ ధరణి రథంబు గావించి,
రవిసుధాకరులఁ జక్రములుగాఁ బెట్టి, । యవిరళంబుగ వార్ధి నక్ష మొనర్చి,
విస్తర [3]హైమాద్రి వింధ్యనగంబు । నస్తాచలంబును నా యుదయాద్రి
నవయవంబులు చేసి, యగ్గులు మూఁట । [4]రవణఁ ద్రివేణిక రచన గావించి,
హరులు [5]వేదంబులు, నాతపత్రంబు । గరిమతో మేరు[6]నగము, శరాసనము
వత్సరంబును, నమ్మ్ వారిజాక్షుఁడుగ, । నుశ్చైరర్చిర్గిహాలసద్వ్యోమమండలము
జోడుగా విరచింప, జూచి శంకరుఁడు । వేడుకగ్గొని విభవంబు మెఱసి
‘సారథి నిట నాకు సమకూర్చు డతుల । ధీరుండు సుజనవిధేయుండు నగుచు
నాకంటె నధికుఁడై నయమొప్పువానిఁ । బ్రాకటలీలమై బ్రార్థించి తెమ్ము.’
అనిన దేవతలెల్ల నంబుజాసనునిఁ । గని మ్రొక్కి “యో దేవ, కరుణావిధేయ,
సారథివై మమ్ము సర్వలోకముల । నాహూఢి రక్షింపు.” మనిన బద్మజుఁడు
నలిమీఱఁ బ్రణవంబున నొనర్చినట్టి । ములుకోలగొని నొగల్ ముదమొంగోనెక్కి
యశ్వరత్నంబుల నటు పఱపంగ । విశ్వేశ్వరుఁడు కడువేడ్క దీపించి
పురములకడకేగి [7]బోరన విల్లు । కరమొప్ప సజ్యంబు గావించి మించి
పాశుపతాస్త్ర సంబంధంబుగాఁగఁ । జేసి పురంబులు [8]స్థిరబుద్ధి నిలుప,
నవి మొక్కఁ-చోటికి నప్పుడు గూడి, । శివుఁడేయఁ గాలి పట్టిరువార్ధి దోగె.
కడఁగినయగ్ని లోకములు దహింప । నుడురాజశేఖరుఁ డొప్పారఁ బరాన్ముఖుఁడై.
సకలమునీంద్రులు సకలదేవతలు । నకలేశు నీశ్వరు నన్నుతినేసి
నరవిదీపింప నిజస్థానములకు । నరిగి ; రివ్విధమున నప్పురమేర్చి

---

1. యుక్తి. 2. అర్థించి. 3. హేమాద్రి. 4. రవిరింద్రి. 5. వేదములుగా నట శరాసనము.
6. నగంబుగాఁ జేసి. 7. భోరున. 8. స్థిత. (మూ).

మనసిజారాతి కిమ్మహిని సారథ్య । మొనరించెఁ గావున నీవును నట్ల
రమణమై గౌరవరక్షణార్థముగఁ । గనులా ప్రజనకును గడపుము రథము.
నమ్మితి నిన్ను నెంతయు, రాజ్యపదవి । సమ్మతిగా నాకు సాధించి యిమ్ము.
అదియునుగాక చాయక వినుమనఘ! । యిది యొక్క యితిహాస మేనొద్దనుండ
ధర్మవర్తనుఁ డొక్క ధరణిదేవుండు । వేర్మి భూపతికిఁ జెప్పినయది వినుము.
మొగిని భార్గవవంశమునను బ్రసిద్ధుఁ । డగు జమదగ్నికి నత్యంతమహిమ
రాముఁడు పుట్టి సంరంభంబుతోడ । నా మొయిఁ దపముసేయఁగ శంకరుండు
ప్రత్యక్షమై వచ్చి రక్తి నిట్లనియె: । 'అత్యంతమతి వరంబడుగుము నీవు
అనఘాత్మ, యిచ్చెద' ననవు డుప్పొంగి । చనవొప్ప దివ్యశస్త్రములు లడుగుటయు,
నమ్మహాత్ముఁ 'డశుచియైనవారలను । నెమ్మితో దహియించు; నీ వదిగాన
శుచివి గ' మ్మనుటయుఁ జూచి భార్గవుఁడు: । "ఖచరేంద్రవంద్య, శ్రీకంఠ, భూతేశ,
బలిమి నాకెప్పుడు పాత్రత్వమహిమ । దలకూడు నివి నాకు దయసేయు మఘము.
నీకు శుశ్రూష మన్నించి సేయంగ । నాకుఁ బ్రసాదించునది యింతె చాలు."
ననిన వరంబీయ నా భార్గవుండు । జననుతస్ఫూర్తి నిష్ఠాపరుఁ డగుచు
నొనర నాశివు మోడశోపచారములఁ । [1]దనుపారు ప్రీతి నెంతయు సేవసేయ,
సరవి ననేకవర్షంబులు చనిన । ... ...
సంతోషచిత్తుఁడై సర్వేశ్వరుండు । వింతగా గౌరిదేవికి రాముఁజూపి
"రాముఁ డత్యంత సుప్రతచర్యమూర్తె; । భూమరో, నిశ్చలభక్తుఁ డీతండు."
అని ముద్దుసేయంగ, నాసమయమున । దనుజులచేత బాధలఁబొంది సురలు
విశ్వేశుఁ బొడగాంచి విన్నవించినను । శాశ్వతబుద్ధి నా జమదగ్ని తనయుఁ
గనుఁగొని, "దుష్టరాక్షసుల మర్దించి । యనిమిషావళికిఁ బ్రియంబొనర్పుము."
మనిన ముదంబంది యంజలిచేసి, । "మునుకొని దివ్యాస్త్రములు లేవు నాకు;
సకలాస్త్రనిధుల రాక్షసుల నేరీతిఁ । బ్రకటించి గెలిచెదఁ బార్వతీరమణ!"
అనిన సర్వేశ్వరుం డానతి యిచ్చె: । "తనరంగ వినుము నాతలఁపు నీదెసకు
నిలిపెద, నిలిపిన నిర్జింపు మరుల. । నెలకొని యంతట నీమనోరథము
తలకొని సిద్ధించుఁ దడయక పొమ్ము । వలదు తామస." మన్న వడిఁబోయి దనుజ
మీరుల వధియించి వెస వారిపోట్ల । ధీరత నొచ్చిన దేహంబుతోడ

---

1. తను ప్రీతితోడుతదును చేయుచుండ. (మూ)

వచ్చిన, నంత సుర్రముఁజేసి శివుఁడు । గ్రచ్చరఁ [1]బ్రీతిమైఁ గరములఁ దుడిచి
'పొలుపొంద నాయుధంబులు డాఁకెనేని । వెలయంగ నో ప్పవు; విమతుల గెలువు;
తెలివితోఁ గొను' మని దివ్యశస్త్రములు । నలవడ నిచ్చిన నరిగె భార్గవుఁడు.
అట్టి దివ్యాస్త్రంబు లర్జునకును । నెట్టన గృపచేసె; నెఱి నట్టిఘనులు
మఱి హీనజాతులు నుగ్గింప రెపుడు । నెఱిమీఱ; నదిగాన నీరజమిత్రు
తనయు నత్కులజుఁగాఁ దలఁచెద నేను. । పనివడి వదనంబు బాహువుల్ మెడయు
వక్షస్స్థలంబును పట్టుచర్మమువు । వీక్షింపఁగాఁ సర్వవిమలాంగములును
మహిమగా దేవకుమారుల కెట్లు । సహజ మావిధములు చర్చించిచూడ.
కవచకుండలములు గలవానిఁ బ్రకృతి । ధవళాక్షి గాంచునే తనయునిఁ గాఁగ!
లీల మృగేంద్రంబు లేటి కెట్లొట్టు? । తూలక నూతపుత్త్రుండను కీడు
వీలీలఁ బుట్టునో యింతియగాక. । చాల భూతేశ [2]శిష్యత్వము దయయుఁ
గల భార్గవునకును గాదిలిశిష్యుఁ । డలవడ రాధేయుఁ; డదిగాన శివుని
కా పద్మసంభవునటుల సారథ్య । మోపిక నొనరింపు మొప్పుగా." ననుచు

శల్యుఁడు కర్ణునకు సారథ్యము సేయ నియ్యకొనుట

నరవిఁ బ్రార్థించిన సారథ్యమునకుఁ । బరఁగంగ నమ్మద్రపతి సమ్మతించి
యతనిఁ గౌఁగిటఁ జేర్చి, "యధినాథ, వినుము । వితతకర్ణములకు వినఁగఁ జేఁదైన
పలుకులు పలుకుదుఁ బరిమహితములు । వలనొప్ప నోర్వంగవలయును నీకు."
అనిన రాధేయుఁ డిట్లను మద్రపతికి : । "మానసిజారికిని బద్మజుఁడు పార్థునకు
హరియునుబోలెఁ బాయక సారథిత్వ । మరయఁగఁ జేసెద నదిగాన గెలుతు."
నని తనసారథి నరదంబు వేగఁ । గొనితెమ్ము నీవన్నఁ గోరి వాఁడేఁగి
యొగి మనోరథముగా నొక్కరథంబు । తగ నాయితము చేసి తదవసరమున
దీవించి యిచ్చిన, దినకరసుతుఁడు । వేవేగ రథము భావించి పూజింప
నెలమితోఁ దనతఁ బురోహితు నియోగించి । తలకొన్న కిడఁకతోఁ దదనంతరమునఁ
దాను బూజించి ప్రదక్షిణం బర్థి । మానుగాఁ జేసి నమస్కరింపుమను
బనివడి భాస్కరోపస్థాన మెలమి । నొనరించి శల్యుని నొగి నెక్కుమనినఁ
గృతమతి నాతండు గిరితటంబునకు । నతులితగతి దాఁటు హరియును బోలెఁ

1. భక్తి. 2. శిష్యత్వనిదయును. (మూ).

దేకఁ లంఘించి ధృతి నొగలెక్క । నారూఢి భానుజుం డరదంబు నెక్కె
వందిమాగధులు కైవారంబు సేయఁ । గ్రందుగా బహు యోధగణములు గొలువ
భేరీమృదంగ గంభీర నాదముల । భూరి భాంకృతుల నంభోనిధుల్ గలఁగఁ,
బవరంబు కర్ణుండు శల్యు కిట్లనియె : । "నొనర భల్లాది మహోగ్ర బాణములఁ
బాండుతనూజుల భగ్నంబు సేతు । నిండి ఖేచరులెల్ల నెమ్మిఁ గీర్తింప."

శల్యుఁడు కర్ణునిమనసు నొవ్వ నాడుట

అనవిని మద్రరా జతని కిట్లనియె : । "ఘను లఖిలాస్త్ర విక్రమ ధురంధరులు
నయమొప్ప నమరాధి [1]నాథునికైన । భయము పుట్టింప నోపఁగఁ గలవారు.
[2]వారు నీవిక్కడ నీలీలఁ జెలఁగి । తూల నోనాడెదు? దురము లోపలను
గదిసి శరంబులు నాటంగ నిలిచి । సరవితోఁ బెనఁగినఁ జాలు వెయ్యేల!"
అనిపల్క వినియును అర్కనందనుఁడు । వినని వాఁడును బోలె వెస నూఱకుండె.
సరవితో నీరీతి సంగరంబునకు । నరుదెంచు కర్ణుని నప్పుడు చూచి
వెఱఁగంది రప్పాండవేయు లందఱును. । కురుబలం బార్చెను; ఘోటకహేషి
తములును గరిబృంహితములును మించె; । రమణమై నావేళ రక్తవర్షంబు
గురిసె; సూర్యునిపై మూసెఁ; [3]గురిసె పఱల్లు; । వరుసతోఁ బిడుగులు వడె; భూమిగదలె;
వడఁకంగ సుడిగాలి వడి ఘూర్ణిల్లె. । నతిముఱి మఱియుఁ బెక్కైన యుత్పాత
చయములు తోఁచిన సరకుగాఁ గొనక । రయమున నమ్మద్రరాజు కిట్లనియె :
"అరదంబు నెక్కి శరాసనం బర్థి । ధరియించి మద్భుజాదర్పంబు పేర్మి
జేవ తొడ్తాఁ బ్రైనఁ దృణముగాఁ జూతు । వారిఁ బాండుభూవరసుతు లెంత?
పరఁగ గాంగేయ కుంభజు లంతవారు । పరికింప దురములోపల రిత్తచావు
చత్తురె కటకటా! చంపిన నరుని । సత్తుగా నిదె నేఁడు చంపుదుఁ జూడు.
పాండవాగ్రజుఁడును బావని గవలు । నొండొరు ముదలించి యొక్కటఁ దీవ్ర
శరములఁ దాఁకినఁ జండకాండములఁ । జిరతరంబుగ నేసి చెండివేసెదను."

శల్యుఁ డర్జును పరాక్రమంబుగ్గడించి కర్ణుని జిన్నఁబుచ్చుట

అనవిని శల్యుఁ డిట్లనియెఁ గర్ణునికి : । "వినిన వారెల్లరు నీఁ డవివేకి

1. నాథునికైన. 2. వల మాటాడితి వీలీలఁ జెలఁగి – తూలిపోనాడెదు. 3. గురిసెవరుఖ్లు. (మూ)

యన రజ్జులాడెద; వందున నీకు। గొనకొని యేమైనఁ గూడునె చెపుము!
రాసికెక్కఁగఁ బోరి రమణ శౌర్యమునఁ। బాసిన యంగారపర్ణునికంటెఁ,
గురురాజుఁ జెఱవట్టి కొనిపోయినట్టి। వరమూర్తి గంధర్వవల్లభుకంటె,
వడి ఖాండవంబు గావఁగలేక సిగ్గు। వడి చన్న నిర్జరవల్లభుకంటెఁ,
గొలఁది కిరాతుఁడై [1]కోడంబునకును। నలిఁ బెనంగిన భూతనాథునికంటె
నెక్కుడౌ రథికుండు నీ[2]క్రీడితోడఁ। జక్కఁ బోరెదనన్నఁ జనుఁ గాక; వినుము
ఆరూఢి మనబోంట్లు ల మ్మహామహునిఁ। జేరంగఁ గలరె! యిస్సీయన్న [3]విడవు.
నృపుఁడును భీష్ముండు నీవు గురుండుఁ। గృపుఁడు సౌబలుఁడును గురుతనూభవుఁడు
సకల బలంబులుఁ జనుదేరఁ బోయి। ప్రకటించి విరటుని పశులను బట్టి
దొరలతోఁ బాఱితి; దొరకొని యిప్పుడు। బిరుదులు పలికెదు పెంపగ్గలించి.
నెఱి నాఁటివలెఁగాదు నేఁటి యుద్ధంబు। నెఱవాదివై పోరు నిక్కంబు కర్ణ!"
అనవుడుఁ గోపంబునణఁచి కర్ణుండు। పనివడి యమ్మద్రపతి కిట్టులనియె:
"నరుని సత్త్వంబును నా భుజాబలము। దురమునఁ గనుఁగొని తుదిఁ బ్రశంసింపు;
మందాక మాను మీ." వనిన శల్యుండు। నందంద యట్లకా కని తేరుగడప
మన మొనలోఁ జొచ్చి మహిమ దీపించి। యినఁజుఁ డిట్లని పల్కె నెల్లరు వినఁగ:
"వినుఁ డెవ్వరైనను వీఁడె కిరీటి। యని చూపినను నిత్తు నఖిలవస్తువులు;
కృతమతి నిద్దఱు కృష్ణులఁ జంపి। తతభంగిమై వారిధనము లశ్వములు
గ్రామంబు లిత్తును; గజముల నిత్తుఁ;। దామరసాక్షులఁ దగనిత్తు నిజము."
అనిన మద్రేశ్వరుఁ "డట్ల సేసెదను। సునిశిత విస్ఫూర్తిఁ జూపెదఁ గ్రీడి;
నెవ్వరు చూపంగనేల యర్జునుని। నెవ్విధినైనను నీవె చూచెదవు.
రిత్తవారికి మదోద్రేకంబు తోడ। నుత్తమార్థంబుల నూఱు కిచ్చినను
నవ్వరె జనులు! ధనంబు గల్గినను। గ్రొవ్వునఁ బాఱ గ్రక్కున వైవఁ దగునె!
తలకొని సత్పాత్రదాన మీరాడె!। గెలిచెద నిద్దఱఁ గృష్ణుల ననుచుఁ
బలికితి; విల మృగపతి నెందునైనఁ। జలమున గెలువంగఁ జాలునె నక్క?
దంభావళంబుతోఁ దలపడి శశము। మంతనంబునఁ బోర మార్కొనఁ గలడె?"
యనవుడుఁ గెంపారు నక్షుల మద్ర। మనుజేశుఁ జూచి క్రమ్మఱ నిట్టులనియె:
"వలను మీఱఁగ గుణవంతుల గుణము। కొలఁది లేనట్టి దుర్గుణుఁ డేమి యెఱుఁగు?

---

1. యని రజ్జులాడఁగ నందున. 2. ప్రీతి. 3. విడువు. (మూ)

గుణమిందుఁ గలదు దుర్గుణమందుఁ గలదు । గణుతింప నని నీవు కానంగ వలదె!
యమరేంద్ర [1]జనకు నా కగు నంతరంబు । ప్రమమును నీ వెఱుంగవు వినుఁ తెలి ను.
కడుఁ బెద్దకాలంబు గంధపుష్పములఁ । గడఁకతోఁ బూజింపఁగా సగ్ఘశరము
నిప్పులఁ ప్రకొఁడు, నెఱి దీన నొకనిఁ, । దప్పక భార్గవాస్త్రంబున నొకనిఁ
బరిమార్చిపుచ్చెద బొవ్వఱవిస్ఫార్థి. । గరుడ ధ్వజంబును గపికేతనంబు
గాండీవధనువు చక్రము [2]నిరీక్షింప । బెండు మానుసులకు భీషణంబగును;
పరికింపఁగా నాకుఁ బరితోషణంబు. । హరిసహస్రంబు నా యర్జునకోటి
మఱి పన్నిపచ్చిన మర్దింతు వారి. । వెఱవకు వెఱవకు వెఱపేల నీకు?
వినతింప యుద్ధకోవిదుఁడవు గాని । నెనసి భయంబున నిట్లు ప్రేలెదవు.

కర్ణుఁడు శల్యునిపైఁ గోపించి యతని దురాచారము లుగ్గడించుట

పనివడి యెంతయుఁ బాపదేశమున । జనితుండవగు నీకు సద్బుద్ధి గలదె!
క్షత్రియాధమ, నీచ, [3]కలదొకమాట । ధాత్రిలోఁ గుటిలుండు ధర్మహీనుండు
దుష్ట[4]చిత్తుఁ డసంగతుండు నిష్ఠురుఁడు, । కష్టుండు దుర్మతి కార్యహీనుండు
నతిలోభి మద్రకుండన నింతవట్టు । ధృతిమీఱఁ జూడంగ దృష్టాంతమయ్యె.
భువి వావిలే కెల్ల పురుషులు సతులుఁ । గవియుట వెగ్గలుగాక వర్తింత్రు.
కల్లు మున్నును వెనుకను జన్నుఁబాలు । నెల్లగానై కాదె యెసఁగుచుండుదురు.
పలువురకును బుట్టి బహుభాషణములఁ । గలుద్రావి పెరిగిన గర్వాలు గారె!
గదచేత శిరము ప్రక్కలుగాక యుఱక । పద.” మన్న సమ్మద్రపతి యిట్లులనియె:
“కౌరవనాథుని కార్యార్థి నగుచు । వీరత్వసంపద వెలసిన నాకు
హితబుద్ధి చెప్పక యెట్లుండవచ్చు? । తత భంగి సారథి దక్షుఁడై రథక
సాధ్యము సూతుని సారథ్యమహిమ । విధ్యుక్తమార్గంబు వెన శుభాశుభము
గని చెప్పక మానంగఁదగునె! । పదపడి యేను జెప్పక మాన నినుమా.
, చేసినా నిటు తలవగులఁ । బూని మొత్తెదనంటి పుణ్యవిదూర!
ంటివి గదా యనుచు । నేవిధంబున మాన హితంపు చెప్పుదునను.
ఁ ఁ ఁడము నిష్ఠూరంబుఁ’ గాదె! । మక్కువ దీపింప మహిజనులకును.

---

1. మానుని యంత రాంతరము. 2. ను రక్షింప. 3. కలుగునె చూడ. 4. నిత్తుల. 5. దేవ. (మూ)

హంస శోకోపాఖ్యానము

ఉరనడి జగతిలో నొకదీవియందు । వరబుద్ధిశో ధర్మ[1]వర్తినాఁ బరఁగు
వసుధేశపురమున వైశ్యవస్తుండు । రసికుండు నయశాలి రాజపూజితుఁడు
కలితాధ్వరాది సత్కర్మ [2]పరుఁడు । కులపావనుఁడు సద్గుణగరిష్ఠుండు
ధన ధాన్య పుత్త్ర పౌత్రక నర్ధనుండు । ధనదాన ధనదుండు తపన తేజుండు
సప్తసంతాన ప్రశస్తుండు నగుచు । దీప్తవైఖరిఁ బ్రవర్తింపుచు నుండు.
వరమతి నొకకాకి వానిల్లుచేరి । [3]కెరలి వానింట నెంగిలిదిని పెరిగి
[4]పులికండ వెట్టి యబ్బుఁ బెంపుమీఱి । కొలఁదిగా నెల్లపక్షులను గైకొనక
యది హింసజగతువె యగుటను జేసి । మదమున నుప్పొంగి మూర్ఖలయుచును
దను విచారింపక తను జూచుకొనక । యనిశంబు వర్తింప నట నొక్కనాఁడు
సన్నుత తార్క్ష్యుని సాయనఁ బరఁగు । కొన్ని హంసంబులు గొనకొని జలధి
చేరువఁ జనఁ గని చెలఁగి యావైశ్య । ధీరునిశతయు లెంతేఁ గాకిఁ జూచి,
" లోలతఁ బక్షులలోన నీవెక్కు । డోలి నీయంచల నుడువీధి గతుల
గెలువంగఁ గలవె మిక్కిలి ప్రతాపించి । వెలయ మేమెంతయు వీక్షింపుచుండ. "
నని పల్క దర్పించి యవ్వాయసంబు । ఘనముగా నంచలకడకుఁ దానరిగి
యెనయంగ నిండు మేలెద్దియె యనుచుఁ । దనదు చూపులకు [5]నెంతయును మేలైన
కలహంసఁ గనుఁగొని, " ప్రక్కున మనము । వెలయంగఁ బఱతము వినువీధి రమ్ము. "
అని పల్క, నయ్యంచలన్నయు నవ్వి । చనవొప్ప నవ్వాయసంబు కిట్లనియె :
" మానససరసిఁ బ్రభేమంబున మేము । పూని వసింతుము భువనంబు [6]లెఱుఁగ
హీన జనము పక్షులెల్లఁ గీర్తింపఁ । గా నెంతదవ్వైనఁ గడఁగి పాఱుదుము.
అలయి కేమియు లేదు హంసలమగుట ; । పిలిచితి విందులో [7]బిరుదైన దాని.
తుది నాజహంసంబుతోఁ బురుడించి । కదలక వర్తించు కాకులు గలవె!"
అనుటయుఁ గాక మిట్లనియె నెండియును : । " ఒనరంగ గతులు నూటొక్కటి గలవు ;
ఒకట నొక్కట శతయోజనవ్యాప్తిఁ । బ్రకటించి పొడవుగాఁ బరవంగ నేర్తు.
చనగ నచ్చటినుండి చక్క నేలకును । ఘనతఁ మీఱఁగ డిగ్గఁగానేర్తు ; మఱియు
వరుస దూరాపాత వక్రయానములు । పరువడి సంగతి భ్రమణ మాదిగను

---

1. వర్తన. 2. కర్ముండు. 3. కదలి దా. 4. పులిగండ. 5. నెంతే మేలిమైన. 6. ఎఱుఁగు + అపీన.
7. బిరుదేవియనుచు. (మూ)

బెక్కులెఱుంగుము ; బిరుదైన యంచ । మక్కువఁ గల్గినే మఱిగెల్తుదాని. ”
ననిపల్క నాయంచ యరనవ్వు నవ్వి । ఘనుఁడు గావున దాని కడిదికి రోసి
మనికితపడక క్రమ్మఱి దానిఁజూచి । గొనకొని పలికె : “నీ క్ష్మోణిలో నీవు
కరమొప్పఁగా నూఱు తులఁ బొత్తెదవు ; । అగుదెంతుఁగాని నే నారీతు లెఱుఁగ ;
ప్రతి మీఱఁగా నెల్ల పత్తులుఁ బొఱు । గతులఁ బొఱుదును జక్కఁగ నిడుపుగను.”
అని పల్క నదియును నంగీకరించి । చనఁగ నచ్చటివాయసంబు లీక్షించి
‘నూఱు విధంబుల నుతగతి మెఱసి । పాత్రెసు దీనితోఁ బ్రతియె యీయంచ’
యని హసింపఁగఁ, గాకి హంసయు నెగసి । వినువీధిఁ బోవంగ, వేడ్కతో నంతఁ
బక్షులలోపలఁ బరఁగఁ జండాల । పక్షి కాకియెగానఁ బగువు వెట్టుచును
బొఱుచు మీఱుచు బలిమి చూపుచును । దాఱుచు ‘నిదియేమి తగిలి రా’ వనుచుఁ
గొంతదవ్వాల్లోగి గుదిగొని కాళ్లు । వింతగాఁ దొట్రిలి వెలవెలఁ బాఱి
తటతట రెక్కలు దాటించుకొనుచు । నటు నిటు చూచుచు నంగలార్చుచును
ఆకాక మటుగావు మటఁగావు మనుచు । జోకతోఁ గనుదృష్టిఁ సుడివడఁ జెదరి
తెకతెక తననోరు తెఱచి యుండఁగను । నకనకమని చాలనలఁగి డస్సినను,
గలహంస క్షీప్రంబుగాఁ బొఱుటయును । దలఁపులోఁ గాక మత్తటి వితర్కించె :
“నేరక తొడరితి నే దీనితోడ ; । భూరుహము[1]లు లతల్ పొద లెవ్వి లేవు
వారిధిలోఁ జావవలసె నైనంబ ! । వారక కావ నెవ్వరు దిక్కుగలరు ?”
అని యని దిగుచున్న యవ్వాతసంబుఁ । గనుఁగొని యప్పు డక్కలహంస యనియె :
“ఘనమైన నీ వనేక గతుల నేర్తు । వెనయ నేగతి యిది ? యిట చెప్పు.” మనిన
వెగడొంది డొక్కులు విటతాటమగుము । నెగయంగ లేకది యిట్లని పలికె :
“కోమటియెంగిళ్లు గుడిచి గర్వమున । నీ మహిలో నాకు నెదురులే దనుచుఁ
దలఁతు ; నాకొలఁది యెంతయు నెఱిఁగితిని. । తలకొన్న కరుణ నార్తశరణ్య, [2]నాకు
గరుణామృతము చల్లు కడకంటిచూపు । పరఁగించి కృపసేయు ప్రాణదానంబు.”
అని నీటమునిఁగెను నా కాకిఁ జూచి । తఁ చరణంబులఁ [3]దగ నిటికించి
చావు తప్పించి యచ్చటి పక్షులెల్ల । వేవేగ వినుతింప విడిచె భూస్థలిని.
అటుగానఁ బలుగాకి యాకాకి యంచ । నెటువలెఁ జెనకిన నీడొనె చెపును ?
మాతనంధవుఁడవు చూడంగ మొదలఁ ; । బాతకి, నీతోడ భాషింపరాదు.

1. లల్లతరె. 2. నన్ను. 3. దప్పకయిరికి. (మూ)

కారవపోషణఁ గాయంబు పెంచి । కేరె దంచకును గాకికి నెంతకెంత!
ఈవెంత పెనఁగిన నింద్రసూనునకుఁ । గానరంబుఁ నీడుగావు తొలంగు."
మనిన రాధేయుఁ డుగ్రాకారుఁ డగుచుఁ । గనుఁగవఁ గెంపారఁగా శల్యుఁబలికెఁ:
"ఇది యేమిమాటగా నీవు పల్కితివి? । పిదప నన్ గాకిగాఁ బోల్చి యగ్గునుని
హింసగాఁ బోలిచి యూడెద విపుడు; । హింసగోరెదవు నాకీవు చాల్చాలు.
కమలనాభునియేపు గాండీనిబలిమి । క్రమ మొప్ప నేనెఱుంగనె! వాదిఁబట్టి
సంగరస్థలములోఁ జంపినై చెదను । అంగద; వెడమాట లాడకు నీవు.

తనకుఁ గలిగిన శాపంబులు కర్ణుఁడు శల్యున కెఱిఁగించుట

తలఁచిన మనసు సంతాపంబునేయఁ । గలిగిన భృగురాము గలుషంబు, విప్ర
శాపంబుఁ గాక యే సరకు నేయుదునె । యేపుమీఱఁగ మఱి యెవ్వరినైన!
చెప్పెద నది బాణశిక్షార్థినగుచుఁ । దప్పక యా[1]మహేంద్రనగంబు గదిసి
రాముఁ బొడఁగని రమణ సేవింప । నామహాత్ముఁడు కులసుడుగంగ నేను
బొలుపొంద బ్రహ్మాస్త్రమునకుఁగా బొంకి । యలవడ బ్రాహ్మణుండని వినిపింప
నంతోషచిత్తుఁడై సకలశస్త్రములు । నెంతయుఁ గృపచేసి యేపుదీపించి
బ్రాహ్మణుఁడై యూనని భార్గవాస్త్రంబు । బ్రహ్మాస్త్రమును సచ్చి భక్తి రెట్టింప
'బవరంబులోన నాపత్సమయమున । నవిరళంబుగ నేయు' మని నియోగించె.
ఒకనాఁడు ప్రీతి నా యూరుపుమీఁదఁ । బ్రకటించి నిద్రవోవఁగ నొక్కపురుగు
తొడఁక్రింద శీఘ్రతఁ దొలువఁగ నేను । అడరి నిద్రాభంగ మయ్యెడు ననుచుఁ
గదలకుండితి ధైర్యగరిమ వాటించి. । తదనంతరంబ యత్తపసి మేల్కాంచి
నెత్తురు పొడగని నెనరు దట్టించి । చిత్తంబునందు వీక్షించి 'నీవెవరు?
ధరణిదేవుని కింత ధైర్యంబు గలదె! । పరికింప నాకుఁ దప్పక చెప్పు.' మనిన
భయపడి 'సూతసంభవుఁడ నే' ననుచు । రయమునఁ జెప్పిన, రాముండు నలిగి:
"యురయంగ విప్రుండనని కపటమునఁ । బరఁగ బ్రహ్మాస్త్రంబు పడసితి గాన
వలనొప్పఁగా నీకు వలయుకాలమున । నొలయకయుండు; మృత్యువు చేరువైన
నలవడఁదోఁచుఁ బో." మ్మని శపియించె. । వెలయ బ్రాహ్మణశాపవిధమును వినుము.
శ్రవమునకై యేను సరవి నొక్కెడను । వివిధాంబకమ్ములు వెసనేయుచోట

1. మహేంద్రనగదిసి. (మూ).

నొకవిప్రబ్రాహ్మణు వత్స మొగి నేగుదెంచి । తక్కక నయ్యంపతాఁకుసఁ గూలె.
గూలినఁ విప్రుండు కోపించి చూచి । "ఈ[1]లాగు వత్సంబు నెట్లు బాణమునఁ
జంపితి [2]వాలాగు సమరంబులోనఁ । జెంపేది చావును; పృథివి నీరథము
కదనంబులోఁ గ్రుంగఁగలదు నిక్కువము. । అదియునుగాక యీయవనిలోపలను
గోరి యెవ్వారు మార్కొని గెల్వఁదలఁచి । సారెకు నీరీతి శ్రమము చేసెదవు
తనర నవ్వారుచేతనె చత్తుగాక." । యనుటయు భీతిచే నతనికి మ్రొక్కి,
'పదివేలు గోవుల భద్రేభతతుల । విదితంబుగాఁగ వేవేలురత్నముల
నిచ్చెదఁ గైకొని యీవేళ నన్ను । మచ్చిక రక్షింపుమా.' యని పలుకఁ
'బాలుపొందని నాపలుకు బొంకౌట గలదె! । యెలమి దీపింపంగ నీకిప్పుడంబు
పరలోకమున నిన్ను బాధింపకుండ । నరయఁ బ్రాయశ్చిత్తమయ్యెఁ బో.' మ్మనిన
నచ్చితి నదిగాన వారిశాపముల । కచ్చుగా వెఱతు సత్యంబు వల్కితిని.
తుదిని బ్రహ్మాస్త్రంబు తోఁచుచున్నదియు; । వదలక గెలిచెద వాసవునైన;
అరదంబు వోనిమ్ము; హరిహయ తనయు । దురములోపలఁ గడుద్రుంతు నిక్కువము
శరతరంగంబుల శత్రుల ముంచు । హరిపుత్త్ర జలధికి నట వేల నగుదు;
మస్త్రయ రిపువుల ఘోరాస్త్రులఁ బొదవు । నర్జునాదిత్యున కభ్రంబ నగుదు;
సుశరాగ్నిశిఖ నరిగిణమేర్చు విజయు । వనధనంజయునకు వర్షంబు నగుదు;
ఘనధురవిమతాలఁ బగఁ గూల్చు పార్థ । గంధవాహమునకు గ్రావంబ నగుదు."
అని పౌరుషములాడ నమ్మద్రవిభుఁడు । విని మొగంబునఁ జాల వేడుకఁ బొంది
మహి జామదగ్న్య బ్రాహ్మణుల శాపంబు । బహువిధంబులఁ జెప్పెఁ బార్థివుల్ వినఁగ
జాలఁ గౌంతేయాగ్రజునకు నాయిచ్చు । వరము ఫలించెఁ బావనవృత్తి ననుచు
మనమున హర్షించి మఱియు నిట్లనియె: । "విను కర్ణ, కర్ణులు వేవురయ్యెనను
కృష్ణమతి నర్జును గెలువఁ జాలుదురె! । క్షితిలోన." ననుటయుఁ జెలఁగి కర్ణుండు
అతనిఁ గనుంగొని యర్థి నిట్లనియె: । "ధృతరాష్ట్ర సన్నిధి ద్విజుల సద్గోష్ఠి
నరయంగ సకల దేశాచార విదుఁడు । ధరణిదేవుఁడు చెప్పెఁ దద్దయు వింటి
ధీయుతైబాహ్లీక దేశంబు వార । లాహార్థి గోమాంసమది నంజుకొనుచుఁ
[3]మత్తులై కడఁగి వర్తింతు । రలవడ ననిచెప్పె నట్టి బాహ్లీకుల
దీపింప । నోలి నెంతయు వార లొనరించు నట్టి

(మా).

పాపపుణ్యములు లోపలను మఱ్ఱిగ । మోపికమైఁ జెందు నొగి నిన్ను నిజము.
ఇదిగాక మఱియు బొప్లీకులకంటెఁ । దుది మద్రదేశజాతులు పాపికిల్లు
లని చెప్పుదురు పెద్దలవి యేమిచెప్ప! । ఎనయంగ నివియెల్ల నెఱిఁగి కోపంబు
మానియుండుము." నన మద్రేశ్వరుఁడును । మానక నవ్వుచు మరల నిట్లనియె:
"పొలుపొంద విడుతు రాప్తుల బంధువరులఁ । దొలఁగంగ వెలకమ్మునుగు తమ సతులఁ
దెగడంగ నియ్యంగదేశ సంజనితు । లగువారి విభుఁడ వీవటువలెఁ గాదె!
పరదోషములు చెప్పఁ బరువు వెట్టుదురు; । తొరఁగిన యాత్మీయ దోషంబుమదిని
బరికింప రథములు ప్రజ్ఞ చూపుదురు. । సరవిమై సకల దేశంబుల యందు
సన్మార్గవర్తులు జనులును గలరు. । సన్మతి వారలు సలిపెడు విధము
దైవమెఱుంగును; దగ నెవ్వరికిని । భావించి యెఱుఁగఁ జొప్పడదు సిక్కువము."
అని వివదింపంగ నా కురురాజు । విని వచ్చి యిద్దఱ వేగ వారించె.
అంత రథముఁ దోలుమనిన శల్యుండు । నెంతయు నవ్వుచు నిట్లని పలికెఁ:

అపుడు తోఁచిన యుత్పాతములను శల్యుఁడు కర్ణునకుఁ జూపి చెప్పుట

"కృష్ణసారథియైన కృష్ణునితోడి । నుగ్గించి పెనఁగంగ నోపితివేని
నీవు మాకెల్లను సృపుఁడవు నిజము; । ఆవల దుర్నిమిత్తము లవి చూడు.
గ్రద్దలు పైనాడెఁ గాకులు కూసె; । గద్దరియై నుడిగాలి యేతెంచె;
కొలఁదిగాక పఱుల్లు కూయంగఁ దొడఁగెఁ; । దలకొని ఘోరయుద్ధంబు గాఁగలదు.
అల్లదె చూచితే యుల్కలుపడగ! । కల్లగా దెంతయుఁ గాన నయ్యెడిని.
దురము త్రిగర్తలతోఁ జేసె వారి । శరములఁ దూలించెఁ జక్కఁగాఁజూడు."
అనినఁ గర్ణుండిట్టులనియె నాతనికి: । "ఘనమైన సంశప్తక బలంబు చేతఁ
బరఁగంగఁ బొమపంగఁ బడిన ఫల్గునుఁడు । గరిమ బలాహకాక్రాంతే మైనట్టి
పనజాల్పు కైవడి వాఁడిమి [1]లోక । తనరంగ నున్నాఁడు తప్పక చూడు."
అనుటయు శల్యుఁ డిట్లనియె వెండియును: । "నిను మెంత చెప్పిన ఫినసేపీపు;
నెలకొని పరుణుండు సీళ్లిచేఁ జెడునె! । జ్వలనుఁ డింధనముల నైఖరిఁ జెనునె!
దేవతలకునైన దేవేంద్రసుతుని । వావిరి గెలువంగ వశమె చర్చింప?
యమసూతి కడిమియు సనిలజు పేర్మి । సరవిమై విజయానుజన్మాల సొంపు

---

1. గలక. (మూ)

నురవడి [1]ద్రౌపదేయుల భుజాబలము । కనుఁగొన వార లఖండవిక్రములు ;
చనవొప్ప ధర్మ మెచ్చట నుండె నచట । జయమట్లు తప్పదు సంశయమేల ?
రయమొప్ప.” నసిన రారాజు తానని యె : । “పాండుసూనులఁ బట్టి బవరంబులోన
ఖండింప రాజ్యభోగంబులు గలవు ; । నలనొప్ప నదిగాక వారలచేఁ
బోలిసిన నాకంబు పొగిడొందఁ గలదు.” । ... ...
అని పల్క విని వారఁ డందఱు నుబ్బి । పనివడి శౌర్యప్రభాస్ఫూర్తి మెఱయఁ
దలకొని సింహానాదములు సే కుఁగను । జెలఁగి యశ్వత్థామ చేరియిట్లనియె :
“ఆయుధరహితుని నతుల పుణ్యాత్ము । సాయకాచార్యుని జగపిన నుగ్ర
జీవి ధృష్టద్యుమ్నుఁ జెండాడి కాని । మేలిమి గలుగు నా మెయిపరు వూడ్వ.
వాయుసంభవుఁడు కవ్వడియును నతనిఁ । బాయక కావంగఁ బనిపూనిరేని
బాణాగ్నిశిఖలచే భస్మీకరింతుఁ । ద్రాణమై నిలువంగఁ దరమె వారలకు !”
అనవిని సంతోషమంది నీ బలము । ఘనముగా మార్కొన్నఁ గదనంబు చెల్లె.
జన సంక్షయముపెల్లు చక్కించ నరుదు । అనిమిషులకునైన నక్కదనమున.
వలనొప్ప వీరుల [2]వరియించుటకును । అలవడఁ జనుదెంచు నప్సరోగణము
గంధపుష్పాదుల ఘన సారభంబు । బంధురంబుగఁ జేసెఁ బవనుఁడెల్లెడల.
ఆనమయంబున ననిలజుతోడఁ । జేసె యుద్ధము కురుక్షితిపతి కడఁగి.
రాధాతనూజుతో రమణ పెర్నజ్జుఁడు । యోధులు మెచ్చఁగ యుద్ధంబు చేసె.
మన సైనికులు చూచి “మతి ధర్మజునకు । ననికి సహాయుఁడై యగుదెంచుఁ గ్రీడి ;
యరుగుదెంచినఁ గర్ణు డవలీలఁ ద్రుంచు ; । కురురాజు వేడ్కతో క్షోణి పాలించు ;
ఈతఱి మనమెల్ల నీయస్త్రమహిమ । చూత మేర్పడ.” నసి చూడఁగ నంత
రవిజుండు పాండవాగ్రజు భుజాబలము । తొవకి భంజింపుచుఁ దూలసోఁ బలికి
యాతని కడ్డమై యరుదెంచు భటులఁ । జేతుల తీఁటవోఁ జెండాడివే చె.”
ననవిని ధృతరాష్ట్రుఁ డా సూతపుత్రుఁ । గనుఁగొని పలికె నుత్కంఠ దీపింప :
“కడఁకతోఁ గర్ణుఁడేగతి మొననిలిపె ? । పుడమిపైఁ గాంతేయపుత్రు లేకతి
నిలిచిరి సన్నాహ నికరంబుతోడ ? । బలభేది సూనుఁ డెప్పాట వర్తించె ?
తలకొని చూతఁడు తేమ యన్నకడనె । నిలిచినఁ గర్ణుండు నెఱిఁ జేరఁగలఁడొ ?
అమరాధిపతియగు నంతటివాఁడు । అమరులు గొలువంగ సటఁ బన్నిచ్చి

---

1. పరువడి. 2. వధియించు. 3. తోడ గుణి. (మూ)

ఖాండవోద్యానంబు గాల్పఁ బాండవాగ్ర । జుఁ డోడఁ గలిగెనే శ్వేతవాహనుని!
బ్రతుకునకై యాసపడెదు వారలకు । నతని మార్కొని పోర నలవిగాదే! ఘనుఁడు
కర్ణుండు గాక యెక్కండు రక్షింప । నర్జునుఁ గినిసిన భూవరున కిట్లనియె:
"కృపుఁడు మాగధుఁడును గృతవర్మయును । విపులసైన్య[1]ములు వెన విూఱటియుండ,
శకుని యులూకుఁడు సంశప్తకగణంబుఁ । బ్రకటించి యుతఁ గాపుఁ గనిపింప,
నరయఁగ నీకొడుకుల నందఱఁ గొందఱును । బరఁగ మ్లేచ్ఛ కాంభోజ శక యవనులును
భండనరాముఁడై పరఁగ దుశ్శాసను । ఁడును వెనుకగా, నూర్వాని పిఱుఁదఁ
గురువల్లభుఁడును, గొనకొని ద్రౌణి । పరఁగ సాహజ్జను బగగొని నడవ,
సేనాముఖమున నకుఁ జెలువైన తిలక । మై సర్వవిస్ఫూర్తి నజ్ఞాప్తసుతుఁడు
మోహరించినఁ గని మొగి ధర్మసూతి । యా హరిపుత్త్రుఁ గర్ణు నిట్లనియె:
"సూతజు మొనభంగి చూచితె విజయ! । [2]యూతతి నేరీతి నెదిరింపవలయు?
నాకుఁ దోఁచినజాడ నయము దీపించి । నీకుఁ జెప్పెద విను నిక్కంబు గాఁగ.
నీవు రాధేయుని నెఱిఁ గూల్పఁజాలు; । భావల రారాజు ననిలజుఁ డోర్చు;
నకులుండు వృషసేను నడకంగఁగలఁడు; । శకుని యులూకుల సహదేవుఁ డణఁచు;
రీతిగా సాత్యకి కృతవర్మఁ దొడరు; । నాతని సుతుల నగ్నికుండజుఁడు,
నొనరంగ ద్రౌపదేయులు శిఖండియును । దనరంగ దక్కటి ధార్తరాష్ట్రులను
దలపడువారు; నేను దఱిమెదఁ గృపుని; । గలహరంగంబిట్లు కడు లెస్స." యనిన
నమరేంద్రసూనుండు నట్లకానిమ్ము । నమితోగ్రుఁడై చెలఁగి యుద్ధము సేయఁదొడఁగె."
అని యిట్లు చెప్పంగ నాంబికేయుండు: । "వినుము సంజయ, క్రీడి పని వచ్చె నంటి
పరఁగ సంశప్తకబలముపై నతఁడు । మఱి మొనయింపుట తొల్త చెప్పితివి.
[3]కలగొని ధర్మజుఁ గర్ణుఁడు దాఁకి । గెలిచె నంటివి శక్రసుతు నేర్పరింపు."
అనవుడు సంజయుఁ డాంబికేయునకు । వినుమని చెప్పె నా వృత్తాంతమెల్ల:
"చేరి ధర్మజుఁ డట్లు చెప్పుటే గాని । వారక యా యిరువాగును గదిసి
నప్పుడు నియమంబు లెటుఁ దప్పి దురమున । చెప్పఁ జిత్రంబయ్యె క్షితినాథ, వినుము.
మొన లివ్విధంబున మోహరింపంగఁ । గనుఁగొని క్రీడి యాకర్ణ [4]చక్కటికిఁ
బోవ సంశప్తకముఖ్యు లడ్డగించి । యా వాసవాత్మజు నదరంటఁ దాఁకి
పోరుచునుండ నప్పుడు గాంచి శల్యుఁ । డారయు 'వాఁడుగో యర్జునుం' డనియె."

---

1. దలపడ. 2. ఈరీతి. 3. కలెగొన. 4. నెక్కటికి. (మూ)

అనిచెప్పి చూపి సాయకయుద్ధవిధము । వినుమని యెంతయు వివరింపఁ దొడఁగఁగ.
భానునందనుఁ డట్లు పౌరుషస్ఫూర్తి । పూని యుద్ధంబునఁ బుడమిఁ బెక్కఁ, ండ్రఁ
జంపి ధర్మతనూజుఁ జక్కఁఁగాఁ జూచి । సొంపార నడచిన, సొరిది శ్వేతుఁడును
అడ్డపడంగఁ, బొయక ప్రభద్రకులు । దొడ్డనారాచముల్ దొరిగియేసినను
అవియెల్ల ఖండించి యర్కసందనుఁడు । తివిరి [1]యందఱఁగూల్చె దివిజులు పొగడఁ.

కర్ణుఁడు పాంచాలకుమారులఁ జంపుట

అదిగని పాంచాలు రధికకోపమున । మదమెత్తి యే తేర మఱియును గర్ణుఁ
డెనయ నయ్యెరువదియేడ్వురఁ బట్టి । దునిమెఁ గ్రోధంబునఁ దూపులఁ బెలుచఁ.
బొఱిక నెండియు భానుదేవుండుఁ । జేరి సేనాబిందు చిత్రసేనులును
నుతగతి శూరసేనుఁడు తపనుండు । ప్రతిగాఁగ నేసినఁ బట్టి వేచంపె.
అంతఁ గర్ణుని సుతుఁడగు వృషసేనుఁ । డెంతయు సాత్యకి నెదిరిసఁ జూచి
వాఁడిమార్గణములు వడినేయుటయును । బోఁడిమి నవియెల్ల [2]బోరసఁ దునిమి
సారథిమూఁట నశ్వంబుల రెంట । వారక ధనువును వరుసమై నొకట
వక్షంబు మూఁటను ధ్వజము నాల్గింట । నాక్షణంబుననేయ, నట్రవాలి, తెలిసి
ఫలకయుఁ గరవాలుఁ బట్టి యే తేర । నలనడ సాత్యకి యవియు ఖండింపఁ,
దొలఁగక కనుఁగొని దుశ్శాసనుండు । మెలుపుమైఁ దనతేరిమీఁదికి నతనిఁ
[3]దిరిచి తొలంగిన ధీరుఁడై వాఁడు । [4]నవియక వేఱొక్క యరదంబునెక్కి
తమతండ్రి వెనుక నెంతయును వర్తింపఁ, । గమలమిత్రజుఁడును గడఁగి శైనేయు
సూతాశ్వచాపముల్ చూర్ణంబుచేసి । యాతని నురమొక్క యమ్ము నాటింప
సత్యకసుతుఁ డొక్క స్యందనంబెక్కి । యత్యంతగతి వచ్చె నాలంబు సేయ.
అంత రాధేయుండు యమునూతిమీఁద । నెంతయుఁ బోవంగ, నెడసొచ్చి [5]చేది
బలములు పోరాడ, భానునందనుఁడు । కలఁగక మున్నూఱు ఘనయోధవరులఁ
దనచేతితీటలో ధరణిపైఁ గూల్చి, । యనిలవేగంబున నరుదేరఁ జూచి
యెనరంగ సాత్యకియును శిఖండియును । గొనకొని యే తేరఁ, గురురాజుబలము
పోనీక యడ్డమై భూరిబాణముల । వాన ముంచినఁ బోరు వడి ఘోరమయ్యె.

---

1. యుద్ధోర. 2 భోరున. 3. తిరిచి. 4. నలగక. 5. చేది. (మూ)

కర్ణుఁడు ధర్మజుతోఁ బోరి నోడఁజేయుట

అపుడు ధర్మజుమీఁద నర్కనందనుఁడు । విపులాస్త్రతతులేయ, వేగ ఖండింప,
[1]నవ్వుచు విల్లును నడిమికిఁ ద్రుంచి । యవ్విధి మైమరువట్లు ఛేదింప,
[2]ఛన్నమై రత్నప్రభా దీప్తమగుచు । నవ్యమై మిగుల నున్నతమైన జోడు
సౌదామినీచారు జలదంబు సూర్య । కాదట నడ్డమై యనిలాహతమునఁ
బాయునట్టుల వోలెఁ బడుటయు, మణిమ । యాయతాభరణ మోహనమైన యతని
తనువప్పు డాసూతతనయునిచేత । ఘనరక్తమయమునై గాన్పింప నంత,
రాజధర్మంబూని రమణమై ధర్మ । రాజు చలింపఁగ ప్రాభవస్ఫూర్తి
నొకశక్తి వైచిన, నురక కర్ణుండు । ప్రకటించి సప్తశరంబులఁ దునిమె.
అంతటఁ బోవక యామతనూభవుఁడు । పంతంబుతోఁ గర్ణు ఫాలభాగంబు
మొగి నాల్గుతోమరంబుల నెత్తురురలఁ । దగనేసి యార్చినఁ, దరణిసూనుండు
సూతునిఁ గేతువుఁ జూర్ణంబుచేసి । శాతసాయకములఁ జలియింప నేయ
నెడసొచ్చి సాత్యకి యట శిఖండియును (?) । గడు వాఁడి బాణముల్ గాడ నేసినను,
వెఱవక వారల విరథులఁ జేసి । పఱియలుగా విండ్లు భగ్నముల్ చేసి
వెగడు పుట్టించి యాపృథివీశు మేన । నగి యొక్కపెట్టు బాణంబు లేసినను,
నిలువంగ లేక యానృపచక్రవర్తి । తలకొని తన తేరు తాఁ దోలుకొనుచుఁ
బాఱినఁ, బోనీక భానునందనుఁడు । ఆరయ నిలునిలు మనుచు నిట్లనియె:
“ క్షత్రియకులమున జనియించి నీవు । ధాత్రిలోపలఁ బెద్ద ధర్మంబు నెఱిఁగి;
తట్టి నీకిట్టి మహాహవంబునను । దట్టించి ప్రాణముల్ దాఁచుకోఁ దగునె!
నీకేటి శౌర్యంబు! నీకేటి బ్రతుకు! । నీకేటి రాజ్యంబు! నీకేటి కీర్తి!
విను బ్రాహ్మణాచార వేదివి నీవు । ననిచి యోగాధ్యయనముల వర్తింపు;
వలనొప్పఁ గయ్యంబు వలవదు మాను; । తొలఁగక ననుబోఁటిఁ దొడగినఁ జాల
నెడగు వాటిల్లుఁ బొమ్మింటికి వేగ; । కడఁకమై బీభత్సు కడకైనఁ బొమ్మ;
వెఱవకు వెఱవకు వెఱపేల నీకు! । పఱియలై యని కోడిపాఱినవారిఁ
గర్ణుండు చంపునే! కారుణ్యజలధి । స్వర్ణదాన వినోది సత్యసంధుండు. ”
అనిపల్కి జనని వాక్యంబులు దలఁచి । జననాథ, ధర్మజుఁ జంపక విడిచె.

---

1. నవ్వుడు. 2. ఛేద్యమై. 3. రత్న. (మూ).

అని సంజయుండు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయ క్షితిపునకుం
జెప్పినగతి జెప్పఁ, జెంగి యామీఁద । నెప్పటి గథ దెల్ప నెఱిఁగింపు మనినఁ
పంకజాక్ష, రమేశ, బ్రహ్మణ్యదేవ, । శంకరాది సురేంద్ర సన్నుతనామ,
మానితఘనరూప, మణికిరీటాప, । సూనసాయకజనక, సౌకుమార్యనిధి,
ఘనమాని హృద్గేహ కలిత సందోహ । వినతప్రకాశ, శ్రీ వేంకటాద్రీశ,
భక్తవత్సల, జగత్పావనమూర్తి, । ముక్తిదాయక, దేవ! ముకుందా నమో.
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్ర వర్య
రచితమై కర్ణపర్వమున నాశ్వాస । మంచితార్థ యుతముగా నొప్పె మూఁడవది.

చతుర్థాశ్వాసము



శ్రీకరుణాపాంగ, శ్రితభక్తసంగ, । నాకేశ సన్నుత, నారాయణాఖ్య,
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె :
ఆరీతి ధర్మజుఁ డాలంబులోన । ధారుణి సూతనందనునకు నోడి
మొగము వెల్వెలఁబాఱి మోహరించుటకుఁ । దగవొప్పఁ దమయోధతతి నియమింప
వారు భీమునిఁగూడి వరభుజాబలము । తో రణ మొనరింపఁ దొడఁగ, కర్ణుండు
సింహనాదముచేసి చెలఁగి యీ వీర । సింహంబునిఁ దఱిమినఁ, జెలఁగి వాయుజుఁడు
సారిది నంతకు మున్నె శ్రుతకీర్తి రథము । పరఁగ నెక్కి-నయట్టి పాండవాగ్రజుని
నరవి ధృష్టద్యుమ్న సాత్యకులకును । అరుదారఁగాఁ జూపి యప్పుడిట్లనియె :
"కర్ణుండు చెలరేగి శౌరవేశ్వరుఁడు । వర్ణింపవలెనని వసుధేశునొంచె.
ఈతని దుర్దశ యేఁ గనుఁగొంటి । నీతఱి మీకు నేనేమి చెప్పుదును ?
ఏనొండె నతఁడొండె నిలమీఁద నొకఁడు । పూని పోయినఁ గాక పోదునెంజిలియు.
అదిగానఁ బోరెద నర్కజుతోడఁ । గదనంబులో రాజుఁ గావుఁడి మీర."
లనిపల్కి తనరథంబతనిపైఁ ద్రోలఁ । గనుఁగొని శల్యుండు కర్ణుతో ననియె :
"మనమీఁద వచ్చెడి మూరుతాత్కజునిఁ । గనుఁగొంటివే! వీఁ డఖండవిక్రముఁడు.
వడిఁ గోపమెసఁగంగ వచ్చుభావంబు । తొడిఁబడ నాకును దోఁచుచున్నదియు.
కనలిన మూఁడు లోకంబులనైనఁ । గొనఁడు చీరికిఁ, గ్రీడికొడుకును దనదు
తనయుఁ డయ్యిన ఘటోత్కచుఁడుఁజచ్చుటయు । మనమున జాజ్వల్య[1]మానుండు నగుచు
నెంతగోపించెనో! యీతని చేత । నెంత కానున్నదో! యీకురుబలము.
నీభుజాసారంబు నేఁడు మాచెదను । ఏభంగిఁ బోరెదో యెఱుఁగము నిన్ను."
అనిన సూతతనూజుఁ డమ్మద్రవిభుని । కనియె : "నీచెప్పినయట్టులు నిజము ;
అనిలజుఁ డల్వుఁడే! యైనఁ గానిమ్ము ; । పొనరఁ గీచకశతంబును వధియించె
ననికదా తలఁకెవ ; వందుకేమాయె ? । పనివడి మద్భుజాబలమునుఁ జూడు."
మనుచు వాయుజుమీఁద నమ్మలవాన । ఘనముగాఁ గురిసి వెక్కసపునారసము

---

1. మానాంగుఁడగుచు. (మూ)

నురముఁ జొప్పించిన, నుగ్రుఁడై యతఁడు । తరణిపుత్రునిమీఁద దశసాయకములు
పరఁగింప, నంతలోపల నవి దునిమి । కరువలిపట్టి విల్ఖండించి యార్చి
నలి నిరువదియైదు నారాచములను । దొలఁగి కత్తళమును దూఱంగ నేసె.
వసిన భీముఁ డయ్యినజునిమీఁద । నా శతకోటియోయన భల్ల మొకటి
యదరక యేసిన, నది ఱొమ్ముగాడఁ । బడిఁ దేరిమీఁద న ప్పద్మాప్తసుతుఁడు.

భీముఁడు కర్ణుని మూర్ఛితుఁజేసి నాలుక గోయఁబూనుట

పడి మూర్ఛిలోయినఁ బావని చేరి । 'యెడపక వేగంబ యీనీచుఁబట్టి
నాలుక గోసెద నయవృత్తి' ననుచు । నాలోన రథమునపై కగుగ నుంకింప,
వారించి య మ్మద్రవసుధీశుఁ డనియె: । "మారుతి, వినవయ్య మరణంబు గాదు;
ఒనరిన మూర్ఛచే నున్నాఁడితండు. । గొనకొని నాలుక గోసితివేని
చచ్చునిక్కము; వీనిఁ జంపెద ననుచుఁ । [1]గ్రచ్చఱఁ బార్థుండు ప్రతిన తాఁ జేసె.
నీవుచంపినఁ గ్రీడి నెవ్వగఁబొందుఁ । గావున మానుము కారుణ్యమూర్తి!"
అనుడుఁ బావనియు: "న య్యర్జునుప్రతిన । యెనయంగ నెంతయు నెఱుఁగుదు నేను.
పెనుకొని ధర్మజు వీఁడు గారింపఁ । గనుఁగొని కోపంబుకతన నేమఱచి
తనరంగ వచ్చితిఁ దలసించి తీవు. । మనసు సంతసమయ్యె మామరో!" యనిన
వెలయంగ శల్యుండు వేగంబె తేరు । తొలఁగించె ననుటయు దుఃఖంబు నొంది
సంజయు కిట్లను జనపాలవరుఁడు: । "అంజక యాజిలో నర్కనందనుఁడు
పాండునూనులఁ జంపుఁ బ్రభనోర్వి ననుచు । నుండితి; నుక్కటా! యుదుఁబెల్ల నణఁగె.
భీమునిచే నిట్లు బీరంబు వోయి । యేమయ్యో గర్ణుండు? ఎఱిఁగింపు." మనిన
నాంబికేయునకు నిట్లనియె సంజయుఁడు: । "పంబి భీమునిచేత బాధితుఁడైన

భీముఁడు శ్రుతవర్మాది కుమారులఁ జంపుట

రాధేయుఁ గనుఁగొని రారాజు నిఖిల । యోధులఁ దమ్ముల నొప్పుగాఁ బలికె:
"అదె వాయుపుత్రుచే నబ్జాప్తసుతుఁడు । వదలక కడునొచ్చె; వన్నెగా మీరు
గవియుఁ డాతని." నని కడఁకతో ననుపఁ । దివిరి వారును మదోద్రేకంబు మీఱఁ

1. వ్రచ్చర. (మూ)

జటులత సాయకాసారంబు గురియఁ । దటుకునఁ గోపించి దర్పంబు మించి
పరఁగ నేనూటయేఁబది రథికులను । ధరణిపైఁ గూల్చి యంతట వాయుసుతుఁడు
వినుఁ శ్రుతవర్మను వికటుని నకుని । నొనరంగఁ గ్రాధు నందోచనందులను
బొక్కమ్ములను నొక్కపెట్టున నణఁచి । తక్కిన వారల తలలు ఖండించె.
అంతలోఁ దెప్పిఱి యర్కనందనుఁడు । పంతంబుతోడుతఁ బావనిఁ దాఁకి
యేఁడు నారసుతుల నేసిన నతఁడు । పోడిమిఁ బదిబాణములు నిగుడించె.
నిగుడించుటయుఁ దూలి నెఱి విల్లు కునిచి । పగగొని గదవైవ, భంజించి నిలువ
వేగంబె వేఱొక్క విల్లు సంధించి । బాగొప్పనేసె నా భానునందనుని.
ఆవిల్లు గుసుపూఁడి యనిలజుమ్మీఁద । వేవిధంబుల శరవృష్టి నించుటయు,
గద చేతఁబూని చక్కఁగఁ దేరుడిగ్గి । వదలక యేతేర వడి సుయోధనుఁడు
పనియేఁడు గజములఁ బరఁగ డీకొలుప । నదనున రవిఁ గప్పు నభ్రంబులనఁగఁ
గప్పిన, వానిని ఖండించుటయును, । తప్పక గుఱ్ఱముల్ తగ మూఁడువేలు
వరుసతో నెదిరింప, వానిప్రాఫునను । అరదముల్ కాల్బంటు లధికులై యొక్కి
శరవృష్టి కురిసినఁ జలియింపకతఁడు । (కరభాసితోదగ్ర గద నుగ్రుఁడగుచుఁ)
బూని యొక్క సనైనఁ బోరిలో బ్రదికి । పోనీక నిశ్శేషముగఁ జంపివైచె.
సమధికంబుగ సంత శకునబలంబు । రమణతో నేనూఱు రథములవారు
తాఁకినఁ, జెలరేఁగి దర్పంబు వేర్మి । గైకొని యండఱి ఖండించి వైచె.
అంత నా వృత్తాంత మంతయు నెఱిఁగి । వింతగా గాంధారవిభుఁడు దానుఱ
యవన దేశీయులు నాశ్వికుల్ గడఁగి । వివిధరీతుల మూఁడువేలు పోరాడ,
వేణు కాంతారంబు వెనఁ బేర్చి వేర్చి । క్రాణతోఁ గాల్చిన దావాగ్ని పగిదిఁ
బట పట ధ్వని దిశాపటలంబు నిండఁ । బటుతర గదకును బండువు చేసె.
అంతట ధర్మజుఁ డట నొక్కరథము । పంతంబుతో నెక్కి భండనభూమి
కరుదేరఁగాఁ జూచి యర్కనందనుఁడు । ... ...
నలి[1]రేఁగి తీవ్రబాణంబులఁ గప్పి । తలకొని సారథితల [2]ద్రెవ్వనేయఁ
దనరంగ హయములు తలఁగంగ నీడ్చు । కొని పాఱఁగా వెనుకొను కర్ణుఁ జూచి
భీముఁడదల్చుచుఁ బేర్చి కాలాంత । భీముఁడై యేసెను భీషణాస్త్రములఁ.

---

1. నేఁగి. 2 ద్రువ్వ. (మూ)

ఆతనిఁ గడచి సాత్యకి వానిఁదాఁకి । శాతసాయకములఁ జతురత నేసె.
అప్పుడు కృతవర్మ యా సౌబలుండుఁ । దప్పక కృపుఁడును ద్రౌణియుఁ జెలఁగి
బవరంబు నేయంగఁ బాండవబలము । తివిరి పోరాడె నోధృతరాష్ట్ర, వినుము.
ఏమిచెప్పఁగవచ్చు నిలయెల్లఁ జూడ । నామెయి రక్తమై యఖిలంబు నిండె;
అట్టలాకసమున నాడంగఁ దొడఁగె; । తెట్టలై పీనుఁగుల్ తేలాడఁ దొడఁగె;
తతభంగి భూతభేతాళ పిశాచ । తతులు మదించి నృత్యము నేయఁజొచ్చె.

సంశప్తకు లొక్కమొగి నర్జునురథము నాఁగుట

అపుడు సంశప్తకు లాక్రీడిఁ దాఁకి । విపరీతగతి నంపవెల్లి ముంచుటయుఁ
బన్నగాస్త్రంబున బంధించె వారి. । నెన్నఁగ నివ్విధంబెఱిఁగి సుశర్మ
గారుడాస్త్రం బేయఁగా బంధనములు । దూరమై పోయినఁ, దొడరి యర్జునుఁడు
వెసఁ ద్రిగర్తాధీశు వివిధబాణముల । పసఁజూపఁ, గోపించి భవ్యాస్త్ర మొకటి
యురమునాటఁగ నేయ, నుబ్బెల్లనణఁగి । నరసరఁ దేర్పైఁ జదికిలఁబడిన
'నదెచచ్చె నదెచచ్చె నర్జునుం' డనుచు । మదవృత్తి [1]మనసేన మనలకు యార్చె.
అంతఁ దెప్పిఱి విలయాంతకుపగిది । నెంతయుఁ గోపించి యింద్రనందనుఁడు
శిరవృష్టిచేత సుశర్మ గప్పుటయు, । నరయ నర్జునుమీఁద నతఁ డస్త్రమేసె.
ఏసిన నవ్వుచు నింద్రాస్త్రమతఁడు । భాసురంబుగ నేయ బాణాగ్ని [2]నపుడు
పదివేవు రుద్దండబలు లోలిఁదెగిరి । కదలక సంశప్తగణములు భూప.
హతశేష సంశప్తకానీకవరులు । తతశౌర్యమునఁ జతుర్దశసహస్రములు
విజయునిఁ బొదివిన, విజయనామంబు । నిజముగాఁ జేసి యన్నిచుల గెలిచె.
యమసూతి ద్రౌణితో నసిసేయుచుండఁ । బ్రమదంబు దీపింప బొసటగాఁగ
సాత్యకి యేతెంచి చండకాండంబు । లత్యంతగతి నేసె నా ద్రౌణిమీఁద.
ఏసి యంతటఁ బోక యెసఁగి తద్ధనువు । వాసిగా ఖండింప, వాఁ డోర్వలేక
వెలయంగ శక్తిచే విలు దునుమాడి । కలితాస్త్రశిఖలచేఁ గప్పిన, నతఁడు
సారథి దెగుటయు సమరంబుమాని । తేరిడ్చుకొనిపాఱెఁ దీవ్రంబుగాఁగ.
ఈరీతి సాత్యకి యేపెల్ల విడిచి । పాఱంగఁ గనుఁగొని పాండవాగ్రజుఁడు
ద్రౌణిని శరములఁ దతిమి నొప్పించి । త్రాణతో మఱియు నాతనిఁజూచి యనియె:

---

1. గునిసిన. 2. నతఁడు. (మూ).

“తపమును జపము నధ్యయనంబుగాక । విపులయుద్ధంబేల విప్రవర్యులకు ?
ఎడపనికడఁకతో నీవెంత యడిఁచి । పడినం బళితిగాని పౌరుషస్ఫూర్తి
నడ్డపడంగలే రఖిల కౌరవులు ; । దొడ్డనారసములఁ ద్రుంతుము మేము
సునిశితగతి నీవు చూచుచుండు.” । ననుటయు నేమియు ననక యాద్రౌణి
నగుచు నమ్మొనాన నరనాథుమీఁద । బొఁడోదఁ గురిసినఁ బేర్మివో విడిచి
తొలఁగెఁ ; దొలంగిన ద్రోణాత్మజుండు । నలవడఁ గ్రూరవిహారుఁడై పరఁగె.
కవలతోఁ బెనఁగుచుఁ గౌరవేశ్వరుఁడు । నవవిశిఖంబుల నకులునోనేసి
సహదేవు నిడ మొక్కశరమును నొంప । మిహిరప్రతాపులై మెఱసి యాకవలు
పదితూపులను నొంపఁ, బడి సుయోధనుఁడు । పదల కెంతేఁయు వారిచాపములు
ఖండించుటయు, నన్యకలితచాపములు । మెండు చూపలఁ గనలి మేదినీశ్వరుఁడు
ఇరువదేను శరంబు లేసి నొప్పించి । పరువడిఁ జాపముల్ భగ్నంబు సేయ,
బలువిల్లు మోపెట్టి పాంచాలసుతుఁడు । వెలయంగ నానాస్త్రవితతు లేసినను,
గలయఁ బూచిన కింశుకములచందమున । నెలకొన్న తనువున నెత్తురుగాఱ
కోపించి కురురాజు క్రూరాస్త్రములను । దీపించి యేసినఁ, దెమలక యతఁడు
సారథి హయములఁ జాపంబు గొడుగుఁ । దేరును దునుమాడఁ, దివిరి రారాజు
కుందక శక్తి నిగుడ్చినఁ ద్రుంచె ; । నందంద గదయెత్త నదియును ద్రుంచె ;
వెసఁ గృపాణముగొని పఱుగంగ నేసి । యసదృశఫణికేతు వది నుగ్గుచేసె.
ఇమ్మెయి విరథుఁడయ్యెఁ జూచి యతని । తమ్ముఁడై పరఁగిన దండధారుండు
తన తేరిమీఁద నాతనిఁ దెచ్చిపెట్టి । కొని పోయె వేగంబ ఘోరాజి వెడల.
అదిచూచి రాధేయుఁ డాహవాజేయుఁ । డుదగి సాత్యకితోడి యుద్ధంబు విడిచి
ద్రుపదాత్మజునిమీఁదఁ దొడరిన, వారి । కపుడు యుద్ధంబయ్యె నమరులు వొగడ.
అట్టిచోఁ బాంచాలు రసహానబలులు । గట్టిగా దేవాపి క్రతు రోచమాన
చిత్రాయుధులు మఱి సింహసేనుండు । చిత్రంబుగా వ్యాఘ్రసేన సుశర్మ
దుర్జయుల్గదిసినఁ దొడ్తోన వారి । నిర్జగుల్ వొగడఁగా నినజుండు చంపె.
వనివడి యీరీతిఁ బాంచాలసుతుల । నెనమండ్రఁ జెండాడి యిట వారిమీఁక
రథికుల వేవుర రమణదీపించి । ప్రథనధరిత్రికి బలిసేసి, మఱియు
గజిబిజిగా నంత గజములపోల్కి । నిజముగాఁ బాంచాలనృపులు నా చేది
సైనికుల్ తనుదాఁకి సమసిన నంత । భానుసూనుఁడు జముపట్టి చక్కటికి

నడవ, ధృష్టద్యుమ్నుఁ డాశిఖండియును । దడయక ద్రౌపదీతనయులుఁ గనలు
శైనేయుఁడును మఱి సకలభూవిభులు । జానొప్పఁ బొదివిన, సవిస్తరసందనుఁడు
పూని సర్పంబులు పొదివినఁ బెనఁగు । వైనతేయునిరీతి వర్ణింపనొప్పె.
అటమున్న సంశప్తకాఖ్యసైనికులఁ । బటుగతిఁ జెండాడి పార్థుఁ డుప్పొంగి
వాసుదేవునిఁ జూచి వలనొప్పఁ బలికెఁ : । " ఈసునఁ దలపడి యిందఱుఁ దెగిరి
భీముచేఁ గౌరవుల్ ప్రిదులుగ [1]లేదు ; । కామించి కర్ణుఁ డొక్కఁడె కలఁచెడిని.
అరదంబు గడపవే యాతనిమీఁద । సరభసంబున." నన్న శౌరి నవ్వుచును
'వాయునందనుచేత వడిఁబోదు నీవు । నేయుము రణవాంఛ [2]యిఁక వారికణఁగ'.
అనవుడు నట్లకాకన, మురాంతకుఁడు । ఘనముగా నరదంబు గడప, నీక్షించి
విచ్చె నబ్బలములు వెనఁ బులిఁగనినఁ । [3]గ్రచ్చఱఁ జను లేటిగమియునుబోలె.
అపుడు నీసుతులుఁ బాయక త్రిగర్తులును । విపరీతముగ రెండువేల తేరులను
గరమొప్ప మున్నూరుగజముల మఱియు । విరివిగాఁ బదునాల్గువేల గుఱ్ఱములఁ
గలయంగ రెండులక్షల పదాతులను । దలకొని పురికొల్పఁ దత్క్షణంబునను
ధరణిపైఁ గూల్చి యంతటఁ బోక సరుఁడు । గరిమ సంశప్తకగణములఁ దునిమి
బాణాగ్ని విశ్వరూపము చూపె ; సభ । వాణి యందఱు విన వాసవిఁ బొగడె.

అశ్వత్థామ యర్జునుతోఁ దలపడి పోరుట

చెనకి యీరీతి విచిత్రముల్ గనియు । వినయును మాత్సర్యవృత్తి నాద్రోణి
తన కుడిచేత సుత్రామజుఁ బిలిచి । మనమునఁ గోపించి మనలక పలికె :
' అతిథిగా భావించి యర్జున, నాకు । నతిశయ సంగ్రామ మాతిథ్యమొసఁగు.'
మని షష్టిబాణముల్ హరినేసి మఱియు । సునిశితాస్త్రంబు లర్జునుఁ దాఁకనేయ,
విల్లు ఖండించిన, వేగ వేఱొక్క । విల్లెత్తి శరములు వెయ్యేయుటయును
అవియును బటుమార్గణావళిచేత । వివిధ ఖండనులు గావించె నర్జునుఁడు.
అంతటఁ బోక కాలాంతకు పగిది । నెంతయు గురుసుతుఁ డేచి పెల్లార్చి
యనయంబు గాలుచెయ్యార్పరాకుండ । ఘనబాణతతు లేయఁగా, సురపరులు
నతని సైన్యములు హాహాకార మెసఁగ । నతుల నిశ్చేష్టితులై చూచుచుండఁ
గమలదళాక్షుఁ డాఖండలాత్మజునిఁ । గొమరప్పఁ గనుఁగొని కోపించి పలికె :

---

1. లేదు. 2. నిట వారి నణఁగ. 3. క్రచ్చరంబుగ. (మూ).

" నుతగతి గురునందనుఁడు నిన్నుమించె । నతుల సాహసుఁ డిది యద్భుతకరము !
గాండీవమెంతయుఁ గరమున నీకు । నుండదో పదిలమై యుదుఁటుల యణఁగె ?
అదిగాక గురుపుత్త్రుఁడని తలంచెదవో ? । వదలకు." మనిపల్క వాసవి యనియె :
"పెనఁగొని మనమీఁదఁ బెక్కు బాణములు । ఘనముగా నేసినఁ గని ముదంబొదవి
యుండితిఁగాని యత్యుగ్రత నన్ను । గాండీవమును జూడు కమలదళాక్ష !"
అని బాణజాలంబు లందంద యేసి । ధనువును నాతపత్రమును గేతువును
దునుమాడ, గదవ్రేవఁ, దోడ్తోనఁ ద్రుంచి । చెనసి ప్రాలేయంబుఁ జెఱుచు భాస్కరుని
తెఱఁగున మెఱయుంగఁ, దివిరిద్రాణికిని । మఱియు సాహాయ్యమై మహితశౌర్యమునఁ
గణఁగి సంశప్తక గణము లేతెంచి । పెనఁగొని పొదివిన, భీషణాస్త్రముల
వారలఁ గూల్చిన, వడినంతఁ బోక । ధీరుఁడై కౌరవాధిపుఁ డేఁగుదేర
గనుఁగొని భీముఁ డఖండవిక్రముఁడు । తనతేరు గడపి యుద్ధము నేయుటయును,
అక్షౌహిణులు మూఁడు ననిలజుచేత । శిక్షింపఁబడి పాఱె క్షితిపుతోఁ గూడ.
అదిచూచి నవ్వుచు ఁబుజోదరుఁడు । త్రిదశేంద్రసూనుకుఁ దేటగాఁ జూపె."
అనవిని ధృతరాష్ట్రుఁ డా సూతసుతున । కనియె : "నోసంజయ, యాజిరంగమునఁ
బరఁగ నీచెప్పిన భావంబు చూడఁ । దిరముగా మనవారు తెగిరి నిక్కువము ;
ఏచేటు వాటిల్లె నెఱిఁగింపు ?" మనిన । నేచి సూతతనూజుఁ డిట్లని పలికె :
" అదిగని గురుసుతుఁ డనిలజుఁ దాఁక । నదనేది యర్జునుఁ డంతయుఁ జూచి
ద్రోణాత్మజునిమీఁదఁ దోడ్తోన పెక్కు । బాణజాలములేయ భంజించె నతఁడు.
తెగి యైంద్రమాదిగా దివ్యాస్త్రతతులు । మొగి నేయ నవియును మునుకొని త్రుంచె.
నుటయును నేయంగ మది నల్కవోడమి । యుఱక యశ్వత్థామ యుగ్రబాణములు
వానరధ్వజునిపై వనజదళాక్షు । పైని రథ్యచయంబుపైని బిట్టేసి
భుజము నొప్పించినఁ బోవక యంత । విజయుండు నేసెను వివిధబాణములు.
అంత భానుజుఁడును యమనూతిమీఁదఁ । బంతంబుతోఁ బెక్కు బాణంబులేసి
వలుద నారాచంబు పక్షంబు దూఱి । బలువుగా నేయ నప్పాండవాగ్రజుఁడు
నెత్తురు గాఱంగ నిలువంగలేక । చిత్తంబు దూలంగఁ జేష్టలు దక్కి
తేరిపైఁబడి సూతు దృష్టించి పలికె : । " వారక యోసూత, వరగుణోపేత
తొలఁగింపుమీ తేరు దురములో వెడల ; । నిలువవు ప్రాణముల్ నెఱయఁజిక్కితిని."
అనిపల్క సారథి యరదంబు దోలి । కొనిచనఁ గనుఁగొని కురురాజు వేడ్క

సకల యోధులుఁ దాను సాహసస్ఫూర్తి । ప్రకటించి ధర్మజుపై నెత్తిపోనఁ,
గని వాయుసూనుఁడు గనలి పోసీకి । యనయంబు పిలు నిలుమని యడ్డగించి
నానాస్త్రముల నేయ నలినబాంధవుఁడు । నూనుండు పాంచాల సుతులను గోరి,
యంతట శిబిరంబుకై పోవుచున్న । యంతకసుతుఁ గూడ నరిగి : "యిదేమి !
పాఱకు పాఱకు బంటవై నిలుము ; । ఈకీఁడి బొఱంగ నిందఱు సగరె ?"
అని మూఁడు బాణంబు లతనిపై నేసి । గొనకొని మగిడించి తోగ్గదీసెంపు
సాయకత్రయమున సారథిఁ గూల్చి । పాయక హయముల భగ్నంబు సేయుఁ
గడునొచ్చి దిక్కులు గనుఁగొనుచుండఁ । దడయక యమ్మాద్రితనయుఁ డీక్షించి,
"యక్కటా ! చిక్కె నయ్యనుతనూభవుఁడు । తిక్కక కర్ణుచే దైవము !" యనుచు
నరుదార నేతెంచి యమ్ములవాన । గురిసిన నవ్వుచుఁ గుంతి వాక్యములు
తలపోసియును భుజాదర్పంబు వేర్మి । వెలయంగ నకులుని విరథుఁ గావింప,
భయముతోడుత జముపట్టియు నతఁడు । రయమున సహదేవు రథమెక్కుటయును,
మునుకొని కర్ణుఁ డమ్మువ్వురిమీఁద । ఘనబాణ తతులేయఁగా శల్యుఁడనియె :
"ఏల ధర్మజుమీఁద నిట్లాగ్రహింప ? । వాలాయ మిం దొక్కవాక్యంబు గలదు.
ఈతఁడు దెగటార నేమిఫలంబు ? । భూతలంబునఁ గ్రీడిఁ బోలియించితేని
రారాజునకుఁ గల్లు రాజ్యభోగములు ; । ఆరూఢిఁ గనుఁగొను మరియును గాక
వాఁడె కౌరవభర్త వాయుజుచేతఁ । బోఁడిమిచెడి యుద్ధభూమి నున్నాఁడు.
అనిలనందనుచేత నతఁ డీల్గెనేని । ఘనముగా ధర్మజుఁ గవలఁ జంపుటయు
వృథయునై పోవును ; విడువుము వీరి । నధికత." ననిపల్క నట్లెత్తిచూచి
రారాజుఁ గావ నా రథికవర్యుండు । వీరల విడిచి యుద్వృత్తిమై జనియె.
అటఁ చనతమ్ముని యదరంబు నెక్కి । తటుకునఁ దనతల తడవి చూచుచును
గన్నుల నొగి నీళ్లుగాఁ ధర్మజుఁడు । చిన్నవోవుచుఁ దన శిబిరంబు చొచ్చె."
అనుటయు ధృతరాష్ట్రుఁ డా సూతసుతుఁ । కనియె : "నో సంజయ, యసిలసూనునకు
నాఁగొడుకున్నాఁడు నలిఁజాలఁ డోటు ? । ప్రాకటలీల ధర్మజుఁ డబ్బియుండఁ
బోనిచ్చునే సూతపుత్రకుం డకట ! । తా నెఱిచెడి బుద్ధి తప్పెఁ గార్యంబు ;
ఘటమీఁది వృత్తాంత మెఱిఁగింపు." మనినఁ । బటుతరంబైన వాక్ప్రౌఢి నిట్లనియె :
"అట ధర్మనందనుఁ డరదంబు డిగ్గి । యటు నిటు చనక చయ్యన సెజ్జచేరి

తనువునాటిన బాణతతిఁ దివిపించి । కొని విషాదంబునఁ గుందు[1]చునంతఁ
గవలఁ గనుంగొని కడఁక గట్లనియె : । "కవలార, మీర లా గంధవాహజుని
కడకేఁగుఁ." డనినఁ దక్కక నకులుండు । తడయక మొక్కరథంబెక్కి వేగ
సహదేవుతోఁగూడఁ జని యుద్ధభూమి । మహితుఁడై చొచ్చి త్రిమ్మరుచుండెఁ. నంత
వెనఁ బాండవాగ్రజు విధ మెఱుంగకయు । వసుమతి ద్రౌణితో వాసవి పోరి
మెఱుఁగునారసములు మిక్కిలి యేయ । నుఱక ద్రౌణియు నేసె నుగ్రంపుగదను.
అదియును దునుమాడి యగ్ని్మలవాన । త్రిదశేంద్రజుఁడు గప్పెఁ దీవ్రంబుగాఁగ.
కప్పినఁ గోపించి ఘననారసంబు । లస్వార్థమేవఁ బెల్లార్చి యేయుటయుఁ
గనుఁగొని హరులపగ్గములు త్రుంచినను । గొనకొని తేరిచ్చకొనిపోయె ద్రౌణి.
పోయినఁ గని మొనల్ పొలుపెల్లఁ దక్కి । యాయెడఁ బాఱంగ నహికేతుఁ డపుడు
తరణిసూనునిఁ జూచి తప్పక పలికెఁ : । "కరమొప్పఁగా నీవు గనుఁగొనుచుండ
మనమొనల్ పాఱెమ మరలింపు." మనిన । నినజుఁ డాలోన మ్రదేశు కిట్లనియె :

కర్ణుఁడు పాండవసేనలపై భార్గవాస్త్రము ప్రయోగించుట

"నరుని భీముని బద్మనయనునిబట్టి । దురములోఁ జంపుదు దోర్గర్వమెనఁగ ;
రథరథ్యగతులు మీఱఁగవలె." ననిన । నధికుఁడై యతఁడును నట్ల కావింపఁ,
బరువడిఁ బైపైని బాంచాలసేన । యురవడించినఁ జూచి యుగ్రుఁడై కర్ణుఁ
డతిరయంబున భార్గవాస్త్రమేయుటయు । క్షితిఁగూలు రథములుఁ జెడు వారణములు
నుగ్గైన రథికులు నొగులు సారథులు । [2]క్రుగ్గిన రవుతులు మడియు నశ్వములు
నై తలచెడి పెపిల్చి రా సంజయుని. । ఆతతక్రీడ బిలువంగ హరిఁజూచి క్రీడి :
"యదె చూడు భార్గవాయుధ మతులవిక్రమము ; । వదలక మనసేన వడిఁబాఱఁదొడఁగె.
ధరఁ బట్టపగిలిఁ[3]బతరణిచందమున । విరివిగా నుగ్రుఁడై వెలుఁగుచున్నాఁడు.
వదలక మనతేరు వడిగా మరల్పు । [4]బ్రతికిన శుభములఁ బడయంగవచ్చు.
ఇంతటివాఁడొట యెఱిఁగియు నతని । పొంతకు వత్తునే పుండరీకాక్ష !"
అన విని శ్రీకృష్ణుఁ డనిలనందనునిఁ । గనుఁగొన నాతండు గర్ణు మారొక్కనుచుఁ
బాండవసేనల బలుఁడి నిలిపి । ఖండింపఁ దొడఁగె నక్కర్ణరథుఁ.

---

1. చున్నంత. 2. క్రుగ్గైన. 3. వారి. 4. బ్రతికిన. (మూ).

అట మురహరుఁడు నయ్యర్జును కనియె: । "ఎటఁబోయెనో లేఁడు ఇందు ధర్మజుఁడు!
మనము ద్రోణజుతోడ మారొక్కని పోర । ననభూత్మ, కర్ణున కగ్గమై యుండి.
యాతఁ డాతని నిశితాస్త్రసంతతుల । చేత నొచ్చెనో యేమొ చింత యయ్యెడిని."
అని యన్న నొచ్చిన యామాట చెవుల । విని కలఁగుచు నాజి వీక్షించి వెదకి
యమసూతిఁ గానక యనిలజు కడకుఁ । గ్రమమునఁ బోయి యా గాండీవి పలికె:
"చూచితే యా ధర్మసుతుని నెందైన? । నేచాయ నున్న వాఁ డెఱిఁగింపు." మనిన
హరిసూనుఁ జూచి యయ్యనిలసందనుఁడు । ఇరవొప్పఁగా నంత నిట్లని పలికె:
"శౌరవకోటితోఁ గదనంబు నేను । వారక నేయ భూవరుఁ డాఁకి కర్ణుఁ
డఱిముఱి నొప్పింప నాహవభూమి । తెఱఁగొప్ప వెడలెను ధీరాత్మ, యతఁడు;
ఇంతకు నెట్లొనో యెఱుఁగంగరాదు; । అంతేల శ్రీకృష్ణుఁ డరసి రక్షించు."
అన విని వివ్వచ్చుఁ డానృకోదరునిఁ । గనుఁగొని పలికె నుత్కంఠ దీపింప:
"కర్ణు నారాచముల్ గాడఁగ నోడి । యర్ణవగంభీరుఁ డరిగెనో యేమొ?
ఒనర ద్రోణాచార్యు నుగ్రబాణముల । కనయంబు నిచ్చి యా యర్కజుచేత
నొచ్చెఁగదే భీమ, నుతగతి నీవు । విచ్చలవిడిఁ బోయి విభు తెఱఁ గరయు;
మేను నీమొగ మొన నిలిచెద." ననిన । మానుగా నిట్లను మారుతాత్మజుఁడు:
"సరభితో నీరీతి చనుఁగాక నీకు; । నిరవొప్ప నాకును నిట్టిది తగదు.
అని కోహటించినాఁ డందురు జనులు; । పొనరంగ వేవేగఁ బొమ్ము నీ." వనిన
"సంశప్తకులు వీరె సమరంబు సేయ । వింశతి సాహస్రవీరులు తోడరు
చున్నవా." రనిన వాయుజుఁ డను: "నేను । గ్రన్నన పోరెదఁ గాని నీవరుగు."
మనిన నట్టులకాక యని యర్జునుండు । వనమాలిఁ గనుఁగొని వలనొప్పఁ బలికె:
"అనభూత్మ, నృపుఁ గనునంతకు నాకు । మనము గలంగెడు; మఱి వేగరథము

ధర్మజుని నేమంబరయఁ గృష్ణార్జును లాతని శిబిరమునకుఁ బోవుట

పోవని." న్మ్మనుటయుఁ బురుషోత్తముండు । పావనిఁ గనుఁగొని, "భవ్యాత్మ, వినుము
మీయన్న నేమంబు మేమిచ్చె యరయఁ । బోయెద; మీవు నద్భుతవిక్రమమునఁ
గౌరవబలములఁ గదనోర్వీయందు । నారూఢితో గెల్వు." మనుచు నగ్గించు
తెఱఁగున వరమిచ్చి దేవదేవుండు । వఱలు నశ్వము లతి త్వరితంబుగాఁగఁ
జెనసి తోలుచు వచ్చి శిబిరంబుఁ జొచ్చి । పొనర శయ్యాతలంబున నున్న జముని

కొడుకుఁ గనుంగొని కుశలియై కౌఁగిలిఁ । యదుకులుఁ బడుటయు, యమతనూభవుఁడు
వారలు గాథేయు వధయించి వచ్చి । నారని తలఁచి డెందము సంతసిల్ల
మందస్మితంబుతో మహిమ దీపించి । పొందుగా సంతోషమున నిట్టులనియె :
"సురలైనఁ జలమున సూర్యనందనుని । నిరతులై గెలువంగ నేర్తురె ! [1]వాఁడు
రామశిష్యుఁడు దినరాజ తేజుండు । భీమాస్త్రవేది గాంభీర్యశౌర్యుండు.
అటువంటి బల్లిదు నసిలోనఁ జంపి । తేటుకుసవచ్చిన ధన్యులు మీరు.
ఇదిగదా సంతోష ! మిదిగదా కీర్తి ! । యిదిగదా రణధర్మ ! మిదిగదా నేర్పు !
అతనికి నాకును నాహవంబయ్యె । బ్రతుకెల్ల నట బట్టబయలునై పోయె.
సూతహయంబులఁ జూర్ణంబు చేసి, । యాతతస్ఫూర్తిఁ గ్రూరాస్త్రంబు లేసి,
యప్పుడు మద్యోధనాది వీరులకుఁ । దప్పక పవమానతనయుఁ కధిక
సమరంబు గాఁబట్టి చాలించిపోయె ; । తెమలక యున్నను దిగ్భ్రమింగు వాఁడు.
పదమూఁడు వర్షముల్ పగలును రేలుఁ । గదనంబులోఁ గర్ణుఁ గడతుమె యనుచు
నిరతిమై నాహార నిద్రలు లేక । పరితాప మందితిఁ ; బశువుఁ జేయంగ
భూసురుల్ పట్టఁ దాఁ బొలుపెల్లఁ దక్కి । యోసరింపుచుఁ గడు నొదుఁగుచునున్న
గవయుంబు తెఱఁగునఁ గర్ణునిభీతి । దవిలి యుండును మనఁ దథ్యంబుగాఁగ.
తనరంగ సురనదీతనయుచేఁ గుంభ । జునిచేతఁ బడని నిష్ఠురప రాభవము
పఱచె నెంతేనియుఁ ; బగనీఁగఁగంటిఁ । దఱినేచి నీయట్టి తమ్ముండు గలుగ.
వెరవును లావును వీర్యశౌర్యములుఁ । దిరముగా మించిన దృఢముష్టి గలిగి
యమరేంద్రసూనుని సణఁచెద ననుచుఁ । బ్రమదంబుతోడుతఁ బ్రతినగావించి
మెఱసినకర్ణుని మిహిరప్రతాపి । నఱిముఱిఁ జంపితి వనఘ, నీసాటి
ధరణిలోఁ గలరె ! యుద్దండ ప్రచండ । నిరుపమ గాండీవ నిత్యహస్తుఁడవు."
అని కొనియాడంగ నా ధర్మరాజుఁ । గనుఁగొని పలికె నాఖండలాత్మజుఁడు :
"అనఘాత్మ, సంశప్తకాఖ్యులతోడ । ఘన రణంబయ్యె ; నక్కడ గురుసుతుఁడు
అరయ స్వాతిగతుండు నగు శుక్రుఁడెట్టి । వరుసంబు గురియించు వలనుగా నట్టి
బాణవర్షము మీఁదఁ బరఁగించు నంతఁ । బ్రాణలేశములేక ధర్మజ, నిన్ను
జూచెద నని యేను సొరిది నీదిక్కు । చూచిన నమ్ముల చొప్పె నిండియుండె.

---

1. వాని. (మూ)

ఉదటునఁ బడపడి యొకభంగి నణని । మదమెల్ల సణఁచి నేఁడు నిన్ను వెదకి
చెలరేఁగి కర్ణునిచేఁ దూలిపోయి । తలఁగి వచ్చినమాట తగ భీమసేనుఁ
డెఱిఁగింప మీ సేన మెఱిఁగెఱుఁగొంటకు । వెఱవుగాక వచ్చితి విధునంశతిలక !
కరమొప్ప సేమంబుగల నిన్ను గంటిఁ । బరువడి సంతోషభరితుండ నైతి.
ఇంకఁ బోయి రాధేయు నిలమీఁదఁ గూల్తుఁ । బ్రకటించి చనుదెమ్ము బవరమ్ముచూడ.
[1]తెఱలి యాఱుఁగల దీపంబు మండు । తెఱఁగున నున్నాఁడు దినకరాత్మజుఁడు.
ఉండఁగా కేమి యే నుర్వినా ర్చెదను । భండనంబున కంపు పరువడి నన్ను.
ఎలమితోడుత నాతఁ డెదిరించెనేని । తలఁ ద్రుంచివైచెద తథ్యంబు నేఁడు.
అంత సేయకయున్న నవనిదేవునకు । నంతంత యిచ్చి లే దనువానిగతికిఁ
బోద నిక్కము నమ్ము భూపాలతిలక ! । ఓ దయాజలధి, వాయుజుఁ డొంటఁజిక్కె."
అనుడు కర్ణుండుండు టది తెల్లమైన । విని వానిశరముల వెస నొచ్చెఁగాన
గోపంబు మదిఁ [2]బెనఁగొన ధర్మతనయుఁ । డాపార్థుఁ జూచి యిట్లనియె నుద్ధతిని :

కర్ణుఁడు బ్రతికియుండుట విని ధర్మజుఁ డర్జునుఁ గినియుట

"అనిలోన వెడలుట యధికకష్టంబు ; । సునిశితగతి వచ్చి చులుకనయ్యితిని.
ఎనయంగఁ గర్ణున కేనె యోడితిని । అననేల ! నీవును హరియును నోడి
చనుదెంచితిరి ; వాయుసంభవనకులులు । నెనయంగ నోడిరి యింకఁ బోగుచాలు.
విపినభూమికిఁ బోయి వెఱపెల్లఁ దక్కి । తపసులమై చరింతము పెక్కులేల !
కాదేని బిరుదులు గ్రక్కునఁగట్టి । సాదరంబునఁ గురుక్ష్మానాథుఁ గొలిచి
యతఁ డేమి పనిచిన నదిచేసి మిగుల । జతనమై యుండుట సరిభిమైఁ దగును."
అనుచు నిప్పులుఁబోలు నశ్రుల నింద్ర । తనయు నిరీక్షించి తప్పక పలికె :
"తెలివిమీఱంగ నీ తెఱఁ గిట్టిదేని । కలహంబునకు రాక శిక్షదిమివారించి
తపముసేయుచు నుండు ద్వైతవనమున. । విపరీతముగ నాఁడె 'వినుము రాధేయుఁ
జంప శక్తుఁడు గాను సాహసోన్నతుఁడు । ఇంపార' ననిపల్క నిక్కల పత్తు ?
ఎఱిఁగియు ధారుణియేల దుర్బలులు । మాఱి వాంఛ సేతురే! మాటలేమిటికి !
వ్రతనుతిఁ గర్ణుని వధియింతుననుచుఁ । బ్రతినపల్కితి వృథాపలుకు నీపలుకు.
[4]పలుచగాఁ బొడవెత్తి పగవారి నడుమ । నిల నను వైవంగ నెట్టునేర్చితివి ?

---

1. తెరువు. 2. గను. 3. గదిమె. 4. పలుచుగా. (మూ).

దేవత లిచ్చిన తేరు నశ్వములు । నావల నిఖిల దివ్యాస్త్రసంతతులు
హరి సారథిత్వంబు హరికేతనంబు । హరిహయుఁ డిచ్చినయట్టి బాణములుఁ
దాటంత ధనువును ధరియించి కర్ణు । పోటున కోడితి ; భువియెల్ల నవ్వఁ
బాఱు తెంచితివీవు ; 'భానుజుఁ గనినఁ । బాఱుదు' వని చెప్పెఁ బతిసుయోధనుఁడు.
నెలకొని యీమాట నిజముగాఁ గొనక । పలనేది బాంధవవర్గంబుఁ జంపి
యప్రయోజనముగా నట బేలనయితి. । ఈప్రయోజనముగా నీ పంకజాక్షు
రథికునిఁ జేసి సారథిని నీవగుచుఁ । బ్రభసంబుసేయంగఁ బ్రార్థించి మున్నీ
నెరవుగా గాండీవమిచ్చిన సతఁడు । దగికొల్పఁడే వైరితతి నిమిషమున.
కడఁకతోడుతఁ గుంతిసుతులపున నీవు । అడరంగఁ గొడుకుచూలై తోఁపవేని,
తోఁచినఁ బిండంబు తుది దిగఁబడిన । నీచోట మూకు ని ట్లీదెన రాదు."

అర్జునుఁడు ధర్మజు తలఁదఱుగ నుంకించుట

అన విని కోపించి యా సవ్యసాచి । గొనకొని ఖడ్గంబు గొని ధర్మసూతి
తలఁదెవ్వఁవేయఁ నుద్ధతిఁ గడఁగినను । జలజాక్షుఁ డెఱిఁగి యచ్చటఁ గ్రీడి నిలిపి :
"వాలుగేల సమర్పి వలసిన దేమి ? । ఈలోనఁ గౌరవు లిట ముట్టిరారు ;
యమసూతి నేమి మిట్టరయ వచ్చితిమి ; । ప్రమదంబుతోడ నేర్పడఁగ నీక్షుననిఁ
గంటిమి ; సంతోషకాలంబుగాని । కంటుగల్గిన [1]రోషకాలంబుగాదు.
ఏల కోపించె దిట్లేటికి ?" ననినఁ । జాల క్రోధమున నజ్జనపాలవరునిఁ
జూచుచుఁ గ్రీడి యచ్యుతున కిట్లనియె : । "ఓ చక్రహస్త, పుణ్యోజ్జ్వలమూర్తి,
క్రమ్మి యెం తేనియు గాండీవ మొరుల । కిమ్మహిన్నవాని నేనిలఁ గూల్తుననుచుఁ
బ్రతిన పట్టినవాఁడఁ బలుకులి[2]కేల ! । క్షితిమీఁద నామాట చెల్లింతుఁ గృష్ణ !
అది[2]గాక నాకసత్యంబు రాకుండఁ । బదపడి పరిహరింపఁగ నోపి తేని
పరిహరింపుము నీవు ప్రజ్ఞతో." ననిన । సరసిజాక్షుఁడు సవ్యసాచి నీక్షించి
'వదరకిపో యేటివాఁడ వీ !' వనుచు । నదలించి వెండియుఁ ననియెఁ గృష్ణుండు :
నీకు వృద్ధులనేవ నెఱయలేకుఁకి । ప్రాకటంబుగఁ గానఁబడియె భూస్థలిని.
ఉడుగ కెం తేనియు నూరక యడిచి । పడుదు ; ధర్మవిధి విభాగజ్ఞు లెల్ల

---

1. దోష. 2. దాక నాకసమబ్బు. 3. పోయెడి. (మూ)

నేటికి నొసరింతు రిటువంటిచేత ? । మాటలు పెక్కేల [1]మన కదిగాక
సత్యంబు దమ మహింసయు శమగుణము । సత్యోత్త్ర[2]ములగు, నందు నహింస
సత్యంబుఁ గాచుట సరి ; హింస మఱియు । సత్యంబుఁ గావంగఁ జనుదండు బుధులు
ప్రాణహానియొనర్చు పట్టున, ధనము । ప్రాణంతో హరియించుతఱి ధాత్రినెపుడు
సత్యమసత్యమై సరవి దీపించు । నిత్యమసత్యంబు నిజమని పరఁగు.
ఎనయ నిందుకు నొక్క యితిహాస మేను । వినిపింతు నిశ్చలవృత్తితో వినుము.
అవనిలోఁ గౌశికుఁడను విప్రుఁడొకఁడు । ... ...
సరవితో నొక విశిష్టగ్రామమునకు । జేరువ నొక సరసీతీరభూమి
వారక వసియించి వన్నెదీపించి । ... ...
ప్రతినతో సత్యంబు పలికెన ననుచు । వ్రతమువట్టి తపంబు వడిఁ జేయుచుండ,
నొకనాఁడు ప్రుచ్చుల నొగిఁగాంచి వెఱచి । ప్రకటించి కొందఱు పఱతెంచి యచట
మోదలలో దాఁగిన, ప్రుచ్చులే తెంచి । వదలక యిప్పుడు నిచ్చిన జనులు
ఎటుపోయిరనుచు మునీశ్వరు నడుగఁ । బటుతర సత్యవిభాగజ్ఞమూర్తి
గామిఁ జేసి తనకుఁ గడఁగి యసత్య । మేమెయిఁ దొడరునో యిపు డను శంక
'నిచ్చుగా గుల్మలతాగహనంబు । చొచ్చియున్నా' రని చూపి చెప్పినను
వారిఁ జంపిరి ; వాని వచనదోషమున । నారకంబునఁ బడెఁ ; నలి నదిగాన
నవని హింసాకరంబైన సత్యంబు । తవిలి ధర్మముగాదు తగవిను మనఘ !
తలకొని మును విన్న [4]దానినపట్టి । ఖలుఁడు పెద్దల నడుగకయ దుర్గతికిఁ
బోవు ; నింతయు నీవు పొందుగా నెఱిఁగి । వావిరి జముపట్టి [5]వధ్యుండొ గాఁడొ
మనుకొని నిశ్చయింపుము మదిలోన." । అనుటయు హరికి సవ్యాగ్రజుఁడు వినియె :
"తల్లిదండ్రులమూడ్కిఁ దగుబుద్ధిచెప్పి । యెల్లగా రక్షించి తిందిరారమణ !
సొలసి వృథాప్రతిజ్ఞుండు వీఁడనుచు । నెలకొని జనులెల్ల నిందింపకుండ
నలరి మాయన్న సౌఖ్యంబున నునికి । గలిగెడునట్లుగాఁ గరుణింపు దేవ !"

ప్రతిజ్ఞాభంగము గాకుండ ధర్మజు దూఱుమని కృష్ణుఁ డర్జునునితోఁ జెప్పుట

అన విని శ్రీకృష్ణుఁ డమరనాయకుని । తనయున కిట్లనెఁ: 'దప్పక వినుము,
నలినాప్తసుతుని ప్రాణంబులు దాఁకి । పోలు వేది దేహంబు పులకరింపంగ

---

1. మాకని. 2. మోత్తములందు. 3. పరుతెంచి యవటి. 4. దానవ. 5. వధ్యుండుగామి. (మూ).

నొచ్చి కోపంబున నొవ్వఁబల్కినను । అచ్చుగా నీకిటు లలుగంగఁ దగునె!
పతియేమి పలికినఁ బ్రాభవంబదియ. । చతుర్థ భీముఁ డచ్చట నీవుఁ గవలు
సరవిమై నితసవశంబునఁ గాదె । చరియింతురెప్పుడు సంతసంబునను.
కావునఁ బ్రభువై నకతన నీరాజు । ఏవిధంబునన్నైన నేమిపల్కినను
హృదయంబులోపల నెగ్గుగాఁ గొనక । చదురొప్ప మదిని సంశయ మేమిలేక
చనవున పర్యంప సంపదల్ గలుగు । విను నీప్రతిజ్ఞకు వెరవు చెప్పెదను.
వసుధలోపల నిట్టివాఁడ వీవనుచు । వసుధీశు పినరాని వచనముల్ పలుకు.
అదియెపో చంపుట యా తరువాత । పదములపైఁ బడి ప్రణతుఁడ వగుము.
సరవి నిశ్చైన నసత్యదోషంబు । గురునధ పాపంబుఁ గొనదుపో నిన్ను.
తదనంతరంబునఁ దరణిశనూజు । నదలక చంపంగ వసుమతీవిభుని
యనుమతి వడియుద." ననవు డర్జునుఁడు । మనమున నలరి ధర్మజుమోము చూచి,
"వినుము ధర్మతనూజ, విక్రమాటోప, । ఘనశౌర్యవిఖ్యాతి గలిగినయట్టి
వాయుతనూజుండు వడి నన్ను దూఱి । యీయెడ నాడిన నిది తగుఁగాక,
పనివడి భుజబలప్రౌఢి దీపింప । ననిసిల్వలేని నీవాడ నర్హుఁడవె!
నాభుజాబలమును నాసాహసంబు । నాభాగ్యరేఖయు నాసత్యతయు
నెఱిఁగి యెఱింగియు నిట్లాడఁ జనునె! । ఎఱుఁగరే నీసత్త్వ మెల్లభూప్రజలు!
కవలుచూడంగ విక్రమధురంధరులు । వివిధ శస్త్రాస్త్రప్రవీణు లుత్తములు;
గుఱుతుగా నేలకుఁ గోలకుఁ దెత్తు । రరిబలంబుల వారలాడిరే యిట్లు!
తలఱుని నీవు జూదంబొడఁబట్టి । కలిగె శత్రుత్వంబు కౌరవులకును
మనకును; అదిగాక మానభంగంబు । ఘనమయ్యె; మఱియును గాంత్రద్రౌపదిని
ముదలనట్టి [1]యమ్మొగి నీడ్చి యీడ్చి । యందంద వస్త్రముల్ హరియించుకొల్ల
నీకతంబునఁగాదె! నీకేటిసిగ్గు! । దాఁకొన్న కౌరవదాసుఁడ వీవు.
నేరమించుఁగనేల నేఁడని వెడలి । పాఱిపోయితిగాదె భానుసూనునకు!
జానొప్ప ననిసేయఁ జాలకయున్న । వానికిఁ దాల్మి యవశ్యంబు వలయు.
కానిమాటలు నన్నుఁ గడవ నాడితివి; । నీనాల్క- తునకలై నెఱిఁ బోక[2]యున్నె!"
అని యగ్రజుని నప్రియంబులు వలికి । యొనరఁ జింతించి నిట్టూర్పులు నిగుడ
నొఱఁబాయఁ బెఱికి మహోగ్రఖడ్గంబు । నఱిముఱి ధరియింప నబ్జాక్షుఁ డనియె:

---

1. నిమ్ములవి. 2. యున్న. (మూ).

'క్రమ్మఱ నిదియేమి కడఁగితి!' వనిన । నెమ్మి సిట్లనిపల్కె "సిరిజనాథ.
భక్తవత్సల, శార్ఙ్గి, పాపసంహార, । నక్తంచరాంతక, నగధర, కృష్ణ,
యమతనూజాతు నోనాఁడినందులకు । సమరంగ నిఘుడు ప్రాయశ్చిత్త మీను
దలద్రుంచుకొనుటయె తలపోసినాఁడ । నలవడ." ననిన మురాంతకుఁ డనియె:
"సరవి నాత్మ[1]ప్రశంసయె మరణంబు । ధరణిలో ననుమూట తత్త్వార్థ మాసఘు!
అదిగాన విల్లును నమ్ములుఁ బూని । కోదలేక నిను నీవె కొనియాడుకొనుము."
అనుడు 'నీ చెప్పినయట్ల చేసెదను । ఘన దేహా, నీవెఱుంగని ధర్మ మెద్ది?'
అని ధనంజయుఁ డంత నమ్ములు విల్లుఁ । దనకేలఁ బూని యాధర్మజు కనియె:
"హారుఁ డొక్కరుఁడు దక్క నవనిలోఁ జూప । ధరు లెవ్వరీఁడు మొత్తంబుగా నరుకు;
రాజసూయమునాఁడు రాజుల గెలిచి । తేజంబుతో నేను దెచ్చిన ధనము
కమలగర్భుండైన గణుతింపఁ గలఁడె! । ప్రమథాధినాథునిఁ బూర్వతీరమునుఁ
గొమరొప్ప గెలిచితిఁ గుంభిని వొగడ; । ... ...
కాలకేయ నివాతకవచముఖారి । జాలంబు నెల్లను జంపివై చితిని;
ఖాండవం బొహళితిగా ననలునకు । దండిమై నిచ్చి సుత్రాము గెల్చితిని;
అంగారపర్ణుని యంతటివాని । భంగపెట్టితిఁ గాదె బాహుసత్త్వమున?
గంధర్వపతి తొల్లి గాంధారకొడుకు । బంధించి కొనిపోవ నలువిడిఁ దాకి
విడిసించితిని ధర ఖ్యాతిగాఁగ; । ఎడపక నాసత్త్వ మెన్నంగ వశమె!"
అనిపల్కి యన్నకు నపుడు సాష్టాంగ । మొనరించి హస్తంబు లొప్పార మొగిచి
ధర్మతనూభవ, ధైర్యస్వభావ, । ధర్మస్వరూప, భూధవవర్య, యేను
అరతిమైఁ బల్లద పఱుపు లాడితిని । అగలేని కడఁకతో నవి వినవలదు.
వనివడి సత్యంబు పలికెద వినుము । తనువును ప్రాణంబు ధరణి నీసొమ్ము;
ఒనర వాయుజుఁ డొంటి నున్నవాఁ డచట; । ననుఁబంపు భూనాథ, నలినాస్త్రసుతునిఁ
దునిమివై చెద నేఁడు దోర్బలప్రౌఢి." । నన విని ధర్మజుఁ డమరేంద్రసూనుఁ
గనుఁగొని యనియె 'నాకతమున మీకు । ... ...
బహుదుఃఖములు గల్గె బడలితి రపుడు; । విహితమౌ తలఁపైన వ్రేయు మీవేళ.
కలగొని యదిగాక కాచెద వేని । యెలమితోఁ బోయెద నేను కాననకు.

---

1. ప్రశంసా,

బలహీను రణరంగ భయయుక్తు నన్ను । నింతతీఁ జేయుట నిది యుక్తిగాదు.
కట్టుము పట్టంబు గంధవాహజుని । నెట్టన నదిగాక నీవైన నేలు."
మని పల్కి ధర్మజుఁ డాసెజ్జ డిగ్గి । వనవాసమునకునై వడిఁ బోవుచుండఁ
గమలనాభుండు భూకాంతుని పాద । కమలంబులకు మ్రొక్కి కడఁక నిట్లనియె:
"నరుని ప్రతిజ్ఞ భూనాథ, యీ వెఱఁగి । పరగంగ నీరీతిఁ బలుకుట దగునె!
రమణమై నిన్ను నేరము లెంచరాదు । క్రమమున నంతయుఁ గైకొను దేవ!
కలయఁ బ్రతిజ్ఞ భంగము గాకయుండఁ । బలుకు మీవని యేనె పంచితి నతని.
వరుసఁ గీడాడిన వధియించినట్లు । ధరణిలో ననుచు శాస్త్రములు చెప్పెడిని.
అదిగాక తద్దోషహరణార్థ మిపుడు । కొదలేక తనుదాన కొనియాడుకొనియె;
నరవి నంతటికంటెఁ జచ్చుట గలదె! । శరణంబు వేఁడెదఁ జయ్యనఁ గావు."
అని యర్జునుఁడుఁ దాను నతనిపాదములు । ఘనముగాఁ బట్టి "యోకారుణ్యమూర్తి!
మమ్ముఁ గరుణఁ బ్రోచి మాతప్పు లెల్లఁ । గ్రమ్మఱ సైరింపు గతినీవె మాకు.
పార్థునిచే నెల్లభంగులఁ గర్ణుఁ । డర్థి నేఁడే చచ్చు నది నిక్కమనఘ!
వానికై చింత యావంతయు వలదు; । మానక నీ వనుమానంబు నుడుగు."

కృష్ణుని మాటలచే ధర్మరాజు కలఁకదేఱి ప్రసన్నుఁ డగుట

అనుటయు ధర్మజుఁ డాహరి నెత్తి । యనయంబు ప్రాంజలియై యతఁడుండ
నతని కిట్లనియె: "నోయనఘాత్మ, నాకు । మతిదప్పె నింకాక మఱి నీవు కృపయు
నిండి యాపత్పయోనిధిలోన మునుఁగ । కుండంగఁ గాచితి వుగ్రాక్షవినుత!"
అనునంతలోన నయ్యమరేంద్రసుతుఁడు । తనగంగ ఖిన్నుఁడై తలవాంచియున్న
నతనిఁ గనుంగొని యంబుజోదరుఁడు । వినుత చాతుర్యఖని వెలయ నిట్లనియె:
"దేవేంద్రసుత, నీకుఁ దిక్కు వట్టినదా! । యీ విచారం బేల! యీ వేళ నృపతి
సుముఖప్రసాదంబు చూచి మోదింపు; । విముఖత తగునె! వివేకివి నీవు;
పరఁగ నీతని నొవ్వఁ బలికిన పలుకె । దురమున నీకు నీ మురవస్థ వచ్చె.
జగతి ఖడ్గంబునఁ జంపిన నట్టు । లగుఁగువా! యెఱుఁగ మే నుక్కటా! నేఁడు.
అలవడెఁబో దైవతానుగ్రహంబు; । కలహరంగమునకుఁ గడఁగంగ వలదె!"
యనినఁ గన్నీరొల్క యమసూతి పాద । వనజంబులకు మ్రొక్కి వదలక యతఁడు
పొలుపేది బాష్పజల పూరితుఁ డగుచు । బలభేదిసుతు మీఁదఁ బడియె; నీరీతి

నిరువురు దుఃఖింప నిందిరావిభుఁడు । సరవిఁ 'జాలింపుఁడు చాలింపుఁ' డనుచు
వారింపఁగా, మూని వసుధీశుఁడంత । గారవంబునఁ బార్థుఁ గౌఁగిటఁ జేర్చి
నలి ముఖప్రక్షాళనంబు గావించి । తలకొన్న చిఱునవ్వు దళుకొత్త నపుడు
"మహినింత పఱచునే! మనలఁ గర్ణుండు ; । విహితంబుగా జనుల్వీక్షింపుచుండ
వరునతో విల్లు నశ్వమ్ములు నూతు । ధరణిపైఁ బడనేసి తగ ననున్న గెలిచె.
సమరంబులో నేఁడు చంపకయున్నఁ । బ్రమదంబుతోఁ నాకు బ్రతికుండరాదు."
అనవుడు వేడ్కతో యమతనూజాతుఁ । గనుఁగొని పల్కె నాఖండలాత్మజుఁడు :
"నుతగతి నేఁడు కర్ణుని బడవైతుఁ । బ్రతిమాఱుఁ దప్ప నీపాదంబులాన."
అనుచుఁ గృష్ణునిఁజూచి "యనఘాత్మ, నీదు । మననునఁ గర్ణుండు మహిఁ గూలవలయు
నని తేరుగదలింపు మాలోన వానిఁ । గినిసి చంపెద నీను కృపవేర్మి." ననుచు,
నరదంబునందున్న హరులకు నంత । గరిమతో జలపాన ఖాద్యఖాణములఁ
బరితృప్తి గావించి పాండవాగ్రజునిఁ । గరమొప్ప వీడ్కొని కదలి రవ్వేళ.
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మోఁద । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు మనిన
పద్మపత్రాక్ష, శ్రీపతి, వాసుదేవ, । పద్మసంభవ ముని ప్రస్తుతయమాన,
నాదామృతాస్వాదన ప్రభాకార, । వేద వేదాంతప్రవేద్య స్వరూప,
ఘనమహిమ హృద్గేహ కలితసందోహ । వినుతప్రకాశ, శ్రీ వేంకటాధీశ,
భక్తవత్సల, జగత్పావన, భుక్తి । ముక్తిప్రదాయక, మ్రొక్కెద నీకు.
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పాన ద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్రవర్య
రచితమై కర్ణపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతముగా నొప్పె నాలవది.

పంచమాశ్వాసము

శ్రీ గరుడాద్రీశ, సృష్టిప్రకాశ, । ఆగమవినుత, శ్రీ హరి, జగన్నాథ,
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె :
ఆరీతి నృపునిచే ననుమతి వడసి । [1] బోరన రథమెక్కి పురుహూతసుతుఁడు
భేరీ మృదంగ గంభీర నాదములు । [2] బోరుకొనంగ నార్పులు మిన్నుముట్టఁ
దురగ మదేభ సందోహంబు నడవఁ । బోరిపోరి రణరంగ భూమి కేతెంచి
యుభయ బలంబుల నుగ్గించెఁబేర్చి । త్రిభువనంబులు భీతిఁ దెమలంగ; నంత
ధీరులై వీరులై ధీవరస్తుత్యు । సారులై భీమసంచారులై పోరి
కరికరిఁ గదియించి ఘనత దీపించి, । హరి హరిఁ దాఁకించి యసిఁ వేసి వేసి,
తేరు తేరొత్తించి దృఢలీలఁ బెనఁగి, । వీర భటాళితో వీరభటాళి
తలపడి దేవతాతతి బెగ్గడిల్ల । బలువిడి శస్త్రాస్త్ర పంక్తులచేతఁ
బొడుఁడను మాటయుఁ బోకుఁడన్ మాట । విడుఁడను మాటయు వేయుఁడన్ మాట
చంపుఁడన్ మాటయుఁ జదుము ఁడన్ మాట । నొంపుఁడన్ మాటయు నుతశక్తి గలిగి
యుందిందు నన్యోన్యహతులఁ జెన్నొందె । నందడి కయ్యమో జననాథచంద్ర !
అంత రాధేయుండు సాహసోత్సాహ । మొంతయుఁ దనయందు నేపుచూపంగఁ
బ్రలయ కాలోత్తాల భైరవాకార । విలసిత నిర్ఘోష విపులాట్టహాస
విక్రమక్రమంబులు ఘూర్ణిల్ల [illegible] । [illegible] క్రమము బాఁ జూపి యు[illegible]వో ల్పఁబలికె :
" శల్య, [illegible] [illegible] । [illegible] [illegible] నే నేఁచి
కౌంతేయు [illegible] । [illegible] భీమ[illegible] [illegible] ట్టి
నగయు [illegible] । [illegible] జిల్లఁ జేసెదను.
సాధ్యము [illegible] వేఁక [illegible] । [illegible], నీవు సొంపారఁ జూడుము."
అనవుడు శల్యుఁ డిట్లనియె: "రాధేయ, । వినుము నీమాటలు విడువలేవైతి.
అర్జునాదుల గెల్వఁ జకట ! నీ కేడ మెరి । నిర్జరాధిపునైన నిర్జించు రాజి;
నెప్పటిమాటలే యిది నీ స్వభావ । మొప్పారఁగాఁ గ్రొత్తయొకటియు లేదు.

---

1. భోరన. 2. భోరుకొనంగ (మా)

నుతి నరనారాయణులు గెలుపంగ । క్షితిలోన నశమె! యిస్సీ మానవైతి;
నీవు గానఁగలేవు నీతికూర్గంబు; । కానరంబున వారి గడవనాడకుమా."
అన విని కర్ణుఁ డుగ్రాకారుఁడగుచు: । "ననుజెప్ప నల్ప, వినవాఁడవో లేదో!
నాభాణమహిమ చెన్నుఁడుఁ జూఁడగాని । ఆ భాణవైగము నర్జునుఁడెంత!
సప్తాంబురాశులు సప్తశైలములు । సప్తలోకంబులు సంచలింపంగఁ
ద్రుంతు నొంతు వధింతు ధూర్జటి పచ్చి । వింతగాఁగాచిన విడువ నీయాన."
నావుడు నవ్యో "డన్నరుసకోడంగి । భావించి యేనె చూపఁగఁ జూతుగాక;
ఎందుఁబోయెగ? విస్ఫుడేలత్తు ఖ్లేదవు? । సంద, నీకేటికి బహుభాషణములు?"
అనుచు నవ్వుచు నప్పుడెగదంబు గిడుప । ననఘుఁడా రాధేయుఁ డతిభాగ్యమహిమ
సేనలఁ బురికొల్ప నేన లప్పాండు । సేనలతోఁ జాఁకి సెనగాఁబోరి
జర్జరితాంగులై చలము నీపింప । సర్జించి గర్జించి నిబిడహుంకృతుల
నతిరథ సమరథులట మహారథులు । ధృతి సర్గగథులు నుద్రేకించి తాఁకి
బవరంబు సేయ నప్పాటఁ గౌరవుఁడు । వివిధభంగులఁ బోరె వినుము భూనాథ!

దుశ్శాసనుఁడు భీమునితోఁబోరి మడియుట

అంత దుశ్శాసనుఁ డూన్మలోపలను । జితంచి "యిట్లుండఁ జెల్లునెనాకు!
నాహవక్షేత్రంబునందుఁ బొండవుల । నాహేమగిరిచాపు డర్థి మెచ్చంగఁ
ద్రుంతుఁ గలంతుఁ దుత్తుమురు గాఁతుఁ । బంతంబుతో" నని పానని చాఁకె,
కరికరి గిరిగిరి ప్రహము ప్రగహంబు । నరయ సింహంబు సింహముఁ దాఁకినట్లు.
భీముండు ప్రళయాంత భీమునిభంగి । భీమాహవక్షోణిఁ బేర్చి యుప్పొంగె.
ఉదయాపరాద్రుల నొక్కట సూర్య । లుదయించినట్లు బారొక్కటఁ బేర్చి
రథములు గదియించి రణభీకరముగఁ । బృథుశరాస్త్రముల నిర్భేదించి చొచ్చి
బవరంబు చేసి ప్రావీణ్యమెసఁగ । దివి నొడ్డగిలి సురల్ దృష్టించి చూడ,
దుశ్శాసనునిత్తోడఁ దొడరి భీముండు । నిశ్శంకఁ బలికెను నిఖిలంబు నెఱుఁగ:
"ఓరి దుశ్శాసన, యుద్ధనాధ్యమునఁ । బొసఁగ జాగక బంటవై నిలుము.
ప్రాణంబు తీపుగాఁ బాటితివేని । క్షోణి నేలోకము చొచ్చెద విపుడు?
ఉత్తమసాధ్వీ మాయువిద ద్రౌపదిని । నెత్తమాడినవేళ నీ చేసినట్టి
నేతకు నే నాఁడునేయు ప్రతిజ్ఞ । యూతగా నినుబట్టి యసురు తోడుతను

కిన్నర గంధర్వ ఖేచరుల్ చూడ । మన్నన మీవారు మావారుఁ జూడ
నుదరంబు చించి నీయుదుటురక్తంబు । నెవతృప్తి తీఱఁగ నేఁ ద్రాఁగువాఁడ.
ఆసతి నీడ్చిన యాఫలం బిపుడు । చేసేతఁ గుడిపెదఁ జెలువారఁజూడు.
అప్పుడు బ్రహ్మాదులా యమసూతి । యొప్పఁ బ్రార్థించిన నొగి నిన్ను విడువ.
చుట్టాలఁ బక్కాలఁ జూచిరా పోయి । ధట్టించి నీయాత్మ దైవంబుఁ దలఁపు.
మీయన్న మోమును మీవారి మోము । నోయన్న, పాండవా ; కౌఁగిలి నిటమీఁద
నీవున్న చోటికి నీవారినెల్ల । వేవేగ నంపి నీ వేడ్క చెల్లింతు."
అనిన దుశ్శాసనుఁ డతని కిట్లనియె : । "వినుభీమ, యిటనేఁ విఱ్ఱవీఁగెదవు ?
ఎడమచేయి కుడిచేయి నెఱుఁగనియట్టి । బడుగుల సింహంబు బలగంబుఁబట్టి
చంపితినని మహా చటులగర్వమున । నింపారెదవు ; పిన్న యుబ్బుజాని చేత
నేపాటు పడితివో నెఱుఁగవా మదిని ! । ఏపార సిగ్గులేక కేల ద్రుళ్ళెదవు ?
అదిగాక నీపుత్రుఁడగు ఘటోత్కచునిఁ । బొదివి చంపఁగనెందుఁ బోయితి చెప్పవు ?
వట్టిబీరంబులు వలదు నా మ్రోల ; । పొట్ట క్రొవ్వులు మానివో నిన్ను జంప.
వెలయంగ వెనుకను విరటునియింటఁ । బులిగండ నెట్టుగబ్బును నుబ్బుఁ జెఱుతు.
విడక మాసభలోన నన భంగపెట్టఁ । బడి మఱచితె మిమ్ముఁ బఱచినపాటు ?
కడఁకతో సంధులు గట్టించి గంగఁ । గాకనీళ్ళఁ ద్రోయించి పటుభీతి నించి
విషధరంబుల నోలి వేఁడిమిచూపి । విషభోజనంబులు వేడ్కఁ బెట్టించి
చెనసి లక్కింటను జిచ్చువెట్టించి । పినమిగా శకుని పే నెడఁద జూదమున
సిరియెల్లఁ జేకొని సృష్టికిఁ బాపి । వెరవున నడవికి వెళ్ళఁ గొట్టితిమి.
అందుఁ బెక్కాపద లనుభవించితిరి ; । [1]అందఱునట పిదప యజ్ఞాతచరిత
విరటుప్రోలికిఁ జని వేఱుమార్గమున । నసుదారఁ జరియింప నడ్డపెట్టితిమి.
ఎనయ మీయిడుముల నెఱుఁగరా మీరు ! । అనికి వచ్చినచోట ననవేల మిమ్ము !
మానహీనంబైన మనికి యేమనికి ! । మానవోత్తములకు మహి విచారింప.
ఎఱిఁగినవారికి నదియపో కొఱఁత ; । ఎఱుఁగని వారి మిమ్మేమందు నిపుడు !
మాటిమాటికిఁ బెక్కుమాట లేమిటికి ! । పాటిగా మగఁటిమి పాటింతుగాక."
అని తనకన్నుల నప్పుడు కెంపెసఁగఁ । గని కరువలిసూతి గడఁకతో డాసి
భల్లంబు వఱపి యప్పావనిచేతి । విల్లు రెండుగఁ జేసి వెస నార్చె నధిప !

1. అందులో నటఁజని యాఘాతచరిత (మూ).

ఆర్చిన భీముఁ డయ్యెడ (?) నొక్కవిల్లు । పేర్చి మహోగ్రతఁ బెంపారఁ బట్టి
యాతని కోదండ మవలీల విఱిచి । యాతతాస్త్రంబుల నదరంట నేసె.
ఏసినఁ గోపించి యెలమి నీసుతుఁడు । దాసి తానొక్క కోదండంబు దాల్చి
భీము వక్షస్థ్సలి బీటలు వాఱ । [1]నామెయి నొక భీషణాస్త్రంబు నేసి
రథచిత్రగతుల ధరాధూళిచేతఁ । బృథివి నాకాశంబుఁ బెంపారఁ గప్పె.
మఱియును బది రెండు మార్గణంబులను । దరలక సారథి దర్పమణంచి
యడియాలవమును భీకరాస్త్రచయంబు । తొడిఁబడఁగా నాఱుతూపుల నాటి
ముప్పది కోలలు మునుకొని మేనఁ । గప్పినఁ, గోపించి కరువలిసుతుఁడు
అడవి లోకంబెల్ల హతముగా మండి । పడి యాడుగఅచుచుఁ బావకాకృతిని
గడఁగి యేఁబదియాఱు కాండసంతతులు । తొడిగి యా యువరాజుఁ దొడరి నొప్పించె.
నొప్పించుటయు భీము నులివేఁడికోల । [2]లుప్పన బట్టలై యుండనట్లేసె.
ఏసిన నాభీముఁ డేపుదీపించి । గాసిల్లి వీనితోఁ గలహమేలనుచు
రథము దిగ్గనడిగ్గి రాజేంద్ర, యపుడు । ప్రథనోగ్రమగు గదపట్టి వేవచ్చి
యతనిసారథిఁ జంపి యశ్వరత్నముల । వితత చూర్ణములఁ గావించి రథంబు
పెడచేతఁగొని కొట్టి పెకలించి పాఱ । విడిచిన, నదివోయి వెస ధూళి గ్రుంగె
అపుడేమిచెప్ప నీ యాత్మసంభవుఁడు । అపరిమిత ప్రౌఢి నర్థి నుప్పొంగి
మొగి మూఁడు తోమరంబులు త్రిప్పుకొనుచు । మగఁటిమి భీముపై మాఱొడ్డి పొడిచె.
పొడిచినఁ గోపించి "[3]పోట్ల నీపోటు । పొడిచి నీకెక్కుడఁ బోవచ్చు!" ననుచుఁ
గొట్టిన దానికొట్టు, కొట్టుతో మూఁడు । గట్టి తోమరములు గనియలై రాలె
రాలిన నాయువరాజు కోపించి । ప్రాలుమాలక మేలు [4]పట్టుగా వునను
వలకయు వాలునుబట్టి రణోర్విఁ । [5]దలఁగి ఱెక్కలుగల తార్క్ష్యునిభంగి
నుప్పరంబెగసి [6]తా నుమురు రక్తంబు । చిప్పిల్లఁగా నీమునేసెగసి వ్రేసె
వ్రేసిన నదితప్పి నేలటని యెగసి । [illegible]
చూర్ణంబులుగఁ జేసి శూలముఁ ద్రుంచి । ఘూర్ణమానాంగుఁడై కోపించి పొడిచె.
పొడిచిన నదియు నుప్పొంగి నాఁటగిచి । [illegible] గద [illegible]
యతని శిరోమధ్యమడఁచిన, యూర్పు । [illegible]

1. రామణీయక. 2. ఉప్పెనపిట్టలై 3. పొట్లనిపోటు. 4. పట్టి 5 తలఁకి. 6. [illegible]
రథంబు. (మూ).

ధరమీఁదఁ [1]బడియె నీతనయుఁ ; డామీఁద । బిరబిరఁ బడవచ్చు పినుగుచందమునఁ
బొనరంగఁ బులి లేటిఁ బొదివినరీతిఁ । గినిసి యేనుఁగుఁ బట్టు కేసరిపగిదిఁ
బరఁగ దుశ్శాసనుఁబట్టి వేఁడొక్కి । విరసిరమని గ్రుడ్లు వెలికిఱుకఁగ
నుఱిమి చూచుచు వాని యురమున్పైఁ నెక్కి । యుఱుముతెఱిగినభంగి నురుతరధ్వనుల
నక్కుఁమారుని జూచి యనిలనందనుఁడు । ఎక్కుడు మదమున నెలుఁగు రాల్పఁడఁగ :
" మును సభలోపల ముదితఁ బాంచాలిఁ । గనుఁగొన్న పాపపుఁ గన్ను లే! " యనుచుఁ
" గులకాంత ద్రౌపదిఁ గోరి దూషించు । నులివెచ్చమాటల నోరెద్ది?" యనుచు
" నరవి నందఱుఁ జూడ సభయనీడ్వంగఁ । గరమర్థిఁ బోయిన కాళ్ళేవి? " యనుచుఁ
" జేచాఁచి యాయింతి చీరలు దోఁచు । నాచేతులేయవియఁట? యిస్సి " యనుచుఁ
" గలకాలమెల్లను గానివర్తనల । మెలఁగివర్తించు నీ మేనెద్ది? " యనుచు
" మీయన్న రారాజు మీ కర్ణశకును । లోయన్న, యెక్కడ నున్నవా? " రనుచు
లీలఁ గేలునఁ గేలు లేనెత్తి త్రోచు; । నేలపైఁ బడవైచు; నిక్కికుప్పించు ;
ముఖపీఠి వడిమీఱి మోఁకాల నూఁదు ; । నఖిలదిక్కులఁ జూచు నగ్నియైమండు;
ఉఱుము, మోఁచేతుల నోడుగాఁ [2]బొడుచుఁ; । బిఱిపీకు గావించుఁ బెడపెడ నార్చు ;
మనబలంబులఁజూచి మఱి తనవారిఁ । గనుఁగొని " యిందందుఁ గలఁడొకో బంటు!
విడిపింపఁ గలరేని విడిసింపుఁ డితని; । విడువక ప్రాణముల్ విడిపింతు " ననుచుఁ,
గనకకశిపుఁ బట్టి కదనోర్వియందుఁ । జెనసి ఖండించు నృసింహుని పగిది,
నంతకాసురుఁ బట్టి యదటణఁగించు । బంధురాకృతి గల పరమేశు కరణిఁ
బొయుచు డాయుచు బొహోర్గళముల । వ్రేయుచు రాయుచు వెస సహా యనుచు,
అప్పుడు మనవీటి యతిరథులెల్లఁ । దప్పక కనుఁగొని తడయక యతని
తేజోవిశేషంబు దృష్టింపరాక । రాజును రథికులు రాజనందనులు
గరుడకిన్నర యక్ష గంధర్వవరులు । సరసిద్ధసాధ్యులు నాకనాయకులు
మిక్కుటముగఁ గనుల్ మిఱుమిట్లు గొనఁగ । వెక్కసమై యంత వెఱచి చూడంగ,
ననిలజుఁడట్లు విహారంబు సలిపి । యనియె నాయువరాజు కల్లన నగుచు :

---

1. బడిన నీ తనయునిమీఁద. 2. మొడుచు. (మూ).

భీముఁడు దుశ్శాసను వక్షముచీల్చి రక్తపానము సేయుట

" అన్న, దుశ్శాసన, యకట దుర్మదము । నిన్నింతచేసె దుర్నీతి పెంపునను,
నీవుర (?) మిటుల్రచ్చి నెత్తురు నేను । ద్రావెదఁ దేనియ త్రావు చందమున.
ఆశచీవల్లభుఁ డమృతపానంబు । చేసిన విధమునఁ జేతునా యేను ?
గాటున నీరక్తపానంబు చేసి । [1]సగటుచర్మంబు కుచ్చలి గంతచేసి
పొసఁగు నెమ్ములు సంకుపూసలు చేసి । యొసఁగు నాగద లాతె నొప్పుగాఁజేసి(?)
మహిమ నీశుష్కకాపాలములుచేసి । సహితభూతప్రేత శాకినీ గణము
లరయంగఁ గంతాళమునుఫుగాఁ జేయ, । గరిమఁ గిన్నరకాయగాఁగ మాన్యము,
నాఁడప్పగా వెన్నెముక్క నొల్వుగాఁజేసి । తతిమి నీనరములఁ దంత్రులుగూర్చి
యానంద మెసఁగ నాయన్న ధర్మజుఁడు । మానక చూడంగ మహిమ సోలుచును
వీనుచుఁ బాడుచు వెసఁ దాళగతుల । కాడుచుఁ జొక్కుచు నాజిఁ [2]ద్రొక్కుచును
దాండవాడంబ గోద్దండ ప్రచండ । పాండిత్య మెసఁగ విస్ఫారసంకల్ప
సిద్ధ ప్రసిద్ధ సంసిద్ధుండు భీమ । సిద్ధాహ్వయుండని సిద్ధగుహ్యకులు
కలగాని కొనియాడఁగా నీకు దిక్కు । గలిగిన విడిపింపఁగలబంటుఁ గనెద.
కలసేవి యీ కురుగణములోపలను । ఎలమి మీవారికి నెఱిఁగింపు మీవు. "
అనిశల్క పెలుచఁ దా నడిదంబు పెఱికి । యనయంబు దిక్కుల నదగులు చెదర
భూ నభోభాగ దిగ్భువనంబులెల్లఁ । బూని కంపింప నంభోధులు కలఁగ
భారతవీరులు భయమంది చూడ, । నారాయణుఁడు మహానటనఁ గీర్తింప,
నట వాని మోమును నదరంటఁద్రొక్కి । కటకటఁబడి వాని కాళ్లనుద్రొక్కి
గుండెపట్టటు గాఁడఁ గుదికిలఁబొడిచి । దండిమీఱంగఁ జించి తగఁద్రొక్కలోని
ముకురైన రక్తమిమ్ముల దోయిలించి । కదసి తృప్తిగఁద్రావి కడఁకఁ ద్రేన్చుచును
మెచ్చుచుఁ దలయూఁచి మేలుమేలనుచు । గ్రుచ్చుచు వచ్చుచు గుఱి నహా యనుచు
సిఖిలేశ, యుష్ణ దన్నిచుగ క్తంబు । ముఖమునఁ జమురుక మొనలటుచూడ
గరిమ భయంకరాకారుఁడై పేర్చి । యిరవొప్పఁగా భీముఁ డిట్లని పలికె :
" తల్లిచన్నులపాలు ద్రావనె మున్ను ! । కొల్లగాఁ బలు తేనె గ్రోలనె మున్ను !
కండచక్కెర పాలఁ గలపము చేసి । చెండి త్రావనె యింత చవిగాదు గాక(?) "

1. నగరు. 2. నొక్కుచును. (మూ).

అనిపల్కి క్రమ్మఱ ననిలనందనుఁడు । మనమొనమీఁదను మదమునఁ గవిసి
గద చేతఁగొని లయకాలుండు కడిమిఁ । గదిసెనో యన్నట్లు ఘనకళేబరము
నిమ్నులఁ గాల్పట్టి యిఱికిచివైచి । కిమ్మలనిట్లనుఁ గిమ్మీరవైరి :
" ఓ వీరకుమారా ! యువరాజు మమ్మఁ । జేవమై జేసిన చేతకు నిట్లు
చేసితి ; దీని కేసృష్టిశుఁడైన । వాసిగల్గిన వచ్చి పడిఁదాఁకుఁ డిపుడు.
మోసపోయితిననని మొఱుఁగంగ వలదు ; । భాసిల్లు మీయందుఁ బరఁగ మాయందు
వీరుఁడు గలఁడేని వెస నన్నునోర్చి । వీరిడి నీతని విడిపింపఁ గలఁడె ?
నెట్టన మును వీఁడు నీల్గుద్రావించి । పెట్టనిపాటులఁ బెట్టి వెండియును
బలు మహోగ్రమృగముల పాలుగాఁ జేసి । సొలపక చెలులును జుట్టాలుఁజూడఁ
దిట్టుపాటునకోర్చి తివిరి పాంచాలి । కట్టిన చీరలు కడఁకతో నొలిచె.
గెలువరే జూదంపుఁగ్రీడ నందఱును ! । గెలిచిన నిటువలె గెలువరు గాక.
వీనియు ననునేల యిటు నాప్రతిజ్ఞ । వామిగాఁ దీర్చితి వచ్చెనాపగయు. "
అనియని భీముఁ డిట్లాడువాగ్యములు । విని సహింపక క్రీడి విష్ణునిఁజూచి :
" యో దేవ, చూచితే ! యుగ్రుఁడైభీముఁ । డాదెస నుభయ సైన్యంబులలోన
వెస బంటు గలిగిన విడిసిపుఁడనుచు । నెసఁగ నే వినినాఁడె నిఁకనాకుఁ బోదు.
ఎక్కడ శౌరత్వ మిటఁజాలుఁ జాలు । నిక్కడ [1] నేనుంట యెఱుఁగఁడో మొదల !
కాలకేయ నివాత కవచులఁ బట్టి । ఘోలనా ! సైంధవుఁద్రుంపనా ! హరుని
వెసఁబట్టి నేలతో వ్రేయనా ! యగ్ని । కసలార ఖాండవంబొహుతి యీనె !
అతిఘోర గురుబలం బొహుతి గొనని ! । ఎతిఁగెఱిఁగి గాడిన నేమందు నతని !
ఇప్పుడేమిటఁ దప్పె ; నీమాత్రమునకు । నొప్పన చెప్పుకోనోపనా యేను !
కదనోర్వి నీరీతి గర్వించినతని । యుదుటణంచెద నన్ను నొగిఁజూడు. " మనుచుఁ
గన్నుల నిప్పులుగ్రమ్మఁగ భీష । ణోన్నత గాండీవ మొప్ప సారించి
కదియుచోఁ, గృష్ణుండు గాండీవిఁజూచి, । " ఇది వేళగాదు నీకీయాజియందు
నిప్పుడేమనవచ్చు నీ భీమసేను ; । అప్పురాంతకుఁబోలె నర్థినున్నాఁడు ;
బ్రహ్మాదులకునైన బరికింపరాదు ; । బ్రహ్మాండభాండముల్ పడఁద్రోచు నిపుడు.
నీవనఁగా నెంత ! నేనన నెంత ! । యో విమలాత్మక, యుడుగు సాహసము. "
అనిన నర్జునుఁడు మహాప్రసాదంబు ; । అనఘాత్మ, నీమాట లడ్డంగ వెఱతు ;

---

1. నన్నొటు. (మూ)

కాక తానీమాట కడునాడఁ దగదు; । పోక వేఱొకఁడైనఁ బోనేలఁగాక?
ఈతనిపైఁ గోపమిట్లుఁ జూపుచున్న । నీతఁడేఁ గర్ణుని నిటుఁ జంపువాఁడు."

కర్ణార్జును లొండొరులపై దివ్యబాణములఁ బ్రయోగించుట

అనుచుఁ గోపాటోప మగ్గహిల్లంగఁ । బనుగొనఁ గౌరవబలములమీఁదఁ
[1] బడపడి యాగ్నేయ బాణమేయుటయు, । నది మహా [2] ధ్వనులచే నాకసంబునను
బదిదిక్కులను మంట ప్రజ్వరిల్లఁగను । బెదరి సేనలు కకావికలుగాఁ బాఱ
నంతకు కోపాగ్ని యడరిన క్రీడియును । బొంత బలంబుఁ గాల్చుచు గాంగఁజూచి(?)
యారసంబునఁ గర్ణుఁడింత యైకొనక । వారుణాస్త్రంబేసి వారించె దాని.
ఫల్గునుండును దమోబాణమేయుటయుఁ । గల్గుచంతయు సంధకారంబు గప్పె.
కప్పినఁ జూచి యా కర్ణుఁడుప్పొంగి । 'యిప్పుడు నేరనా యిటుదీని!' యనుచు
సౌరాస్త్ర మక్కోళ సంధించి యేయ । భూరితమంబు గొబ్బున విచ్చిపోయె.
అర్జునుండంత మహాప్రతాపమున । నిర్జరులటఁ దన్ను నింగిఁ గీర్తింప
నైంద్రాస్త్ర మెంతయు నార్చుచుఁ దొడిగి । సాంద్రదీధితుల నుజ్జ్వలత నగ్గ, జాని
నేసిన, దైత్యాస్త్రమేసి యుక్కణఁచి । భాసుర శైలాస్త్రపటలి యేయుటయు,
నదిగని గాండీవి యప్పుడు వజ్రాస్త్ర । మొదవంగ నేసి యా యుద్దాటణఁగించె.
ఈ రీతి నిద్దఱు నిల భువనైక । వీరులై ధీరులై వెసఁబోరుచోటఁ
బవనతనూజుఁ డప్పార్థునిఁ జూచి, । "దివిజేంద్రతనయ, రాధేయుండు నిన్ను
గ్రుక్కక యెదిరించి చోద్యంబు గాఁగ । జిక్కనై యని మొనఁ జెలఁగుచున్నాఁడు.
వానిని బటుశరవ్రాతంబుచేతఁ । బూని ఖండవిఖండములుగాఁగఁ జేసి
కౌరవు లాత్మలఁ గనలి శోకింప । ఘోరాజిఁ బడవైచి గూల్తువుగాక."
అని భీముఁడాడిన యమ్మాటలెల్ల । విని వనజాక్షుఁ డా విజయుచ్చు కనియె:
"నీ దివ్యబాణంబు లిట నిదియేమి । యేదియుఁ గాకుండ నిటు గతిదప్పె?
ఒకటియుఁ గాఁడకయున్నది లేదు । ఏకసక్కెముగ నిది యేమిచోద్యంబొ!
వాని బాణములెల్ల నడి నిన్ను నన్ను । [3] బూని పట్టుక దూఱి [4] పోవుచున్నవియు.
ఎనయఁ గర్ణునిఁ జూచి యిలయెల్లఁ బొగడఁ । గని కౌరవులు మించఁ గారణంబేమి?

---

1. పనివడి. 2. జ్వాలల. 3. పాని. 4. పాఱు. (మూ)

కదిసి యిన్నాళ్లును ఘనయోధవరులు । ఎదురెదురె తొలంగ బెఱుఁగవో! యెఱిఁగి
యెఱిఁగియు నెఱుఁగవో! యిదియునుగాక । వెరవుదప్పెనో! లేక వెఱ్ఱివయ్యితివో!
తగుబాణములశక్తి దాఁగెనో నీకు! । నగఁటిమి తొలఁగెనో! మఱచితో నిన్ను!
ఎనయఁ దామసమేల యినజుని జంపు." । అనవుడు క్రీడి బ్రహ్మాస్త్రంబు దొడిగి
తెగఁగొని యేసిన, దిశలు కంపింప । జగములు వణఁకంగ [1] జనులెల్ల బెగడఁ
బఱతేరఁ గని దాని భానునందనుఁడు । వెఱవక కర్ణానే విఫలంబు చేసె.
చేసి యంతటఁబోక శితనారసముల । నేసి కృష్ణుని నరు [illegible] నొప్పించె.
నరుఁడును శల్యుని నలినాప్తసుతుని । సరసతఁ దొమ్మిదిశరముల [illegible]నొంచె.
ఆరూఢిఁ గర్ణుఁడయ్యర్జును వింటి । నారి ఖండించెఁ గిన్నరులు కీర్తింప.
క్రూరుఁడై నరుఁ డొండు గొనయ మెక్కించి । దారుణాస్త్రము[illegible] సత్త్వపనజుచేతి
విలు గాఁడనేసిన వీఁగక యతఁడు । బలు నారసముల సప్వార్థి నొప్పించె.
నరుఁడును బలిమి నన్నలినాప్తసుతుని । కరమునమున్న విల్ ఖండించి సూర్య
మేలుమేలని మెచ్చ మిహిరతనూజుఁ । డాలోన నొక్కవిల్లంది తొడ్తొన
శ్రీకృష్ణుఁడున్న యంచితరథంబపుడు । దాఁకొని క్రోశమాత్రము వెఁగనేయ
'బాపు రేరాధేయ! బాపురే!' యనుచు । శ్రీపతి పలికిన, జిష్ణుండు కనలి
కర్ణుని రథ మంతఁ గడు యోజనంబు । తూర్ణవైఖరిఁ బోవఁ దూఱనేయుటయుఁ,
గర్ణుఁడు ముందటిగతిఁ బాఱనేయ । వర్ణించి కృష్ణుఁడు పడి మెచ్చిపొగడఁ
గన్నులఁ గెంపార గాండీవియపుడు । వెన్నునిఁ గనుఁగొని వెఱచకిట్లనియె:
"తప్పక యిదియేమి దైత్యారి, నీవు । నెప్పుడు మానవైతివి [illegible]తనము.
ఏను యోజనమేయ నిట వాఁడు క్రోశ । మాన మాత్రంబేయ [illegible] మెచ్చెదవు.
మెచ్చిన నన్నెపో మెచ్చంగవలయు; । మచ్చిక గలవని [illegible]యుంటి;
మంచి చుట్టమవౌదు మము భంగపెట్టి । మించి మాపగవాని మెఱయఁ జేసెదవు.
డాఁకొన్న కపటనాటక సూత్రధారి । వేకడఁ బఱుమారు యెఱుఁగము నిన్ను.
ధారుణి బ్రముచ్చుచేఁ దాఁడిచ్చి యుంటి । వారిని లేపు నా స్వా[illegible]వె!"
అని దూఱిపలికిన నాత్మలో నవ్వి: । "విను నీకు నాకును వేఱు లేదెందు;
కర్ణుని శరలాఘు(?) కరలాఘవములు । సిర్ణయించితిఁ గాని నిన్నేల ముఱుతు!
పానరంగ ఘనుఁడుగావున వాని నేను । గొనకొని పొగడితిఁ గోపగింపకుము.

---

1. దిక్చక్రగంబు, (మా)

పరఁగ నామేనిలోపల జంతుతతులు । ధరణియు నదులును దరణి చంద్రుండు
పూని చరాచరంబులు సముద్రములు । దానవాదులు దేవతా సమూహములుఁ
జుక్క లంబరమును క్షోణీధరములు । నక్కజమైన బ్రహ్మాండభాండములు
నుండుట నన్ను నేయుట దొడ్డుగాక । యొండొండ నొకని నేయుట యేమిదొడ్డు!
అటుగాన నీవింక నాలస్యముడిగి । చటుల బాణముల జర్జరితునిఁజేయు."

కర్ణుఁ డర్జునుపై సర్పశరముఖంబేయుట

మని చెప్పినంతలో నశ్వసేనాఖ్యుఁ । డనుపాము క్రీడితో నలిగి యాకర్ణు
దొన నుండుదాని సంస్తుతి ధూపదీప । వినుత నైవేద్య సవిస్తరంబుగను
మనసునఁ బూజించి మార్తాండసుతుఁడు । కనుఁగవ కెంపారఁగాఁదీసి యప్పుడు
గరిమ నర్జునుకుత్తుకకు దానిమొనకు । నరుదుమీఱంగ లక్ష్యముఁచేసి నిలిచి
యార్చుచుఁ దొడిగి పెల్లార్చి పెంపేర్చి । కార్చిచ్చుకై వడిఁ గడుమంట లొలుకఁ
దెగనిండఁ దిగిచి యాదివిజులు మునులు । బెగడ లోకములతోఁ బృథివియల్లాడ
నేసిన, నదియును నిట్టట్టుపోక । గాసిల్ల విషము లొక్కటఁ బర్వుచుండఁ
గన్నుల భీషణోల్కలు మింటనంటఁ । [1] గ్రగ్నన మణిమయ కాంతులతోడ
భుగభుగ నార్పులుఁ బొగలు వెల్వడల । మగఁటిమి నాటించి మహియునాకసముఁ
గాల్చుచు బలముల గరళ [2] జాలమునఁ । బీల్చుచు నేతేరఁ బీతాంబరుండు
వినఁగ శల్యుఁడు పల్కె వెసఁగర్ణుతోడ:। ... ...
"ఇదియేమి బెగడితివర్కజ, నీవు! । కదనంబులోపలఁ గంపమేమిటికి!
దటతప్పినో? కన్ను [3] తిరిగెనో? యిట్టి । యటమటంబేటికి? నస్త్రమీవేళ
మెడకుఁ దొడుగఁగఁబోయి మొయిమొయినదగ్గొత్తొడకునుదొడిగితి తుది నెగఁదొడుగు."
అనినఁ గోపించి యా యర్కనందనుఁడు । కనుఁగవ నయ్యగ్నికణములు రాలఁ:
"దప్పకిమూడు మెంతయుఁ గ్రీడిశిరము । నిప్పుడేఁ [4] గూల్చెద నేలపల్కెదవు?"
అని చెప్పినంతలో నమ్మహాస్త్రంబు । చనుదేర శౌరియుఁ జయ్యననపుడు
చెలఁగి దీనికిఁ బ్రతిసేయుక యున్న । నలుక నర్జునుఁ జంపునని నిశ్చయించి
మెడగుఱిగా వచ్చు మేరదప్పంగఁ । బుడమి నయ్యరదంబు పాలిఁగ్రుంగఁ ద్రొక్కె.

---

1. గ్రక్కున. 2. ఖీలమున, 3. విరిగెనో. 4. గొల్చెద. (మూ)

త్రొక్కినంతనె మెడత్రుంపంగవచ్చు । నెక్కుఱు నా పాపయమ్మ్ము వేవేగ
నెట్టన దంభోళి నెఱి గిరిఁ దాఁకి । బెట్టుగా శిఖరంబు భేదించు భంగి
బహురత్న దీప్తుల భాసిల్లుచున్న । మహిత కిరీటంబు మహి మీఁద రాల్చె.
శౌరి యీరీతి నాశక్రజురథము । నాయోధగతిఁ గ్రుంగ నదిమినయపుడు
సురలు ఖేచరులును జూచి యత్తఱిని । మురహరుఁ బొగడిరి మోదంబుతోడ.
దేవదుందుభులెల్ల దివినుండి మ్రోయ । భూవర, కురిసెను బువ్వులవాన.
ఆరీతి నత్తెఱుంగపుడేమి చెప్ప । సారసయోత్సాహ సంపదలీల
[1] తేజంబెడలి వింత తేజంబు నొంది । [2] రాజిల్ల నా పాండురాజనందనుఁడు
చని సత్క్ష్మాహీన శశియును బోలె । (వనమాలిఁ గని యంత వనరుచుఁ బలికెఁ):
"మున్నగ్నిసాక్షిగా ముక్కంటి మెచ్చ । నెన్న ఖాండవమును దహించెడునాఁడు
నా విక్రమక్రమోన్నతులకు మెచ్చి । చేవ దేవేంద్రుఁడిచ్చిన కిరీటంబు
పుడమిఁ డొల్లఁగనేసెఁ బొల్లగా నదియు. । కడపారివచ్చి యీ కర్ణునిఁజూడఁ
గాలానలోగ్ర సంకలిత ప్రతాప । కాలరుద్రుని గతిఁ గాంచియున్నాఁడు.
నేటికి మనతేరు నీరజనాభ, । పాటించి త్రిప్పు మీపాటి చాల్చాలు!
నీయుపేక్షను గాదె నభంగపడితి! । కాయజజనకి, నాకిడుఁది రథంబు
కర్ణుని యెదుటఁ గ్రుంగఁగఁ ద్రొక్కఁదగునె! । వర్ణింప నాతలవ్రాత యిట్లుండెఁ.
దీనికిఁ బ్రతిసేత తెగి సేయలేనె! । మానుగా నాబొణముహిమ లెన్నఁటికి?
దేవ, నాచేతి గాండీవ మెన్నఁటికి? । రావయ్య నీదు సారథ్య మెన్నఁటికి?
అక్షయతూణీర మదియు నెన్నఁటికి? । అక్రూర ధర్మసహాయ మెన్నఁటికి?
కాలకేయాది రాక్షసులను గెలిచి । యీలీల నీశ్వరు నెక్కటి గెలిచి.
యంగారపర్ణుని నటమున్నె గెలిచి । ... ...
చిత్రసేనుని బట్టి శిథిలునిఁ జేసి । నేత్రోత్సవమ్ముగా నిఖిల కౌరవుల
సరవి భీష్మద్రోణ సైంధవప్రముఖ । చిరసోమదత్తులఁ జెనకి సాధించి,
కర్ణునిఁ బదిమార్లు కడుఁ బొఱిగొట్టి । తూర్ణవై ఖరి నాజిఁ దొడరునాబలిమి
యెయినర భూఁడిదలోని హూహూమంబుచేసి । ఘనుఁడు, నారథముఁ గ్రుంగఁగఁ ద్రొక్కఁదగునె!
ఈ యవమాన మిట్లేల చేసితిపు? । వాయక నాప్రతాపం బెన్నఁడింక?

---

1. తేజంబుఁ బెడఁ. 2. రాజమినా. (మూ)

నలినాక్ష, నీవని నమ్మినచోటఁ । గొలఁదిగాఁ బగవానిఁ గూడితి." నని
శ్రీకృష్ణుఁ డప్పుడా జిష్ణునిఁజూచి: । "యోక్రీడి, యిట్లాడ నుచితమె నీకు?
నన్నేలదూఱెదు? నాఁడు ఖాండవము । నున్నతి నీవగ్ని కొప్పించు చోటఁ
బాముక్కటందుండి పాతిపోఁజూచి । కామించి తల్లిఁ దోఁకను గట్టిపించి
వినువీధికెగసిన, వెస నీవు దాని । తనరు పుచ్ఛముఁద్రుంపఁ దల్లిశోనగిరము
విను మగ్నిఁబడి కాల, వెనసదియోయి । మొనసి రాధేయుసమ్ముఖమున నిలిచి,
"జాడ నీకెన్నఁడు సంగరమబ్బు । నాఁడు నన్ దొడుగుము నాడెంబుగాఁగ.
అర్జును బట్టి నే నాహవక్షోణి । నిర్జించి భర్జించి నీపగదీర్తు.
నాపగ యెట్లన్న నాశల్లి నగ్ని । లోపలఁ జంపె ముల్లోకంబు లెఱుఁగ."
అనిచెప్పఁ బూజించి యప్సాఁపరమ్మునఁ । దనర నిగ్నిష్టును దాచుక యుండెఁ.
నీమిఁగి కిరుకమై నే డమ్మహాస్త్ర । మీ మేర నెంతయు నిటఁబ్రయోగించె.
చెలఁగి యప్విధమునఁ జేయఁగాఁ గాక । పోలియింప కూరకే పోవునెయదియు!
ఇనుమాఱు లీబాణమేయంగరాదు । ఎనయంగ నే నిశ్చయించితిఁ జుమ్మీ.
అటుగాన మనమున నందోళ ముడిగి। యటమీఁది కార్యము చూచుకొనుము."
అనిచెప్పుచున్నంత [1] నమ్మెయిఁబాము । తనపూఁపు దప్పిన [2] దర్పించి యంత
గ్రక్కున మంటలు గ్రక్కుచు వచ్చి । యక్కడ నక్కర్ణ నప్పుడిట్లనియె :
"కొసర కివ్విధ మెఱుంగుదో లేదో నీవు । బిసరుహాక్షుండింత నెఱి పెట్టినాఁడు.
కొండమోపరి గొల్లకొమ్మల వలువ । దండి మ్రుచ్చిలు నట్టి తడఁబాటుకాఁడు;
బూమెలబయకాఁడు పూతనాదులను । దా మెన కట్లుగా దండించు నతఁడు;
నాకులస్వామియే నలిఁదనఁ గన్న । లోకడ నై నట్టి యమ్మహాత్ముఁడను
ఇక్ష్వాయెల్లారులు నెఱుఁగ [4] నేఁజేటఁ । బక్షిడి [5] దెఱుఁగంగఁ బడును గావున
అపగఁజేసి తానటు చేసెఁగాక; । యీ పాటి చేసెడి దెఱుఁగ లేనైతి.
ఎఱిఁగితే పాతాళ మిట మాఁదిగాదె! । ఎఱిఁగింప నంతఁ బోనిత్తురె వారు!
చలపాది యితఁ డెడసంగరమయ్యెఁ । దలఁగొని తనవిధిఁ దాఁ బోయెడిని.
కావుఁ నిపుడేమిగాదు రాధేయ! । అవిరించియు హరిహరులడ్డపడినఁ
దతభంగి నారసాతలము శీఘ్రమున । బ్రతిమాలి చొచ్చినఁ బొత్తపోయినను

---

1. నమ్మహాపాము. 2. తప్పించెతప్పి. 3. కొమ్మలీలువలు. 4. నేఁడింట. 5. దెగక గుడుచు గావున. (మూ)

జిష్ణుని బట్టి నేఁ జెనకి రౌద్రమునఁ । దృష్ణనాయఁగ నానిఁ దివిటి ఖండింతు.
నీక నొకమాఱు నీయిచ్చ నుప్పొంగి । తుకతుక యుడిగి సత్తుగ నీమనింటఁ
దొడుగుము రాధేయ! తొడుగునేవేళఁ ; । దొడిగినవాఁడంతు సెందులకుఁ బోనీఁడ."
అనవుడు రాధేయుఁడనుని కిట్లనియె, । చనవునఁ దా సత్యసంధుండుఁ గానఁ :
"దల్లితో నాడిన తగవు ప్రతిజ్ఞ । చెల్లింతుఁగాక యేఁజెనఁటి మూర్ఖుఁడనె!
కయ్యంబులో భీతుఁడఁ గావనా నిన్న ? । గయ్యాళి నకులునిఁ గావనా పట్టి?
వారిఁ గాచినరీతి వరుసనాకీడి । నారయఁ గాతుగా కటుగాక నేఁడు
మఱి దివ్య శస్త్రముల్ మహిమనెన్నఁ లేవు! । అతిముఖి సాక్షినీవై చూచుచుండు.
కర్ణుఁడయ్యెడిఁ గాని కన్వఁడయ్యెడిని । నిర్ణయంబిది గాని నే నేమి యెఱుఁగ."
అనుచోట శల్యుఁడు మ్రగ్గాకానుఁ డగుచుఁ । గనలి రౌద్రంబునఁ గర్ణుకిట్లనియె :
"పనిలేని వట్టి దబ్బరలు మీనాఁడు । పెనకువ వెన్నతోఁ బెట్టిని నీకు.
సకల లోకారాధ్య చరణుఁడీశ్వరుఁడు । తకబిక సందిక్కై తరమిడి తాఁకి
విలువిద్యఁ బోరాడ, వీఁపుజోడాడి । శిలలు పల్మాఱు ఱువ్వి చెలరేఁగిక్రొవ్వి
విల్లుత్రిప్పుచుఁ బోయి నెసఁగొట్టి యతని । గుల్లలు తిత్తిగా గూలంగఁ ద్రోచి
మెట్టివట్టుక నివుమెప్పించి యపుడు । నట్టించి పాశుపతం బొప్పఁబడసి
యింద్రలోకమునకు నేఁగి పెక్కమ్ము । లింద్రునిచేఁ గాంచి యిల మించినట్టి
జిష్ణుని నీవె గెల్చెఁడివాఁడ వగుట! । యుష్ణము లీమాటలుడుగ వెన్నఁటికి ;
చేతగాఁబోదు ; ఈ చెనఁటిమాటలకుఁ । గాతరంబున నొడిగట్టితి." వనుచుఁ
గర్ణకఠోర వాక్యంబులు నపుడు । గర్ణచిత్తమునీఱుగాఁ జేయుటయును
ఆ సూతసంభవుఁడలిగి యెంతయును । ఈసున శల్యుతో నిట్లని పలికె :
"ఏమిటికిశల్య, యింతేసిమాట? । లామేటి కాసూటి నా కిరీటికిని
ఉడురాజధరుఁడొడె నోడె నటంచుఁ । గడిఁది సారెకుఁజెప్పి కాఱులాడెదవు.
అతఁడొడిసట్టు లేనఁటె యోడునాఁడ! । జతనమై నాసాహసం బిదెచూడు."
మని పది యమ్ముల నచ్యుతు నేసి । యనిమిషేశ్వరపుత్రు నాఱింట నొంచి
మఱియును బైకైకొన మార్గణంబులను । అతిముఖి నేసి కోయని యార్చుటయును,
అమరేంద్రసూనుండు నలిగి పైకైకొన । నమధిక శస్త్రముల్ చాలంగ నేసె.
ఏసినఁ గోపించి యినజుఁడవ్వేళ । భాసురంబై పట్టి బహుశరంబులను
నరునిపైఁ గురిసిన నరుఁడవి ద్రుంచి । దొరకొని పదియేడు తూపుల నేసి

నెత్తురు పైనొల్క నిగిడి యార్చుటయు । నుత్తుంగతేజోమయుండు కర్ణుండు
వనచరధ్వజ మిరువది బాణములను । వెనుకొని కృష్ణుని విశిఖ వింశతిని
ఘనతర బాణాష్టకమున నర్జునుని । ననయంబు రెండుచేలమ్ముల రథము
ధవళవాహములపై దశవిశిఖములఁ । దివిరి గోకంబులు దిగులొందనేసె.
వీసిన నవి ద్రుంచి యింద్రసూనుఁడు । భాసురకలిత వాక్ప్రౌఢి నిట్లనియె:
"వినుము రాధేయ, నీ విక్రమస్ఫూర్తి । గొనకొని కౌరవకులమెల్ల నెఱుఁగు.
రారాజు ఘోషయాత్రకు వచ్చి మున్ను । ఏరీతి విడివడి నెఱుఁగవా నీవు?
వరుస ద్రౌపది స్వయంవరమున నీవు । నెఱయ నిన్నేలిన యేలికతోడ (?)
నేపాటు వడితివో యెఱుఁగవే యకట! । పాపాత్మ, నీకేటి బఁటుపంతంబు!
విరటుని ప్రోలున వెన నాలఁ బట్టి । చిరమతి 1నీవేమిచేసితి నాఁడు?
నీయేలికయు నీవు నెఱయ దుగ్బుద్ధి । నాయెఁ బొమ్మన్నట్లులగునె రణంబు!
రట్టడి మస్కు ఘోరపు రణభూమి । నట్టెట్లు ద్రోచినయట్లులగునె రణంబు!
కపటజూదంబునఁ గలరాజ్యమెల్ల । నపహరించినయట్లులగునె రణంబు!
ఇంతి ద్రౌపదిఁ బట్టి యీడ్చించినట్టి । యంతరంగంబులట్లగునె రణంబు!
వీపాటి రణమంచు నిట వచ్చినాఁడ । వేపోటుబంటవై యిపుడు రాధేయ!
నీవోడిపాఱిన నెలవు లెన్నెన్ని । వావిరి నెన్నుకోవలదె సూతజుఁడ!
ఉత్తమక్షత్త్రి కులోదితుఁ నాకు । నెత్తెఱంగున నైన నీవీడు గావు.
అయ్యినఁ గాని ఘోరాజిమధ్యమునఁ । జెయ్యార నీవు చేసిన చేతలకును
జంపకమాన నా శరపరంపరల ; । తెంపునఁ 2బాఱక ధీరత నిలుము."
అనవుడుఁ గర్ణుఁ "డహా! మేలు మేలు! । వెనుకొని నిన్ను నీవే పొగడితివి.
ఇతరులు గొనియాడ నెసఁగుట గాక । హితబుద్ధి నీకిది యిస్సిరో తగునె!
భువనైకధీరశఁ బొగడొంది నట్టి । రవిసుండ నన్ను నెఱుంగరా జనులు!
నీవేమి చెప్పుదు నిలునిలు." మనుచు । నావేళ భానుజుఁ డస్తాద్రిమూఁద
విలసిల్లు సూర్యుఁడువెలుఁగుచందమున । నెలమితోడుతఁ గర్ణుఁడెంతయు మించి
జలజల క్రీడిపై శరవృష్టిగురిసి । పొలివోని కడిమిమైఁ బోరుచునుండి
పార్థుఁడొక్కిన తేరి బండి కండ్లప్రుఁ । పార్థివ, నేలలోపలఁ గ్రుంగ నేసె.
వీసిన మునికోల నిలఁబొఱవైచి । యాసరోజాక్షుఁడొయ్యన దిగ్గనుఱికి

---

1. నీవాఁవు. 2. నాచార్య కథితనిలువు (మూ)

యమృతంబు గొనకున్నె యఖిలదేవతలు । రమణ మందరము వారాశి వైవంగ
నాధారహీనమై యయ్యది గ్రుంగ । బోధించి యెత్తిన పుణ్యుఁడు గాన
నత్తెరు నేలలో నటు క్రుంగిపోవ । నెత్తె గోవర్ధన మెత్తిన ఘనుఁడు.
ఱసమయంబున నర్క-నందనుఁడు । మోసపోయితి విధి మొగి నింతచేసె ;
ధర్మంబులేని యధర్మ చిత్తులకు । ధర్మంబు ... ...
(పావనమూర్తి యగు) పద్మనాభుండు । సావధానత వీరి సరస నుండంగఁ
గారవులకు నెద్ది ఘనరాజ్యలక్ష్మి ! । ఊరక మానదు ఉడివోనియాస ;
భార్గవాస్త్రంబులపస తప్పఁ దొడఁగె ; । దోర్గర్వ మెంతయుఁ దూలుచున్నదియు ;
మహి నాజి యర్జునుమయమైన దిపుడు;।అహహా యెక్కడఁ జొత్తునక్కటా !" యనుచు
నున్నచో, రవిమండలోపరిపీఠి । నున్నతి యొకవాక్య మొగి వినఁబడియె :
"రాజకులాచార రక్షకుఁడైన । రాజన్యుఁడగు పాండురాజాగ్రమహిషి
కుంతికి నాయంశకును నీవు నొడమి । పంతపు సూతసంభవుఁడన మించి
యుత్తమ క్షత్త్రికులోచితమైన । యుత్తమవంశంబు నొగిఁ జూరఁబుచ్చి
కారవేశునకు నెక్కటి బంటువోలె । వారి సేవలు చేసి వడిఁ దిట్టు రట్టు
[1] గుడిచి యపఖ్యాతిఁ గుక్షివేపెంచి । కొడిమె సత్కీర్తులకును బాసితీవు.
పగయును మైత్రియు బంధుకార్యంబుఁ । దగునారితోడఁ గదా చేయుటొప్పు.
ధర్మంబుతోడుగాఁ దనరినయట్టి । ధర్మజాతుని సహోదరులతోడుతను
బోరితి విన్నాళ్లుఁ బూరి నింకఁ జాలు । వారక నాలోన వసియింప రమ్ము."
అని పద్మబాంధవుఁ డానతిచ్చినను । విని కర్ణుఁడెంతయు విస్మయంబంది
యర్జును గెల్పు నయ్యెడఁ దనచావు(?) । నూర్జితంబుగఁ గని యుల్లంబులోన
'నట్టుదాఁ జెలసినట్లయ్యెడిఁ గాని । గట్టిగా నర్జును ఖండింతు' ననుచు
బ్రహ్మాస్త్రమప్పుడు పటుమూర్ధ్వయంబు । బ్రహ్మదులదరఁ దప్పక కూర్చువేళ
శల్యుఁ "డహహోయేల సంభ్రమించెద ! వ । తుల్యతేజుఁడు క్రీడి తొడర నీవశమె !
ఏయకు మేయకు మేసితివేని । పాయక సూతసంభవ, సిగ్గుగాదె !"
అనుచుఁ గర్ణకఠోరమగు మాటలాడ । ఘనత బ్రహ్మాస్త్ర మక్కర్ణుఁ జేసినను
అతఁడును బ్రహ్మాస్త్ర మల్లేయుటయును । జతురత నవిరెండు శాంకంబులయ్యె.
అపుడు వాసవి ప్రళయాంతకు పగిది । నిపుణుఁ డాతని తేరు నెక్కిఁ గ్రుంగనేసె ;

---

1. గుడిచియుఁ బ్ర. (మూ)

పసిసఁ గగ్గుండు నిలకునె దాఁటి । వేసరినరుఁ జూచి వినశతఁ బలికెఁ:
"ఇత్తేరి రథచక్రమిలఁ గ్రుంగఁబడియె ; । నెత్తెద నందాఁక నేయకయుండు.
పొరి రథస్థుండవై పోరెద వీవు ; । ఇరవేది భూమిపై నేనున్న వాఁడ.
ఈయెడఁ దగవుగాదిట్లేయుటయును ; । పోయిన నిన్నేల పోనిత్తు నేను!
చేకావు మించుకసేపు నిక్కఁుము గ ; । నీకడ రథచక్రమెత్తంగ వలయు.
చెనకువ రణపాడి చెప్పితిఁ గాని । విను నీకు హరికిని వెఱచుటఁగాదు."
అనవిని యచ్యుతుఁడతని కిట్లనియె : । "ఎనయంగ నీధర్మ మేమిచెప్పెదవు?
నీవు మున్నుగఁ గాదె నెత్తినభిమన్యు । భావించి చంపి పాపము గట్టుకొంటి.
పొరి రథస్థుండవై పోరుచు నీవు । ... ...
ఆజినొచ్చిన భీము నట్లుండ నీక । యేజాతి నేయు నీవిటు నేయునేఁత?
నీవేటి రణధర్మ నీతు లెంచెదవు? । నీవు మూఁడటిపాటు నెఱిఁ జూచుకొనుము.
విడిచిరి పగలింక వేఱొక్క పగనిఁ । దడవి పొమ్మనవె మది దయయింత లేక?
కౌరవదాసు లీ కౌంతేయు లనుచు । ... ...
ఊఱక రారాజు నుండంగ నీక । యూరయ వెట్టాట లాడింపవై తె!
అడవికేఁగిన వారి ననదలఁ జేసి । కడపటఁ గురుసేనఁ గదలింపవై తె!
అదిగాకయును దేవుఁడనక నన్నెన్ని । యదటున వక్రోక్తులాడవా కర్ణ!
అలనాఁడు సంధికి నట వచ్చుచోటఁ । దలఁచి నన్ బట్టంగఁ దార్కొంటి గాదె!
వినుము నీకపటంబు వెన నెంచ కేను । జనవుతో నొకరహస్యంబు చెప్పినను
ఆక్రీడిఁ జంపెదననుచు నాతోడ । వాక్రుచ్చి యాడినవాఁడవు గావె!
నీ వామమూటలు నీదుర్గుణములు । నీవికృతంబులు నీవట్టిపోటు
నీ కండగర్వంబు నీగబ్బు నుబ్బు । నీ కీడునేఁతయు నేనె తీర్చెదను;
ఎక్కడఁ బోయెద వెందుఁ జొచ్చెదవు! । దిక్కెవ్వరిట నీకుఁ దివిరి లోకముల!
అలనాఁడు ధర్మజుఁ డానతి మాకు । నొలసి యీకున్న నిట్లుంటిమి గాని
నీవనఁగానెంత! నిన్నేలురాజు । భావింపఁగా నెంత! పాండవేయులకు.
ఇల నధర్మముకుల్కి యీ ధర్మరాజు । బలువిడి నింతేసి ఘనులు గావించె.
చలమేది నీవెంత సన్నాహపడినఁ । బొలియింప కిట రిత్తపోవునె నరుఁడు!
ఇలఁ బాపములకెల్ల నెడము రారాజు । కలసేఁతలకునెల్లఁ గర్తవు నీవు.
మలసి నీవిట నాఁటిమాటలు మఱచి । యెలమి నీ రణపాడి యేలచెప్పెదవు!"

అని యిట్లు శ్రీకృష్ణుఁ డాడువాక్యములు । విని నరుండును గోపవివశాత్ముఁ డగుచు
రథమెత్త నెడమీక రాధేయుమీఁదఁ । బృథుతరాస్త్రంబులు పెల్లుగాఁ గురిసి
సారథి రథరథ్య చయములన్నిటిని । వేఱు వేఱన ద్రుంచి భీమాస్త్రమొకట
విలు ద్రుంచివైచిన వేగనర్కజుఁడు । వలనొప్పఁ బలకయు వాలును గొనుచుఁ
గదియుచోఁ నదియును ఖండించివైవ । గదయూఁచివైచె నగ్గదయును ద్రుంచి
త్రుంచిన నొకశక్తి తోడ్తోన వైవఁ । ద్రుంచె నాశక్తి, నింద్రుఁడు మెచ్చిపొగడ
తోరంపు రెండుచేతులను రెండిటి । లారయఁ గైకొని యదె చూడుమనుచు
వ్రేసిన, నవి నాల్గు వ్రేటులఁ దునిమి । వాసి వజ్రాంగి నుర్వరఁ బడనేసె
ఏసినఁ గోపించి యిట్టట్ట నాకి । యీ సవ్యసాచిపై నర్కజుఁ డపుడు
శూలంబు ద్రిప్పుచు శూలి చందమున । నాలమ్మిలోపల హరితొమ్మి వొడిచె
పొడిచిన నెత్తురుప్పొంగి వైవాఱి । నుడి వడుచున్న నర్జునుఁడు రోషించి,
"మోరి రాధేయ, లోకోన్నతుఁ బొడిచి । క్రూరదోషంబు గైకొన్న నీవెంత?
చూడుమీ దోషంబు చుట్టుముట్టఁగను । వేడుక నినుబట్టి విదళింతు." ననుచు

అర్జునుఁడు ఘోరశర ప్రయోగమొనర్చి కర్ణుని మడియించుట

భూనభోభాగ దిగ్భువనంబు లెల్లఁ । బూని కంపింప నంబుధులు ఘూర్ణిల్ల
రౌద్రాస్త్ర మరిఁబోసి రమణమైఁ గాల । రుద్రుని క్రైవడి గోషంబు నొంది:
"మాయన్న ధర్మజ మండలేశ్వరుఁడు । ఆయతంబైన ధర్మాత్ముఁడౌనేని,
అఱలేని హరికృప యటఁ గల్గెనేని, । తెఱవ పాంచాలి పతివ్రతయేని,
వెస నేను భువనైక వీరుఁడనేని । మనలక కర్ణుని మస్తకంబిపుడు
త్రెంతుగా." కని తన దృష్టి గీల్కొలిపి । పంతంబు మీఱంగఁ బైకొని యేసెం
ఏసిన బ్రహ్మాండ మిలయును మిన్ను । మోసిన మంటలు మొగి మండుకొనుచు
ధారుణి వణఁక దిక్కటము లల్లాడ । ఘోరాస్త్ర వితతులు కోటు లీనుచును,
బ్రళయ కాలమునాఁటి భానుబింబముల । వెలసిన వేఁడిమి వెదఁజల్లుకొనుచు,
దిగిభంబు లూటాడ దిక్కులల్లాడ । నిగిడి కౌరవసేన నీఱు సేయుచును
వచ్చుచో శల్యుండు వడి నదిచూచి, । "యెచ్చటఁ గర్ణ, నీకేది ది" క్కనఁగఁ,
బదివేల పిడుగుల పగిది మ్రోయుచును । అదనుగా బ్రహ్మాండమంతయుఁ బగుల

నెలకొని చనుదెంచి నిర్ఘోష ఘోష । ములు పర్వ రాజముఖ్యులు బెబరంగ
వచ్చి కర్ణునితల వడిఁ ద్రుంచివైచె । నిచ్చ నాదివ్యాస్త్ర మెలమి దీపింప.
అన్నఁ జంపిన దోష మది వాయుటకును । వెన్నుని మఱుఁగు తావెసఁ జొచ్చెననఁగ
మగిడి యేతెంచి యమ్మహిత తూణీర । యుగళంబు చొచ్చి తానున్నచో, నంత
శతయోజ నాయత సప్తార్చిరాశి । యతులితమై పేర్చునట్లుగా రవిజు
తేజంబు సూర్యుని తేజంబు నందు । రాజులెల్లను జూడ రమణనైఁ గలిసె;
పవిపాణిచేఁ బడ్డ పర్వతాకృతిని । రవిజుఁడు గూలె సర్వంసహోస్థలిని.
అవుడేమి చెప్ప నీయాత్మసంభవుఁడు । వివులమీఁదను బడి వెస మూర్ఛనొందె.
అప్పుడు దేవదత్తా భీలరవము । లొప్పార మ్రోయించె నొగి నింద్రసుతుఁడు.
సుతుని చావునకును సూర్యుఁడవ్వేళ । వితతమై రేవాడ విచ్చేసె ననఁగఁ
బశ్చిమవార్ధిలోఁబలఁ గ్రుంకె నంత. । దుశ్చరితులు కురుద్రోహులు ... ...
... ... | ... ...
దేవదుందుభులును దివ్యగానములు । పూవులవానలు పొందుగాఁగురిసె.
ఆవేళ శల్యుఁ డత్యాదరంబునను । వావిరిఁ గౌరవ వల్లభు కనియె:
"కర్ణార్జునుల రణక్రమ ... ... | ... ...
... ... | ఆరయ దైవసహాయంబు లేక
ఎగవకు నొగులకు వారినిబట్టి । తెగ వ్రేయువాఁడను దీవ్రబాణముల,
అనఘ, సంధ్యాకాల మగుచునున్నదియుఁ । బనివడి మనసేన పాఱంగఁదొడఁగె.
... ... | ... ... మైనయదియు.
ఈపాటి శిబిరంబు కేగుట మేలు । రేపాడి వత్తము [1]రిపుల మోదంగ."
అని నిశాసమయంబునందు వేతిరిగి । చనిరి పాళెములకు జ(ననాథతిలక!)
... ... | ... ... తాత్మఁ దానయ్యె.
కొంతేయు లప్పుడు గనినఁబు చిరుఁగ । నంత నార్పుల వచ్చునపుడు కృష్ణుండు:
"అర్జున, నిను బోలునట్టి వీరుండు । పర్జన్య సభయం ... ...
... ... | ... . ముకే నృపులీడువారు.

1. రిపుమీఁదఁగ (మూ)

ధర్మనహాయకత్వంబున మెలఁగు । ధర్మజుఁ బోలరే ధరణినాయకులు.
చెలఁగి మీరిఁక శత్రుశేషంబు చంపి । చలపాది రారాజు ... .
... ... । ... ..., ... ంచు."
అని కొనియాడుచు నల్లన వచ్చి । తనరంగ ధర్మనందనుఁ బొడగాంచి
మఱిఁదులుఁ దానును మహి జాఁగ్రమొక్కి । నెఱయ నిట్లనిపల్కె నీరజాక్షుండు :
"రా ... ... । ... ...
... ... చ్చిన నఖలకౌరవులు । నీతలఁ దెగిరని నీమది నిలుపు."
అన వినిధర్మజుఁ డంభోరుహాక్షుఁ । గనుఁగొని పల్కె వేడ్కలు ముమ్మడింప :
... ... । ... ...
... ... అరుదె యోభువనైకవంద్య! । ఏచాయ భానుజుఁ డిలనీల్గెఁ గాక.
వలనొప్ప నామది వగపెల్లఁబాసె । నెలకొని కంటికి నిద్దురవచ్చు.
ఈయుద్ధభూమిఁ దానీక్షిం ... । ... ...
... ... । ... తర కరదీపికాసహస్రములు
వెలుఁగంగ లీలతో వేవేగవచ్చి । కలిత సంతోష మంగళికమై చెలఁగఁ
గర్ణుని శిరమును గాత్రంబుఁ జూచి । వర్ణించి మిక్కిలి వా ... ...
... ... । ... ...
కర్ణసాగరమును గడచితి మనుచు । నర్ణవగంభీరుఁ డటఁ బొగిళ్ళమునకుఁ
జనుదెంచె నవ్వేళ సకలయోధులను । గానకొని యొప్పె నోకురువం ... ...
... ... । ... ... విఖలేక
వెల వెలనై చూల ... ... భావమున । నలవడ ననియెఁ గృపాచార్యుతోడ :
"ఆచార్యవర్య, నా యనుజుండు గూలె; । భూచక్రమునఁ గర్ణు పోఁడి ... ...
... ... । ... ... కదనంబునకును
నల నిందు సేనాధినాథునిఁ గాఁగ । నెలమిఁ జేయఁగ నర్హుఁ డిందెవ్వఁడనిన
"శల్యుఁడు నీకుండఁ జంచలంబేల? । తుల్యతేజోనిధితో నెమరి ... ...
... ... । ... ... రెడు."
అనినఁ గౌరవనాథుఁ డానిశితేళ్ళఁ । జెనసి శల్యుని నభిమేకంబుచేసి
ప్రబలంబులగు సార్వభౌమ చిహ్నములు । నిబిడంబుగా నిచ్చి నృపులు మోదింప
... ... । ... ...

అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మ్నాఁద । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు మనిన
నరహ ... ... । ... ...
... ... రూప, ఆద్యంతరహిత, । మణిపఱ, కేశవ, మాధవ, శార్ఙ్గి,
ఘనమాని హృద్దేహకలితసందోహ । వినుతప్రకాశ, శ్రీ వేంకటాధీశ,
భక్తవత్సల, జగత్పావన, భుక్తి । ముక్తిప్రదాయక, మ్రొక్కెద నీకు.
ఇది వేంకటాచలా ధీశ్వర దివ్య । పద పద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్ర పర్య
రచితమై కర్ణపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతముగా నొప్పె నేనవది.

శల్యపర్వము

(ప్రథమ)

ప్రథమాశ్వాసము



శ్రీరమణీశ, పూరితకృపావేశ, । భూరి పరంధామ, పూజితనామ,
జనమేజయునకుఁ వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె :
వినుఁ జనమేజయ, విఖ్యాతుఁడైన । ఘనుని కర్ణునిపాటుఁ గని కౌరవుండు
చిడిముడిపాటున శిబిరంబు కడకుఁ । దొడరి కొంచెపు మూఁకతోడ నేతెంచి
యారాత్రి శల్యుని నధిపతిఁజేసి । భారతంబైనట్టి బవరంబునకును
బన్ని యేతెంచినఁ, బాండవ నృపులు । మిన్నంది యుబ్బున మెఱసి పోరాడ
సరవి దేవతలాకసమునఁ గీర్తింపఁ । గరమొప్ప మధ్యాహ్నకాలంబునందు
సమవర్తిసుతుఁచేత శల్యుఁడాదిగను । సమరోర్వి బాంధవ సత్పుత్రమిత్ర
బలములు హతమైనఁ, బరఁగరారాజు । మలసిన భీతితో మానంబు విడిచి
మండుచు నొక మహామడుఁగులోఁ జొచ్చి । యుండినఁ బాండవులొగి నది యెఱిఁగి
చుఱుకుమాటలు యమసూనుఁ డాడుటయుఁ । గఱకఱి నమ్మహాగదగొని వెడలి
గాలికొడుకుతోడఁ గయ్యంబు చేసి । కూలెఁ బద్మాప్తుండు గ్రుంకు నత్తఱిని.
రజనీముఖంబున రారాజునాజ్ఞ । నిజమతిఁ గైకొని నెఱిద్రోణసుతుఁడు
చని ద్రౌపదేయ ధృష్టద్యుమ్న ముఖ్య । జనవల్లభులనెల్లఁ జంపిన యంత
సంజయుఁడది యాత్మఁ జయ్యననెఱిఁగి । సంజాతమూర్ఛుఁడై చాలదుఃఖించి
పఱతెంచి ధృతరాష్ట్రపదముల కెఱఁగి । నెఱయఁ గన్నీరొల్క నిట్లని పలికెఁ :
" జననాథ,శల్యుండుసమసె; సౌబలుఁడు । ననిఁద్రుంగె; మృతుఁడయ్యెనయ్యులూకుండు;
తలఁకి కాంభోజ శతానీకు లవనిఁ । బొలిసిరి; రాధేయపుత్రులు వడిరి.
పొప్పిరి(?) వడముడి పూర్వప్రతిజ్ఞ । తప్పకుండఁగ గదాదండంబు నంది
వెస రెండుతొడలును విఱుగఁ గొట్టుటయు । వసుధపైఁ గురురాజు వ్రాలె భూపణఁగి.
పాండవులేపురుఁ బద్మనాభుండుఁ । జండపరాక్రమ సాత్యకి మొదలు
వారందు నేడ్వురు, వసుధేశ, నీదు । కూరిమితనయుండు గుణి యయుత్సుండు
కృపుఁడు సశ్వత్థామ కృతవర్మ మొదలు । విపరీతగతి నిట్టి వీరులు దక్క
సారిది నష్టాదశాక్షౌహిణీ బలము । వెరవారఁ గూలిరి వీరు వా రనక.

నీకతంబునఁ జేసి నెఱి నింతలేసి । భీకరకృతులయ్యెఁ బేర్చి భూపాల!"
అని విన్నవించిన నాంబికేయుండు । తనదేవియును దాను దగవిదురుండుఁ
గోడండ్రు నాదిగాఁ గుంభినిఁ ద్రెల్లి । చూడ నొక్కట మూర్ఛఁ [1] జొచ్చి వేతెలిసి
పొదలుశోకాగ్నులఁ [2] బొగుల నయ్యెడను । విదురు నుద్దేశించి విభుఁడొయ్యఁ బలికెఁ:
"తమ్ముఁడ, నాకు నే దరి గలదింక! । నిమ్ములఁ బుత్ర విహీనుండనైతి.
కడపట నీక నేడుగడయును నాకు । నెడపక నీవెకా కెవ్వరున్నారు?
విదుర, నీబుద్ధులు వినరైనైతి; । విదితమై నావిధి వినఁబోయిచ్చు?"
అనుచు మూర్ఛితుఁడైన నవనీశునకును । జనవొప్ప శైత్యోపచారముల్ సేయ
నేదఁదే రించుక క్షితిపాలకుండు । నాదటఁ గూర్చుండి యసురుసు రనుచుఁ
గడవలోపలనున్న కాలోరగంబు । వడువున నిశ్శ్వాస వదనంబుతోడఁ
బలుకు డగ్గుత్తికపడి యూఁకొనున్న, । గలఁగి గాంధారియుఁ గలబంధుజనులు
నొక్కట శోకింప నొగి నాంబికేయుఁ । డొక్కింత విదురున కొప్ప నిట్లనియె:
"విదుర, నీ వదినెను వెలయంగ మఱియుఁ । బిదపఁ దక్కిన బంధుబృందంబు సతుల
నూరార్చి లోనికి నొగినంపు." మనిన । నారీతి బుద్ధిగా నతఁడు చెప్పుటయు,
విని వారు శోకాబ్ధి వీచులమునిఁగి । వనరుచుఁ జనిరి నివాసంబులకును.
చనినపిమ్మట నంత జననాథవరుఁడు । తనపుత్త్రురారాజుఁ దలఁచి యిట్లనియె:
"అనఘ! దుర్యోధన! యాహవశూర! । ననుఁగన్నతండ్రి! యున్నతభుజాటోప!
నావంశవర్ధన! నాపట్టుఁగొమ్మ! । హా! వనజారి కులాన్వయ తిలక!
మీతల్లి గాంధారి మేదినిఁ బొరల । నే తెంచి యూరార్పవేటికిఁ బుత్ర!
సుతవియోగంబునఁ జూర్ణమానన్ను । చితమతిఁ గాఁగిటఁ జేర్పంగఁ దగదె!
ఎల్లరు చెప్పిన హితవులు వినక । త్రుళ్లుచుఁ బొండవాదులనెల్ల నెలిచి
యెలమి భూచక్రంబు నేలుదు ననుచుఁ । బలుమాఱునాడిన పంతమెందఱఁగె!
'గురుఁడు గాంగేయుండు గురుతనూభవుఁడు । గిరిధైర్యుఁడైనట్టి కృపుఁడుఁ గర్ణుండుఁ
గలుగ నాకెసరు లోకంబుల నెవ్వ । రలవొప్ప' ననుమాట లవియెందుఁబోయె!
అల నర నారాయణాఖ్యులతోడఁ । గలహించి బ్రతుకంగఁ గలరె దేనతలు!
దుర్గుణంబున గురుద్రోహంబు చేసి । దోర్గర్వమున నాజిద్రుంగఁ బాలైతి.
కలిమి శ్రీహరికృప గలుగు పాండవులఁ । బొలియింతుననని పోయి పొలిసితే తండ్రి!

---

1. జొనిపి. 2. బొదలుచు. (మూ)

తిరముగా దేవసదీ తనూభవుని । వర శరగురు బాంధవాదులు నెల్ల
వెరవార నొక్కొకవిధమునఁ బట్టి । దురమునఁ జంపితి దోర్గర్వమెసఁగ.
కర్ణుఁడంతటియోధు కడఁగి యేమయ్యె ! । నిర్ణయమతి మద్రనృపతి యెట్లయ్యె !
అన్నియు శకునిమాయలు చుట్టుముట్టి । కొన్నను గడవటఁ గురువంశమణఁగె.
ఆ సమీరాత్మజు నాగ్రహంబునను । నీ సహోదరులెల్ల నేఁడెందుఁ జనిరి ?
తోడలు తుత్తునుకలై దురములో వ్రాలు । నెడ నివ్వసుంధర నెవ్వఁడున్నాఁడు !"
అని సంజయునిఁ జూచి, " యకట ! నేమున్న । ననువారఁ జేసిన దనుభవించితిని !
ఎవ్వరు నామాటలింకఁ బాలింతు ! । రెవ్వరు నిందింప కేలమానుదురు !
ముదిసి ముప్పున నాకు మున్నుదైవంబు । వదలక యీగతిఁ ద్రోసె ఘాలమున.
సమ్మతింపని నాకు సకలంబుఁ జెప్పు । తమ్మునిమాటలు తలకూడె నేఁడు.
ఇన్నియు నేటికి నదియీశ్వరాజ్ఞ । క్రన్నన నాకింకఁ గడవంగ వశమె !
సూతసంభవ, రణక్షోణిలోపలను । ఆతతంబుగ శల్యునఁజె నేయోధు ?
కురువీరు లేరీతిఁ గుంభినిఁ బడిరి ? । ధరణి రారా జెట్లు తఱలక గూలె ?
శకుని మాయలపోతు చచ్చుటేలాగు ? । వికలులై రాజు లేవిధిఁ బడిరందు ?
ఇల మనవారెవ్వ రీల్గక నిలిచి ? । రలవి వారెంద ఱీయవని నున్నారు ?
కనుఁగొంటివా రణక్రమమెల్లఁ దెలియు ? । వినిపింపు సంజయా, వివరంబుగాఁగ. "
అనవుడు సంజయుఁ డారాజుఁ జూచి: । " యనఘాత్మ, రాధేయుఁ డణఁగినపిదప
రారాజు మిగులఁ బరాజితుఁ డగుచుఁ । గ్రూరుఁడై వగఁబొంది కోపంబుతోడ
రయమునఁ దనమందిరము చొరవెఱచి । భయమున నొకపెద్ద బయటను నిలిచి
హతశేషులగువారి నటఁ గూడుకొనుచు । క్షితినాథుఁ డెంతయుఁ జింతించునపుడు,
మననున దయపుట్టి మహిమ దీపింప । జననాథునకుఁ గృపాచార్యుఁ డిట్లనియె:

కృపాచార్యుఁడు దుర్యోధనునకు హితోపదేశము సేయుట

" ఓటమి గెలుపును నుర్వీశ్వరులకు । నేటికిఁ జింతింప నెప్పుడుఁ గలుగు.
తొల్లింటిరాజులు దోర్బలక్రీడ । యెల్లగాఁ బోరిరి యిహపరంబులకుఁ
గీర్తియుఁ బుణ్యంబుఁ గ్రియతోడఁ గోరి ; । కర్తవ్య మిట్టిది క్షత్రియులకును ;
ఓ యవనీశ్వర, యొకటిచెప్పెదను । జేయుము ; కూడదే జేయకమానుఁ.
గాంగేయ కలశజ కర్ణాదిరథులు । సంగరోద్దండులు చతురసాహసులు

పొలిసి పోయిరి పాండుపుత్రులచేత. । బలపరాక్రమ దైవబల శక్తి వారి
పాలఁ గల్గుట గానఁబడుచున్న దధిప! । ఏల పాండవులకు నిందిరావిభుఁడు
రేఖయై కంటికి రెప్పయుఁ బోలె । శ్రేఖరంబుగఁ గాచి చేరియుండఁగను
ఈలోకమున గెల్వ నెవ్వరివశము? । బాలార్క తేజులఁ బొండునందనుల.
నాలుగు కొమ్మల నాగంబురీతిఁ । జాలఁగఁ గురుసైన్య సరసిలోఁ జొచ్చి
క్రీడసల్పుచునుండుఁ గ్రీడియెంతయును ; । వేడుక నదిగాక వినుఁ గజంబులను
జెండాడు హరివోలె జెండుచున్నాఁడు ; । పాండుసూనుండను పావకునకును
గమలనాభుండను గాడ్పు తాఁ గూడె ; । విమతుల నీఱు గావించుచున్నారు.
గురుఁడు నశ్వత్థామ కృతవర్మ శకుని । ధరణిఁ దక్కినయట్టి దండనాయకులు
నీవు నీతమ్ములు నీతనూభవులుఁ । గావఁగూడియు మూఁకగాఁగూడి పాఱఁ
జాటించి విజయుండు సైంధవుఁ దునిమె. । మాశేల కేవలమనుజుఁడే యతఁడు !
కన్నులారఁగ నీవు గనుఁగొనుచుండఁ । దిన్నగాఁ బదియేడుదివసంబు లయ్యె
చెక్కుచెమర్పక చేతీటఁబోవ । [1]నిక్కవైరులగెల్చు టిఱుఁగవా ? నీవు.
వరికింప రవిలేని పగలింటిపగిది । నురువడి మనసైన్యమున్నది భూప!
ఈసేనఁ బరిమార్ప నింద్రసూనునకు । బాస నేసెదఁ దృణప్రాయంబు సుమ్ము.
[2]వారితమ్ముఁడును భీముఁ డటఁ గెలంకులను । అరయంగఁ దనకు సహాయమై నడవఁ
గఱకుటర్జునుఁడను కాలోరగంబు । పఱ తెంచి యిట మనప్రాణానిలంబు
దప్పిద్రావఁగ నీవె శపిలిచూచెదవు. । కప్పిన [3]కోపాగ్నిఁ గరువలిసుతుఁడు
తనదు భుజాబలదర్పంబుతోడఁ । జనఁ దీర్చుఁ గౌరవేశ్వర, నిన్ను బట్టి.
ఇటుగాకమున్ను వివేకచిత్తమున । ఘటనతోడుత సంధి గావించుకొనుము.
శరణన్నఁ జేకొను శమననందనుఁడు; । శరణన్న నీకునొచ్చెముగాదు వినుము. (?)
కౌరవాధీశ, యకారణంబైన । వైరంబుచేతను వడినొచ్చెఁ గులము.
కురుకులోత్తమ, దీర్ఘకోపి కవశ్య । మరణంబుగల్గు నంబంధియుక్తముగ.
తనయందు బలసత్త్వ [4]ధైర్యముల్ గలుగఁ । జను నాగ్రహింపంగ జనవర్యులకును.
వరులందుఁ దేజంబువస గల్గెనేని । కరమర్థియై సంధిగావించుటొప్పు.
తానుంట లోకత్రితయమును నుంచు; । తా నాశమునుబొందఁ దప్పు సర్వమును.
వలవదు వైరంబువర్జింపు మధిప! । పొలిసివిూఁదటఁగనఁబుణ్యంబు గలదె!

---

1. నింక, 2. మతి. 3. కోకాగ్ని. 4. ధర్మంబు. (మూ)

శారీరమెత్తుట శాంతంబు వలయు ; । పాఱుకోపం బిహపర హాని గాదె!
నమవర్తిసూనుండు సత్కృపామూర్తి । రమణమై మీతండ్రిరాజ్యభాగంబు
నీకు నిక్కమ్ముగా నెమ్మితోనొసఁగు ; । చేకొనిదీనికై చింతింపవలదు.
గురులకుఁ బరిచర్య గోరికావించు ; । సరసుఁ డావృణ్యుఁ డజాతశత్రుండు ;
చాల నాతనితోడ సంధి గావింపు. । గాలిఁ బోవక బ్రదుకుఁ గౌరవకులము.
సిరివరునకు లెన్న చిత్తంబువచ్చు ; । కరువలిసుతుఁడును గాండీవి కవలు
శివమతిఁ గులహానిసేయంగ వెఱచి । యవనీశ, ధర్మజునాజ్ఞ సేయుదురు.
నెలకొని కురురాజ, నీకునై కాని । యలసి మాప్రాణరక్షార్థమైకాదు.
విదితమై నాబుద్ధి వేదోక్తయుక్తి, । ముద మొప్ప విన్ననిమ్మల సౌఖ్యమొదవు."
అనిగాతసుఁడు కౌరవాధీశ్వరునకు । మనుబుద్ధిచెప్పిన మదిఁ బట్ట కతఁడు
ఒకకొంత తడవూఱకుండియు మతియు । వికలచిత్తాంగుఁడై విప్రున కనియె :
"మా మీలుగీడును మతి నీవెగాన । నేమంబుగా బుద్ధిచెప్పితి వనఘ!
నీకుమిక్కిలి మాకు నెవ్వరుగలరు? । ఈకార్య మొనరించు టిది యట్టిదగును ;
ఐనఁగానిమ్ము నాయంతరంగమున । నీ నిర్ణయము చొర దేమిసేయుదును!
సంధికి నామది చనదెంతయైన । బంధువర్గంబులు పగ వలదనఁగ.
క్షితవద్యూతంబు ఘటియించి గెలిచి, । భూతిమై ధర్మజుఁ బొగులంగఁజేసి,
యురుపుణ్యవారాశి నుత్తుంగ సాధ్వి । ధరణి నయోనిజ ద్రౌపదీదేవి
సరయ రజస్వల నట నేకవస్త్ర । నిరుఁగేలఁ దలవట్టి యీడ్చి తెప్పించి,
సరసిజాక్షుఁడు వచ్చి సంధి గమ్మన్న । గరిమ నాదేవునిఁ గడు నిషేధించి,
బాలుని నభిమన్యుఁ [1] బాపఁబు నాక । యాలంబులోపల నలమి చంపించి,
యువరాజుఁ బడఁగొట్టి యుబ్బి యాభీముఁ । డవలీల రక్తంబు లటుద్రావఁ జూచి,
నెలకొని యేను జన్మించిన మొదలు(?) । కలబంధువులనెల్లఁ గలనఁ జంపించి,
పాండవేయులఁ గష్టపఱచి యఁదంద । దండిగా వాఁడిమి దఱుగక తిరిగి,
సార్వభౌమశ్వంబు నలిపి యిందాక । గర్వాభిమానంబు గడుఁబేర్చి, ధాత్రి
నరులచే నొరులచే నవమానపడక । బిరుదుగల్గిన పెద్దపేరు వహించి,
కడసారమున సంధి కడ కియ్యకొనుట । కడు కష్ట నరకంబు గైకొంటగాదె!
ఇంక నెక్కడిసంధి! యెక్కడిబ్రదుకు! । పంకజాక్షునితోడఁ బాండవేయులను

1. భావఁబు. (మూ)

గలహించి చంపుదుఁ; గాదేని భీష్మ । కలశజ సైంధవ కర్ణాదిబంధు
హితులేగు లోకంబు కేఁగుదుఁగాక. । మతిదలఁపఁగ సంధి మగపాఁడి యగునె!
మీమాట వినినైతి మిన్నక యనక । యోమహాత్మక, యిదియొప్పఁ గొనుఁడు.
తచ్చనమాటల దైన్యవృత్తికిని । జొచ్చునాతఁడు భూమి [1] శూరుఁడే తలఁప!
అంతకంటెను జచ్చుటది మేలుగాదె! । పంతంబుతోడుతఁ బార్థివులకును.
కాదువో మీమాట కడువింటినేని । మోదించి ననుజూచి మొలక నవ్వులను
దెప్పదె ద్రౌపది దినచాపు గాఁగ! । కప్పార నవ్వఁడె కరువలిసుతుఁడు!
ఆచంద్రతారార్క మగు మానముడిగి । నీచవృత్తికి నింక నేనేల చొత్తు!
అనవుడు నవుడు నయ్యవనిపాలకులు । వినుతించి మెచ్చి రవ్విభుని వాక్యములు.

దుర్యోధనుఁడు శిబిరంబు విడిచి సరస్వతీ తీరంబు చేరుట

కృప ద్రౌణి సౌబల కృతవర్మ శల్య । లపుడు రారాజున కనిరి కంపించి:
"కౌరవనాథ, యిక్కడ నుంటిమేని । వారు కర్ణునిఁజంపి వత్తురోయేమొ!
ఈ రాత్రి మన మొక్కఁడెయకుఁ బోవలయు । గారవంబున." నన్నఁగడు సంతసిల్లి
పడి నంత యోజనద్వయము తొలంగి । నడచి సరస్వతీ నదిప్రాంత విడిసి
యిష్టాన్న తృప్తులై యేపు వహింప । సృష్టీశ్వరునిఁజూచి సేన లిట్లనిరి:
"నేర్పున నోర్పున నిఖిల సైన్యములఁ । గూర్పనోపియు శక్తి ఘోరాజిఁబోర
నోపిన వీరుని నొకని సేనలకుఁ । బ్రాపుగా దళవాయి పట్టంబు గట్టు."
అనుడు దుర్యోధనుఁ డాహ్లాదమంది । యిన నన్ని భాకారు నేకాంగవీరు
గౌరీశవరలబ్ధ కారణజన్ము । శూరు ద్రోణాచార్యసుతుఁజూచి పలికె:
"అనఘాత్మ, విను ధనురాచార్యునట్లు । పనివడి సేనానిపట్టంబు పూని
యీ పాండవేయుల నాజిలో గెలిచి । భూపాలకత్వంబు పొందింపుననున్ను."
అనిన నశ్వత్థామ యారాజుఁజూచి, । "యనఘ, యీ మద్రదేశాధీశ్వరుండు
తారకజితుఁడు బృందారకావలికి । నారఁ జమూపతి యైనట్టివగిది
సేనాధిపత్యంబు చేసినఁజాలు । మానుగా విజయంబు మనకేమిభ్రాంతి?
కావున నీతని ఘనత పట్టంబు । వేవేగఁ గావింపు వేడ్కతో." ననిన
శల్యుని నప్పుడు సరవి రారాజు । లౌల్యవర్తనలఁ జెలంగి ప్రార్థించి,

---

. శూన్యుఁడే. (మూ)

"యఱలేనిపుణ్యుల కాపుల కిపుడు । నెఱమేలు పొందింప నిది సమయంబు.
శరవృష్టి గురియించి శత్రులనెల్లఁ । బరఁగ జయించి చేపట్టి నన్నిపుడు
జగతి యేలింపు మాచంద్రార్కముగను । ... ...
సేనాధిపత్యంబు చేసెడి వరము । పూనికనాకిచ్చి బుద్ధిమన్నింపు."
అనవుడు నుద్రేశుఁ డారాజుకనియె : । "అనఘ, నాకింతేల ! యాదికాలమున
గొనకొని నిన్ను నేఁగూడిన నాఁడె । మొనసి యర్థప్రాణముల నిచ్చినాఁడ.
ఇఁక నోపలేనన్న సెలమి నీకిచ్చు । ప్రకట మయ్యిన మాటపట్టెందుఁ బోవు ?
నాకోపవహ్నిచే సరకృష్ణులనెడి । [1] భీకరాటవులను బేర్చి కాల్చెదను.
కలశజ గాంగేయ కర్ణులపాటు । పొలుపారఁగా నేఁడు పొల్లచేసెదను.
ఘనుఁడు శల్యునితోడి కయ్యంబు చాలు । ననిపాండవేయుల నాడుకోఁజేతు."

దుర్యోధనుఁడు శల్యుని సేనాధిపతిగాఁ జేయుట

అనినఁ భూపతి మెచ్చి యమలోదకములు । కనక కుంభంబులఁ గడఁకఁ దెప్పించి
యభిషేకమొనరించి యఖిలసేనలకుఁ । బ్రభుఁడవు గమ్మని పట్టంబుగట్టె.
అట ధర్మనందనుఁ డత్తెఱఁ గెఱిఁగి । పటుగతి నిందిరాపతికి నిట్లనియె :
"సుద్దులేమెఱుఁగవు ; చూడంగ వింత । సుద్దులువో మధుసూదన, వింటె !
కౌరవేశ్వరుఁడఁట కణఁగి మద్రేశు । నారఁబట్టముగట్టె నదిక్రొత్తగాదె !
కావున నీ రాచకార్య భారంబు । లీవెఱుఁగుదుగాక యేమెఱుంగుదుమె !
అవనిఁ బాండవ రక్షణార్థంబు గాఁగ । నవతరించిన దేవుఁడవు గావె కృష్ణ !
శల్యుఁడు మిక్కిలి సాహసోత్తముఁ డ । తుల్య తేజోనిధి తొడరంగరాదు ;
మీసుదిఁ దలపోసి మెలఁగుఁ డెంతయును ; । ఈ మద్రపతిచేత నేమిగాఁగలదో !"
అనవుడు శ్రీకృష్ణుఁ డది యట్టిదగును ; । ఘనుఁడ, నీకీడు గాఁగలఁడె శల్యుండు !
కలశజ గాంగేయ కర్ణాదిరథుల । బలిమికంటెను వాఁడు బలియుండుగాఁడె !
బెడిసినుండు ; ఈతనిబీరంబు కలిమి । కడు నమ్మియున్నాఁడు కౌరవేశ్వరుఁడు.
భీమార్జునులు వాని భేదింపలేరు ; । ధీమతి సాత్యకి దృష్టింపలేఁడు ;
ద్రుపదాత్మజుఁడు వానిఁ దొడరంగలేఁడు ; । నిపుణతఁ [2] గవలువానిని నొంపలేరు ;
చతురుఁ డాపీరుఁ డసాధ్యుఁ డెవ్వరికి ; । క్షితినాథ, నీచేతఁ జెచ్చెరఁ గూలు.

---

1. భీకరాకాటవి. 2. వలువాని నొప్పింప. (మూ)

మేనమామనుమాట మీమదిమఱచి । వూనిఖండింపు మన్నుతశౌర్యమహిమం.
గురు భీష్మరాధేయ ఘోరవారిధులు । వరుసదాఁటినయట్టివారికింకొక్క-
కాలువ దాఁటుట కడిఁదియే [1] చెప్పు? । ఈలీల రారాజు నీల్గిననాఁడె
సకల సౌఖ్యంబులు సమకూరెమనకు; । సకలేశ, శల్యునిఁ జంపితిననుము.”
అనవుడు సమవర్తియాత్మజుఁ డనియె: । “అనఘచారిత్ర, నీయాజ్ఞ చేసెదను;
ఈశల్యుఁ దెగటార్పు నేమున్న ప్రతిన । నేసినవాఁడను సృష్టీశు లెఱుఁగ.
నీచు శల్యునిఁ జంపి నీదయకలిమి । భూచక్రమెల్లను బూసఁగ నేలెదను.”
అని పద్మనాభుని ననుజన్మ ద్రుపద । తనయుల దొరలను దగుపడ వాళ్లఁ
బనిచి నిద్రింపంగఁ బార్థివేశ్వరుఁడు । సునిశితగతి శయ్య సుఖయించె నంత.
ఆరాత్రియేనిట నరుదెంచి మీకు । వీరు రాధేయుని వృత్తాంతమెల్ల
వినిపించి, మతియును వెసఁబోయి యేను । గనునంత, [2] నటరేపకడ మేలుకాంచి
వీరును వారును వినుతవాద్యములు । బోరుకలంగ నార్పులు మిన్నుముట్ట
వచ్చుచోఁ, గృపకృతవర్మసౌబలులు । నచ్చుగా రారాజు నని రొక్కమాట:
“పొరి నొక్కఁడొక్కండె పోయి పాండవుల । నొరయక యిందఱు నొక్కయుద్ధతిని
పైపడ పోరినఁ బరఁగ జయంబు । నేపొందు నిందఱి కిదియ మతంబు.
ఒకనికి నొక్కరు నొనరఁ బ్రాపగుచు । నకలంక నృత్తిమై నని సేయవలయు.
ఇటుగాక [3] వేఱిమి నెవ్వఁడు చనిన, । నట నొంటిఁ బోరెడు నవ్వానిఁ జూచి
కొసరి తా వానిని గూడుకోకున్నఁ । బసనైన యమశాస్తి పడువాఁడుమీఁద.”
అని ఘోరసత్యంబు లాడుచునుండ । మొనలకు శల్యుండు ముందట నడవఁ
గలహోద్ధి బుష్కరాగ్రమునఁ బూనింపఁ । గలిగిన మదగంధ గజములు నడవ,
జగములు కంపింప సప్తగాడ్పులను । దెగడెడు సాహ్రూణితేజులు నడవ,
రమణమై వెలుఁగు తారావిలాసముల । క్రమమునఁ దేరులు క్రందుగా నడవ,
ధృతిఁ బెంపుతో మృత్యుదేవతనైన । బ్రతిననోర్చెడు వీరభటకోట్లు నడవఁ,
గురువీరు లీభంగిఁ గోరిరాఁ జూచి । పరువడి నేతెంచెఁ బాడవసేన.”
అనవిని ధృతరాష్ట్రుఁ డాత్మలోఁ గలఁగి । మునుకొని ధైర్యంబు మొగినూఁతఁజేసి:
“సంజయ, గాంగేయుచావుతోఁ దొలుతఁ । గంజాప్తసుతుచావుఁ గలశజుచావు
విన్ననాచెవులకు వేసటగాఁగఁ । బన్నగధ్వజ మద్రపతులు చచ్చుటయు

---

1. చంపు. 2. నొక్కడ రేపకడయు. 3. వేడిమి. (మూ)

నిక్కంబు చెప్పుమా నెఱిభయంబుడిగి । మిక్కిలి దుఃఖ మిమ్మెయి ఘనంబుగను.
యమసూతి శల్యుని నసి నెట్లుచంపె ? । రమణ భీకుండు రారాజు నెట్లణఁచె ?
మలసి పాండవులకు మనవారికపుడు । కలసేన నాకెఱుఁగఁగఁ జెప్పు.” మనిన
‘ఎలమి భూవర, మనకిటఁ బదునొకడు । వేలతేరులు వదివేలు నేనూరు
గజములు, రెండులక్షల ఘోటకములు, । కుజనవీరులు(?) మూడుకోట్ల కాల్బలము,
వారికి నార్వేలు పరరథంబులును, । వీరంబుగల మూఁడువేల గజములు,
గుట్టంబు లొకలక్ష కోటికాల్బలము, । జిట్టుపు శాలాగ్నిశిఖిల చందమున
నిరువాగు వేర్వేఱనిట నెదిరించి । బరవసంబుఁ దలపడు చోట శల్యుఁ
డల సర్వతోభద్ర మను మహావ్యూహ । మిల సంఘటించి తా రేచి పోరాడ
నెక్కినచోటఁ బెంపెక్కి యాలోన । నక్కజంబుగఁ బొండవారిందములు
వెలిఁగించి కౌరవ [1]వీరోత్సలనులు । చెలువంబు మగిడింపఁజేయు చందమున

కురుపాండవుల పదునెనిమిదవనాఁటి యుద్ధ ప్రారంభము

నొనర దివాకరుండు యూది యెక్కెఁ । అనఘ, సేనలురెండు నార్చె నార్చుటయుఁ
జలియించె నభము ; దిక్చక్రమల్లాడె ; । జలధులు ఘూర్ణిల్లె ; జగము భీతిల్లె ;
కరులతో నురువడిఁ గరులుమార్కొనియె ; । తురగతండములతోఁ దురగంబులారసె ;
తేరులు తేరులఁ దెగుపమార్కొనియె ; । వీరభటాళితో వీరులుతొడరి
సురలు నచ్చెరువుగాఁ జూడఁ బోరఁగను । గురుపాండవులకు సంకులయుద్ధమయ్యె.
శింజినీరవము హేషిత ఖురధ్వనులు । కుంజర ఘీంకార ఘోరనాదములుఁ
గరవాలముల ప్రమోత ఘనరథ నినద । మరయంగ వీరకాహళ నిస్వనములుఁ
గప్పె నాకీర్ణమై గగనభాగంబు । ముప్పిరిగాఁగ ; సముజ్జ్వల కీర్తి
పోవక పోరాట భూరిసైన్యములు । గావింప, మాధవకాలంబు నాఁటి
నడమోదుఁగులరీతి నవ్యరక్తముల । నొడికమై యొప్పుల నొప్పుచునుండె.
మృదువైన భగ్నపు [2]మెదడడిఱొంపి, । యొదవిన యెముకలనుగ్గు సైకతము,
అరయవింజామర లంచలగములు, । ధరణిపైఁ గూలిన తలలు తామరలు,
నెలకొనిపాఱిన నెత్తురు నీరు । జలధియో యనఁ జొప్పు సమరాంగణంబు.

1. నీలా. 2. మేదళ్లు. (మూ)

అప్పుడు భీమసేనార్జును లార్చి । యుప్పొంగి శంఖంబులొప్ప మ్రోయించి
కదిసినఁ బెనుభీతి గజగజవణఁకి । యదనెఱిఁ మా సేన యప్పుడు పాఱె.
పాఱిన సేనాధిపతిచూచి తనదు । సారథిఁ బిలిచి నవ్వులనుగ్గలింప :
"(అలరి యుధిష్ఠిరుఁడదె కయ్యమునకుఁ) । గలఁగొని యటుఁ గాలుద్రవ్వుచు గ్రాలెడు.
తడయక తాఁగాదు తగ నన్ను గెలువఁ । బోడరి చేపాను దుర్లక్షైన వశమె!
తలుగులుకుంటు మా సేన ధర్మజుని కెదఁ । దఱిమెను మొఱమెదఁ దన సేన నెల్ల.
నిన్ను మెచ్చితి చెవ నేఁడు నాకిలిమిఁ । బన్నుగా నా బాహుబలమును జూపు.
అనవుడు సూతుఁ డయ్యనసూతిమీఁదఁ । గని విచక్షత రెట్టిగాఁ దేరు వఱప
నామద్రపతి మెచ్చి యుపునొగిపించి । యామేటిఁ దాఁకుచో నట మన సేన
పాఱక యమ్మద్రపతిఁ గూడుకొనుచు । వారిఁడాకినఁ బోరు పడిఘోరమయ్యె.

నకులుఁడు కర్ణపుత్రులఁ జిత్రసేనాదుల మడియించుట

వావిరి ఘోరాహవంబులో నపుడు । భావించి నకులుండు భానుజుకొడుకు
చిత్రసేనునిమీఁద శితమార్గణములు । చిత్రంబుగా నేయఁ జిడిముడిపడక
రణగరిష్ఠుండగు రవిమనుమండు । తృణలీలఁ దునిమె మాద్రేయుని విల్లు.
తునిమి యంతట మూఁడుతూపుల నతని । ఘన నిటలస్థలిఁ గాఁడిపో నేసి
తురగధ్వజంబులఁ ద్రుంచి సారథిని । శిరముటు గూల్చిన క్షితికి లంఘించి
పవిపాణియునుబోలె బాహార్గళమునఁ । దివిరి ఖడ్గము కేలఁ ద్రిప్పుచుఁ గదిసి
ధీరుఁడై యాతని తేరిపై కుఱికి । దారుణంబుగ వాని తలద్రెవ్వనేసె.
రణభూమి హతుఁడైన రవిపౌత్రుఁజూచి । ప్రణుతింపుచును నార్చెఁ బాండవసేన.
బలి చిత్రసేనుండు పడఁజూచి, వాని । కలఁగిన యనుజన్ము లధికరోషమున
సత్యసేనుండు సుశర్ముండుఁ గడఁగి । యత్యుగ్రు నకులుపై నార్చుచుఁ గదియ
నవిరళమతి నక్షి యర్జునానుజుఁడు । రవళితో వేఱొక్క రథ మప్పుడెక్కి
ధనువు మోపెట్టి యత్రిఁజి సత్యసేను । ధనువుఖండించి రథ్యములఁ గూల్చుటయు,
వాఁడొక్క రథమెక్కి వరచాపమంది । వాఁడికోలల రెంట వక్షంబు నేయ,
నరుతమ్ముఁ డపుడొక్క నారసంబునను । అరుదార నేసిన, నాసత్యసేను
తలఁకక నకులుని ధనువు ఖండించె. । వెలయంగ వేఱొక్క విలుదాల్చి తీవ్ర
శరములేయుచు వానిచాపంబు దునిమి । తరమిడి మాద్రినందనుఁడు రౌద్రమునఁ,

గాలోరగము రీతి గరళంబు గ్రక్కు । వాలికరాచపు శక్తి వానిపైఁ బఱప
మండుచు నదివచ్చి మంటలతోడ । దండితో నాతని తలఁ ద్రుంచివైచె.
ఆ సుశర్ముఁడు తనయన్న పాటునకు । గాసిల్లి రోషాగ్నికణములు దొలఁగ
నరయఁ గాలానలంబగునట్టి తీవ్ర । శరవృష్టిఁ గప్పిన, సహదేవునన్న
తానును దోర్దండ దారుణాస్త్రములు । పూనిక నేయగా, నప్పుడు వాఁడుగనలి
తేరు భగ్నము సేయు, ధృతిభీముకొడుకు । తే రెక్కి విజయప్రదీప్తులు నిగుడ
నా శ్రుతసోముండు నట సహాయముగ । గాసిల్ల నేసినఁ, గడునల్గి వాఁడు
ఇద్దఱపైని బెక్కమ్ము పరంపరలు । తద్దయు నేసినఁ, దగ మాద్రిసుతుఁడు
చండిమ నొకయర్ధచంద్ర బాణమున । ఖండించె నాతని ఘనశిరం బప్పుడు.
రాధేయసుతులిట్లు రణములోఁ బడినఁ । గ్రోధభైరవుని యాకృతి శల్యుఁడలిగి
వీరరసస్ఫూర్తి విక్రమంబెసఁగ । [1] దారుణ సింహనాదము సేసి పేర్చి,
తనసేనలును బాండుతనయుని సేన । యనయంబుఁ బోరుచో నప్పుడేమి చెప్పఁ!
బెల్లైన మదకరి బృంహితధ్వనులు । హల్లకల్లోల ఘంటారావములును
బడగల రవళియుఁ బటురథధ్వనులు । నడుగక పైకైకొను హుంకారములును
భేరీమృదంగ గంభీరనాదములు । భూరి ఝాంకృతులు నభోవీథి నిండ
దొరలు శిఖండియు ద్రుపద నందనుఁడు । నీరవడినను, నడ నొగి మనవారు
దొరకొని పోరుచోఁ, దుహినాంశువంశ! । శరవృష్టి సంగడి కయ్యంబులోన
నందఱఁ గడచి తా నధికరోషమునఁ । బ్రొంపుగా శల్యుఁడుగ్రస్ఫూర్తి మెఱయఁ
బవమానతనయుని బలభేదిసుతునిఁ । గవలఁ బైనేయు శిఖండి నగ్గములఁ
బటు శిలీముఖముల పాలుసేయుచును । జటుల సైన్యావళిఁ జక్కసేయుచును
గరుల నశ్వంబుల ఘనరథావళులఁ । దఱిమి ఖండించి విదారించుటయును,
గనుఁగొని సేన కకావికలుగను । వెనుకొని ధర్మజు వెనుకకుఁ బాఱె.
అప్పుడు ధర్మజుఁ డధికరోషమునఁ । దప్పక మద్రేశుఁ దఱిమి వారించి
శిత శిలీముఖములఁ జిక్కువఱ్చుటయు, । నతుల రౌద్రాకారుఁడై మద్రవిభుఁడు
యమనూతి చనుమర నేడుబాణములఁ । గ్రమమున నాటింపఁ గడుఁగోపమెసఁగి
యదలించి సహదేవుఁ డైదుబాణములు । తుదిముట్ట నతనియందు తొమ్మిదస్త్రములఁ
బాంచాల తనయులు బహుమార్గణములు । మించి ద్రౌపదిసుతుల్ మెఱుఁగుటమ్ములును

---

1. ధారుణి. (మూ)

ధర్మతనూజుండు దశ విశిఖములుఁ । బేర్మితో నేయుచు భీకరస్ఫూర్తి
దురసు శల్యునితోడఁ దొడఁగి నేయుంగఁ, । బరువడి నతనికి బాసటగాఁగఁ
గృతవర్మ శకుని యలూకుండు మఱియు (?) । సతిమీఱి నీదుతనూజులుఁ గవిసి
యరుదార వారినేయఁగ, ద్రౌణిచూచి । యుగినేనఁ దాకి భయంకరంబుగను
బది పది శరములఁ బొండవేయులను । అదలించి యేయు-చో, నంతటిలోన
మాగుతిహయముల మద్రేశ్వరుండు । ఘోరాహవంబునఁ గూల్ప, భీముండు
పాదచారంబునఁ బస మాద్రిసుతులు । ఆనటఁ దనకు సహాయుఁడై మెలఁగ
గదత్రిప్పుచును నేనఁ గదనోర్వీ గూల్చెఁ । అదిచూచి మద్రేశుఁ డాత్మఁగోపించి
సహదేవు తేరి యశ్వములఁ గూల్చుటయు, । మహిత విక్రమ కేళి మద్రేశుకొడుకు
పులిమీఁదఁబోవు జంబుకము చందమునఁ । దలఁకక యమ్మాద్రితనయునిఁదాఁక
వాలును బలకయు వడిఁగొని యతఁడు । నేలకు లంఘించి నెఱకి మామచూడ
దండించి మఱఁదిని దల దెగఁగొట్టి । యొండురథంబున కోడక చనియె.
తనయుండు లేగిన మద్రక్షమావిభుఁడు । చెనకునఁ బొండవనేనలఁ గలఁచి
కమలాకరంబున గంధసింధుర మ । నసుశక్తిఁ గ్రీడ సలుపు చందమున
బలశాలి ధర్మజుపైఁదేరు పఱపి । [1] జిలుగుటమ్ములఁ భీతిచిలుకఁగనేసె.

శల్య భీమసేనుల గదాయుద్ధము

అది భీముఁడీక్షించి హా పోకు మనుచు । గదయూఁచి మద్రేశుఁ గడఁకనదల్చి
ప్రళయకాలమునాఁటి భైరవుపగిది । నలిగి కల్పాంతలుండై మంట లెసఁగఁ
గదిసిన, శల్యుండు గడునల్గి యపుడు । మదమున నుప్పొంగి మారుతిఁ జూచి,
"యేఁరా మారుతి, యేను ధర్మజుఁడు । నాలంబుసేయ మీయన్నను గడచి
వచ్చితి ! నాయీడువాఁడవా నీవు ? । ఒచ్చెమొందవె కర్ణు నోళిమైఁ జెనకి ?
ఇదె నిర్జినిభమైన యీతోమరమున । హృదయంబుఁ బొడిచెదనిటఁ దప్పుకొనుము.
దీనఁ బిల్చితి దిక్కులవారిఁ ; । బూని చూచెదఁ దప్పిపోయెదువాని."
అని భీకరాకారమగు నగ్నికణము । లిననుండెలమి గప్ప నెసఁగ నంకించి
తోమరంబున భీముఁ దొడిఁబడఁ బొడిచె. । ఆ మెయిఁబొడిచిన నతఁడది చేతఁ

1. చిలుకు. (మూ)

గొని బిట్టువొడిచిన, గొనకొనినొచ్చి । కినిసి శల్యుఁడు బోరక్రింపుగాఁ బడియె.
పడి యంతలోన గొబ్బునలేచి వేర్చి । యడరి వజ్రముదాల్చు నమరేంద్రురీతి
శూలంబు ధరియించు శూలిచందమునఁ । గాలదండమపూను కాలుని భంగిఁ
గరమున నొక్కముద్గర మర్థిఁ బూన, । నసుదార వాయుజుఁ డట్టహాసమున
(గదకేలఁగొని నమ్మ్రుఖంబుగానడరఁ) । గదలక శల్యుండు కడిమిమై నిలిచె.
నూరుతి తానొండె మద్రదేశుఁడొండె । నీరణంబున (?) నని యిఱయెల్లఁ బొగడ
నార్పుల నూర్పుల నడరుహుంకృతుల । నేర్పుల నోర్పులఁ నిగిడి యిద్దఱును
అంకెలువైచు గోరాజుల భంగి । నంకించి గదలెత్తి యడరిహుమ్మసుచు
నురములు శిరములు నూరులు బరులు । కరములు నరములు కంఠనాళములు
ముక్కులు చెక్కులు మోములక్కులును । నొక్కసమంబుగా నొసరఁ గొట్టుచును
ననిచిన పంచాసనంబులఁ బోలి । ఘనముగా రక్త మంగంబుల దొరుఁగ
నొక్కట మూర్ఛిల్లియుర్విపైఁ బడినఁ, । జక్కటి నాకృపాచార్యుఁ డేతెంచి
తానొక్కరథముపైఁ దగ శల్యునునిచి । మానుగాఁ బోఁ, సమ్మానగతి తెలిసి
కనుఁగొని 'పోకు పో' కని కూడఁబాఱె. । మునుకొని రారాజు మొగినది చూచి
'యందెందుఁ బోయెదవనిలజ, తిరుగు । మిందుర'మ్మని వచ్చి యిల భీముఁదాఁకె.
అదిగని ధర్మజుఁ 'డట పోఁకుపోకు । మిదె యున్నవాఁడ నన్నిదెచూడు' మనుచు
ననిసేయుఁ గడఁగిన, నా చేకితానుఁ । డనయంబు గోపించి యధిపు కక్కెరుర
'ననుజూడు ధర్మజ, ననుజూడు' మనుచు । నెనయంగ రారాజు నీక్షించి పలికె:
"ఎలమి దుర్యోధన, యేలత్రుళ్లెదవు? । తాలిమి నగా స్వామి తమ్ముఁడవనుచుఁ
జేకాచినాఁడ నేఁజెనక నీవెంత! । ఏకీకు వచ్చునో యిటఁ జూచుకొనుము."
అని పెక్కు బాణంబు లతనిపైఁ గురియ । ననఁగుంబు గోపించి యాకురురాజు
నవి శీఘ్రగతిఁ ద్రుంచి యార్చిమిన్నఁ ద్రువఁ । బవినిభంబైనట్టి ప్రాసంబుపూని
యురుతర ప్రభలతోనుంకించివైచి । ధరఁ జేకితానుని తల ద్రుంచివైచె.
అటు చేకితానుండు హతుఁడైనఁ జూచి । పటు పరాక్రములైన పాండునందనులు
కురుబలంబుల మీఁదఁ గోపించి నడన । గరిమ ధర్మజుఁడును గౌరవేశ్వరుఁడు
వావిరిఁ బోరిరి ; వడి సంతలోనఁ । బావనియును మద్రపతియు మార్కొనిరి.
ఆ కృపాచార్యుండు నమరేంద్రసుతుఁడు । డీకొని రణములోఁ దెగి పోరి రధిప!
పరువడి నకులుండు పౌరుషస్ఫూర్తి । సొందిమై ద్రోణాత్మజుఁడుఁ దలపడిరి.

ఆ సహదేవుండు నయ్యులూకుండు । నాసమరంబున ననికెదుర్పడిరి.
క్షోణిపై ద్రుపదాత్మజుండును గృతవర్మ । జాణలై తొడరిరి సమరంబు సేయ.
సౌబలసుతులుఁ బాంచాలిసూనులును । ధీబల్మి నమ్ములఁ దెగి పోరిరపుడు.
కాలసన్నిభులు త్రిగర్తులు మూఁడు । వేలరథంబుల వీరాధివరులు
కౌంతేయ సేనతోఁ గలిసి పోరంగ । నంత నేమనవచ్చు నధిపాధ, వినుము
బంధురంబైన యాబంధురంబులోనఁ, । బెంధూళి మిన్నును బృథివియుఁ గప్పె.
చీఁకటి మించిన సేనలిర్వాగు । నాకడ నొక్కరొక్కరిఁ గానరాక
తమచేతి దివ్యశస్త్రముల నస్త్రములు । గమకనుడంగినఁ, గడఁగి బిట్టేచె.

ధర్మజాదులు శల్యునిపైఁ దలపడుట

మద్రేశుఁ డప్పుడు మహితాస్త్రశతులు । ముద్రగా ధర్మజు మొగిఁ గాడనేసె.
ఏసినఁ గోపించి యిషుపంచకమున । మోసనాతని జొచ్చి మునుఁగ నొప్పించి
మందహాసముచేసి "మామ, యిదేమి । మందె మేలంబున మానకేసెదవు?
కర్ణకఠోరవాక్యంబుల మున్న । కర్ణుచిత్తము నీరుగాఁ జేసినట్టి
చుట్టపువాఁడని చూచితిఁ గాక । యిట్టిచోఁ బగవాఁడ [1] విట్లగు టెఱుఁగ.
అనఘ దుర్యోధను నసఁ బనియేమి ! । వినఁ జంపినపుడుగా నెగులెల్లఁ దీఱు.
భూర్భువస్స్వర్లోకములు చొచ్చెనేని । మార్పటి రారాజు నాజిఁ జంపెదము.
ఎటఁ బోవవచ్చు నాయెదుట గర్వించి ! । కటకటా ! నీవెఱుంగవె వానిచేఁత !
తగభీముగదకు నాతని ప్రాణములకుఁ । దగులైనచందంబు తప్పిపోయెడినె !
తద్దయు నీమదిఁ దగ మేనమామ । ముద్దులు [2] గుడిచెను మొగి వీఁడునాఁక
యిఁకనైన భూభాగ మిప్పించు చాలు; । నిఁక నేఁడ యీయుద్ధ మీనోపరేని
నైదూళ్లు కడసారికైన నిప్పింపు; । ఈదెస నిటఁ దాము నేముఁ గూడెదము.
చూపిచెప్పితిఁ గాని చూడుమీవాఁడు । ఏపార నిచ్చునో యీపల్లెలైన ?
ఇనుముగూడినయగ్నియిల వ్రేటువడిన । యనువున నీమీఁద నట భారమొందె.
చూచిపోరాడుము సురుగకు." మనిన । నాచతురాత్మతో ననియె శల్యుండు:
"ఏల ధర్మజ, నీవు నిప్పుడు నొవ్వ । నీలీలఁ బలికెద పది నీకుఁదగునె!
ఎనయంగ హిత పురోహిత మంత్రివరులు । వినుమన్న బుద్ధులు వినక రారాజు

1. విట్లాడు. 2. గురిసిన. (మూ)

పుత్ర మిత్రుల బంధు భూప యూథ్యులుగఁ । జిత్రమై తిగి గణక్షితిఁ గూలనేసి
నిన్నేఁగూడెదు ; నృపుఁడు రారాజు । సన్నుతా మాన భూషణమైనవాఁడు
నూది మోపెడునంత చోటు తానీక । వాదించువాఁడు నావాక్యముల్ వినునె!
అది 1 గాక సేనల కధిపుఁగానన్ను । చూడఁడట్టులు గట్టి మిగి నమ్మినాఁడు.
ఇంతకంటెను మేలు సెప్పఁడు నేయు ? । సంతంబుతో నానిపగ నీఁగువాఁడ.
చూడుము నాచేతి చుఱు" కని యొక్క । వేడి నారసమేర్చి పిక నాటించె.
నాటింప సమనర్తి సందనుఁడపుడు । చాటించి చూతని చక్రరక్షకునిఁ
బంద్రసేనుని సర్ధచంద్రబాణమున । సాంద్రగీధ్రతులతోఁ జట్టలు వాపె.
అప్పుడు శైనేయుఁ డనిల నందనుఁడుఁ । జెప్పఁ జిత్రకుఁగాఁగఁ జేసిబలంబు
పాంచాలముఖ్యులు ప్రతివింధ్యుఁడాది । మించి మహారథుల్ మిక్కుటంబుగను
బొదివిన, శల్యుఁడుప్పొంగి యదల్చి । యుదరి ధర్మజుఁ బదియుగ్రబాణము ల
శైనేయు నెనిమిది శరముల భీము । సేనింట నుబ్బుపోనేసియుఁ జేది
బలముల నుగ్గాడి ప్రతివింధ్యుఁడాది । బలియుర నెల్లను బలువిడి నొంచి
గర్వించుటయుఁ, జూచి కడఁగి ధర్మజుఁడు । మూర్వీటంకృతి చేసి మద్రేశుమీఁదఁ
దఱుచుగా నప్పుడు దారుణాస్త్రము లఁ । బఱపయలుగా వాని నడగేయుటయును,
గాలనందను భీముఁ గవల సాత్యకిని । నాలోనఁ బదిటఁ బదాఱు బాణముల
నొప్పింప, భీమసేనుండాది వీరు । లప్పు డమ్మలవాన యతనిపైఁ గురియ
వారిపై నలిగి తీవ్రప్రదరముల । ఘోరాజి నేలకుఁ గోలకుఁదెచ్చె.
ఎంతి వీరధ్వజంబెత్తించి మించి । బలు నారసంబేసెఁ బవమానసుతుఁడు.
శైనేయుఁడట నప్తశరములు పఱపె. । పూని యిర్వది నూద్రిపుత్రులేయుటయుఁ
దృణముగా వారి మద్రేశుండునెంచి । గణన మారుతియాదిగా నలువురను
ఇరువదింటను ముప్పదింట నేనింటఁ । బరువడి మూఁటను బరఁగనొప్పించి
నకులానుజుని విల్లు నడిమికి నఱిక, । నొకవిల్లు దాల్చి యయ్యోధు కోపించి
తూమెడమ్ములు మేనఁ దూఱంగ నేసి : । "ఓమూమ, యిఁక నేడనొదిఁగెదు చెపుమ ?
యెదిగి నీవేలోక మెగిఁ జొచ్చెదింక ? । విదళింతుఁ గాకేల విడుతును నిన్ను ?
నూపగవాని నిమ్మహిఁ గూడినట్టి । పాపకర్ముఁడ, నిన్ను బట్టి మర్దింతు.
తల్లితోఁబుట్టిన ధర్మంబు దలఁచి । ప్రల్లగు నిన్ను గాపాడితిఁగాక.

---

1. గాదసేనల. (మూ)

నీకు మాయన్నకు నెఱయంతరము? । ఆకాక మాపిక మది యేడకేడ?
మహనీయుఁడైన ధర్మజునకు నీకు । మహిని నెన్నఁగా హస్తిమశకాంతరంబు.
సూత సంభవుఁడేమి యొనిపిన నీకు । జాతిచు నీతియన్ జాడలు గలవె!
ఏమని వచ్చితి వీ రణంబునకు? । నోమామ, సిగ్గులేదో కాకనీకు!
నీసరిఁగారిలో నీవుండఁదగదు; । ఆ సూతసంభవు నటఁ గూడుకొనుము;
నీ మన్నిగొనియెద నిలువు మించుకయు; । నీ మేనయల్లుని నిజశక్తిచూడు."
మఱి తీవ్రశస్త్రంబు లందంద వఱుప । మునుకొని కోపించి మువ్వుర నట్లు
మార్గణావళి బిట్టు మలగొననేయ । భగ్నుకైవడి యముపట్టి యాలోన
నురుతర రక్తంబులూలిమ్రోఁ గ్రమ్మ । శరముల గ్రుచ్చె నాశల్యుని ఱొమ్ము.
గ్రుచ్చిన సమవర్తికొడుకు చాపంబు । నచ్చుగా ఖండింప, నంతటిలోన
నొండుకోదండంబు నుగ్రుఁడై కొనుచు । మండుచుఁ 'బగదీఱ మామను ద్రుంతు'
నని రోషమొదవ దివ్యాస్త్రసంతతులఁ । బనివడి భీముండు పటు ఖడ్గధార,
నురువడి నకులుండు నొకమహాశక్తి, । దిరముగా నాసహదేవుండు గదను
వైచిన, నవి మద్రపసుధేశ్వరుండు । చూచెఁ దత్తుముగా సురపతి వొగడ.
అప్పుడు కపికేతుఁ డావలనుండి । యొప్పు నాకలకలంబొగి నాలకించి
రుద్రుకైవడి మండి రూక్షేక్షణమున । భద్రంబుగా మద్రపతిమీఁది కుఱికె.
అదిగని ద్రోణజుం 'డటఁ బోకుపోకు । మిదె యున్న వాఁడ నన్నెదిరి పోరాడు;
పోయిన నిన్నెంతఁ బోవనీ.' ననుచు । నాయవనీసురుం డమరేంద్రసుతుని
హరిఁ గపిధ్వజమును నాతపత్రమును । హరుల సారథి మహాహవమున నొంచె.
అట్టిప్రాపున మన యఖిల సైన్యములు । ముట్టడ నేసిన మొగి నింద్రసుతుఁడు
గాండీవ నిర్ముక్త కలితాస్త్రవర్ష । చండిమ ధ్వనులతో సైన్యంబుఁ బొదివి
తేరులఁ జక్కాడి తేజులఁగూల్చి । సారథులను ద్రుంచి చాపముల్ విఱిచి
గుండెల వగిలించి కోలెమ్ము లేర్చి । కండలు భాగించి కాళ్లుఖండించి
ముక్కులు నక్కులు మోములుఁ జెక్కి, । పిక్కలు డొక్కలుఁ బిఱుఁదులు గోసి,
బొమికిడికంబులు రాల్చి, పొట్టలు చీల్చి, । కుమతి నెత్తురులు (?) వాగులు వాఱఁజేసి,
యప్పుడు రెండువే లతిరథ రథుల । నొప్ప వెల్లిడిగాఁగ నుర్వినై ఁగూల్చి,
నీరసారణ్యంబు నెలకొని కాల్చు । ఘోరపావకుఁడనఁ గురుబలంబణఁచె.
కవ్వడిఁగనుఁగొని కలశజుకొడుకు । నవ్వుచు నప్పుడున్నతలీలఁ దాఁకి

శిత శిలీముఖముల జిష్ణుఁబదింట । శత మూర్ణములఁ గంసధ్వంసి నొంచె.
అందుకుఁ బొండుమధ్యముఁడు కోపించి । కుందుచు ఘన దివ్య ఘోరాస్త్రములను
సూతుని వాజులఁ జూర్ణంబు చేసి । యాతని తనువున నైదమ్ములేసె.
ఏసిన గురుసూనుఁ డేడుబాణముల । గాసిల్ల నేసినఁ గడుఁద్రుంచె నతఁడు.
ఈరీతిఁ బోరాడ నెలమి నంశస్తు । లారూఢిగా వచ్చి యార్చి మారొక్కనిరి.
ఆయెడ వారల నమరేంద్రవు త్రుఁ । డా యమునాలికి ననిచిన వెనుకఁ
బటురయంబునఁ గురుప్రభుఁడు తానరద । మటు గదియించి యయ్యర్జునుఁబలికెఁ:
"ఇదియేల చంపెద వీసేనఁ దొడరి? । కదిసి నన్నెఱుఁగవా కారవేశ్వరుని?
మీయన్న యెఱుఁగుఁబో మెఱసి నాలావు. । ఆయెడ నెఱిఁగియు నటవచ్చేఁ గాక.
... ... । కపట జూదంబునఁ గడుమోసపుచ్చి
కుతలంబుఁ బాపి యేగురి వెళ్లఁదోలి । గతిమాలఁజేసి యీ గహనాంతరముల
నాకులు నలములు నటఁ దినఁజేసి । చీకాకు పఱచి యొచ్చెముల నొందింప
మతి మత్స్యపురిని వేమఱు పడ్డపాట్లు । మఱచితిరే నేఁడు మానాధ్యులార!
ఏనోరు వెట్టుక యేయ వచ్చితిరి? । పూని పట్టుక చాలఁ [1] బొంకంబు మెఱసి.
మిమ్మునేవురఁ జంపి మేల్మినాహితుల । వమ్మైన పగదీర్చి వడి మింతు." ననుచు
జలజల క్రీడిపై శరవృష్టి గురియ । నలుకమోమున మందహాసంబు నిగుడఁ
"గప్ప పైఁబడి యక్కెగఱిచిన భంగి । యొప్పారె; నాపాటి యోధవా నీవు!
ఇప్పుడీవాడిన యీమాట లెల్ల । నొప్పార మఱవకుమోరి దురాత్మ!
ఈవు చేసినచేత హృదయంబులోన । నీవు చెప్పకయున్న నేము మఱచితిమె!
అందుకు నేమాయె నవియెల్లఁగాడి । పొందుగా మాననిపుండులైనవియు.
భీము గదాద్భుత పృథులౌషధమున । మామనోవ్యాధులు మతి నివర్తించు.
నీవేల పదరెదు నీతలంపట్లు । కావింప కూఱకే గడచి పోమెడినె!"
అని పెక్కుశరముల నార్చుచుఁ దొడిగి । పనుపడ నేసినఁ బన్నగధ్వజుఁడు
[2] ననదయై యున్నంత నతని సోదరులు । ఘనత నాతని వెనుకకుఁ ద్రోచిపోనుచు
నార్చుచుఁ దాఁకిరి; యంతలోపలను । బేర్చి భీముఁడు వారిపీచంబు లణఁచె.
అగ్నికుండజుఁడంత నా కురుబలము । నాగ్నేయ శరముల నడఁపుచో, వచ్చి
ఖండితారాతి శిఖండి కౌరవుల । ఖండించి నిండించె గౌరవజలధి.

---

1. పంతంబు. 2. నవశుఁడై. (మూ)

అప్పుడు మద్రేశుఁ డలుక దీపించి । యప్పాండవేయ సైన్యావలికపుడు
మించిన తనమూ ర్తి మిఱుమిట్లు గొలుప । ముంచి చేతులుఁ గాళ్లు మొగినాడకుండ
నేయెడఁజూడ నయ్యెడఁదానె యగుచుఁ । బొయక పోరాడి పటురభసమున
నురగసంహతిఁ ద్రుంచు నురగారిభంగి । గిరులను భునువఁగూడు గిరిభేది కరణిఁ
జెనసి లేళ్లను ద్రుంచు సివ్వంగి వగిది । వనములు గాల్చు దావాగ్నిచందమునఁ
జించియు నొంచియు జీవనాశములఁ । ద్రుంచియుఁ ద్రెంచియుఁ దూల నేసినను
బంచత్వమునకోడి పాండవసేన । పంచబంగాళమై పాఱె భూపాల !
అదిచూచి యమసూతి హస్తంబు వీచి । ముదమున సేనల మొగి నిల్వరించి,
తనసహోదరులను దనయాత్మహితులఁ । గనుఁగొని వారితోఁ గరమర్థి ననియె :
" ఆవగా తనయుని నర్కనందనుని । జాపశిక్షకులను సైంధవాదులను
గడతేర్చితిరి నేర్పుకలిమిమై మీరు । పుడమిపై నాకాది భువనంబు లెఱుఁగ.
నాపూన్కి నీ మద్రనరపాల వరుని । నేపునఁ జంపెద నెట్లంటిరేని,
గొనగొని నా తేరు కుడిదిక్కునందుఁ । దనరంగ నకులసాత్యకులు రావలయు ;
నిట సహదేవుండు నీద్రువదజుఁడు । ఘటన నా వామభాగమున రావలయు ;
అసమునఁ గపికేతుఁ డతిశౌర్యమహిమ । యనలార నావెన్క నలమి రావలయు ;
భీముండు సంవర్తభీముని రీతిఁ । ద్రోమ నాముందటఁ బేర్చిరావలయు.
వచ్చిన, రుద్రుండు వడిఁగాచెనేని । యచ్చుగాఁ జంపెద నాశల్యుఁడెంత !
కృప కృతవర్మాహికేతను లాది । చపలు లీతనిఁ గావఁ జాలియున్నారు.
అటుగాన మీరును నాయోధవరులు । ఘటనతో రాకుండఁ గాపాడరండు."

శల్య ధర్మనందనుల ద్వంద్వయుద్ధము

అన నట్లవారు నయ్యమనూతిఁ గూడి । చనుదెంచు నప్పుడు సంరంభవృత్తిఁ
గరి ఘీంకృతులు తురంగముల హేషములు । వరరథధ్వనులు నుర్వరఁ బిక్కటిల్ల
మృగరాజ యుగ్మంబు మెఱసిపోరాడు । తెగువ ధర్మజుఁడు మద్రేశుండుఁ బోర
వారి యుగ్రత చూచి వారువీరనక । పోరాడి రమరు లద్భుతమంది చూడ.
పనివడి యంతలోపలఁ గురురాజు । అనిలజు [1] సింహాంకమగు పతాకమును
వర శరాసనమును వాఁడితూపులను । బరువడిఁ జెండాడెఁ బరసేనలదర,

1. సింహకమటు. (మూ)

అంతఁ గాలోదగ్రుఁడగు రుద్రుచూడ్కిఁ । గుంతి రెండవపట్టి క్రూరుఁడై మండి
విలు గుణధ్వనిచేసి వికటాస్త్రమొకటి । చెలఁగి రారాజు మూర్ఛిల్లఁగా నేసి
సారథిశిర మొక్క శరమునఁ దునుమ । నారథికుని రథహరులు వేవేగఁ
దొలఁగ నీడ్చుకపోయెఁ దొడరి తూరథము ; । కలఁగె మూఁకలు మహాకలకలంబయ్యెఁ
అదిగని గురుసుతుఁ డాదిగాఁ గలుగు । విదితప్రతాప దోర్విక్రమోన్నతులు
అనిలనందనుఁ దాఁకి యంతటఁబోక । యనయంబు మద్రదేశాధీశుఁ గడచి
సమవర్తినుతు నేయ, సరకుగాఁ గొనక । యముపట్టి జగజెట్టి యందఱి గిట్టి
యల మహారథికుల నశ్వసంహతుల । బలములఁ గరులను బహురథంబులను
విలయ శరాగ్నుల వెల్లిడిసేసి, । కలయ నెత్తురువాన కాల్వల ముంచి
యత్యంతకాతిన్యుఁడయి మృదువ్రుడిగి । సత్యవ్రతాపుఁడై సమరంబు సలిపె.
'ఇతని నొంవంగరా దింద్రాదులకును' । 'ఇతనికి గురుశిక్ష యెట్టిదో !' యనఁగ
గమకంబు రెట్టింపఁ గలితోత్సవమున । దమ శంఖములు పూరితంబులు చేసి
యాగ్రహవ్యగ్రులై యకలంకవృత్తి । నిగ్రహగతి మద్రనృపుఁడు ధర్మజుఁడు
పోరాడుచో, సైన్యములు తమలోన । "నీరీతి వీరల నిద్దఱఁజూడ
నేర్పున బలమున నిఖలవ్యూహకృతులఁ । గూర్చి తూఁచినయొక్కకొలఁది యూహింప.
ఐనను శల్యుని నణఁచి ధర్మజుఁడు । ఈనేలయంతయు నేలకపోఁడు.
కాక యీశల్యుఁ డీషనుఁ జంపి లోక । మేకమై కొరవు కియ్యకపోఁడు."
అని పల్కుచోట మద్రాధీశ్వరుండు । తనర ధర్మజుని కోదండంబు ద్రుంచి
శరముల నొప్పింప, సమవర్తినుతుఁడు । వెఱపున మఱియొక్క [1] విలుపూని శల్యు
మున్నాఱు తూపుల మూర్ఛితుఁ జేసి । క్రన్నన [2] వాజుల ఖండించి మించి
సూతుని దేహంబు చూర్ణంబు చేసి । యాతపత్రము కెక్కుమవలీలఁ ద్రుంచె.
కరమాడకున్నట్టి [3] కల్యునిశల్యు । నురవడి నేకీడు నొందునో యనుచు
ద్రాణి యప్పుడువచ్చి తనతేరిమీఁదఁ । ద్రాణమై నిడి యేఁగెఁ ; దదనంతరంబ
భూనాథ, శల్యుండు పోరిలో వికల । మానసుండైన ధర్మజుఁడు పెల్లార్చె;
సేనలు వరసేనఁ జెలఁరేఁగి తఱిమె. । మానక శల్యుండు మఱియంతఁబోక
తెలిసి వేఱొకతేరు తెప్పించి యెక్కి । విలుగొని పటురోష వికృతాస్యుఁడగుచు
గ్రహరాజుపై వచ్చురాహుచందమునఁ । దహతహా గోపాగ్నిఁ దఱిమి యేతెంచి

---

1. చెఱపుని. 2. రాజుల. 3. ఖల్యు. (మూ)

ధర్మజుఁ దాఁకి మద్రకుమావిభుఁడు । చర్మఛేదనవారసంబెయుటయును,
అది గ్రుంచి ధర్మజుఁ డంబకంబొకటి । యుదరమేయుటయు శల్యుఁడు మూర్ఛనొఁ
తరమిడి మతికొంత తడవుకుఁ దెలిసి । వరమార్గణోదగ్ర వర్షంబు గురిసి
యలుకమై ధర్మజు నైదుతూపులను । గలఁచినఁ, గలఁగక కాలునిపట్టి
పటియలుగా నంతఁ బసిఁడి కత్తళము । నఱకె జయోన్నతి నవశరంబులను.
నఱకిన శల్యుఁ డున్నతవిక్రమమునఁ । దఱులక కఠినకత్తళమొప్పఁ దొడిగి
మారుతిజోడు ధర్మజుని కత్తళము । ఘోరంబుగాఁ గ్రుంచి కోయనియార్చె.
ఆర్చి వారలవింట్లు నరదముల్ హరులుఁ । బేర్చి బాణము లేసి పృథివిఁ గూల్చినను,
విరథుఁడై కాంతేయవీరుఁడు వగలఁ । బరితాపమునఁ బొంది బహుచింతనొంది:
"యింకనాకీయాజి నెక్కడిజయము ! । పంకజాక్షుండన్న పలుకేలతప్పు !
ఈతని యేటుల కిట నేమిచెప్ప । నాతత బ్రహ్మాండ మవియకయున్నె !
గెలిచెదననుఁబల్లఁ గేలిమోఁ గల్ల; । గెలువలేఁ డీశల్యుఁ గృత్తివాససుఁడుం.
మానమే తొడవుగా [1] మనుచున్నయట్టి । యేనేల పూనితి నీ రణంబునకు !
సత్యభామాప్రాణసచివుని మాట । సత్యంబుగాక యసత్యమేలగును !
ఐనఁ గానిమ్ము నాయాత్మరోషంబు । ధీనుతగతితోడఁ దివురుచున్నదియు;
ధార్తరాష్ట్రుల యిష్టదైవమైనట్టి । ధూర్తు శల్యునిఁ ద్రుంతు దురములో నిపుడు."
అనియాత్మలోపల నఖిలాండ నిలయు । వనమాలి సద్భక్తవత్సలు శార్ఙ్గి
వేదాంతవేద్యుని [2] విశ్వైకజనకు । నాదినారాయణు నంబుజోదరునిఁ
దారకబ్రహ్మ విస్తారక మూర్తిఁ । గారుణ్యగుణలోలుఁ గల్యాణశీలు
దేవకీనందను దివ్యప్రకాశు । శ్రీవిష్ణుఁ గృష్ణు సుస్థిరముగా నిలిపి
'నరుఁడాజినేయుచో నరుని యగ్రమున । వరశూల హస్తుఁడై వైరిసంఘములఁ
బరిమార్పఁ గంటి నేఁ బార్వతీనాథు । నరుదార నతనికి నంజలి సేతు'
నని యిష్ట దేవతా ప్రార్థన చేసి । యెనయ నమ్మ్రదేశు నేసి నొప్పించి
చాపంబు నుగ్గాడి సారథిఁ దునిమి । తూపులఁ దేరుతుత్తునకలు చేసి
కవచంబు ఖండించి కాండత్రయమున । వివశుఁగా నేసిన, విరథుఁడై నిలిచి
వాలును బలకయు వడిఁ బూనివచ్చి । వాలిక యమునికై వడి నరుదేర,
గరువలినుతుఁడు నగ్గలిక బెగ్గిలక । కరవాలుఁ బలకయు ఖండించివైచె.

---

1. మనినట్టియేను. 2. విశ్వేశ. (మూ)

వైచినఁ జలనంబు వడినాత్మలేక । చూచి వేఱొకగద సారిదిఁ గ్రివ్వచును
వచ్చినఁ, గవ్వడి వరబాణమొకట । గ్రుచ్చి ఖండించి మిక్కుటముగా నార్చె.
అంతఁ గంకటధారియై బీరువోక । పంతంబుతోడ నప్సార్థునిఁ గదియ
నావేళ శైనేయుఁ డది ద్రుంచివైవ । నావలనొకశూల మంకించివొడిచె.

ధర్మజుఁడు శక్తిప్రయోగించి శల్యునిఁ జంపుట.

పొడిచిన నదివెలిపుచ్చి ధర్మజుఁడు । కడుఁ బెక్కుతునియలుగఁ ద్రుంచివైచి
విడువని చలమున వెనుకకుఁ బోక । తడయక వీనితోఁ దడవేల యనుచుఁ
బరమేశ్వరుఁడు మున్ను పాలించినట్టి । సురుచిరంబగుశక్తి సారిది నర్చించి
వేదమంత్రంబుల వినుతు లొనర్చి । యీదటఁ గలితాట్టహాసమీదాని
శత్రుసూదన జయస్థానమీదాని । మృత్యారి పరిభూతి వెలసినదానిఁ
గాలదండాకృతిఁ గైకొన్నదాని । వ్రేలుత్రేతాగ్నుల విధమైనదాని
ఘర్ఘర ఘనఘోష గాఢమీ దాని । నిర్ఘాత నిబిడ సన్నిహితమీదాని
ఘుమ ఘుమాకారమై ఘోషించుదాని । సమవర్తిసూతి హస్తమునఁ గీలించి
రాజులలో ధర్మరాజ నాదేని । యోజ నాతమ్ము లత్యుత్తములేని
దేవిపాంచాలి పతివ్రతయేని । దేవకీసుతుఁడు నాదికక్కుగునేని
కురుబలం బావహింతిగానఁ గల్గుదేని । సితుల సామ్రాజ్యంబు చేకొందునేని
యీదుర్మదాంధుని నీశల్యుఁ బట్టి । యీదివ్యశక్తిచే నిటఁ ద్రుంచువాఁడ."
అనివైచెఁ గాలోరగాకార శక్తిఁ । బనుపడి మనసేన పరసేన లదర.
అది మింట మంటలు నదరంట నంటఁ । ద్రిదశులు భీతిల్ల దిక్కులుర్వెళ్ల
వారిధుల్ కలఁగంగ వసుధ కంపింపఁ । దారలు డుల్ల భూధరములు డొల్ల
[1] శతశత శతకోటి సన్నిభంబగుచు, । నతి కాలకూట కూటాధికంబగుచుఁ
జండ మార్తాండ ప్రచండ దోర్దండ । చండిమ సత్ప్రభా సంభ్రమంబగుచుఁ,
గిన్నర గంధర్వ ఖేచర యక్ష । పన్నగ గుహ్యక భయదంబు నగుచు,
నివ్వుడుచు నమ్మద్రనృపవరు భద్ర । కవచంబుఁ ద్రుంచి యొక్కట నురస్థలము
వ్రక్కలుగాఁజేసి వడిఁదూతి పాతి । తక్కటికాశక్తి పాతాళంబు గాఁడె.

---

1. శతశతాయుత. (మూ)


ఆ శక్తిపాతంబునంచు శల్యుండు । ఆశయ్య పవిఁగ్రుంగు నద్రీంద్రుభంగి
వెడవెడ నూర్గన్ను వెట్టి త్రిమ్మరుచుఁ । బుడమిపై నప్పుడు బొరగిలఁ బడియెఁ.
నదయుఁ డజాతశాత్రవునితోఁ బోరి । కుదిసి పాపము గట్టుకొన్నట్టి తప్పు
వివిధంబునఁ బాయుదీఁకనని తలఁచి । భావజ్ఞుఁడగుఁగాన భక్తియుక్తులను
శిరము ధర్మజుదిక్కు చేతులుచాచి । యిరవొప్ప సాష్టాంగ మెఱిఁగెనో యనఁగ
రతులచేఁ జొక్కిన ప్రాణేశ్వరుండు । సతికుచ యుగళిపై జాఁగెనో యనఁగఁ,
గేలీ వినోదమై క్షితికాంతఁజేరి । యాలింగనము చేసె నర్థితో ననఁగఁ,
గురుకుమారకులెల్లఁ గోరి [1] తోడ్తెచ్చి । పరఁగ శల్యుని యాగపశువు గావించి
కొదలేని ధర్మజు కోపాగ్నిచేతఁ । గదనరంగంబను ఘనకుండమందుఁ
బూర్ణాహుతుల వ్రేల్చిపోయిరో యనఁగ । నర్ణవధ్వని శల్యుఁడణఁగుట చూచి
ధర్మజుఁ డఱనవ్వు దళుకొత్తుచుండ । నర్మిలిఁ దనవారి కప్పుడిట్లనియె :
"జగతి భీష్మద్రోణ సైంధవాదులకు । మగఁటిమి నెక్కుడై మలసిన ఘనుఁడు ;
వీఁడాజిలోపల వెసఁగ్రుంగెఁ గాన । నేఁడువో కురురాజు నిజముగాఁ జచ్చె.
మీసహాయంబున మెఱసె నాకీర్తి ; । వాసవాదులు నన్ను వడిఁ బోలలేరు.
భీమునిచేఁ గురుపృథ్వీశ్వరునిని । భీమాహవమునఁ జంపించెద నిపుడు.
కురుశేష మావాఁతిగొని నన్ను భూమి । పరిపాలనప్రౌఢిఁ బాలింపుఁ " డనిన
విని యెల్ల వారును వెస నుత్సహించి । యనిసేయఁ దొడఁగుచో నపు డేమిచెప్ప
శల్యుఁడీల్గుట యనశ్శల్యమై వగలఁ । గల్యంశభవుఁడు తక్కఁక మూర్ఛనొందె ;
కృపుఁడు వాపోయె ; నాకృతవర్మ శకును । లపుడు దుఃఖించిరి యాసమయమునఁ
జనినాథ, శల్యుని సహజన్ముఁ డొకఁడు । ఘనుఁడు ధర్మజుఁ దాఁకి కడుసంభ్రమమునఁ
దుములంబుగా వచ్చి తూపులు వఱప । సమవర్తినుతుఁడు విచ్చలవిడితోడ
వానిసారథిఁజంపి వాజులఁదునిమి । మానైన యొక దివ్య మార్గణంబునను
మరకతమాణిక్య [2] మకుటాఢ్యమైన । శిరమటు ఖడించి చెలరేగి యార్చె. "
అని సంజయుఁడు చెప్పె నాంబికేయునకు । నని ముని జనమేజయ క్షితిపతికిఁ
జెప్పఁగతిఁ జెప్పఁ జెలఁగి యమ్మ్రోడ । నెప్పాటఁ గథచెల్లె నెఱిఁగింపు మనిన
రాజశేఖరసుత, రాజీవనయన, । తేజోదివాకర జేదీప్యమాన,

---

1. తోడ్తెంచి. 2. మఱఁటోక్క. (మూ)

నరకాసురాంతక, నగధర, కృష్ణ, । మురహర, సర్వేశ, పురుషోత్తమాఖ్య,
ఘనమాని హృద్గేహ కలిత సందోహ । వినుతప్రకాశ, శ్రీవేంకటాధీశ,
భక్తవత్సల, జగత్పావనమూర్తి, । ముక్తిప్రదాయక, మ్రొక్కెదనీకు.
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్ర వర్య
రచితమై శల్యపర్వమున నాశ్వాస । ముచితార్థయుతముగా నొక్కటియయ్యె.

ద్వితీయాశ్వాసము



శ్రీ కలితాకార, చిత్తజ జనక, । కాకోదరాధీశ ఘనభోగ శయన!
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె:
ఆరీతి మద్ర దేశాధీశ్వరుండు । ధారుణి నాతనితమ్ముండుఁ దెగినఁ
గుపితుఁడై కృతవర్మ గోవిందుననుజుఁ । జపలత నొప్పించి చాపంబు ద్రుంచె.
త్రుంచిన మఱియొక్క దొడ్డచాపంబు । మించిన శౌర్యంబు మెఱయంగఁదాల్చి
పోకు పోకిఁక నెందుఁబోయెద వనుచు । వీఁకమై నాతని విల్లు రథంబు
నూతాశ్వ పటలంబుఁ జూర్ణంబుచేయ । నాతఁడేఁ గృపుఁడంత నడ్డంబు వచ్చి
తనతేరిపై నిడి దవ్వులఁ దొలఁగ । మనసేనలటు వాఁతె మండలాధీశ!
అంత నా పార్థివుఁడట వేఁతె తేరు । సంతోషమున నెక్కి సాత్యకిఁదాఁక,
నెడచొచ్చి ధర్మజుఁడేపున నతని । కడిఁది రథాశ్వ సంఘముల ఖండించె.
హరులు నాశంబైన యాదవోత్తముని । గురునందనుఁడు వచ్చి కొనిపోయెఁ దొలఁగ.

శల్యుఁచుట్టము లొక్కమొగి ధర్మజుఁ బొదువుట

అపుడు కృపాచార్యుఁ డాద్రోణసుతుఁడు । నృపులును రాజులు నెమ్మితోఁ గొలువఁ
జారుప్రతాపులు శల్యుఁచుట్టములు । కోరికఁ గోటానకోటులు గొలువ,
సకలకుంజరములు సకలాశ్వములును । బ్రకట కాల్బలములుఁ బ్రముఖులై నడవ,
దానధారల మదదంతిపై నెక్కి । భానుదీప్తులఁ జాలఁ బరిహసింపుచును
గురుతింప నీపెద్దకొడుకు కారవుఁడు । తిరమొప్ప రెండవ దేవేంద్రుఁడనఁగఁ
బఱతెంచి చతురంగ బలములుఁ దాను । నటిముటిఁ బరసేన నంటఁగఁ దాఁకె.
తాఁకినచోట నాధర్మనూనుండు । నాక్రీడియును భీముఁ డాసాత్యకియును
ద్రుపదసంభవులు బంధురసైన్యములును । నిపుణతఁ దాఁకిరి నీకేమిచెప్ప.
తాఁకినఁ గురురాజు తనయాత్మలోన । "వీఁకమై నీక్రీడి వ్రేల్మిడిలోన
సకలసైన్యంబుల సమయింపఁ గలఁడు. । ... ...
ఇవ్వీరుఁ దాఁకఁగ నెవ్వఁడు గలఁడొ! । దవ్వులమనసేన దగిలి పాఱెడిని;

నేనంటినా పగనెఱినింత దెగఁడు ; । మానుగాఁ గృపుఁడంటిమా చొరఁడతఁడు ;
కృతవర్మనంటిమా గీడ్పడినాఁడు; । కృతము సొబలుఁ డిందుఁ గినియంగవెఱచు;
తక్కినవార లుద్ధతి మోహరింపఁ । దక్కుదుమిట, నాకుఁ ద్రాణమైనట్టి
ద్రోణసూతియె కాని తొడరంగ లేఁడు, । నాణెంబుగా'' నని నయమొప్పఁ బలికెఁ:
"గురుపుత్ర, మనసేనకును నాకు దిక్కు । అరసి చూచిన నీవె యన్యులులేరు.
నమ్మితి నే నిన్ను నాసేనఁ గాచి । నెమ్మి రక్షింపు మన్నించియీవేళ.
శల్యుఁ డీల్గినచోట సమరభారంబు । లౌల్యత నీవెకా లలి నాత్మఁ దలఁపు.
కొంతేయవరులను ఖండించి మించి । వింతగా సామ్రాజ్యవృత్తి నాకిమ్ము.''
అనవు డశ్వత్థామ యధిపతిఁ జూచి । ఘనతరశౌర్యంబు గానరాఁ బలికెఁ :
"ఇంతచెప్పఁగ నేల యిభపురాధీశ! । రంతుగా నిట్టిభారము నాదిగాదె!
ఈసేనఁ గావక యేనూఱుకున్న । హాసంబుసేయరే! యఖిలమానవులు.
దేవర యొక్కింత ధృతి చిక్కఁబట్టి । భావించి చూపుఁడేర్పడ'' నంచుఁదొడరెఁ.
అంత నర్జున కీచకాంతకులొక్క । సంతత సంధాన శరవృష్టిచేత
మద్రాధిపతిసేన మాటమాత్రమున । క్షుద్రమై యమపురిఁ జొరఁ జేసిరపుడు.
పగవారి నణఁచిన పాండవసేన । యగణితధ్వనుల మిన్నగల నార్చుటయుఁ
బరవశమై ప్రాణభయమునఁ బొంది । సరనాథ, మనసేన నాల్గుదిక్కులకుఁ
బఱవ విషణ్ణుఁడై పౌరవేశ్వరుఁడు । అజిముఖిఁ బెద్ద శోకాతురుండగుచుఁ
"గొసరక దైవానుకూల్య మెవ్వరికిఁ । బసగలుగును వాఁడెపార్థివేశ్వరుఁడు.
ధరణి నిర్భాగ్యుండు తత్పదబుద్ధి । పరుఁడు కానేర్చునే పరికింపనెందు!
డాఁగొన్న కపటనాటకసూత్రధారి । కైకొని యట వారికర్తయైయుండ
మహియంతటికిని ధర్మజుఁడె రాజగును; । సహజమై తనకపజయమె గాఁబోలు.''
ననుచుఁ జింతాక్రాంతుఁడైయుండె ననిన । విని యాంబికేయుండు వేదనఁబొంది,
"గాంగేయుఁ డాచార్యకర్ణాదిరథులు । సంగరంబున నేఁడు చచ్చినట్లయ్యె;
కడు యోధులఁట మఱి కవ్వడి భీము । లడరంగ జయమేమియరుదు చర్చింప!
హరి భక్తులకు నేలయాపదగలుగు ? । హరి పరాయణులకు నఖిలభూపత్వ
... ... । సిరులు ముప్పిరిగొని చేకూరకున్నె !
అటుగాన హరినొల్లనటువంటిమనకు । నిటువంటి కీడొంద కేటికిమాను !
అరిభంజకంబును నరివినాశకము । హరిభక్తియేగాన హరిభక్తులకును

సరిసమానులులేరు సంజయ, భువిని. । వెరవొప్ప మేల్గీడు వినకపోరాదు
ఘనత నాతగువాతికథచెప్పు" మనిన । నెనయంగ సంజయుఁ డిట్లనిపలికె :
"తనసేనపఱచినఁ దలఁకిరారాజు । కనలి యేనుఁగుడిగ్గి ఘనరథంబెక్కి
యలఘుఁడై సేనల కడ్డంబు వచ్చి । యెలుఁగెత్తి "నినుజూడుఁ డేలపాఱెదరు?
అడవులు కొండలునట నుహోగుహలు । నడరి శాత్రవకోటి కడ్డంబులగునె !
ధీరత ననిలోనఁ దెగి పాఱువాఁడు । ఆరయ యమపురి సరిగాఁపు గాఁడె !
అటుగాకనిల్చిన నాజిఁ జచ్చినను । దటుకున నింద్రపదంబు సిద్ధించు ;
గెలిచిన సతీ-ర్తి గీల్కొ-ను నిందు ! । నెలకొన్న ప్రాణంబు నిత్యంబుగాదు.
లొంచెపు సేనతో గోవింద జిష్ణు । లంచితంబుగ డస్సి యడెయున్న వారు.
మీకేల మగఁటిమి మేలు వోకార్చి । కాకులుగతి ధాత్రిఁ గడవఁ బొఱఁగను !
గెలుతు నసత్యంబు కితవశాత్రవుల । నిలువుండు నడువుండు నెఱిఁ జంపుఁ డరుల."
అని సేనఁ బురికొల్పి యద్రీంద్రునకును । ఘనతఁ జెల్లెలికట్ట కరణియైతాఁకె.
తాఁకిన నప్పుడు ధరకు లంఘించి । కాఁకయై భీముండు గదత్రిప్పి పేర్చి,
"కారవాధములార ! కఠినాత్ములార ! । యీరీతి మృతిగోరియేలవచ్చెదరు ?
నాగద మూడుఁతు నరుఁ జూడుఁడిపుడు । వేగతిఁ బోదుగో యెఱుఁగరు మీరు.
చలవదు నాదృష్టిపలలకుఁ బాసి । తొలఁగుఁడు తొలఁగుఁడు దూరంబుగాను."
అనుచు రోషాభీలుఁడై బొడబంబు । వినరాసు లింకించువడువునఁ దొడఁగి
విసువ కిర్వదిరెండువేల సద్భటులఁ । బొసఁగఁ గురుక్షేత్రమునకు బలిచ్చె.
ఆయెడఁ గరిరథ హయసమూహములు । సాయక తమసేనపైఁ గదియుటయు
గాండీవి లయకాలకాలుఁడై వేర్చి । ఖండించె వ్రేల్మిడి గజసహస్రములు.
సకులానుజన్ముండు సకులుండుఁ గూడి । యొకటియై చంపుచో నొగినేమిచెప్ప

ధృష్టద్యుమ్న సాత్యకులచే సాల్వుఁడేనుఁగుతోఁగూడ మడియుట

నంత సాల్వుఁడు మదహస్తిపై నెక్కి । మంతనంబున మాఱుమలయుచు వచ్చి
కిరుల ఘోటకములఁ గాల్బలంబులను । శరవహ్నిఁ గాల్చుచు శమనజుఁ దాకి
కాంతేయ విభులపైఁ గడిమిచూపుటయు । వింతగా నది చూచి వెసద్రుపదజుఁడు
నవలీల మారొక్కొన్న, నతనిపై హస్తిఁ । [1]గవియించి డీకొల్పి కడఁగితొక్కింప,

1. గవయించి. (మూ)

నతఁ డర్ధమార్గంబునందు వేతగిలి । వితత గుణధ్వని వీఁక మ్రోయించి
హస్తి కుంభస్థలి యటుచూచి వేర్చి । ప్రస్తుతమతి నొక్క చాఅవాతమ్ము
దొడిగి యేసిన, దాని తుండంబు దూఱి । తడయక కుంభమధ్యము ప్రక్కలింప
ఛిద్ర ఘీంకారంబు నేయుచు మగిడి । భద్రగజేంద్రంబు పాఱెఁ ; బొఱుటయు,
నంతఁ బ్రళోపుఁడై యాసాల్వనృపతి । దంతావళంబు నుద్ధతి మరిడించి
ద్రుపద సంభవు దోడుఁగోఁ గదియించి । నిపుణుఁ డాతని తేరు నెఱి నెత్తఁబఱుప
నట్టి యావారణ మది కబళించి । పట్టిన, భీతుఁడై పాంచాలసుతుఁడు
మెట్టిన లగువున మేదిని దూఱి । కట్టిడిజయమేరి గదగొని పాఱె.
అంత నాతని తేరు హయసారథులను । ఎంతయు సాల్వుండు నిభముచే నపుడు
దివికి నెత్తించి వేత్రిప్పించి భూమిఁ । దొవికి వేయించి తాఁ ద్రొక్కించఁ జూచి
కరువలి సుతుఁడు శిఖండి సాత్యకియు । శరవృష్టి గురియుచు సాల్వుఁదాఁకుటయు,
నా సాల్వుఁ డదఅనంబకంబులను । ఓసరింపఁగఁ జేసి యుగ్రుఁడై వేర్చి
సరసతఁ దను విఱుచ్చరులు మెచ్చఁగను । ఉరుతర జ్యాఘోష మొసరించుటయును
పాంచాల సుతుఁడంతఁబాటించి సిగ్గు । మించిన కడిమిమై మెఱయ నేతెంచి
గాంభీర్యమూర్తియై గదవుచ్చి యపుడు । కుంభి కుంభస్థల కూటంబు ద్రోయ,
నదియు ఘీంకార శబ్దావలితోడ । మనమేది గిరిగూలుమాడ్కిఁ గూలుటయు,
నాసమయంబున సచ్యుతానుజుఁడు । నా సాల్వభూపతి నట్టిట్టునాక
శితశిలీముఖముల శిరముఖండింపఁ । బ్రతిలేక మనసేన పాఱెఁ ; బొఱుటయుఁ
దదసంతరంబ యూదవపుంగవుఁడు । చెదరకుండఁగ సేనఁ జయ్యననిలిపె (?)
కృతవర్మ సాత్యకిఁ గేలిమైఁ దాకి । చతురత నాతని చాపంబుద్రుంచె.
త్రుంచిన వేఱొక్క దొడ్డచాపంబు । సంచితగతిఁ దాల్చి యా రథాశ్వములఁ
జావంబు నూతుసిఁ జకార్కుఁడి వైవ । నాపజ్ఞ విరథుఁడై యాకృతవర్మ
శూల మొక్కటి గొని చూచి సాత్యకిని । నోలిమై వైచిన నొగిఁ ద్రుంచెనతఁడు.
త్రుంచి యంతటఁ బోక తోడైన సతసి । గంచు 1 మించుగ నేయఁ గనలి కౌరవుఁడు
పాండుసూనులమీఁదఁ బైఁబడి దోమ । చండమదోద్ధృక్త శరఁరంపరలఁ
బొదివి వారల సైన్య 2 భూరవారాశి । నుదమెల్ల నాభీల మథనంబు చేసె.
అంతఁ బాండవులును సఖిలసేనలును । బంశంబు తీయక పైఁఁడి పోర

---

1. పెంచుగ. 2. బోరి. (మూ)

నా వీరవరుఁడంత నాగ్రహావృత్తి । భూవినుతంబుగఁ బోక తానిల్చి
నుతశక్తి ధర్మజు నూఱింబకములఁ । బ్రతిన మారుతిని డెబ్బది సాయకముల
సహదేవు నెనిమిది శరముల నకులుఁ । దహతహ నాలుగస్త్రములను మఱియుఁ
బొంచాలసుతుని [1] సప్తాంబకంబులను । బొంచాలిసూనులఁ బంచశరముల
సాత్యకి ననూఱు శరములనేసి । యత్యుగ్ర మూర్తియై యార్చి సైన్యములఁ
బగిటఁ బడెంటను బదుమూఁట మూఁట । విదితంబుగా నేసి వెన నంతఁ బోక
నకులానుజుని విల్లు నడిమికిఁ ద్రుంప । వికలుఁడై యతఁ డొక్కవిల్లు సంధించి
పదపడి [2] పోరుచోఁ బాండవసేన । లదయులై శరవృష్టి నాఁగిన, నతఁడు
దృష్టిచలింపక తిరుగుడు వడక । దృష్టినిఁ గరములఁదీనత చూపి,
తనువుల నెత్తురు దట్టమై భువిని । ఘనతఁ బ్రవాహంబుగాఁ బ్రయోగించె.
మన సేన లారీతి మఱి పాండురాజు । తనయుల సేనలఁ దగనొంచుచోట,
ననఘు ధర్మజుమీఁద నప్పుడాశకుని । తనపాటు చూడక తావచ్చి తాఁకి
శరములు వర్షించి శమనజు తేరి । వరహయంబులఁ బట్టి వారకకూల్చి
యవశుఁగా నేయుచో నంతటిలోన । నవనీశ, సహదేవుఁ డడ్డంబు వచ్చి
తన తేరిపై ధర్మతనయుని నునిచి । కొనిపోయె నప్పుడా ఘోరాజి వెడల.
మఱివేఱు తేరు ధర్మజుఁడపుడెక్కి । యతిముఖ్యుఁదాకి ఘోరాస్త్రంబులేయ
శరముల నవి ద్రుంచి సాబలుఁడేచి । యరయంగ ముంచెఁ దోయధిముంచినట్లు.
నకులుఁడు తోడుత నవ్య విక్రముఁడు । శకునిసూనుఁడు వోరె జయకాంక్షమహిమ.
వడినాత్యకియుఁ గృతవర్మయుఁ దొడరి । విడువక పోరిరి విశ్వంబు దలఁక.
ధాగణిఁ గృపుఁడును ద్రౌపదిసుతులుఁ । బోరిరప్పుడు మహాద్భుత శక్తి మెఱసి.
మఱివారిభటులును మనవారిభటులు । నఱిక పోరాడిరి యుర్వీతలేశ !
అమరేంద్రసూనుఁ డట్లాతుములమున । సమరసైన్యము [4] బారినమరుచు వచ్చి
కృపురథాశ్వముల నిష్కృతి నేలఁగూల్చ । నపుడు ద్రోణతనూజుఁ డడ్డంబు వచ్చి
తన తేరిపై నిడి దవ్వుగాఁ బోవఁ ! । గనుఁగొని కౌరవాగ్రజుఁడు రోషించి
రయమున నేనూఱు రథములవారి । భయమేది యయ్యముష్టిపైఁ బనుపఁ,
గనుఁగొని యంత శిఖండి కోపించి । కనుఁగవ నప్పు డగ్నికణములు దొరుఁగఁ
బూని యొక్కనినైన బోరిలో బ్రదికి । పోసీక నిశ్శేషముగా జంపివైవఁ,

· సప్తమార్గణంబుల. 2. పాఱుచో. 3. ద్రుంచె. 4. భారజమరుచు. (మూ)

దఱచైన యుత్పాతతతులు చూచుచును । బఱచెను గురుసేన బహుముఖంబులను.
ఆ నుర్విమిత్తంబు లవి లెక్కగొనక । యాదట సౌబలుం డహి కేతుకనియె :
" ఓసుయోధన, నీకు నొకటిచెప్పెదను । నాసాహసంబును నను జూడు మిపుడు.
మోహరింపుఁడు సేన ముఖమున మీరు. । ఆహవంబున నేను నాపాండుసుతుల
ఖండించి సామ్రాజ్యకలితుఁగా నిన్ను । దండిగానేలింతు ధరణీ యంతయును;
పాలించి యనుపు నీపాదంబులాన; । గాలిమాటలు గావు కనుఁగొను. " మనఁగఁ
బొల్పడినట్టి యాబలు మొగ్గరంబు । వేల్పువట్టినవాని విధమునఁ జూచి,
కడు సంతసిల్లి యగ్గాంధారిసుతుఁడు । తడయక శకునితోఁ దా నిట్టులనియె :
" మున్ను ద్యూతనిమిత్తమున రాజ్యమెల్ల । నెన్నఁగ గెలిచి నాకిచ్చితిగాదె!
మొనసి యాహవరంగమునఁ బొండుసుతులఁ । బెనఁచి యిప్పుడునీదు భీకరాస్త్రములు
పాలుగావించి నిర్భయవృత్తి రాజ్య । మేలింపు మామ, నీకిదివేళ." యనిన
సౌబలుఁ డాహవోత్సాహంబు మీఱఁ । గా బలంబులతోడఁ గడఁగిన, నపుడు
అంతకసుతుఁడు తనంతరంగమున । సంతసంబంది యా సహదేవుఁ జూచి :
"భీతిల్లి పోరాని పెడమొగ్గరంబు । నాతత కాంభోజయవనాశ్వములను
గూడి పెల్లార్చుచు గుణనిస్వనము । నోడక [1]గావించి యొనరఖండింపు."

శకుని సహదేవు లాశ్వికసహాయులై ఘోరంబుగాఁ బోరుట

మనవుఁడు నట్లకాకని మూర్ధ్రిసుతుఁడు । ననఁగున రాగిల్లి మఱి విజృంభించి
తొడరి పోరాడుచోఁ, దుములంబునందుఁ । బడ వచ్చువారును బడియెడువారు,
మల్లయుద్ధంబున గ్రుగ్గెడువారు, । భల్లాయుధంబులఁ బడద్రోయువారుఁ
గరవాలములఁ దలల్ ఖండించువారు । సురియలఁ జెండాడి స్రుక్కించువారు
గదల నెత్తులు వివ్వఁగాఁ గొట్టువారు । పదముల నొండొరుఁ బడఁ దన్నువారు
నొకని గుట్టంబుపై నొకఁ డెక్కువారు । సకలంబుగా నస్థిచయమేర్చువారు
పొడిచి గంట్లను దూరిపోయెడువారు । తొడిఁబడ గుండెలు దొరిఁగించువారు
ముక్కులుఁ జెవులును మొగిఁ ద్రెంచువారు । చక్కగా హయములఁ జంపెడివారు
నీరీతిఁ బోరాడ నిరువాగురసము । ఘోరమై యుండె నెక్కుడు వేర్మితోడ.
అంత సౌబలుతోడ నాసహదేవుఁ । డెంతయుఁ బోరుచో నిటద్రుపదజుఁడు

---

1 రానిచ్చి. (మూ)

తెఱులక కలఁగక తెగువవీడ్వడక । యఱులేని కడఁకతో నప్పుమప్పొంగి
యతుల రౌద్రాకారుఁడై చెలఁగి । ప్రతివీరసేనల బవరక్త శల్య
భూరిమేదోమాంసములుఁ బునుకలును । ధారుణి రాల్చుచు ధరఁ గూల్చుచుండె.
ఆరీతి నుభయ సైన్యంబులవారు । వీరులై ధీరులై వెస నసహాయ
శూరులై క్రూరులై సొరిదిఁ [1]బోరఁగను । ... ...
బొంచాల సుతునొంచి బలియుఁ డాశకుని । యంచిత ద్యుతులతో నట వేగ మరలి
"వేఁడి కొనరాజు వేఁడి నాస్వామి । వేఁడి వేఁడి" యని వెదకుచు రాఁగఁ
జతురత శకునితో సైన్యమిట్లనియె: । "హితమతిఁ గౌరవు నిక్లేల వెదక?
అదెచూడు సేనల [2]నాఁచుచున్నాఁడు; । పొదలి పాండవులతోఁ బోరుచున్నాఁడు;
పోవలసిన నందుఁ బో" మ్మన్నఁ నతఁడు । నావేళ నావిభు నవ్రత్తి చూచి
చోరంగఁజనుదెంచి చెలఁగి యట్లనియె: । "పౌరవేశ్వర, మెండుబలములనెల్లఁ
గరితురంగాదులఁ గడతేర్చినాఁడ. । ధరణి నీవేళల దాఁగక మనము
ప్రాణవంచన లేక [3]పైకొన్నఁగాక । త్రాణఁ బాండవులను ధర గెల్వరాదు."
అనిన సంతోషించి యూకారవుండు । తను గూడుకొని మదోద్దండుఁడై నడవఁ
గోవు గనుఁగొని క్రీడి యిట్లనియె: । "ఆశమా నఁడుగదా యహికేతనుండు!

దుర్యోధనుని పూర్ఖత్వంబుద్దేశించి కృష్ణార్జునులు సంభాషించుట

వెనుఁబాటు మది నరపీనంబు లేక । యనిసేయఁ దివురుచున్నట్లున్న వాఁడు.
వీడుగో మనసైన్య విహతి మధ్యమున । వాఁడిమి వాటించి వచ్చుచున్నాఁడు.
వచ్చుఁగాకేమి నా వాఁడిబాణముల । గ్రుచ్చెదఁ గురుసేన కుంభినిఁ గూల.
ఉడుగక తీవ్రత కోపలేననక । తొడరి రథంబీవు తోలుమీ కృష్ణ!
తివిరి పదేనిమిది దివసంబులయ్యె । వివరించి యరిసేన విసిగితి నఱికి.
పూర్తిసైఁ బోలని పోల్కినున్నదియు (?) । ధార్తరాష్ట్రులసేన తఱుగదేమి యును.
నిచ్చలుఁ బరికింప నిన్ననేటికిని । మచ్చిక మనసేన మహిఁ నెంత యణఁగె.
ఆపగానందనుఁ డనిఁ జన్నపిదప । నీపౌరవుఁడు సంధికిట వచ్చుననుచు
నామదిలోఁ దోఁచె నవి నొల్లఁడయ్యె । నేమనఁ గలదింక నిందిరారమణ!

---

1. బోరుచును. 2. నీఁచు. 3. పోరిన. (మూ)

మున్నాడిలోన భీష్ముని చావుచూచి । యెన్నఁగా భగదత్తుఁడిల్లుట చూచి
యనిలోన సైంధవుఁ డణఁగుటచూచి । గొనకొనియూచాపగురు చావుచూచి
దుశ్శాసనుని చావుతొలఁగకచూచి । దుశ్శీలి కర్ణుండు ద్రుంగుటచూచి
గుడ్డిపాపాత్ముండు గుదియింపఁ డయ్యె, । దొడ్డమూఢుఁడుగదా ! దుర్యోధనుండు.
పోరికిష్టుఁ డదిపూనుట[1]యెన్న । వీరుఁడింతటివాఁడు వెదకినఁ గలఁడె !
తుది నేఁడు శల్యుండుద్రుంగుట చూచి । యిదె వచ్చినాఁడు తానెంతటివాఁడో !
కోరి భీమునిచేతఁ గూలినఁగాక । యూరక తానేల యుర్విపాలిచ్చు !
సారసనేత్ర, నాచండకాండములఁ । ఘోరాజిసేనలఁ గూల్చెద.” ననిన
యాదవతిలకుఁడు నప్పార్థుఁ జూచి । “యీదెస నీమాట లివి నిజంబగుఁ ;
రాయబారము మున్ను రయమునఁనేను । ... ...
విదురుఁడెఱుంగఁగా వేవురెఱుంగఁ । జెదరి నన్ బట్టఁజూచినవాఁడు గాఁడె !
అదిగాక ద్రౌపది నటఁ భంగవఱచి । వదరిలక్ష్మికిఁ బెడఁ బాయంగఁజేసి
యాకలంబులు దిని యలమటఁబొందఁ । బ్రాకటారణ్యంబుపాలు గావించి
విరటుపాఖైంబున వీడ్వడి నవతఁ । బొరసియుండఁగఁజేసి పొరి దండుగూర్చి
యిందువంశేంద్రుల నిట మనవారిఁ । గందఁ జేసినయట్టి కష్టుండు గాఁడె !
వీఁడు భీమునకెంత వీనిసైన్యముల । పోఁడిమి మాయించి పుడమిపైఁ గూల్చు.”
అనిన ధనంజయుఁ డచ్యుతునిమె : । “విను దేవకీపుత్ర, వీనిమార్గంబు ;
మతిచెడి నిన్నవమానించి పట్టఁ । జతురతఁ దలఁచిన శఠుఁడు దుర్జనుఁడు.
పాపికిఁ బాపంబె పథ్యంబుగాక । యేపార నీబుద్ధి హితవుగాఁగొనునె !
కుతలంబునను వీని కొఱకునై వచ్చి । ప్రతిన రాజులు వృథా పాతమై తెగిరి.
జగతి భీష్మద్రోణ సైంధవప్రముఖ । లగణిత పుత్రమిత్రామాత్య సుభట
కరిరథ తురగ సంకలిత యోధులును । సరవిమై ననిలోనఁ జావంగఁ జూచి
మది నొకించుక యనుమానంబు లేక । పదిలుఁడై మఱియును బఱతెంచినాఁడు.
చన మిగిలినవారిఁ జంపించి కాని । తనువు దొఱంగఁడు ధార్తరాష్ట్రుండు.
కురునాశనుండైన కురుకులేశ్వరుని । బలములఁ గడతేర్తుఁ బఱపుము రథము.”
అనవుడు నౌఁగాకయని యచ్యుతుండు । ననిల సంకాశంబు నగు తేరు వఱపఁ
బావక నిభమైన బాణంబు లేసె. । పావని గదపూని పటుతేరు డిగ్గి

---

1. యొల్ల. 2. పాఠమె. (మూ)

కరటి కుంభంబు లొక్కట విదారించి । వరఁగంగ ఘోటకపటలిఁ జెండాడి
రథములుర్వర, గూల్చి రథ్యాళి నొంచి । పృథివిపై భటకోటిపీఁచమణంచి
మఱి వేలసంఖ్యలు మాతంగసమితి । నుఱక చెండాడి మహోగ్రత మెఱసి
కోపించి వాయువుకొడుకు నీసుతుని । దీపిత రథమంతఁ దెగునతోఁ బట్టి
యీడ్చి త్రిప్పుచు దివికెగురవైచినను । ఊడ్చినగతి నతఁడుర్వపైఁ బడియె.
పడిన సంతటిలోనఁ బవనతనూజు । కడరుచు నొక కొందఱాభీముఁడాఁకి
పోరుచో నలవారిఁ బోసిక యతఁడు । కేరుచు జముప్రోలికిని బోవవైచె.
అదిచూచి హతశేషమైన బలంబు । కదుపులు కదుపులై గదియవచ్చుటయు
నేనూఱు రథికుల నేనూఱుకరుల । మానితకాంభోజ మత్తనాజులను
ఎనిమిది వేవుర నిటఁ బదాతులను । బనుగొన నొక్కటఁ బ్రాణముల్ గొనియె.
ఆవేళ నందఱ కనిలాత్మజుండు । కావింప లయకాల కాలుఁడై తోఁచె.
దట్టంపు గుట్టపు దళముతో నంత । నెట్టన కురురాజు నెఱకి సుదర్శనుఁడుఁ
గూడియుండుట చూచి గోపాలుఁడపుడు । క్రీడితోఁ బలికె సత్కీర్తితోఁ బొంగ:
"కవ్వడి, చూచితే కదనరంగమునఁ । గ్రొవ్వి చచ్చిరి వైరికురుకుమారకులు.
ఘోరతమంబుగా గుట్టపు గములుఁ । దేరులుఁ గరులును దెగటాతిపోయె.
భీము నెంచెదరన్నఁ బృథుతరాటోప । కామారిమే గాని గాఁడు మర్త్యుండు.
వేయేల నిను జెప్ప వెస నీకు నాకు । నోయున్న తాత్మక, రయొగి వేఱులేదు.
ఖాండవంబిచ్చి యాఖండలు గెలిచి । గాండీవమగ్నిచేఁ గైకొని మున్ను
పరమేశుతోఁ బోరి పాశుపతాస్త్ర । మరుదారఁ గైకొన్న యాహవశూర!
అల్లదె కంటివే! యహికేతనుండు । తెల్లనిగొడుగున దీపించువాఁడు.
మనమీఁది కినుకతో మార్మలయుచును । ఒనవెట్టుకొని కాచుకున్నాఁడు చూడు.
ఒఱసున్న యసిహోలె నొప్పుచున్నాఁడు । వెఱవఁడు; ఎట్టిదో వీని సాహసము!
తెగిరి వాయుజుచేత ధృతరాష్ట్రసుతులు, । తగవొప్ప సింకనిద్దఱుగాక ధాత్రి.
వీరనఁగా నెంత వీరులఁ జంపి । భూరి సత్కీర్తులు పొందుఁడుమీరు."
అనిన ధనంజయుఁ డచ్యుతు కనియె: । "వినుము భీష్మద్రోణ వీరుల నాజిఁ
జంపితి మీయల్పసైన్య మదెంత? । సొంపార నాపేర్మి చూడుము దేవ!
ఏనూఱు తేరులు నేనూఱు కరులు । నేనూఱు గుట్టంబు లిట రెండువేలు
కాలుబలంబులు గానరా వచ్చి । శూలమై యున్నాఁడు చూచితే! శకుని.

కృతవర్మ గురునుత కృపులు తారేలు । జితులు గాలేరు ; ఆజిని బోరలేరు ;
ఇంతమాత్రపుసేన నేనాజిఁ జంపి । పంతంబు మింతు నీ పాదంబులాన.
తలకొని వీరిని దండించు నపుడు । తెలియరారాజు సంధికి వచ్చునొక్కొ !
ఏకార్యగతియును నిటఁ జూచుకొనెన. । ... ...
దేవకీసందన, తీవ్రవేగమున । నీవేళ నారథ మిటఁ దోలు. "మనుచుఁ
గరువలినుతుఁడును గవలును నడవఁ । గురురాజుఁ దాకి మిక్కుటముగా నేయ,
నెడసొచ్చి శకునియు నిట సుశర్ముండు । నడరి సుదర్శనుఁ [1]డాయనిలజునిఁ,
ద్రైగర్తవీరులుఁ దక్కటివారు । ధీగతిఁ బార్థుని దేవకీసుతుని
జలజల మన నంపచయమున ముంప । [2]నొలసి మండెడు వీతిహోత్రుఁడై నరుఁడు
వచ్చినవారల వమ్మొపోసేక । యచ్చుగా యమపురి కనిపి, వేవేగ
వారిబలంబుల వారినూసులను । వారివారినె కూడ వరుసతో ననిచె.
అంత సౌబలుఁడు మహాప్రతాపమున । నెంతయు సహదేవు నేపుమైఁ దాకె.

ఉలూకుఁడు సహదేవునితోఁ బోరి మడియుట

తాఁకిన-చోటఁ దత్తనయుఁడులూకుఁ । డాఁకొన్నపులివోలె నాక్రమించుటయుఁ,
గొడుకును దానును ఘోరాస్త్రములను । విడుపక సహదేవు వెసనొవ్వనేయఁ,
బదియింట నాతని భంజించి విల్లు । వదలక తెగనేయ, వాడిమిచూచి
శకుని తనూజుఁ డచ్చలము రెట్టింప । వికవిక నవ్వి యవ్వీరునిఁబలికె :
"సహదేవ, మాతండ్రి చండకార్ముకము । సహహస్తుంచినయట్టి హస్తముల్ ద్రుంతు ;
చూచి తప్పించుకో శూరుఁడవైన ; । నేచియుఁ గాదేని యిటఁ బాతిపొమ్ము. "
అని పావకజ్వాలలైన బాణముల । మునుకొని యేయ నిమ్ములమాద్రిసుతుఁడు
అవి తెగవిడివడి యట రాకమున్నె । యసనీశ, యాతని హస్తముల్ ద్రుంచె.
త్రుంచి యంతట సహదేవుండు కినుక(?) । మించి "యులూక, మేల్మేలురా ! నీవు
నాకటి నీమదిలోన నొగి నెంచియుండ । వెకలి నిన్ బాలించు విధి యొక్కటించె.
నిగిడి నన్నేయఁ బూనినయట్టి చేతు । లొగి నేఁడు తెకతేర వోనాడుకొంటి (?)
అట నులూకంబన నాగూబవేర । ఘటనమై నర్తించి కడపట నీవు
గూబజంకెలతోడఁ గుందుచు వచ్చి । గూబవై పోతివి కురురాజునెదుట.

---

1. విజయుండు. 2. కెలసి. (మూ)

వీయుమా యేచేత నేసెద?" వనుచు । దాయ మస్తకమటు ధరణిపైఁ గూల్చెఁ.
తనయుండు దెగుటయుఁ దగసొబలుండు । మునుకొన్న కోపాగ్ని మునిగి లోఁగుంది
కన్నీరు దొరుఁగ నంగంబు వణంక । విన్నపై తనయాత్మ వెచ్చుచు నపుడు
"పాండుతనూజులు భవ్యదోర్దండ । చండప్రతాపులు సహజ విక్రములు
గతమత్సరులు శుభకరులు సత్యాత్ము । లతులితాచారు లాయత కీర్తిధనులు
నైన వీరల జూదమను నెపంబునను । బూని రాజ్యముమోసపుచ్చిన దోష
మదియేలతప్పఁ ? బాయక పుణ్యుఁడైన । విదురుని బుద్ధులు వినవైతి మొదల ;
అడరి నిందలకెల్ల నాధారమైతి ; । కడపటఁ దనకు నిక్కఁడ చావవలసెఁ."
అనియని శోకించి యా సహదేవుఁ । గనుఁగొని పలికె నాగ్రహము రెట్టింప :
"మాద్రీ తనూభవ, మహిఁ నాకుమారు । భద్రమూర్తిని వీరభద్రావతారు
రణమునఁజంపిన రణశూర, నీవు । జుణిఁగిపోవక నిల్చిచూచి పోరాదు ;
పోయెదవో నిన్ను బోనీనుగాని । పాయక ననుదాఁకి బంటవై నిలుము."
అని గుణధ్వని చేసి యూర్చుచుఁ బేర్చి । మునుకొని నారసంబుల మూఁటనేసె.
వీసిన సొబలు నిష్పాననంబు । చేసెఁ దుత్తుమురుగాఁ జిత్రవైఖరిని.
అట వాఁడుఁ గదిసి మహారుద్రగతిని । బటు ఖడ్గ తోమరప్రాసశూలములఁ
బైకొని వైవ నప్పాండవానుజుఁడు । చీకాకుపడ వానిఁ జెక్కివైచుటయుఁ,
గనుఁగొని శకునియుఁ గాలు సేయాడ । కనయంబు నతని బాణాలిచేనొచ్చి
పెదవులు దడుపుచు భీతివాటిల్లి । కుదిసి నెవ్వగల దిక్కులు సూచుచుండె.
ఆ సహదేవుండు నాసమయమున । భాసుర బ్రహ్మాండభాండముల్ వగులఁ
గోపించి తనవింటిగుణము క్రమోయించి । చూపట్టు శరములు సోనగాఁ గురిసి
మర్మ మర్మంబులు మఱి యుచ్చిపాఱ । నుర్మదాంధుని నేసె దొడ్డతూపొకటి.
కాయంబులో గుండెకాయ నాటంగ । నేయుచోఁ బడి లేచి యిఁకఁ జాలుననుచుఁ
దనుగూడి వచ్చిన తనవారుఁ దాను । గనిసి 'తంగెల్లు రేగులుగాఁగఁ' బాతె.
పాటిన నదిచూచి పాండునందనులు । పాఱకుండఁగ వాఁడి బనసడ్డగించి
చంపుచో, గొందులు సందులు దూఱి । తెంపేది 'యిఁక దిక్కుదెసయేది' యనుచుఁ
బాతెడు సొబలుఁ బొండవానుజుఁడు । "తీఱదు పాఱినఁ దిరుగు సొబలుఁడ !
రారాజుమామవై రమణిగాంధారి । కారయఁ దోఁబుట్టువై ధృతరాష్ట్ర
మండలేశ్వరునకు మఱఁదివై యిట్టి । బండంగివై యిట్లు పాఱంగఁ దగునె !

పరఁగంగ నేటికి బలువిడిఁ దొడరు ; । నెటి [1] మాన్పవచ్చునే నీపాలిచావు !
చావక యెక్కడ జరిగెదు చెపుమ ! । వాపిరి నిష్టమైనంబును దలఁపు.
మాయజూదంబున మారాజ్యలక్ష్మిన్ । మాయించినట్టి దుర్మదుఁడవు గావె !
ఉత్తమసాధ్వి యాయువిదఁ బొంచాలి । మొత్తి యీడ్పించిన మూర్ఖుఁగావె !
రారాజుచే వినరాని వాక్యముల । నోరి, యాడించిన యొజ్జవు గావె !
నాఁడు, ఓడినమమ్ము నవ్వి బంట్లన్న । వాఁడవు నాపగవాఁడవు గావె !
ధర్మజుఁ గొలువులోఁ దప్పంగనాడు । కర్మంబు లన్నియుఁ గడతేర్తునేఁడు ;
చూచి పోరాడు నిష్ఠురుఁడ, నీ." వనుచు । నేచి వాలమ్ము లనేకముల్ గురిసెం.
కురిసినఁ గోపించి గుణము ద్రెంపించి । తిరుగక యా సహదేవునొప్పించెఁ.
నొప్పించుటయుఁ జూచి నూఱుబాణములు । తప్పక తొడిగి యాతనిఁ జిక్కువఱచి
యొకట హయంబుల నొకట సారథిని । నొకట శస్త్రాస్త్రంబు లొకటఁ గాపంబు
నొకట రథంబును నొకటఁ గేతువును । నొకట వజ్రాంగియు నుర్విపైఁ గూల్చి
పదిటఁ బండ్రెంటను బగమూఁటమూఁటఁ । బదుల ముప్పదులఁ దప్పని సాయకముల
మర్మ మర్మంబులు మఱి యుచ్చిపాఱ । ధర్మజుతమ్ముఁ డుద్ధతి మీఱి నేసెం.

సహదేవుఁడు శకుని కంత ముత్తరించుట

వీసిన సహదేవు నీక్షించి శకుని । "నాసగి గావచ్చు నని యుంటిఁగాక
చూడుము నీ" వని సునిశితశక్తి । దోఁడికొతని మీఁద నుగ్గుఁడై వైచెం.
వైచిన నదియును వడి సభోవీధి । నేచి మంటలతోడ నేతేరఁ జూచి
'తేరును విల్లును దెగిన నీపాటి । శూరుండవైతివి చూడు మేల్మిలు'
అని యర్ధచంద్రబాణాలిచే దాని । గనెలుగా నేసి యాకసినదుష్టాత్ము
"సారెలనాడు హస్తము లేవి ?" యనుచు । నారూఢి శరముల నవి ద్రుంచివైచి,
చటులత నొకదివ్య సాయకంబునను । నిటలాక్షు కైవడి నిండ గోపించి
వెలయఁ గౌరవుఁడు నిర్విణ్ణుఁడై చూడఁ । గలుషాత్ము సౌబలు కంఠంబుద్రుంచెం.
కృపుఁడు ద్రోణాత్మజ కృతవర్మలపుఁగు । విపరీతగతి వీపు వితిగి నట్లుండఁ
గలసైన్యమెల్లను గలఁగి పాఱఁగను । జలజనాభుఁడు పాంచజన్య మొత్తుటయు
నానినాదముఁగూడ నమరేంద్రసుతుఁడు । తానును దేవదత్తం బొత్తె నపుడు.

---

1. మొకచచ్చునే. (మా)

ఇట్టి శంఖరవంబు లీక్షించి బలము । కుట్టులు వదలఁ, గన్గొని చాలనవ్వి
కాంతేయురథము డగ్గఱఁ బోయి నిలిచి । మంతనంబున వాని మాధవుండనియె :
"నేటి యుద్ధంబిట్లు నెఱయఁ జూచితివె ! । వాటమై నీమనసు పచ్చెనో లేదొ !
దేవ, నేఁడిదె సహదేవునిఁ జూడు । దేవతామూర్తియై దీపించినాఁడు.
ధర్మజ, నీపిన్నతమ్ముని నెన్న । నర్మిలి మర్త్యమాత్రావతారుండె !
కోపగించఁడు గాక కోపించునంత । నేపున నింద్రాదులెనగారు సుమ్ము ;
ఈ సాబలుండన నెంతటివాఁడు ! । వాసిగా సాబలు వాఁడితూపులకు
నితనిఁ జెప్పినచోట నితరులఁ జెప్పఁ । బ్రతి హోల్పరాదు భూపాలాగ్ర గణ్య !
శకుని యీతనిచేతఁ జచ్చుటఁ జేసి । సకలేశ, నేఁడువో సామ్రజ్య మబ్బె.
కావున నోపిర, కడకఁతో ధర్మ । దేవతా మూర్తివి దేవ, నీవర్థి.
ఈ భీముఁ డీనరుఁ డీనకులుండు । శోభనాకార సంస్తుత పరాక్రములు.
వీరు నీవును గూడి వేడ్కతో భూమి । భారంబు డించి నాప్రతిన చెల్లింప
నాచంద్ర తారార్కమై నీమకీర్తి । యేచి లోకంబుల నిట నొప్పఁగాత."
అని యిట్లు శ్రీకృష్ణుఁడభినుతి నేయఁ । దనకేలు మొగిచి యాధర్మజుండనియె :
"ఘనుఁడు తృణంబైనఁ గడఁగి పట్టినను । అనఘాత్మ, మేరుమహా శైలమగును.
అట్టిహేమాద్రి తృణాంతరంబైనఁ (?) । గట్టడ మీయనుగ్రహమునఁ గాదె !
సకల జీవులకును జైతన్యమగుచు । సకల జీవాళి రక్షకమూర్తివగుచుఁ
గలగొని ప్రహ్లాదుఁగాచి, యీ మొన్న । మఱసి మాద్రాపది మానంబుగాచి
తెలివి భూభారంబు దించంగఁ బుట్టి । ... ...
నట్టి సర్వాంతరాత్మకుఁడ వీ వమ్ము । నెట్టన గాచుట నీకెంత పెద్ద !
తోలుబొమ్మలయందుఁ దొడరి సూత్రములు । కీలించి ధైర్యంబు గీల్కొల్పి మమ్ము
జోక నాడించెడి [1] సూత్రధారుఁడవు ; । మాకు దిక్కెవ్వరు మతినీవె కాక ;
కురుశేష మావహింతిగొనఁజేసి భూమి । పరిపాలనప్రౌఢిఁ బాటించు నాకు."
అనియిట్లు పలుకుచో నంతఁ గౌరవుఁడు । మనమారఁ 'దనమేనమామ పాటునకు
నేమాయె !' ననిపల్కి 'యెల్ల పాండవుల । నే మాయచేసెద నిఁక' నంచుఁ గదలి
జనపతి వై రాగ్యసంపన్నుఁడగుచుఁ । దన నిజమూల బాంధవసేనఁగూర్చి
పురిగొల్పి, వారును బోరఁబ్రాణములు । సరకుసేయక క్రీడి సద్వృత్తుఁ దొడరి

---

1. సూత్రావధాని. (మూ)

యవని నాతని సాయకావలిచేతఁ । గవగూడి పోయిరి కాలునిపురికి.
పోయినఁ దానొల్లఁబోయి కౌరవుఁడు । పాయక [1] వెలవెలపాటును బొంది
హీనుఁడై విహ్వల హృదయ వికల్ప । దీనుఁడై డెసచెడి దిగ్భ్రమ మీఱఁ
బెదవులు డుపుచు బిమ్మిటిగొనుచుఁ । బిదపఁ దాఁ దనపేరుఁ బెంపును విడిచి
మానమే తొడవుగా మహిమించినట్టి । సూనృతమటు డిఁచి శూరతవిడిచి
నురిఁగిపోయెదనని చుఱుకనిబుద్ధి । వెఱవేరి మార్గంబు వెదకుచు నుండె."
అనుటయు ధృతరాష్ట్రుఁడనియె సంజయుఁ : । "మనసేనలందఱు మ్రందిపోవంగఁ
బాండవులకు నెంత బలముండె నపుడు ? । ఒండొండ వివరించి యొగిఁజెప్పు." మనిన
"నిరువేలురథములు, నిభములేడున్నూఱు, । వెరవాఱఁగా నైదువేల గుఱ్ఱములు,
పదివేలు నిజయోధ భటవీరవరులు । ముదమునఁ గొంతేయ మొనసుంట చూచి
కొంచెపుఁ దనమూఁక గుమురునుజూచి । వంచన నృపతి యుర్వరనుండ వెఱచి
వలనొప్ప నప్పుడెవ్వరుఁ గానకుండ । నలయుచు నటు గదాహస్తుఁడై తొలఁగె.
వీమనిచెప్పుదు నిభపురాధీశ ! । యీమహాదైన్యంబు నట దైవమెఱుఁగు.
[2] కొలువనేకాదశా క్షౌహిణీబలము । గలుగు మహారాజు కౌరవేశ్వరుఁడు
ఎల్లవి గోల్పోయి యేకాంగియగుచు । నెల్లగాఁ దనవెంట నెవ్వరులేక
యీ యున్న చోటికి ననతిదూరముగఁ । బోయి యుత్తరమైన పూర్వభాగమున
నున్న హ్రదంబున నొగి దాఁగియుండ । విన్నవై చనుచును, "విదురవాక్యములు
వినని పాపంబున వెన నిట్టికీడు । గనుఁగొంటిఁ గంటనక్కట ! మోసమయ్యె.
మునుకొని యంతయు మొదలఁగృష్ణుండు । పొనరంగ బోధించి బుద్ధిగాఁజెప్పి
'యైదూళ్లుచాలు వారన్నదమ్ములకు । నీదెస నాకుఁగా ని' మ్మన్న శౌరిఁ
గృష్ణు జనార్దనుఁ గేశవు శార్ఙ్గి । జిష్ణు నారాయణుఁ జేపట్టు వట్టి
చెఱఁ బెట్టఁదలఁచితి ; క్షితిపులభంగ । వఱచితి నా పాపఫలమెల్లఁగంటి.
దేవతాత్ములు గుంతిదేవి గర్భమున । నావిర్భవించిన యమ్మహాత్ములను
ఇడుమలఁ బెట్టిన యీ జన్మమునకుఁ । గడమలే కివియెల్ల గనుఁగొనవలసె.
మాయజూదంబున మహియెల్ల గెలిచి । 'ఛీ' యని నాసరిక్షితిపులు నవ్వ
నువిదఁ బతివ్రత నత్తమసాధ్వి । నవమానపఱచిన, నది పుత్రమిత్ర

---

1. వెలువెల్ల 2. సులభుఁడే. (మూ)

సహితంబు రణభూమిఁ జావ నా పాలి । విహిత విధాత యివ్విధిఁ [1] దెచ్చిపెట్టెఁ." నని తలపోయుచు నధికశీఘ్రమునఁ । జనునెడ, నటఁ బారి సమ[2]రుచు వేగ రారాజుచొప్పున రథిసుహారథులు । భేరీ మృదంగాది భీకరధ్వనుల భీమసూ్రదేయులు పృథివి గంపింప । నామేటిసైన్యంబు లతులమై నడవ హరికేతనంబును హరిసారథియును । హరిదశ్వములును నగ్నిరథంబు హరిమయాలంకార మది తేజరిల్ల । హరికుమారుఁడు పురహరుని చందమున నొప్పారి రణభూమి నగ్రుఁడై నడవ, । నప్పుడు హతశేషు లవనిపై నడఁగఁ, గృతవర్మ గురుపుత్రకృపులు మువ్వురును । హతులుగాకేఁగిరి; యాసమయమున ననుజూచి పాంచాల నందనుఁ డవ్వసు । "[3]చనవేల సాత్యకి, సంజయుఁబట్టు? వీఁడేమిసేయును? వీఁడవధ్యుండు; । వీఁడు పాపంబుగావింపఁ డెన్నఁడును; విత గుణోన్నత విమలమానసుఁడు । బ్రతికి యెక్కడనున్న భయమేమిమనకు? వినుతవిక్రమశాలి, వీనిఁబోనిమ్ము." । అనవుడు శైనేయుఁ డమ్మాట వినక "విధిఁ దెచ్చి నాచేత వీనినర్పించె; । వధియింతు నిప్పుడవశ్యంబు." ననుచు వేసరి చాలెత్తి వ్రేయఁజూచుటయు, । నాసమయంబున ననఘుండు ఘనుఁడు సాత్యకి తేయుఁడు సన్నిధి యగుచు । "సాత్యకి, యీతనిఁ జంపంగవలదు; విద్వేషియగు నైన వీని నీక్షణమె । మద్వచనార్థమై మన్నింపు." మనిన నమ్మునీశ్వరునకు నంజలి చేసి । సమ్మదంబున నన్ను జయ్యన విడిచి, "పొమ్ము సంజయ, కాచిపుచ్చితి నిన్ను । నిమ్మైనచోటికి నేఁగి వర్తింపు." మనుటయు మునినాథుకప్పుడు మ్రొక్కి । యనుమతి వడసితి నరిగె నమ్మౌని. అంతనే గురువిభుఁ డరిగినజాడ । పొంత నట్టుకపోయి భూపాలవరుని మడుఁగు చక్కటిఁగాంచి మఱి దుఃఖముందఁ, । బుడమిజేఁడును బొప్పుహూరంబు నించి నను జక్కఁజూడక నలిఁదూల, విభుఁడ । గని యేను నేడ్చుచుఁ గడుశోకవృత్తి నెల్లనఁ బతితోడ నంటి నప్పాట: । "మెల్లనఁ బోరానిమృత్యువు దప్పి వచ్చితి నమ్మహావ్యాసుల కృపను; । ఇచ్చట నుండరా దీక నేటిఁ బ్రతుకు!" అని యేనుడెప్పిన నహికేతనుండు । [4]పనవుచు ననుజూచి పలికె నిట్లనుచు: "మనయందు సంజయు, మఱి యెవ్వరైన । వినిపింపు చావని వీరులు గలరె!" అనినఁ గౌరవునకు ననఘు! యిట్లంటి: । "మనికితమది యేల మనవారిలోన

1. పెట్టఁదెచ్చి-తని. 2. రుచి. 3. చనఁడేల. 4. పనుపుము. (మూ)

బ్రదికెఁ నశ్వత్థామ బ్రదికెఁ గృపుండు । బ్రదికెను గృతవర్మ పతి, వీరుదక్కఁ
బనుగొన నెవ్వరు బ్రతుకుటలేదు. ” । అని విన్నవించిన నడలుచు విభుఁడు
నాకంధరంబున నలి హస్తమూఁది । యాకులత్వంబున నడలుచుఁ జూచి

దుర్యోధనుఁడు ద్వైపాయనంబను మడువున డాఁగుట

నీకడ కనుపుచు నృపుఁ డిట్టులనియె : । “ ఏకాంగినైతి నింకేమి సేయుదును !
మందుకైనను మాఱు మానిసి లేక । ప్రుండె నాసైన్యంబు మాటమాత్రమున.
పాండుసూనులు ధర్మవరులు గావునను । బొండిత్య మేర్పడ బంధులుఁ దారు
బ్రదికినా ; రిట వారిబారికిఁ దప్పి । బ్రది[1]కితి నాపాలిభాగ్యంబు గాదె !
ఇదె నాకు రాజ్యంబు ; నింతియె చాలు ; । [2] బ్రదుకు కన్నను బుణ్యఫలములు గలవె!
వుడమియెల్లను ధర్మభూవరుఁ జెందె । వడిఁ జెడ్డ మీఁద నవ్వారలు నాకుఁ
బొలుపుగా నొకగొంత భూమిచ్చిరేని । కలసియుండుట నాకుఁ గడుహీనవృత్తి.
చిక్కి యెంతయుమ్రగ్గి సిగ్గువోవిడిచి । కుక్కినఁ గుడుచునే కొఱగాని కూడు !
కొడుకులు తమ్ములుఁ గురుకులంబెల్ల । నడఁగిరి నాకొఱకై రణంబునను.
అట్టివారల చావులన్నియుఁ జూచి । కట్టిఁడినస్థిరకాయంబు నమ్మి
వారిచ్చు సామ్రాజ్య వైభవం బొల్ల ; । వారిమధ్యంబున వసతిసేసెదను.
ఈ మడుఁగందు నే నిటు డాఁగియుండి । యీమీఁద నొండెడకరిగి నానొప్పి
తీర్చెద నాపగదీర్చెద.” ననుచుఁ । బేర్చి యమ్మడుఁగు తాఁబెంపేది చొచ్చె.
అది యెట్టిదంటివా యాదికాలమున । ముదమున నతఁడొక్క మునివనంబునను
బరమేశ్వరుని గూర్చి బహుతర తపము । చిరనిష్ఠతోఁ జేయ శివుఁడంత మెచ్చి
ప్రత్యక్షమై నిల్చి వలికెఁ గారవుని : । “ అత్యుత్తమోత్తమ, యరుదీతపంబు ;
ఏలచేసెదవు ? నీ వేమి కోరెదవు ? । వాలాయ మిచ్చెద వలసినదడుగు. ”
అనవుడు మ్రుకుళిత హస్తుఁడై శివునిఁ । గనుఁగొని పలికె నకృతవేశ్వరుఁడు :
“ ఈశ్వర, దేవ, సర్వేశ్వర, యభవ, । శాశ్వత, భవహర, సచ్చిదానంద,
మోక్షప్రదాయక, మూర్తిత్రయైక, । సాక్షాత్పరంజ్యోతి, సత్య, సత్యాత్మ,
నీలకంధర, కృపానిధి, దేవదేవ, । యీలకింపవె ! యొక్కటడిగెద మిమ్ము.
పరికింప నాకరస్పర్శ మాత్రమునఁ । బరునవేదియుఁ గల్గఁ బాలింపు మొకటి.

---

1. కిన. 2. బ్రదుకకున్నను. (మూ)

ఒకటి నే నిముమ పాటొందిన వేళఁ । బ్రకటించి జలములోపలఁ జొచ్చుమాత్ర
నదిగట్టియై బలమై యభేద్యముగు । నదనమై, నీటిలో జపియించునంతఁ
గదనరంగంబునఁ గడచన్నయట్టి । విదిత ప్రతాపులు వెన మహాయోధ
చతురంగ బలము లచ్చటఁ దొంటియట్ల । చతురత బ్రదికెడు సామర్థ్య మిమ్ము.
జపము సమాప్తమై సరిఁ జెల్లదేని । యపజయం బి. " మ్మన్న, నభవుఁ డీశ్వరుఁడ
నవ్వి : " యీ యపజయోన్నతి వేడితేల ? । చివ్వన నీతలంచిన దిది గాదు,
డాఁగొన్న కపట నాటక సూత్రధారి । యాకృష్ణు మాయ నీవాడితి గాక ;
నీ వశమాయిది ! నీకోగిసట్ల । గావింతు " ననిపల్కి గౌరీశుఁడరిగెఁ.
కాన నవ్వర మట్లు గన్నవాఁడగుట । నో నరనాథ, యీ యుదకమధ్యమునఁ
దన మంత్ర సామర్థ్యతతిఁజేసి రాజు । వనములుస్తంభింప వారక చేసి
యుదకంబులోఁజొచ్చి యుండెఁబెల్లుగను. । తదనంతరంబ రథ్యంబులు [1] నడవఁ
బరితాప మొనరింప బహుశస్త్రహత । లరుదుగాఁ దమమేనులందు దీపింపఁ
బుడమిశుఁగానక బుద్ధిలో వేగ । నడలుచుఁ గృతవర్మ యీ చార్య మఱఁది
యాచార్య పుత్రుండు నట వచ్చుచుండి । చూచి నాదగ్గఱ సొరిది నేతెంచి
నను గాఁగిలింపుచు నాతోడ ననిరి : । " జనపతి యెటఁబోయె నంగరక్షలని ?
ఎవ్విధి బ్రతికితి వీశ్వరుకృపను ? । మవ్వమై చెప్పవే ! మహిపతివార్త. "
అనవుడు వారలకంటినే వేగ : । " వినరయ్య విధిదప్పి వివశుఁడై వచ్చి
కురుపతి యీనీటఁ గ్రుంకి యున్నాఁడు ; । కొఱగానివిధి యింత కుందించె. " ననఁ
విని వారు శోకాబ్ధివీచుల మునిఁగి । మనమున రణభీతి మల్లడి గొనఁగ :
" వనజనేత్రాప్త దేవాంశులచేత । వనజారికులునకు వచ్చె నీపాటు.
అనినేము బ్రతికిన యవ్విధంబెల్ల । నెనయ రాజెఱుఁగునో యెఱుఁగడో కాక.
సమరంబులోన నిస్త్రాణుఁడై విభుఁడు । మముఁబాసి యెంటిమై మడుఁగు కేతెంచె.
కాక మా పొదినున్నఁ గారవేశునకు । నీ కష్టవర్తన మేలావహించు ? "
అని యని తలపోయ, నంతఁ బాండవులు । వెనుకొని రారాజు వెదకుచు వచ్చి
యచ్చేరువను దోచునంత, భీతిల్లి । యిచ్చట మనయున్కి హితముగాదనుచు
నను గృపాచార్యుఁ డున్నత రథంబునను । నునిచి శీఘ్రత నట నుండక తలఁగి

1. నుదక – పరిణామ మొనరించి (మూ)

పాది గొన్న వేఱొక్క భూదవెరువునను । జెదరక తిరుగుచో, శిబిరంబునందు
నంతఃపురాంగన లందఱుఁ గూడి । యంతఁ గుందంగ, నడియుయుత్సుండు
శోకానలంబున సొరిది వ్రేగునను । "భీకరబలులగు భీష్మాది యోధ
కురువీరు లందఱు ఘోరాజిఁ బడిరి । తొరలి దుర్యోధను సుర్మితి కతన.
ఆ మేటియగు పాండవావలి మహిమ । నేమని వాక్రుచ్చి యిటఁ జెప్పనచ్చు!
ఈవనితలఁ గొని యిభపురంబునకుఁ । బోవుట నాకిది బుద్ధియుఁ దగవు.
గోరి యేకాదశాక్షోహిణీ [1] భర్త । కూరిమి మన్నించు కోమలిజనము
కిప్పాటు వాటిల్లెనే!" యంచుఁ గలఁకి । యప్పుడు తనరథం బల్లన డిగ్గి
దామోదరునకును ధర్మరాజునకు । సోమించి యవ్వార్త సూచించుటయును
ధర్మజుఁడప్పుడు దాఁ గృష్ణుమోము । నర్మిలిఁ జూచిన ననుమతించుటయు
నా వైశ్యసుతుఁ బాండవాగ్రణి యిట్లు । భావింప నిది లెస్సపనియని మెచ్చి
యాలింగనము చేసి యట "నోయుయుత్సు! । యేల నీకుపమానమెవ్వరు లేరు;
అదియె కావింపు మీ" వని వీడుకొలుప । నుదిలోనఁ బొంగి నెమ్మది రథంబెక్కి
యా పుణ్యకాంతల సావరిజనుల । నాప్రొద్దెయింతయు నాయుయుత్సుండు
గొని కరివురికేగి కురురాజు నగరి । కనిపి యవ్విదురుతో నప్పుడిట్లనియె:
"ఆ మద్రపతియును నాసోబరుఁడుఁ । బ్రాణమిడి రణమునఁ బడినఁ, గౌరవుఁడు
తనమాన మటుడించి తనచేసు డించి । తన కార్య మటుడించి దారలడించి
తా నొక్కరుఁడు గదాధారియై పాఱె. । నేను ధర్మజకృష్ణు లీభంగిఁ బనుప
వచ్చితి నీభూపసనితలఁ గొంచు । నచ్చుగా." నని చెప్ప నవ్విదురుండు
మతి ననాగత వర్తమానంబు దెలిసి । "హితకార్య మెనరించుటిది లెస్సయయ్యె;
ఈ నిర్ణయము పతి కెటిఁగించ వలదు; । తానె సంజయుచేతఁ దగ వినుఁగాని;
మనము చెప్పఁగనేల మతి శోక మేల । వసట నీవార్త లెవ్వరుఁ జెప్పవలదు"
అని సమయము చేసి యా నగరికిని । నెరయంగఁ బలుగావులిడి యుండెఁ. నంత
నక్కడ శిబిరంబునందు సైనికుల । నిక్కునదంబును నింగితోరాయు
నార్పులుఁ గరితురగావళి రవళి । దర్పంబులును బోయి దైన్యంబు పఱవ
సవడియే లేక నిశ్శబ్దమైయుండె । నవనీశ, యిట్టిదేమని చెప్పవచ్చు!"
అనవిని ధృతరాష్ట్రుఁడప్పు డిట్లనియె: । "విను మనఁనేన లివిధ్వమైన వెనుక

---

1. బలము. (మూ)

నిలవతి మీర లింకేమి చేసితిరి ? । తలఁకెద సంజయ, తగఁ జెప్పు. " మనిన
మనుజేశుఁ జూచి యేమఱు [1] కంతలోనఁ । బనివడి సూతసంభవుఁ డిట్టులనియెఁ:
" జననాథ, పాండవ జగదీశులపుఁ । బెనుకొని రారాజు వెదకుచు రాఁగ,
ఘనమైన సేనల కలకలార్భటులు । విని కృపాచార్యాది వీరులు వెఱచి
నను గొంచువేగ నున్నతి నొక్కఁ డెడకుఁ । జని యున్నయంత, నజాతశత్రుండు
సారిదిమై సేనల సోమవంశజుని । నరసి కానక మనహతశేషవరుల
ననుకంపఁ గనుఁగొని, యపుడాదరించి । చెనకువతోఁదన శిబిరంబుకరిగె.
అసమయంబున నవనీశ, యేము । నాసుయోధనుఁడున్నయటకు నేగితిమి.

కృపకృతవర్మాశ్వత్థామలు దుర్యోధనునిగని సంభాషించుట

గొనకొని రథులు ముగ్గురు నొక్కఁ బెట్టు । తనరంగఁ దమరాకతగ నెఱిఁగించి
" మముఁ జూడు విచ్చేయు మండలాధీశ ! । సమరంబు సేయంగ శంక యేమిటికి ?
అడరంగఁ గృష్ణుని నాపాండుసుతుల । నెడపక గెలిచి నీకిత్తుము జయము.
కాదేని వారిచేఁ గణఁగి చచ్చినను । ఆదట నాక సౌఖ్యములు సిద్ధించు.
అటుగాక యీరీతి నణఁగినఁ గీర్తి । విటతాట మగుఁగాక విజయంబుగలదె !
వెడలుము రాజేంద్ర ! విమలభోగేంద్ర ! । వెడలుము శూరత విడువకు. " మనిన
వలదని రారాజు వారికిట్లనియె: । " బలము చాలదు నీటఁ బడియున్నవాఁడ ;
వీరతవిఫలమై విను నేఁడిదే మొ । శూరత ననిసేయఁ జొరదు నామనసు ;
అటు మీరు నిస్త్రాణులై యున్నవారు ; । నటుతరంబుగ నెల్లి బవరంబు సేసి
[2] తూఁటరి వైరులఁ ద్రుంతము గాని । నేట మాత్రము మాని నిలుఁడు పొం" డనిన
ఆ వాక్యములు విని యాచార్యసుతుఁడు । " భూవర, యీ వేదబుద్ధి యేమిటికి ?
విను నాప్రతిజ్ఞ యవ్వీరకాంతేయ । జనపతులాది పాంచాలుర నెల్ల
[3] ఖండనోద్దండతఁ గడికండలుగను । జెండాడి బహుభూతసిద్ధులఁ దనిపి,
యస్త్ర దేవతలకు నాదిశక్తికిని । బ్రస్తుత గతి నేఁడ బలియిచ్చువాఁడ ;
ఎలమి మీజనకున కీటమీఁదఁ బ్రియము । లలరించి కాని నాయసి యొరఁజెట్ట. "
అని ద్రౌణి భాషించు నా సమయమున । విని భీమసేనుని వేటకాండ్రపుడు
అరయ నరణ్యంబునందు వేటాడి । యురు మాంసభారంబు లూని వ్రేఁగునను

---

1. నంత. 2. తూటారి. 3. ఖండనోద్దండ విఖండఖండలుగ. (మూ)

నీరువట్టున డస్సి నిలిచి యమ్మడుఁగు । చేరి యూనీళ్లు దోసిట నిడి త్రావి,
యే తేరఁగా మున్న యిట ధర్మసుతుఁడు । [1] నాతీరు నొకబోయ కానతియిచ్చె :
" నోరి కిరాతుఁడ, యురగకేతనుఁడు । ఏరీతి నెక్కడికేఁగెనో యరసి
చెప్పుము వాఁడున్నసీమ మా " కనిన । నప్పుడ యాబోయ యనిలనందనునిఁ
[2]గాంచి కొల్చు నాలుబ్ధకులలోనివాఁడు । అనయంబు గావున నావేటకాండ్ర
కెదురుగాఁ జని వారికెఱిఁగించుటయును । మదిలోన వారల మ్మడువుతీరమునఁ
' గృపుఁడు ద్రోణజుఁడును గృతవర్మ యుండి ; । రపుడు దుర్యోధనుఁ డందుండఁ బోలు;
సదియె తప్పదు మనయధిపుకీవార్త । పదఁడు చెప్పదము సంపదలిచ్చు. ' ననుచు
మాంసభారంబు లిమ్ములఁ బాఱవైచి । హంసధ్వజుని భీము నంతటఁ గాంచి
కురుపతియున్నట్టి గుర్తెల్లఁ జెప్పఁ, । [3] బరికించి వారికిఁ బసదనం బిచ్చి
వారిఁ దోడ్కొనివచ్చి వడి ధర్మసుతుని । వారక కనిపింప వారలిట్లనిరి :
" అవధారు దేవ, మేమధికదాహమునఁ । గవియుచు నొకతటాకమునీరు త్రావ
నాచుట్టునను గృపుఁ డాచార్యసుతుఁడు । వాచకాకృతి (?) కృతవర్మ నంజయులు
నున్నారు ; వినుము నుయోధనుఁ డందు । నున్నాఁడు తప్ప దో యుర్వీశ తిలక !
సరవితో నొకవిశేషంబు చెప్పెదము । వెరవుతో నరనాథ, వినఁ జిత్తగింపు.
కులిశ తోమర హల కుంభాంబుజాత । జలచరోత్పల ఛత్ర శంఖ చక్రములు
గలపాదములచొప్పు గంటిమి దేవ ! । కొలఁదికిమీఱి నకొ్కలని దగ్గఱను.
అంకె వైశంపాయ నాఖ్యహ్రదమునఁ । గ్రుంకియున్నాఁ డిందుకుల సార్వభౌమ !
నీచిత్త. " మనుటయు నృపుఁడు వారలకు । రాచయోగ్యంబులు రవణంబులిచ్చి
యా వార్త హరికిని ననుజన్ములకును । మోవంగ నేకాంతమున నెఱిఁగించి,
భీకర ప్రస్థానభేరివేయించి । యేకమై కాహళు లిరువంక మ్రోయ
వారణంబులతోడ వాజులతోడఁ । దేరులతోడను దీవ్రత మీఱఁ
గదలిరా, నప్పుడా కలకల ధ్వనుల । నదటుమై విని ద్రౌణియూచిగా రథులు
కారవేశ్వరునకుఁ గణఁక నిట్లనిరి : । " వీరె వచ్చిరి పాండవేయులు దేవ !
అలఘు విక్రమకేళి నసికిఁ బోవలయు, । జలములు వెలువడి చనుదెమ్ము వెలికి.
వెఱవకు పోరుట వీరధర్మంబు । వెఱచిన మమ్మంపు వేగ నొండెడకు.
వఱలి మీ చిత్తము వచ్చిన వేళ । మఱి వచ్చెదముగాని మాకానతిమ్ము ;

---

1. రీతి. 2. గొనకొని 3. భీముఁడు కర్తఅధ్యాహార్యము. (మూ)

అచ్చలంబున వారలటు వచ్చి." రనిన । మచ్చికతోడ నమ్మానాథ్యుఁ డనియె:
"ఈవేళ వలవదు; ఎలమి నిచ్చటికి । భూవరు లాధర్మపుత్త్రులు వచ్చి
పోయెద; రా పాండుపుత్రులు దిరిగి । పోయినఁ జనుదెండు ప్రొద్దుపో నిచ్చి.
వారు పోయెదరింక వారణపురికి । వారక; కాదేని వచ్చి రేనియును
నను నిప్పు డాయింద్రునకుఁ జేరరాదు, । చనుఁడు మీ." రనిన సచ్చటువారువాసి
యరిగి దూరము పోయి యు౦ కౌరవునకు । నరుదార నెట్లొకో యని నగఁ బొంది
తల పోయుచుండ, [1] నత్తజి నేను వారి । యలరిన రథముపై నట వేగ డిగ్గి
పొంచి యమ్మఁడుఁ గున్నపొంతకు వచ్చి । యంచితగతి డాఁగి యట్లున్న వేళ,
పాండవు లత్యంత బలములుఁ దారు । భండనోద్ధగ్రులై బంధులు హితులు
ననుజులుఁ దనయులు నాప్తులు సఖులు । గొనకొని యిరుఁ గెలంకులఁ గొల్చిరాఁగ
నోలి సుయోధనుఁ గేలి సేయుచును, । ఆలోన ధర్మజుఁ డటఁ జేరవచ్చి
భీమార్జునులఁ జూచి పృథుతరాటోప । భీమసాహస దౌర్ధ బృందంబుఁ జూచి,
యతి రథులను జూచి హస్త్యశ్వసుభట । విత త వర్గముఁ జూచి వెసఁ ద్రౌపదేయ
పాంచాలురను జూచి పలికె: "నితండు । పంచాస్య సన్నిభ పటు పరాక్రముఁడు;
వాఁడిమి నూఱక వచ్చినవాఁడు । గాఁడు; ఏమెంచి యిక్కడ వచ్చినాఁడొ
ఈ మహావీరుఁ డిక్లేల యీ యున్కి? । ఏమియు నెఱుఁగరా దీతని మతము.
ఎఱిగియు నెఱుఁగని యితరులమాడ్కి । నెఱుఁగమితోఁ గూడి యేమరఁ గాదు.
పదిలమైయుండుఁ డీపట్టున మీరు । మొదలఁ జక్రాకారముగఁ గాలుబలము,
నావెన్క సశ్వంబు లావెన్కఁ గరులు । నావెన్క సతిరథు లట మహారథులు
సందుకుఁ దిరిగిరా నట మీఁద వీర । బృందంబు నెంతయుఁ బ్రిదులంగ నీక
యీ రీతి నుండఁగా నెంతకుఁ దెగునొ । యీరయ మనభాగ్య మది యెవ్వఁడెఱుఁగు?
వాఁడు మాయోపాయ వరమంత్రములను । వాఁడిమి మెఱసినవాఁ డొనొ కాఁడొ!
కోరిక మానమె కూడైన వాని । బారి కెచ్చరికతోఁ బదిలమై నిలుఁడు."
అని చెప్పి వారల నట్లుండఁ జేసి । యనఘుఁ డాధర్మజుఁ డాసమయమున
నీరసంబెసఁగ నాయిభపురాధిపుని! । చారుమాయాస్పద స్తంభితంబైన
భూరి జలాశయంబును నిరూపించి, । కారణమంతయుఁ గని యుధిష్ఠిరుఁడు
ఆచక్రధరునకు నప్పుడిట్లనియె: । "ఓచక్రధర, చూడు మొగి మాయకాని

1. నత్తజియును వారు. (మూ)

పుక్కిటఁ బదునాల్గు భువనంబులునిచి । చిక్కినయట సర్వ జీవరాసులకుఁ
జైతన్యరూపమై సచరాచరములఁ । బ్రీతితో మాయలఁ బెట్టెడు నీదు
భృత్యులముందటఁ బెను తనమాయ । సత్యమేలగును! అసత్యమెకాక.
సురల కసాధ్యమై చొరరాదు జలము; । గరిమతోడుత శిలాగారంబుచేసి
సరసిలో నిర్భయశక్తి నున్నాఁడు. । విరివి మీకొక్కటి విన్నవించెదను.
నాకంబు చొచ్చిన నలి నగ్నిఁ బడిన । నాకీర్ణమగు మాయ లర్థిఁ గప్పినను
హరుఁడు బాసటయైనకక్కటా తన్ను । బొరిగొన కట బ్రదికి పోనేలయిత్తు!
ఓ రమాధీశ్వర, యెనర మాయెదుట । నీరీతి మడుఁగెఁత! యిపుడు తానెంత!"
అని విన్నవించిన న య్యాదిదేవుఁ: । "డనభూత్మ! ధర్మజ, యదిగాదు వినుము;
మాయకానికి భూమి [1] మాయలెశగును ; । మాయకానికి శౌర్య [2] మహిమలుతగవు.
మాయదానవులు ఇమ్మహిమీఁదఁ దొల్లి । దాయలై చరియింపఁ దా నాదివిష్ణుఁ
డా యింద్రుఁ గూడుక యణఁచుట వినవె!' । ... ...
రావణాసురుఁడను రాక్షసా ధీశుఁ । డోవీర, తా మాయయహోమంబు నేయ
రాముఁడాతనిఁ జంపి రాక్షసలక్ష్మ్మఁ । బ్రేమతోడుతను విభీషణు కీఁడె!
ఆరీతి మాయచే నలరినయట్టి । కౌరవుఁ జంపి భూకాంతఁ గైకొనుము."
అని యిట్లు శ్రీకృష్ణుఁ డాడువాక్యములఁ । దనమది నుప్పొంగి ధరణీశ, నీదు
తనయు నుద్దేశించి ధర్మరాజపుడు । గొనకొని పేరెలుంగునఁ బిల్చి పలికెఁ:

ధర్మరాజు మడుఁగున డాఁగియున్న దుర్యోధనుని దూఱినాడుట

"ఓకారవేశ్వర, యుడురాజవంశ! । నాకాధిపతి భోగ, నయగుణోద్యోగ!
బలువిడి పుత్త్రుల బంధుమిత్రాది । బలములఁ గలన నేర్పడఁగఁ జంపించి
కుల నాశనము చేసి కొలనిలోఁ జొచ్చి । జలములఁ గ్రుంకినఁ జావేల తప్పు!
నీకేల వనిలేక నీళ్లను గ్రుంక ? । చేకొని నీవు చచ్చినమీఁద మాకు
నీళ్లను గ్రుంకంగ నిక్కంబు [3] వలయు. । వెల్లిరా యింతేల వేగంబుగాఁగ
నీకతంబున వచ్చి నిఖలభూపతులు । చేకొని త్రుంగ వీక్షించి నీప్రాణ
మెంత మాధుర్యమో యీ నీటఁగ్రుంక! । చింతించవైతివి చేటుల తప్పు ?
ఒనరంగ మాన మేయూరికిఁ బోయె ? । ఘనమైన కౌరవ కర్తవై యుండి

---

1. మట్టెలపడును. 2. మహిమ యొక్కఁడిది. 3. వలసె. (మూ)

క్షత్రియ ధర్మంబు జాఱంగ విడిచి । ధాత్రిలో లెస్సగా దాఁగితి విచట?
వీరంబు వోకార్చి విధిదెచ్చి నీట । బోరనఁ జొర [1] ముంచిపోయెనే నిన్ను !
ఇస్సిరో నిందకు నిట రోయవైతి? । డస్సినవారికిఁ దప్పు సర్వంబు.
తూర్ణవాక్యంబులఁ ద్రుళ్లుచునుండు । కర్ణుఁడొక్కఁడఁ బోయెఁ గావకనిన్ను ?
దుశ్శాసనుండేడ దూతినవాఁడు? । దుశ్శీలి శకుని యెందుల నున్నవాఁడు?
వీరి సత్త్వము నమ్మి వెసనీవు మమ్ము । నారయ గెలిచెద నని వెట్టివైతి.
నీ మగఁటిమియెల్ల నేఁడు నేఁగంటి ; । బూమెకాఁడవు, ఎందుఁ బో నీకు వచ్చు?
భయనివారణకేళిఁ బఱతెంచి నన్ను । రయమునఁ గదియంగరా నీకుఁబాడి."
అని యిట్లు పలుకంగ నహికేతుఁ డనియె : । "తనరంగ నన్నేల తప్ప నాడెదవు!

మడుఁగుననుండి దుర్యోధనుఁడు ధర్మజున కుత్తరమొసఁగుట

దొరలను నిష్టబంధులఁ [2] బాయుటొకటి, । వర శస్త్రసంపద వమ్మైన దొకటి,
కరి తురంగాదులు కడతేరుటొకటి, । యరయంగ బలమెల్ల హతమైనదొకటి,
సర్వంబు చెడిపోయి నమసిన దొకటి, । యుర్వీలోపల భంగ మొదవిన దొకటి,
యిట్టి దుష్కీర్తుల నేఁ గన్న దొకటి, । గట్టిగా సమర గంగాప్రవాహమునఁ
బడఁ దీఱుఁగాక, యిప్పటి సీళ్లలోనఁ । బడినఁ దీఱునె! యేల పలికెదు పదరి?
కాంతేయ, నన్నెఱుంగని వాని వలెనె । వింతమాటల నింత వీడనాడకుము.
పోటు మాటలుగాని పొసఁగ నీవంటి । పాటి మాలినమాట పలుక నే నేర.
సాంద్రవైఖరి హరిశ్చంద్రుండు రామ । చంద్రుండు నలుఁడిట్లు సంకట పడరె!
ఈ వన్నమాటల కెల్ల మూర్ఖాట । నీవలె నేనాడ నేరనుగాని
చండప్రతాప భుజాదండ కాల । దండంబు నా గదాదండంబుచేత
గనెలుగాఁ దునెలుగాఁ గదిసి మీతోడ । ననికివచ్చెదువాఁడనై యున్నవాఁడ.
చనిరండు మీఁద విశ్రాంతి వేతీర్చి । చెనకి మీమనసు రాఁజేసెద." ననినఁ
బాండవాగ్రణి నవ్విపలికె : "రారాజ, । నిండిన మాదప్పి నినుఁ జూడఁ దీఱె;
నీట నున్నాఁడవు నీ డప్పి దీఱె ; । పాటించి యేతెమ్ము బవరమ్ము నేయ"
అనిన ధర్మజున కిట్లనియె నీసుతుఁడు : । "[3] జనియించె నాకు విచార మీవేళ ;
రణము నాకేటికి రాజ్యమేమిటికి? । తృణలీల నందఱుఁ దెగిన పిమ్మటను

1. మొత్తి. 2. జంపు. 3. జని యిల. (మూ)

మిమ్ము గెల్చిన వృథామేదిని బదవి. । పొమ్ము; ఎవ్వరితోడ భోగించువాఁడ?
తాతయు గురుఁడు రాధానందనుండు । జ్ఞాతులుఁ జావ [1] రాజ్యంబు నాకేల?
తమ్ములు ప్రజలు నందఱుఁ గల్గ నీకు । నెమ్మినిచ్చితి భూమి నీవేలుకొనుము.
రవణ వాతాంబు పర్ణములు భక్షించి । తపమాచరించెద దారుణాటవుల.
బలహీనమగు నీవు బయలావటించి । తొలఁగక స్మృత్తికాదుల భుక్తిగానుము."
అనవుడు విని పాండవాగ్రణి యనియె: । "[2] అనఘ! మేల్మేలు మహాయిచ్చెదీవు!
శల్యుండు పడిన నీచావు దానెఱిఁగి । కల్యంశభవ, పాఱఁగాఁజెల్లు నీరు
ద్రావఁబోసినరీతి ధరణి యిచ్చితివి । వావిరి నీవంటివాఁడెందు లేడు.
ధీర రాజులకుఁ బ్రతిగ్రహవృత్తి । నీరాదు గొనరాదు ఎఱుఁగవా నీవు?
మానవేశ్వర, నిన్ను మడియించి కాని । యేనేల యేలుదు నీ నేల యెల్ల?
కాదుపో మనుగెల్చి కణఁగి యీ భూమి । మేదినీశ్వర, యేల మేలొమ్ము రమ్ము.
ఏగతి వాఁడవై యిచ్చెదు భూమి? । బాగు దప్పిన నీచ పద్ధతి తగునె!
అవనీశ, యీమాట యాదికాలమున । శివమతి నాఁడక చెఱిచితి కులము.
రయమొప్పఁ గృష్ణుండు రాయబారంబు । దయతోడ రాఁగ నాతనిఁ బట్టఁదలఁచి
యైదూళ్లకాదు మా యవని లోపలను । ఆదట సూచ్యగ్రమంత యీ ననుచుఁ
బొమ్మని యాడవే భూప, దూషించి; । అమ్మాటలెల్ల నిన్నారడిఁ బెట్టె.
"ఆత్ర సన్యాసంబు" లవధరించెదవు । గోత్రసంహారంబు క్రూర, చేసితివి.
ఒప్ప నేరీతి మాకొనఁగెదు భూమి! । చొప్పడ నింకెంతు నురిగి పోయెదవు?
పొలియ లాక్షాగృహంబునఁ జిచ్చువెట్టి, । సలిలంబులను ద్రోచి, సర్పాళిచేతఁ
గఱపించి, విషమును గబళింపఁబెట్టి, । తఱలక కల్లజూదమున నోడించి,
ద్రౌపది నీడ్పించి, తమరాజ్యమెల్ల । నేపునఁ గైకొని యిట వెళ్ళఁ ద్రోలి,
ఇడుములఁ బదుమూఁడుఏఁడు లయ్యడవిఁ । బడరాని [3] పగలతోఁబడి యుండఁజేసి,
యెనయ నీనేలకై యేఁచిన యట్టి । చెనఁటి, మీమాయలఁ జిక్కకుండితిమి.
వీఁటికి నీమాయ లిభపురాధీశ! । నాఁటిమాయలు నేఁడు నయమఁటె చూడ!
కోటి విద్యలు ధాత్రిఁ గూటికి రావు । కాటికిఁ గూర్చుండి గర్వమేమిటికి?
బంటవై యే తెమ్ము బవరమ్మునేయఁ । గుంటిన విధియేల కుంటంగ నిచ్చు?"
అని ధర్మజుండాడ నందఱునిట్లు । వినరాని పల్కులు వెసఁ బల్కి." రనిన

---

1. నాజ్ఞాని. 2. అన మేలు మేలు. 3. పగలలో. (మూ)

అనఘు సంజయుఁ జూచి యూంబికేయుండు : । "తనయున కిప్పాటు దైవంబె తెచ్చె;
కానిమాటల నెంత కందెనో సుతుఁడు ! । దీనత వోకార్చి ధీరత గనెనొ !
చెప్పవే సంజయ, చీకాకుపడితి । దప్పి విదాహించెఁ [1]దనువు." నావుడును
సూత తనూజుఁ డాక్షోణీశు కనియె : । "ఈతటి వినవయ్య యిభపురీనాథ !
అట్టిమాటలకు నీ యాత్మసంభవుఁడు । చిట్టాడు మనసుతోఁ [2]జెయిగదల్చుచును
దైవంబు దూఱుచుఁ దగవిచారించి । భూవర, యనిసేయ బుద్ధి నమర్చి
కాంతేయుతోఁ బలెఁకు గౌరవేశ్వరుఁడు : । "కుంతీకుమార, యేగురు మీరు పుత్ర
మిత్ర భటానీక మిళిత పద్బంధు । పాత్ర సామంత దీప్త ప్రచండోగ్ర
కరి రథ ఘోటక ఖడ్గశస్త్రాది । భరితులై యున్నారు పరఁగ నేనొకఁడ.
ఏరీతిఁ బోరుదు నిట నొచ్చినాఁడ. । ఆరయ నశ్లైన నయ్యెఁ గాకేమి ?
[3]పానర నొకొక్కఁడె పోరెదరోటు ? । మునుమిడి దొమ్మిమైఁ బోరనున్నారొ ?
ఏదికారణమొ నాకెఱిఁ గింపు." మనిన । మోదంబుతో ధర్మపుత్రుఁ డిట్లనియె :
"నిను దొమ్మి చంపము నృపకులో త్తంస ! । పనివడి నామీఁదఁబడి పోరు చాలు :
చూచెద నీలావు శూరక్రమంబు ; । ఏచిమాటలు వేయునేల వేరమ్ము."

దుర్యోధనుఁడు మడుఁగు వెడలి వచ్చుట

అనవుడు నీనుతుం డరిభీకరముగ । ఘనకరాళాకార కలితమై రోఁజు
పుట్టలోవలి కాల భుజగేంద్రు పగిది । బిట్టు గోపించి యభేద్యోదకములు
వెడలి, యన్నీటిలో వీరరసంబు । కడురూపమైనట్టి కడిమి దీపింప
దారుణతర కండధర మహోద్దండ । చారుసన్నిభ మహాచండిమతోడఁ
బ్రలయకాలోత్తాల భైరవాకార । కలితప్రతాప విక్రాంతంబుతోడ,
సంహార భర్గోగ్ర చటులాగ్ని నేత్ర । సంహతి భీకరోజ్జ్వల మూర్తితోడ,
రమణీయ తారహారంబులతోడ । సమరు సుగంధ గంధాదులతోడ
గద కంధరంబునఁ గడుపడిఁ దాల్చి । విదితప్రతాపియై వెస వచ్చి నిలిచెఁ.
నిలిచినఁ గనుఁగొని నృప, పాండుసుతులు । కలగొని సంతోష కలితాత్ములగుచు
బలములుఁ దారును బదిలమై నిలువఁ । దలఁకి నీసూనుఁడు ధర్మజుఁ గనియె :
" ఒక్కఁడొక్కఁడె పోరుటొప్పుఁగాకధిప ! । పెక్కండ్రు మీరు నేఁ బోర్మినొక్కరుఁడ.

1. తనుఁడు. 2. జెవి. 3. పానరంగ నొక్కఁడ (మూ)

నిన్ను నమ్మితి నిదె నీళ్ళలో నుండి । ¹యున్న, నీకిట్టు లన్యాయంబు దగునె!”
అనుటయు ధర్మజుం డతని కిట్లనియె: । “ఎనయంగ వినుము నీ కేటి ధర్మంబు?
బాలుని నభిమన్యుఁ బదికోట్లుగూడి । మూల ²ధర్మము మీఱి ముట్టి చంపితిరి.
ఇప్పుడు రణపాడి యెన్నెడి నోరు । అప్పుడు నీ ధర్మ మూడంగ వలదె!
అక్కటా యేమన్న నభిమన్యుసరియె? । కుక్కవై యూఱక కూపెట్టనేల!”
అనిన నిరుత్తరుండై యున్న విభునిఁ । గనుఁగొని మఱియు నక్కౌంతేయుఁ డనియె:
“అరిచూచి యొకమాట యాడితిఁ గాని । యిది ధర్మహానియా ³యెఱుఁగనా యేను!
రయమున నా నేనరాను నీ మీఁద; । భయమేల నీకింత! పైఁబడ నీను;
ధరణీశ, తలఁకకు తలఁపుడుచుకొమ్ము; । కరము దృఢంబుగాఁ గాసె బిగించు;
బీరువోవక లెస్సబిరుదు వహించి । యేగురకో యొకని నా యేగురిలోన;
వానితోఁ బోరాడి వడి సాహసమున । వానిఁ జంపితివేని వసుధ నీసొమ్ము;
అదిగాక వాఁడు నిన్నాజిలో వలసి । మదమున నీ పెంపు మడియించెనేని
సురలోక మేలుకోఁ జొప్పడు నీకు; । ధరణి నేఁ గైకొందుఁ దగవు శోభిల్ల.”
అని చెప్పి సకల శస్త్రాస్త్రములు నతని । కెనసిన ప్రీతిమై నిచ్చిన నతఁడు
క్రమ మొప్ప నపుడాల్చి గద కేలఁ బూని । యమతనూభవుఁ జూచి యర్థి నిట్లనియె:
“గాలిసందనుఁ డొండెఁ గవలు దారొండె । శూలితోఁ బోరిన శూరుండు నొండె
నీవొండె గదఁ గొని యే తెందు చాలు । శ్రీవిభవము మీఱఁ జెండివైచెదను.”
అని పల్కునంత నాకాలంబునందు । మనుజేశుఁ జూచి యా మాధవుఁ డనియె:
“ఘనుఁడైన రారాజు గద కేలఁ బూని । యెనసి యుద్ధమునకు నే తెంచెనేని
కవలేమి సేయుదురు! కవ్వడేమగును! । కువలయేశ్వర, నీవు గొన్న నేమగును?
బాలవె మతిచెడి పలికితి వేల? । చాలు నీతోడ విచారింపవైతి
తగమైతి మే కాక ధాత్రీశ, నీకు; । నగరీస మోయిది మఱచి యాడితివో?
మాలోన నొక్కని మడియించితేని । యేలుకో సామ్రాజ్య మెల్లని యంటి.
అదిగాక శకునితో నాఁడు జూదమున । మది సర్వసామ్రాజ్యమానంబు లోడి
మతిఁ గెక్కు తమ్ములు నోగెత్తనీక । చతురతఁ బదుమూఁడు సంవత్సరములు
ఆకలంబులు దిని యడవులలోనఁ । బ్రాకటంబుగ దుఃఖపడితివి గాదె!
అట్టి పన్నిదము నేఁడాడంగఁ దగునె! । ఎట్టివెఱ్ఱివి! శత్రుకెక్కుడి పాడి!

1. యన్ని. 2. కర్మజులార. 3. యెఱుఁగరు (మూ)

కదిసేల విధకులఁ బక్రద్రుంగ గాజాలు । టవెనులో రాజుల కాగావపాడి
భీమునితోడనే బెరయుంత ఘనిన । సామాన్యమో యని [1]చాళ్లు చెప్పు ?
పవమానతన యుండు బలశాలి గాదె । సవిశేష గుణగ కనాంతకుండా రాజు ;
తరమిడి మిగుల గదాయుద్ధమున నను । సరత్రైసనినిలో జాగతేసు నిజము."
అనవుడు నా పలి యచ్యుతుఁ జూచి । "అనవయ్య శ్రీకృష్ణ, విఘ్నేశ్వర జనక !
యిప్పుడు మీరానతి యిచ్చినయట్టి । [2] విరగిరిమాటల కేను వెలితుము గాక,
కాలదండములగు నలునిభంగి । సోలి కూలగుదాలు గొని చందముగ
నే గద దాల్చిన నీచరాచరము । లేగతిఁ బొంచునో యెఱుఁగవా నీవు?
హాహాకార ప్రకర్షము లచ్చెరు వగఁ । డిరవెప్పుడు మీరాయానతి నను మాయాన్న
ధర్మజు ననుమతి దగవలెంగాక । ధర్మ దుర్యోధను దండించు టెంత !
అనుటయు మాధవుఁ డాతనిఁ జూచి । యనురాగ మొసఁగ నిట్లని యానతిచ్చె :
"ఓ భీమ, నీకోప ముపసంహరింపు ; । నే భయమందెద నీ కోపమునకు,
బక హిడింబాసుర ప్రముఖ దానవులఁ । బ్రకటించి చంపిన బాహుసత్త్వుఁడవు
నాతి ద్రౌపది నీవ్వునాఁడు కోపించి । రీతిగాఁ బ్రతినలు రెండు చేసితివి ;
ఆరెంటిలోపల నాయునరాజు । ధీరాత్మ, చంపితి దివ్య తానముగ.
ఇఁక నొక ప్రతినకు నీకౌరవుండు । సుకరమై నీ ముఖాముఖిఁ బడినాఁడు.
తగిలి నీగదకు నీతని ప్రాణములకుఁ । దగుత్రై సరిపడ్డాడు ధరఁగూల్చవలయు."
అనునంత సాత్యకి యాదిగాఁ గలుగు । ఘనయోధవరులెల్ల గాలిసుమారుఁ
బలికిరిట్లనుచు : "ఓ బలశాలి, భీమ ! । తలఁచుచు నీసు యోధనుఁ డున్న వాఁడు.
వసవోయె నిట వీనిఁ బనిలేదు చూడ; । మసలక కూల్చి ధర్మజుకిమ్ము ధాత్రి."
అనుచోట నాభీముఁ డన్న కిట్లనియె : । "ననుజూడు ధర్మజ, నా శాంతిమున్న
కులనాశనుండైన కురురాజుఁ బట్టి । కలనిలోపల నాదు గదపాలుచేసి
మించెద ధాత్రి యిమ్మెయిని నైకొమ్ము । ఎంచంగ సత్కీర్తి యేపుదీపించి."
అనిపల్కి విలయకాలాభ్ర నిర్ఘోష । జనితాట్టహాసుండై చతురత నార్చి
రావణు కెదిరిన రఘురాముపగిది । బోవక ఘూర్ణమూర్చుచు డప్పపాటి (?)
అన్నదమ్ములు మిత్రు లనురాగమంద । నెన్నిక రారాజు కిట్లనిపలికె :
"ఒరి పాపాత్మక, యోరిదురాత్మ, । యోరియనాచార, యనుటుమైనిలువు.

1. చాళ్లల. 2. విపరిమాటల కేను వెలితుము. (మూ)

పాఱినఁ బోనీను బదిలంబుగాఁగ । [illegible]రకె [illegible]స్త్రదెబ్బఁబును దలఁపు.
తాతయు గురుఁడు రాధానందనుండు । నీశల్యుఁడుఁ గూడి నీకుఁగాఁబోరి
హతులైరి; ఘనమిత్రులాదులు దెగిరి ; । గతినీకు నెద్ది యొక్కఁడికిఁ బోవచ్చు ?”
అనుటయు నీపుత్రుఁ డలుకఁ గెట్టించ । ననిల తనూభవు నర్థి నిట్లనియె :
“ఏల మారుతి, నీకు నింతగర్వంబు ? । తూలపోనాడుట దొడ్డతనంబె !
ఎందఱువచ్చిన నేమగు; మిమ్ము । నింకఱఁ జంపంగ నేనెచాలుదును.
తగని మాటలను వృథాగర్వమేల ? । మగతనంబెటు చూపుము నేఁడునీవు.
కోపంబుతో మున్ను గుణిఁ గిణ్ణుఁగాఁక । యేపాటు నలితివో యెఱుగవా భీమ !
వంటలవాఁడవై వండుచు విరటు । నింటను మిగిలిన వెల్లను గుడిచి,
బకుఁడను వానికి బలిసురాళించి । యకట పాఱఁగనై చిన్నంబుగుడిచి,
నాతోడి యుద్ధంబునకు నీవుఁగావు । బాతల్లినుగ నిల్వఁ బట్టి చంపెదను.”
అనిన భీముఁడు నవ్వి “యట్లైన కానిమ్ము । నను నాలలాఁడఁ బూనినతప్పు గలిగె ;
కడఁకతో నన్నియుఁ గానవచ్చెడిని । కుడువఁబోవుము నేల కూరాకులదుగ?”
అని పల్కుచున్నంత యమతనూభవుఁడు । వనజనాభుండును వాసవి కవలు
మొదలైన రథికులు లెస్సలనెడగాఁగ । నదనుగాఁ గూర్చుండి యాట జూచుచుండ,
భీమసుయోధనుల్ భీమప్రతాప । కాముకులై గదలెత్తు గవిసెనల్ దిగిచి
కాలదండంబులకై వడిఁ ద్రిప్పి । యాలోకనంబుల నగ్ని దుస్సిహాఱఁ
గరికరి గిరిగిరి గ్రహము గ్రహంబు । [illegible]హరి గపిసినయట్ల యిద్దఱును

భీమదుర్యోధనుల గదాయుద్ధమరయుటకై బలరాముఁడేతెంచుట


ఆనాఁడు బోరాడ నాయత్తమైన । [illegible] ర్త యెఱింగి
కౌరవనాథుఁడు గదమర్ధుఁడనకు । నారాజు శిష్యుఁడు గాన నవ్వభుని
కదనంబు చూడఁడు గౌతుకంబైనఁ । గడఁక మహాతీర్థగతి నేఁగుదేర,
ననతి దూరంబున నచ్యుతాగ్రజునిఁ । గనుఁగొని వేడుకఁ గౌరవేశ్వరుఁడు
నరవింద నయనుండు నా పాండుసుతులు । నటవో [illegible] భక్తితో నెదురుగాఁ బోయి
దండప్రణామముల్ దగఁ జేసి, వాని । నిండారు కౌఁగిట నీలాంబరుండు
నాపజ్ఞ నందఱ నక్కునఁజేర్చి । శ్రీపతి దీవించి జిష్ణు దీవించి
కౌంతేయు దీవించి కవల దీవించి । [illegible] ప్రీతి [illegible] దీవించి
వారి సేమంబులు వలనొప్పఁ దెలిసి । వారికిఁ దన శుభవార్త చెప్పుచును
“ భువిఁ దీర్థయాత్రకై పోయి యేను నక । [illegible]వనంబు లాయమును ద్రష్టించి వచ్చు

ధరణీశ, మిమ్ము నిందఱఁ జూచుకొఱకుఁ । జరకీర్తియుతులు నాశిష్యులు వీరి
దారుణంబైన గదాయుద్ధకేళి । కోరికఁ జూచెడి కొఱఁగనై వేగ
వచ్చితి.” ననవుడు వాయునందనుఁడు । నచ్చిన భక్తితో నాగకేతనుఁడు
గదల హస్తములెత్తి కరమర్థిమొక్కఁ । బొదివి యిద్దఱఁ గృప పొనఁగ దీవించె.
అప్పుడు ధర్మజుఁ డారాముకనియె: । “తప్పక వీరి గదాయుద్ధ మిపుడు
చూడుఁ డించుకనేపు సారిదిమై” ననిన । బోఁడిమిమీఱి నిమ్ములసమ్మతించి
యచ్చోటఁ గూర్చుండె నవనీశతిలక ! । చెచ్చెఱ నేమని చెప్పుదు !” ననిన
నాంబికేయుఁడు మది ననురాగమంది । “యంబుజాక్షుని వ్యాయతులణఁగెఁబో నేఁడు;
బలభద్రుఁడిదె మనపాలి భాగ్యమునఁ । దలరి వచ్చిన, సుయోధనునకు నేఁడు
తెక్కలు వచ్చె; నుర్వీతలం బేల । నెక్కడి పాండవులింక ! గాముండు
ఆరూఢి నిరువాగు నాది కాలమునఁ । దోరమై యూజి కుద్యోగంబు సేయఁ
దానెన్నివిధములఁ దవిలి కృష్ణునకు । నూనిచెప్పిన వినకున్నఁ దాఁ జూచి,
“బలి [1] భేది పాండవపక్షపాతుండు । తెలివితో ప్రచ్ఛన్నచేతికిఁ గోల యిచ్చు;
పాయదు పోరాని పాండవహాని; । వేయేల కన్నుల వీక్షింప నొల్ల;
ఆపాపమున శౌరి యటఁ బోవుఁగాని । యీపాప మేనొల్ల నిఁక. నని వారి
యనుమతితో నాతఁడరిగెఁ దీర్థముల । కని పింటి నాతఁ డత్యంతమోదమున
నేమి తీర్థములాడె? నెచ్చోటఁ దిరిగె? । నీమెయి నా కెఱుఁగఁజెఱఁగింపు.” మనుచు
సూతజు నడిగె నాక్ష్మోణీశుఁ డనిన । నాతతిం బ్రియమంది యమ్మునులు
అనఘాత్మ, తరువాతనైన వృత్తాంత । మనువొప్ప జెప్పవే యనియడుగుటయు
సర్వజ్ఞ, సర్వేశ, సర్వభూతాత్మ, । గీర్వాణపతివంద్య, కేశవ, యజర,
కలిత పారావార ఘనశరశయన, । సలినదళాక్ష, పిశాకిసంస్తుత్య,
ఘనమూని హృద్గేహ కలితసందోహ । వినుతప్రకాశ, శ్రీవేంకటాధీశ !
భక్తవత్సల, జగత్పావనమూర్తి, । ముక్తిప్రదాయక, మ్రొక్కెద నీకు
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మాఖ్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్రవర్య
రచితమై శల్యపర్వమున నాశ్వాస । ముచితార్థ యుతముగా నొప్పిరెండవది.

---

1. బట్టి (మూ)

తృతీయాశ్వాసము



శ్రీగరుడాద్రీశ, సృష్టిప్రకాశ, । ఆగమ వినుత, శ్రీహరి, వాసుదేవ!
జనమేజయునకు వైశంపాయనుండు । ఘనతతో భారతకథ చెప్పదొడఁగె:
ఆరీతి రాముఁ డత్యాదరం బొప్పఁ । దోరమై నిఖిల ఏస్తువులెల్లఁ గొనుచుఁ
బ్రబినులబుద్ధిఁ బ్రభాసతీర్థమున । సవగాహ మొనరించి యుచిత దేవర్షి
పితృతర్పణములు సంప్రీతిఁ గావించి । యతుల తేజోధనులగు విప్రవరులు
తనతోడరా బ్రమదంబునఁ గదలి । మైనయ నేనిమిషుండు నేమింగావలెనో
యట్టి సత్కర్మంబు లాచరించుచును, । నెట్టన సకల మునీంద్రకరముల
శాలయం బైనట్టి యాశురుక్షేత్ర । మోహిన్మై దర్శించి నొప్పుగా సనిన
జనమేజయుఁడు తీర్థసవిశేషఫలము । వినఁ గోరుటయు వానివిభుఁడిట్టులనియె:

ప్రభాసతీర్థాభివర్ణనము

బలదేవుఁ డేగు ప్రభాస తీర్థంబు । అఘపుణ్యంబు మహాతీర్థమదియు;
శశి తన క్షయమందు సమయించి బ్రదికె । విశదమై యక్కథ వివరింతు వినుము.
దక్షునశ్వినీన్యాది తనయల సరసి । జేక్షణలను జంద్రుఁ డిరువదేడ్గురను
బరిణయంబై మహాపరమ సంతోష । భరితుఁడై యందు లోపల నగ్రగుహిషి
రోహిణి యనుదాని రూపరేఖలకు । మోహించి యప్పడిమ్మలఁ జిక్కిచొక్కి-
వలపించి యెంతయు వలరాజుకేళిఁ । దెలివొంది తెప్పలఁ దేలుచు నుండె.
తక్కినయింతులఁ దానొల్లనికిని । గ్రక్కునఁ దమతండ్రి కడకేగి వారు
కన్నుల బొప్పాంబుకణములు దొరుగఁ । జన్నుగుబ్బలమీఁద జాఱుపయ్యంట
కొంగుల మోములకును మాటుచేసి । యంగన లేడ్చుచు నప్పు డిట్లనిరి :
"అక్కటా! తండ్రి, మహాప్రతాపమున । నొక్కట మమ్ముఁ జంద్రుఁ డొల్లమిచేసి
సాహసంబునఁ బుష్పసాయకు కేళి । రోహిణిఁగోరి గూడి రూఢి నున్నాఁడు.
మాకేటి జన్మంబు ? మాకేటి బ్రదుకు ? । ప్రాకటంబుగ" నని పలికిన దక్షుఁ
డాక్షణంబునఁ జంద్రు సటఁగ రప్పించి । వీక్షించి యిట్లనె వివరంబుగాఁగ :

"ఇది యేమి చంద్ర! నీకిట్టి దుర్బుద్ధి । మదిని వాటిలె? నిట్టి మాటలు గలవె?
మఱియు రోహిణిమీఁదఁ బట్టినకూర్మి । సరిగాను బాటింపు సతులందఱను
ననవుడు తప్పక ; కాక తప్పితివేని । నెగడంగ మఱి నీకు [1]నీవెఱుంగుదువు.
బుద్ధిమంతుల కెల్ల బో కాచినాఁడ ; । బుద్ధితో బ్రదుకుము పొమ్ము పో." యనుచు
నాప్రజాపతి మాట [2]లాలకించక చేసి । యప్రబుద్ధిని దొంటి యట్ల వర్తింప
దక్షుఁ డక్కటికి దయయిచ్చక కోపించి । యఖిలదేవుల్ [3]గొమ్మని యతని శపించె.
నప్పుడా మొతయు నాఁడునాఁటికిని । జెఱువెల్ల నుడివోయి, చంద్రుఁ డుండఁగ (?)
నతని దర్పంబు చెడ నఖిలౌషధులును । హతము గాఁ జొచ్చెను ; అఖిలజంతువులు
నిల దప్పి యుండ లోకంబు లన్నియును । అడలెఁగాంతులు దక్కు నమృతాంశుఁ డొప్పె.
ఈ రమ్య నెల్లెడ నింద్రాది దేవతలు । కదలి యా చంద్రుని కడ కేఁగుదెంచి :
"సుధాంశు, మదియేమి గ్రుస్సితి విపుడు? । తెమలక ధర్మంబు తెఱవు దప్పితివో?
నేఁడిట వారల నృథకుఁ బంపితివో? । వాఁడి నీ తేజంబు వడిఁ గ్రుంగు టేమి?"
యనిన నా చంద్రుఁ డమ్మునులఁ జూచి । గొనకొని తన్ను దక్షుఁడు శపించుటయు
విన్నవించిన వారు వెఱవకు మనుచుఁ । గ్రన్నన చంద్రుఁ దక్కఱఁ గొనిపోయి
మునుపటి మూర్తిని దక్షునికి మ్రొక్కించి । యరయంగ నపరాధి యైనను వీని
గరుణ నే నాశ్రయించి రక్షింపు । నిరతిమై మమ్ము మన్నించి" నావుడును
నా కోపచిత్తుఁడై చంద్రునిఁ జూచి । యింతుల యెడల నీ విఁక నైన సమతఁ
బరఁగి సరస్వతీ ప్రవిమలాంబువుల । నరుదుగా [4]నవమున నమవసయుంగా
[5]స్నానము నెప్పు పక్షంబున నీవు । పూర్వ తేజోవృద్ధి పొందంగఁ గలవు."
అనిచెప్పి యనిచిన నంబుజారాతి । యనిమిషవర్యుల యానతిఁ జేసి
యా సరస్వతిఁ దీర్థమాడి యొంతయును । భాసుర తేజః ప్రభావుఁడై యొప్పె.
ఆది కారణంబుగా నా తీర్థమిపుడు । సదమలంబుగఁ బ్రభాసంబనఁ బరఁగె.
ఆ సరస్వతీతీర్థ జలము పన్న నరుల । కాసిన పాతకహరము భూనాథ!
కావున రాముఁడు ఘనకృతస్నాన । మావిమలాసది నట్లాచరించి
యానందమున వేగిన యాటు నుఱునాఁడు । [6]సుందరంబగు చమసోద్భేద మనెడి

1. నీ కతిఁ దెలిసెదవు. 2. లాలిమి. 3. గమ్మని. 4. నవమున నవమున. 5. స్నానమై పక్షపక్షంబుల
6. సుందరంబుగ దిమసోద్భవంబనెడి. (మూ)

చమసోద్భేద తీర్థ ప్రభావము

వరతీర్థమున కేగి వగుస నారాత్రి । సరవిమై గడపి [1]సుస్నానంబు కలిగె.
ఆతీర్థమాహాత్మ్యమటవిను మనఘ ! । యేతీర్థములకంటె నెక్కుడై పరఁగు
నాతీర్థ ; మందలి కనతిదూరమున । నాతతి నొక యగ్రహారంబు గలదు.
అందు బ్రహ్మసమాను లగ్రజోత్తములు । పొందుగా ముప్పురాప్తులు వర్తింతు.
[2]త్రితుఁడును ద్విత్రుఁడు నేకతుఁడనువార । లతులులై యొకరాజు కట దీక్షయిచ్చి
యతనిచే గోగణమంవి గాకుండఁ । బ్రతిగ్రహించి రాఁగ, బరిపాటిఁ [3]ద్రితుఁడు :
"క్రోసి ముప్పందునుఁ గొని కట్టునట్టి । యాస బ్రాహ్మణుని " కన్న నధికమై పరఁగి
తక్కినతమ్ము లిద్దఱికిని గోవు । [4]నొక్కటైన నొసంగ గుసిగొల్సుకొనుచుఁ
బోయెఁ; బోయిన పాపు బుద్ధిలో నగచి । పాయక వెసువెంటఁ బఱచి, నాద్యుఁడు
వికలతఁ [5]జనుచును విధివశంబునను । ఒకపృక్కంబును జూచి యురుభీతిఁ బొంది
పాతిపోవఁగలేక పడె నొక నూఁత । నారూఢి నంతలో నాయిరువురును
ఆగోగణంబుల నటఁగొని వేగ । రాగిలి యేగి రారటమెల్ల మానిం.
తానొండు దలఁపంగ దైవ మొండొకటి । పూని తలంచిన పోల్కిమై నవుడు
నట్టి నూఁతను బడి వడి నాద్యుండు : । "ఇట్టి పాపంబింక నేమిటఁ గడతు ?
సుతినిఁ దమ్ముల నవమానించు నాకుఁ । గృతకమై యివ్విధిఁ గీడొందకున్నె ?
ఈవట్టికూపంబు నింపు సాంపారఁ । బావనోదకపూర్తిఁ బఱపి యిస్నీరు
సోమపానముచేసి శుభము వాటించి । యీమహాపాతకం బేఁ బాతు." ననుచు
యజ్ఞసాధనము లట్లమరఁ గల్పించి । విజ్ఞానధన్యుఁడా విప్రుండు కడఁగి
యమర తర్పణ యాగ మటుసేయ వారు । కమనీయ యాగభాగములఁ గైకొనుచు
నాకూపమున దివ్యమగు జలంబొసఁగి । యాఁకొని మఱి నరపతిసుగు నీవనిన
సురలతో ననియె భూసుర కులోత్తముఁడు : । "ధరణిలో నాసహోదరుల వంచించి
నట్టి పాపము వాయ, నవని నీజలము । నెట్టి వాఁడానిన నేఁపుదీపించి
సోమపానఫలంబు సారిని సిద్ధింప । నోమహాత్ములారా, యెసఁగరే" యనినఁ
గానిమ్మనుచు నిచ్చి కడువడి సురలు । వూని పోవంగ, నప్పుణ్యకూపంబు

---

1. 'ఉదపాన' మని కవిత్రయ. భా. 2. కృతుఁడును ధ్రువుఁడు సుకేతుండునననఁగ. 3. గృతుఁడు.
4. నొక్కటైనను ఈక యుసి దెగ ననుచు. 5. జనుదేర. (మూ)

నమృతనంభవమైన నప్పు డాద్యుని । కమరంగఁ బాతకహారమయ్యె; నంత
నందుఁ దీర్థంబాడి యాహ్నికాణేయుఁ । డందంద వినశనం బందును గ్రుంకె.
కపలి యందులనుండి కడు శీఘ్రగతుల । సదయుఁడై[1] శంఖు నై సర్గికంబులను
నా గశ[2]ధన్వంబను నామధేయముల । బొగుమించిన మూఁడు వటుదివ్యనరుల
నపగామా మొనరించి, యంతటఁ బోక । నభంగి జాహ్నవీనదిఁ దీర్థమూడి,
ఘనతరస్ఫూర్తి లోకస్తుత్యమహిమ । ననుపమంబగు నైమిశారణ్యమునకుఁ
జనియె ; నత్తఱి దీర్ఘసత్రమ చ్ఛోట । నొనరించుమునులు ప్రత్యుత్థాన మెలమిఁ
జేసివినమ్రులై సీరాయుధునకు । నాసనంబిడి పూజలర్థిఁగావించి.
రన్నిలపటుఁడు ప్రీతాత్ముఁడై యచటఁ । దన్ముగ్ధుని సముత్థానప్రణామ
సన్నుతులుడిగి నిస్సంభ్రమస్థితి । నున్న తాసనమున నున్నట్టిసూతు,
సతని సమీపస్థుఁగు భూమిదేవ । తతిని వీక్షించి క్రోధముఁ నెలకొన్న
"హేతువేటిదియొకో! యీప్రతిలోమ । జాతుఁడు మునిసభాస్థలమున నిట్లు
తానొకముఖ్య చందమి నను దురభి । మానియై యాశక్తి మనుమనివలన
దండిగాఁ గథలు గాథలు గొన్ని నేర్చి । పండితమ్మన్యుఁడై పరగెడు; నిట్టి
చెనటివాఁ డభ్యసించిన విద్యలెల్ల । మనమునఁ జింతింప మదకారణంబులు
గాని సద్గుణహేతుకంబులు గావు । గాన ధర్మమునిల్పఁగాఁ బుట్టినట్టి
మాకు నీదృశోచ్ఛేద మర్దనంబెపుడు । నైకొని [4]గావించుఁగా నర్హ"మనుచు
భావించి కరధృత పటుకుశాగ్రమున । వారిరి నూతు వధియించె; నపుడు
అక్కడిమునులు హాహారవంబెనఁగ । నక్కామపాలున కనిరి : "యో దేవ!
యేము బ్రహ్మసనంబిడినారమితని ; । కీమేర మున్ను నీవెఱుఁగనియట్లు
తెగువమై వీని వధించితివిగి । నిగమవాక్యస్థితి [5]నిజముగైకొనక.
పరమపావనుఁడవై పరఁగునీవిపుడు । కర మొప్ప నీపాతకమునకుఁ దగిన
యట్టిప్రాయశ్చిత్త మటు సేయకున్న । నెట్టిధర్మమునిల్చు నింక లోకములు?"
అనుటయు నారాముఁ 'డట్లకావింతు । మునులార! దీనికి ముఖ్యపక్షంబు
వినిపింపుఁ; డదిగాక వీనికాయువును । ఘనతరనత్త్వంబు కరుణఁబొటనము
నెనఁగుట మీకిష్టమే యిటులైన । మనలకి నాయోగమాయఁగావింతు."

---

1. గంగవిసర్జకంబనగ, 2. ధన్వంతర. 3. దృష్టి. 4. భావించఁగా. 5. నెపము. (మూ)

ననిన నమ్మునులు 'నయ్యస్త్రసామర్థ్య । మునకు మృత్యువున కిమ్ములనట్లమాకు
నేగతి వైకల్యమెసఁగక యుండు । నాగతి యెయినరింపు మఖిలేశ, నీవు."
నావుడు "తాన నందనుఁడయి పురుషుఁ । డావిర్భవమునొందు" నని నిగమోక్తి
గలదటుగాన నక్కథకునిపుత్రుఁ । డలఘునత్త్వాయ తానామయత్వములు
గలిగి వక్తృత్వ విఖ్యాతినెల్లందు । వెలయు; నోమునులార, వినుఁడిప్పుడేను
జింతింప కాచరించిన యీయవజ్ఞ । శాంతినొందఁగ నభీష్టముమీకొనర్తు
నడుగుఁ డెయ్యదియైన" ననిన నమ్మునులు । కడుముదంబున సీరకరున కిట్లనిరి :
"ఇల్వలుఁడను దానవేంద్రుని సుతుఁడు । వల్వలుఁడనువాఁడు ప్రతిపర్వమునను
జనుదెంచి మాయాగశాలలలోన । మునుముగా రక్తనిర్మాత్రపూరములు
[1]తరనఖండములు మద్యంబుల జల్లు । గురిసియేనుఖమును గొనసాఁగనీఁడు.
దురితాత్ముఁడైన యా [2]దుష్టాసురేంద్రుఁ । బరిమార్చుటిదిమాకుఁ బరమశుశ్రూష.
మతియంతమీఁద నిర్మలమతి నీవు । వరమతి భారతవర్షంబునందుఁ
గల తీర్థవితతి సాంగముగఁ బండ్రెండు । నెలలొనర్చినఁ బాపనిష్కృతి వగుదు. "
వని రంతఁ బర్వసమాగమంబైన । మునులు యాగక్రియోన్ముఖులౌటెఱింగి
పెనుధూళియును జూలపెల్లలు నిసుము । మునుముగా సురగాలి ముందట వినరి,
కడురోతగాఁ బూతిగంధ మెల్లెడల । నడరఁగా యజ్ఞశాలావలి యందు
మలమూత్రములు కర్దమముగ నుండందు । బలువిడిఁ గురియుచుఁ బల్వలాసురుఁడు
కఱుకు జూఱుఱు వెండ్రుకలును, బెన్నలుపు । గిఱికొనుమేను, నగ్నిజ్వాలలెసఁగు
తెఱనోరు, పవిదండతీక్ష్ణదంష్ట్రికలు, । కుఱునిప్పులురలుచూడ్కులు, మిడిగ్రుడ్లు
మండినడుబొమలును మొఱకుమీసములు । నిడుదజిహ్వయుఁ గ్రొత్తనెత్తురువడియు
నరచర్మ[3]తలమున నాంత్రంబుఁ బెనఁచి । సిరలగ్రుచ్చిన పచ్చిశిరములపేరుఁ
గలిగి క్రొమ్మెఱుఁగులు గగనమార్గమునఁ । దళతళ మెఱయు [4]నుద్ధత త్రిశూలంబు
కరమునఁ ద్రిప్పుచుఁ గర్ణకఠోర । ఘర నిస్వనమున నగ్గలికనార్చుచును
భూతగాఁ బఱతెంచు గతిచూచి బలుఁడు । దైతేయ హృదయభేదనములై మెఱయు
తన హల ముసలముల్ దలఁప నాక్షణము । చనుదెంచుటయు వానిఁ జయ్యనచూచి
హలమున గగనస్థుఁడైన యాదైత్యు । గళము [5]దగిల్చి భీకరముసలమున
నడునెత్తిమొత్తఁ, గర్ణంబునమెడలు । వెడలి పల్వలు నోరువిచ్చుచు గ్రుడ్లు

---

1. తనర 2. దుష్టాచ. 3. ఫలమున. 4. నుద్ధతి. 5. గదల్చి. (మూ)

వెలుపలికిఁబుకఁ బవిత్రహారమున । బలుకొండమహిఁగూలు వరుసునఁగూలెఁ
మునులెల్లనప్పుడు ముసలాస్త్రుఁ జెలఁగి । వినుతులునేసి వేవేలు చందముల
దీవించి విబుధులు దేవేంద్రుఁ బోలె । శ్రీవెలయుఁగ నభిషిక్తుఁ గావించి
మెప్పుడుఁ గైవ్రాల కెసఁగు వాసనల । నొప్పు నుత్పల్ల సరోజ మాలికయు
నసదృశ దివ్యాంబ రాభరణములు । నొసఁగిన, నాహాలాయుధుఁ డాదరమునఁ
జేకొని వారలచే ననుజ్ఞాతుఁ । డై కతిపయ భూసురాన్వితుఁ డగుచుఁ
జని కౌశికిని గృతస్నానుఁడై, సరయు । వను నదిఁగ్రుంకి, ప్రయాగ దర్శించి,
మఱి వులస్త్యుని యాశ్రమము ప్రవేశించి, । కరమర్థి గోమతీ గండకీ నదులఁ
బరత సేవించి, విపాశలో మునిఁగి, । నరనుతంబగు శోణనదిఁ దీర్థమాడి,
గయయు గంగాబ్ధిసంగమము నీక్షించి, । రయమార నమ్మహేంద్రాద్రిధరమున
కరిగి యందున్న తోకైకసన్నుతుని । బరశురాముని గాంచి ప్రణమిల్లి కదలి,
ధరనొప్పు సప్తగోదావరి కేఁగి, । వరుసఁ బంపాసరోవరమును భీమ
రథిఁ గనుఁగొని, కుమారస్వామిఁ జూచి, । పృథివి యెల్లందును బేరొక్కఁ దగిన
శ్రీనగంబెలమి దర్శించి, విఖ్యాతుఁ । డైన వేంకట పర్వతాధీశుఁ గొలిచి,
కామాక్షి దేవిని గని, నిత్యసౌఖ్య । సీమయైనట్టి కాంచీపురినుండి
పావనంబై జగత్ప్రఖ్యాతి నెసఁగు । కావేరియం దవగాహంబు చేసి,
శ్రీరంగశాయి నాశ్రితపారిజాతుఁ । జేరి సేవించి, చెచ్చెఱ వృషభాద్రి
ననురక్తిఁ బొడగని, యాకురుక్షేత్ర । మున నిల్చి దక్షిణంబున మధురాఖ్యఁ
బొలుపారు పురిఁ జొచ్చి, భూరిపాపములఁ । దలఁగించు సేతుబంధమునెట్టి యచటఁ
బదివేల మొదవుల బ్రాహ్మణోత్తముల । కొదవిన భక్తియై నొసఁగి, రామేశు
భుజగభూషణు భుక్తిముక్తిదాయకుని । భజియించి, యటఁ దామ్రపర్ణికిఁ బోయి,
మలయాచలంబెక్కి మహిమఁ బెంపొందు । నల యగస్త్యునికిఁ బ్రియంబుగ మ్రొక్కి
యతనిచేఁ బూజితుఁడై వార్ధికాంత । సతతంబు నభిమత సంపదలిచ్చు
కన్యాసమాఖ్య దుర్గాదేవి నఖిల । మాన్య నుపాసించి, మహితప్రశస్తి
జరగు [1]పంచాపకేశంబను తీర్థ । వరమునఁ దగనాప్లవంబాచరించి,
శ్రీకరంబై శివక్షేత్రమైనట్టి । గోకర్ణమున నిందుకోటీరుఁ గొలిచి,
మనుతీర్థమాడి, క్రమ్మఱఁ బ్రభాసమున । కనఘుఁడై చని భూసురావలివలనఁ

---

1. పంచాశ్వరసంబను (మూ)

గౌరవ పాండవ కలహంబునందు । ధారుణీనాథులందఱు మడియుటయు,
ననిల తనూజుండు నాసుయోధనుఁడు । ఘన గదాయుద్ధ మొక్కట నొనరింప
సన్నద్ధుఁడై యున్నచందంబుఁ దెలియ । విన్నవాఁడై వచ్చె వేవేగ.” ననిన
నాంబికేయుఁడు విని యాత్మలోమెచ్చి । పంబిన విధిజ్ఞవ్యఁబలికె సంజయుని :
“ భీమ దుర్యోధనుల్ భీమవిక్రమము । తో మహామహిమ సుద్ధరవృత్తి నెట్లు
పోరి ? రత్తెఱఁగెల్లఁ బొందుగా నాకు । నారూఢిఁ జెప్పవే ” యనిన నిట్లనియె :

పాండవ దుర్యోధనులు రణరంగమునకుఁ బోవుట

దేవ, నీసుతుఁడు యుధిష్ఠిరుఁ జూచి । “ భావింపఁగ శమంత పంచకంబజుని
యుత్తరవేదియై యొప్పారుఁ గాన । నత్తఱి నెవరైన నచ్చోటఁ బోరి
హతులైన ముక్తి పాయకసపుకూరు । నతులితగతిఁ బోద మచ్చోటి.” కనినఁ
గృష్ణానుమతితోడఁ గిమ్మీరవైరి । జిష్ణుండుఁ గవలును సేనలు నడవ
బలభద్రుఁడును దాను బారవేశ్వరుఁడు । కలితవేగంబునఁ గదలిరాఁ బోయి
సరవి శమంతపంచకమున నిలిచె । విరివి సేనలు పరివేష్టించి [1] కొలువఁ
దానును భీముండుఁ దరలక యెదురు । గా నిల్వ భూప, నీగాదిలినుతుఁడు
నింగియు నేలయు నెఱి వ్రక్కలుగను । బొంగి యుప్పొంగి యార్చులఁ జెలరేఁగి
గద కేలఁబూనినఁ, గరుసలిసుతుఁడు । గద తాను గైకొని ఘనతరస్ఫూర్తి
నార్చులు హృదయంబు నావరింపంగ, । నూర్చులు ఘాతలై యుచ్చిపాఱంగఁ,
జూపులు తూపులై చుఱచుఱ గునఁగ । భూపాల, పలికె నీపుత్త్రునీక్షించి :
“ రారాజ, నీవు పాఱక కొంతసేపు । పోరాడుమీ నీదు భుజశక్తి మెఱసి.
ఎక్కడఁ బోయిన నింకఁ బోనీను । ద్రోక్కివైచెద నిన్ను ధూళీనటలిగ.”
అనవుడుఁ గోపించి యధిప, నీసుతుఁడు । అనిలనందనుఁ జూచి యర్థితోఁ బలికె :
“పలికి పల్కించుకోఁ బనిలేదు భీమ ! । బలియురతో బంటు శంతంబుగలదె !
వంటలపనిగాదు వాఁడిమిపోరు ; । సంఘైన బహ్వాశనముగాదు పోరు ;
గుట్టాల కెఱఁగి నిక్కుటగాదు పోరు ; । నట్టలఁ గాచుటన్నదిగాదు పోరు ;
పాత్రల దిద్దెడి పనిగాదు పోరు ; । ధాత్రిపై భట్టుసేతలుగాదు పోరు

1. నిలిచి (మూ)

చపలారి తిమిర ప్రచండ మార్తాండ । నిపుణుండ నాకుఁ దా నీవసనెంత ?
పలుకుల వెఱచునే ఫణికేతనుండు ! । కలదు ఒక్కటి నన్ను గడునెన్నమీకుఁ
గొలను చొచ్చినయది కొఱగాదు గాక । అలసుఁగాఁ జూచెద వట్లు చూడకుము.
కలన నిన్నేటికిఁ గైకొందు భీమ ! । కలితారి విక్రమ గర్వాపహారి
నాగదాదండంబునకు బలిగాఁగ । నీగర్వమణఁచి యెంతేనొంతు నిన్ను.
తగఁజోద్యపఱతు బృందార కావళిని ; । వగపు పుట్టింతు నీవారికి నెల్ల.
నీవనఁగా నెంత నిర్జరేంద్రాది । దేవతలును నిన్ను దృష్టింపలేరు.
నీవెట్లు నాతోడ నెగడుదు గదను ? । ఈ వేళ నీ సత్త్వ మిదియెంత గాదు ?
అడరంగ నీము ఫాలాక్షరక్షోణి । తుడిచెద నాతోడఁ దొడరు మూఁజికిని."

భీమదుర్యోధనులు గదలఁగొని ఘోరముగాఁ బోరుట

అని తనగద త్రిప్పి హుంకారము మనుచుఁ । గనుఁగవ నయ్యగ్నికణములు రాలఁ
గదిసిన, భీముఁడక్కఁదలు వీక్షించి । కదిసెఁ బోరాడ విక్రమలీల మెఱసి.
ఆతఁడు నీతఁడు నట నేమిసెప్ప । ఘాతమూటలు మీఱఁ గరలాఘవములఁ
బద తాడనంబులఁ బరఁగు హుంకృతుల । విదితాట్టహాస దోర్వీర్యంబు మెఱసి
తాఁకిన, నంతఁ బాతాళలోకంబు । కాఁకచే ఘూర్ణిల్లెఁ గడుబమ్మరించి ;
కాకోదరేంద్రుండు కరులపై నొరగె. । ... ...
అప్పుడు గొట్టుచు నదర మెట్టుచును । ద్రిప్పుచు భ్రమరిగాఁ దిరిగి వైచుచును,
అది మెచ్చుగాదని యంటఁగొట్టుచును, । 'అదెనుమీ తప్పుకో' మ్మని పలుకుచును,
'బావ! మజ్జా!' యనిపరఁగ మెచ్చుచును, । కోపించికొట్టి " సాంగుబళా! " యనుచును,
కదలు నెమ్మోములఁ గదియఁ ద్రిప్పుచును । అదటునఁ గైకొన కంటఁ దప్పుచును,
గినియుచు డాయుచుఁ గ్రేళ్లుదాటుచును, । జొనిపి హాహా పోకు చూడునన్ననుచు,,
మండిగాఁ గాలిడి మలసి మార్కొనుచు, । దండెముల్ పెట్టుచుఁ, దప్పఁ గ్రుంకుచును,
గదగద దాటించి గదిసి యిద్దఱును, । మదమునఁ జెలరేగి మార్మ్రోగయుచును,
చిడుగుల కెనయైన బెడిదంపు గదల । నడఁచియు మెచ్చుచు నఱవవ్వనగుచు
'నవుర ! నీకొట్టు పొల్లైపోయె' ననుచు । 'నవురిది పొల్లుగా' దని పలుకుచును,
గుప్పునఁ గొట్టుచుఁ గునిసి యాడుచును । గుప్పిగంతులు గొని క్రుంగి తప్పుచును,
గినియుచు నిద్దఱు గెలుపులాసించి । ఘన విక్రమ క్రమ కలితులై మించి,

తఱుముచు మెఱుముచు దారుణక్రియల । నొఱయుచు మెఱయుచు నుబ్బిపాఱుచును,
పాయుచు డాయుచు బలిమిఁజూపుచును, । వేయుచు రాయుచు వెనఁ దిరుగుచును
వాసిగాఁ బదియాఱు వన్నె కుందనము । త్రాసున నొకటిగాఁ దగఁదూఁచినట్లు
ఒరకు వన్నెకుసచ్చి యొక్కింతలుగను । ఉగుగతిఁ బోరంగ, నొడలిరక్తములఁ
గంకటంబులు దడిసి కాఱఁ జొచ్చుటయుఁ । బంకమై జోళ్లును భారమాటయును
అవియూడ్చి తనులాఘువావళిఁ బొంది । కవియుచు నొకరికొక్కరు వట్రపడక
నడమోదుగులఁ బోలి నలిరక్తధార । లొడలి భూరజమెల్ల నొప్పారఁ గడుగ,
నుదయార్కు లనఁగ నముజ్జ్వలప్రభలఁ । బొదలిరి యప్పుడో భూపాలచంద్ర!
అంతట నీపుత్రుఁ డఖిలంబుచూడఁ । బంతంబుతో భీము బరియెమ్మ్ని విఱుగ
నదరంట వ్రేసిన, నా బకవైరి । యది తప్పనొడ్డి తానాతని యురము
జెదరఁగాఁ గొట్టినఁ, జెదరక యతఁడు । గదచాఁచి పోసిక కడిమి వాటించి
గంధవాహుజు మస్తకంబంత వ్రేయ, । బంధురంబుగ నది పటపట పగులఁ
జలన మించుకలేక చలమగ్గలించి । విలయకాలుని భంగి విభుని నెన్నుదురు
నదురుగాఁ గొట్టిన నసుకు నెత్తుగులు । జొరజొర మోమున జొబ్బిల్లఁ గాఁఁ
దుడుచుచు నే తెంచి తుది భీముగదకు । నొడిసిన, నాతఁడాయొడుపు దప్పించి
వీఁగి పాఱఁగ నేయ, వీఁగక యతఁడు । లోఁగక భీమును లోఁబడ్రవేసె.
వ్రేసినఁ గాళ్లును విలవిల మనఁగ । నాసమయంబున ననిలనందనుఁడు
పట్టుగా నాతని బాహుమధ్యంబు । గొట్టిన రారాజు కునికిలఁబడుచు,
నంతలోనన లేచి యతనిఫాలంబు । వింతగా వేసిన, వీఁగక భీముఁ
డతనితోఁ బోరాడు నంతటిలోనఁ । గృతమతితోఁ గ్రీడి కృష్ణునకనియె:
"రారాజు మారుతి రణబలోదగ్ర । భారులై యున్నారు బవరంబులోన.
వారకదోస్సార వహణి యెవ్వరిది । యీయూఢి నధిక మీవదిచెప్పు" మనిన

భీమదుర్యోధనుల తారతమ్యంబు శ్రీకృష్ణుఁ డర్జునునితోఁ జెప్పుట

నమరేంద్ర సుతుతోడ నంబుజనాభుఁ । డమరంగ నప్పుడిట్లని చెప్పదొడఁగె:
"వివుల విద్యాశక్తి వీరికిద్దఱికి । నుపదేశ గమ్యంబు నొక్కసమంబు.
నిరవుగా మిక్కిలి పీరలలోనఁ । గరువలితనయుండు ఘనబలాధికుఁడు;
నేర్పు మిక్కిలి కురునృపసింహమందు; । దర్పంబు [1] వాటంబు తగనెంచిచూడ

---

1. నాశంబు. (మూ)

సత్వంబు చేర్పుతో సరిగాదు వినుము. । సత్వంబు గలదని సాహసవృత్తి
ననిలసూనుడుసాచ్చియలయుచున్నాడు;।మునునొచ్చియున్నాడు మొగిసుయోధనుఁడు
తడయకి యిటునలె ధర్మయుద్ధంబు । కడఁకతో నెన్నాళ్లు ఘనతఁ జేసినను
సరిపడుచేగాని చావఁడు వీఁడు ; । తరమిడి భీముఁడీతని గెల్వలేఁడు.
ఇంకొక్క సిద్ధాంత మెఱిఁగింతు వినుము । అంకిలేమియు లేక యన్యాయవృత్తిఁ
జంపుతి భీముండు సందేహమేల ! । చంపక ధర్మంబు చదివితిరేని
ధృతి మీకుఁ బాటిల్లు దేశాంతరంబు. । కథలేల యిటువంటి కపటచిత్రములను
అన్యాయ మునఁ జంపుటదియె ధర్మంబు. । ధన్యుఁడింద్రసుండు వృత్రాసురుని దొల్లి
యేగతి నొరసెంచె నెఱుఁగరా కథలు ? । జాగేల యభిమన్యుఁజంపరా వారు ?
దుష్టశిక్షణము సంతుష్టిగాఁ జేసి । శిష్టరక్షణమును జేయంగలేసి
క్షత్త్రియులకు నేల సత్కీర్తి గలుగు ? । ధాత్రిపై నీ సుయోధనుఁ డొల్లనాఁడు
కల్లజూదంబునఁ గాదె మీసిరులు । కొల్లలుగాఁగఁ జేకొనియె నాఁగాదొ ?
అట్టి జూదంబున నతివఁ బాంచాలి । నెట్టన నీడ్పింప నీభీముఁ డతఁడు
యీగుభగ్నంబు నేయుదుననన్నవాఁడు. । ఆరీతి నేయక యతఁడేల మానుఁ ?
మానెఁబో నేనేల మానంగనిత్తు ? । మానసెట్టులు వచ్చు మాటాడి వెనుక ?
పలుకు ప్రతిజ్ఞ యేర్పడియున్న చోట । వెలయంగ మఱచుట వీరధర్మంబె ?
పగ నూఁతఁ బడ్డ నేర్పడి రోఁకలెత్తి । తగఁ గ్రుమ్మలేనట్టి ధర్మము లేల ?
అది గాని ధర్మజుఁ డాడరానట్టి । ముదుకమాటలు కొన్ని మున్నాఁడె వినుము
వ్యాస మిత్రకు బంధుబుధులఁబోనాఁడి । యాత్రోవ నేకాకియై కొరవుంకు
వారిలో డాగిన వాసి రావించి । యూరక 'మాలోన నొక్కనితోడ
ననిసేసి గెల్చి నీవఖిల రాజ్యంబు । గొను' మని పలుకుట గుణమే తలంప ?
తలపోయ నిది నెట్టితనము లౌఁ గాదె ! । వెలయంగ రారాజు వీరుఁడుగాఁడె ?
ధైనయోగంబునఁ దా భీమసేనుఁ । గావించి రమ్మనేఁగాక ; మీలోన
నెవ్వనిఁ బిలిచిన నిట వీనితోడ । రవ్వగాఁ బోరి మీరలు గెల్వఁ గలరె ?
మొదలనుండియుఁ బదుమూఁడు వర్షములు । గదసాము సాధించి కడఁక వహించి
పెచ్చి మదంబున నిభపురాధిపుఁడు । చెచ్చెర రణకేళి చేయుచున్నాఁడు.
కనుఁగొనఁగాఁ బెక్కుకాలంబునుండి । యనిలసూనునకు నభ్యాసంబు లేదు.
తలఁగొన నదిగాన ధర్మంబు దక్కి । కలన నీకురురాజుఁ గడతేర్పకున్న

గాలిసూనుఁడు వృథా కడతేరిపోవు. । ఓలి మీయన్న యు నుర్వి యేమగును ?
రారాజె యిలకెల్ల రాజు దా నగును ; । తేరకాఁడును బోలెఁ దెగువ నేనుందు ;
ఇలలోన వెనుక మీరేమి సేయంగఁ । గలరు ? నావచ్చు సంకల్పితం బుడుగు.
ధర్మ మధర్మంబు దగ నేనెగాన । నిర్మూలముగ వీని నెఱిఁ ద్రుంపవలయు. ”
నన విని యర్జునుం డాకృష్ణుఁ జూచి । “ విను దేవ, నీవన్నవిధ మట్టి దగును.
ప్రకృతి గుణంబునఁ బరఁగుచున్నట్టి । వికృతంబు లుడిగెను విశ్వేశజనక !
సారిదిఁ బుట్టఁగ, దాన సుఖము దుఃఖమును । ధరణిఁ బూనలలోని దారంబు పోలె
లలివచ్చు [1]కర్మఫలంబునఁ జేసి । వలసి దేహికి స్వభావములు గావునను
చైతన్యరూపమై సకల జీవులను । బ్రీతి నాడింపుచుఁ బ్రోచి లోకములు
పుట్టింప రక్షింపఁ బొనఁగ శిక్షింప । నిట్టి నేర్పరివట యిది నీకు నెంత ? ”
అనవు డయ్యోకాంత మట భీముఁడెఱిఁగి । యనిసేయఁ దివురుచో, నమరేంద్రసుతుఁడు
పొనరంగఁ దనయూరువులు కనుసంజ్ఞఁ । గనిపించి కరములఁ గడునప్పళింప
నానఁజ్ఞ యెఱిఁగి తా నతివీరుఁ డగుచు । భానుర భుజబలప్రౌఢి దీపించి
తనతండ్రిఁ బవమానుఁ దలఁచి శ్రీకృష్ణు । ననువార ధర్మజు నాత్మలో నిలిపి
దుర్యోధనుని జూచి : “తొడరి యుద్ధంబు । కార్యక్రమము దప్పఁ గడవఁ జేసెదవు.
పదరక పోరాడు బంటవై నిలువు. । పొదలుచుఁ బోయినఁ బోనీను నిన్ను. ”
అనుచు గదాహూత మడరింప, నతఁడు । కినిసి వాయుజుఁ దాఁకెఁ గృతమతితోడ.
[2]కౌరవనాథుఁ డాగ్రహావృత్తితోడ । సారెసారెకుఁ బోరి [3]చలియింపకపుడు
బలువిడిఁ బోరాడు పవమానతనయు । ‘లలిఁ జావఁగొట్టుదు లావొప్ప’ ననుచు

భీముగదాహూతముఁ జే దుర్యోధనుఁడు తొడలు విఱిగికూలుట

గదచేతఁ గొట్టి యుగ్రగనంబునకును । నెగసిన వడమఁడి యేపుదీపించి
యూరుద్వయము చూచి యురుగదాదండ । మారయ జడిపించి యపుడు గొట్టినను
పవిదాఁకి కూలిన పర్వతంబనఁగ । రవళితో భూమిపై రారాజుగూలె.
అపుడు నానందించె నఖలలోకములు ; । తపనుండు వెలుఁగొందె ; ధర్మజకృష్ణు
లపుడు సంతోషించి ; రనిలజుఁడంతఁ । ... ...
గాలకాలానలా కారుఁడై మండి । తాలిమి కోపమంతట నిల్పలేక

---

1. నంశ 2. కౌరవ భీములా. 3. చాలింప (మూ)

ధారుణి వణఁక భూధరములు బెణఁక । వారిధుల్ గలఁగ దుర్వారుఁడై వచ్చి
మాసమే తోడవుగా మన్నట్టిరాజు । మానంబుగాఁ దొడ లుర్విపై విఱిగి
పరఁగ ఱెక్కలులేని పర్వతంబనఁగ । నొఱలుచునున్న, దుర్యోధనుఁ జూచి
వ్యాఘ్రు మల్పగృగంబు వడిఁ గన్నయట్లు, । శీఘ్రుంబ యాతనిఁ జేరంగ వచ్చి
" రాశికెక్కినయట్టి రమణిఁ బతివ్ర । తాశిరోమణి ద్రుపదజఁ గోమలాంగిఁ
బొంచాలి నెగ్గులు వలికి, వస్త్రంబు । లెంచక దోపించి, యెల్లమాసిరుల
నూఁచముట్టుగఁగొని, యుడుటున మమ్ము । నేచిన యాఫలం బిదె యనుభవింపు. "
అని బిట్టు వామపాదాహతి నుఱికి । తనరంగ వాని మస్తకమటు దన్నె.
తన్ని యంతటఁ బోక తనసౌద్ర మెసఁగఁ । గొన్నిమాటలఁ గురుకులున కిట్లనియె
లీల: " దుర్యోధన, లెస్సలా మీకు ? । నోలిమ్మెఁ బగదీఱెనో లేదొచెపుము !
ఇంకనైన మాభాగ మీయుంగరాదె ! । ఇంక నేమియిచ్చెద ? వీకున్నమాను."
అనుసంత బలభద్రుఁ డాగ్రహావ్యగ్ర । జనితకాలానల జ్వాలుఁడై మండి
యక్కడి వారల నందఱఁ జూచి । యొక్కట నెలుఁ గెత్తి యెదరుచుఁ బలికె:
" కంటిరా పెద్ద లీ కష్టపర్తనము ! । కుటిమే యెందైన గటకటా యెపుడు !
పిఱుఁదుకు దిగువ నే భీమవిక్రములు । నుఱికివేయరు గదాయుద్ధంబునందు.
అది యెఱింగియు భీముఁ డాహవక్షోణి । నుదరి యాతని యూరువులు గొట్టఁదగునె !
కొట్టిన మాత్రమే కురుకులశ్రేష్ఠు । నెట్టనఁ దలదన్నె నెఱి నెంతవాఁడు !
రాజన్నమాత్రమే రాజు, రారాజు ; । ఆజిలో నీసేత కర్హుఁడా చెపుఁడి !
ఏ వీరులందును నేరాజులందుఁ । జేవమై నిటువలెఁ జేసినదెఱుఁగ.
అటుగాన రణధర్మహాని గావించెఁ । గటకట ! యెవ్వరుఁ గాదనరైరి.
పద్మాయతాక్షుండు పక్షీకరించె; । ధర్మంబు నే నెట్లు సహియింతునోర్చి ?
తన ఒంటితనమెంత ! తనగదయెంత ! । తనవార లన నెంత ! దాక్షిణ్యమేల !
ఇప్పుడు భీముని నీరణకేళిఁ । జప్పుడుగాకుండ సమయింతు." ననుచుఁ

శ్రీకృష్ణుఁడు బలరామునకుఁ గోపోపశమనంబు సేయుట

[1]గారవుఁ డలర లాంగలమును గొనుచు । మారుతిపై నేఁగ, మాధవుండపుడు
ఎడఁబొచ్చి బలభద్రు నెలమి హస్తములు । బెడిదంబుగాఁ బట్టి ప్రీతినిట్లనియె :

1. క్రూరుఁడై యదరి లాంగూలంబు గొనుచు. (మూ)

"నిలు నిలు బలభద్ర! నీకేలపదర? । ఎలమి వారును వారు నెటుపోయిరేమి!
యూరక మనమేల యొప్పమి దలఁప । వారిలోపల వారు పగ పొందియుండ.
అన్ని నిందలు నాకు నటసంభవించు । నన్న, నీ వితనిపై నలిగినంతటనె.
అదిగాక భీమార్జునాదుల గెలువఁ । గాదలేని దేవతాకోటుల వశమె!
అది యెటులంచేని యంశయు వినుము, । విదితాత్మ, నీచేత వీరుచచ్చినను
'నలిన లోచనుఁడు పాండవులఁ జేపట్టి । కలకాలమును బ్రోచి కాపాడి తెచ్చి
కౌరవకులమెల్లఁ గడతేర్చి పిదప । దారుణక్రీడను దమ యన్నచేతఁ
బొండునందనులను బ్రథనోర్వీలోన । ఖండించి రాజ్యంబు గైకొనె' ననుచు
నిలఁ గలవారెల్ల నిట్లు దూఱంగ । వలవని మనకపవాదంబు వచ్చుఁ.
అటుగాకయుండ నీవది చిత్తమందుఁ । జటులత మాని విచారింపు దేవ!
మనము పెట్టినచెట్టు మనకేలపెఱుక । ననిచి వీరలతప్పు ననుజూచికావు."
అనవుడు రాముఁ డాయచ్యుతుఁకనియె: । "వినుతిమై నీమాటవింటి శ్రీకృష్ణ!
కపటిమై యూరులు ఖండింపఁ దగునె! । చపలుండు! దుర్గార్గి! శాస్త్రంబు తెఱఁగె!"
అనిపల్కు రాముతో నచ్యుతుఁ డనియె: । "వినవయ్య బలభద్ర, వీరావతార!
తలపోయ నిద్ది యధర్మంబుగాదు. । చలపట్టి పాంచాలి సభలోన నితఁడు
భంగపెట్టిన నాఁడు ప్రతినగావించె; । వెంగలి యీమాట విన్నాఁడు మొదల;
అది యెఱిఁగియుఁ దొడలటుగావఁ [1]దగదె! । అదనుగా నాదోష మదియేల తప్పు?
వరికింప భీముని ప్రతినయుఁ గాక । సరిఁ దొల్లి మైత్రేయు శాపంబుఁ గలదు.
[2]గరిమ రాజక దైవికంబులు గూడఁ । గురుపతి ధాత్రిపైఁ గూలె; నిందులకు
నేమనఁ గల? దింక నీకోప ముడిగి । సామంబుతోను బ్రసన్నుండవగుము.
మేన త్తకొడుకుల మృనువచోధనుల । ... ...
నారూఢ సోమకులాళి రక్షకుల । వీరి రక్షించుట విహితంబు మనకు."
అనవుడు బలభద్రుఁ డచ్యుతు కనియె: । "కనుఁగొన ధర్మార్థకామంబులందు
నన్నిట సమవర్తియై యుండకున్న । నన్నుతింతురె వాని సర్వజనంబు!
సోమించి ధర్మార్థశుద్ధిగావించి । భీముఁడు కామంబుఁ బేర్చి వర్తించె.
కుపితులై కామంబు గోరు మానవులు । అపవాదములకెల్ల నాథులుగారె!

---

1. దగునె. 2. గరిమెరాజక. (మూ)

ప్రతినయు మానిశాపము నున్న నేమి? । కతలేల ధర్మసంకటము గాకుండ
మెలఁగంగవలెఁ గాక మేటి భీముండు । సొలవ కిప్పని కెట్లు సొచ్చె?" నాఁపుడును
గామపాలునితోడఁ గమలాక్షుఁ డనియె: । "వేమాఱు నెటువంటివిధమున నైనఁ
బ్రబలిన తా సాధించె బకవైరి నేఁడు; । ఇతరంబున్నై దోషహేతువుగాదు.
చరియించునపుడు నిశ్చలత నున్నవుడు । నురవడింపుచు నేయఁ డూరు దేశములు.
రారాజు దివికిని రయమున నెగసి । దారుణంబుగ భీము తలపట్టుప్రేమఁ
దలఁచినఁ, గురురాజు తలఁపెల్ల నెఱిఁగి । బలశాలి భీముఁ డప్రతిమసాహసుఁడు
తనరక్షణమున్నై తగ నొడ్డుటకును । జననుతంబుగఁ బ్రతిజ్ఞను దీర్చుకొఱకుఁ
గారవేశ్వరుని జంఘలు నుగ్గునేసెఁ । దోరంబుగా నిండు సురితంబులేకు.
మన సుభద్రాసూను మహితప్రతావు । నినకోటిసమతేజు నేపుదీపించి
చటుల మాయావృత్తిఁ జంపించినట్టి । కుటిలాత్ముఁ డీద్రోహి కూలఁగా కేమి!
విడువుఁడు మోహంబు విచ్చేయుఁ"డనిన । నడలుచు బలభద్రుఁ డనియె వెండియును,
"అది యెఱిఁగియె కాదె! యట్లూఱకుంటి; । నిదియు నేమనరాదు; ఏనిన్ను జూచి
కాచితి; [1]మఱి తానుగాఁ బోయెఁగాక; । చూచినఁ దలఁ దెగిఁ జూడనే యెయిదుల!
మేనత్తసుతుని నేమియు ననరాదు । గాన "నొళ్ళేపుంటి" గతి యనవలసెఁ.
ధరణిపై నిట్టి యధర్మయుద్ధమునఁ । జిరకీర్తి మారుతి చెందుఁ గాకేమి!
సురలుచూడఁగ ధర్మసుస్థితి మించి । దురముగావించిన దుర్యోధనునకు
నాకల్పపర్యంతమైన భోగములు । నాకలోకంబు నున్నతిఁ గల్గు." ననుచు
వరమతి రేవతీవల్లభుం డపుడు । సరసిజాక్షుండు నజాతశత్రుండు
పాంచాలురాదిగా బంధుజనంబు । మించిన చింత మోములు విన్నవోవఁ *
దేరెక్కి బలభద్రదేవుండు గదలి । ద్వారకాపురికి నెంతయువేగఁ జనియె.
తదనంతరంబున దామోదరుండు । ముదమున ధర్మజుమోముఁ జూచుటయు,
నడరి చింతాక్రాంతుఁడైన, నాజముని । కొడుకుతో నెంతయు గోవిందుఁడనియె:
"ధర నధర్మము సహోదరపాడి దలఁచి । ధరణీశ, నీమదిఁ దల్లడింపకుము.
ఎంతేసివనులు చేయించినాఁడితఁడు! । వింతగా నెఱుఁగరే! విశ్వంబు జనులు.
కులనాశనుండగు కురురాజునాజి । నలుక భీముఁడుచంప కటనేలమాను?
కంసుఁడాదిగఁ బాపకర్ములఁ బట్టి । హింసించి యేఁ జంపు టెఱుఁగవా మొన్న?

---

[1] మరి. * 'చూచుచుండ' అనుట అధ్యాహార్యము.

దురితాత్ముఁడగు [1] పీనితొడలు గొట్టుటయు । శిరము [2] దన్నుటయు నిషిద్ధంబుగాదు;
సురలు నీగతి రక్కసుల గెల్చినారు ; । ఖరకరుఁ డపరాద్రికడఁజేరె మనకు
విడిదల కరుగంగ వేవేగ వలయు । నడలకు.” మనిచెప్పి యంబుజాక్షుండు
హరుసించి పాంచజన్యం బొత్తెనంతఁ, । దరమిడి జయజయధ్వనులు చెలంగఁ
బాండవుల్ తనుతమ ప్రథితశంఖంబు । లొండొండ యొత్తిరి యుదు రాజవంశ!
భేరీధణంధణ పృథులరావములు । బోరుకలంగ నార్పులు నింగిముట్ట
వందిమాగధులు కై వారంబుసేయు । నందంద సకలసైన్యావళి గొలువఁ
గురురాజు శిబిరంబుకును వచ్చిరంత । నరదముల్ దిగుచోట హరి నరుకనియె :

అగ్నిదత్తంబైన యర్జునరథంబు కాలిపోవుట

“ శరములు దొనలును జాపంబు మేని । మరువు వేగ్గలొని మఱియీరథంబు
దిగిపొమ్ము నీ.” వన్న దేవేంద్రసుతుఁడు । అగుణంబుగాఁగొన కదియొప్పదనక
త్రాణ గాండివము కత్తళ మాదిగాఁగఁ । దూణీరయుగళంబుతోఁ దేరుడిగ్గె.
హరి పగ్గములఁ దేరునందొప్ప ముడిచి । యరుదార దిగునంత హరికేతనంబు
భూతగణాలితోఁ బోయె సద్దిపికి; । ఆతఱిఁ దే రగ్ని కాహుతియయ్యెం
ధవళాశ్వములతోడఁ దనతేరు మండి । భువిని నీఱైపోఁ బురుహూతసుతుఁడు
అరుదంది శ్రీకృష్ణునకు సిట్టులనియె : । “ నగసిజనాభ, కేశవ, హృషీకేశ,
హరి, జనార్దన, నచ్చిదానందమూర్తి ! । అరుదుగా రథమునీఱై కాలిపోయె;
ఇది కడునద్భుతం బిట్టి తెఱంగు । విదితంబుగాఁ జెప్పవేనాకు ” ననిన
హరిహయతనయులతో నంబుజాక్షుండు । కరుణారసార్ద్రితా కలితుఁడై పలికె :
“ ఘనపరాక్రమకర్ణ గాంగేయగురుల । తనర బ్రహ్మలోకసోమసత్త్వ సొబలుల
శరవహ్ని నీతేరు సమయుట మున్నె । యరుదార నెఱిఁగి నేనట్లుగాకుండ
వన్నిధి నగ్నికి సాధనంబగుట । నిన్నాళ్లు గాలనీ కేఁ గాచుకొంటిఁ!
జెలివిఁ బద్నెనిమిది దివసంబులందుఁ; । గిలహాంబు దీఱినఁ గాలనిచ్చితిని.”
అనిచెప్పి వారల కద్భుతరసము । జనియింపఁగాఁ జేసి సమవర్తిసూనుఁ
గ్రమమును దీపింపంగఁ గౌఁగిటఁజేర్చి : । “ సమవర్తినందన, సమకూరెఁబనులు ;

---

1. కొడ్డమిసెప్పు. 2. దన్నుటయు. (మూ)

ఇండిరాశూన్యమూ నీవీడుగాన । నిందుక్కి నామది యియ్యకోగన్నుఁ.
అతిపుణ్య కల్యాణమగు నెడకేఁగి । గతినిష్ఠ సల్లాపగతులచేఁ బ్రొద్దు
సలుపుట కార్య; మిచ్చట నుండవలదు । తలఁగిర.” మ్మని పాండుతనయులఁ దగదు
తమ్మునిఁ దొడ్కొని చామోదరుండు । నిమ్ములనొకమంచి యిరపునకేఁగఁ —
దలఁచిన, దలఁపెల్ల దారకుఁడెఱిఁగి । తెలివితో నరదంబు దెచ్చినవెక్కి
యరయఁ బాండవులు వాహనములమీఁద । నరుదేర నెంతయు నటవారిఁ గూడి
పరమతితో నోఘవతీయనుపేరఁ । బరఁగిన నదినమీపంబున విడిసె.
అంతనక్కడ కౌరవాధీశు వార్త । నెంతయువిని శోకమెనఁగ నవ్వేళఁ
గృపుఁడును ద్రౌణియుఁ గృతవర్మఁగూడి । యపుడయే తెంచి పాయక పొడగాంచి
దారుణశోకాగ్ని దరిగొనిమండ । ఘోరంబుగా మదిఁ గోపించి ద్రౌణి
“ యెంతచేసెను భీముఁ డిమ్మహారాజుఁ ! । జింతింపకిటునేయఁ జేతులెట్లాడె !
చెల్లఁబో ననైన్ననఁ జింతింపఁడయ్యె ! । కొల్లఁబుచ్చెదనేను గుటిలుల ఖలుల.”
అని రాజుపైప్రాలి యవనిపైఁబోరలి । కనుఁగవ సోనలై కన్నీరు దొరుఁగ :
“ హా మహారాజేంద్ర ! హాకులోద్ధార ! । హా మహిమాట్టోప ! యబ్ధిగంభీర !
తరణిరశ్మిలు మేను దాఁకకుండంగఁ । బరఁగిన ముక్తాతపత్రంబు లెవ్వి ?
ఉభయ పార్శ్వములందు నొప్పు దిగ్దేశ । విభులు సేవించెడి విభవంబు లెవ్వి ?
నవ్యాపనవ్య విస్తార మూణిక్య । దివ్యహారంబుల తేజంబు లెవ్వి ?
పెంగడికత్తె లనేకమార్గముల । నుగ్గడించుచుఁజేయు హుంకృతులెవ్వి ?
ఎక్కడ నుడివోయె ? నెవ్వరుమాకు । దిక్కు కౌరవరాజ ! దినకరతేజ !”
అని పగుచుచున్న యాచార్యసుతునిఁ । గనువిచ్చిచూచి యా కౌరవేశ్వరుఁడు :
“ అన్న యశ్వత్థామ, యడలెదవేల ? । ఎన్నఁగ దైవికం బిదియేలతప్ప !
మీరేమిసేతురు ? మీరుప్రాణములు । పోరిలో దాఁచక పోరితిరట్లు.
నాభాగ్యహీనత ననున్నట్లుచేసె ; । .. ..
తొడలు గొట్టినయట్టి దోషమేగాదు । తడయక భీముండు తలయనుదన్నె.
అది నామనంబున నాఁటని చిచ్చు ; । విదితమై ప్రాణముల్ విడువవుమేన.
నుతగతిఁ బాండుతనూజుల తలలు । తతభంగి ఖండించి తగవుతో మీరు
వచ్చినఁ బగదీఱు ; వరునఁ ద్రౌణములు । చెచ్చెఱవిడిచెద సిద్ధమీపలుకు.”

అనవు డశ్వత్థామ యంగీకరించి । గొనకొని యా రథికులతోడఁ జనియెం.
అని సంజయుఁడుచెప్పె నాంబికేయునకు । ననిమును జనమేజయక్షితిపతికిఁ
జెప్పినగతిఁ జెప్పఁ జెలఁగియమ్మ్నాఁద । నెప్పాటఁ గథ చెల్లెనెఱిఁగింపు." మనిన
వైకుంఠనాయక, వానుదేవాఖ్య, । నాకాధిపతివంద్య, నలినపత్రాక్ష,
పద్మాలయానాథ, పాపసంహార, । పద్మినీవల్లభ, భర్గసంస్తుత్య,
ఘనవజ్రాని హృద్దేహకలితసందోహ । వినుతప్రకాశ, శ్రీ వేంకటాధీశ,
భక్తవత్సల, జగత్ప్రాణమూర్తి, । ముక్తిప్రదాయక, మ్రొక్కెదనీకు
ఇది వేంకటాచలాధీశ్వర దివ్య । పదపద్మ మకరంద పానద్విరేఫ
మగు నాతుకూరి తిమ్మార్యతనూజ । సుగుణాఢ్య సోమన సుకవీంద్రవర్య
రచితమై శల్యపర్వమున నాశ్వాస । మిచితార్థ యుతముగా నొప్పెమూఁడనది.

సౌప్తికపర్వము

(ఔమన)

ప్రథమాశ్వాసము

నితాధీశ, నిస్పృహాకాశ, । భూపనాతీత, ప్రభావ విఖ్యాత,
ర భవనాశ, కరుణానికేశ, । విన ఎథాగు శ్రీ వేంకటాధీశ!
ఎజయునకు సైశంపా భాసంగు । ఘనతకో భారతగథ చెప్పఁదొడఁగె
మై ారీతి రంజయు కేత । సుసుతోత్సాహంబు గొనగొని ఎనిన
రాష్ట్రీఁడిట్లను "ధీరఎ ిగి! । క్షితిలోన ఎతిరథ శ్రేస్తుండనంగఁ
। నశ్వత్థామ సమరాయురథిు । గాలోనఁ జేసి యది చెప్పు ' నునిన
ాతసంధుఁడు డాంబికేయుఁడు । భాసుర సుహిత వాక్ప్రౌఢి నిట్లనియె
ఎవయ్య ధృత గాప్తి, ఎబుధేంద్రవిధ, । ఘు శిబిసముదాన, గంభీర్యధుర్య!
ర్యోధనుం సట్లు గుఃఖితుఁడగుచు । శౌర్యం ుగల కురుసంభవు ంత
సీకి నెం రించి యత్యంత గుహిాను । ఎభవంబు మెఱయుంగ నేవేగ ఎనుపఁ
ఁడును మతీయు న కృతవర్మ తనకు । నపుడు సహాయులై రాగుదేరఁ గదలి
ర శౌర్యంబుగ ుాగా దక్షిణ । ముట్టున ఎడమట ు నుకొనియున్న
ఱర పండెన శిబిరంబునకును । అరయంగ నభీ ఘుఁడై పోఁబోయి,
ఎవఁడ సమీపటక నతి దూర ుగ । నిలిచి యాలించి ము నిపుణతమీఱి
ఎవలివాఁడు జయంబుఁ బొంగి । యుండంద ఁ ర్వం కార్ముక గిశలు
ట్టిల్లఁగ విని బెదరి మెుత్తయుము । నెక్కు ంబుగ దమ్మి నెపుకంగ నెడలు
ాణగాఁ దఁచుచుఁ, బోవుట ా ఁ । యా కృప కృతవర్మలరుదేర ద్రోణి
గి కర్జంబులు తగఁ ాఁ ుగొ ుఁ । గొలఁదిగఁ దూరుఁదొక్కు నకయి యదిగె'
సఁ జింతించుము ఁ నబికేయుఁ ఁ । "అంఘాత్మ, సంజయ! యిలజు చేత
శౌర్య ధైర్య ్ ఁ గుసురాజు । కలుగ ాజయ్యుఁ ాఁ ాఁ యుటి
యులు ,ఁ ధరణిపైఁ ఁడుట । విని ు ండినవాఁడ, వెస నాదుగుండె
ఎట్లా ు! పాఁఁ ఁడల । బలుతి యాశ్రయింఁగఁ జాల, నెచటి

ఈ పుస్తకము లైబ్రరీవారి ప్రతినుండి గ్రహించిన సాంతరము ు చ గు
ు ు ు

కేని పోవుదుఁగాక యిటనుండఁ దగునె! । పూనికతో వాయుపుత్త్రువాక్యములు
వినఁగ నోపను [1] దైన్యవృత్తికి నోప । ననఘాత్మ, తగుదునే?" యని పల్కి మఱియుఁ
జూతతనూభవ, సుకృతస్వరూప, । చాతుర్యవాక్య, విచారణ విదిత!
కృతవర్మ గురుసుత కృపు లివ్విధమునఁ । బ్రతినలు వీగి పైఁ బడఁగ నూహించి
యేమికార్యము సేసి రెట్టిగింపు" మనిన । [2] నామహాత్మ్యకుఁ దవ్వఁ దనియె భూపతి
వినవయ్య ధృతరాష్ట్ర విభవదేవేంద్ర, । గనుకొని రథికులు మువ్వురుఁ గడఁగి
దూర మొప్పఁగాఁ గూర్పు దెసకునై పోయి । పొంగిన యడవి కేఁగి నొక్క మడుఁగు
సరసిజ కల్హార సరస మృణాళ । పరిచిత [3] నీరజపత్త్రశోభితము
కలహంస సారసక్రౌంచబలాక । కలిత భృంగాంచిత కలిత రవము
లుగఁగంగఁ గనుఁగొని కడుఁజోద్యమంది । వలయంగ చాల నుగ్గలమైన యంత
రదంబు డిగి యప్పు డంబుపానంబు । సరగఁ జేసి యచ్చట వసియింపఁ
బొద్దును గ్రుంకె, నపుడు [4] సంధ్యావిధులు । తద్దయు నొనరించి తత్తీరభూమి
గాకు జొంపంబుల నంధకారంబు । చేకొని క్రొమ్ములఁ జెలువొందునట్టి
యొక వటభూజంబు నొప్పారఁ జూచి । ప్రకటితస్ఫూర్తి సారథికులు చమువు
వసిమి మీఱఁగఁ దత్సమీపంబునందు । వసియించి రటవారి వదనముల్ పోలె
వారిజాళి మొగిడె, వారలదైన । భూరిశోకములతోడఁ బొదలెఁ జీకట్లు,
రాకినీ భూత పిశాచసంఘములు । భీకరంబుగ మించెఁ బృథివీతలేశ!
లహంబు ద్రోణికిఁ గలుగు నిక్కముగ । వలనొప్ప నపుడు వచ్చిన గాఢ
గగనస్థలమున నక్షత్రముల్ వొడిచె । నగనొంది యామ్యోధవకు లంతలోనఁ
గాలఁదిగాఁ గౌరవకుల మకారణము । పోలియుటఁ దలఁచుచుఁ బొక్కుచు నంత
నా కృపాచార్యుండు యాదవోత్తముఁడు । చేకొని సుఖనిద్ర చెందియుండంగ
గురు తనూజాతుండు నురుతరశోక । మరయ నగ్గలముగ నంతరంగమున
గాఢ గ్లానిగతి మీఱఁ దలకొని నుఱుర । [6] వోచక యారాత్రిఁ బొందుగాఁజూ

ఉలూకము కాకములఁ జంపుట యశ్వత్థామ గాంచుట

గానికొమ్మలయందుఁ దగిలి కాకములు । గూనుగ నిద్రింప, మపలక యంత
వణుగుర్లు గ్రమ్మిడి మిగ్రగద్దతోడ । గణుతింప భీషణాకారంబు నోడ

[1] ధైర్యవృత్తికి నోర్వ (చ) 2 అనుహామహుడ (చ) 3 నిజతేజ (క) 4 సంధ్య

తిపై వ్రాగిపిన శైలమాయ గ | బాగడొంద నాఋఋంబుల రావు లరసి
నుచు నున్నత[1]కుయు ఘోరనాదంబు | ఘనముగా నొకయులూకము వచ్చియపుడు
ఆభూజమున నున్న వాయసంబుఁను | ఒటుకునఁ గనుఁగొని తగ గంచుఁ జొచ్చి,
న్నింటికి శిరములు కొన్నింటికాళ్ళు | కొన్నింటి పక్షముల్ గొనకొని చెండి,
న్నింటి మెఱుగూడి, కొన్నింటఁ [2] గ్రుంచి | యన్ని [3] నీరీతి నటు నధియించె
శిక శత్రుల ఘనముగ బాధి | శాసించుట్టి కేశరివ్రుఁడును గోల
గతి నిగ్రహచే నెసఁగు కాకులను | కేగంబె యొనఁచిన వీక్షించి ద్రౌణి
ఎవ్వధం బొరంతునని యుత్సహించి | "యివ్విహంగము నాకు నిచ్చె నన్నుజ్ఞ,
దపోవఁగ శత్రులివాంబుఁబట్ట | రుద్రు మాడ్కిని యాపడంచెదను
న లెన్నయగు, మ ,, యిత్తెఱంగెల్ల | గసి మనోవిధిఁ గ నలేనైతి
ండుతనూజుల బంధుయుక్తముగఁ | జెండిన చె ... త్యి ఘ్నితిగ థ! యనుచు
చ్చితిఁ బోరిల[6] వారితో గెదిరి | కిచ్చనఁ బోరుట తర్కించిచూడ
కత వైశ్వానర జ్వాలలోఁబడిన | మిడుత చందము గాదె మేదినిలోన
రఁగంగ శే[4] డిల్లె పాండునందనులఁ | బరిమార్పనున్న భూపాలశేఖరుఁడు
తిజీవు... నా ఘన శౌర్యమహిమ | ఎగిరు కెవ్వరి కింతి సెక్కింతు ?
నుధలో వారి గల్యంగరాదనుగ | ఒనకిప్పియుండంగఁ బక్షిచేష్టితము
నగగి లోచన గోచరంబయ్యె | అసమునఁ బ తుఱ గింగించుచొప్పు
దలక కలదేని వరభుజాబలము | కదనరంగంబున ఖండింపఁబోయు
ను[5] నీతివాక్యంబు లంగీకరించి | చెనసి విపక్షులఁ జెండి వైచెదను
డిగక పాండవు లాజిక పలను | మదమునఁ గురుపితామహులతోఁ గడఁగి
లకొని ధర్మయుద్ధము చేసినారె! | జలజాప్తసూనుని జగతివల్లభుని
లువిడిఁ జంపిన భంగులు దలఁప | నిలలోఁ గూడునే! యిట్టిపాతకుల
డరి నిద్రాసమయంబునఁ బట్ట | యు డలంగఁ జంపుట యదియు ధర్మంబు"
ని నిశ్చయముచేసి యాద్రోణసూతి | కినుకతోఁ దమము మఁ కృతవర్మ మేలు
లిపి వారలతోడ గ నొ్న వేడ్క | బలికె "సక్క ట! గణపాడి దప్పితిమి!
రాజు నొకని ణమునఁ బా ఋ | వీరులు పెక్కండ్రు వెసఁ జుట్టుముట్టి

[1] మైన (చ) [2] జిడి (క) [3] వురిఁ బోలుచును (చ) [4] దట్టి (క) [5] శిబి (క
... (చ)

కడఁగి యధర్మవిక్రమముఁ గట్టి । తొడలు గొట్టించరి తుది భీముచేత
పరమతి నంతఁ బోలక సుయోధనుఁ గూల్చి । శిరము ద్రొక్కించఁగ నెక్కుఁ జెలఁగి భీముండు
గడవ నెవ్వరికైనఁ గర్మఫలంబు । పాకింప ననుభవింపక పోవఁగునె!
ఇమ్మహావ్యసనంబు కేదికి కర్తవ్య । మమ్ము నాకానతి యొసఁగుము తే !”
అనినఁ గృపాచార్యుఁ డా గురుసుతునఁ । గనుఁగొని పలికె నక్కరుణ దీపింప

కృపాచార్యుఁ డశ్వత్థామకు నీతివిశేషంబు లెఱిఁగించుట

“[2] ప్రారంభములకెల్ల పౌరుష దైవ । మా యుగ్మ మనుకట్టి హేతువంబు లెఱుగు
లోలత యెను వానియందు నెంతయును । ...గదొడ్డిటను
వాన [4] కాలంబున వలనొప్పఁ గురిసి । గ...కొల్చు కలితవిస్ఫూర్తిఁ
పొలుపొందఁ దున్నిన పొలమునవలె । తలఁకోల లేకున్న ధాన్యంబులగునె!
పరికింప నదిగాన పౌరుషంబునకుఁ । గరుణ...దైవగతి గల్లవలయు
తుదిఁ దగువానికి నుద్యోగంబుచేసి । యుపమించఁ దద్జ్ఞుల యనుమతిఁ [5] గడసి
తరమిడి ధర్మంబు దప్పక నీతి । వరవున నడచిన వృద్ధిఁ బొందు
ధర నీతి విడిచి క్రోధంబు నాగ్రహం । ...లోభంబును భయమును గూడి
నట్టి చత్తుమతోడ నడరు దుర్జనుఁడు । గట్టి సగికారి గడుసుకుతు మెుండు
అదిగాక విను కౌరవ ధీశ్వరుండు । ...తాను వివేకదూరుండు,
క్రోధలోభములకుఁ గుదుర్చైనవాఁడు । బాధ నొందకయున్న ...లుకు లేటికిని!
మనకుఁ గర్తవ్యంబు మఱియు తండ్రి । గని, యాతఁడొంపిన కార్యంబు సేయ
ఘనకీర్తిగలుగు, [6] సగ్గాంధా మెట్టు । ...వెంచెవి కురుఁ దేవని ఎట్టు ఖంచె
నదియ చేసిన మనకెట్ల బిందరము, । మదిలోనఁ గనుఁగొను, మాత్సర్య మేల ?
చెలిమి పోనాడఁ జూచెద యత్తెఱంగు । వెలయు ధర్మం” బన్న వినియు నా ద్రోణ
తా నెఱిచెడి శోకదందహ్యమాన । మానసుండగుచుఁ గ్రమ్మఱ నిట్టులనియె

అశ్వత్థామ తనపూనిక స్థిరీకరించుట

“ఎలుకలేటుఁగులు నీవు ఎఱుఁగింపఁబోలె । బాలుపొందఁగా నన్ను బుద్ధియె మేలు
ఆపద వచ్చినయపుడు సద్బుద్ధి । మానక నతఁడు ఎగ్రతసిరిఁ బొందు (?)

1 వడి 2 ప్రారంభములకెల్లఁ బౌరుషంబొదవ 3 లను (క) 4 పొలంబు)న్నచ 5 వలఁ
6 సగ్గాంధారుఁడెట్టి (క)

వాటించి మరణాకులుఁడు । దేగువ గల్గినవాఁడు దృఢబుద్ధియుతుఁడు
గాఁ గెలుంగ బుద్ధిలేదు, । యజియును విగరయ్య బంకదతికిన
శిరాశ్రమగుగాన । ఎవ్విగా మీకును విన్నవి చెదను
ఖండుఁ జనుల ప్రజింప । తంబిగ భూసురతతికి ధర్మగను
సుగురాజులకుఁ దేజము । కూరిమి వైశ్యులకును దక్షితయును
గ్రలకు సజ్జాకులాలకయు । పలయు గుణములుగా ఎరుస విధించె
శాంతుం గాని విప్రుండు, । గరిమఁ దేజస్వియుఁగాన భూవిభుఁడు,
త్తుం డగను వైశ్యుండు । గొనకొం వర్ణానకూ లత లేని
సెయు డీ క్షోణిలోపలను । భద్రాత్మ, వందించఁబడును నిక్కంబు
విప్రవంశమున నఖిల । జనపూజితంబుగ జనియించి తుదిని
క్షోచిత ధర్మంబుఁ జేసి । ఎరబుద్ధి నాపత్ప దగ్గి యీమాఁద
ర్మంబు గ్రహించెదనే! । అతిమతి వినవయ్య యుదియు సుగాక
ల్లు సుస్థిర శరాసనము । గన్న త్రయంబుగఁ బూని యీజిలోనున్న
ధియించి సామాన్యవృత్తి । ఘనముగా నన్నెట్టి ఖలుఁ జూచి మొల్ల
మెలఁగెదు? గారుణ్యస్ఫూర్తిఁ । బాలియింతుఁ బగతుర భువనాద్భుతముగ,
చెఁగితి నొకఁడుఁ [1]లేక । సామ శాస్త్రవులును సమసిరాలమున
మియు లేక నరపి నిద్రింప । వ యయును మనకన వారణాశ్వాగు
[3]బజపి ద్రావకష్టులగుచు । నధికశవిగ్రింతు రతివైభవమున
ఎంగ నొసఁగి శాత్రవుల, । ముదగ ధృష్టద్యుమ్ను ముఖ్య తద్దర్ప
చెద తుల యుగాంత । మదవారిచండంబు మహిమదోఁపంగ
న నపపాండ నేయుదు । జెండాడిపైచి నిశ్చింతుండ నగుదు"
ప్రాచార్యుఁ డనవాక్యములు । విని క్రీతి నిట్లను "వినవయ్య ద్రోణి!
గంబునఁ దగి యుద్యోగ । మాపల నీయంగు నేవు దీపించె
వు న్క సమ్మక [4] మీవు నేము । ప్రా టంబుగఁ బోయి భంజింత మరుల
వు సంగరమున డస్సి । యున్నవాఁడవు, నిద్రయును లేదు వినుము
దించ వేగి యుఁ । బ్ర బోదమి వైరుల గెలువ
ర్గణాగేగి తె మహోద్ధిక్యుఁ, । సమ్మగయుండని నన్నంట నెఱుంగుదువు

టుగాన ముగురు మూఁడగున్నలుపోలెఁ । దటుకునఁ బాండునందనులఁ జంపాదము
తి విచారించు, నెఱయ నీరాత్రి । నీ తెంపుతో నీవు నేర్పుతోఁ జేము
ద్రవోఁడ " మటన్న నెమ్మనిటసినెు । "భద్రాత్ములార, నా పలుకెల్ల వినుఁడు
లుకవచ్చినవాని కిర్థచింతునటు । [1]నలిఁగ మగోచరునకు నాతురునకు
దురవచ్చునె! [2] యిట్లు నీకు నన్నెఁబ । నద నేది కృపలేక యక్కటా తగునె!
